
వేదములు

ఆంధ్ర వేదములు - సామవేదము



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org

సదాశివ సమారంభాం


గురు దక్షిణామూర్తి


గురు వేదవ్యాస మహర్షి



గురు శుక మహర్షి


గురు నారద మహర్షి


గురు వాల్మీకి మహర్షి


గురు శ్రీకృష్ణ

శంకరాచార్య మధ్యమాం


గురు దత్తాత్రేయ


గురు బాబాజి


గురు గౌతమ బుద్ధ


గురు ఆదిశంకరాచార్య


గురు రామానుజాచార్యులు


గురు జ్ఞానేశ్వర్


గురు రవిదాస్


గురు కబీర్ దాస్


గురు చైతన్య మహా ప్రభువు



గురు నానక్


గురు రాఘవేంద్ర స్వామి


గురు వీరబ్రహ్మేంద్ర స్వామి


యోగి వేమన

అస్మదాచార్య పర్యంతాం


గురు త్రైలింగ స్వామి


గురు లాహిరి మహాశయ


గురు రామకృష్ణ పరమహంస


అమ్మ శారదా దేవి


గురు వివేకానంద


గురు సాయిబాబా


గురు అరబిందో


గురు రమణ మహర్షి


గురు యోగానంద


గురు భక్తివేదాంత ప్రభుపాద


గురు మళయాళ స్వామి


గురు విద్యాప్రకాశానందగిరి


గురు చంద్రశేఖర పరమాచార్య

వందే గురుపరంపరాం..





Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్చంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.




రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని జళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజూ పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014



ఋక్సామాథర్వణవేద అనువాదకర్తలు :

శ్రీ బంకుపల్లె మల్లయ్యశాస్త్రిగారు

ఓమ్.

శ్రీ మా శ్రేష్ఠ నమః

ఆం ధ్ర వేద ము లు.

ప్రథమాధ్యాయము
ప్రథమఖండము.

ఋ-దఆర్చికము
ఆగ్నేయ పర్వము
లేక కాండము ॥

భరద్వాజఋషి-గాయత్రీఛందస్సు-అగ్నిదేవత ॥

౧ అగ్న ఆయూంహిపీతయే గృణానో హవ్యదాతయే। నిహోతా సత్సి బరిహిషి ॥

దండాన్వయము॥ ఓ యగ్నీ నీవు మాచేత స్తుతింప బడుచుఁ జరు పురోడాశాది హవిస్సులభక్షించుటకును (దేవతలకు) హవిస్సుల నందిచ్చుటకును రమ్ము॥ (వచ్చి దేవతలను) బిలుచువాఁడవై పరిచిన దర్భలమీఁదను గూరుచుండుము॥

ఋష్యాదులు పూర్వవత్ ॥

౨ త్వమగ్నే యజ్ఞానాగ్ం హోతా విశ్వేషాగ్ం హితః। దేవేభిర్మానుషే జనే॥

ఓ యగ్నీ! సర్వ యాగములకును హోమమును జరిపించు వాఁడవు; లేక యాగార్హ లయిన దేవతల నందఱిని బిలుచుకొని వచ్చువాఁడవు నగు నీవు యజ

మానుని విషయమయి ఋత్విజుల చేత నిలుపఁ బడితివి. లేక ఇంద్రాది దేవతల చేత నిలుపఁ బడితివి. ఆని కానియర్థము॥

కణ్వపుత్ర మేధాతిథి ఋషి- తక్కినవి పూ. స.

౩ అగ్నిందూతం వృణీమహే హోతారం విశ్వవేదసం। అస్య యజ్ఞస్య సుక్రతుం॥

దేవతలకు దూతయు దేవతలను బిలుచుకొని వచ్చువాఁడును సమస్తము నెఱింగినవాఁడు లేక సకల ధనములకుఁ జోటయిన వాఁడునగు నగ్నిని సేవించుచున్నాము- ఈ యజ్ఞము నడిపించువాఁడు లేక మంచిజ్ఞానము కల వాఁడునగు నిన్ను నోయగ్నీ! సేవించుచున్నాము.

(క్రతు=యాగము-కార్యము-జ్ఞానము.)

భరద్వాజఋషి-ఛందోదేవతలు పూర్వవత్తు.

౪. అగ్నిర్వ్యక్తాఖ్యే జంఘనద్ధ్వినస్యర్విపన్యయా। సమిద్ధశ్చక్రఆహుతః

(స్తుతికర్తలకు) ధనము కోరినట్టి (లేకహవీరూప) ధనమును దనకుఁ గోరుచున్న యగ్ని మాచేఁ జేయఁ బడిన స్తుతి మంత్రముచేత స్తుతింపఁ బడుచు లోక కంటకులైన రాక్షసులను లేక చీఁకట్లను మాటి మాటికి లేక మిక్కిలిగా నశింపఁ జేయుఁగాక. ఆ యగ్ని యెట్టివాడంటే బాగుగ ప్రజ్వలింపఁ జేయంబడినవాఁడు. ప్రకాశించువాఁడు (హవిస్సులచే)ఁ బిలువంబడినవాఁడు ॥

ఉశనస ఋషి-ఛందోదేవతలు పూర్వవత్తు.

౫. ప్రేష్ఠం వోఅతిథిం స్తుషే మిత్రమివప్రియం। అగ్నేరథంన వేద్యం॥

(మాకు) నత్యంత ప్రియుఁడవగుచు, అతిథివలె నందఱిచేతను బూజింపఁ బగిన వాఁడవు స్నేహితునిం బోలి ప్రీతిని గలిగించు వాఁడవు రథముపలె ధనముతో నిండియున్న వాఁడవునగు నిన్ను నో యగ్నీ! నేను (ఉశనస బుషి.) స్తుతించు చున్నాను.

(ఋగ్వేదములో అగ్ని అని సామవేదములో అగ్నే అని పాఠభేదము కలదు.)

సుధీతిపుర మిశ్రులు బుషులు-ఛందోదేవతలు పూర్వవత్.

౬. త్వంనో అగ్నేవరుణస్యవిద్వాన్ దేవస్యహేళోఽవయాసిసీష్ఠాః। యజిష్ఠోవహ్నితమఃశోశుచానోవిశ్వాద్వేషాంసిప్రముముగ్ధ్యస్మత్॥

ఓ యగ్నీ! నీవు అనేకులయిన శత్రువులనుండి (అరాతి=ఇవ్వనివాఁడు అని వ్యు॥) పలువిధములగు ధనములతో మమ్ము రక్షింపుము. మఱియు మనుష్యుడగు శత్రువునుండి మమ్ము రక్షింపుము॥

భరద్వాజబుషి. -ఛందోదేవతలు పూర్వవత్.

౭. ప్రహ్యగ్నే ప్రవాణితేఽగ్నఇత్తేతరా గిరఃఏభిర్వర్ధాస ఇన్దుభిఃఁ॥

ఓ యగ్నీ! నమ్మ్ము నీకొఱకు స్తుతులను నీ విధముగాఁ జక్కగాఁ బఠించు చున్నాను॥ (అస్తుతులను వినుము) ఇతరులు (అసురులు) చేయుస్తుతులను గూడ వినుము॥ (వచ్చి) ఈ సోమములతో వృద్ధి నొందుము॥

కణ్వగోత్ర వత్సబుషి -ఛందోదేవతలు పూర్వవత్.

౮. ఆతేవతోఽగ్నయనోభరాయయమత్పరమాచ్చిత్సధస్థాత్। అగ్నేత్వాంకామయేగిరా॥

వత్సబుషి నీయొక్క మనస్సు నుత్కృష్టమైన (అనగా నన్నిఁటిలో గొప్పదగు) ద్యులోకము నుండి యో యగ్నీ! ఆకర్షించుచున్నాఁడు- (= లాగుకొను చున్నాఁడు) ఓ యగ్నీ! నిన్ను నేను (వత్సబుషి) స్తుతివాక్కు-తోఁ బ్రార్థించుచున్నాను-(మొఁది వాక్యము పరోక్షము-క్రిందివాక్యము ప్రత్యక్షము—ఇట్లొ ఒకే మంత్రమున ప్రత్యక్ష పరోక్ష వాక్యములు క్రిందు మొఁదయి యుచ్చటచ్చట నుండునని గ్రహింప వలెను)

భరద్వాజబుషి - ఛందోదేవతలు పూర్వవత్తు.

౯. త్వామగ్నే పుష్కరాదధ్యథర్వా నిరమన్థత। మూర్ధ్నో విశ్వస్య వాఘతః ॥

ఓ యగ్నీ! అథర్వబుషి శిరస్సునఁ బ్రభానమైనట్టి సర్వజగత్తునకు నాధార మైనట్టి పుష్కరపర్ణమందు—(అరణులు రాపాడినభాగము-అరణి=జమ్మి-రావి-కఱ్ఱలతో చేసిన వస్తువులు ఆరెంటిని రాపాడించి యగ్నిని బుట్టింతురు) నిన్ను బుట్టించెను॥

వామదేవ బుషి- ఛందోదేవతలు పూర్వవత్తు.

౧౦. అగ్నే వివస్వదా భరాస్మభ్యమూతయే మహే। దేవోహ్యసినో దృశే ॥

ఓ యగ్నీ నీవు మాయొక్క గొప్ప రక్షణము కొరకు స్వర్గాదిలోక నివాస హేతువగు నీకర్మను సంపాదించుము ఏమంటే—నీవు మాకుఁ జూచుటకుఁ బ్రకాశమానుఁడవై యున్నావు (అనఁగా నీవే విశేషముగా గార్హపత్యాద్యగ్ని రూపుడవై మాకుఁ గనిపించుచున్నావు కనుక నిన్నే ప్రార్థించుచున్నాను) (గార్హపత్యము-ఆహవనీయముదక్షిణాగ్ని, యని మూఁడు)

ఇట్లు పఠమాధ్యాయమందు పఠమ ఖండము సమాప్తము.

౧ అధ్యాయము

౨ ఖండము.

—:♦:—

ఆయుంజ్ఞ్వాహిబుషి-ఛందోదేవతలు పూర్వవత్తు.

౧౧. ౧ ౩ ౧ ౩ ౧ ౩ ౧ ౩ ౧ ౩
నమస్తే అగ్న ఓజసే గృణన్తి దేవకృష్టయః। అమైే రమిత్ర మర్దయ॥

ఓ యగ్నిదేవా! నీకొఱకు మానవులు (అనఁగా యాగకర్తలు తమబలము కోరి) నమస్కార శబ్దమును బలుకు చున్నారు. నీవు నీ బలముతో శత్రువును నశింపఁ జేయుము॥

వామదేవబుషి -ఛందోదేవతలు పూర్వవత్తు.

౧౨. ౩ ౨ ౩ ౧ ౩ ౨ ౩ ౧ ౩
దూతంవోవిశ్వవేదసగ్ం హవ్యవాహమమర్త్యం॥ యజిష్ఠమృఞ్జసేగిరా॥

సకల ధనములు కలట్టి, (సర్వము నెంఱిగినట్టి కాని), హవిస్సులను మోసి కొని పోవునట్టి, మరణధర్మము లేనట్టి,—అత్యన్త యాగశీలుండగు నట్టి (దేవత లకు) దూత యగునట్టి, నిన్ను నోయగ్నిదేవా! నేను (వామదేవబుషి) వృద్ధినొం దించుచున్నాను. లేక అలంకరించుచున్నా ను॥

ప్రయోగబుషి -తక్కినవి పూర్వవత్తు.

౧౩. ౧ ౩ ౩ ౩ ౩ ౧ ౩ ౩ ౨
ఉపత్వాజామయోగిరో దేదిశతీర్ష్ణావిష్కృతం॥ వాయోరనీకే అస్థిరన్॥

ఓ యగ్నీ! యజమానునికై, హవిస్సులు సమకూర్చు చున్న స్తుతివాక్కులు అక్క సెల్లెండ్ర వలె నీ గుణములను బ్రకటించుచు, నిన్ను సేవించుచున్నవి. వాయు సమీపమందు నిన్ను సమీపించి యున్నవి॥

మధుచ్ఛందబుషి-శేషముపూర్వవత్తు.

౧౨. ఉపత్వాగ్నే దివేదివే దోషావస్తర్ధియావయమ్ । నమోభరన్త ఏమసి॥

ఓ యగ్నీ! మేము (యాగకర్తలమని తా॥) ప్రతిదినమందును రాత్రిం బవళ్లు బుద్ధితో నమస్కార వాక్కును బలుకుచు నీ సమీపమును బొందుచున్నాము.

శునశ్శేఫబుషి పూ. స.

౧౩. జరాబోధ తద్విద్విడ్డే విశేవిశేయజ్ఞియాయ। స్తోమగ్రుద్రాయ దృశీకం॥

స్తుతిచేత బోధింపఁబడినవాఁడా! అగ్నీ! ఆయాయజమానునను గ్రహించుటకై యజ్ఞము జరిపించుటకొఱకా దేవయాగ గృహమును బ్రవేశింపుము భయంకరుఁడవయిన నీకొఱకు చక్కని స్తోత్రమును (వ్రజమానబుషి) చేయుమన్నాఁడు.

మేధాతిథిబుషి పూ. స.

౧౪. ప్రతీత్యం చారుమధ్వరం గోపీథాయప్రహూయసే। మరుద్భిరగ్న ఆగహి॥

ఓ యగ్నీ! ఏయజ్ఞము లోపము లేనిదగునో దానినిగూర్చి సోమపానము కొఱకు (గో=సోమము) నీవు గట్టిగా బిలువఁబడుచున్నావు కనుక ఆయాగము నకు మరుత్తులతోఁగూడిరమ్ము.

శునశ్శేఫఋషి ప్రా. స.

౧౭. అశ్వం నత్వావారవన్తం వన్దధ్యాగ్నిం నమోభిః సమ్రాజన్తమధ్వరాణాం॥

యజ్ఞములకుఁ జక్రవర్తియనందగు నగ్నిని నిన్ను స్తుతులతో తోకగల గుఱ్ఱమును స్తుతించునట్లు స్తుతింపఁబ్రవర్తిల్లుచున్నాము. (అనఁగాఁదోకగల గుఱ్ఱము తనతోకతో నీఁగలను దోలునట్లు జ్వాలలతో శత్రువులను దోలుదుననితా॥)

ప్రయోగఋషి - శేషంపూర్వవత్తు.

౧౮. ఔర్వభృగువచ్ఛుచిమప్నవానవదాహువే। అగ్నిం సముద్రవాససం॥

సముద్రమధ్యమందున్నట్టి (అనఁగా బడబాగ్ని) పవిత్రమయినట్టి యగ్నిని ఔర్వభృగుఋషివలెను, నప్నవానఋషివలెను బ్రార్థించుచున్నాను.

ప్రయోగఋషి - శేషంసమానము.

౧౯. అగ్నిమిన్ధానో మనసాధియగ్ం సచేతమర్త్యః। అగ్నిమిన్ధే వివస్వభిః

మనుష్యుఁడు అగ్నిని (కఱ్ఱలతో) ప్రజ్వలింపఁజేయుచు మనసుతో శ్రద్ధకలిగి (కాలమందు) కర్మను ఆచరించును. ఋత్విజులచేత నగ్నిని ప్రజ్వలింపఁజేయును. (ఋగ్వేదములో ఇన్ధేకు బదులు ఈధే-అని పాఠము)

వత్సఋషి - శేషముపూర్వవత్తు.

౨౦. ఆదిత్పత్నస్య రోచతోజ్యోతిః పశ్యన్తి వాసరం పరోయదిధ్యతే దివి॥

ద్యులోకముమీఁదిభాగమునందు నెపుడే వైశ్వానరుఁడు (అనఁగా సూర్యుఁడు పాగ్ని) దీపించుచున్నదో ఆ వెంటనే, పురాతనమైనట్టి, గమనించునట్టి, యింద్రుని యొక్క పగఁటిని గలిగించునట్టి తేజస్సును జనులందఱు చూచుచున్నారు. లేదా- పగలంతయుఁ జూచుచున్నారని కాని అర్థము

ప్రథమాధ్యాయమున ద్వితీయఖండము, సమాప్తము.

—*|*—

౧ అధ్యాయము.

౩ ఖండము.

—:-o-:—

ప్రయోగఋ షి-ఛందోదేవతలు ఖండమంతటికిని పూర్వసమములు.

౧. అగ్నిం॑వో వృధన్త॒మధ్వ॑రాణాం పురూ॒తమం॑। అచ్ఛ॑నప్త్రే॒ సహ॑స్వ॒తే॥

హింసా రహితములైన బలులకు బద్ధుపై యున్న, బలవంతుఁడైన జ్వాలలతో మిగుల వృద్ధినొందుచున్న, యగ్నికి ఓ ఋత్విజులారా! మీరు అభిముఖులుకండు॥

భరద్వాజర్షి-ఛందస్సుదేవత.

౨. అగ్నిసై॒ గ్మేనా॒ సచి॑పాయగ్ సద్వి॒శ్వం నా॑భత్రి॒ణం। అగ్నిర్నో॑ వగ్ స॒తేర॑యిం

ఈయగ్ని తీక్ష్ణమైన తేజస్సుతోఁ బ్రపంచము నంతటిని దినునట్టి (రాక్షసాదు లను) నశింపఁ జేయుఁగాక॥ మఱియు మాకొఱకు నీయగ్ని ధనము నిచ్చుఁగాక॥

(యంసతే కుయాసతే అని-వంసతే- కు-వసతే అని ఋగ్వేద పాఠము)

వామదేవఋషి ॥

౧౨ ౩౨ ౩ ౨౬ ౩౨ ౩ ౧౨౩౧ ౨౮ ౩౧౨ ౩౨ ౩౧౨
౫౩. అగ్నేమృడ మహాగ్ అస్యమ ఆదేవయుం జనం। ఇయేథ బర్హా రాసదమ్ ॥

ఓ యగ్ని! మమ్ము సుఖింపఁ జేయుము. ఆ నీవు గొప్పవాఁడ వయియున్నావు ఏ నీవు గమనశీలుండవై దేవతలఁ గోరుచున్న యజమానుని దర్భలమీఁదఁ గూరు చుండుటకై వచ్చుచున్నావో (ఆ నీవని పూర్వాన్వయము)

వశిష్ఠఋషి.

౨ ౩౧౨ ౩౧ ౨ ౩౧ ౨ ౩౧ ౨ ౩౧ ౨ ౩౧ ౨
౫౪. అగ్నేరక్షాణో అగ్రహసః ప్రతిష్మ దేవరీషతః ॥ తపిష్ఠైర జరోదహా ॥

ఓ యగ్ని! నీవు మమ్ములను బాపమునుండి రక్షించుము॥ మఱియు నో దేవా ముదిమిలేని నీవు హింసకులగు (శత్రువులను) మిగులఁ దాపకరములైన తేజస్సుల తో దహించుము॥

భరద్వాజఋషి ।

౧౨ ౩౧ ౨౮ ౨౮౧ ౨ ౩౧౨ ౨౩౧ ౨ ౩౧౨
౫౫. అగ్నేయజ్ఞేభి రాహుతశ్చికిత్వాన్ దేవసాధనః ॥ రథంవహాస్యృతపః ॥

ఓ దేవా! అగ్ని! యే నీ యశ్వములఁ దనధువ్రఁయినవో ఆ యశ్వములను రథమందుఁ బూన్పుము. వేగవంతములైన యా గుఱ్ఱములు పూర్తిగా రథమును మోయం గలవు॥

వశిష్ఠ ఋషి ।

౨౬. నిత్వాన క్ష్య విశ్పతే ద్యుమన్తం ధీమహే వయం । సువీరమగ్న ఆహుతః ।

సమీపింప దగియున్నట్టి, ప్రజలను బాలించునట్టి, యజమానులందఱి చేతను బిలువంబడునట్టి, యో యగ్ని! దీప్తిమంతుఁడవును శుభమయిన స్తుతిక ర్తలుకలట్టి నిన్ను మేము నిలిపియున్నాము॥

విరూప ఋషి ॥

౨౭. అగ్నిర్మూర్ధా దివఃకకుత్పతిః పృథివ్యా అయం । అపాగ్ రేతాగ్ సి జిన్వతి ॥

దేవతలలో శ్రేష్ఠుండును, ద్యులోకమునకు ఉన్నతుండును, (ఆబోతుభుజములమీఁద నున్న మాంసపుకండకు-ककुత్తని పేరు. ద్యులోక మనెడు వృషభమునకు ककुత्तువలె నున్నతముగా నున్నాఁడని తా ॥) భూమికిఁ బాలకుండునగు నీ యగ్ని స్థిర చర జంతు జాలమును బ్రీతి నొందించుచున్నాఁడు॥

శునశ్శేఫ ఋషి ॥

౨౮. ఇమమూషు త్వమస్మాకగ్ ససిం గాయత్రం నవ్యాగ్ సం । అగ్నే దేవేషు ప్రవోచః ॥

ఓ యగ్నీ! నీవు మా సంబంధమైన యీ యెదుటనున్న హవిర్ధానమును అత్యంత నూతనమైన గాయత్రీ ఛందస్సుకల స్తుతివాక్కును దేవతల యెదుటను బలుకుము॥

గోపవన ఋషి ॥

౨౯. తంత్వాగోపవనో గిరా జనిష్టదగ్నేఅఙ్గిరః ॥ సపావక శ్రుధీహవమ్ ॥

ఓ యగ్నీ! గోపనబుషి స్తుతిచేత ఆ నిన్ను వృద్ధినొందించుచున్నాఁడు॥ సర్వత్ర గమనించునట్టి లేక అంగిరసుల గోత్రమందుఁ బుట్టినట్టి యో యగ్నీ! (పావక=శుద్ధిచేయువాఁడా!) (గోపవనర్వి) యూహ్వానమును వినుము॥ (యంత్వా అని ఋగ్వేదులపాఠము)

వామదేవబుషి.

౨౩౧౨ ౩౨౩౨౩ ౧ ౨ ౨౩౧౨ ౩౧౨
౩౦. పరివాజపతిః కవిరగ్నిర్హవ్యాన్యక్రమీత్। దధద్రత్నానిదాశుషే॥

అన్నములను బరిపాలించువాఁడును, మేధావియు, హవిస్సులనిచ్చిన యజమానునకు శ్రేష్ఠధనముల నిచ్చునట్టి యగ్ని హవిస్సులను అందుకొను చున్నాఁడు॥

కణ్వబుషి-సూర్యదేవత,ఛందస్సుపూర్వవత్.

౨౩ ౨ ౩౧౨ ౩౧ ౨ ౩౧౨ ౩౧ ౨ర ౩౧ ౨
౩౧ ఉదుత్యం జాతవేదసం దేవం వహన్తి కేతవః। దృశే విశ్వాయసూర్యం॥

బండాలవలె సూర్యునకు జ్ఞాపకములైన సూర్యాశ్వములు లేక సూర్య కిరణములు సమస్తలోకమును దర్శించుటకై (అనఁగా జనులందఱకు జూచుటకు) ధనములను బుట్టించునట్టి ఆప్రసిద్ధుఁడైనసూర్యనిమ్మాఁది కెత్తి పట్టుకొన్నవి.

మేధాతిథిబుషి.

౩౨౩౧ ౨ర ౩౧౨ ౩ ౨ ౩౧ ౨ ౩౧ ౨
౩౨. కవిమగ్నిముపస్తుహి సత్యధర్మాణమధ్వరే దేవమమీవచాతనం॥

ఓ స్తుతికర్తలారా! మేధావంతుఁడును, సత్యవచనము కల ధర్మముకలవాడును, హింసకులైన శత్రువులు మొదలగు వారిని జంపువాఁడు, నగు నగ్నిని యజ్ఞమందుస్తుతింపుఁడు॥

సింధుద్వీపుడు లేక అంబరీషుఁడు కాక తృతఆప్తుఁడుగానిబుషి.

53. శంనో దేవీరభిష్టయే శంనోభవన్తుపీతయే॥ శంయోరభిస్రవన్తునః

దేవతా రూపములైన యుదకములు మాకు (పాప పరిహారము ద్వారా) సుఖములఁ గలిగించుఁగాక॥ మఱియు మాపానమునకు సుఖములగునుగాక॥ పుట్టిన రోగములను (శం=పుట్టిన రోగములు) శాన్తింపజేయుఁగాక॥ పుట్టిన రోగముల ను (యోఃపుట్టని రోగముల) వేఱుగా నుంచుఁగాక॥ లేక దూరముగాఁ బోఁ ద్రోయుఁగాక॥

ఊశనస్షి.

౫౪. కస్యనూనం పరీణసిధియోజిన్వసిసత్పతే। గోపాతాయస్యతేగిరః॥

సత్పురుషులఁ బాలించువాఁడా! ఓ యగ్నీ! ఇపుడు ఎట్టి జనుని బ్రహ్మ గర్మలను బ్రీతి నొందించుచున్నావు? (బ్రహ్మ=వేదము వైదిక కర్మలనితా॥) ఏ నీసంబంధమయిన స్తుతులు, గోవులలాభమున కగుఁగాక॥ (కనుక నీవెక్కడ నున్నావని తా॥) లేక? ఓ యగ్నీ! యెవరికర్మల నిపుడు నీవు ప్రీతిఁజెందించు చున్నావు? (ఇతరులెవరివికావు మా కర్మలనేయని తా॥)

ఇట్లు ప్రథమాధ్యాయతృతీయ ఖండము సమాప్తము॥

—:-o-:—

౧ అధ్యాయము,

౪ ఖండము.

—*౪*—

శంయుబుషి-అగ్ని దేవత, ఛందముపూర్వావతు.

౩ ౧ ౩ ౩ ౧ ౩ ౩ ౧ ౩ ౩ ౧ ౩ ౧ ౩ ౧ ౩ ౧ ౩ ౧ ౩ ౧ ౩ ౧
౩౯. యజ్ఞాయజ్ఞావోఅగ్నయే గిరాగిరాచదక్షసే। ప్రప్రవయ మమృతం జాత
౩ ౧ ౩ ౧ ౩ ౧ ౩ ౧ ౪ ౩
వేదసం ప్రియం మిత్రం నశగ్ంసిషమ్॥

ఓ స్తుతికర్తలారా! మీరుసర్వ యజ్ఞములందును వృద్ధినొందిన యగ్నికొ అను స్తుతి రూపమయిన వాక్కతో స్తుతిచేయుఁడు, మేమును మరణధర్మము లేనట్టి, సర్వభూతముల నెఱుఁగునట్టి, ప్రియ మిత్రునివంటి, యగ్నిని మాటి మాటికి స్తుతింతుము లేక ఓ స్తుతికర్తా! నీవు స్తుతిచేత నగ్నిని వృద్ధిపఱచిన మేమా యగ్నిని స్తుతింతుమని కాని యర్థము।

భర్గబుషి-ఛందో దేవతలు, పూర్వావతు.

౧ ౧ ౩ ౩ ౧ ౩ ౩ ౧ ౩ ౩ ౧ ౩ ౩ ౧ ౩ ౩ ౧ ౩ ౩ ౧ ౩ ౩ ౧
౩౯. పాహినోఅగ్నఏకయాపాహ్యు౩తద్వితీయయా। పాహిగీర్భిస్తి సృభిరూర్జాపతే
౩ ౧ ౩ ౧ ౩ ౧
పాహిచతసృభిర్వసో॥

ఓ యగ్ని! మమ్మలను ఒక్క ఋక్కతో (అనఁగా మంత్రముతో) రక్షింపుము-మఱియు రెండవ ఋక్కతో రక్షింపుము॥ మూడు వాక్కలతో ఓ అన్నపతీ! రక్షింపుము.? నాలుగు ఋక్కలతో కాపురమున కాధార భూతుండవయిన యగ్ని! మమ్మ రక్షింపుము॥

శంయుఃఋషిః.

౩౭. బృహాద్భిరగ్నే అర్చిభిః శుక్రేణ దేవశోచిషా। భరద్వాజే సమిధానో
యవిష్ఠ్య దీదిహి॥

ఓ దేవా! అత్యంత యౌవనశాలీ! పవిత్రము చేయువాఁడా! అగ్నీ! నిర్మలమయిన కాంతితో నా (అన్నదమ్ములఁడైన) భరద్వాజుని విషయము ప్రజ్వలించుచు నీవు గొప్పవగు తేజస్సులతో మాకొఱకు ధనముతోఁ గూడునట్లు ప్రకాశింపుము॥

వశిష్ఠఋషిః.

౩౮ త్వేఅగ్నే స్వాహుత ప్రియాసస్తనూరయః యన్తారోయే మఘవానో
జనానామూర్వదయన్తగోనాం॥

(యజమానులచేత)ఁ జక్కగా హోమము చేయఁబడిన యగ్నీ! నీయొక్క స్తుతికర్తలు ప్రియులయి యుందురుగాక॥ ధనవంతులయిన యే దాతలు మాసంఘమునకు గో సమూహమును ఇచ్చుచున్నారో వారు (నీకుం బ్రియులగుదురుగాకని పూర్వాన్వయము.)

భరద్వాజఋషిః.

౩౯ అగ్నేజరితర్విశ్పతి స్తపానోదేవరక్షసః। అప్రోషివాన్గృహపతే మహాగ్
అసి దివస్పాయుర్దురోణయుః॥

ఓ యగ్నీ! దేవా! స్తుతింపఁదగినవాఁడా! నీవు ప్రజలకుం బాలకుఁడవును, రక్షసులకు సన్తాపము కలిగించు వాఁడవు నగుచున్నావు॥ (యజమాని) గృహా

మును బాలించువాఁడా! అగ్నీ! (యజమానుఁ) నిల్లు విడువనివాఁడవగుము గొప్పగాఁ బూజింపఁదగియున్నావు. ద్యులోకమునుఁబాలించు వాఁడవు (యజమాని) గృహమందు సదా నివసించువాఁడవు నగుచున్నావు॥

ప్రస్కణ్వ ఋషి।

ఋం. ౧౩౧౩౩ ౧౩౧౩ ౩౨ ౩౧౩౧ ౩౩౧
అగ్నేవివస్వ దుషసశ్చిత్రగ్ రాధోఅమర్త్య। ఆదాశుషే జాతవేదోవహా
౩ ౩౩ ౩౩౧ ౩౩౧
త్వమద్యాదేవాగ్ ఉషర్బుధః॥

ఓ యగ్నీ! ఉషోదేవతయొక్క సమీపమునుండి ధనమును, హవిస్సుల నిచ్చు యాగకర్తకు నీవు తెచ్చియిమ్ము॥
మరణ ధర్మము లేనట్టి సమస్త భూతముల నెఱింగినట్టి అగ్నీ! విశేషనివాసముతో గూడిన నానా విధమయిన ధనమును ఇమ్ము॥ ఈ దినమందుఁ బ్రొద్దుతిరుకాలమున మేల్కొన్న దేవతలను, దీసికొని రమ్ము॥

తృణపాణి ఋషి॥

ఋం. ౧ ౩౩ ౩ ౩ ౩ ౩౧ ౩౧ ౩౨
త్వంనశ్చిత్ర ఊత్యా వసోరాధాగ్ సి చోదయ। అస్యరాయస్ఖ మగ్నే రథీ
౩ ౩ ౩ ౩ ౩ ౩౧ ౩౨
రసి విదాగాధం తుచేతునః॥

నివాసమునకుఁ గారణమైనయగ్నీ! చూడఁదగిన నీవు రక్షణముతోఁగూడ ధనములను మాకుఁ గలిగింపుము. ఈకనిపించుచున్న ధనమునకు నీవు అధికారివగుచున్నావు. (కనుక మాకుధనములిమ్మని తా॥) మాసంతానముకొఱకుఁ బ్రతిస్థను (అనఁగా స్థిరముగానుంటకని తా॥) శీఘ్రముగాఁగలిగింపుము.

విరూపబుషి.

౪౨. త్వమిత్సప్రథా అస్యగ్నే త్రాతర్బుతః కవిః। త్వాంవిప్రాస స్సమిధాన దీదివ ఆవివాసన్తి వేధసః॥

ఓయగ్ని ! రక్షకా ! సత్యమయినట్టి, కవిత్వమైనట్టి, నీవేఅన్నివిధముల గొప్ప ఘాడవయియున్నావు. చక్కగా మండుచు వెలుఁగుచున్నయగ్ని ! నిన్ను మేధావంతులగు స్తుతికర్తలు ప్రార్థించుచున్నారు.

శునశ్శేపబుషి.

౪౩. ఆనోఅగ్నే వయోధృధగ్ రయింపావక శగ్ధ్యమ్। రాస్వాచన ఉప మాతే పురుస్పృహగ్ సునీతి సుయశస్తరం॥

శుద్ధిసిజేయునట్టియోయగ్ని ! అన్నమును వృద్ధిచేయునట్టి, స్తుతింపఁబడునట్టి ధనమును మాకుఁదెచ్చియిమ్ము. అట్టియగ్ని ! మాకు మంచినీతితోఁ బలువురు కోరందగిన అత్యధికకీర్తిమంతమైన ధనమును ఇమ్ము.

సౌభరిబుషి.

౪౪. యోవిశ్వాదయతే వసుహూతా మంద్రో జనానాం। మధ్వోర్న్న పాత్రా ప్రథమాన్యస్మై ప్రస్తోమా యంత్వగ్నయే॥

దేవతలంబిలుచునట్టి, సంతోషమును గలిగించునట్టి, యేయగ్ని సమస్తధన ములను జనులకొఱకు నిచ్చుచున్నాఁడో ఆయగ్నికొఱకు సోమముయొక్క ముఖ్య ములగు పాత్రలవలె స్తుతులు చెందుచున్నవి.

ప్రథమాధ్యాయమునఁ జతుర్థఖండము పూర్ణము.

—:♦:—

౧ అధ్యాయము

౫ ఖండము.

వామదేవఋషి. ॥

ఋ౫. ఏనావో అగ్నిం నమసోర్జో నపాతమా హువే। ప్రియం చేతిష్ఠమరతిం
స్వధ్వరం విశ్వస్య దూతమమృతం॥

బలమునకుఁ బుత్రుఁడును, అధికప్రజ్ఞావంతుఁడును స్వామియు లేక గమన శీలుండును, మంచియాగములు కలవాఁడును, సర్వయజమానులకును దూతయగు వాఁడు, నిత్యుఁడునయిన యగ్నిని యీస్తోత్రముతో నీస్తుతికొఱకు లాలా! మాకొఱకుఁ బిలుచుచున్నాను.

భర్గఋషి.

ఋ౬. శ్వేషు వనేషు మాతృషు సంత్వమర్తాసఇన్ధతే। ఉత్తద్యో హవ్యం వహసి
హవిష్కృత ఆదిద్దేవేషు రాజసి ॥

ఓయగ్నీ ! వనములందు, తల్లులందును, నిద్రించు చున్నావు. (అనఁగా నున్నావని తా॥) అట్టినిన్ను మనుష్యులు(అధ్వర్యుఁడు మొదలగు ఋత్విజులని తా॥) మథించి నిన్నుఁ బుట్టించుచున్నారు. (ఇచట తల్లులయిన వనములని విశేషముగాఁ జేసి వనములంటే కఱ్ఱలని తాత్పర్యముచెప్పిన బాగుండును. భాష్యశైలి యట్లు లేదు.) పిన్నటవృద్ధినొందిన నీవు మాంద్యము లేనివాఁడవై, యజమానునిహవిస్సుల నందుకొన్నవాఁడవై, హవిస్సులను (దేవతలకు)ఁ జేర్చుచున్నావు. అతర్వాతనే దేవతలమధ్యను విరాజిల్లుచున్నావు.

సౌభరిబు షి.

౪౭. ౧౨ ౩ ౧౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౨ ౩ ౧ ౨ ౩ ౨ర ౩
అదశ్కగాతు విత్తమో యస్మిన్వ్రతా న్యాదధుః । ఉపోషు జాతమార్యస్య
౧౨ ౩ ౧ ౨ ౩ ౧౨
వర్ధనమగ్నిం నక్షన్తునోగిరః ॥

ఏయగ్నియందు వ్రతములు (అనఁగాఁ గర్మలు.) యజమానులు కూర్చుచున్నారో, చక్కగా మార్గము లెఱింగినట్టి యాయగ్ని ఉద్భవించెను. చక్కగాఁబుట్టిన ఆర్యుని (అనఁగా నుత్తమవర్ణము కలవాఁడు.) వృద్ధిపొందించుచున్నట్టియగ్నిని మాస్తుతి వాక్కులు సమీపించుఁగాక.

మనుబుషి.

౪౮. ౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨
అగ్నిరక్ష్ణే పురోహితో గ్రావాణో బర్హిరధ్వరే । ఋచాయామి మరుత్తో
౨ ౩ ౨ ౩ ౧ ౨
బ్రహ్మణస్పతే దేవాఅవో వరేణ్యమ్ ॥

స్తోత్ర, శస్త్ర(స్తుతిమంత్రములలోనే యొకవిధమయినయుచ్చారణకలది.) రూపమయిన యాయజ్ఞమందు (గానరూపస్తోత్రమే శస్త్రము) అగ్ని ఉత్తరవేదియందు ఋత్విజులచే అభిషవమునకు శిలలును దర్భలును ఎట్లు ముందుంచఁబడినవో యట్లు

ఉంచంబడినవై యుండెను. ఓమరుత్తులారా ! స్తోత్రపాలకుఁడా ! (బ్రహ్మణస్పతియని యొక దేవత) ఇంద్రాదిదేవతలారా ! సేవింపఁదగిన రక్షణమునుగోరి సూక్తరూపమయిన స్తుతిమంత్రముతో మిమ్ములను బ్రార్థించుచున్నాను.

సుదీతిబుషి-లేక పురుమీఢుఁడు-లేక సకంభుఁడు.

౧౯. అగ్నిమీడిష్వావసే గాథాభిశ్శీరశోచిషం। అగ్నిర్రాయే పురుమీఢశ్రుతం
నరోగ్నిః సుదీతయే ఛర్దిః ॥

ఓపురుమీఢర్షీ ! పడుకొనియుండు స్వభావముకల కాంతులుకలవాఁడైన యగ్నిని రక్షణమునిమిత్తమై స్తుతిమంత్రములతో స్తుతింపుము. వినంబడిన యాయగ్నిని యితరయజమానులుకూడ స్తుతింతురు. కనుక సుదీతిబుషికొఱకు అగ్ని నీచేత స్తుతింపఁబడినవాఁడై గృహమునిచ్చుంగాక. (అని యీవాక్యము సుదీతి పురుమీఢునితో ననుచున్నాఁడు.)

ప్రస్కణ్వబుషి-బృహతీఛందము, అగ్నిదేవత.

౨౦. శ్రుధిశ్రుత్కర్ణ వహ్నిభిర్దేవైరగ్నే సయావభిః। ఆసీదతు బర్హిషమిత్రో
అర్యమా ప్రాతర్యావభి రధ్వరే ॥

వినసమర్థమైన చెవులుకలయోయగ్నీ ! మావాక్కును వినుము. మిత్రదేవుఁడు అర్యముఁడు ఉదయకాలమందుఁజేయు సవనమందువచ్చు నితరదేవతలతోఁగూడ యాగమునిమిత్తములగు దర్భలమీఁదను గూరుచుండ్రుగాత.

సౌభరఋషి బృహతీఛంద-అగ్ని దేవత.

౫౯. ప్రప్రాయో వాసో అగ్నయేవ ఇద్యోనమజ్మనా। అనుమాతారం పృథివీంవివాచ
పృథే తథానాకస్య శర్మణి॥

దివోదాసుని చేత నాహ్వానింపఁబడిన (= పిలువఁబడిన) పరమైశ్వర్యముకలిగి ప్రకాశించు నగ్నిలోకమాత యయిన భూమిని (దేవతలకు హవిస్సులనిచ్చుటకై) మిగుల బ్రేరించుచున్నాఁడు. ఏమంటే ఈయగ్ని దివోదాసుఁడు బలముతో నాహ్వానించెను. కనుక ఈయగ్ని స్వర్గగృహమందునే (అనఁగా దనయింటనే) ఉండెను.

మేధాతిథి-మేధ్యాతిథి యిద్దఱుఋషులు। బృహతీఛందస్సు-ఇంద్రుడు, దేవత.

౫౦. అక్రోన్న అధవా దివో బృహతో రోచనాదధి। అయాఽవర్ధస్వ తన్వాగిరా
మమాజాతా సుక్రతోపృణ॥

ఇష్టుడు భూమినుండి, మరియు ద్యులోకమునుండి, గొప్పదయిన స్వర్గమునుండి కాని వచ్చి, యీవిస్తరించిన నాస్తుతివాక్కుతో నింద్రుఁడా! వృద్ధిపొందుము. మంచికర్మలుసేయు నింద్రుఁడా! మావారలయిన జనులను ఇష్టఫలములతో పృష్టినొందించుము

విశ్వామిత్రఋషి-బృహతీ ఛందస్సు-అగ్ని దేవత॥

౫౧. కాయమానో వనాత్వం యన్మాతృరజగన్నపః। నతదస్తిప్రమీమసే
నివర్తనం యదీదగే సన్నిహాభువః॥

ఓయగ్నీ ! వనములను భక్షింపఁగోరుచున్న నీవు ఏకారణమువల్ల వాటిని విడచి తల్లులయియున్న యుదకములను బొందితివో, ఆకారణమువల్ల అక్కడనే నీయొక్క యునికి దానియందే నాశనమును గనఁబడుచున్నది. అది మాకు సహింపదు. (=మేము ఇష్టపడమని తా॥) ఏ ఁంటే ఏకారణముచేత దూరముగా (అదృశ్యరూపమున) నున్ననీవు ఇచట మాయరణులయిన కట్టలందు ఉద్భవించుచున్నావో ఆకారణమువల్ల నీవుదూరముగానున్నావంటే మేమిష్టపడము. (నీవు లేకుంటే యాగము నడవదని తా॥)

కణ్వబుషి- బృహతీఛందస్సు-అగ్నిదేవత.

౫ర. నిత్వామగ్నేమనుర్దధే జ్యోతిర్జనాయ శశ్వతే। దీదేథ కణ్వ బుత
జాత ఉక్షితో యంనమస్యన్తి కృష్టయఃఁ॥

ఓయగ్నిదేవా ! ప్రకాశరూపమును మనువు ప్రజలకొఅకుఁగలిగించెను. (దేవయజనస్థానమందు నిలిపెనని తా॥) ఓయగ్నీ ! నీవు యాగమునిమిత్తము పుట్టి హావిస్సులతోఁ దృప్తినందింపఁబడి కణ్వబుషియందు (నాయందని తా॥) దీపించుచున్నావు. (అనఁగాఁ గణ్వబుషిగృహమందు వెలుఁగుచున్నావని తా॥) ఏయగ్నిని మనుష్యులు నమస్కరించుచున్నారో ఆయగ్ని (యని పూర్వాన్వయము.)

పఞ్చమాధ్యాయమునఁ బంచమఖండము సమాప్తము.

—:-o-:—

౧ ఽధ్యాయము,

౬ ఖండము.

—.*).*—

వశిష్ఠఋషి-బృహతీఛం-అగ్ని దేవత॥

౫౫ దేవోవోవస్వి ఽణోచాఽ పూర్ణాం వివష్ట్యాసిచం। ఉద్వాసించధ్వముప
వాపృణ ధ్వమాదిద్వోదేవ ఓహతే॥

ధనములనిచ్చునట్టియగ్ని మీసంబంధమయిన నిండుగానున్న తడుపఁబడిన
పాకుక్రను (పరిటవలెనుంచునట్టి హోమముచేయు కఱ్ఱపాత్ర.) గోరునుగాక.
పాత్రము సోమముత్తో నింపుఁడు. సోమమును చమసలోఁబూరింపుఁడు. అనంతర
మందే అగ్నిదేవుఁడు మిమ్ము సహించును (అనఁగా నగ్నిలో సోమము హోమము
చేసిన వెంటనే అగ్ని మిమ్ము రక్షించునని తా॥)

కణ్వఋషి-బృహతీఛందము-అగ్ని దేవత॥

౫౬. బ్రహ్మణస్పతిఽ ప్రదేవ్యేతుసూనృతా। అచ్ఛావీరం నర్యం
పంక్తీరాధసం దేవాయజ్ఞం నయన్తనఃఽ॥

బ్రహ్మణస్పతిదేవత (=మంత్రమునకధిపతి) వచ్చునుగాక. దేవియయిన
సత్యవాణిమమ్ములఁజేరుఁగాక. దేవతలందఱు శత్రువును దూరముగాఁ బారఁదోలు
దురుగాక. మనుష్యులకు హితమొసర్చునట్టి పంక్త్యన్నములతో సమృద్ధినొందినట్టి
యాగమును జూచి దేవతలు మాకభిముఖముగా వత్తురుగాక.

కణ్వఋషి-బృహతీఛందము-అగ్నిదేవత॥

౫౭. ఊర్ధ్వఊషుణఊతయే తిష్ఠాదేవోనసవితా । ఊర్ధ్వోవాజస్యసనితా యదఞ్జిభిర్వాఘద్భిర్విహ్వయామహే ॥

ఓయూప (=యజ్ఞపశువునుగట్టు స్తంభము) స్తంభమా! లేక యూపమంచణగి యున్న యగ్నిదేవా ! మాయెక్క రక్షణముకై యున్నతమైయుండుము. సూర్యునివలె నున్నతముగానుండి యన్నదాతనగుము. ఏకారణమువల్ల యజ్ఞమందు యూపమును నేతితోదడుపునట్టి ఋత్విజులతోగూడ నిన్ను (అన్నదానమునకు) విశేషముగాబిలుచుచున్నామో ఆకారణమువల్ల (అన్నదాత్వమున్ను అని పూర్వాన్వయము.)

సౌభరిఋషి-బృహతీఛందము-అగ్నిదేవత.

౫౮. ప్రయోరాయేనినీషతి మర్తోయస్తే వసోదాశత్ । సవీరంత్వాయే అగ్నఉక్థశంసినం త్మనాసహస్రపోషిణం ॥

నివాసమునకాధారమయినయగ్నీ! నిన్ను నేస్తుతికర్థనముకొఱకు ప్రణయింప (= వెలిగించుటకు) దలంచునో, యేమనుష్యుడు నీకొఱకు హవిస్సులనిచ్చునో అతడు మంత్రస్తుతులను బలించునట్టి, స్వయముగా నినేపరుచు బోషించునట్టి, (బహుధనము కలవాడని తా॥) పుత్రుని ధరించును

కణ్వఋషి-బృహతీఛందము-అగ్నిదేవత.

౫౯. ప్రవోయహ్వం పురూణాం విశాం దేవయతీనాం । అగ్నిగ్సూక్తేభిర్వచోభిర్వృణీమహే యగ్నసమిదన్యం నహ్యస్తే ॥

ఓబుత్విగ్యజమానులారా ! దేవతలంగోరిన అనేకులయిన ప్రజాపులగు మీరాయొక్క యనుగ్రహముకొఱకు గొప్పవాఁడగునగ్నిని సూక్తవాక్కులతో స్తుతింతము. ఇతరబుషులు ఈయగ్నిని జక్కగా వెల్లించుచున్నారు.

ఉతీ్కలబుషి-బృహతి-అగ్ని.

౬౦. అయమగ్నిస్సువీర్యస్యే శేహి సౌభగస్య॥ రాయఈశేస్వపత్యస్య గోమత ఈశే వృత్రహథానాం ॥

ఈకనఁబడుచున్నయగ్ని మంచిసామర్థ్యముగల సౌభాగ్యమున కధికారి. అశ్వ గోవులుకలట్టి మంచిసంతానముగలట్టి, ధనమునకును అధికారి. ఆయగ్నియే శత్రువైన పాపమును నశింపఁజేయ సమర్థుఁడగును.

వశిష్ఠబుషి.-బృహతీ ఛం॥ అగ్నిదే॥

౬౧. త్వమగ్నే గృహపతిస్త్వగ్ం హోతా నోఅధ్వరే। త్వం పోతావిశ్వవార ప్రచేతా యక్ష్యాసిచవార్యం ॥

ఓయగ్ని ! మాయొక్కయజ్ఞమందు నీవు గృహపతివి (= యజమానుఁడవు) అగుచున్నావు. నీవేదేవతలంబిలుచువాఁడవు. అందఱిచేతను గోరఁదగినవాఁడవు. పోతయనెడు బుత్విజులలో నొకండవయియున్నావు. కనుక నీవు బహుబుద్ధిమంతుఁడవు. కోరఁదగిన హవిస్సును హోమము చేయుచున్నావు. మాకు ధనమును గలగింపుము.

విశ్వామిత్రర్షి - ఛందోదేవతలు-పూర్వవత్॥

౬౨. సఖాయస్త్వే వవృమహే దేవం మర్తాసఊతయే । ఆపానపాత్రగ్
సుభగగ్ సుదగ్ ససగ్ సుప్రతూర్తిమనేహసం ॥

ఓఋత్విగ్ని ! మిత్రులైనట్టి (హవిస్సునిచ్చుటచేత యాగకర్త లగ్నికి స్నేహితులని తా॥) మనుష్యులు (సంగా ఋత్విజులమగు మేము) ఉదకములకు మనుమఁడును, శుభమయిన ధనముకలవాఁడును, సత్కర్మలాచరించువాఁడు, సుఖముగాఁ జేరఁదగినవాఁడును, ఉపద్రవములు లేనివాఁడును అగు నిన్ను (అగ్నిని) రక్షణము కొఱకు వరించుచున్నాము.

ప్రథమాధ్యాయ షష్ఠఖండము సమాప్తము.

—*)*—

౧ అధ్యాయము,

౭ ఖండము.

శ్యావాస్యఋషి-లేక వామదేవర్షి॥ త్రిష్టుప్ఛందము॥ అగ్నిదేవత॥

౬౩. ఆజుహోతా హవిషామర్జయధ్వం సహోతారం గృహపతిం దధిధ్వం ।
ఇడస్పదేనమసా రాతహవ్యగ్ సపర్యతా యజతం సప్తినామ్॥

ఓఋత్విజలారా ! అగ్ని నాహ్వానించుఁడు. (= పిలుచుట) హవిస్సుతో సుఖంపఁజేయుఁడు. ఉత్తరవేదియందు దేవతలంబిలుచునట్టి, గృహపాలకుఁడైనట్టి, యగ్నిని పూర్తిగాధరించుఁడు. (ధరించుట=ఆరిపోకుండ నిల్పుట) నమస్కారముతో

లేక హావిస్సుతోఁగూడినట్టి, హావిస్సులను స్వీకరించినట్టి యజ్ఞగృహాములమధ్యను బూజింపఁదగిన అగ్నిని సేవింపుఁడు.

వామ్నహవ్యబుషి. జగతీఛందము-అగ్నిదైవత్యము.

౬౨. ౩ఉ ౩ ౧ ౭ ౩ ౭ ౩ ఉ ౩ ౧ ౭ ౩ ౭ ౧ ౭
చిత్రభిచ్ఛోస్తరుణస్య వక్షథోనయోమాతరావన్వేతి ధాతవే।
౩ ౧ ఉర ౩ ౧ ౭ ౩ ౭ ౧ ౩ ౧ ౭ ఉర ౩ ౭ ౧ ౭
అనూధాయదజీజన దధాచిదా వవక్షత్సద్యో మహిదూత్యంచర న్॥

శిశువయినట్టి, తరుణుఁడయినట్టి, యగ్నియొక్క హావిస్సులవహించుపని ఆశ్చర్యకరమైయున్నది. పుట్టగానే యేయగ్నికి అన్నిఁటి నిర్మించిన తల్లులైయున్న ద్యులోక భూలోకములులేక అరణులుపాలుపెట్టుటకైపోవ్రు. (బిడ్డయగు నగ్నికిఁ బాలుపెట్టవలెనని తా॥) పొదుగులేనట్టి యీలోకము ఈయగ్నిని బుట్టించితే పాలుపెట్టఁ బోలేదన్నది యుక్తమే. అట్లుకాదుగదా ! (ద్యులోకభూలోకములన్నిఁటికిఁ గోర్కెలనిచ్చునవేకదా ! భూలోకమందుఁబుట్టిన యగ్నికేలపాలుపెట్టలేపని తా॥) పుట్టిన తర్వాత వెంటనే మహిమను దూతభావమును బొందుచు (దేవతలకు) హావిస్సుల నందిచ్చుచున్నాఁడు.

బృహదుక్థబుషి-త్రిష్టుప్ఛందము-అగ్ని దేవత॥

౬౩. ౩ ౭ ౩ ౧ ౭ ౩ ౧ ౭ ౩ ౧ ౭ ౩ ౧ ౭ ౩ ౧
ఇదంత ఏకం పరఊతఏకం తృతీయేన జ్యోతిషాసం విశశ్వ॥ సంభే
౭ ౩ ౭ ౧ ౭ ౩ ౭ ౧ ౭ ౩ ౭ ౧ ౭
శనస్తన్వే3 చారురేధి ప్రియోదేవానాం పరమేజనిత్రే॥

(బృహదుక్థుఁడనుఋషిచనిపోయిన వాజీయనేడు తనకుమారునితో ననుచున్న మాటలివి) ఓ (మృతపుత్రా !) నీయొక్క యీయాయగ్ని (అనఁగా శవముమీఁదనుంచినది) ఒకభాగముకనుక నీయొక్కదేహమందున్న యగ్నిభాగముతో బయటనున్న యగ్నిలోఁ బ్రవేశింపుము. ఇతరమైన నీయొక్కభాగము (అనఁగా వాయ్వంశ) ప్రాణవాయ్వంశతోఁజేరుకొనుఁగాక. మూఁడవదయిన సూర్యతేజస్సుభాగముతో నీచైతన్యముగూడునుగాక. మరల శరీరమును బొందుటకు సుందరమైనవాఁడవై

సూర్యునందుఁ బ్రవేశించినవాఁడఖ్యకమ్ము. దేవతలందఱు జన్మించినచోటయిన యుత్తమమయిన యాసూర్యునందు ప్రియుఁడవై జన్మించుము.

కుత్సర్షి-జగతీఛందము, అగ్నిదేవత.

౬౬. ఇమగ్ సోమమర్ తే జాతవేదసే రథమివసం మహేమా మనీషయా।
భదాహినః ప్రమతిరస్య సగ్ సచ్యగ్నే సఖ్యేమారి షామ వయంతవ॥

పూజనీయుఁడైన యగ్నికొఱకు సూక్ష్మబుద్ధితో నీస్తోత్రమును రథమును నిర్మించునట్లు చక్కగా (నిర్మించి) పూజించుచున్నాను. ఈయగ్ని సేవయందు మాబుద్ధియుత్తమము కళ్యాణమగునదియగునుగదా ! (కనుక నాబుద్ధితోఁ జేతుమని తా ॥) ఓయగ్ని ! మాకు నీస్నేహమున్నపుడు మేము హింసనొందము.

భారద్వాజబుషి-త్రిష్టుప్ఛంద-అగ్నిదేవత॥

౬౭, మూర్ధానం దివో అరతిం పృథివ్యా వైశ్వానరమృత ఆజాతమగ్నిం।
కవిగ్ సమ్రాజమతిథిం జనానా మాసన్నఃపాత్రం జనయన్త దేవాఃఁ॥

ద్యులోకమునకు శిరస్సువంటిదయిన భూమిని బొందియున్న లేక భూమికి స్వామియయిన, సమస్తనరులకు సంబంధించిన యజ్ఞము నిమిత్తమభిముఖముగాఁ బుట్టిన , కవియయిన, బాగుగా విరాజిల్లుచున్న, యజమానుల కతిథియయిన, (అప్పటప్పటికి దనయింటికి వచ్చువాఁడతిథి) (దేవతలకు) నోరయినట్టి, (అగ్ని యనెడిది దేవతల నోరు. అందుఁబోయిన హవిస్సుదేవతలకుఁ దృప్తికలిగించుఁగనుక అని తా ॥) రక్షించునట్టి, వైశ్వానరాగ్నిని మాయజ్ఞమందు స్తుతికర్తలు లేక బుత్విజులు అభిముఖముగాఁ బుట్టించిరి.

భారద్వాజఋషి-త్రిష్టుప్ఛందము-అగ్నిదేవత.

౯౫. విత్వాదామోన ఊర్ణోశస్య పుష్టాదుష్కేభి రగ్నే జనయన్తదేవాః తంత్వా
గిరః సుష్టుతయో వాజయన్త్యాజిం నగిర్వవాహో జిగ్యురశ్వాః॥

ఓయగ్నీ ! నీవద్దనుండి స్తోత్రములచేతను యజ్ఞములచేతను స్తుతికర్తలు పలువిధముగా గోర్కెలను మేఘములోనుండి యుదకములను బుట్టించునట్లు పుట్టించుచున్నారు స్తుతివాక్కులపై స్వారిచేయునగ్నీ ! స్తుతికర్తలు [పసిద్ధుఁడవగు నిన్ను బలపఱచుచున్నారు. లేక అన్నముఁగోరుచున్నారు. నిన్ను మంచిస్తవములుగలవాకుర్రలు యుష్మదీయ నశ్వములు వశపఱచుకొనునట్లు వశపఱచుకొనుచున్నవి.

వామదేవఋషి-త్రిష్టుప్ఛందము-అగ్నిదేవత!

౯౬. ఆవోరాజాన మధ్వరస్య రుద్రగ్ం హోతారగ్ం సత్య యజగ్ రోదస్యోఃll
అగ్నిం పురా తనయిత్నోరచిత్తా ద్ధిరణ్యరూప మవసే కృణుధ్వంll

ఓఋత్విగ్యజమానులారా ! యజ్ఞమునొక్క అధికారియయిన, దేవతలం బిలుచునట్టి, భ్వసించుమన్న లేక శత్రువులనశింపఁజేయు ద్యులోక భూలోకములకు అన్నమునిచ్చుట్టి, బంగారుకాన్తిగలట్టి, యగ్నిని మీరక్షణమునకై పిడుగునకు మారాత్తుగావచ్చు మరణమునకుముందు, హవిస్సులతో సేవింపుఁడు.

నభిస్పబుషి-త్రిష్టుప్ఛంద—అగ్నిదేవతll

౯౭. ఇదగ్నే రాజా సమార్యో నమోభి ర్యస్య ప్రతీక మాహుతం ఘృతేనl
నరోహవ్యేభిరీడతే సబాధ అగ్నిరగ్ని ముషసామశోచిll

ప్రజ్వరిల్లుమన్న, స్వామియయిన యగ్ని స్తుతులతోఁగూడ మండుచున్నది.

ఏయగ్నియొక్క-రూపము నేతితో ఆహుతిచేయఁబడుచున్నదో యేమావారలు కూడిన వారయి హవిస్సులతోఁగూడ స్తుతించుచున్నారో ఆయగ్నిఉషస్సుల ప్రారంభమున (అనఁగాఁ ప్రాతఃకాలమునని తా ॥) దీపించుచున్నది.

త్రిశిరుఁడగుత్వాష్ట్రఋషి-త్రిష్టుప్ఛందము-అగ్నిదేవత॥

౭౧. పరి॑ కే॒తునా॑ బృహ॒తా॑ యా॒త్య॒గ్నిరా రోద॑సీ వృష॒భో రో॑రవీతి॥ ది॒వశ్చి
ద॒న్తా ది॒పమా॑ ముదా॒న డ॑పాము ప॒స్థే మ॑హి॒షో వ॑వర్ధ॥

అగ్నిగొప్పదయిన చిహ్నముతోఁగూడినవాఁడయి యిపుడు ద్యులోక భూలోక ములను ఉత్కర్షతోఁజేరుచున్నాఁడు. దేవతలంబిలుచునపుడు వృషభమువలె ధ్వనించును. అన్తరిక్షలోకములచివరనుండికూడను మేఘసమీపమును ఊర్ధ్వముగాఁజేరుచున్నాఁడు. (ఆదిత్యరూపముగానని తా ॥) వర్షోదకములసమీపమున (విద్యుత్తు =మెరుపురూపముగా) గొప్పగావృద్ధినొందెను.

వశిష్ఠఋషి. త్రిష్టుప్ఛందస్సు-అగ్నిదేవత.

౭౨. అగ్నిం॑ నరో॑ దీ॒ధితిభి॑ ర॒ణో॒ర్యే హ॒స్తచ్యుతం జనయత ప్ర॒శస్త॑ం॥
దూ॒రేదృశం గృహపతి॒ మథ॑వ్యం॥

ఋత్విజులు ప్రశస్తమయిన దూరమునకుం గనంబడునట్టి, గృహములకుఁ బాలకుండగునట్టి, చేరశక్యముగానట్టి, హస్తమునుండి పుట్టినట్టి, అరణులయందు (అగ్నిని బుట్టించుటకై రాపాడించు రెండు కఱ్ఱలకుఁబేరు) ఉన్నట్టి అగ్నిని ప్రేళ్లతోఁ బుట్టించుచున్నారు. (అనఁగా అరణులను జేతులతో రాపాడించి యగ్నితీయుచున్నారని తా॥)

ప్రథమాధ్యాయ సప్తమఖండము సంపూర్ణము.

—:♦:—

౧ అధ్యాయము

౯ ఖండము.

బుధుండు-గధిష్ణురుండు-నిద్దరు ఋషులు. త్రిష్టుప్ఛందము- అగ్నిదేవత॥

౧ ౩ 3 ౩ 3 ౩ 3 ౧ ౩ 3 ౧ ౩ 3 ౧ ౩ 3 ౧ ౩ 3 ౧
23 అబోధ్యగ్నిః సమిధా జనానాం ప్రతిధేను మివాయతీ ముషాసం॥ యహ్వా
౩ 3 ౩ 3 ౩ 3౧౩ ౩3౧౩ 3 ౩3౧౩
ఇవ ప్రవయా ముజ్జిహానాః ప్రభానవః సస్రతే నాకమచ్ఛ॥

ఈయగ్ని జనులయొక్క (అనఁగా ఋత్విజులనితా॥) సమిధలచేత వృద్ధి నొందింపఁబడెను. ప్రాతఃకాలమందు హోమధేనువును (బాలు పితుకుటకు) గూర్చి లేచినవిధమున వచ్చుచున్న యుషస్సునుగుఱించి మేల్కొనెను. వృద్ధి నొందిన యగ్నియొక్క కిరణములు అనగా జ్వాలలు కొమ్మలను బెఱిగించుచున్న చెట్లవలె, విస్తరించుచు నంతరిక్షమున కభిముఖముగాఁ బ్రసరించుచున్నవి.

వత్సప్రిఋషి-త్రిష్టుచ్ఛందము-అగ్నిదేవత॥

౩ 3 ౧ ౩ 3 ౧ ౩ 3 ౧ ౩ 3 ౧ ౩ 3 ౧ ౩
౭౨. ప్రబూ ర్జ యస్తం మహాం విపోధా మూర్ధైరముం పురాం దర్మాణం
౧ ౩ 3 ౩ 3 ౧ ౩ ౩ 3 ౧ ౩ 3 ౧ ౩
నయన్తం గీర్భిర్వనాధి యంధా హరిశ్మశ్రుం నవర్మణా ధనర్చిం॥

ఓ స్తుతికర్తా! నీవు జయశీలుఁడును, గొప్పవాఁడును, మేధావులనుబోషించువాఁడును, మూఢులైనవారి శరీరములను రక్షించువాఁడును, మూఢుఁడుకాని వాఁడును, అగునగ్నిని స్తుతింప సమర్థుఁడవుకమ్ము. స్తుతివాక్కులతో సేవింపఁదగినట్టి, ధనముల నిచ్చునట్టి, కవచమనఁదగు జ్వాలలతోఁ గూడినట్టి, పచ్చని కేశములు (జ్వాలలు) గలట్టి, స్తోత్రములకు స్థానమైయున్న యగ్నినిగూర్చి సేవను జేయుము.

భరద్వాజర్షి-త్రిష్టుప్ఛంద-పూషదేవత.

౬౫. శుక్రన్నే అన్యద్యజతం న్నే అన్యద్విషురూపే అహసీ ద్వారిచాసి। విశ్వా
హిమాయా అవసి స్వధావన్ భద్రా తే పూషన్నిహ రాతిరస్తు॥

ఓ పూష (=సూర్య) దేవా! నీయొక్క తెల్లనిరంగుగల పగలును, అట్లే నీయొక్క ప్రకాశముగల్గి స్వతఃకృష్ణవర్ణమైన రాత్రియుఁ గలవు. ఇట్లు నానా రూపములైన దినరాత్రులు నీవహిమచేతనగుచున్నవి. (అనఁగా నహోరాత్ర నిర్మాణమునకు సూర్యుండే కర్తయని తా॥) ఆదిత్యునివలెఁ బ్రకాశింపఁ జేయు వాఁడవు. అన్నవంతుడవగు నో పూషదేవా! సర్వప్రజ్ఞలను ఏకారణము వల్లరక్షించు చున్నావో (ఆకారణమువల్ల నీవు సూర్యునివంటివాఁడవనితా॥) అట్టి నీయొక్క కళ్యాణమయిన దానము మాయందుఁ గలుఁగుఁ గాక.

విశ్వామిత్రఋషి-త్రిష్టుప్ఛంద-అగ్ని దేవత.

౬౬. ఇడామగ్నే పురుదగ్ం సనిం గోః శశ్వత్తమగ్ం హ్వామానాయసాధ॥
స్యన్నసూనుస్తవ యో విజావాగ్నే సాతే సువతి భూత్వస్మే॥

ఓ యగ్నీ! అనేకకర్మలుగలట్టి, గోవ్రజుమొదలగు పసుసంపదను గల్గించు నట్టి, యిడ యనెడు (గోరూపదేవతను) ఎల్లపుడు యజమానుఁడనగు వానికొఱకు నిమ్ము. మా కొమారుఁడు మనుమఁడును కలుఁగుఁగాక యనెడు నీయను గ్రహ బుద్ధిసఫలంబయినది మాకుఁగలుగుఁగాక.

వత్సఋషి-త్రిష్టుప్ఛందము-అగ్ని దేవత.

22. ప్ర్హోతా జాతో మహాన్నభో విన్న్ఎషద్మా సీదన్నపాం వివక్తి॥ దధద్యో
ధాయీ సుతేవయాగ్ంసి యన్తావ సూని విధతే తనూపాగ॥

ఏయగ్ని యన్తరిక్షముయొక్క సమీపమందు (మెసపుకూపముగా) ఉండెనో, అతఁడే యిపుడు యజమానులకు హోమమును నిష్పాదించువాఁడ గుచు పూజ్యుఁడయి యున్నాఁడో అన్తరిక్షమునెఱింగినవాఁడును నరులందున్న వాఁడయి (వేదియందు) అనుగ్రహించుచున్నాఁడో ఆయగ్ని హావిస్సులనుధరిం చుచు (వేదియందు) ఉంచఁబడెను. ఓ స్తుతికర్తా! ఆయగ్ని సేవించు నీకొఱకు నన్నములను ధనములను గలిగించుఁగాక. శరీరరక్షకుఁడగుఁగాక.

వశిష్ఠఋషి-త్రిష్టుప్ఛంద-అగ్ని దేవత.

23. ప్రిసమ్రాజ మసురస్య ప్రశస్తం పుగ్సఁ కృష్టినా మను మాద్యస్య॥
ఇంద్రస్యేవ ప్రతివస స్కృతాని వన్దద్వీరా వన్దమానా వివష్టు॥

వీరుండయినట్టి, జనులకు స్తవనీయుఁడగునట్టి, బలవంతుడగునట్టి, యింద్రుని స్వరూపమువలెను అగ్నియొక్క ప్రశస్తమయిన చక్కని స్వరూపమును స్తుతించు దురుగాక. స్తవముమొదలయిన యెన్నదగిన పనులను బాగుగాఁ గోరుదురుగాక, (యజమానుఁడు కర్త.)

విశ్వామిత్రఋషి-త్రిష్టుప్ఛంద-అగ్ని దేవత.

24. అరణ్యోర్నిహితో జాతవేదా గర్భ ఇవేత్సుభృతో గర్భిణీభిః॥ దివేదివ
ఈడ్యో జాగృవద్భి హవిష్మద్భి ర్మనుష్యే భిరగ్నిః॥

సర్వజ్ఞుండైన యీయగ్ని గర్భిణీస్త్రీలచేత గర్భము ధరింపఁబడునట్లు

(దేవతలచేత) అగణులందునుంచఁబడెను. ఆయగ్ని హవిస్సులను ధరించి జాగరూకులైన మనుష్యులచేతఁ బ్రతిదినమును స్తుతింపఁదగి యున్నవాఁడు.

పాయుఋషి-తిష్టుప్ఛంద-అగ్నిదేవత.

౮౦. సనాదగ్నే మృణసి యాతుధానాన్ నత్వారక్షాగ్ సిహ్యతినాసు జిగ్యుఃl
అనుదహ సహమూరాన్ కయాదో మా తే హేత్యా ముక్షత దైవ్యాయాఃll

ఓయగ్నిదేవా ! నీవు చాలాకాలమునుండి రాక్షసులను బాధించుచున్నావు. అయినను నిన్ను యుద్ధములందు రాక్షసులుజయింపలేదు. అట్టినీవు బలసగా క్రూరవ్యాపారముగల క్రవ్యాదులను (=మాంసభక్షకులను) కాల్చివేయుము నీసంబంధమైన దివ్యాయుధములవల్ల నారాక్షసులు విడువంబడకుందురుగాక.

ప్రథమాధ్యాయమున అష్టమఖండము.

—:-o-:—

౧ అధ్యాయము

౯ ఖండము.

గాయత్రిఋషి-అనుష్టుప్ఛందము-అగ్నిదేవత॥

౮౧. అగ్న ఓజిష్ఠమా భరద్యుమ్న మస్మభ్య మధ్రిగో। పర్షీ రాయే
పనీయసే రత్ని వాజాయ పన్థామ్॥

ఓయగ్నీ ! అతిబలవంతమైన ధనమును మాకు నిమ్ము. వారింపరాని గమ

నముగలవాఁడా ! మెచ్చఁదగిన ధనముతో మమ్ములను గూర్పుము. అన్న లాభము నకు మార్గమును జూపుము.

భరద్వాజర్షి - లేక నామ దేవుడు - అనుష్టుప్ఛంద - అగ్ని దేవత.

౯౫. యది వీరో అనుష్యా దగ్నిమిన్ధీత మర్త్యః॥ ఆజుహ్వద్ధవ్య మానుష
క్ష్మర్న భక్షీత దైవ్యం॥

ఎపుడు మానవునకుఁ బుత్రుఁడుకలుగునో యపుడు ఆతఁడుఅగ్న్యాధానము (యాగారంభమని తా॥) చేయవలెను. ఎడతెగకుండ హోమము జరిగించుచుండ వలెను. మఱియు దివ్యమయిన సుఖమును బొందవలెను. లేక దేవసంబంధగృహా మును సేవింపవలెను.

భరద్వాజఋషి - అనుష్టుప్ఛందము - అగ్ని దేవత॥

౯౬. త్వేషస్తే ధూమ ఋణ్వతి దివి సంచుక్రదే అతతః। సూరోన హి ద్యుతా
త్వం కృపా పావక రోచసే॥

ఓయగ్నీ ! ప్రకాశించు నీనిర్మలకాన్తిగల పొగ యంతరిక్షమందు విస్త రించినదై మేఘముగా మాఱుచు గమనించుచున్నది. ఓయగ్నీ ! సూర్యునివలె స్తుతింపఁబడుచుఁ బ్రకాశించుచున్నావుకదా !

భరద్వాజఋషి - అనుష్టుప్ఛందము - అగ్ని దేవత.

౯౭. త్వగ్ హి హ్యసి ప్రత వద్యశో2గ్నే మిత్రో న పత్యసే॥ త్వం విచర్షణే శ్రవో
వసో పుష్టిం నపుష్యసి॥

ఓయగ్నీ ! యెండినయన్నము (అనఁగా నగ్నికిన్నము కష్టమని తా॥) ను సూర్యుని

వలెను ఆక్రమించుచున్నావు. లేక హవిస్సులతోనిండిన యజమానగృహమును స్నేహితునింబోలి చేరుచున్నావు. కనుక సర్వమును బాగుగ నెఱింగినవాఁడా ! నివా సమున కాధారమగు వాఁడా ! నీవు అన్నమును బుష్టిని (యజమానగృహమందు) వృద్ధినొందించుచున్నావు.

భృక్త్వాహాద్వితబుషి-అనుష్టుప్ఛంద-అగ్నిదేవత.

౩ ౩ ౩ ౧ ౩ ౩ ౩ ౧ ౩ ౩ ౩ ౧ ౩ ౩ ౩ ౧
౩౫. పాతరగ్నిఃపురుపియోవిశస్తవేతాతిథిఃవిశ్వేయస్మిన్నమర్త్యే
౩ ౧ ౩ ౩ ౩ ౧ ౩
హవ్యంమర్తాసఇన్ధతే॥

పలుపురకుఁ బ్రియుఁడు యజమానునందు ధనముకలిగించువాఁడు అతిథివలెఁ బూజ్యుండునగు నగ్ని ప్రాతఃకాలమున స్తుతింపఁబడుచున్నాఁడు. మరణధర్మము లేని యేయగ్నియందు సమస్తనరులును హవిస్సును ప్రేల్చుచున్నారు. (ఆయగ్ని)

ఆత్రేయులుఋషులు-అనుష్టుప్ఛంద-అగ్నిదేవత॥

౧ ౩ ౩ ౩ ౩ ౧ ౩ ౩ ౩ ౧ ౩ ౩ ౩ ౩ ౧ ౩ ౩ ౩ ౩ ౩
౩౬. యద్వాహిష్ఠంతదగ్నయేబృహదర్చవిభావసోమహిషీవత్వద్రయి
౩ ౧ ౩
స్త్వద్వాజాఉదీరతే॥

మిగుల వహించునట్టి స్తోత్రము అగ్నికొఱకుఁ జేయఁబడెను. (అనఁగా స్తుతిమంత్రము దేవతలకు వాహనమని తా॥) కనుక నోకాన్తిధనముగాఁగలయగ్ని! అధికమయిన యన్నమును ధనమును మాకిమ్ము. ఏకారణమువల్ల నీవద్దనుండి గొప్పధనమును బొందుచున్నారో (సర్వప్రజలును ఆకారణమున మాకును ఇమ్మని తా॥)

గోపవనబుషి లేక సప్తవధ్రి-అనుష్టుప్ఛంద-అగ్ని దేవత॥

౨. విశో విశో వో అతిథిం వాజయన్త పురుప్రియం। అగ్నిం వో దుర్వ్యం
వచ॑ స్తుషే శోషస్య మన్మభిః॥

ఓ బుత్విగ్యజమానులారా ! మీరు అన్నము గోరుచు బ్రజలందఱకి బహు ప్రియుఁడై యతిథివలెఁ బూజనీయుఁడయిన యగ్నిని స్తుతింపుఁడు. నేను మీకొఱకు గృహమునకు మేలుచేయున గ్నిని మంత్రములతో సుఖముకొఱకు స్తుతించు చున్నాను.

పుర ఆత్రేయబుషి-అనుష్టుప్ఛంద-అగ్ని దేవత॥

౨౨. బృహన్వయో హి భానవే ర్బా దేవాయాగ్నయే। యం మిత్రం న పూర్ణయే
శస్యే మర్తాసో దధిరే పురః॥

యజ్ఞమందు దీప్తికలిగియున్న యగ్నికొఱకు గొప్ప యన్నమును (అనఁగా హవిస్సులని తా ॥) ఇవ్వ బడుచున్నది. కనుక నీవును అన్నము నిమ్ము. మాన వులు ఏయగ్నిని స్నేహితుని మిగుల స్తుతించుటకు ముందుంచుకొనుచున్నారో (ఆ యగ్నినని పూర్వాన్వయము.)

గోపవనబుషి అనుష్టుప్ఛంద-అగ్ని దేవత.

౨౩. అగన్మనుష్వదూతయం జ్యేష్ఠమగ్నిం మానవం। యస్మా ఋతర్వా నాప్యో
మనుర్బృహదనీక ఇధ్యతే॥

పాపములను బాగుగాఁబోఁగొట్టునట్టి, బ్రశస్తుఁడైనట్టి, మానవుల సంబంధి యైన లేక మనుష్యులకు మేలుకూర్చు నగ్నిని మేము ఆశ్రయించుచున్నాము. ఏ

యగ్ని ఋక్కునికొడుకైన శ్రుతవంతుఁడను రాజు నిమిత్తము గొప్ప మంటల సమూహముతో దీపించెనో (ఆయగ్ని నాశ్రయింతుము.)

వామదేవ-కశ్యప-మరీచి-మనువు లలో నొకఁడు ఋషి-అనుష్టుప్ఛంద-అగ్ని దే॥

౯౦. 3 ౨ ౨ర 3 ౧ ౨ 3 ౨ 3 ౧ ౨ 3 ౧ ౨ 3 ౨డ 3 ౧ ౨
జాతః పరేణ ధర్మణా యత్సవృద్భి స్సహాభువః। పితా యత్క-శ్యప
3 ౨ 3 ౨ 3 ౧ ౨ర3౨
స్యాగ్నిః శ్రద్ధామాతా మనుఃకవిః॥

ఓయగ్ని ! నీవు ఎక్కువగు ధర్మముచేతఁబుట్టితివి (ధర్మము=కర్మ) ఏనీవు ఋత్విజులతోఁగూడ భూమిసంబంధమయిన యజ్ఞమందుఁ బ్రవర్తించుచున్నావో, ఏనీకు గశ్యపుఁడు తండ్రియో, శ్రద్ధాదేవి తల్లియో, మేధావియగు మనువు స్తుతికర్తయో, ఆనీవు అగ్నీ ! యజమానునికోర్కెను సఫలము చేయుము.

ప్రథమాధ్యాయ నవమ ఖండ సమాప్తము.



౧ అధ్యాయము,

౧౦ ఖండము.

అగ్నిస్తాపస ఋషి-అనుష్టుప్ఛంద-విశ్వేదేవ దేవత.

౯౧. ౨ ౨ 3 ౧ ౨ 3 ౧ ౨ 3 ౨ 3 ౧ ౨ 3 ౨డ 3 ౨
సోమగ్ రాజానం వరుణ మగ్ని మన్వారభామహే। ఆదిత్యం విష్ణుగ్
౧ ౨ 3 ౧ ౨ 3 ౨ 3 ౧ ౨
సూర్యం బ్రహ్మాణంచ బృహస్పతిం॥

విరాజిల్లుచున్న సోమమునువరుణుని, యగ్నిని, స్తుతిమంత్రములతో రక్షణముకొఱకు

నాహ్వానించుచున్నాము. అట్లే అదితిపుత్రుఁడగు విష్ణుని సూర్యుని బ్రహ్మను బృహస్పతిని ఆహ్వానించుచున్నాము

వామదేవఋషి-అనుష్టుప్ఛంద-విశ్వేదేవ దేవత.

౯౩. ఇత ఏత ఉదారు హన్ దివఃపృష్ఠాన్యా రుహన్। పృభూజయో
యథాపథో ద్యామఙ్గిరసో యయుఃII

ఈయంగిరసులు ఎట్లు ఉన్నతమార్గముద్వారా స్వర్గమును జెందిరో హవిస్సులు చేసిన జనులు అట్లే మార్గముద్వారా గొప్పమాదులను జేరుచున్నారు. అట్లే భూభాగమునుండి స్వర్గస్థానమును ఎక్కిరి.

కశ్యప-లేక దేవల-లేక అసితఋషి-అనుష్టుప్ఛంద-అగ్నిదేవత

౯౪. రాయే అగ్న మహోత్వా దానాయ సమిధీమహి। ఈడిష్వాహి మహే
వృష ద్యావా హోతార్యం పృథివీII

ఓయగ్నీ ! నిన్ను గొప్పదయిన ధనముయొక్క దానముకొఱకు బాగుగ మండించుచున్నాము. వర్షముకురియించువాఁడా ! అగ్నికొఱకు గొప్పహోమము కొఱకు ద్యులోక భూలోకములను స్తుతింపుము.

భార్గవఋతేఋషి-సోమఋషి-అనుష్టుప్ఛందము-అగ్నిదేవత.

౯౫. దస్మో వా యదీ మను హోచదభ్రీతి వేరుతత్। పరివిశ్వాని
కావ్యా నేమిశ్చక్రమివా భువత్II

అదియునుంగాక ఋత్విజులీయజ్ఞమునుగూర్చి హవిస్సులు మొదలగు సాధనములను బట్టుకొనియున్నారు. ఏస్తోత్రమును వారు పఠించుచున్నారో దాని

నంతటిని అగ్ని తెలియుచున్నాఁడు. ఈయగ్నిసకలముల్లైన ఋత్విజుల కర్మలను నేమిరథచక్రముచుట్టు నావరించుచున్నట్లు ఆవరించుచున్నాఁడు

పాయుఋషి-అనుష్టుప్ఛంద-అగ్ని దేవత॥

౯౫. ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩
ప్రత్యగ్నే హరసా హరః శృణాహి విశ్వతస్పరిః। యాతుధానస్య
౩ ౨ ౩ ౨ ౩ క ౨ర ౩ క ౨ర
రక్షసోబలం న్యర్జవీర్యః॥

ఓయగ్నీ ! నీవు నీతేజస్సుతో (లేక క్రోధముతో) రాక్షసులను సంహరించు బలముతోఁగూడియున్నావని యంటేటను వినుచున్నాము. రాక్షసుల సామర్థ్యమును బూర్తిగాఁ గ్రుంగదీయుము.

పరిసర్పణ్వ్యఋషి-అనుష్టుప్ఛంద-అగ్ని దేవత.

౯౬. ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩
త్వమగ్నే వసూగ్ రిహ రుద్రాగ్ ఆదిత్యాగ్ ఉత। యజా
౩ ౨ ఉ ౩ ౧ ౨ ౩ ౧ ౨
స్వధ్వరం జనం మనుజాతం ఘృతప్రుషం॥

ఓయగ్నీ ! నీవు ఈకర్మయందు వసువులను రుద్రులను ఆదిత్యులను బూజించుము. మఱియు మంచియాగములుగల్గి ప్రజాపతి (=సృష్టికర్త) చేత బుట్టింపఁబడిన ఉదకమును వర్షించునితర దేవతాజనమును బూజింపుము,

ఇట్లు ప్రథమాధ్యాయదశమఖండము పూర్ణము

—*)*—

౧ ఆధ్యాయము.

౧౧ ఖండము.

దీఘ౯తమబుషి-ఉష్ణిక్ఛంద-అగ్ని దేవత.

౯౭. పురుత్వాదా ఓకివాగ్ వోచేZరధ్వరగ్నే తవస్యదా। తోదస్యేవ
శరణ ఆమహాస్య॥

ఓయగ్ని దేవా ! నిన్ను పలువిధములఁ దానములఁగోరుచు స్తుతించుచున్నాను. కోరిన హవిస్సులనిచ్చుచున్నాను. ఏమంటే ఓయగ్నీ! నీకే నేను సేవకుఁడనుగనుక ప్రభుగృహమును సేవకుఁడు విడువనట్లు గొప్పవాఁడవయిన నిన్ను విడువక సేవించుచున్నాను.

విశ్వామిత్రబుషి-ఉష్ణిక్ఛంద-అగ్ని దేవత.

౯౮. ప్రహ్వాత్రే పూర్వ్యం వచోZగ్నయే భరతాబృహత్। విపాం
జ్యోతీగ్షి బిభ్రతే నవేధసే॥

(యజమానుఁడు హోత మొదలగు వారితో ననుచున్నాఁడు.) మేధావులయిన యధ్వర్యుడు మొదలైనవారికిఁ గర్మ సామర్థ్యములను గలిగించుచు జగత్తును నిర్మించునట్టి దేవతలంబిలుచుచున్న యగ్ని నిమిత్తము పురాతనమై గొప్పదయిన వాక్కును (అనఁగా వేదస్తుతులను) బఠింపుఁడు.

గోతమబుషి-ఉష్ణిక్ఛంద-అగ్ని దేవత.

౯౯. అగ్నేవాజస్య గోమత ఈశాన స్సహసోయఃహో। అస్మేదేహి జాత
వేదో మహిశ్రవః॥

ఓబలపుత్రా ! అగ్ని ! (అరణులు బలముతో మథించుటచే బుట్టినందున బలపుత్రుఁడనఁబడును.) అనేకగోవులతోగూడిన యన్నమునకు సవీశ్వగుఁడవు. కనుక మాఘమిత్త ము ఓచుగ్ని ! విస్తారమగు నన్నమును ఇమ్ము.

విశ్వామిత్రఋషి-ఉష్ణిక్ఛంద-అగ్ని దేవత

౧౦౦. అగ్నేయజిష్ఠో అధ్వరే దేవాం దేవయతే యజ। హోతాఽయా మన్ర్మో
వి రాజస్యతి సిధ్రః॥

యాగసంపాదకులలో శ్రేష్ఠుండవగు నోయగ్ని ! నీవు యాగమందు దేవతలం గోరుచున్నవానికై దేవతలను బూజింపుము. దేవతలంబిలుచువాఁడు, యజమానుని మదింపఁజేయువాఁడునగు నీవు ఓయగ్ని ! యజమానశత్రువులను నశింపఁజేసి విరాజిల్లుము.

త్రితఋషి-ఉష్ణిక్ఛంద-పవమానసోమదేవత.

౧౦౧. జజ్ఞానస్సప్త మాతృభి ర్మ ధామా శాసత శ్రియే। అయంధుర్వో
రయీణాం చికేత తదా॥

స్థిరుఁడయిన యీాయగ్ని ధనములనెఱుఁగును. హవిస్సులనుగొలువ సమర్థము లైన యేడు నాల్కలతో (=జ్వాలలు) హవిస్సులనందుకొనుచుం బుట్టిన యీా యగ్ని కర్మను సాధించు సోమమును సేవించుటకు ఆజ్ఞాపించుచున్నాఁడు. లేక కోరుచున్నాఁడు.

ఋషిమిశ్రఋషి-ఉష్ణిక్ఛంద-అదితి దేవత.

౧౦౨. ఉతస్యానో దివా మతిర దితి ర్యూత్యా గమత్। సాశన్తాత మయస్క
రదప సిధ్రః

మఱియు బూర్వోక్తమయిన స్తుతింపఁదగిన అదితిరక్షణముతోఁగూడ ఁబగళ్ళ యందు మమ్మునఁజేరుఁగాక. చేరి శాన్తికరమయిన సుఖమును గలిగించుఁగాక. శత్రువులను బారఁదోలుఁగాక.

వైయశ్వబుషి-ఉష్ణిక్ఛంద-అగ్ని దేవత.

౧౦౩. ఈడిష్వా హి ప్రతీవ్యా3 యజస్వ జాతవేదసం। చరిష్ణు ధూమ
మగ్న భీత శోచిషం॥

శత్రువులనెదిరించునట్టి అగ్నినేస్తుతులతోఁబ్రార్థింపుము. అంతట నావరించు ధూమసముదాయముకల శత్రువులకు లొంగని తేజస్సుగల భూతముల నెఱింగిన యగ్నిని బూజింపుము.

వైయశ్వబుషి-ఉష్ణిక్ఛంద-అగ్ని దేవత.

౧౦౪. నతస్యమాయయాచ నరిపురీషిత మర్త్యః॥ యో అగ్నయే దదాశ
హవ్య దాతయే॥

ఏజనుఁడు హవిస్సుల స్వీకరించు నగ్నికొఱకు హవిస్సుల నిచ్చుచున్నాఁడో యాతనిని మనుష్యుఁడయిన శత్రువుఁడు మాయలతోనైనను ఎదిరింప సమర్థుఁడు కానేరఁడు.

భారద్వాజ బుజిశ్వబుషి-ఉష్ణిక్ఛంద-వైశ్వదేవాగ్ని దేవత.

౧౦౫. అప త్యం వృజినగ్ం రిపుగ్ం స్తేనమగ్నే దురధ్యం। దహ్యవస్య
సత్పతే కృధీ సుగమ్॥

ఓయగ్నీ! అకటీలుఁడైన దుష్టాభిప్రాయముగల దొంగయైన శత్రువును

దూరముగాఁ దొలఁగింపుము సత్పురుషులఁ బాలింపువాఁడా ! అగ్ని ! మాకు సులభముగాఁ బొందఁదగిన సుఖమును గలిగింపుము.

విశ్వామనబుషి-ఉష్ణిక్ఛంద-వైశ్వదేవాగ్ని.

౧౦౬. శుష్ట్యగ్నే నవస్య మే స్తోమస్య వీర విశ్పతే। నిమాయిన స్తపసా
౩౧
రక్షసో దహా॥

శత్రువుల నశింపఁ జేయువాఁడా । ప్రజలఁ బాలించువాఁడా ! అగ్ని ! యిపుడు చేయఁబడుచున్న క్రొత్తదయిన నాస్తోత్రమును విని మాయావంతులగుచుఁ గర్మ విఘ్నముచేయు రాక్షసులను దపింపజేయు తేజస్సుతోఁ బూర్తిగా భస్మము చేయుము.

ఇట్లు పఞ్చదశాధ్యాయైకాదశఖండము సమాప్తము.



౧౬ అధ్యాయము,

౧౨ ఖండము.

పరియోగభార్గవబుషి-ककుప్ఛంద-అగ్ని దేవత.

౧౦౭. పరిమగ్ం హిష్ఠాయ గాయత బుతాగ్నే బృహతే శుక్రశోచిషే॥ ఉపస్తు
౧౩ ౩౧
తాసో అగ్నయే॥

స్తుతికర్తలారా ! మీరు మిగుల దాతయయిన, యాగనిర్వాహకుఁడైన, గొప్పవాఁడయిన, దీపించు తేజస్సుకల యగ్నినిమిత్తము స్తోత్రమును బఠింపుఁడు.

సౌభరిబుషి-కకుప్ఛందము-అగ్నిదేవత.

౧౦౯. పరిణో అగ్నే తవోతిభి స్సువీరాభి స్తరతి వాజ కర్మభిః। యస్య త్వగ్ సఖ్యమావిథ॥

ఓయగ్ని ! ఆయజమానుడు మంచి పుత్రులనిచ్చునట్టి, బలమును లేక అన్నమును గలిగించునట్టి, వీరక్షణములతో వృద్ధి నొందుచున్నాడు. అగ్ని! నీవు ఏ యజమానుని స్నేహమును బొందుచున్నావో (వాడని పూర్వాన్వయము.)

సౌభరిబుషి-కకుప్ఛందము-అగ్నిదేవత.

౧౧౦. తంకూర్ధ్వ స్వ్వర్ణరం దేవాసో దేవమరతిం దధన్విరే। దేవత్రా హవ్యమూహిషే॥

సర్వమును నడుపువాడు, స్వామియు,నగు నగ్నిదేవుని ఋత్విజులు స్తుతికర్త చేత (బార్థి)తురుగాక. అగ్ని ! దేవతలకు హవిస్సులను బొందింపుము.

పరియోగభార్గవబుషి-సౌభరికాని-కాణ్వవర్షికాని-కకుప్ఛందము॥ అ॥దే॥

౧౧౧. మానో హృణీథా అతిథిం వసురగ్నిః పురుప్రశస్త ఏషః। యస్మ హోతా స్వధ్వరః

ఓఋత్విజుల సమూహమా ! యేయగ్ని దేవతలను బాగుగాఁ బిలుచునో, యెవఁడు మంచి యజ్ఞముకలవాఁడో, యతిథివలెఁ బూజనీయుఁడు మాసంబంధియు నగు నగ్నిని హరింపఁబోకుము. ఈయగ్ని పలువురచే స్తుతింపఁబడుచు నివాసాధార మయినవాఁడు నగుచున్నాఁడు.

సౌభరిఋషి-కకుప్ఛంద-అగ్ని దేవత.

౧౧౧. భద్రోనో అగ్నిరాహుతో భద్రారాతిః సుభగ భద్రో అధ్వరః॥
భద్రా ఉతప్రశస్తయః॥

హవిస్సులతోఁదృప్తి పఱుపఁబడిన యగ్ని మాకుఁ గళ్యాణప్రదుఁడగుఁగాక. శుభధనముగల యగ్ని ! కళ్యాణమగు దానము మాకు నగుంగాక. యాగము శుభమయినదగుఁగాక. ప్రశస్తములగు స్తుతులును గలుగుఁగాక.

సౌభరిఋషి-కకుప్ఛందము-అగ్ని దేవత.

౧౧౨. యజిష్ఠంత్వా వవృమహే దేవం దేవత్రా హోతారమమర్త్యం। అస్య
యజ్ఞస్య సుక్రతుం॥

ఓయగ్ని ! యాగకర్తలలో శ్రేష్ఠుఁడవయి దేవతలలో మిక్కిలి ప్రకాశించు వాఁడవు. దేవతలం బిలుచుచు మరణధర్మము లేనివాఁడవును, ఈయాగమున భాగుగ నొనర్చువాఁడవగు నిన్ను సేవించుచున్నాము.

సౌభరిఋషి-కకుప్ఛంద-అగ్ని దేవత.

౧౧౩. తదగ్నే ద్యుమ్నమా భర యత్పాసాహా సదనే కం చిదత్రిణం।
మన్యుం జనస్య దూఢ్యం॥

ఓయగ్నీ ! యెపుడు యాగగృహమందున్న యెవనినయిన కర్మవిఘ్నకారి యగు రాక్షసుని గట్టిగాఁ దిరస్కరింతువో, యెపుడు పాపాలోచనగల జనుని క్రోధమును దిరస్కరింతువో, యపుడు ఆధనమును దెచ్చియిమ్ము.

విశ్వామనబుషి-ఉష్ణిక్ఛందము-అగ్నిదేవత.

౧౧౪. యద్వా ఉ విశ్పతిఃశితఃసుప్రీతో మనుషో విశే। విశ్వేదగ్నిఃపతి
రక్షాగ్ సి సేధతి॥

ప్రజలను బాలించువాడయి తీవ్రమయిన ఆయగ్ని చాల ప్రీతిచెందిన వాడగుచు మనుష్యుని గృహమందు నెపుడుండునో యపుడు అగ్ని సమస్త రాక్ష సులను దప్పక హింసించును.

ఇట్లు సామవేదమున నాగ్నేయపర్వంబను ప్రథమాధ్యాయము సంపూర్ణము.

—:♦:—

ద్వితీయాధ్యాయము—ఐంద్రీపర్వము.

—*)*—

౧ ఖండము.

శంయుర్బార్హస్పత్యఋషి-గాయత్రీఛందము-ఇంద్రీదేవత.

౧౧౫. తదో॒ గాయ॑ సు॒తే సచా॑ పురుహూ॒తాయ॑ సత్వ॒నే॑ శంయద్గ॒వే న
శా॑కినే॥

ఓస్తుతికర్తలారా ! మీరు సోమ మభిషవింప (పిండ) బడియుండగా బలు వురు యజమానులచే బిలువబడినవాడు, శత్రువుల నణచువాడు, నగు నింద్రుని కొఱకు ఆస్తోత్రము నందఱు కలిసి గానము చేయుడు. ఏస్తోత్రము ఇంద్రునకు సుఖకరమగునో (దానిని లని పూర్వాన్వయము)

శ్రీతకక్షుఋషి-గాయత్రిఛంద-సోమదేవత.

౧౧౬. య॒స్తే॒నూనగ్ శతక్రత విం॒ద్ర ద్యు॒మ్నితమో॑ మదః। తేన॑ నూనం మదే
మదేః

అనేక ప్రజ్ఞలుకలయింద్రా ! అత్యంతకీర్తిగల యేసోమముకలదో, యేసోమము నీకొఱకుఁ బూర్వము మాచేత నభిషవింపఁబడినదో, ఆసోమముతో నిపుడు నీకు మదముకలిగియుండగా మమ్మునుగూడ (ధనదానాదులతో) మదింప జేయుము.

హార్యత (ప్రగాథ) ఋషి-గాయత్రిచ్ఛంద-సోమదేవత.

౧౧౭. తవిగావఉపవదావతే మహీ యజ్ఞస్యరప్సుదా। ఉభాకర్ణా హిరణ్యయా॥

ఓగోవులారా ! మీరు మహావీరమును (అదొకపాత్రము) సమీపించుఁడు. ఘర్మమను పేరుగల యాగమునకు సాధనమయిన, మంత్రములతోఁ బిదుకఁదగిన, పాలను చాల యవసరమయినవానిని ఇండు. ఈ మహావీరపాత్రమునకు రెండు ప్రక్కల చెవులు బంగారుతోఁ జేయఁబడియున్నవి. (ఘర్మయాగమునకు మేకపాలు కూడ నుపయోగింతురు.)

శ్రుతకక్షఋషి-గాయత్రి॥ ఇంద్రదేవత.

౧౧౮. అరమశ్వాయ గాయత శ్రుత కక్షారం గవే। అరమింద్రస్య ధామ్నే

(ఋషి తనకుఁదానే చెప్పుకొనుచున్నాఁడు.) ఓశ్రుతకక్షఋషీ ! ఇంద్రుడిచ్చునట్టి యశ్వముకొఱకు ఇంద్రస్తోత్రమును బాగుగా గానము చేయుము. ఆవుకొఱకును ఇంద్రుఁడిచ్చు గృహముకొఱకును గానము చేయుము. (అనఁగా గవాది లాభమునకై యింద్రుని స్తుతిమంత్రములను గానము చేయుమని తా ॥)

శ్రుతకక్షఋషి-గాయత్రిచ్ఛంద-ఇంద్రదేవత

౧౧౯. తమిన్ద్రం వాజయామసి మహే వృత్రాయ హన్తవే॥ సవృషా వృషభో భువత్॥

(యజమానులవాక్యము) ఆయింద్రుని స్తుతులతోఁగూడిన సోమముతోఁ గొప్ప శత్రువగు వృత్రునిం జంపుటకు బలపఱచుచున్నాము. వర్షముకురిపించు నింద్రుఁడు స్తుతికర్తలకు ధనదాతయగును.

ఇంద్రీమాతలగు దేవజాములు ఋషులు-గాయత్రీచందము-ఇంద్రదేవత.

౧౩ ౩ ౩౩ ౩౩ ౧౩ ౩౧ ౩౮ ౧౮ ౩౮౧ ౧౮
౧౩౦. త్వమింద్ర బలాదధి సహసో జాత ఓజసః త్వక్ సనా వృషన్యవే దసీ॥

ఓయింద్రా ! నీవు బలమునుండి పుట్టితివి. (పుట్టుకయనగా నిచట ఖ్యాతి. వృత్రాదులను జయింపఁదగిన బలమువల్ల ఖ్యాతిజెందితివని తా॥) ధైర్యము వల్లనుగూడఁ బ్రఖ్యాతి జెందితివి. వర్షముకురియించు వాఁడవగుచుఁ (గోర్కెలను) వర్షించువాఁడవగుదువు.

గోపవన-అశ్వసృక్వీఋషులు-గాయత్రీచందము—ఇంద్రదేవత.

౩౧ ౩౮ ౩ ౩౬ ౧౩ ౩ ౧౩౭ ౩౭
౧౩౧. యజ్ఞ ఇంద్ర మవర్ధయ ద్యద్యాభిం వ్యవర్తయత్ చక్రాణ ఓపశం దివి॥

(యజమానులుచేయు) యాగము ఇంద్రుని వృద్ధిపొందించెనుగదా ! ఆ యింద్రుఁడు అన్తరిక్షమందు మేఘము నావరించిన వానిని సాధించుమ భూమిని (వర్షాదికముచేత) బాగుచేసెను. లేక వృద్ధిపఱచెను.

గోపవన-అశ్వసృక్వీఋషులు-గాయత్రీచంద-ఇంద్రదేవత

౧౩ ౩ ౩౬ ౩౧ ౩ ౩౩ ౩౩ ౩ ౩ ౩౩ ౧
౧౩౨. యదిందాహం యథాత్వమీశీయ వస్వ ఏక ఇత్। స్తోతామే గోసఖా స్యాత్॥

ఓయింద్రా ! నీవొక్కఁడవేధనమున కీశ్వరుఁడవు. నేనును అట్లే అధిపతినయియుంటే, యపుడు నా (యాగములోని) స్తుతికర్త గోవులతోఁ గూడిన వాఁడగును.

మేధాతిథి-అంగిరసబుషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౧౬౩. పస్యం పన్య మితోనాగ ఆ ధావత మద్యాయు। సోమం వీరాయ శూరాయ॥

అభిషవకర్తలు (సోమ మభిషవమొనర్చినవారు) అనఁగా నధ్వర్యులు మదింపఁ జేయఁదగి, వీర్యవంతుఁడు శూరుఁడు నగు నింద్రునికొఱకు సర్వత్ర స్తుతింపఁదగిన సోమమునే యిత్తురుగాక.

కణ్వగోత్రుఁడగు ప్రియమేధర్షి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౧౬౪. ఇదం వసో సుతమన్ధః పిబా సుపూణ॑ముదర॑। అనాభయిన్ రరిమా తే॥

నివాసముకలిగించు నోయింద్రా ! యీయెదుటనున్న అభిషవించిన సోమ రూపాన్నమును బానము చేయుము. ఏయన్నముతో నీయుదరము నిండునో (అట్లు త్రావుము.) ఎచటను భయము లేనివాఁడా ! ఇంద్రా ! నీకొఱకుఁ బూర్వము చెప్పంబడిన సోమము నిచ్చుచున్నాము.

ఇట్లు ద్వితీయాధ్యాయ ప్రథమఖండము సమాప్తము.

———:o:———

౨ ఆధ్యాయము.

౨ ఖండము

సూతకక్షుబుషి-గాయత్రీఛంద-సూర్యరూపేన్ద్ర దేవత.

౧౬౫. ఉద్వే దభి శ్రుతామఘం వృషభం నర్యాపసం। అస్తార మేషి సూర్య॥

(పన్నిద్దఱు సూర్యులలో నింద్రుఁడొకఁడు) ఓసూర్యరూపుఁడవయిన యింద్రా ! ప్రసిద్ధధనము గలిగినందుననే ధనమందఱికిను వర్షించునట్టి, నరులకు హితము కలిగించు కర్మ గలట్టి, దానశీలుఁడయినట్టి, వాఁడవై యుంతట నుదయించు చున్నావు.

సూతకక్షుఋషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౧౩౧ ౨౪ ౩ ౧౨ ౩౧ ౨ ౩ ౧ ౨ ౩
౧౭౬. యవద్య కచ్చ వృత్రి హాన్నుదగా అభిసూర్య। సర్వం త దింద్రి తే వశే॥

మేఘమును జీల్చువాఁడా ! సూర్యరూపేంద్రా ! యీదినమందు, నేయొకా నొకవస్తువు నభిముఖముగాఁ జేసికొని యుదయించితివో యావస్తువు నీవశమయి యున్నది. (అనఁగా సర్వవస్తువులును నీవశములని తా॥)

భరద్వాజఋషి-గాయత్రిఛంద-ఇంద్రదేవత.

౧ ౨౮ ౩౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౨ ౩
౧౭౭. య ఆనయ త్పరావ త స్తునీ తీ తుర్వశం యదుం। ఇంద్రి స్తునో
౨ ౩ ౧ ౨
యువా సఖా॥

ఏయింద్రుఁడు తుర్వశుని యదువును (శత్రువులచేత దూరదేశమందుఁ ద్రో యంబడిన రాజులను) తగిన యుపాయముతో దూరదేశమునుండి తెచ్చెనో పిన్న వయసువాఁడయిన యాయింద్రుఁడు మాకు సఖుఁడగునుగాక.

శ్యావకక్షఋషి గాయత్రిఛంద-ఇంద్రిదేవత.

౧ ౨ ౩ ౨ ౩ ౧ ౩ ౨ ౩ ౧
౧౭౮. మాన ఇంద్రి భ్యా 3 దిశ స్సారో అక్తుప్రా యమత। క్వాయుజా
౨ ౩ ౨
వనేమతత్॥

అంతటను ఆయుధములను బ్రసరింపఁజేయు రాక్షసుఁడు రాత్రులందు

మాకభిముఖుడై రాకుండుగాక. (ఒకవేళవచ్చితే) అపుడు ఆరక్షస్సునునీసాహాయ్యముతో మేము చంపుదుముగాక.

మధుచ్ఛందబుషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౧౨౯. ఏవ్రీసాసగ్ రయిగ్ సజిత్వాసగ్ సదాసహాం। వర్షిష్ఠ మూతయే భరా॥

ఓయింద్రుడా ! మారక్షణముకొఱకు శత్రువుంజయింపదగినది, యెల్లపుడు శత్రువులఁ దిరస్కరించునది, విస్తారమయినది, యగు ధనమును మాకుం దెచ్చిపెట్టుము.

మధుచ్ఛందబుషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౧౩౧. ఇంద్రావయం మహోధన ఇంద్రమభీ హావామహే। యుజం వృత్రేషు వజ్రిణం॥

సహాకారియు, శత్రువుల వధించుటకై వజ్రాయుధముకలవాఁడును, అగు నింద్రుని కర్మలు చేయునట్లి మేము అధిక ధనమునిమిత్తము స్వల్ప ధననిమిత్తము పిలుచుచున్నాము. (ప్రార్థించుచున్నామని తా॥)

విశ్వామిత్రబుషి-గాయత్రీఛంద-ఇంద్రదేవతలు.

౧౩౨ అపిబత్క్రతువఃసుతమింద్ర సహాస్ర బాహ్వా। తవ్రాదదిష్ట పౌగ్ స్యం॥

ఇంద్రుఁడు క్రతుబుషి యభిషవించిన సోమమును ద్రావెను. సహాస్ర బాహువు అనెడు శత్రువును సంహరించెను. ఆసమయమందింద్రుని పౌరుషము మిగులఁ బ్రకాశించెను.

వసిష్ఠబుషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౧౩౨. వయ మింద్ర త్వాయవోఽభిప్రనోను మో వృషన్। విద్ధీత్వస్య నోవసో॥

(కోర్కెలను) వర్షించుచుట్టియింద్రా ! నిన్ను గోరిన మేము (అనఁగా వసిష్ఠులము) నిన్ను మిగుల స్తుతించుచున్నాము. నివాసముగలిగించు నింద్రా ! (అనఁగా నింద్రసాహాయ్యము కాపురము నకాఛారమని తా॥) యీమాస్తోత్రమును దెలిసికొమ్ము.

త్రిశోకబుషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౧౩౩. ఆఘూ యే అగ్నిమిన్ధతే స్తృణన్తి బర్హిరానుషక్। యేషా మింద్రో యువా సఖా॥

ఏబుషులగ్ని నభిముఖముగా దీపింపఁజేతురో, నిత్యయౌవనుఁడైన యింద్రుఁడేబుషులకు సఖుఁడో, వారు వరుసగా దర్భలను పరుచుచున్నారు.

త్రిశోకబుషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౧౩౪. భిన్ధి విశ్వా అపద్విషః పరిబాధో జహీ మృధః। వసు స్పార్హం తదా భర॥

ఓయింద్రా ! శత్రువులనందఱిని జీల్చివేయుము, హింసించునట్టి యుద్ధములను నీవు హింసించుము. రమ్యమైన ఆశత్రుధనమును మాకుఁ దెచ్చియిమ్ము.

ద్వితీయాధ్యాయ ద్వితీయఖండ సమాప్తి.

—:-o-:—

౩ అధ్యాయము,

3 ఖండము.

కణ్వగోత్రుడగు ఘోరబుషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౧౩౫. ఇహేవశృణ్వ ఏషాం కశా హస్తేషు యద్వదాన్। నియామం చిత్రీ మృఞ్జతే॥

ఈమరుత్తుల చేతులందుఁ గొరడాలు (పశువులను దోలునట్టి కమ్మ్చి) ఏ ధ్వనిని జేయుచున్నవో, ఆధ్వనిని యిక్కడనుండియే వినుచున్నాను. ఆధ్వని యుద్ధమందుఁ జిత్రమయిన శౌర్యమును అలంకరించుచున్నది.

తిరశ్చీకబుషి-గాయత్రీఛం-ఇంద్రదేవత.

౧౩౬. ఇమ ఉత్వా వి చక్షతే సఖాయ ఇన్ద్రసోమినఃl పుష్టావన్తో యథాపశుంll

ఓయింద్రా ! సోమమభిషవించియున్న సఖులు అనఁగా మాఋత్విజులు పాశములను బట్టుకొన్నవారు, పశువును జూచునట్లు నిన్ను జూచుచున్నారు. (సాయంకాలమున దొడ్డిలోఁ గట్టుటకని తా॥)

కణ్వగోత్రుఁడగు వత్సబుషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత,

౧౩౭. సమస్య మన్యవే విశో విశ్వా నమన్త కృష్టయఃl సముద్రాయేవ సిన్ధవఃll

కాపురములు చేయుచున్న ప్రజలందఱును ఈయింద్రునియొక్క క్రోధమునకు లేక స్తోత్రమునకొఱకు నదులు సముద్రమునకు వశమగునట్లు వశులగుచున్నారు

కుసీదీకణ్వబుషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౧౩౮. దేవానామిదవో మహత్తదా వృణీమహే వయం। వృష్ణామస్మభ్యమూతయే॥

ఓదేవతలారా! గొప్పదయిన మీపరిపాలనమేదికలదో, కోర్కెలను వర్షించు మీయొక్క పరిపాలనమును మేము మారక్షణమునకై పూర్తిగా సేవించుచున్నాము

మేధాతిథిబుషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౧౩౯. సోమానాగ్ం స్వరణం కృణుహి బ్రహ్మణస్పతే కక్షీవన్తం యఔశిజం।

ఓబ్రహ్మణస్పతీ! నీవు సోమమును అభిషవించిన నన్ను (అనగా యాగ కర్తను) ఉశిజపుత్రుడగు కక్షీవంతుని జేసినట్లు దేవతలందుఁ బ్రఖ్యాతునిం జేయుము.

శ్రుతకక్షబుషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౧౪౦. బోధన్నశ్వానాం వృత్రహా భూర్ణ్యా సుతిం శృణోతు శక్ర ఆశిషం॥

వృత్రునింజంపిన వాఁడు, ఎక్కువగా నభిషవించిన సోమముకలవాఁడు, కోర్కెల నెఱింగినవాఁడు, యుద్ధములో శత్రువులంజంప సమర్థుఁడగు నింద్రుఁడు మాస్తోత్రమును వినుంగాక,

శ్యావాశ్వబుషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౧౪౧. అద్యానో దేవసవితః ప్రజావత్సావీఃసౌభగం। పరాదుష్వప్న్యగ్ం సువ॥

ఓసవితృదేవా ! (=సూర్య !) మాకు నీయాగదినమందుఁ బుత్రాదులతోఁ గూడిన ధనమును ఇమ్ము. దుస్స్వప్నమువలెఁ బీడించు దారిద్ర్యమును దూరము గాఁ బాఱదోలుము.

కాణ్వఋషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౧౪౩. క్వేఽస్య వృషభో యువా తు విగ్రోఽనాసత్యః బ్రహ్మకస్తోసపర్యతి॥

వర్షించువాడు, నిత్యయౌవనుఁడు, వృద్ధిఁజెందినమెడకలవాఁడు, ఒకరికిలొంగనివాఁడు, నగు నాయింద్రుఁడు ఎక్కడున్నాఁడు ? (ఎవరెఱుంగుదురు? అని తా ॥) ఏస్తుతికర్తయాతనిని స్తుతించును?

వత్సఋషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౧౪౪. ఉపహ్వరే గిరీణాగ్ సంగమేచ నదీనాఁ ధియావిప్రో అజాయత॥

పర్వతపార్శ్వములందు, నదీసంగమములందుఁ , జేయఁబడిన స్తుతిచేతమేధావియగు నింద్రుఁడు పుట్టుచున్నాఁడు. (స్తుతిగవిసవచ్చుచున్నాఁడని తా ॥)

ఇరిమిఠఋషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౧౪౫. ప్రసక్రమాజం చష్టనీనా మిన్ద్రగ్ స్తోతా నవ్యంగీర్భిఃనరం స్వపాహం మగ్ హిమ్యం॥

మనుష్యులలో బాగుగఁ బ్రకాశించువాఁడు, స్తుతిపాకుఁలతో స్తుతింప నహుఁడును, నాయకుఁడును, శత్రుమానవులం దిరస్కరించువాఁడును, మహాదాతయు, నగు నింద్రుని ఓస్తుతికర్తలారా ! బాగుగ స్తుతింపుఁడు.

ద్వితీయాధ్యాయ తృతీయఖండ సమాప్తి

—*)*—

౩ అధ్యాయము.

ర ఖండము.

శ్రుతకక్షుఋషి-గాయత్రిఛం-ఇంద్రదేవత.

౧౪౫. అపాదు శిప్ర్యంధసగ్ం సుదక్షస్య పరిహూతినః। ఇంద్రో రిందో॥ యవాశిరః॥

చక్కని దవ్వుడలుకలవాఁడు లేక మంచితలపాగాఁగలవాఁడగు నింద్రుఁడు బాగుగా దేవతలనిమిత్తము హోమముచేయుచున్న సుదక్షుఁడను ఋషి సంపాదించిన ధాన్యపుఁబిండితోఁగలిపి పాకముచేసి పాత్రలందుఁ బోసినసోమపానమును బానము చేసెను.

మేధాతిథిఋషి-గాయత్రిఛంద-ఇంద్రదేవత.

౧౪౬. ఇమా ఉత్వా పురువసోభిప్రనోనవు ర్గిరః। గావో వత్సంన ధేనవః॥

బహుధనములు లేక యజ్ఞములు కలవాఁడా ! ఇంద్రా ! నిన్ను మావాక్కులు పాడిమొదవులు దూడను బ్రేమించునట్లు, ప్రేమించుచున్నవి (అనఁగా స్తుతించుచున్నవి.)

గోతమఋషి-గాయత్రిఛంద-ఇంద్రదేవత,

౧౪౭. అత్రా హగోరమన్వత నామత్వష్టురపీచ్యం। ఇత్థాచంద్రమసోగృహే॥

గమనస్వభావుఁడైన యీచంద్రుని మండలమందే త్వష్టయొక్క (త్వష్ట యనునది పన్నిద్దఱు సూర్యులలో నొకనిపేరు.) రాత్రియణఁగియున్న తేజస్సు ఈ విధముగాఁ దెలియఁబడుచున్నది. (సూర్యునందున్నపుడే సంజ్ఞకిరణములకుఁ గలదో ఆసంజ్ఞనే యుదకమయమయి స్వచ్ఛమయిన చంద్రబింబమందు రాత్రిప్రవేశించి పొందుచున్నదని; సూర్యుఁడే రాత్రింబవళ్లకుఁ గర్తయనియు దాత్పర్యము)

భరద్వాజఋషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౧౪౮. యదింద్రో అనయద్రితో మహీరపో వృషన్తమః। తత్ర పూషా భువత్సచా॥

ఎపుడింద్రుఁడు మిగుల వర్షించుచు గమనించుచున్న గొప్ప వర్షోదకములను ఈలోకమునకుఁ దెచ్చెనో అప్పుడు అక్కడ పూషదేవుఁ డింద్రునకు సహాయుఁడయ్యెను.

పూతదక్ష-లేక వింద ఋషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౧౪౯. గౌర్ధయతి మరుతాగ్ శ్రవస్యర్నాతా మఘోనాం। యుక్తావహ్నా రథానాం॥

ధనవంతులైన మరుత్తుల తల్లియగు (పృశ్నియను) గోవు (అనఁగా మధ్యమ లోకవాక్కు = వర్షధ్వని) అన్నమును గోరుచున్నది, మరుత్తుల రథములను బూన్చు చున్నది, అంతటఁ బూజింపఁ బడుచున్నది, యగుచు సోమమును ద్రావుచున్నది. లేక తనపుత్రులను సోమమును ద్రావించుచున్నది.

శ్రుతకక్షఋషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౧౫౦. ఉపనోహరిభిః సుతం యాహి మదానాం పతే। ఉపనో హరిభిస్సుతం॥

సోమములకు స్వామియగు నిందా! యనేకాశ్వములతో, మాయజ్ఞమందు సభిషవించిన (=పిండిన) సోమమును (దా)ఘృటకు శీఘ్రమురమ్ము. (పునరుక్తి ఆదరము కొఱకు)

శ్రుతకక్షుఋషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౧౫౧. ఇష్టాహూర్త్రా అసృక్షతేంద్రం వృధస్త్రీ అధ్వరే। అచ్ఛావ భృథా మోజసా॥

మాయజ్ఞమందు హవిస్సులతో నింద్రుని వృద్ధినొందించుచు, యాగము చేయుచు, నేఁగురు ఋత్విజులు సుత్యాభివవమునుగూర్చి (అనఁగా యజ్ఞాంతి మందుఁ జేయు స్నానము) తమ తేజస్సుతోఁగూడి, యింద్రునికై హోమము చేయు చున్నారు.

కణ్వగోత్రియగు వత్సఋషి=గాయత్రీఛంద—ఇంద్రదేవత.

౧౫౨. అహామిద్ధి పితుష్పరి మేధామృతస్య జగ్రహా। అహం సూర్య ఇవాజని॥

పాలకుఁడైన, సత్యస్వరూపియయిన, యింద్రునియొక్క యనుగ్రహబుద్ధిని నేనే సంపాదించితిని. లేక తీసుకొంటిని. కనుక సూర్యునివలెఁ బ్రకాశించుచుఁ గనఁబడుచుంటిని,

శునశ్శేపఋషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౧౫౩. రేవతీర్నస్సధమాద ఇంద్రేసన్తు తువివాజాః। క్షుమన్తో యాభిర్మదేమ॥

అన్నము గోరుచున్న మేము ఏగోవులతో సంతసించుచున్నామో, ఇంద్రుం డుంగూడ మాతో మదించియుండఁగా మాకాగోవులు (క్షీరము = నేయి మొద లగు) సంపదకలవై మిగుల బలిసినవియు నగునుగాక.

శునశ్శేపఋషి లేక వామదేవ్యుఁడు - గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౧౫౮. సోమఃపూషాచ చేతతు ర్విశ్వాసాగ్ం సుక్షితీనాం। దేవత్రా రధ్యో
హిత॥

దేవతలందు రథమున కర్త్రమగు సోమము లేక సోముఁడు, సూర్యుఁడును బ్రజలందఱిసంబంధమైన యింద్రునికొఱకుఁ జేయఁబడిన హవిస్సుల నెఱుంగుదురు.

ద్వితీయాధ్యాయ చతుర్థఖండము సమాప్తము.



౩ అధ్యాయము.

౫ ఖండము.

శ్రుతకక్షుఋషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౧౫౯. పాత్నవాఓ అప్తస ఇంద్రమభి ప్రగాయత। విస్వాసాహాగ్ం శతక్రతుం
మగ్ంహిష్ఠ చర్షణీనాం॥

ఓబుత్విజులారా ! మీరు బోమపూపములయిన యన్నమును దాల్పుచున్నట్టి, సర్వశత్రువులను దిరస్కరించునట్టి, బహువిధ ప్రజ్ఞులుగలట్టి, ధనము నిచ్చునట్టి యింద్రుని స్తుతింపుఁడు.

వశిష్ఠఋషి-గాయత్రీఛం ఇంద్రదేవత.

౧౫౬. ప్రవయింద్రాయ మాదనగ్ం హర్యశ్వాయ గాయత। సఖాయ స్తోమ
పాప్నై॥

ఓస్నేహితులారా ! హరియను పేర్లుగల గుఱ్ఱములు కలవాఁడు, సోమ పానము చేయువాఁడు నగు నింద్రునకు మదముకలిగించు స్తోత్రమును గానము చేయుఁడు.

మేధాతిథిఋషి ప్రియమేధుఁడను-గాయత్రీఛం-ఇంద్రదేవత

౧౫౭. వయ ముత్వా తదిదర్థా ఇంద్రత్వాయన్త స్సఖాయః। కణ్వా ఉక్థేభి
ర్జరన్తే॥

ఓయిందా్ర! నిన్ను గోరుచున్న స్నేహితులమగు మేము నీవేప్రయోజనము కలవారమై నిన్ను స్తుతించుచున్నాము. కణ్వగోత్రముందుఁ బుట్టిన మాపిల్లలుం గూడ స్తుతింతురు.

శ్రుతకక్షఋషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత

౧౫౮. ఇంద్రా యమద్వ్ నేసుతం పరిష్టోభన్తి నోగిరః। అర్కమర్చన్తు కారవః॥

మదించు స్వభావముకలట్టి యింద్రునికొఱకు నభిషవించిన సోమమును మా స్తుతివాక్కులు స్తుతించుచుగాక. స్తుతికర్తలు పూజనీయమైన సోమమును బూజిం త్రుగాక.

ఖరిమిత ఋషి-గాయత్రీఛం-ఇంద్రదేవత।

౧౫౯. ఆయన్త ఇంద్ర సోమోని పూతో అధి బర్హిషి। పిబాస్యస్య ద్రవాపిబ॥

ఓయింద్రా ! నీకొఱకు ఇదిగో ! సోమము వేదియందుఁ బరిచిన దర్భలందు బాగుగా దశాపవిత్రముతో శుద్ధిచేయంబడినది. ఇపుడాసోమమునుగురించి రమ్ము. సోమమెచట హోమము చేయఁబడుచున్నదో, యచ్చటికిఁ బరువెత్తి తాగుము.

మధుచ్ఛందబుషి-గాయత్రి-ఇంద్ర॥

౧౬౦. సుసూప కృత్నుమూతయే సుదుఘా ఇవ గోదుహే। జుహూమసిద్యవిద్యవి॥

మంచిరూపముతోఁగూడిన కర్మనుజేయు నింద్రుని మమ్ము రక్షించుకొఱకుఁ బ్రతిదినమును బాగుగాఁ బాలిచ్చుగోవును బాలు పిదుకుకొనుటకు నభిముఖముగాఁ బిలుచునట్లు పిలుచుచున్నాము. (స్తుతించుచున్నానుని తా॥)

త్రిశోకబుషి-గాయత్రి-ఛంద-ఇంద్రదేవత॥

౧౬౧. అభిత్వా వృషభా సుతే సుతగ్ం స్పృజామిపీతయే। తృమ్పా వ్యశ్నుహీ మదం

(కోర్కెలనీ) వర్షించునింద్రా ! సోమమభిషింపఁబడినదై యుండఁగా ఆ సోమమును ద్రావుటకు సీకర్పించుచున్నాను. తృప్తిని గలిగించు నట్టి, మదము కలిగించునట్టి, సోమమునుగూడ గ్రహింపుము. (దీసికొమ్మని తా॥)

కుసీదబుషి-గాయత్రిఛం-ఇంద్రదేవత॥

౧౬౨. య ఇంద్ర చమసేష్వా సోమశ్చమూషు తేసుతః। పిబేదస్య త్వమీశిషే॥

ఓయింద్రా ! నీనిమిత్తమై యభిషవించిన యేసోమము పాత్రలందు సర్వత్ర కలదో, ఆసోమమును నీవే గ్రాహ్యము. ఓయింద్రా ! దానికి నీవధిపతివికదా ! (కనుక గ్రాహ్యమని యన్వయము.)

శునశ్శేపఋషి-గాయత్రీ-ఇంద్ర॥

౧౬3. యోగేయోగే తవస్తరం వాజేవాజే హవామహే। సఖాయ ఇన్ద్రమూతయే॥

ప్రతికర్మ ప్రారంభమందును, గర్మ విఘ్నముచేయు (రాక్షసుల యుద్ధమందు) మిగుల బలవంతుఁడగు నింద్రుని మారక్షణముకొఱకు మిత్రకాండ్రవలెఁ బ్రియుల మయిన మేము పిలుచుచున్నాము. (స్తుతించుచున్నామని తా॥)

మధుచ్ఛందఋషి-గాయత్రిఛం-ఇంద్రదేవత॥

౧౬౪. ఆత్వేతా నిషీదతేంద్ర మభిప్రగాయత। సఖాయస్తోమ వాహసః॥

ఓస్నేహితులైన ఋత్విజులారా ! శీఘ్రముగా నీకర్మవిషయమై రండు. వచ్చి కూర్చుండుడు. (త్రివృత్-పంచదశ-మొదలగు) స్తోమములను (=స్తుతులను) వహించుచు (అనఁగా బఠించుచు) అన్నివిధముల నింద్రుని స్తుతిగానము చేయుఁడు.

ద్వితీయాధ్యాయ పంచమఖండము పూర్ణము.

—:-o-:—

౩ అధ్యాయము.

౬ ఖండము.

విశ్వామిత్రఋషి-గాయత్రిఛంద-ఇంద్రదేవత॥

౧౬౫. ఇదగ్ం హ్యన్వోజసా సుతగ్ం రాధానాం పతే। పిబాత్వస్య గిర్వణః॥

ధనములకు స్వామివై, మంత్రములతో స్తుతింపఁదగిన యింద్రా ! బలముతో,

గూడినవాఁడవగుము. నీవు ఈవరుసగా [illegible] బిడియపడక యీసోమమును శీఘ్రముగాఁ బానముచేయుము.

మధుచ్ఛందబుషిః-గాయత్రీచ్ఛందః-ఇంద్రోదేవతా.

౧౬౬. మహాఁ ఇంద్రః పరశ్చ నో మహిత్వమస్తు వజ్రిణే॥ ద్యౌర్న ప్రథినా శవః॥

ఈమాయింద్రుఁడు (శరీరముచేత) గొప్పవాఁడు. గుణములచేతనుగూడ నధికుఁడు. వజ్రాయుధధారియగు నీయింద్రుని గొప్పతనము ఎల్లప్పుడు నుండుఁగాక. ఇంద్రుని బలము ద్యులోకమంత విస్తారమగుఁగాక.

కుసీదుఁడగు కణ్వబుషిః-గాయత్రీచ్ఛందః-ఇంద్రోదేవతా.

౧౬౭. ఆతున ఇంద్రో శూషమ్తం చిత్రం గోభగం సంగృభాయ॥ మహా హస్తీ దక్షిణేన॥

ఓయింద్రా ! గొప్ప బాహాబలములుగల నీవు వెంటనే మాకిచ్చుటకై మెచ్చుఁదగిన, సంపాదింపఁదగిన, పుచ్చుకొనఁదగిన, ధనమును గుడిచేతిలోఁ బట్టుకొనుము.

ప్రియమేధర్షి-గాయత్రీచ్ఛందః-ఇంద్రోదేవతా.

౧౬౮. అభిప్రగోపతిం గిరేంద్రమర్చ యథావిదా నః సుగం సత్యస్య సత్పతిం॥

సత్పురుషులయిన యజమానులను బాలించువాఁడు, యజ్ఞమునకుఁ బుత్రుడుగోవులకు స్వామియగు నింద్రుని ఆతఁడు తెలిసికొనునట్లు గట్టిగా స్తుతిమంత్రములతోఁ బ్రార్థింపుఁడు. (యజ్ఞమారంభించినారు. నన్ను బిలుచుచున్నారు. అని ఇంద్రుఁడెఱుఁగునట్లని తా॥)

వామదేవబుషి-గాయత్రీఛంద-ఇంద్రిదేవత.

౧౯౯. కయానశ్చిత్రీ ఆ భువదూతీ సదావృధస్సఖా। కయాశచిష్ఠ యావృతా॥

సర్వదా వృద్ధినొందుచున్న సంపాదింపదగిన స్నేహితుడై యున్న యింద్రుడు ఏకర్మచేసి తృప్తిపఱిచితే మాకభిముఖుడగునో ? ప్రస్తుతో నాచరించిన యేకర్మతో మాకభిముఖు డగునో ?

శ్రుతకక్షబుషి-గాయత్రీఛంద ఇంద్రిదేవత.

౧౯౦. త్యమువస్నతాత్రిసాహం విశ్వాసు గీర్ష్వాయతం। ఆచ్యావయ స్యూతయే॥

(యజమానుడు స్తుతికర్తతో ననుచున్నాడు.) ఓస్తుతికర్తా ! పలువుర నోడించువాడు, మీయందఱ స్తోత్రములందు విస్తరించినవాడు, నగు నాయింద్రునే మనరక్షణముకొఱకు స్తుతులతో యాగాభిముఖునింగా జేయుము.

మేధాతిథిబుషి-గాయత్రీఛంద-ఇంద్రిదేవత.

౧౯౧. సదసస్పతి మద్భుతం ప్రియ మింద్రిస్య కామ్యం। సనిం మేధా మయాసిషం॥

ఆశ్చర్యకరుడైనవాడు, యింద్రునకు ప్రియుడు, సుందరుడు, ధనదాత యగు సదసస్పతియను దేవతను ధారణబుద్ధిని బొందుటకు నాశ్రయించితిని.

వామదేవబుషి-గాయత్రీఛంద-ఇంద్రిదేవత.

౧౯౨. యేతే పన్థా అధో దివో యేభిర్వ్యశ్వ మైరయః। ఉత శ్రోషన్తు నో భువః॥

ఓయింద్రా ! ద్యులోకము క్రిందభాగమున నేమార్గములుకలవో, యేమార్గములతోఁ బ్రపంచమునంతటిని బొందితివో, యామార్గములు యజమానులచేత స్తుతింపఁబడుఁగాక. మఱియు మానివాసస్థానములను నీయనుగ్రహముచేత దేవతలు లేకప్రజలు విందురుగాక. అనఁగా మేము పరిసిద్ధులమవుదుమని)

శ్రీతకక్షుఋషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౧౭౩. భద్రం భద్రం న ఆ భరేష మూర్గ్ం శతక్రతో। యదింద్ర మృడయాసినః॥

ఫలువిధకర్మలొనరించు నింద్రా ! యత్యంత సుఖమును గలిగించు ధనమును మాకొఱకుఁ దెచ్చియిమ్ము. అట్లే యన్నరసమును లేక బలములకల యన్నమును ఇమ్ము. మమ్ముఁగాని సుఖంపఁజేసితివా (ధనమునిమ్మని పూర్వాన్వయము)

బిందుఋషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౧౭౪. అస్తిసోమో అయగ్ం సుతఃపిబస్వాస్య పరుతఃా। ఉతస్వరాజో అశ్వినా॥

ఈయెదుటనున్న సోమము మరుత్తులఁమిత్రమై యభిషవించి యుంచఁబడినది. కనుక నీసోమమును స్వయంప్రకాశములకల మరుత్తులు ప్రాతఃకాలమందుఁ బానము చేయుచున్నారు. అశ్వినీదేవతలుగూడఁ ద్రావుచున్నారు.

ద్వితీయాధ్యాయ షష్ఠఖండము పూర్ణము.

———:o:———

౩ ఆధ్యాయము.

2 ఖండము.

(ఇంద్రిమాతలగు) దేవజాములు ఋషులు-గాయత్రీఛంద-ఇంద్రిదేవత.

౧2౫. ఈజ్ఖయన్తీ రపస్యువ ఇంద్రిం జాతముపాసతే। వనాన్వనాస స్సువీర్యం॥

(ఇంద్రునిం) జేరుచున్నట్టి కర్మలను, దపముం గోరుచున్నట్టి ఇంద్రమాతలు ఆవి ర్భూతుఁడైన యాయింద్రుని సేవించుచున్నారు. మంచి వీర్యముగల ధనమును గోరుచున్నారు.

గోధాఋషి-గాయత్రీఛంద-ఇంద్రిదేవత,

౧2౬. నకి దేవా ఇనీ మసి నకా యోపయామసి। మన్త్రి శ్రుత్యం

చరామసి॥

ఓయింద్రాదిదేవతలారా ! మీవిషయమై దేనిని హింసింపము. మోహింప నుంజేయము. (కర్మలు తప్పుగాఁ జేసుకొని, చేయక కాని, దేనిని మోసపుచ్చము) మంత్రముతో స్మరింపఁదగినట్టి, మీవిషయమగు కర్మను ఆచరించుచున్నాము. (=చేయుచున్నాము.)

దధ్యఙ్ఙాథర్వణఋషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౧2౭. దోషో ఆగా దబ్ధహాయ దృమద్గామన్నాథర్వణ। స్తుహీ దేవ

గంసవితారం॥

బృహతు అనెడు సామమును గానము చేయువాఁడా ! దీపించుగమనముకలవాఁడా ! అధర్వణబుషిపుత్రా ! (తన్ను తానే పలుకునట్టిమాటలు) (ఋత్విగ్యజమానుల పొరపాటువల్ల) దోషము ఏర్పడెనగలిగెనేని దానింబోగొట్టుటకు సవిత్రుదేవుని (=సూర్యుడే) స్తుతింపుము. దీనితోనంతటనైన యితర స్తోత్రముంగూడ గానము చేయుము.

ప్రస్కణ్వబుషి-గాయత్రీఛం-ఇంద్రదేవత.

౧౭౮. ఏషో ఉషా అపూర్వ్యా వ్యుచ్ఛతి ప్రియా దివః స్తుషే వామశ్వినా
బృహత్॥

ఈకన్యబయలుచున్నట్టి, యందఱికినిఁ బ్రియమగునట్టి, పూర్వకాలమందు లేనట్టి (అనఁగా నిపుడేకలిగినదని తా ॥) ఉషోదేవత (అనఁగాఁ దెల్లవాఱుకాలమని తా ॥) ద్యులోకమునుండివచ్చి చీఁకటినిఁబోఁగొట్టుచున్నది. ఓయశ్వినీదేవతలారా ! మిమ్ను విస్తారముగా స్తుతించుచున్నాను.

గోతమబుషి.-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౧౭౯. ఇన్ద్రో దధీచో అస్థభిర్వృతా ణ్యప్రతి షుతః। జఘాన నవతీ ర్నవ॥

ఇతరు లెదిరింప శక్యముకాని యింద్రుఁడు అధర్వణబుషి పుత్రుఁడైన దధీచబుషి యొక్కయెముకలతోఁ దొమ్మిది తొంబదుల యసురమాయలను (౯×౯౦=౮౧౦) సంహరించెను దధీచుఁడు బ్రతికియున్నపుడతనింజూచి యసురులు అతనికి లొంగిపోయిరట ! అప్పుడు కొన్నాళ్లకు స్వర్గస్థుఁడయ్యె. అసురులు మరల భూమి నావరించినాఁడు వానితో నింద్రుఁడు యుద్ధము చేయలేక " దధీచుని అవయవ ము లేవయిన మిగిలి యున్నవా" యని నచటివారినడిగెను. ఆతని అశ్వీముఖమున్న దని వారుచెప్పిరి (ఆముఖముతోనే అశ్వినీదేవతలకుమధువిద్య నతఁడుపదేశించెను) అది కురుక్షేత్రమునఁ బద్ద నున్నసరస్సులో దొరికినది. దానినే అనేకాయుధములుగా నొనర్చి యింద్రుఁడసురుల జయించెనని కథ.

మధుచ్ఛందబుషి-గాయత్రీఛంద-ఇంద్రిదేవత.

౧౪౦. ఇంద్రేహి మత్స్యన్ధసో విశ్వేభి స్సోమపర్వభిః॥ మహాగ్ం అభిష్టిరోజసా॥

ఓయింద్రా! ఈకర్మవద్దకు రమ్ము (వచ్చి)సోమరసరూపమయిన యన్నము లన్నింటితోను మదించుము. (తృప్తినొందుమని తా॥) (తర్వాత) బలముతో గొప్పవాడవై శత్రువులందిరస్కరింపుము.

వామదేవబుషి- గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౧౪౧. ఆతూన ఇన్ద్రి వృత్రిహా న్నస్మాక మర్ధమాగహి। మహాన్మహీభి రూతిభిః॥

శత్రుహింసకుడవగునింద్రా ! నీవు మావద్దకు శీఘ్రముగారమ్ము. గొప్పవాడవగు నీవు గొప్పవయిన రక్షణములతోడగూడ మాసమీపమునకు రమ్ము.

వత్సబుషి-గాయత్రీఛంద-ఇంద్రిదేవత.

౧౪౨. ఓజస్తదస్య తిత్విష ఉభే యత్సమవర్తయత్। ఇంద్రశ్చర్మేవరోదసీ॥

ఈయింద్రుని బలము ప్రకాశించినది. ఏబలముతో నీయింద్రుడు ద్యులోకభూలోకములరెంటిని చర్మమును వలెను వాడుకొనెను. (అనగా జన్మము తన వద్దనున్నపుడు నగుము ఒకప్పుడు విప్పి పరచుకొనును. ఒకపుడు చుట్టియుంచును. అనగా దనయిష్టానుసారము వాడుకొనునని తా॥)

శునశ్శేపబుషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౧౪౩. అయముతే సమతసి కపోత ఇవగర్భధిం। వచస్తచ్చిన్న ఓహసే॥

ఓ యింద్రుఁడా! యీ కనంబడుచున్న సోమము నీకొఱకుఁగా సంపాదింపఁబడెను. గర్భమును ధరించుకొను నాడపావురమును మగపావురము సమీపించునట్లు ఏ సోమమును నీవుసమీపింతువో (ఆసోమమని వెనుకకన్వయము.)

వాతాయన ఉల్లబుషి-గాయత్రీఛం-ఇంద్రదేవత.

౧౪౮. వాత ఆ వాతు భేషజగ్ం శమ్భు మయోభు నోహృదే। ప్రన
ఆయూగ్ంషి తారిషత్॥

వాయువు మాహృదయమునకు రోగములను శమింపఁజేయునట్టి, సుఖముం గలిగింపనట్టి, యౌషధమును లేక ఉదకమును నిచ్చుఁగాక. మఱియు మాఆయుర్దాయములను వృద్ధినొందించుంగాక.

ఇట్లు ద్వితీయాధ్యాయ సప్తమఖండము సంపూర్ణము.

—*)*(*—

౩ అధ్యాయము,

౮ ఖండము.

కణ్వబుషి- గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౧౪౯. యగ్ం రక్షన్తి ప్రచేతసో వరుణో మిత్రో అర్యమా! నకిస్సదభ్యద్రుహే
జనః॥

ఉత్తమజ్ఞానముగల వరుణుఁడు మిత్రుఁడు అర్యముఁడు ననుదేవతలు ఏయజ్ఞ

మానుని రక్షింతురో ఆయజమానుఁడు ఎవనిచేతను హింసింపఁబడఁడు.

వత్సబుషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౧౪౬. గవ్యోషు ణో యథా పురాశ్వమోత రథయా। వరివస్యాసుహోనాం॥

ఓ యింద్రా! (మాయాగములందు గోవులను మాకివ్వఁదలఁచి పూర్వము ఎట్లు వచ్చితివో అట్లే) మాకుగోవుల నీఁదలఁచి రమ్ము. మఱియు గుఱ్ఱముల నీఁద లఁచియు రథముల నివ్వఁదలఁచియుంగూడ రమ్ము. అధికధనముల నివ్వఁదలఁచి రమ్ము.

వత్సబుషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౧౪౭. ఇమాస్త ఇంద్ర పృశ్నయో ఘృతందు హత ఆశిరం। ఏనామృతస్య పిప్యుషీ॥

ఓ యింద్రుఁడా! యజ్ఞమును వృద్ధిపొందించునట్టి యీనీగోవులు కారుచుం డు పాలను (సోమముగోఁగలుపందగుపలు ఆశిరమనఁబడును) పూరించుచున్నవి. (అనఁగానిచ్చుచున్నవని తా॥)

శ్రుతకక్షబుషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౧౪౮. అయాధి యాచ గవ్యయా పురు ణామన్ పురుష్టుత। యత్సోమే సోమ ఆ భువః॥

అనేకనామములుకలిగి పలువురచే స్తుతింపఁబడువాఁడా! యింద్రా! నాసకల సోమములను (బానముచేయుటకు) నీవుఎపుడు వచ్చితివో, యపుడు మేము గోవు లనుగోరెడుతలంపుతో నుందుముగాక.

మధుచ్ఛందఋషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౧౪౯. పావకాన స్సరస్వతీ వాజేభిర్వాజినీవతీ। యజ్ఞం వష్టుధియావసుః॥

పవిత్రము చేయునది, అన్నముగలది, కర్మలచే ధనముబొందినది, యగుసరస్వతి హవిస్సులనెడు నన్నముల నిమిత్తము మాయజ్ఞమునుగోరి చానిని సంపూర్ణము చేయుఁగాక.

వామదేవఋషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౧౯౦. కఇమం నాహుషీష్వా ఇన్ద్రగ్ం సోమస్య తర్పయాత్। సనో వసూన్యా భరాత్॥

ప్రజలయందు నెవఁడీయింద్రుని సోమముతోఁదృప్తినొందింపఁగలఁడు? (ఆప నిశక్యముకాదని తా॥) ఆయింద్రుఁడు (యజ్ఞమందుఁద్రుస్తుఁడయి) ధనములను దెచ్చి యిచ్చుఁగాక.

ఇరిమిఠఋషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౧౯౧. ఆయాహి సుషుమా హి త ఇంద్రసోమం పిబా ఇమం। ఏదం బర్హిస్సదో మమ॥

ఓ యింద్రా! నీవురమ్ము. మేము సోమమునభిషించిన వారమయియున్నాము కదా! యీయభిషవించిన సోమమును ద్రావుము. నీవు (కూర్చొనుటకువేది యందు) ఈదర్భ పరువంబడినది. దానిమీఁదఁగూరుచుండుము.

(వరుణపుత్ర) సత్యధృతిఋషి-గాయత్రీఛంద-ఇంద్రిదేవత.

౧౯౩. మహిత్రీ ణామవ రస్తు ద్యుక్షం మిత్రస్యార్యమ్ణః। దురాధర్ష వరుణస్య

మిత్రుఁడు అర్యముఁడు వరుణుఁడను ముప్పురిగొనుక్క, యితరులెదిరింప శక్యముగాని గొప్పనై దీపించురక్షణము మాకుఁగలుగుఁగాక.

వత్సఋషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౧౯౩. త్వావతఃపుర వసో వయమింద్రిప్రణేతః। స్మసిస్థాత ర్వాణాం॥

బహుధనముకల్గి కర్మలను సంపూర్ణములఁజేయు నింద్రా! మేము నీవంటి చాని సేనకులముఅగుచున్నాము. (అనఁగా నింద్రసముఁడితరుఁడు లేడు గనుక నీవంటియని ఉత్కర్షము)

ద్వితీయాధ్యాయమున అష్టమఖండము సంపూర్ణము.

—*|*—

౨ అధ్యాయము.

౯ ఖండము.

ప్రగాథఋషి-గాయత్రీఛంద-ఇంద్రిదేవత.

౧౯౪. ఉత్వామదన్తు సోమాఃకృణుష్వ రాధో అద్రివః। అవబ్రహ్మద్విషోజహి॥

ఓయింద్రా! సోమములు నిన్ను మదింపఁజేయుఁగాక. వజ్రాయుధధారీ! నీవుమాకు ధనమునిమ్ము. బ్రహ్మద్వేషులను జంపుము.

విశ్వామిత్రఋషి-గాయత్రీఛంద-ఇంద్రీదేవత.

ఋ౫. గిర్వణఃపాహి నస్సుతం మధోర్ధారాభి రజ్యసే। ఇంద్రత్వా దాత మిద్యశః॥

స్తుతివాక్కులతో వశపడునట్టి యింద్రా! అభిషవించిన యీ మాసోమమును బానముచేయుము. ఏమనంటే—నీవు సోమముయొక్క- ధారలచేత స్నానము చేయుదువు ఇంద్రా! నీచేతశుద్ధిచేయంబడినట్టి యన్నమేమాకుఁగలదు.

వామదేవఋషి-గాయత్రీఛంద-ఇంద్రీదేవత.

ఋ౬. సదావ ఇంద్రీశ్చకృషదా ఉపోను స సపర్యన్। నఃదేవో వృతః శూర ఇన్ద్రీః॥

ఓఋత్విగ్యజమానులారా! యింద్రుఁడు ఎల్లపుడుమిమ్ము (యజ్ఞానుష్ఠానము) చేయఁగోరుచున్నాఁడు. మీసమీపమందే మాటిమాటికిఁ బ్రార్థింపఁబడుచున్నాఁడు. మేము ప్రార్థించిన దేవుఁడయిన యింద్రుఁడు శూరుఁడు.

శ్రుతకక్షఋషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

ఋ౭. ఆత్వావిశన్త్విందవః సముద్రీమివ సింధవః। న త్వామింద్రాతిరిచ్యతే॥

ఓయింద్రా! మేమిచ్చుచున్న సోమములు, నదులు సముద్రమును జేరునట్లు నిన్ను జేరుచున్నవి. కనుక నోయింద్రా! (యే దేవుఁడును ధనముచేతనుగాని బలముచేతనుగాని) నిన్నుమించలేడు.

మధుచ్ఛందఋషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

ఋ౮. ఇన్ద్రీమిద్గాథినో బృహదిన్ద్రీ మర్కేభి రకిణాః। ఇన్ద్రీం వాణీరనూషత॥

సామమును గానముచేయుచున్న ఉద్గాతలు ఇంద్రునే బృహత్సామముచేత స్తుతించుచున్నారు. స్తుతిమంత్రములతోగూడిన హోతలు (ఋగ్వేదపాఠకులు) మంత్రములతో స్తుతించుచున్నారు. మిగిలినయధ్వర్యులు (యజుర్వేద పాఠకులు) వాక్కులతో నింద్రుని స్తుతించుచున్నారు.

శ్రుతకక్షుఋషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౯౯. ఇన్ద్రో॥ ఇషేదదాతు న ఋభుక్షణ మృభుగ్ం రయిం। వాజీ దదాతు వాజినం॥

ఇంద్రుఁడు ఋభుక్షణుఁడనెడు దేవుని ధనదాతయగు ఋభుదేవునింగాని మాయన్నముకొఱకు నిచ్చుఁగాక. (వీరుసోమపానముచేత మనుష్యత్వము పోయి దేవత్వముపొందినారు.) బలవంతుఁడయిన యింద్రుఁడు మాయన్న లాభమునకై వాజియనువానినిచ్చుఁగాక. (వీరుముగ్గురన్నదమ్ములు-వాజి-ఋభుక్షు-ఋభు)

గృత్సమదఋషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౧౦౦. ఇన్ద్రో॥ అజ్ఞ మహద్భయ మభీష దప చుచ్యవత్। స హిష్ఠిరో విచర్షణిః॥

ఇంద్రుఁడు గొప్పభయమును శీఘ్రముగాఁద్రోసివేయును. వెంటఁదరుమును. ఏమంటే—అతఁడెవ్వరిచేతను గదలింపశక్యముగానివాఁడు.

భరద్వాజఋషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౧౦౧. ఇమా ఉత్వా సుతేసుతే నక్షన్తే గిర్వణో గిరః। గావోవత్సం న ధేనవః

స్తుతిమంత్రములకు వశమయినయింద్రా! సోమాభిషవముచేసి నపుడెల్లను ఈ మాస్తుతివాక్కులు, పాలిచ్చునావులు దూడనుజేరునట్లు, నిన్నుజేరుచున్నవి.

భరద్వాజబుషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౨౦౩, ఇంద్రాను పూషణా వయగ్ం సఖ్యాయ స్వస్తయే। హువేమ
వాజసాతయే॥

ఇంద్రదేవుని, పూషదేవుని, ఇపుడు సఖ్యముకొఱకును, సుఖముకొఱకును, అన్నమిచ్చుటకును, ప్రార్థించుచున్నాము.

వామదేవబుషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౨౦౩. నకిఇన్ద్రత్వదుత్తరం నజ్యాయోఅస్తి వృత్రహన్॥ నక్యేవం యథాత్వం।

వృత్రునిజంపిన యింద్రా! నీకంఱెగొప్పవాఁడులేడు. పెద్దవాఁడు (వయసులో) లేడు. నీవులోకములోనెట్లు ప్రసిద్ధుఁడవో అట్లువాఁడులేడు.

ద్వితీయాధ్యాయమున నవమఖండము సమాప్తము.

——:o:——

౨ అధ్యాయము,

౧౦ ఖండము.

త్రిశోకబుషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౨౦౪. తరణింవో జనానాం త్రదంవాజస్య గోమతః। సమాన ముప్రశగ్ంసిషం॥

ఓమావారలారా! మీపుత్రపౌత్రాదులను దరింపఁజేయునట్టి, పశువులతోఁగూడిన యన్నమునుఇచ్చునట్టి, యింద్రుని అందఱివలెనే నేనునుస్తుతించుచున్నాను.

మధుచ్ఛందఋషి-గాయత్రిఛంద-ఇంద్రదేవత.

౨౦౫. అస్మృగ్రమింద్రతే గిరః ప్రతిత్వా ముదహాసత। సజోషావృషభం పతిం॥

ఓయింద్రా ! నీస్తుతిమంత్రములను సృజించితిని. ఆస్తుతులుస్వర్గమందున్న వర్షమును గురియించునట్టి, పాలకుఁడవగునట్టి, నిన్ను జెందినవి, వానినినీవు సేవించితివి.

వత్సఋషి-గాయత్రిఛంద-ఇంద్రదేవత.

౨౦౬. సునీథోఘా సమర్త్యే యంమరుతోయమర్యమా। మిత్రాన్వాస్త్యద్రుహాం॥

ఏయజమానుని ద్రోహపరిత్తులైన మరుత్తులు (=దేవతలని యిచటనర్థము.) పాలించుచున్నారో, అర్యముఁడెవ్వని రక్షించునో, మిత్రుఁడెవ్వనిం బాలించునో, ఆయజమానుఁడు మంచియజ్ఞములు కలవాఁడగుచున్నాఁడు.

విశోకఋషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౨౦౭. యద్వీడావింద్ర యత్థిరే యత్పర్శానే పరాభృతం। వసుస్పార్హంతదాభర॥

ఓయింద్రా ! దృఢమైన (అనఁగానీవును ఇతరులును గదలుపశక్యముగానట్టి పురుషునందని తా॥) సంపాదించియుంచఁబడినట్టి, స్థిరుఁడైనపురుషునందునేది సంపాదింపఁబడినదో, విమర్శలేని పురుషునందేది సంపాదించియుంచఁబడినదో, కోరఁదగిన ఆధనమునాకుఁదెచ్చియిమ్ము.

వామదేవఋషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత

౨౦౮. శ్రుతంహో వృత్రహంతమం ప్రశర్ధం చర్షణీనాం। ఆశిషేరాధసే మహే॥

ప్రసిద్ధుఁడును, వేగముకలవాఁడును, వృత్రునిగట్టిగా గొట్టినవాఁడును, అగు

నింద్రుని మానవులైనమీకు గొప్పధసమిచ్చుటకై స్తుతులతోఁబ్రీతునింజేసి యిచ్చుచున్నాను. (అనిస్తుతికర్తవాక్యము.)

వామదేవబుషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౩౦. అరం త ఇన్ద్రా శ్రవసే గమేవ శూరత్వావతః। అరగ్ం శక్ర పరేమణీ॥

వీయుఁడవగునింద్రా! నీకీర్తినివినుటకు సంపూర్తిగాఁబ్రవర్తింతుము. ఓశక్తివంతుఁడా! నీసమానుఁడగు నితరదేవత మహత్వమును, గీర్తినిగూడ సంపూర్తిగావినుటకుఁబ్రవర్తింతుము (అనఁగాబాగుగాస్తుతింతుమని తా॥)

విశ్వామిత్రబుషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౩౧. ధానావన్తం కరమ్భిణ మపూపవన్త ముక్థినం। ఇన్ద్రం ప్రాతర్జుషస్వనః॥

(యజమానుని వాక్యము) ఓయింద్రా! పేలాలుగలది, కరమ్భముతోఁగూడినది (కరంభ=పెరుగుతోఁగలిపిన సత్తుపిండిముద్ద) పురోడాశము (=ఒకవిధమయిన అట్టు)తోఁగూడినది, స్తోత్రములతోఁగూడినది యగు నీ మాసోమమును ప్రాతస్సవన కర్మయందు అనుభవింపుము.

గోషూక్తి, అశ్వసూక్తి బుషులు-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౩౨. అపాంఫేనేన నముచేఃశిర ఇన్ద్రోదవర్తయః। విశ్వాయదజయస్పృధః॥

ఓ యింద్రుఁడా! నీవు నీటినురుగు (నీటిమీఁదదేలిన నురుగు వజ్రముగాఁజేసి) తో నముచియను రాక్షసుని శిరస్సును ఛేదించితివి. ఎపుడు అసురసేనలనన్నిటిని జయించితివో (అపుడు అని తా॥) (నముచి యను రాక్షసునితోఁ బలు

సార్ల్గ యుద్ధముచేసి, వీఁగిపోయినవానిచేఁ బట్టువడెనట! అపుడు వాఁడు ఇంద్రునిం జూచి"ఆయుధముతోఁడింపను. రాత్రియందును బగటియందును జంపను" అని యుంటివా నిన్ను వదలెదననెనఁట! అందుకుబప్పుకొని యింద్రుఁడు ఆయుధము కానినురుగుతో సంధ్యాకాలమందుఁ జంపెనఁట! సంధ్య రాత్రియుంగాదు పగ లునుగాదు కనుక.)

వామదేవఋషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౩౧౭. ఇమేత ఇంద్రసోమాఃసుతాసో ఽధి బర్హిషి। తేషాంపాహి శ్రుధీహవం॥

ఓ యింద్రా! నీకొఱకు ఈయెనుబది సోమములు అభిషవింపఁబడి యుంచఁ బడెను. ఇంక మఱికొన్ని యభిషవింపఁబడును. విశేషధనవంతుఁడా! ఆ యభిష వించినసోమములతో నీవుమదించుము.

శ్రుతకక్షఋషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౩౧౮. తుభ్యగ్ం సుతాసఃసోమాఃపరిష్కృతా ఽద్రిభిర్నరా। సోతౄభ్యఇంద్రమృడయ॥

దీపించు ధనముకలయింద్రా! నీకొఱకు అభిషవించిన సోమములు కలప్రో దర్భలు పరువఁబడినవి. కనుకనింద్రా! దర్భలమీఁదఁగూర్చొని, సోమముత్రావి, స్తుతికర్తలమగు మమ్మునుసుఖింపఁజేయుము.

ద్వితీయధ్యాయమున దశమఖండముపూర్ణము.

—:♦:—

౨ ఆధ్యాయము.

౧౧ ఖండము.

శునశ్శేపఋషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౭౧౭. ఆవ ఇన్ద్రం క్రివిం యథా వాజయన్తః శతక్రతుం। మంహిష్ఠం సిచ్య ఇన్దుభిః॥

అన్నమునుగోరుచున్నమేము (శునశ్శేప వంశ్యులని తా॥) ఓబుత్విగ్యజమానులారా! నూఱుకర్మలు చేయువాఁడును, మహోత్సాహుడును, అగువీరసంబంధియగు నింద్రుని సోమములతో నూతిని లేకగోతిని బూరించునట్లు పూరించుచున్నాము-

శుతకక్షఋషి-గాయత్రిఛంద-ఇంద్రదేవత.

౭౧౮. అతశ్చిదింద్ర న ఉపా యాహి శతవాజయా। ఇషా సహస్ర వాజయా॥

ఓయింద్రా! యీద్యులోకమునుండియే అనేకములయిన అన్నములతోను, అన్నరసములతోను, గూడినవాఁడవగుచు మాకెదురుగారమ్ము.

త్రిశోకఋషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౭౧౯. ఆబుద్ధం వృత్రహా వదే జాతః పృచ్ఛద్వి మాతరం। క ఉగ్రాః కే హ శృణ్విరే॥

ఇంద్రుఁడు పుట్టగానే ధనస్సునుదీసికొని "ప్రసిద్ధమయిన లేకయధికమైన బలముగలవార లెవ్వరెవ్వరని" తల్లినడిగెను,

మేధాతిథిబుషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౽౧౮౭. పూవదుష్ట్వగ్ం హావామసోస్మప్రకరస్న మూతయే। సాధఃకృణ్వన్తమవసే॥

లోకరక్షణముకొఱకు బాహువులుచాపినట్టి, పరిపాలించుటకు సాధనమయిన ధనమును గూడఁబెట్టుచున్నట్టి, గొప్ప స్తుతిమంత్రములు గలట్టి, యింద్రుని ఆహ్వానించుచున్నాము. (=పిలుచుచున్నామని తా॥)

గోతమబుషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౽౧౮౮. బుజునీతీ నోవరుణో మిత్రో నయతి విద్వాన్। అర్యమాదేవైస్సజోషాఃll

(పగటినిగలిగించు) మిత్రుఁడును, (రాత్రింగలిగించు) వరుణుఁడును, (ఉత్తమస్థానము) నెఱింగినవారయి మమ్ము తిన్ననయినమార్గముద్వారా యిష్టఫలమును జెందించుచున్నారు. ఇతరులయిన దేవతలతోఁగలసి అర్యముఁడును, (రాత్రింబవళ్లను విభజించువాఁడు) ఇష్టమునుగూర్చునుగాక.

బ్రహ్మాతిథిబుషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత

౽౧౮౯. దూరాదిహావయత్సతోz రుణప్సురశిశ్వితత్। విభానుం విశ్వతాతనత్॥

దూరముగా (అంతరిక్షమునకువెనుక) నుండియే దగ్గఅనున్నట్లు కనంబడుచున్న, ప్రకాశించుచున్న, యుషోదేవత తెల్లవాఱినప్పటి యెపుడుండెనో, యపుడు కాంతి నంతటను వెదజల్లెను. (కనుకనశ్వినులారా! ఆశ్వినగ్రహపుపుట వినుటకు మీరురండు అనివాక్యమధ్యాహారము చేయుమనిభాష్యం)

విశ్వామిత్ర లేక జమదగ్ని ఋషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౩౨౦. ఆనో మిత్రా వరుణా ఘృతైర్గవ్యూతి ముక్షతమ్। మధ్వా రజాగ్ంసి సుక్రతూ॥

మంచికర్మలొనరించు మిత్రావరుణులారా! మాగోవులునివసించుస్థానమును క్షీరములతో సర్వత్రతడుపుదురుగాక. (అనఁగాఁబాడిమొదవుల నిండుఅని తా॥) (పరంగోకమందలి) చొల్లును మధురమైన పాలతోఁదడుపుఁడు.

ప్రస్కణ్వఋషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౩౨౧. ఉచత్యా సూనవో గిరః కాష్ఠా యజ్ఞేష్వత్నత। వాశ్రా అభిజ్ఞ యాతవే॥

వాకు(గ)లనుబుట్టించునట్టి యూమరుత్తులు (=వాయువులు) యజ్ఞములందు ఉదకములను బుట్టించిరి. ఆ యుదకములను ద్రాగుటకు ధ్వనించుగోవులను మోకాళ్లకభిముఖములగునట్లు (అనఁగా నీరుద్రావుటకు మోరవంచినట్లని తా॥) తోలిరి.

మేధాతిథిఋషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౩౨౨. ఇదం విష్ణుర్విచక్రమే త్రేధా నిదధే పదం। సమూఢ మస్యపాగ్ం సురే॥

(త్రి)విక్రమావతారముధరించిన) విష్ణువు ఊకనఁబడుచున్న సర్వ ప్రపంచమును, మూఁడువిధములఁ బాదముంచి నడచెను. ధూళితోఁగూడిన యావిష్ణుపాదమందు దృఢమైన సర్వజగత్తును చక్కగా నిమిడిపోయెను (అంతయూభ్రమయ్యెనని తాత్పర్యము.)

ద్వితీయాధ్యాయమున నేకాదశఖండము పూర్ణము.

—*)*—

౩ అధ్యాయము.

౧౩ ఖండము.

మేధాతిథిఋషి-గాయత్రి-ఇంద్రో॥

౩౨౩. అతిహిమన్యుషా ౩ వణగ్ం సుషువాగ్ం సముపేర యు॥ అస్యకాతే ౩ సుతం పిబ॥

ఓ యింద్రా! కోపముతో సోమము నభిషవింపనివాని నతిక్రమించిపొమ్ము. శాన్తముగా సోమము నభిషవించువానిని జక్కగా (అభిషింపుమని) ప్రేరించుము. ఈ యజమానుని యజ్ఞమందు ఇచ్చినసోమమును ద్రావుము.

వామదేవఋషి-గాయత్రీఛంద-ఇంద్రోదేవత.

౩౨౪. కదు ప్రచేతసే మహో వచో దేవాయ శస్యతే। తదిదస్య వర్ధనం॥

గొప్పవాఁడు, అధికజ్ఞానముకలవాఁడు, నగు నింద్ర దేవుని కొఱకు స్వల్ప మయిన మా స్తుతివాక్కు ప్రశస్తమగునట్లు ఇంద్రదేవుఁడనుగ్రహించుఁగాక. అదే యీ యజమానుని ప్రవృత్తికి సాధనము.

మేధాతిథిప్రియమేధులుఋషులు-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౩౨౫. ఉక్థంచన శస్యమానం నాగోరయిరా చికేత। న గాయత్రం గీయమానం॥

స్తుతింపనివానికి శత్రువగు నింద్రుఁడు, (హోతృత) పఠించుచున్న స్తుతివాక్కునుగూఁడ జక్కగా నెఱుంగుచున్నాఁడు. (ప్రస్తోత మొదలగువారు) పఠించుచున్న గాయత్ర సామమంత్రమును దెలిసి కొనుచున్నాఁడు. (కనుక మేమును స్తుతింతుమనితా॥)

విశ్వామిత్రబుషి-గాయత్రీచంద-ఇంద్రదేవత.

౩౩౬. ఇంద్ర ఊక్తేభిర్నందిష్ఠోవాజానాంచ వాజపతిః। హరివాన్సుతానాగ్ంసఖా।

అన్నములలో శ్రేష్ఠమయిన యన్నమునకుఁ బతియు, హరియను గుఱ్ఱములు కలవాఁడు, నగు నింద్రుఁడు (హోత పఠించిన) ఉక్థలనెడు మంత్రములచేత మిక్కిలి తృప్తినొందినవాఁడయి, అభిషవింపఁబడిన సోమములకు మిత్రునివలెఁ బ్రీతి కలవాఁడుఅగుఁగాక.

మేధాతిథి ప్రియమేధులు బుషులు-గాయత్రీ-యింద్రదేవత.

౩౩౭. ఆయాహ్యుపనఃసుతం వాజేభిర్నాహ్యాణీయుథాః। మహాగ్ంఇవయువజానిః॥

ఓ యింద్రా! మాయభిషవించిన సోమమును సమీపించుము. ఇతరుల హావిస్సులనెడు నన్నములచేత ప్రియభార్యకల మహాత్ముఁడితర స్త్రీలచేతనాకర్షింప బడనట్లు, ఆకర్షింపఁబడకుందువుగాక.

కుత్సనంక్యదుర్మిత్రీబుషి-గాయత్రీఛం-యింద్రదేవత.

౩౩౮ కదావసోస్తోత్రీగ్ంతహార్యతఆ అవశ్నశాకుథద్వాన్। దీర్ఘత్రగ్ంసుతం వాతాప్యమ్॥

నివాసముగలిగిఁచు నింద్రా! మాస్తోత్రమునుగోరుచున్ననిన్ను నెపుడుఅడ్డుకొని (చిన్నకాల్వయుదకమును బారించునట్లు,) విస్తారమయిన సోమమునుగూర్చియుదకమునిచ్చుటకు నెవరువారించును? (నీరుకావలసినవారు చిన్ననీటికై చిన్నకాల్వను గట్టి పొలమునకు నీరుపెట్టుకొనునట్లు, సోమమును గూర్చి నీటినిమ్మని మేము నిరోధించుకాలమెపుడు వచ్చునని తా॥)

మేధాతిథిబుషి-గాయత్రి-యింద్రిదేవత.

౩౯. బ్రాహ్మణాదిందిన రాధసఃపిబా సోమమృతూగ్ంరను। తవేదగ్ం
సఖ్యమస్తృతం ॥

ఓ యింద్రా! బ్రాహ్మణాచ్ఛంసియను బుత్విజునిసొత్తైన పాత్రమునుండిసోమమును, బుతువులననుసరించి త్రావుము. ఏమంటే బుతువులతో నీకుసఖ్యము అవిచ్ఛిన్నమైనదికదా!

మేధాతిథిబుషి-గాయత్రిచంద-ఇంద్రదేవత.

౩౦. వయం ఘాతే అపిస్మసి స్తోతార ఇన్ద్రిగిర్వణః। త్వానోన్ని జిన్వసోమపాః।

స్తుతివాక్కులకు వశమగు నింద్రా! నీయొక్కస్తుతికర్తలము మేముకదాఅగుచున్నాము. సోమపానముచేయు నింద్రా! నీవుమమ్ముప్రీతినొందించుము.

విశ్వామిత్ర, గాధి, భీపాద, ఉపల, వీరిలో నొకడు బుషి
గాయత్రీచంద-ఇంద్రదేవత.

౩౧. ఏంద్రపృక్షు కాసు చిన్నృష్ణం తనూషు ధేహినగ। సత్రాజిదుగ్ర
పౌగ్ంస్యం॥

ఓ యింద్రుడా! కలిసియున్న మాయువయవములు కొన్నిటిలో బలమునంతటను నిలుపుము. ఓయధికబలుడా! యింద్రా! (ద్వాదశాహాము మొదలయిన) యాగములచేత వశమయినవాడవగుచు బురుషులకు హితమగు ఫలమునిమ్ము.

శ్రుతకక్షఋషి-గాయత్రీఛంద-ఇంద్రదేవత.

౩౩. ఏవాహ్యసి వీరయురేవా శూర ఉత స్థిరః। ఏవా తే రాధ్యం మనః॥

ఇంద్రా! నీవు వీరులైన శత్రువులను జంపుటకుఁ గోరుచునే యుందువు కదా! కనుకనే నీవు శూరుఁడవు. నీమనస్సు స్తుతులతో నారాధింపఁ దగినదే.

ద్వితీయాధ్యాయమున ద్వాదశ ఖండము సమాప్తము.

అధ్యాయము పూర్ణము.

3 అధ్యాయము.

౧ ఖండము.

వశిష్ఠఋషి-బృహతీఛంద-ఇంద్రదేవత.

౩౩. అభిత్వా శూరనో నుమోZదుగ్ధా ఇవధేనవఃl ఈశానమస్య జగతఃస్వర్దృశమీశానమింద్ర తస్థుషఃll

శూరుండవగునింద్రా! నడచునట్టి ప్రాణులకును, నడవనట్టి వస్తువులకును, ఈశ్వరుండవును, సర్వమునెఱింగినవాఁడవు, అగు నిన్ను బాలతో నిండిన ఆవులు వలె (సోమముతోనిండిన పాత్రలుకల) మేము మాటి మాటికి స్తుతించుచున్నాము.

భరద్వాజఋషి-బృహతీఛంద-ఇంద్రదేవత.

౩౪. త్వామిద్ధిహవామహే సాతౌ వాజస్య కారవఃl త్వాంవృత్రేష్వింద్ర సత్పతిం నరస్త్వాం కాష్ఠాస్వర్వతఃll

స్తుతికర్తలమైనమేము అన్నమునిమిత్తమై ఓ యింద్రా! నిన్నే స్తుతులతోఁ బిలుచుచున్నాము. సత్పురుషులఁ బాలించునట్టినిన్ను, ఇతరులయిన నాయకులు (మనుష్యులు) శత్రువులావరింపనపుడు పిలుచుచున్నారు. మఱియు గుఱ్ఱములు ఆక్రమించినిల్చిన యుద్ధములందును నిన్నే పిలుచుచున్నారు.

వాలఖిల్యులు ఋషులు-బృహతీఛంద-ఇంద్రదేవత.

౩౫. అభిప్రవఃసురాధసమింద్రమర్చ యథావిదేl యోజరిత్రభ్యో మఘవాపురువసుఃసహస్రేణేవ శిక్షతిll

విశేషధనముకలవాఁడగు నింద్రుఁడు స్తుతికర్తలకు (మాకు) వేలకొలఁది ధన ముతోఁ దృప్తి నొందించును. ఆ యింద్రుఁడు మాక్లేట్లు తెలియ బడుచున్నాఁడో యట్లే మీరును మంచిధనముతోఁ గూడిన యింద్రుని అభిముఖముగాఁబూజింపుఁడు.

నోధఋషి-బృహతీఛంద-ఇంద్రదేవత.

౧ ౨ ౩౧ ౨ ౩౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩౧ ౨
౩౬. తంవోదస్మ మూతీషహం వసోర్నందాన మంధసఃl అభివత్సంన స్వసరే
౩ ౨౩ ౧ ౨ ౩౧ ౨
షు ధేనవ ఇంద్రంగీర్భిర్నవామహేll

ఓ ఋత్విగ్యజమానులారా! చూడఁదగియున్నవాఁడు, శత్రువులకోడించు వాఁడు, వసుపాత్రలోనున్న (సోమరూప) అన్నముతో మదించినవాఁడును, (ఆపాత్రపేరు వసుపాత్ర) మీరు సేవించుచున్న యీ యింద్రుని స్తుతి వాక్కులతో స్తుతించుచున్నాము.

కలి ప్రగాథఋషి-బృహతిఛంద-ఇంద్రదేవత.

౧ ౨ ౩౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩౧ ౨
౩౭. తరోభిర్వో విదద్వసు మింద్ర సబాంధ ఊతయేlబృహద్గాయ స్తఃసుతసోమే
౩ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩౧ ౨
అధ్వరేహువే భరం నకారిణంll

ఋత్విజులారా! మీరు వేగవంతములగు నశ్వములతోఁగూడినట్టి, ధనమును లభింపఁజేయునట్టి యిందుర్నిని; రక్షణకొఱకు బాధగలవారలు బృహత్తును పేరుగల సామమంత్రమును గానముచేయుచు సోమము నభిషవించిన యాగమందు సేవించుఁడు. నేనును ఆ యిందుర్నిని, పుత్రులు మొదలగువారు పోషకుని పిలుచునట్లు పిలుతును.

వశిష్ఠబుషి-బృహతీఛంద-ఇంద్రదేవత.

౩౩౯. తరణిర్విశ్వదర్శతో జ్యోతిష్కృదసి సూర్య। విశ్వమా భాసి రోచనం॥

త్వకగలపురుషుఁడు గొప్పదగు బుద్ధిసాహాయ్యముతో అన్నమును సేవించును. పలువురచేతఁ బిలువఁబడిన యింద్రుని స్తుతితో నో యజమానులారా ! మీ నిమిత్తము కష్టతోఁ జేసిన రథచక్రము యొక్క అంచును వడ్రంగి వంచునట్లు స్వాధీనము చేసికొనుచున్నాను.

మేధాతిథిబుషి-బృహతీఛంద-ఇంద్రదేవత.

౩౩౯. పిబాసుతస్య రసినో మత్తాన్వ ఇన్ద్రి గోమతః। ఆపిర్నో బోధి సధ్రయ
మాద్యో వృధే3ఽస్మాఁ అవన్తు తే ధియ॥

ఓ యింద్రా! రసముగలట్టి, క్షీరాదులతోఁగలసినట్టి, యభిషఁంచిన మాసోమమును బానముచేసి మదించుము. యజ్ఞమందు నీవు బన్ధువుఁడవగుచు మావృద్ధిని గూర్చి ఆలోచించుము. నీబుద్ధులు మమ్ము రక్షించుఁగాక.

భార్గవబుషి-బృహతీ-ఇంద్రదేవత.

౩౩౯. త్వగ్ం హ్యహి చేరవే విదా భగం వసుత్తయే। ఉద్వావృషస్వ మఘవన్
గవిష్టయ ఉదిన్ద్రాశ్వ మిష్టయే॥

ఓ యింద్రా ! నీవుకదా (దాతవు!) కనుక రమ్ము. క్రమమయిన ఆచారవంతుఁడనగు నాకొఱకు ధనమును మేము దానముచేయుటకు నిమ్ము. గోవులను

గోరుచున్న నాకు గోవులనిమ్ము. ఇంద్రా! అశ్వము(గోరినవానికి (నాకు) అశ్వమునిమ్ము.

వశిష్ఠఋషి-బృహతీఛంద-ఇంద్రదేవత.

౩ర౧. నహీవ శ్చరమం చ న వశిష్ఠః పరిమగ్ంసతే। అస్మాకమద్య మరుతః సు
తే సచా విశ్వే పిబన్తు కామినః

ఓ మరుత్తులారా! వశిష్ఠఋషి మీమధ్య చిన్నవానినింగూడ విడిచి స్తుతి చేయఁడు. (అందఱిని స్తుతించునని తా॥) ఈదినమునఁదు మా సోమ మభిషవించి యుండఁగా మరుత్తులందఱుఁగలిసి సోమమునుగోరుచు సోమమును ద్రావుదురుగాక.

పరిగాథకాణ్వఋషి-బృహతీఛంద-ఇంద్రదేవత.

౩ర౨. మాచిదన్యద్విశంసత సఖాయో మాదిషణ్యత। ఇన్ద్రమిత్స్తోతా వృషణం సచాసుతే మహామురుష్యా చశగ్ం సత॥

ఓ మిత్రులారా! (స్తుతికర్తలారా!) ఇంద్రస్తుతికంటే వేఱగు స్తుతి నుచ్చరింపకుఁడు. హింసించువారు కాకుఁడు. (ఇతరస్తుతిచేసి నష్టపోకుఁడని తా॥) సోమమభిషవింపఁగానే కోర్కెలనువర్షించు నింద్రునే ఋత్విజులారా! మీరు మాటిమాటికి స్తుతింపుఁడు.

తృతీయాధ్యాయ ప్రథమఖండము సమాప్తము.

—:♦:—

= అధ్యాయము.

౨ ఖండము.

(అంగిరస గోత్రుఁడు) పురుజన్మఋషి-బృహతీఛంద-ఇంద్రదేవత.

౨౪౩. నకిష్టా కర్మణా నశద్వృశ్చకార సదావృధం। ఇంద్రం నయజ్ఞైర్విశ్వగూర్తం
భృభ్వసమధృష్టం ధృష్ణుమోజసా॥

సర్వదావృద్ధినొందుచున్న, అందఱిచేత స్తుతింపఁబడుచున్న, మహాత్ముఁడైన, బలముచేత నితరులకులొంగని, శత్రువులఁదిరస్కరించు నింద్రుని యేయజమానుఁడు (యాగములతో) ననుకూలునిగాఁజేయునో, వానినెవ్వఁడును జెఱుపలేడు.

మేధాతిథి-మేధ్యాతిథిఋషి-బృహతీఛంద-ఇంద్రదేవత.

౨౪౪. యబ్యూతే చిదాభిష్టిషు పురాజత్రుభ్య ఆతృదః। సన్ధాతా సన్ధిం
మఘవా పురూవసు నిష్కర్తా విహృతం పునః॥

(యుద్ధములో) తలతెగినతోడనే (బంక-లేక టంకముమొదలగు) అదుకువస్తువులు లేకుండగనే కంఠనాళములనుండి నెత్తురువెలువడుటకుముందే (తలనుమరల) సంధించును. (అనియింద్రమహత్తు వర్ణనము) విశేషధనవంతుఁడైన యింద్రుఁడు తెగినవస్తువును దిరిగిసంధించును.

ఋషిచ్ఛందస్సులు, దేవతపూర్వవత్తు.

౨౪౫. ఆత్వా సహస్రమా శతం యుక్తా రథే హిరణ్యయే। బ్రహ్మయుజో
హరయ ఇంద్ర కేశినో వహన్తు సోమ పీతయే॥

ఓ యింద్రా ! నిన్ను వేయిగుఱ్ఱములు (మాయాగమువద్దకు) తెచ్చుఁగాక. అల్లుఁగుఱ్ఱాలు తెచ్చుఁగాక. బంగారురథమందు ఁగట్టఁబడినవై యింద్రుని చేతఁదోలంబడుచు మెఱమీఁదజూలుకలిగి సోమపానార్థమునిన్ను ఆయశ్వములు తీసికొని వచ్చు గాక.

విశ్వామిత్రబుషి-బృహతీఛంద-ఇంద్రదేవత.

౨౫ ఆనుందేవ్ర రిందవ్ర హరిభిర్యాహి మయూరరోమభిః। మాత్వా కేచిన్ని
యేయుఁరిన్న పాశి నోZతిఖన్యేనతాగ్ం ఇసిా॥

ఓ యింద్రా ! మదింపఁజేయునవి, నెమలిరంగు రోమములుగలవి, యగుగుఱ్ఱముల తోఁగూడి నీవు (యజ్ఞమునకు) రమ్ము. ఏజనులుంగూడ ద్రాక్షలు పట్టుకొన్న వేటగాండ్రు పక్షులను నిరోధించునట్లు, నిన్ననిరోధింపలేకుండ్రుగాక. బాటసార్లు ఎడారిని శీఘ్రముదాటివచ్చునట్లు (అడ్డినవారినిదాటి) శీఘ్రము మాయజ్ఞమునకు రమ్ము.

గోతమబుషి-బృహతీఛంద-ఇంద్రదేవత.

౨౬. త్వన్నఇంద్రశగ్ం సిషో దేవన్మవిష్టమర్త్యం। నత్వదన్యో మఘవన్నస్తి
మర్డితేంద్ర బ్రవీమితే వచ॥

ఓయీ ! యింద్రా ! ప్రకాశించునట్టి నీవు నిన్నుస్తుతించు మనుష్యుని మెచ్చుకొనుము. ఓ ధనవంతుఁడవగు నింద్రా ! నీకంటె నితరుఁడెవ్వఁడును సుఖింపఁజేయువాఁడు లేడు. కనుక నీకొఱకే స్తుతివాక్యములు పలుకుచున్నాను.

నృమేధ పురుమేధులు ఋషులు-బృహతీఛంద-ఇంద్రదేవత.

అక౯. త్వమింద్ర యశా అస్యృజీషి శవసస్పతిః। త్వంవృత్రాణి హగ్ంస్య
ప్రతీన్యేక ఇత్పూర్వీ స్తనుశ్చర్షణీ ధృతిః॥

ఓ యింద్రా! బలమునుబాలించునట్టి, సోమము పిండగా మిగిలిన పిప్పి యంతఁ బీతిగలట్టి, నీవు కీర్తివంతుఁడవగుదువు. యజమానులైన మనుష్యులను రక్షించువాడవై జయింపరాని పలువుర శత్రువులను ఇతర సహాయ్యము కొరకే యెవరును ప్రేరింపకే (అనఁగా నీయంత నీవే) చంపుచున్నావు. (అందుచేతఁ గీర్తిమంతుఁడవని తా॥)

మేధ్యాతిథి (ఇది మొదలు మూఁడిటికి) ఋషి-బృహతీఛంద-ఇంద్రదేవత.

అ౯౯. ఇంద్రమిద్దేవతాతయ ఇంద్రం ప్రయత్యధ్వరే। ఇంద్రగ్ం సమీకే వనినో
హవామహ ఇంద్రం ధనస్య సాతయే॥

యజ్ఞము ప్రారంభించునపు డింద్రునేపిలుతుము. యజ్ఞము జరుగుచున్నపు డింద్రునేపిలుతుము. సేవకులమయినమేము యజ్ఞముసంపూర్ణమగు కాలమందుఁబిలుతుము, ధనలాభమునకింద్రునే పిలుతుము.

ఋష్యాదులు పూర్వవత్తు.

అ౯౦. ఇమాఉత్వా పురూవసో గిరోవర్ధన్తు యూమవ। పావక వణ్ణాఃశుచయో
విపశ్చితోఽభిస్తోమైరనూషత॥

బహుధనముకల యింద్రా! మాయీవాక్కులు నిన్ను వృద్ధినొందించుఁగాక.

అగ్నివర్ణముగలవారు శుద్ధులు విద్వాంసులునగునట్టి ఉద్గాతలు స్తోత్రములతో నిన్నుస్తుతించుచున్నారు,

ఋష్యాదులు పూర్వవత్తు.

౨౩౧. ఉదుత్యే మధుమత్తమా గిరః స్తోమాస ఈరతే। సత్రాజితో ధనసా
అక్షితోతయో వాజయన్తో రథా ఇవ॥

ప్రసిద్ధమైన అతి మధురమైన (గానము లేని) స్తుతివాక్కులును (గానముతో గూడిన) స్తుతివాక్కులును, శత్రువులనుజయించునట్టి, ధనములనుసంపాదించునట్టి, నశింపని రక్షణములుకలట్టి, అన్నము:గోరుచున్నట్టి, రథములు బయలుదేరునట్లు బయలుదేరుచున్నవి.

కణ్వగోత్ర దేవాతిథిఋషి-బృహతీఛంద-ఇంద్రదేవత.

౨౩౨. యథా గౌరో అపాకృతం తృష్యన్నేత్యవేరిణం। ఆపిత్వేనః ప్రపిత్వే
తూయమా గహి కణ్వేషు సుసచాపిబ॥

గౌరమృగము (అడవిదూపుపేరు) దప్పిగొన్నదై నీటితోనిండిన చెఱువును ఎట్లు శీఘ్రముగా సమీపించునో యట్లు, బంధుత్వముగల్గినపుడు ఓయింద్రా! నీవు మమ్ము శీఘ్రము సమీపించుము. ఉన్నసోమమునంతటిని పానము చేయుము.

తృతీయాధ్యాయ ద్వితీయఖండము సమాప్తము.

—*)*—

3 అధ్యాయము.

3 ఖండము.

—:o:—

భర్గఋషి-బృహతీఛంద-ఇంద్రదేవత.

౧౫౩. శగ్ధ్యూషు శచీపత ఇంద్ర విశ్వాభిరూతిభిః। భగంన హిత్వా యశసం
వసువిదమను శూర చరామసి॥

శచీపతివగునింద్రా ! (శచీ=కర్మ) ఇష్టమునిమ్ము. సకలరక్షణములతోను ఓ శూరుఁడా ! కీర్తివఁతుఁడవు, ధనములబింపఁజేయువాఁడవుగనినిన్ను, భాగ్యమునుసేవించునట్లు సేవించుచున్నాము.

కశ్యపగోత్ర రేభఋషి-బృహతి-ఇంద్రదేవత.

౧౫౪. యా ఇంద్ర భుజ ఆభరఃస్వర్వాఁ అసురేభ్యః। స్తోతార మిన్మఘవన్నస్య వర్ధయ యేచ త్వే వృక్తబర్హిషః॥

ఓ యింద్రా! స్వర్గముగల నీవు అనుభవింపఁదగిన ధనము లేవిగలవో వాటిని అసురుల జయించి తెచ్చితివి. (ఉబ్బరగా వచ్చినవని తా॥) ధనవంతుఁడవైన యిందాగ్ని! యీ తెచ్చిన ధనము నిచ్చుటచేత స్తుతికర్తనే వృద్ధినొందించుము. ఇతర యాగకర్త లెవరు నీకై దర్భలు పరుచుకొని యుండిరో వారినిగూడ ధనముతో వృద్ధిఁబొందింపుము.

జమదగ్నిఋషి-బృహతీఛంద-ఇంద్రదేవత.

౩౩ ౩ ౩ ౩౩ ౧ ౩౩కర ౩ ౩ ౧౩ ౩౩
ప్రమిత్రాయ ప్రార్యమ్ణో సచథ్య మృతావసో। వరూథ్యే౩వరుణే ఛన్త్స్యం
౧ ౩ ౩ ౧ ౩౩ర
వచః స్తోత్రగ్ం రాజసుగాయతా॥

యజ్ఞము ధనముగాఁ గలవాఁడా! మిత్రునికొఱకు సేవాగ్రమైన యజ్ఞగృహ మందుఁ బుట్టిన, లేక యభిప్రాయమున కనుగుణమయిన, స్తోత్రీమును బాగుగాఁ బఠింపుము. అర్యమునికొఱకును, యజ్ఞగృహమందున్న వరుణునికొఱకును, స్తోత్రము పఠింపుము. ప్రకాశించుచున్న మిత్రాదిదేవతల నిమిత్తము స్తోత్రము పఠింపుము.

మే-ధాతిథిఋషి-బృహతీఛంద-ఇంద్రదేవత.

౩౧౩ ౩౧౩ ౩ ౩౩౧౩ ౩౧౩ ౩ ౧౩ ౩౩౩
అభిత్వా పూర్వపీతయ ఇంద్రస్తోమేభి రాయవః। సమీచీనాస ఋభవః
౧౩ ౩ ౧ ౩ ౧
సమస్వరన్ రుద్రా గృణన్తపూర్వ్యం॥

ఓ యింద్రా! (స్తుతికర్తలగు) మనుష్యులు స్తోత్రములచేత నందఱికంటె ముందుగా సోమపానముచేయుటకై నిన్ను స్తుతించుచున్నారు. కలిసియున్న ఋభువులు (ముగ్గురు దేవతలు, ఋభు, వాజ, విభత్ అనువారలు) నిన్నే చక్కగా స్తుతించుచున్నారు రుద్రపుత్రులైన మరుత్తులు పురాతనుఁడవైన నిన్ను స్తుతించిరి. (వృత్రవధ కాలమందు "భగవంతుడా! కొట్టుము. వీరుడా! చంపుము. త్రొక్కి వేయుము" వెనుక నిల్చి ప్రోత్సహించిరని తాత్పర్యము.)

నృమేధ-పురుషమేధులు ఋషులు-బృహతీఛంద-ఇంద్రదేవత.

౩౩ ౧ ౩ ౩ ౧ ౩౩ర ౧ ౩ ౩ ౧ ౩
ప్రవ ఇంద్రాయ బృహతే మరుతో బ్రహ్మార్చత। వృత్రగ్ం హనతి
౩ ౩ ౩౧౩ ౩౧ ౩ ౧
వృత్రహా శతక్రతుర్వజ్రేణ శతపర్వణా॥

ఓ మరుత్తులారా! గొప్పవాఁడయిన మీ యింద్రునికొఱకు సామస్తోత్రమును బఠింపుఁడు. పాపమును నశింపఁజేయు లేక మేఘమును జీల్చిన యింద్రుఁడు నూఱంచుల వజ్రాయుధముతో వృత్రుని గొట్టునుగాక.

నృమేధ-షురుమేధులు ఋషులు-బృహతీఛంద-ఇంద్రదేవత.

౩ ౧ ౩ ౩ ౩ ౩ ౩ ౧ ౩ ౩ ౩ ౧ ౩
ఆశు॥ బృహదింద్రాయ గాయత మరుతో వృత్రహన్తమం। యేన జ్యోతిరజనయన్నృతావృధో దేవం దేవాయ జాగృవి॥

ఓ మరుత్తులారా! (మరుత్=మితభాషి) పాపమును బాగుగాఁ బోగొట్టునట్టి బృహత్సామమనెడు స్తుతిమంత్రమును ఇంద్రునికొఱకు (మా యజ్ఞమున) గానము చేయుఁడు. సత్యమును లేక యజ్ఞమును వృద్ధిచేయు నంగిరసులందఱు ఇంద్రదేవుని కొఱకుఁ బ్రకాశించునట్టి, అందఱిలో మేల్కొనియుండునట్టి, సూర్యతేజస్సును ఏ సామమంత్రముతోఁ బుట్టించిరో (ఆ సామమంత్రము గానము చేయుఁడు.)

వశిష్ఠఋషి-బృహతీఛంద-ఇంద్రదేవత.

౩ ౩ ౧ ౩ ౩ ౧ ౩ ౩ ౩ ౧ ౩
అగ్ర. ఇంద్రక్రతుం న ఆ భర పితా పుత్రేభ్యో యథా। శిక్షాణో అస్మిన్
౩ ౩ ౧ ౩ ౩ ౧ ౩
పురుహూత యామని జీవాజ్యోతిరశీమహి॥

ఓ యింద్రా! మా కొఱకుఁ బ్రజ్ఞానమును గలిగింపుము. పుత్రులకుఁ దండ్రి యెట్టుల ధనమిచ్చునో యట్లు మాకు ధనము నిమ్ము. పలుపురచేతఁ బిలువంబడు వాఁడా! యింద్రా! యాగమందు జీవు (లమయిన మేము) సూర్యతేజస్సును (ప్రతిదినమందును) బొందుచున్నాము.

రేభబుషి-బృహతీచ్ఛంద-ఇంద్రదేవత.

౩౬౦. మాన ఇంద్ర పరావృణ గ్భవానః సధమాద్యే। త్వంన ఊతీ త్వమిన్న
ఆప్యం మాన ఇంద్ర పరావృణక్॥

ఓ యింద్రా! మమ్ములను విడువకుము. నీవు కలిసి మదింపఁజేయునట్టి మా యోగమందు సోమపానమునకు రమ్ము. ఓ యింద్రా! మమ్ములను నీవే రక్షణము నందుంచుము. నీవే బంధువుఁడవు కనుక నింద్రా! మమ్ము విడువకుము.

మేధాతిథి బుషి-బృహతీచ్ఛం॥ఇంద్ర॥

౩౬౧. వయం ఘత్వా సుతావన్త ఆపో నవృక్త బర్హిషః। పవిత్రస్య
ప్రసర్గిషు వృత్రహన్ పరిస్తోతార ఆసతే॥

ఓ యింద్రా! సోమమును నీకై యభిషవించి మేముగదా! ఉసికములు పల్లమును జేరునట్లు నిన్ను జేరుచున్నాము. పవిత్రమయిన సోమములు కారుసప్పుడు దర్భలను పరుచుకొన్నవారై స్తుతికర్తలు సేవించుచున్నారు.

భరద్వాజబుషి-బృహతీచ్ఛం॥ఇంద్ర॥

౩౬౨. యదింద్ర నాహు షిష్వా ఓజో నృమ్ణంచ కృష్టిషు। యద్వా
పఞ్చక్షితీనాం ద్యుమ్నమా భరసత్రా విశ్వాని పౌంస్యా॥

ఓ యింద్రా! మానవులగు ప్రజలందు ఏ తేజస్సు బలమును గలవో, అది

కాక అయిదుజాతులయిన ప్రజలయొక్క ప్రకాశించు నన్నమును సర్వమును దెచ్చి యిమ్ము. గొప్పవయిన పౌరషము లన్నిటిని మాకు నిమ్ము.

ఇట్లు మూడవ యధ్యాయమున మూడవ ఖండము సమాప్తము.

౪ అధ్యాయము.

౪ ఖండము.

మేధాతిథిఋషి-బృహతీఛం-ఇంద్రదేవత.

అ౯3. సత్యమిత్థా వృషేదసి వృషజూతి ర్నోఽవితా। వృషా హ్యుగ్ర శృణ్విషే పరావతి వృషో అర్వావతి శ్రుతః ॥

అధికబలముకల యింద్రా! నీవు సత్యముగా నీ విధముగా గోర్కెలవర్షించు వాడవేయగుచున్నావు. సోమ మభిషవించినవారిచేతఁ బిలువంబడినవాఁడవై మమ్ము రక్షించినవాఁడవగుచున్నావు. దూరమునుండికాని, దగ్గరనుండికాని, కోర్కెల వర్షించువాఁడవని వినఁబడుచున్నావు.

కేభఋషి-బృహతీఛం-ఇంద్రదేవత.

అ౯౨. యచ్ఛక్రాసి పరావతి యదర్వావతి వృత్రహన్। అతస్త్వా గీర్భి ర్ద్యుగ దింద్ర కేశిభి స్సుతావాగ్ం ఆవివాసతి॥

ఓ యింద్రా! యెపుడు దూరమందున్నావో, ఓ వృత్రహన్తా! సమీప మందున్నావో, అక్కడనుండి యెూ యింద్రా! ద్యులోకముంగూర్చి పోవుచున్న, మెడ

మీఁదఁజూలుకల గుఱ్ఱములవంటి స్తుతివాక్కు-లతో నిను సోమమభిషవించిన యజమానుఁడు (తనయాగమునుంగూర్చి) రప్పించుకొనఁగను, సేవించుఁగను అని కాని.

వత్సబుషి-బృహతీఛం-ఇంద్రీదేవత.

౩౬౫. అభి వో వీరమన్ధసో మదేషు గాయగిరా మహో విచేతసం। ఇం
ద్రం నామ శ్రుత్యగ్ం శాకినం వచో యథా॥

ఓ ఋత్విజులారా! మీరు మీ మేలునకై సోమమదములు కలప్పుడు శత్రులం దూలించువాఁడు, శత్రువుల వంచువాఁడు, విశేషప్రజ్ఞకలవాఁడు, సర్వత్ర వినం దగినవాఁడు, శక్తిమంతుఁడు నగు నింద్రుని గొప్ప స్తుతివాక్కు-తో మీ పలుకుల కనుగుణముగునట్లుగా గానముచేయుఁడు.

శంయుబుషి-బృహతీ-ఛం-ఇంద్రీదేవత.

౩౬౬. ఇంద్రీ త్రిధాతు శరణంత్రీ వరూథగ్ం స్వస్తయే। ఛర్దిర్యచ్ఛ మఘ
వద్భ్యశ్చ మహ్యంచ యావయా దిద్యుమేభ్యః॥

ఓ యింద్రా! మూఁడు వరుసలుగా నున్నట్టి మూఁడు (బాధలను) దొలఁగించునట్టి (వర్ష, వాయు, ఎండలు) గృహమును క్షేమముకొఱకు యాగములు చేయుచున్న (యజమానులకు) నాకును (అనఁగా భరద్వాజునకు) ఇమ్ము. వీరి మీఁదికి శత్రువు నాయుధము రాకుండ వారింపుము.

నృమేధబుషి-బృహతి-ఇంద్రీదేవత.

౩౬౭. శ్రోయస్తే ఇవ సూర్యం విశ్వే దింద్రీస్య భక్షత। వసూని జాతో
జనిమా నోజసా ప్రతిభాగం నదీధిమః॥

ఓ మావారలారా! కిరణములు సూర్యుని ఆశ్రయించునట్లు ఇంద్రుని ధనములను మీరు సేవింపుఁడు. తండ్రి సొత్తునువలెను, ఆ ధనములను మేము ధరింతుముగాక. ఏ ధనములను బుట్టినతోడనే బలముతో గలిగించునో (ఆ ధనముల ధరింతుముగాక.

పురుహన్మాబుషి-బృహతీ-ఇంద్రిదేవత.

ఋక్. నసీ మదేవ ఆప తదిషం దీర్ఘాయో మర్త్యాః। ఏతగ్వా చిత్రయేతశ్రో
యుయోజత ఇందోర్హరీ యుయోజతే॥

నిత్యుఁడవయిన యింద్రా! యింద్రునిసేవింపనిమనుష్యుఁడన్నము నంతయుఁ బొందఁడు. ఏ మర్త్యుఁ డింద్రుని రాకకుఁ దెల్లని యశ్వములను బూన్చునో, (అనగా నింద్రునిస్తుతించునో) యే యింద్రుఁడు (యాగమునకుఁబోవ) చిత్రవర్ణములగు నశ్వములనుబూన్చుకొనునో, అట్టి యింద్రుని స్తుతింపనివాఁడన్నమును బొందలేడు.

నృమేధ-పురుమేధులు ఋషులు-ఛందోదేవతలు పూర్వవత్తు.

ఋక్. ఆనో విశ్వాసు హవమింద్రగ్ం సమత్సు భూషత। ఉప బ్రహ్మాణి
సవనాని వృత్రిహన్ పరమజ్యా ఋచీషం॥

ఓ స్తుతికర్తలారా! సకలయుద్ధములందును (ఆత్మరక్షకై సహాయునిగా దేవతలందఱిచే) బిలువందగిన యింద్రునుద్దేశించి మాయజ్ఞమందు స్తోత్రములును, హవిస్సులును అలంకరింపుఁడు. పాపమునశింపఁజేయువాఁడా! గట్టిశత్రువులనణఁచువాఁడా! స్తుతులతోనభిముఖుఁడగువాఁడా! యింద్రా! (ప్రాతర్మాధ్యందినసాయం) సవనములమాఁటిని స్తోత్రములను అలంకరింపుము.

వసిష్ఠఋషి-బృహతీఛం-ఇంద్రదేవత.

౨౭౦. తవేదిందావివమం వసుష్వం పుష్యసి మధ్యమం। సత్రాజ్ఞ విశ్వాస్య
పరమస్య రాజసి సకిన్వావ్ గోషు వ్రణ్వతే ॥

ఓ యింద్రా! అధమమయిన (తగరము సీసమొదలయిన) ధనమునునీదేను. మధ్యమమయిన (వెండి-బంగారు మొ॥) ధనమునకునునీనేయధికారివి. ఉత్తమమయిన (రత్నము మొ॥) ధనమునకునునీనేయధికారివి. అదినాశ్యమేను. గోవులనిమిత్తము నిన్ను నెవరును వారింపరుడు.

మేధాతిథి-మేధ్యాతిథి-బృహతీఛం-ఇంద్రదేవత.

౨౭౧. కోనిరేణ వసునా పునర్దాస్ పితేవ నసః। అలర్షి యుధ్మ ఖజ
కృత్వోరసర పరిగా యమత్యా అగా సిషక్తు ॥

ఓ యింద్రా! యెవ్వరికి బుద్ధినియ్యలేవి? యిపుడెచ్చటనున్నావు? పలుచోట్ల నీమనస్సు పంచుకొనియుందువు. యుద్ధకర్తా! శత్రుపురములు భేదించువాడా! యింద్రా! రమ్ము. గానమందు నేర్పుగల మాస్తుతికర్తలు స్తుతించుచున్నారు.

కలిఋషి-బృహతీఛం-ఇంద్రదేవత.

౨౭౨. వయమేన మిదా సత్వానమీమహే మఘవానం వజ్రిణం। తస్మాన్ అద్య
సవనే సుతా భరాసుతం భూమన్ యుక్తేభిః ॥

మేము (యజమానులము) వజ్రముగల యింద్రుని, యివుడు నిన్ననుచే (అనే) యీదినములలో నోముముతోడ్పుట వలదిత్తిమి. కనుకనే యీసవనమందు (=యా

గములలోనొకభాగము) అభిషవించిన సోమమునుదెమ్ము. ఓ యధ్వర్యూ! యిపుడు వినంగానే యలంకరింపుము.

తృతీయాధ్యాయ చతుర్థఖండము సమాప్తము.

———:o:———

3 అధ్యాయము.

౫ ఖండము.

పురుహన్మాఋషి -బృహతీచందస్సు-ఇంద్రిదేవత.

౧౨3. యోరాజా చర్షణీనాం యాతా రథేభి రధ్రిగుః। విశ్వాసాం తరుతా
పృతనానాం జేష్ఠం యోవృత్రా హాగృణే ॥

ఏ యింద్రుఁడు మనుష్యులయొక్క స్వామియై రథములతో నడచువాఁడో, యితరు లడ్డలేని గమనము కలవాఁడయి సమస్తసేనలయొక్క (భయమును) నివారించు వాఁడో, యేయింద్రుఁడు మహా గుణవంతుఁడో, యెవఁడు వృత్రునిఁ జంపెనో, ఆ యింద్రుని స్తుతించుచున్నాను.

భగఋషి-బృహతీచంద-ఇంద్రదేవత.

౧౨౨. యతఇంద్ర భయామహే తతోనో అభయం కృధి। మఘవన్ ఛగ్ధి
తవతన్న ఊతయే విద్విషో విమృధో జహి ॥

ఓ యింద్రా! ఏ హింసాకారునివల్ల మేము భయపడుచున్నామో, వాని వల్ల మాకు భయము లేకుండజేయుము. ఓ యింద్రా! సమర్థుడవు. మా కభయము కలుగుటకు నీ రక్షణముకొఱకు శత్రువులం జంపుము.

ఇదమితిఋషి-బృహతీ-ఇంద్రదేవత.

౩౭౫. వాస్తోష్పతే ధ్రువా స్థూణాగ్ం సత్రగ్ం సోమ్యానాం। ద్రప్సో
పురాం భేత్తా శశ్వతీనా మిన్ద్రో మునీనాగ్ం సఖా॥

ఓ గృహపతీ! ఇంటి స్తంభము స్థిరమయిన దగుఁగాక. సోమమును సంపాదించుమాకు శరీరరక్షకమయిన బలముకలుగుఁగాక. మఱియు ద్రవించు సోమముగలట్టి, అనేక శత్రు పురముల ఛేదించునట్టి, యింద్రుఁడు మునులమగు మాకు స్నేహితుఁడగుఁగాక.

జమదగ్నిఋషి-బృహా-ఇంద్రదేవత.

౩౭౬. బణ్మహాగ్ం అసి సూర్య బడాదిత్య మహాగ్ం అసి। మహాస్తే సతో
మహిమా పనిష్ట మన్మా దేవ మహాగ్ంఅసి॥

(ఈమంత్రము సూర్యునింజూచుచు జపించితే అబద్ధమాడిన పాపమునశించును అనిశౌనకవాక్యము.) ఓ సూర్యుఁడా! నీవు (తేజస్సుతో) మహానుభావుఁడవు. సత్యము. ఓ ఆదిత్యుఁడా! (బలముతో) గొప్పవాఁడవు. సత్యము. మహాత్ముడవయిననీయొక్క మహిమస్తుతింపఁబడుచున్నది. ఓ దేవా! (సూర్య) మహత్తుచేత నీవు అధికుఁడవయియున్నావు.

దేవాతిథిఋషి-బృహతీ-ఇంద్రదేవత.

౫౭. అశ్వోరథీ సుయూప ఇద్గోమాగ్ం యదింద్రతే సఖా। వయసా సచతే సదాచర్ద్యోతి సభాముప॥

ఓ యింద్రా! నీయొక్కస్నేహితుఁడు అశ్వములనేకములు గలవాఁడు, అనేక రథములుకలవాఁడు, మంచియూపముకలవాఁడు, గోవులుకలవాఁడు నగును. శీఘ్రముగాఁబొందఁదగిన ధనమునుబొందును. ఇట్టిధనముతోఁగూడిన యన్నముతోనెల్లపుడునుగూడియుండును. కనుకసంతోషముకలిగించు స్తోత్రముతోఁగూడిసభనుబొందును.

పురుహన్మాఋషి-బృహతి-ఇంద్రదేవత.

౫౮. యదాశ్వవ ఇంద్రతే శతగ్ం శతం భూమీరుతస్యుళ। నత్వావజ్రిన్ సహస్రగ్ం సూర్యా అను నజాత మష్టరోదసీ॥

ఓ యింద్రా! నీయొక్కకొలతకు నూఱుద్యులోకము లుండిననుజాలవు. భూలోకములునూఱున్ననుసీశరీరము వ్యాపించుటకుఁజాలదు. వజ్రధారీ! లెక్కలేనిసూర్యులున్ననుసినున్నుబ్రకాశింపఁజేయలేరు. ఇదివఱకుఁబుట్టిన యేవస్తువునుజాలదము. భూమ్యాకాశములు రెండును సమర్థములుకావు. (అన్నిఁటికంటె నీవధికుఁడవని తా॥)

దేవాతిథిఋషి-బృహతి-ఇంద్రదేవత.

౫౯. యదింద్ర ప్రాగపాగుదగ్న్యగ్వా హూయసే నృభిః। సిమాపుష్టోనృషూతో అస్యా నవేzసి ప్రశర్ధతుర్వశే॥

ఇంద్రా! తూర్పుననున్న వారిచేతనుగాని, పడమరనున్న వారిచేతనుగాని, ఉత్తరముననున్న వారిచేతనుగాని, క్రిందనున్న వారిచేతంగాని, బిలుపంబడుచున్నను ఓ శ్రేష్ఠుండా! అనువుఅనెడురాజుకొమరుని విషయమున నెక్కువగా నతని మనుష్యుల చేతఁ బేరింపఁబడితివి. ఓ సమర్థుఁడా! తుర్వశరాజువిషయము నరులచేఁబేరింపఁబడుచున్నావు.

వశిష్ఠఋషి-బృహతీ-ఇంద్ర॥

౧ ౩ర ౩౧ ౨ర ౩ ౧ ౩ ౧ ౨ర ౩
అ౦. కస్తమింద్ర త్వా వసవా మర్త్యో దధర్షతి। శ్రద్ధాహితే మఘవన్
౩ ౧ ౩౧౩౧ ౨ర
పార్యే దివి వాజీ వాజగ్ం సిషాసతి॥

వ్యాపకుఁడవైన యింద్రా! ప్రసిద్ధుఁడవైననిన్ను నేయనుష్యుఁడెదిరింపఁగలఁడు? ఓ యింద్రా! యెవఁడునీకొఱకు శ్రద్ధతో హవిస్సులధరించు వాఁడగుచున్నాఁడో, అంతరిక్షమందు సుత్యాదినమందు వాఁడు హవిస్సును ఇవ్వఁదలఁచును. (సుత్యాదినము=యజ్ఞదినములలో నొకదినము పేరు.)

భరద్వాజఋషి-బృహతీఛం-ఇంద్రదేవత.

౧ ౩ ౩౩౧ ౨ర ౩౧ ౩ ౧ ౨ర
అ౦౧. ఇంద్రాగ్ని అపాదియం పూర్వాగా త్పద్వతీ భ్యః। హిత్వా శిరో
౩౩ ౩ ౧ ౩౧ ౩ ౨౩౧
జిహ్వయా ధార పచ్చరత్ త్రిగ్ం శత్పదాన్య క్రమీత్॥

ఓ యింద్రాగ్నులారా! పాదములులేని యాయుష పాదములుకల ప్రజలు నిద్రలేవకముందు వచ్చుచున్నది. (ప్రాణుల) శిరస్సునువిడిచి, తానుశిరస్సు లేని దయ్యాఁ బ్రాణుల జిహ్వతోధ్వనించుచున్నదై మూప్పదిమహూర్తములు చరించుచునుషనడచెను. (ఇదిమోపనియనిస్తుతి)

వాలఖిల్యాలుబుషులు-బృహతి-ఇంద్రదేవత.

౩౨౩. ఇంద్ర నేదీయ ఏహిహీ మిత మేధాభి రూతిభిః। ఆశన్న మశన్న
మాభి రభి ష్టిభిరా స్వాపే స్వాపిభిఴ॥

ఓ యింద్రా! అతిసమీపమందున్న మాయజ్ఞస్థానమునకు కొలఁదిబుద్ధిగల రక్షణములతోను, ఇష్టవరములతోఁడను, అత్యంతసుఖము నిచ్చువాఁడా! రమ్ము. మాబంధువుఁడా! బంధువులయిన యిష్టములతోరమ్ము. (మాకోర్కెల నిచ్చుటకు రమ్మని తా॥)

తృతీయాధ్యాయమందు నైదవఖండము సంపూర్ణము.

———:o:———

3 అధ్యాయము.

౬ ఖండము.

నృమేధబుషి.-బృహతీఛంద-ఇంద్రదేవత.

౩౨౪. ఇత ఊతీ వో అజిరంప్ర హే తార మప్రహితం। ఆశుజేతారగ్ం
హేతారగ్ం రథీతమ మతూ ర్తంతు గ్రిణీవృధం॥

ఓ మావారలారా! మీరనుదిమి లేనివాఁడు, శత్రువులఁబాఁదోలువాఁడు, నెవ్వరికిలొంగనివాఁడు, వేగవంతుఁడు, జయశీలుఁడు, గమనించు స్వభావము కల వాఁడు, (అనఁగానొకనిదగ్గఁనిలిచి యుండనివాఁడని తా।) రథికశ్రేష్ఠుఁడు, హింసిం

పఁబడనివాఁడు, ఉదకమును వృష్టినొందించువాఁడు, నగునింద్రుని రక్షణను గోరి యభిముఖునిగాఁ జేయుఁడు. (స్తుతింపుఁడని తా॥)

వశిష్ఠబుషి-బృహతీచంద-ఇంద్రదేవత.

౧ ౩ర ౩ ౧ ౩ ౩ ౩ ౧ ౩ర ౩ ౧ ౩
౭౮. మోషుత్వా వాఘతశ్చ నారే అస్మన్ని రీరమన్। ఆరాత్తాన్వా సధ
౧ ౩ ౩ ౧ ౩ ౩ ౩ ౧ ౩ర
మాదం న ఆగహోహా వాసున్నుపశ్రుధి॥

ఓ యింద్రా! నిన్ను యజమానులుకూడ మాకుదూరముగా విహరింపనివ్వ కుందురుగాక. కనుక నీవు మాయాగమునకు సమీపమునఁ జక్కఁగారమ్ము. ఇక్కడ నూడనున్నవాఁడవగుము మాస్తుతినినుము.

వశిష్ఠబుషి-బృహతీచంద-ఇంద్రదేవత.

౩ ౩ ౩ ౩ ౩ ౩ ౩ ౩ ౩ ౩ ౩ ౩
౭౯. సునోత సోమపావ్నే సోమ మింద్రాయ వజ్రిణే। పచతా పక్తీరవ
౩ ౩ ౩ ౩ ౩ ౩ ౩
సేకృణుధ్వ మిత్పృణన్నిత్పృణతే మయః

ఓ నారులారా! వజ్రిముకలవాఁడు, సోమపానము చేయువాఁడు, నగు నింద్రునికొఱకు సోమము సభిషవించుడు. ఇంద్రుని దృప్తిపఱచుటకు వండవలసిన వస్తువులను వంటచేయుఁడు. ఇంద్రుఁడు సుఖమును యజమానునకుఁ గలిగించుచునే హవిస్సులను స్వీకరించుగదా!

శంయుబుషి-బృహతీ-చంద-ఇంద్రదేవత.

౩ ౩ ౩ ౧ ౩ ౩ ౩ ౧ ౩ ౩ ౧ ౩
౮౦. యఃసత్రాహా విచర్షణి ర్ద్విర్యం తగ్ం హూమహే వయం। సహస్ర
౩ ౩ ౩ ౩ ౩
మన్యో తు విన్వన్న సత్పతే భవా సమత్సునో వృధే॥

ఏ యింద్రుఁడు గొప్ప శత్రువులను జంపినవాఁడు, సర్వమును బాగుగాఁ జూచువాఁడునయి యున్నాఁడో అట్టివానిని బిలుచుచున్నాము. వేయి విధముల (శత్రువులను జంపు) కోపము గలవాఁడా! బహు ధనవంతుఁడా! సత్పురుషులఁ బాలించువాఁడా! యింద్రా! యుద్ధములందు మావృద్ధిని గలిగింపుము.

పురుచ్ఛేపఋషి-బృహతిచ్ఛంద-అశ్విద్వయ దేవత.

౩ ౧ ౩ ౩ ౩ ౧ ౩ ౧
అ ౭. శచీభిర్నశ్నచీవసూ దివా నక్తం దిశస్యత్। మావాగ్ం రాతిరూప
౩ ౩ ౩ఉ ౩౨ ౩ ౩ ౩ ౨
దసత్కదాచనాస్మద్రాతిః కదాచ న॥

కర్మలు ధనముగాఁ గలవారగు నశ్వినులారా! మీరు మా కర్మలతో రాత్రింబవళ్ళు వరములిండు. మీ దానము ఎల్లపుడును క్షీణింపకుండుఁగాక. మా దానముకూడ (అనఁగా హవిస్సులను దేవతల కిచ్చుటని తా॥) ఎల్లపుడును క్షీణింప కుండుఁగాక.

వామదేవఋషి-బృహతిచ్ఛంద-ఇంద్రదేవత.

౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
అ౮ యదాకదాచ మీఢుషే స్తోతా జరేత మర్త్యః। ఆదిద్వాందేత వరుణం
౩ ౨ ౩ ౨ ౩ ౩ ౧ ౨
విపా గిరాధర్తారం విప్రతానాం॥

ఏ కాలమందు హవిస్సు లిచ్చు యజమానుని యాగముకొఱకు స్తుతికర్త (ఉద్గాతయని తా॥) స్తుతించునో, ఆ వెంటనే పాపమును వారించునట్టి, వివిధ కర్మలను ధరించునట్టి, వరుణదేవుని విశేషముగా రక్షించునట్టి స్తుతితో స్తుతించును.

మేధ్యాతిథిఋషి-బృహతిచ్ఛంద-ఇంద్ర దేవత.

౩ ౧ ౨ ౩ ౩ ౧ ౨ ౧ ౨ ౩ ౧ ౨
అ౯. పాహీగా అంఘ సో మద ఇంద్రాయ మేధ్యాతిథే। యస్నంమిశ్లోయ
౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
హర్యోర్హరిభ్యాం హిరణ్యాయ ఇంద్రోవజ్రీ హిరణ్యయః॥

ఓ యింద్రా! యజ్ఞాయుఁడగు నతిథీ! త్రాగిన సోమముయొక్క మదము కలిగినపుడు నీవు మాప్రజలను రక్షింపుము. ఏ యింద్రుఁడు రెండు గుఱ్ఱములను దన రథమందుఁ గూర్చినవాఁడగుచున్నాఁడో, యే యింద్రుఁడు వజ్రము ధరించెనో, యెవని రథము బంగారుతోఁ చేయఁబడెనో (ఆ యింద్రుఁడని పూర్వాన్వయము.)

భర్గఋషి-బృహతిచంద-ఇంద్రదేవత.

3౧౨ 3౧౨ 3౧౨ 3౨3౨ ౨౮ 3౧౨
ఋం. ఉభయగ్ం శ్రుణవచ్చ న ఇంద్రో అర్వాగిదం సచా। సత్రాచ్యా

3౨3 ౧౨ 3౧౨౮ ౨
మఘువా న సోమపీతయే ధియాశవిష్ఠ ఆగమత్॥

స్తోత్ర శస్త్రరూపమైన యీ రెండు విధములగు వాక్కును మా కభిముఖముగా నింద్రుఁడు వినుఁగాక. (స్తోత్రము=పాఠరూపము. శస్త్రము=గానరూపము) మా యాగమును గౌరవించు బుద్ధితోఁ గూడినవాఁడగుచు నిందుర్రీడు మహాబల వంతుఁడై సోమపానముకొఱకు వచ్చుంగాక.

మేధాతిథి మేధ్యాతిథులు ఋషులు-బృహతీచంద-ఇంద్రదేవత.

3౨3 ౧౨ 3 ౧౨3౧ ౨ ౨3౧౨ 3
ఋం. మహాఁ చ నస్త్వాద్రివః పరాశుల్కాయ దీయసే। నసహస్రాయ

౧ ౨౮ 3 ౨3౧ ౨
నాయుతాయ వజ్రివో నశతాయ శతామఘ॥

వజ్రముకల యింద్రా! గొప్ప విలువకొఱకు నేను నిన్ను విక్రయింపలేదు. వజ్రహస్తుఁడనయి బహు ధనములుగల యింద్రా! వేలకొలది ధనములకుఁగాని, పదివేల ధనమునకుఁగాని, బహుధనములకుఁగాని నిన్ను నేను అమ్మలేదు. (అనఁగా నంతంత ధనమిచ్చినను నిన్ను విడువను. అనేక హావిస్సులతో నిన్ను సేవింతును అని తాత్పర్యము.)

మేధ్యాతిథి మేధాతిథి ఋషులు-బృహతీఛంద-ఇంద్రదేవత.

౩౯౩ ౩౯౩ ౩౧౭ ౩౧౭
౩౯. వస్యాగ్ం ఇంద్రా సి మే పితురుత భ్రాతురభుఞ్జతః। మాతాచ మే చ
౩౧౭ ౩ ౩౯౩ ౧౭
దయథుః సమా వ సో వసుత్వనాయ రాధసే।

ఇందాగ్రి! నీవు మా తండ్రికంటెనుంగూడ ధనవంతుడవగుదువు మఱియు బాలింపనట్టి నా యన్న తమ్మునికంటెను ధనాధికుఁడవగుచున్నావు. నివాసాధ్యుఁడవగు నింద్రాగ్నీ! నాతల్లియు, నీవును సమానులయి యన్నమునకు ధనమునకు నన్నాదరించుచున్నారు.

తృతీయాధ్యాయ షష్ఠ ఖండము పూర్ణము,

—:o:—

౫ అధ్యాయము.

౭ ఖండము.

వశిష్ఠఋషి-బృహతీఛంద-ఇంద్రదేవత.

౩౯౩ ౩౯౩ ౩౯౩ ౩౯౩ ౩౯౩ ౩౯౩
౩౯. ఇమ ఇంద్రాయ సున్విరే సోమాసో దధ్యాశిరః। తాగ్ం ఆమదాయ
౩౯౩ ౩౯౩ ౩౯౩ ౩౯౩
వజ్రహస్త పీతయే హరిభ్యాం యాహ్యోక ఆ॥

ఓ వజ్రిహస్తుఁడా! పెఱుగుతోఁ గలిసిన వివిగో సోమరసములు. ఇందుఁగాఁ దవగు నీ కొఱకు నభిషవింపఁబడియున్నవి. ఆ సోమరసములను మదమునకై పాన ముఁజేయ యాగ గృహమునకు రెండు గుఱ్ఱములతో రమ్ము.

వామదేవఋషి-బృహతీఛంద-ఇంద్రదేవత.

౩౯ ౨ ౩౬ ౧ ౨ ౩ ౬ ౧ ౨ ౩ ౬ ౧ ౨
౩౯ ఇమ ఇంద్ర మదాయ తే సోమాశ్చికిత్ర ఉక్థినః। సుధ్రోఽపపాన ఉప
౩౬ ౧ ౨ ౩ ౬ ౧ ౨ ౩ ౬ ౧ ౨
సోగిర శ్శ్రుణు రాస్వ స్తోత్రాయ గిర్వణః

ఓ యింద్రా! నీ మదముకొఱకు స్తోత్రములతో గూడిన యీ సోమరసములు కనంబడుచున్నవి. మదకరమైన సోమమును జక్కగా ద్రావుచు, మా స్తుతివాక్కు లను వినుము. స్తుతులతో వశమగు నింద్రా! స్తుతికర్తనగు నాకొఱకు వరముల నిమ్ము.

మేధ్యాతిథి, మేధాతిథులు ఋషులు-బృహతీఛంద-ఇంద్రదేవత.

౧ ౨ ౩ ౬ ౧ ౨ ౩ ౬ ౧ ౨ ౩ ౬ ౧ ౨
౩౯ ఆత్వా విశ్వ సర్వదఘూ ం హవంతే గాయత్ర వేపసం। ఇంద్రధేనుగ్ం
౩ ౨ ౩ ౬ ౧ ౨ ౩ ౬ ౧ ౨ ౩ ౬ ౧ ౨
సుదుఘా మన్యా మిషమురుధారామరం కృత।

(పాడిమొదవుగాను, వర్షరూపముగాను, వర్ణించుచు నింద్రుని స్తుతించు చున్నాఁడు.) సర్వమును బిదుకునట్టి, మెచ్చఁదగిన వేగము కలట్టి, సుఖముగాఁ బిదుకుకొనఁదగినట్టి, గోరూపమయిన యింద్రుని స్తుతించుచున్నాను. కాన ఉహాపోహ ధారలు గలట్టి, కోరఁదగినట్టి, వర్షరూపమయిన యింకొక (వర్ష) రూపమును ధరించు నట్టి, సమృద్ధిచేయునట్టి యింద్రుని స్తుతించుచున్నాను.

నోధఋషి-బృహతీఛంద-ఇంద్రదేవత.

౧ ౨ ౩ ౬ ౧ ౨ ౩ ౬ ౧ ౨ ౩ ౬ ౧ ౨
౩౯ నత్వా బృహన్తో అద్రివో వర స్త ఇంద్ర మీడవః। యచ్ఛిక్షసిస్తో
౩౯ ౨ ౩ ౬ ౧ ౨ ౩ ౬ ౧ ౨ ౩ ౬ ౧ ౨
వత్తో మావత్తో వసున కిష్టదా మినాతి తే।

ఓ యింద్రా! గొప్పబలవంతములు కనుకనే, దృఢములుగా నున్నను బర్వత

ములు నిన్ను వారింపఁజాలవు. స్తుతికర్తనైన నావంటివాని కొఱకు ధనము నిచ్చుచున్నావు. నీ యొక్క ఆ ధనము ఎదురించి చెఱుపలేము.

మేధాతిథిఋషి-బృహతిచ్ఛంద-ఇంద్రదేవత.

ఋ౯. కఈం వేద సుతే సచా పిబ్తం కద్వయో దధే। అయంయుః
పురో విభిన్త్యోజసా మందాన శిప్ర్యంధసః॥

సోమమభిషవింపఁగా ఋత్విజులతోఁగూడ సోమమును ద్రావుచున్నయింద్రుని యెవఁడెఱుఁగును? ఏ యన్నమును ధరించుచున్నాఁడో? ఏ యింద్రుడు పెద్ద దవుడలు కలవాఁడు, సోమముతో మదించువాఁడునై, బలముతో శత్రువుల కోటలను భేదించుచున్నాఁడు.

వామదేవఋషి-బృహతీచ్ఛంద-ఇంద్రదేవత.

ఋ౰. యదిందాహ శాసో అవ్రతం చ్యావయన్ సదసస్పరి। అస్మాకగ్ం శుం
మఘవన్ పురుస్పృహం వసవ్యే అధిబ్రాయ।

ఓ యింద్రా! యేకారణమువల్ల యజ్ఞవిరోధులను శిక్షించువాడవు నీవయితివో, యా కారణమువల్ల మా యాగ గృహమునందంతట నున్న యాగ విరోధిని దూరము తొలఁగించుము ధనవంతుఁడవగు నింద్రా! పలుపురు కోరందగిన సోమమును నివాసయోగ్యమైన స్థానమందు అధికముగా వృద్ధినొందించుము. (దీనిం బట్టి యింటి యావరణములలోఁగూడ సోమలతలను బెంచుచుండిరి పూర్వులనవచ్చు నని నా యూహ.)

వామదేవఋషి-బృహతీచ్ఛంద-ఇంద్రదేవత.

ఋ౱. త్వష్టానోన్నైవ్యం వచః పజ్రస్యో బ్రహ్మణస్పతిః। పుత్రైర్భ్రాతృభి
రదితి నుక్షపాతునోదుష్టరం త్రామణం వచఃll

(రూపాభిమానియైన) త్వష్టయను దేవత మా వాక్కును రక్షించుఁగాక. (మంత్రాభిమానదేవతయగు) బ్రహ్మణస్పతియనెడు దేవతమావాక్కును రక్షించుఁగాక. (దేవమాతయగు అదితిదేవి తన పుత్రులతోను సోదరులతోను గూడినదై కర్మ విరోధులు చెఱుప శక్యముగానిది, రక్షింప నర్హమయినది, యగు మా వాక్కును రక్షించుఁగాక.

వాలఖిల్యాలుఋషులు.-బృహతీఛంద-ఐంద్రీదేవత.

౩ ౩ ౩౧ ౩ ౧ ౩ ౩ ౧ ౩ ౩ ౩ ౧ ౩ ౩
౩౦౦. కదాచనస్తరీరసి నేంద్ర సశ్చసి దాశుషే। ఉపోపేన్ను మఘవన్
౩ ౩ ౩ ౩ ౧ ౩ ౩ ౧ ౩
భూయ ఇన్నుతేదానం దేవస్య పృచ్యతే॥

ఓ యిందా7! నీవు ఒకప్పుడును హింసించువాఁడవుకావు. వట్టిపోయిన యావు వంటివాఁడవుకావు. (పాలుత్రాగు దూడ దానికి లేనందున నింటికది రాదు. అట్లు నీవు యింటికి రాకపోవని తా॥) మఱేమన, యాగకర్తను జేరుదువు. ఓ యింద్రా! నీ యొక్క విస్తారమయిన ధనము మాకుఁ జెందుచున్నది.

మేధాతిథిఋషి-బృహతీఛంద-ఐంద్రదేవత.

౩ ౧ ౩ ౩ ౧ ౩ ౩ ౧ ౩ ౩ ౧ ౩
౩౦౧. యుంక్ష్వాహి వృత్రహన్తమా హరీ ఇంద్ర పరావతః। అర్వాచీనో మఘవంత సోమపీతయ ఉగ్ర ఋష్వేభిరాగహి॥

గట్టిగా వృత్రసిం జంపిన యింద్రా! రథమందు నీ గుఱ్ఱములను రెంటిని బూన్పుము. ఓ యింద్రా! యతి బలవంతుఁడవగు నీవు సోమపానము కొఱకై యభిముఖులైన మరుత్తులతోఁగూడ ద్యులోకమునుండి రమ్ము.

నృమేధఋషి-బృహతీఛంద-ఇంద్రదేవత.

౩౦౨. త్వామిదా హ్వా నరోZపీప్యన్ వజ్రిన్ భూర్ణయ॥ స ఇంద్ర
స్తోమవాహస ఇహ శ్రుధ్యుపస్వ సరమాగహి॥

ఓ వజ్రాయుధధారీ! హవిస్సులభరించునట్టి యేయజమానులు నిన్నీ నాఁడు ను, నిన్నటిదినమునను, సోమముత్రావించిరి? ఇంద్రా! స్తుతులఁబఠించుచున్న మా స్తోత్రమును యాగమందువినుము. గృహమునుగూర్చిరమ్మ్మ.

తృతీయాధ్యాయ సప్తమ ఖండముసమాప్తము.

—•●•—

3 అధ్యాయము.

౮ ఖండము.

వశిష్ఠఋషి-బృహతీఛంద-ఇంద్రదేవత.

౩౦౩. ప్రత్యు అదర్శ్యాయత్యా3చ్ఛనీ దుహితాదివ॥ అపోమహీవృణుతే
చక్షుషాతమోజ్యోతిష్కృణోతి సూనరీ॥

వచ్చుచున్నదై చీఁకటినిదొలఁగించుచున్నది. ద్యులోకమునకుఁ గూతురైన యుష యందఱకునుగనంబడెను అదిగొప్పది. తనదర్శనముచేతనే యధికమైన చీఁకటినిఁ దొలగించుచున్నది. ఇట్టిదైనరుఁబను నడిపించుచున్నదై వెలుఁగుగలిగించుచున్నది.

వశిష్ఠబుషి-బృహతీఛంద-ఇంద్రదేవత.

౩౦ ౩౩ ౧౨ ౩౦౨ ౩౦ ౩౩౦ ౨
౩౦౪. ఇమా ఉవాం దివిష్టయ ఉప్రాహావస్తే అశ్వినా। అయంవామహ్వోZవసే
౩ ౧౨ ౩ ౧౨౮
శచీవసూ విశం విశగ్ం హిగచ్ఛథః॥

స్వర్గముంగోరిన యీ ప్రజలు (అనగాఋత్విజులు) కూడ నశ్వినులారా! నివా సాధార భూతులయినమిమ్మునే బిలుచుచున్నారు. ఓ కర్మధనులారా! నేను (వశిష్ఠుడను) మిమ్మురక్షణకై పిలుచుచున్నాను. ఏమంటె.-మీరుప్రతినరునివద్దకును బోవుచురుకనుక.

అశ్వినులు (వివస్వత్పుత్రులు) బుషులు బృహతీఛంద-ఇంద్రదేవత.

౩౩౦ ౨ ౩౦ ౩౩౦౨ ౩౦౨ ౩౨
౩౦౫. కుస్తఃకో వాంఅశ్వినాఅవోదేవామర్త్యః। ఘ్నతోవామశ్నయాఉప
౩ ౧౩౩ ౧౩౦౩
మాణోగ్ం తుస్తేష్టము అవ్యేధా॥

ఓ యశ్వినీదేవతలారా! భూమినిమానవుడన్న యేమనుష్యుడు (స్తుతికర్త) ప్రకాశింపఁజేయఁగలఁడు? (ఎవఁడునునీగుణములు ప్రకటింపఁజాలఁడని తా॥) మీకై సోమముతో మమ్ము నభిషవించుమునిలాత్రోఁ జనకఁగొట్టి పిండఁబడుచున్న సోమముతో ప్రీణించుమన్న యజమానుఁడిచ్చే (అనఁగా, ఇష్టమయినయన్నరసములు భక్షించురాజు మొనలగు ధనికుఁడిచ్చే (బ్రహ్మనోందెనో) అట్టిపృథ్వినోందుదును.

పరిస్కణ్వబుషి-బృహతీఛంద-ఇంద్రదేవత.

౩ ౩ ౧౨ ౩౧౫ ౩ ౧౩ ౧౩
౩౦౬. అయం వాం మధుమత్తమ స్సుతఃసోమో దివిష్టిషు। తమశ్వినాపిబతం
౩౧ ౩ ౩౧ ౩౨ ౩౧౩
తిరోఅహ్న్యం ధత్తగ్ం రత్నాని దాశుషే॥

ఓ యశ్వినీదేవతలారా! మీ యాగములందు ఇదిగో యీ సోమము అత్యంత మధురమయినది అభిషవింపఁబడినది. నిన్ను నభిషవించిన యీ సోమమును బానము చేయుఁడు. యాగకర్తకు నిష్టఫలములను ఇండు.

మేధాతిథి-మేధ్యాతిథులు ఋషులు-బృహతీఛంద—ఇంద్రదేవత.

౨ ౧ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౧ ౩ ౧
౩౦౭. ఆత్వాసోమస్య గల్దయా సదా యాచన్నహంజ్యా। భూణిఁం మృగం
౨ ౧ ౩ ౧ ౨ ౧ ౩
నస వనేషు చుక్రుధం కఈశానం నయాచిషత్॥

ఓ యింద్రా! నిన్నుగుఱించి యాగములందు సోమమును గార్చుటతోను, జయశీలమగు స్తవముతోడను, గూడుకొని యున్న నేను సర్వకాలములందును సింహమువంటి ప్రభువగు నిన్ను యాచించుచు బ్రతిమాలుచున్నాను. ప్రభువును యాచింపనివాఁడు లోకమున నెవఁడుండును? (అందఱును యాచింతురు. ప్రభువు లద్దానికిఁ గోపింపరు అని తా॥)

దేవాతిథిఋషి-బృహతీఛంద-ఇంద్రదేవత.

౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩
౩౧౮. అధ్వర్యో ద్రావయా త్వేగ్ం సోమ మింద్రఃపిపాసతి! ఉపోనూనం యు
౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౩
యుజే వృషణా హరీ ఆచజగామవృత్రహా॥

ఓ అధ్వర్యుఁడా! (యాగమునడిపించు ముఖ్యఋత్విజుని పేరు.) నీవు సోమము నభిషవించుము (=కార్చుము). ఏమంటే-ఇంద్రుఁడు (తావఁదలంచియున్నాఁడు. వృత్రుని సంహరించుటకు వజ్రమును గురియించు గుఱ్ఱముల రెంటిని రథమంసు సారథిసమీపించి పూన్చినాఁడు. వృత్రునింజంపిన యింద్రుఁడును వచ్చినాఁడు. (కనుక కార్చుమని యన్వయము)

వశిష్ఠబుషి-బృహతీఛంద-ఇంద్రదేవత

౩౦౯. అభీషతస్తదా భరేంద్ర జ్యాయః కనీయసః। పురూవసు ర్హితమ
ఘవన్ బభూవిథ భరే భరేచ హవ్యః॥

పెద్దవాఁడవగు నింద్రా! చిన్నవాఁడనగు నాకు నా ధనమును దెచ్చి యిమ్ము. ఓ ధనవంతుఁడా! పలువుర ప్రార్థించువాఁడవునీవు. ప్రతి యుద్ధమం దును బిలువంబగినవాఁడవు నయి యున్నావు.

వశిష్ఠబుషి-బృహతీఛంద-ఇంద్రదేవత.

౩౧౦. యదింద్ర యావత స్త్వమేతావ దహమీ శీయ। స్తోతార మిద్ధధే
రదావసో న పాప త్వాయదగ్ం సిషం॥

ఓ యింద్రా! యెంతధనమునకు నీవీశ్వరుఁడవో యంతధనమునకును నే నధి కారి నగుచున్నాను. ధనదాతవగునింద్రా! మాస్తుతికర్తనుధనముతోఁబోషింతును. చెడఁగొట్టుటకు నివ్వను. (అనఁగా దుర్వ్యయము చేయువానికివ్వనని తా॥)

నృమేధబుషి-బృహతీఛంద-ఇంద్రదేవత

౩౧౧. త్వమింద్ర ప్రతూర్తి ష్వభి విశ్వా అసి స్పృధ। అశస్తి హా జనితా
వృత్రతూరసి త్వంతుర్య తరుష్యతః॥

ఓ యింద్రా! నీవు యుద్ధములందు శత్రుసేనలనన్నిఁటిని దిరస్కరించుచున్నావు. శత్రుహంతవగునింద్రా! హితాత్తుగావచ్చిన యాపదలను దొలగించువాఁడవు. అసురుల కాపదలనుగలిగించు వాఁడవగుచున్నావు. హింసకులనుహింసింతువు.

నోధఋషి-బృహతీఛంద-ఇంద్రదేవత,

౩౧౨ ౧ ౩ ౧ ౩ ౧ ౩ ౧ ౩ ౧ ౩
౩౧౨. పర్యోరిరిక్షు ఓజ సా దివ స్సదోభ్యస్పరి నక్వా వివ్యాచ గజ ఇంద్ర
౧ ౩ ౩ ౧ ౩
పార్థివ మతి విశ్వం వవక్షీ॥

ఓ యింద్రా! యేనీవుద్యులోకస్థానములకంటెను అధికముగా వ్యాపించినావు. మఱియునింద్రా! భూమియందలిప్రజలును నిన్ను శరీరములతో బలముతోమించ లేరు. కనుకనోయీ! ప్రపంచమునంతటిని వహింపసమర్థుడవగుచున్నావు. లేకవహించుచున్నావు

తృతీయాధ్యాయమున నష్టమఖండము పూర్ణము.

---

౩ అధ్యాయము.

౯. ఖండము.

వశిష్ఠఋషి-బృహతీఛంద-ఇంద్రదేవత.

౧ ౩ ౩ ౧ ౩ ౩ ౩ ౧ ౩ ౧ ౩ ౧ ౩
౩౧౩. అసావి దేవం గో ఋజీక మంధో న్యస్మిన్నింద్రో జనుషే ముచోచ
౧ ౩ ౩ ౧ ౩ ౩ ౧ ౩ ౧ ౩
బోధామసి త్వా హర్యశ్వ యజ్ఞైర్బోధా న స్తోమ మంధసోమదేషు॥

ప్రకాశించుచుగోక్షీరముతోఁగలిసిన సోమపానమ్ము అభిషవింపఁబడినది (అభిషవము=పంచిరసముపిండుట) ఈ యింద్రుఁడు ఈ యభిషవించిన సోమమునందుఁగూడియుండును. ఓ యింద్రా! నిన్ను హవిస్సులతో మేల్కొల్పుచున్నాము. సోమముయొక్క మదములుగలిగినపుడు నీవుమాస్తవములనునినుము.

వశిష్ఠఋషి-బృహతీఛంద-ఇంద్రదేవత.

౩౧౪. యోనిష్ట ఇంద్ర సదనే అకారి తమా స్మభిః పురుహూతప్ర యాహి
అసోయథా నోవిదా వృధశ్చిద్దదోవసూని మమదచ్చ సోమైః॥

ఓ యింద్రా! నీకునివాసస్థానమునిర్మింపఁబడెను. పలుపురచేత స్తుతింపఁబడిన వాఁడా! నాయకులైనమరుత్తులతోఁగూడ ఆస్థానమునకురమ్ము. మాకైశ్వర్యరక్షకుఁడవయియున్నావు. మావృద్ధికొఱకు (వరముల) నిమ్ము. మాసోమములతో మదించుము.

గాతుఋషి-బృహతీ-ఛంద-ఇంద్రదేవత.

౩౧౫. అదర్దరుత్సమ స్రుజో వి ఖాని త్వమంగిరోభ్యో అరిణాః।
మహాస్త మిందరి పర్వతం వి యదవ్యా స్రుజద్ధారా అవ యద్దానవాన్హాన్॥

ఓ యింద్రా! నీవుప్రసవించుచున్న మేఘమునుబ్రద్దలుచేసితివి తర్వాత మేఘమందున్న యుదకములువెడలుమార్గములను సృజించితివి. బొదింపఁబడుచున్న మేఘములను (నీరు) కారించుచున్నావు. ఇంద్రా! యేనీవుగొప్పమేఘమును దెఱచితివో, ఉదకమునిచ్చు మేఘములను (దానవులనునుపుత్రులు-మేఘములని తా॥) ఎపుడు కొట్టితివో అపుడుదకముల ధార్చితివి.

(వేనపుత్ర) పృథుఋషి బృహతీ-ఛంద-ఇంద్రదేవత.

౩౧౬. సుష్వాణాస ఇంద్ర స్తుమసి త్వా సనిష్యన్తశ్చిత్తు విప్ర ఉక్థైః।
నో భర సువితం యస్యకోనాతనాత్మనా సహ్యమ తోత్వోతాః॥

ఓ యింద్రా! సోమమునభిషవించుచున్నమేము నిన్ను స్తుతించుచున్నాము. బహుధనముగలవాఁడా! హావిస్సునుఇచ్చుచు నిన్నుస్తుతింతుము. నీచేత మేమురక్షిం పఁబడినవారమై విస్తారమైనధనములను స్వయముగానే పొందఁగలము. కనుకబాగు గాఁబొందఁదగిన ధనమునుమాకునిమ్ము.

సప్తగుఋషి-బృహతిఛంద-ఇంద్రదేవత.

౩ ౩ ౧౨ ౩ ౧౨ ౩౧ ౨ ౧
౫౧౭. జగృహ్మా త్తే దక్షిణమింద్ర హస్తం వసూయవో వసుపతే వసూనాం।
౩ ౨ఽ ౩ ౧౨ ౩౧౨ ౩౧౨ ౩ ౧ ౨ర
విద్మాహి తా స్వో గోపతిగ్ం శూరగోనా మస్మభ్యం చిత్రం వృషణగ్ం
౩౧ ౨
రయిందాఃఁ॥

ధనములకుస్వామివగు నింద్రా! నీకుడిచేయిని ధనముకోరుచున్న మేముపట్టు కొనుచున్నాము. ఓ శూరుఁడా! బహుగోవ్రులకీశ్వరుఁడవని నిన్నుదెలియుచున్నాము. కనుకమాకు సంపాదింపఁదగినది, వర్షముకురియించునది, యగుధనమునుగలిగింపుము.

వశిష్ఠఋషి-బృహతిఛంద-ఇంద్రదేవత.

౨ ౩౧౨ ౩ ౧౨ ౩ ౧ ౨ర ౩౧౨౩ ౨౩ ౨
౫౧౮. ఇంద్రంనరో నమధితా హవన్తే యత్పార్యా యునజతే ధియస్తాఃఁ।
౨౩ ౧౨ ౩ ౧౨౩ ౨౩ ౧ ౨ర ౩౧ ౨౩ ౧ ౨
శూరో నృషాతా శ్రవసశ్చ కామ ఆగోమతి వ్రజే భజా త్వంనఃఁ॥

యుద్ధమున మరణమునకు నిమిత్తములయిన పనులెపుడుగల్గునో యపుడు యుద్ధనాయకులు యుద్ధమందు నేయింద్రుని బిలుతురు. ఇంద్రా? ఆనీవుశూరుఁడవు. నరులతోఁగలిసి యుండువాఁడవు. అన్నముకోరినపుడు గోవ్రులమందలోమమ్ము భాగ ముకలవారినిగాఁజేయుము.

గౌరివీతిఋషి-బృహతీఛంద-ఇంద్రదేవత.

౩౯. వయస్సుపర్ణా ఉపసేదురింద్రం ప్రియమేధా ఋషయో నాధమానాః।
అపధ్వాన్తమూర్ణుహి పూధి చక్షుర్ముగ్ధ్యస్మాన్నిధయేవ బద్ధాన్.

పరిసరించుచున్న సూర్యకిరణములు యజ్ఞసంధానప్రీతికలవై చూచుచున్నవియుఁ, బ్రజ్ఞనుగోరుచున్నవియు నగుచు నింద్రునిజేరుచున్నవి. ఓ యింద్రా! చీఁకటిని బరిహరింపుము. దృష్టినిసంపూర్ణముచేయుము. తేజస్సునుగూడఁబూరించుము. బ్రాడుచేఁ గట్టఁబడినవారిని విడిపించునట్లుమము (చీఁకటినుండి) విడిపించుము.

భార్గవఋషి-బృహతీఛంద-ఇంద్రదేవత.

౪౦. నాకే సుపర్ణముప యత్పతన్తగ్ం హృదా వేనన్తో అభ్య చక్షతత్వా।
హిరణ్యపక్షం వరుణస్య దూతం యమస్య యోనౌ శకునంభురణ్యం॥

ఓ వేనుఁడా? (నిన్ను) మనసుతోస్తుతికర్తలు కోరుచున్నవారై యంతరిక్షమందు బాగుగానెగురువానినిగాను, బంగారురెక్కలుగలవానింగాను, వరుణదేవునిదూతగాను, మెఱుపునకుంభోనైన యంతరిక్షమందుఁ బక్షిరూపమున నెగురువానింగాను, (వర్షదానమువల్ల) ప్రపంచమునంతటినింబోషించువానింగాను, నిన్నుఁజూచుచున్నారు (వేనుఁడని యొకగంధర్వుఁడు-సుందరుఁడు.)

బృహస్పతి లేక నకులుఁడుఋషి-బృహతీఛంద-వేనదేవత.

౪౧. బ్రహ్మజజ్ఞానం ప్రథమం పురస్తాద్వి సీమత స్సురుచో వేన ఆవఃl
సబుధ్న్యా ఉపమా అస్య విష్ఠాః సతశ్చయోనిమసతశ్చ నివఃll

ఆవేనుఁడు పూర్వకాలమందుఁబుట్టిన బ్రహ్మజాతిరూపమయిన శరీరము (అయి యున్నాఁడు.) కనుకనే-అందఱికిఁగనంబడుచున్న కాంతికిరక్షకుఁడు. ఆతఁడు అంతే రిక్షమందలి కాన్తులను విస్తరింపఁజేసెను. ఇపుడున్న ముందుదాఁబోవునట్టి నివాస స్థానమును లేకఉత్పత్తి కారణమునుగలిగించెను.

సుహోత్రబుషి-బృహతీచ్ఛంద-ఇంద్రదేవత

౧౨౨. అపూర్వ్యా పురుతమాన్ యస్మై మహే వీరాయ తవసే తురాయ।
విరప్శినే వజ్రిణే శన్తమాని వచాగ్ం స్యస్మై స్థవిరాయ తక్షుః॥

పూర్వులురచింపని యనేకసుఖకరములైన స్తుతివాక్కులను గొప్పవాఁడును, వీరుఁడును, బలవంతుఁడును,త్వరగలవాఁడు,విశేషముగస్తుతింపఁదగినవాఁడు, వజ్రిము ధరించినవాఁడు,చాలకాలమునాటివాఁడునగు నింద్రునికొఱకు (స్తుతికర్తలు) రచించిరి.

ఇట్లు తృతీయాధ్యాయ నవమఖండముపూర్ణము.

———:o:———

3 అధ్యాయము.

౧౦ ఖండము.

ద్యుతానబుషి.-బృహతీచ్ఛంద-ఇంద్రదేవత.

౧౨౩. అవద్రప్సో అగ్ంశుమతీమతిష్ఠ దీయూనః కృష్ణోదశభిస్సహస్రైః।
ఆవత్తమింద్రశ్చాయ ధమత్తమప స్నేహితిం నృమణా అపద్రాః॥

శీఘ్రముగానడచుచుఁ బదివేల యసురులతోఁగూడినవాఁడై కృష్ణుఁడు ననుచుఁడు అంశుమతియనెడునదిని (ఆవరించి) యుండెను. తన(పజ్ఞచేత (శచీ=ఈ లేక(ప్రజ్ఞ) (ఉదకమధ్యమున)ఊపిరిదీసికొనుచున్న లేకభయంకరముగా ధ్వనించుచున్న ఆకృష్ణాసురుని యింద్రుఁడు మగుత్రులతోఁగూడి సమీపించెను. తర్వాత నరులందఱు బేర్మిగల్గిన యింద్రుఁడు ఆతనిని యతనిసహాచారులను జంపెను.

ద్యుతానబుషి-బృహతీఛంద-ఇంద్రదేవత.

౩౭౮ ౩౭౮ ౩౭౮ ౩ ౩౭౮ ౩ ౩౭౮ ౩

యొక్క మహాకార్యమును (అనఁగాఁబ్రాహ్మణులకు ముసలితనముగలిగించుట)(ఓ బృహదుక్థఋషీ!) చూడుమా! ఎవఁడు ఈనాఁడుచనిపోయెనో వాఁడు రేపటిదినము బ్రతుకుచున్నాఁడు. (అనఁగాఁబునర్జన్మ నొందుచున్నాఁడని, ఆత్మనిత్యమని తా॥)

దధ్యఙ్ఞాథర్వణఋషి-బృహతీఛంద-ఇంద్రదేవత

౩౨. త్వగ్ం హత్యాయ వజ్రిన్ భరాయసాసో ఽహయే హంతవే జాయమానో ఽహన్ శత్రుభ్యో అభవచ్ఛత్రురింద్ర। గూళ్హో ద్యావాపృథివీ అన్వవిన్దో విభుమదోభ్యో భువనేభ్యో రణంధాः॥

ఓ యింద్రా! నీవుపుట్టఁగానే (అదివరకెవరునుదమకు) శత్రువులులేనియేర్పరకు (కృష్ణ-వృత్ర-నముచి-శంబర-మొద॥) శత్రువవయితివి. (వీరందఱు కర్మవిఘ్నకారులు. వారినిజంపె నింద్రుఁడు) ఓ యింద్రుఁడా! మూఁతవడియున్న భూమ్యంతరిక్షములను (సూర్యకూపుఁడవై ప్రకాశింపఁజేసి) పొందితివి. విరివియయిన లోకములకుఁ సుఖమునుగలిగించితివి.

వామదేవఋషి-బృహతీఛంద-ఇంద్రదేవత.

౩౩. మేడింనత్వా వజ్రిణం భృష్టిమన్తం పురుధస్మానం వృషభగ్ం స్థిరప్నుం। కరోష్యర్యస్తరుషీర్దవస్యు రింద్రమ్యక్షం వృత్రహణంగృణీషే!

ఓ యింద్రా! పరిచర్యనుగోరుచున్న నీవు శత్రువులను క్షీణించువారింగాఁజేసితివి కనుకమాధ్యమిక వాక్కునువలె (వర్షముకురియించుధ్వని) మేఘమును జీల్చునట్టి, ద్యులోకమందున్నట్టి, బహూదకములధరించునట్టి, పలువురశత్రువులజంపునట్టి, వర్షముకురియించునట్టి, స్థిరరూపముగలట్టి, వజ్రముగలట్టి, భృష్టియను నాయుధముగలట్టి, నిన్నుస్తుతించుచున్నాను.

వశిష్ఠబుషి-విరాట్ఛంద-ఇంద్రదేవత.

3 ౮. ప్రవో మహే మహేవృధే భరధ్వం ప్రచేతసే ప్రసుమతిం కృణుధ్వం। విశః
పూర్వీః ప్రచర చర్షణీధ్రీః॥

ఓ మానవులారా! మీరుగొప్పవృద్ధిని గలిగించు మహోత్సాహుడైన యీ
ద్రునికొఱకు (సోమమును) సిద్ధముచేయుఁడు. అధికజ్ఞానముగల యింద్రునకు స్తుతిని
జేయుఁడు ఓ యింద్రుఁడా! ప్రజలకుసమృద్ధినిగలిగించు నీవు (హవిస్సులను) పూరిం
చు ప్రజలవద్దకుఁ జేయుము.

విశ్వామిత్రబుషి-త్రిష్టుప్ఛంద-ఇంద్రదేవత.

3 ౯. శునగ్ం హువేమ మఘువాన మింద్ర మస్మిన్ భరే నృతమం వాజ
సాతౌ। శృణ్వన్త ముగ్ర మూతయే సమత్సు ఘ్నన్తం వృత్రాణి
సంజితం ధనాని॥

ఓ యింద్రా! అన్నలాభముకలయుద్ధమందు ఉప్పొ గినట్టి, ధనవంతుఁడగునట్టి
నరులలోశ్రేష్ఠుఁడైన యింద్రుని నిన్ను మేము (కుశికులు) పిలుచుచున్నాము. (పిలు
పులను) వినుచున్నట్టి, మహాబలుఁడగునట్టి, యుద్ధములందుఁ శాత్రవులంజంపుచున్న
ట్టి, చక్కగాజయించుసట్టి, నిన్నురక్షణముకొఱకు మేముపిలుచుచున్నాము.

వశిష్ఠబుషి-త్రిష్టుప్ఛంద-ఇంద్రదేవత.

33౦. ఉపబ్రహ్మాణ్యోరత శ్రవస్యేంద్రగ్ం సమర్యే మహయా వశిష్ఠ। ఆయో
విశ్వాసి శ్రవసా తతానో పశ్రోతా మ ఈవతో వచాగ్ంసి॥

అన్నమునుగోరి యింద్రునికొఱకు స్తుతులను హవిస్సులను (ఋషులు) ప్రేరించుచున్నారు. ఓ వశిష్ఠుఁడా! నీవుకూడ యజ్ఞమందు నింద్రుని బూజించుము. ఏ యింద్రుఁడు లోకములను అన్నముతోవిస్తరించెనో, అయింద్రుఁడు నేవకుఁడనగు నాస్తుతి వాక్కులను వినుఁగాక.

గౌరవీతిఋషి-త్రిష్టుప్ఛంద-ఇంద్రదేవత

౩ ౧ ౩ ౧ ౩ ౧ ౩ ౧
౩౩౧. చక్రం యదస్యాపస్వ సిషక్తముతో తదస్మై మధ్విచ్ఛద్యాత్।
౩ ౧ ౩ ౩ ౩ ౩ ౧ ౩ ౧
పృథివ్యా మతిషితం యదూధః పయోగోష్వ దధా ఓషధీషు॥

ఈ యింద్రునియొక్క చక్రము (=ఆయుధము) అంతరిక్షమునందు నంతటవ్యాపించెను. (మేఘముచీల్చుటకని తా॥) మఱియు నీ యింద్రునికొఱకు నుదకమును గూడవశపఱచును (ఆయుధముకర్త). భూమియందు విడువంబడిన యే యుదకము కలదో, ఆయుదకమును గోవ్రలందును ఓషధులందును (=చెట్లుచేమ లోషధులనంబడును) నిల్పుచున్నాఁడు. (ఆనీరుత్రాగి గోవ్రులుపాలను, ఓషధులుపంటను బ్రజలకిచ్చునని తా॥)

తృతీయాధ్యాయ దశమఖండము పూర్ణమయ్యె

3 అధ్యాయము.

౧౧ ఖండము.

(తార్క్యపుత్ర) అరిష్టనేమిఋషి-త్రిష్టుప్ఛంద-ఇంద్రదేవత.

౩ ౩ ౩ ౩ ౧ ౩ ౩ ౧ ౩ ౧ ౩ ౧
౩౩౨. త్యమూషు వాజినం దేవజూతగ్ం సహోవానం తరుతారగ్ం రథానాం
౧ ౩ ౩ ౧ ౩ ౩ ౩ ౩ ౩ ౧ ౧
అరిష్టనేమిం పృతనాజ మాశుగ్ం స్వస్తయేతార్క్య మిహాహువేమ॥

ఆతృక్షపుత్రుండయిన సుపర్ణుని (=గరుత్మంతుని) ఈకర్మయందు ఆహ్వానించుచున్నాము. (ఆతఁడెట్టివాఁడంటే) అన్నముకలవాఁడు - దేవతలచేత (సోమముఁదెచ్చుటకు) ఁబంపఁబడినవాఁడు, బలవంతుఁడు, రథములనుదాటువాఁడు, ఆయుధములకులొంగనివాఁడు, (నేమి=ఆయుధవిశేషము) సేనలంజయించువాఁడు, (నగుసుపర్ణుని సుఖముకొఱకుఁ బిలుచుచున్నాము)

భరద్వాజఋషి-త్రిష్టుప్ఛంద-ఇంద్రదేవత.

3 ౩3 ౧ ౩ 3౩3 ౩ 3 ౧ ౩ 3౩3 ౩3
333. త్రాతారమింద్ర మవితారమింద్రగ్ం హువే హువే సుహవగ్ం శూరమ్

౧ ౩ 3 3౩ 3౧ ౩ 3 ౧ ౩ర 3౧ 3౩3౧ ౩
ఇంద్రం హువేను శక్రం పురుహూత మింద్ర మిదగ్ం హువిర్నఃశువా
3౧ ౧ ౩
వేతీంద్రః॥

శత్రువులనుండి రక్షించువాఁడు, కోర్కెలుతీర్చిరక్షించువాఁడు, ప్రతిపిలుపులోను సుఖముగాఁబిలువఁదగినవాఁడు, శౌర్యవంతుఁడు, సర్వకార్యసమర్థుఁడు, పలువురచేతఁ బిలువఁబడువాఁడు నగు నింద్రుని బిలుచుచున్నాము. ధనవంతుఁడయినయింద్రుఁడు ఈ యెదుటనున్న సోమాదిహవిస్సును భక్షించుఁగాక.

వసుకర్ణ లేక విమదఋషి-త్రిష్టుప్ఛంద-ఇంద్రదేవత.

౧ ౩ 3 ౩ 3 ౧ ౩ 3 ౧ ౩ 3౩ ౧ ౩
333. యజామహా ఇంద్రం వజ్రదక్షిణగ్ం హరికేశగ్ం రథ్యా3విప్రతాసాం।

౧ ౩ర 3 ౧ ౩ ౧ ౩ 3 ౧ ౩ర3 ౧ ౩ 3 ౧ ౩ర
ప్రక్ష్మ్రక్షో భిర్ధృషత దూధర్షా భువద్విసేనాభిభర్తయ మూనో విరాధసా।

వజ్రాయుధము కుడిచేతధరించినవాఁడు, పలువిధకర్మలనొనరించు గుఱ్ఱములనురథమునకుఁ బూన్చినవాఁడు, నగునింద్రుని మేముపిలుచుచున్నాము. ఆయింద్రుఁడు (సోమపానముచేసి) గడ్డమును మీసమును దువ్వుచున్నవాఁడై మీఁదికిలేచెను. తనసేనలతో (శత్రువుల) భయపెట్టుచున్నమును స్తుతికర్తలకిచ్చుచున్నాఁడు.

వామదేవఋషి-త్రిష్టుప్ఛంద-ఇంద్రదేవత.

౩౩౫. సత్రాహాణం దాధృషిం తుమ్ర మింద్రం మహోమపారం వృషభగ్ం
సువజ్ఞం। హన్తా యో వృత్రగ్ం సనితోత వాజం దాతామ ఘూని
మఘునా సురాధాఃఁ॥

అనేకశత్రువులఁజంపినవాఁడు, అందఱినిభయపెట్టువాఁడు, శత్రువులవెంటఁ దగుమువాఁడు, గొప్పవాఁడు, అపరిమితుఁడు, కోర్కెలవర్షించువాఁడు. మంచివజ్రాయుధముకలవాఁడు, నగు నింద్రుని మేముస్తుతించుచున్నాము ఏయింద్రుఁడు వృత్రునిఁజంపెనో, మఱియునన్నమునిచ్చునో, మంచిధనవంతుఁడో, ధనములనిచ్చునో, (అతనినిస్తుతింతుము.)

వామదేవఋషి-త్రిష్టుప్ఛంద-ఇంద్రదేవత.

౩౩౬. యోనో మనుష్య న్నభిదాతి మర్త ఉగణావా మన్యమానస్తురోవా। ద్యుధీ
యుధాఃశవసా వా తమింద్రాభీష్యామ వృషమణస్త్వోతాఃఁ।

ఇంద్రా! యేమనుష్యుఁడు మమ్మునఁజంపఁదలఁచి మీఁదికిరచ్చునో, యెవఁడు తన్నుదానే గొప్పవాఁడనని తలఁచినవాఁడైయుద్ధమునకెదిరించిన మాసేనలమీఁద నశింపఁజేయు నాయుధముతోను బలముతోను బడునో, అట్టివానిని నీచేరక్షితుల మైనమేము సంహరింతుము.

వామదేవఋషి-త్రిష్టుప్ఛంద-ఇంద్రదేవత.

౩౩౭. యంవృత్రేషు క్షితయ స్పర్ధమానా యుంయుక్తేషు తురయన్తో హవన్తే।
యగ్ం శూరసాతౌ యమపామురజ్మన్యం విప్రాసోవాజయన్తే స ఇంద్రఃఁ॥

యుద్ధములందుఁబోరాడు మనుష్యులు ఏ యింద్రుని బిలుచుకొందురో, సన్నద్ధులై యుద్ధములందొకరినొకరు హింసించుకొనుచు యుద్ధజయార్థము జనులు ఏ యింద్రునిబిలుతురో, ఉదకముల లాభమునిమిత్తము వర్షముంగోరి యెవనిని బ్రార్థింతురో, మేధావులయిన యజమానులేయింద్రుని (హావిస్సులతో) బలవంతునిగాఁ జేయుచున్నారో, ఆయింద్రుఁడు (అనిపూర్వాన్వయము)

విశ్వామిత్రఋషి-త్రిష్టుప్ఛంద-ఇంద్రదేవత.

౧ ౩ ౩ ౩ ౩ ౩ ౩ ౩
ఇంద్రాపర్వతా బృహతా రథేన వామీరిష ఆవహతగ్ం సువీరాఁ॥
౩ ౩ ౧ ౩ ౧ ౩ ౩ ౧ ౩ ౩ ౧ ౩ ౩
వీతగ్ం హవ్యాన్యధ్వరేషు దేవా వర్ధేథాం గీర్భిరిడయామ దన్తా॥

ఓ యింద్రపర్వతులారా! (పర్వతుఁడొకదేవత) గొప్పరథముతోవచ్చి మంచి కొమాళ్లతోఁగూడిన యన్నములకు మాకొఱకుఁగొనిరండు. ఓ దేవులారా! మా యజ్ఞములందు హోమముచేయఁదగిన హావిస్సులను భక్షించుడు. మేమిచ్చు నాహారములతోను మేముచేసినస్తుతి వాక్కులతోను ఉప్పొంగివృద్ధినొందుఁడు.

రేణుఋషి-త్రిష్టుప్ఛంద-ఇంద్రదేవత.

౧ ౩ ౩ ౩ ౧ ౩ ౩ ౩ ౩ ౧ ౩
ఇంద్రాయ గిరో అనిశితసగ్గా అపఘ్నన్తీరయ త్నగరస్యబుధ్నాత్।
౧ ౩ ౩ ౩ ౧ ౩ ౩ ౩ ౩ ౩
యో అక్షేణేవ చక్రీ యాశచీభి ర్విష్వక్త స్తమ్భ పృథివీముతద్యాం॥

ఇంద్రునికొఱకు నధికముగానొనర్పంబడిన స్తుతివాక్కులతో, నంతరిక్షప్రదేశమునుండి ఉదకములను ఇంద్రుఁడు ప్రేరించును. ఏ యింద్రుఁడు కర్మలతో భూమిని మఱియు ద్యులోకమును, ఇరుసుతోరథచక్రములు రెండు నిలుపంబడినట్లు నిలిపెనో (ఆ యింద్రుఁడనిపూర్వాన్వయము.)

వామదేవబుషి-త్రిష్టుప్ఛంద-ఇంద్రదేవత.

౩౬౦. ఆత్వా సఖాయ స్సఖ్యా నవవృత్ర్యు స్తిరః పూర్వీ చిదర్ణవాం జగమ్యాఃపితుర్నపాతమా దధీత వేధా అస్మిన్ క్షయే ప్రతరాం దీద్యానఃll

ఓ యింద్రా! స్నేహితులు (స్తుతికర్తలని తా॥) స్నేహము తో స్తుతులవల్ల నిన్నభిముఖునిం జేసికొనుచున్నారు. ఏమంటే-నీవువెనుకఁబెట్టి యస్త్రరిక్షమునకుం బోయితివికనుక. ఈయజ్ఞగృహమందుఁ బ్రకాశించునిందుఁడు యాగకార్యము నడిపించుచు తండ్రి (నైననాకు) పుత్రునిచ్చుంగాక.

గోతమబుషి-త్రిష్టుప్ఛంద-ఇంద్రదేవత.

౩౬౧. కో అద్వ్యయుంక్తే ధురిగా ఋతస్య శిమీవతో భామినో దుర్హ్రుణాయూన్। ఆసన్నేషామపున్ వాహోఽమయోభూన్య ఏషాం భృత్యామృణధత్సజీవాత్॥

ఈకర్మమందు వీర్యవంతములును, తేజోవంతములును, శత్రువులకులొంగనివియును, ఉపకములనుమోయునవియును, సుఖమును గలిగించునవియును, యాగమునకుఁ బోవునిందుని వడిగలగుఱ్ఱాల నెవఁడురథముయొక్క కాడియందు స్తోత్రముతోఁ బూన్పఁగలఁడు? ఏయజమానుఁడు ఇట్టి యింద్రాశ్వములయొక్క మోతను స్తుతించునో, ఆయజమానుఁడు జీవనవంతుఁడగును. (ఇచ్చటగుఱ్ఱాలనుచోట స్తుతివాక్కులర్థముచెప్పి వర్షమూకురిపించుట మొదలగుకార్యములు వాటికే విశేషణములుగాఁ జేసికూడ రెండవయర్థముప్రాసిరి)

ఇట్లు తృతీయాధ్యాయమున నేకాదశఖండము పూర్ణము.

———:o:———

3 అధ్యాయము.

౧౨ ఖండము.

మధుచ్ఛందబుషి-అనుష్టుప్ఛంద-ఇంద్రదేవత.

౩౨ ౧ ౩౧ ౨౮ ౩ ౩౧ ౨ ౩౧ ౨ ౩
౩౮. గాయన్తిత్వా గాయత్రిణోఽర్చన్త్యర్కమర్కిణః। బ్రహ్మణస్త్వా శతక్రత
౨౩ ౧ ౨
ఉద్వంశమివ యేమిరే।

బహుకర్మలుగల యిందాని! నిన్ను ఉద్గాతలు (=సామవేద మంత్రపాఠకులు) గానముచేయుచున్నారు. ఋగ్వేదమంత్రపాఠకులు బూజించుచున్నారు బ్రహ్మమొదలయిన ఋత్విజులు వెనుకనుబొడవుగా నిల్పినట్లు నిన్ను బొడవు చేయుచున్నారు. (పొగుడుచున్నారని తా॥)

మధుచ్ఛందబుషి-అనుష్టుప్ఛంద-ఇంద్రదేవత.

౨ ౩ ౧౨ ౩ ౧ ౩౩ ౧౨ ౩౧ ౨ ౩౧
౪౮. ఇంద్రం విశ్వా అవీవృధన్ త్సముద్రవ్యచ సంగిరః। రథీతమగ్ం రథీ
౨ ౧ ౩౩ ౧౨ ౩౧
నాం వాజానాగ్ం సత్పతింపతిం॥

మాస్తుతివాక్కులన్నియు సముద్రమంతవిశాలమయినట్టి, మహారథికుడయినట్టి, యన్నములకుస్వామియగునట్టి, సన్మార్గసంచారులనుబాలించునట్టి, యింద్రుని ఉప్పొంగించినవి

గోతమబుషి-అనుష్టుప్ఛంద-ఇంద్రదేవత.

౩౧ ౨ ౧ ౩౩ ౨ ౩ ౧౨ ౩ ౧౨ ౩౧ ౨ ౩
౩౮. ఇమమింద్ర సుతం పిబ జ్యేష్ఠ మమర్త్యం మదం। శుక్రస్యత్వాభ్యక్షర
౧ ౨ ౩౩ ౧ ౨
న్ ధారా ఋతస్య సదసే॥

ప్రశస్తమును, మదకరమును, మరణము లేకుండఁ జేయునది, (-కల్లు-నల్ల మందు మొదలగుమత్తుపదార్థములు అధికమైతే మనుష్యునిచంపుననియు సోమమెంతయెక్కువ్రాగినను జంపునదికావనియుఁ (దాత్పర్యము) అగు నీయభిషవించిన యీ సోమమును ఇంద్రా! ప్రాగుము. యజ్ఞగృహమందున్నదై దీపించుచున్న సోమము యొక్కధారలు నీకభిముఖములై చరించుచున్నవి. (తమంతఁదామే నీవైపువచ్చుచున్నవని తా॥)

అత్రిఋషి-అనుష్టుప్ఛంద-ఇంద్రదేవత.

౧ ౩ ౩ ౩ ౩ ౧ ౩ ౩ ౩ ౧ ౩
3రశ్మి. యదింద్ర చిత్రమ ఇహ నాస్తిత్వాదాత మద్రివ॥ రాధస్తనోషి విదద్వసుః
౩ ౧ ౩
ఉభయాహస్త్యా భర॥

వజ్రధారీ! నానావిధకర్మలాచరించువాఁడా! లేక సంపాదింపఁదగువాఁడా! యింద్రా! యీ లోకమం దేధనమయితే నాకు లేదో ఆధనమును మాకు ధనమునుసంపాదించినవాఁడా! తెచ్చియిమ్ము.

అంగిరోగోత్ర-తిరశ్చీఋషి-అనుష్టుప్ఛంద-ఇంద్రదేవత.

౩ ౧ ౩ర ౩ ౩ఉ ౩ ౧ ౩ ౩౧ ౩ ౧ ౩ ౩ ౧ ౩
3రఙ. శ్రుధీహవం తిరశ్చ్యా ఇంద్రయస్తావ సపర్యతి॥ సువీర్యస్య గోమతో
౩ ౧ ౩ ౩ ౧ ౩
రాయస్పూర్ధి మహాగ్ం అసి॥

ఓ యింద్రా! యెవఁడు నిన్ను బూజించుచున్నాఁడో, ఆ తిరశ్చీక ఋషియొక్క (నాయొక్క) స్తోత్రమునువినుము. (విని) ఓ యిందా)! మంచి వీర్యముగల్గి గోవులతోఁగూడిన ధనముయొక్క (దానముతో) మమ్మునుబూరింపుము. నీవు (దేవతలందఱిలోనో) గొప్పవాఁడవు. (కనుక.)

గోతమఋషి-అనుష్టుప్ఛంద-ఇంద్రదేవత

౩౪౭. అసావిసోమ ఇంద్రతే శవిష్ఠ ధృష్ణవాగహి। ఆత్వా పృణక్త్వింద్రియగ్ం
రజ స్సూర్యో న రశ్మిభిః॥

ఓ యింద్రా! నీకొఱకుసోమము అభిషవింప (కార్చ) బడినది. అధికబలవంతుఁడా! శత్రువులఁబీడించువాఁడా! (యజ్ఞగృహమునకు) రమ్ము. (సోమపానమువల్ల) గలిగినసామర్థ్యము, కిరణములతోసూర్యుఁడంత రిక్తమునుబూరించునట్లు, నిన్నుబూరించుఁగాక.

కణ్వగోత్రుఁడగు నిపాతిథిఋషి-అనుష్టుప్ఛంద-ఇంద్రదేవత.

౩౪౮. ఏంద్ర యాహి హరిభుప కణ్వస్య సుష్టుతిం। దివో అముష్య శాసతో
దివం యయ దివావసో॥

ఓ యింద్రా! కణ్వఋషియొక్క యోగ్యమయినస్తవమును గూర్చి గుఱ్ఱములతోసమీపమునకురమ్ము. ఈ యింద్రుఁడు ద్యులోకమును శాసించుచుండఁగా నచటమేమునుఖముగా నుందుము. మెఱయుచున్నహవిస్సులుకల యిందూ! స్వర్గమునకుంబొమ్ము.

తిరశ్చీఋషి-అనుష్టుప్ఛంద-ఇంద్రదేవత

౩౪౯. ఆత్వాగిరో రథీ రివాస్థగ సుతేషు గిర్వణః। అభిత్వా సమనూషత
గావో వత్సం న ధేనవః॥

స్తుతులకువశమగునో యిందూ! సోమములభిషవింపంబడి యుండగా మాస్తోత్రవాక్కులు రథమునిఁదఁగూర్చున్నయోధుఁడుతాఁబోఁదలఁచినచోటికిశీఘ్రము

పోవునట్లు నిన్ను చేరుచున్నవి. మతీయునో యిందా)! మావాక్కులు నిన్ను గూర్చి గోవులుదూడనుంగూర్చి ధ్వనించునట్లు ధ్వనించుచున్నవి.

విశ్వామిత్రబుషి-అనుష్టుప్ఛంద-ఇంద్రదేవత.

౩౫౦. ఏతోన్వింద్రం స్తవామ శుద్ధగ్ం శుద్ధేనసామ్నా! శుద్ధైరుక్థైర్వా
వృధాన్వగ్ం సగ్ం శుద్ధైరాశీర్వాన్నమత్తు॥

(బుషులు ఒకరితోనొకరు పలుకుచున్నారు.) శీఘ్రముగాఁ దప్పకరండు. (వచ్చి) శుద్ధినిగలిగించు సామమంత్రముతో శుద్ధికారకములైన శస్త్ర) మంత్రముల తోను, ఇందు)ని బాపరహితునిజేసి స్తుతింతము. (అట్లుచేసినందున) వృద్ధినొందిన ఆ యీ యిందు)ని శుద్ధినిగలిగించు స్తోత్రములతోఁ గూడినట్టి, పాలుమొదలగు వస్తువులంగలిసినట్టి, సోమము మదింపఁజేయుగాక. (అనుచవధచే బ)హ్మహత్య యిందు) నకురాగా నీసామముతో ని.దు)ని శుద్ధునింజేసిరట బుషులు.)

శంయు-బార్హస్పత్యబుషి-అనుష్టుప్ఛంద-ఇంద్రదేవత.

౩౫౧. యోరయింవో రయింతమో యోద్యుమ్నవత్తమగ! సోమగ
సుత స్య ఇంద్రతే z స్తి స్వధాపతే మదః

ద్వాదశఖండము సమాప్తము.

తృతీయాధ్యాయము సంపూర్ణము.

—:o:—

౪ అధ్యాయము.

౧ ఖండము.

భరద్వాజఋషి-అనుష్టుప్ఛంద-ఇంద్రదేవత.

౩౫౨. ప్రత్యైన్ద్ర పిప్పలాదే విశ్వాని విదుషే భర। అరడ్డమాయ జగ్మయేZ
పశ్చాదధ్వనే నరః॥

(ఓ యధ్వర్యుఁడా! =యజుర్వేదమంత్రపాఠకుఁడు) కర్మనాయకుఁడవయిన నీవు పానముచేయం దలఁచినవాఁడు, సమస్తమునెఱింగినవాఁడు, యాగములకుంబోవువాఁడు, వెనుకనడువనివాఁడు, నగు నీయింద్రుని కొఱకు సోమమునుసమర్పింపుము.

వామదేవ లేక శాకపూతఋషి-అనుష్టుప్ఛంద-ఇంద్రదేవత.

౩౫౩. ఆనో వయో వయః శయం మహాన్తం గహ్వరేష్ఠాం మహాన్తం
పూర్వినేష్ఠాం। ఉగ్రంవచో అపావధీః॥

మిత్రమా! యింద్రా। యిట్టినీవుగొప్పదియు, పర్వతగుహాదులలో నుండునదియునగు సోమమనెడిన్నమును భక్షింపుము. (భక్షించి) పూర్వము సంసారమందు వర్తించుచున్న భయంకరమైన (అనఁగా నాకలిదప్పులతో బాధపడినపుడుగల్గిన) నామాటనుబోఁగొట్టుము (అనఁగా దేవత్వమునిమ్మనితా॥)

ప్రియమేధఋషి-అనుష్టుప్ఛంద-ఇంద్రదేవత.

౩౫౪. ఆత్వారథం యథోతయే సుమ్నాయ వర్తయామసి। తువికూర్మిమృతీషహమింద్రగ్ం శవిష్ఠ సత్పతిం॥

ఓ యిందా?! మారక్షణకొఱకు, సుఖముకొఱకు, రథమునుద్రిప్పునట్లు నిన్ను (నాకభిముఖముగా) ద్రిప్పుచున్నాను. బలవంతుఁడవైన యిందా?! బహు కర్మలాచరించునట్టి, హింసకులనుఁ దిరస్కరించునట్టి, సత్పురుషులఁ బాలించునట్టి, (నిన్నుద్రిప్పుచున్నాను)

ప్రగాథఋషి-అనుష్టుప్ఛంద-ఇంద్రదేవత.

౩౫౫. సపూర్వ్యమహ్నామ్ వేన క్రతుభిరానజే యస్యద్వారా మనుర్ పితా దేవేషు ధియ ఆనజే॥

ఆయిందు?ఁడు ముఖ్యుఁడును, బూజ్యులైన యజమానుల యాగకర్మలచేత హవిస్సులం గోరినవాఁడును, అయివచ్చుచున్నాఁడు. ఏ యింద్రుని యుపాయములు, పనులును, ఈదేవతలమధ్యను బాలకుఁడైనమనువు ఇచ్చినవాఁడయ్యెనో (ఆయిం ద్రుఁడు.)

శ్వావాస్యఋషి-అనుష్టుప్ఛంద-ఇంద్రదేవత.

౩౫౬. యదీవహన్త్యాశవో భ్రాజమానా రథేష్వా। పిబన్తో వదిరం మధు తత్ర శ్రవాగ్ంసి కృణ్వతే॥

ఇందా?! యేయజ్ఞమునకురథములందు ద్రుకాశించుచున్న మరుత్తులు శీఘ్ర గమనముగలవారై నిన్నుదెచ్చుచున్నారో, ఆయజ్ఞమందు మదముఁగలిగించునట్టి,

రుచించునట్టి, సోమమునుద్రావుచు (వర్షముద్వారా) అన్నములను (ప్రజలకు) ఁగలిగించుచున్నారు.

శంయుఋషి-అనుష్టుప్ఛంద-ఇంద్రదేవత.

౩౫౭. త్యమువో అప్రహణం గృణీషే శవ సస్పతిం। ఇంద్రం విశ్వాసాహం
నరగ్ం శచిష్ఠం విశ్వవేదసం॥

(ఓ ఋత్విగ్యజమానులారా!) భక్తులనుగ్రహించువాఁడు, బలమునకధిపతి, సర్వశత్రులను సహించువాఁడు, నాయకుఁడు, యాగాదికర్మలందుండు వాఁడు, సర్వవిధధనములుగలవాఁడు, నగునాయింద్రుని స్తుతించుచున్నాను.

వామదేవఋషి-అనుష్టుప్ఛంద-ఇంద్రదేవత.

౩౫౮. దధిక్రాణ్ణో అకారిషం జిష్ణోరశ్వస్యవాజినః। సురభినో ముఖాకరత్ప్వన
ఆయూగ్ం షితారిషత్॥

(అశ్వరూపుఁడైన యగ్ని=దధిక్రావ) జయశీలుఁడు, అశ్వరూపుఁడు, వేగముగలవాఁడు, నగుదధిక్రావదేవునియొక్క స్తుతినిజేయుచున్నాను. ఆదేవుఁడుమాయొక్క ముఖములను (అనఁగానింద్రియములను) సువాసన కలవానింగాఁ జేయుఁగాక. మా యావులను వృద్ధినొందించుఁగాక.

మధుశ్ఛందఋషి-అనుష్టుప్ఛంద-ఇంద్రదేవత.

౩౫౯. పురాంభిన్దుర్యువా కవిరమితౌజా అజాయత। ఇంద్రో విశ్వస్య
కర్మణో ధర్తా వజ్రీపురుష్టుతః॥

ఈ యింద్రుఁడు (శ తు) పురములభేదించువాఁడు, (ఎల్లపుడు) యూవనవం తుఁడు, మేధాని, విశేషబలముకలవాఁడు, సమస్తకర్మలను ధరించువాఁడు, వజ్రము నుబట్టుకొన్నవాఁడు, పలువుర చే స్తుతింపఁబడినవాఁడు నయ్యెను.

ఇట్లు చతుర్థాధ్యాయ ప్రథమఖండముపూర్ణము.

———:o:———

శ అధ్యాయము.

౨ ఖండము.

ప్రియమేధబుషి-అనుష్టుప్ఛంద-ఇంద్రదేవత.

౧౨ ౩ ౩ ౧౨ ౩౧౨౩ ౧౨ ౩౧ ౩౧౨౩
౩౬౦. ప్రప్ర వస్త్రిష్టుభ మిషం వన్దధ్వీరాయేంద వే। ధియావో మేధసాతయే
౨౩౧ ౨
పురన్ధ్యా వివాసతి॥

ఓ అధ్వర్యు మొదలగు ఋత్విజులారా! మూఁడుస్తుతులతోఁగూడిన వావిస్సు ను వీరులనుస్తుతించునట్టి యింద్రునికొఱకు సంపాదింపుఁడు. ఆయింద్రుఁడు మిమ్ము యాగము నాచరించినందుకు గొప్పప్రజ్ఞఫలముసంపాదింపఁ జేయును.

వామదేవబుషి-అనుష్టుప్ఛంద-ఇంద్రదేవత.

౩౧౨ ౩౨ ౩ ౨ ౩ ౨ ౩౨౩౧౨ ౨ ౩ ౨ ౩౧౨౩ ౨
౩౬౧. కశ్యపస్య స్వర్విదో యావాహుః సయుజావితి। యుయోర్విశ్వమపివ్రతం
౩౧ ౨౨ ౩౧ ౨
యజ్ఞంధీరా నిచాయ్య॥

సర్వజ్ఞుఁడైన (=కశ్యప) యింద్రునియొక్క యే రెండుగుఱ్ఱాలు కలవో, యే గుఱ్ఱములకు సర్వయాగములకుఁ గలిసియేపోవుట వ్రతమయియున్నదని స్వర్గస్థులైన

బుద్ధిమంతులు నిశ్చయించిచెప్పుచున్నాగో, (ఆయింద్రుఁడని యింద్రస్తుతి.)

ప్రియమేధఋషి-అనుష్టుప్ఛంద-ఇంద్రదేవత.

౩౬౩ ౧౨ ౩౧౨ ౩ ౧౨ ౧౨ ౩౨౩౨ఉ
౩౬-౨. అర్చత ప్రార్చత నరఃప్రియమేధాసో అర్చత। అర్చన్తు పుత్రకా ఉత
౩ ౩౬క ౧౪
పురమిద్ధృష్ణ్వర్చత॥

కర్మలునడిపించునట్టి ఋత్విజులారా! మీరుయింద్రునిబూజింపుఁడు. బాగు గాఁబూజింపుఁడు. ప్రియమేధర్షిగోత్రమందు బుట్టినవారలారా! మీరును బూజింపుఁడు. పుత్రులారా? మీరును బూజింపుఁడు. మఱియుస్తుతికర్తల కోర్కెలను బూరించునట్టి, శత్రులభయపెట్టునట్టి, యింద్రునిబూజింపుఁడు.

వధూచ్ఛందఋషి-అనుష్టుప్ఛంద-ఇంద్రదేవత.

౩౧౪ ౩ ౩ ౧౨ ౩ ౧౨ ౩ ౧౪
౩౬-౩. ఉక్థమింద్రాయ శగ్ంస్యం వర్ధనం పురునిఃషిధే। శక్రో యథా
౩౧౨ ౩౧౨ ౩ ౧౨ ౩౧౨ ౧౨
సుతేషు ణో రారణత్సఖ్యేషుచ॥

పలువుర (శత్రుల) వారించునట్టి యింద్రునికొఱకు వృద్ధికిసాధనమైన స్తోత్ర ముపఠింపఁదగియున్నది. ఇంద్రుఁడు మాపుత్రులందు సఖులందు నేవిధముగాధ్వనిం చుచుండునో అట్లు (స్తోఁపఁదగియున్నది. అనఁగా మాపుత్రులు మిత్రులు మంచి వారని యింద్రుఁడు మెచ్చుకొనునట్లు స్తుతింపవలెనని తా॥)

ప్రియమేధర్షి-అనుష్టుప్ఛంద-ఇంద్రదేవత.

౩౧౨ ౧౨ ౩౨౩౧౨ ౩ ౧౦౧౨ ౧౨ ౩౨ ౩౧
౩౬-౪. విశ్వా నరస్య వస్పతిమనా నతస్య శవసః। ఏవైశ్చ చర్షణీనామూతీ
౨ ౩౬ ౧౨
హువే రథానాం॥

సకలశత్రువులకు మీఁదఁబడినవారికి లొంగనిబలమున కధిపతియగు నింద్రు నింగూర్చి యోమరుత్తులారా! మీ ప్రజలయొక్క గమనములతోడను, మీరథము ల గమనములతోడను, రక్షణమునకుఁబిలుచుచున్నాను.

భరద్వాజఋషి-అనుష్టుప్ఛంద-ఇంద్రదేవత.

౩౬౫. సఘాఁయస్తే దివో నరో ధియామర్త్యస్య శనతిఃl ఊతీస బృహతో
దివో ద్విషో అగ్ంహసో నతరతిll

శాంతప్రవర్తనగల మనుష్యులలో మెలఁగుచున్న నీకర్మచేతను ఏ మానవుఁడు స్తుతించువాఁడగుచున్నాఁడో, వాఁడునరుఁడగును. (తక్కినవాఁడు మనుష్యుఁడే కాఁడని తా॥) వాఁడుగొప్పగా దీపించునీరక్షణచేతఁబాపము నతిక్రమించునట్లు శాత్రవులనతిక్రమించును.

అత్రిఋషి-అనుష్టుప్ఛంద-ఇంద్రదేవత.

౩౬౬. విశ్వోష్ట ఇంద్ర రాధసో విభ్వీ రాతిశ్శతక్రతోl అధానో విశ్వచర్షణే
ద్యుమ్నగ్ం సుదత్రమగ్ం హయయll

బహుకార్యములొనరించు నింద్రా! నీయొక్క విశేష ధనదానముగొప్పది. కనుక సర్వమును జూచునట్టివాఁడా! శుభమయిన దానముకలవాఁడా! యిందాఁకా! మాకుధనమునిమ్ము.

ప్రస్కణ్వఋషి-అనుష్టుప్ఛంద-ఇంద్రదేవత

౩౬౭. వయశ్చిత్తే పతత్రిణో ద్విపాచ్చతుష్పాదజుర్వనిl ఉషగ్రాహన్నాతూగ్ం
రను దివో అన్తేభ్యస్పరిll

తెల్లనికాన్తిగల యుషోదేవతా! నీరాకననుసరించి ద్విపాద చతుష్పాదజంతువులును, తెక్కలుగల పక్షులును ఆకాశాన్తములకుచు మీ ఁదను గమనించుచున్నవి.

ఆప్త్యస్తృతబుషి-అనుష్టుప్ఛంద-ఇంద్రదేవత.

౩ ం ౩ ౩ ౩ ౩ ం ౩ ౩ ౩ ౩ ౩ ౩ ౩ ౩
౩౯. అమీయేదేవా స్థన మధ్య ఆరోధనే దివఃి కద్వఃి బుతం కదమృతం
౩ ౩ ౩ ౩ ం ౩
కాప్రత్నా వ ఆహుతిఃిి

ఓ దేవతలారా! యే మీరు దీపించుసూర్యుని వెలుఁగువిషయమై యంతరిక్ష మధ్యనుందునున్నారో, ఆ మీ స్తోత్రవిషయమగు సత్యమేదేశమందుఁ గలదు? అసత్యమేస్థానమందున్నది? (ఎవరును తెలియలేరని తాత్పర్యము) (అమృతం=అనృతం-మస్థానము న-న.) పురాతనమైన మీఆహుతియెట్టిది? (ఆహుతి=దానమని యిచటియర్థము.)

వామదేవబుషి-అనుష్టుప్ఛంద-ఇంద్రదేవత.

౩ ౩ ం ౩ ౩ ం ౩ ౩ ౩ ం ౩ ౩
౩౫. బుచగ్ం సామయజామహే యాభ్యాం కర్మాణి కృణ్వతేి విదే సదసి
౩ ౩ ౩ ం ౩
రాజతో యజ్ఞం దేవేషు వక్షతఃిి

ఏ రెంటితో (బుక్సామములతో) ఁజేయుకర్మలు చేయుచున్నారో, ఆసామమును, ఆబుక్కును, మేము పూజించుచున్నాము. ఆరెండునుబుత్విజుల సభయందుఁ బ్రకాశించుచున్నవి. ఆ బుక్సామములు దేవతలకు యాగమునందఁజేయుచున్నవి.

ఇట్లు చతుర్థాధ్యాయ ద్వితీయఖండము సంపూర్ణము.

౪ అధ్యాయము.

3 ఖండము.

—:o:—

రేభబుషి-జగతీఛంద-ఇంద్రదేవత.

3౭౦. విశ్వాఃపృతనా అభిభూతరం నరస్సజూస్తతక్షురింద్రం జజనుశ్చరాజసే।
క్రత్వేవరే స్థేమన్యామురీముతోగ్రమోజిష్ఠంత రసం తరస్వినం॥

సమస్త సేనలును నాయికలయి యొకదానితో నొకటికలిసి (శత్రువులం) దిర స్కరించునింద్రుని దీక్షునిగాఁజేసినవి. స్తుతికర్తలు తాము విగాజిల్లుటకుఁగాను (సూర్యరూపుఁడయిన) యింద్రునింబుట్టించిరి. (వారియజ్ఞమున నింద్రుఁడావిర్భవిం చెనని తా॥)

సువేద-శైలూషిబుషీ-జగతీఛంద-ఇంద్రదేవత.

3౭౧. శ్రత్తేదధామి పథమాయ మన్యవేzహన్వ్యద్రస్యం నర్యం విషేరపః। ఉ భే
యత్వా రోదసీ ధావతామను భ్యసాతే శుష్మాత్ పృథివీ చిదద్రివః॥

వజ్రాయుధధారీ! యింద్రా! నీముఖ్యమగు కోపముకొఱకు శ్రద్ధవహించు చున్నాను. ఏకోపముతో నసురుని నరులహితముకొఱకుఁ జంపితివో,(ఆకోపమనిపూ ర్వాన్వయము). మేఘముచేతనావరింపఁబడిన యుదకములను (ఈలోకమునకు) రాఁ జేసితివి. ఎపుడు భూమ్యాకాశములు రెండును నిన్నుఅనుసరించినవో యపుడు విశాల మైన యంతరిక్షముగూడ నీబలమువల్లభయపడును.

వామదేవబుషి-జగతీఛంద-ఇంద్రదేవత,

౩౨౩. సమేత విశ్వా ఓజసా పతిం దివో య ఏక ఇద భూరతిథి జనానాం।
సపూర్వ్యో నూతన మాజిగీషం తంవర్తనీ రను వావృతం ఏక ఇత్॥

ఓసమస్తప్రజలారా! బలముచేత స్వర్గమునకు స్వామియైన ఇంద్రునిగూర్చి స్తుతించుడు. హోమములాచరించుడు, ఇంద్రుడొక్కడే యాగకర్తలకు నతిథివలెఁబూజనీయుఁడగుచున్నాఁడు. పూర్వకాలమునాటి యా యిందు్రఁడు తనశత్రువులనుఁజయింపఁదలఁచిన నూతనమైన స్తుతికర్తనుగూర్చి యొక్కఁడేమార్గములను నడిపించును.

సవ్యఆఙ్గిరసబుషి-జగతీఛంద-ఇంద్రదేవత.

౩౨౩. ఇమేత్వా ఇంద్రతే వయం ఘుష్టశ్యే త్వారభ్య చరామసి ప్రభూ
వస్తో! న హిత్వదన్యో గిర్వణోగిరస్సఘుత్ క్రోణీరివప్రతితద్ధర్యనో వచఃll

అధికధనముగలవాఁడా! పలువురచేతస్తుతింపఁబడువాఁడా! యే మేము నిన్ను ఆధారముగాఁజేసికొని (యాగమందు) ఁబ్రవర్తించుచున్నామో ఆ మేము నీవారము స్తుతులకువశమగువాఁడా! నీకంటే నితరుఁడు ఒక్కడును స్తుతులను బొందఁజాలఁడు. కనుకనీవు మాయొక్కస్తుతివాక్కును భూమితనభూతములను గోరుసట్లు కోరుము!

విశ్వామిత్రబుషి-జగతీఛంద-ఇంద్రదేవత.

౩౨౮. చర్షణీధృతం మఘువాన ముక్థ్యమింద్రంగిరో బృహతీరభ్యనూషత।
వావృధానం పురుహూతగం సువృక్తిభి రమర్త్యం జరమాణం దివేదివే॥

మాస్తుతిరూపమయినవాక్కులతో మనుజులనుబోషించువాఁడును, ధనవంతుఁడును, స్తుతింపఁదగినవాఁడును, బ్రతిక్షణము బలాదులతో వృద్ధినొందువాఁడును, బహుమందిచే స్తుతింపఁబడినవాఁడు, మరణధర్మము లేనివాఁడు, మంచివాక్కులతోఁ బ్రతిదినమును స్తుతింపఁబడుచున్నవాఁడును, అగు నింద్రుని అందఱును స్తుతింపుఁడు.

కృష్ణ ఆంగీరసఋషి-జగతీచ్ఛంద ఇంద్రదేవత.

౧౨౩ ౧౨ ౩౧౨ ౩౧౨ ౩౨౩౧౩ ౩౧౨
౩౨౫. అచ్ఛావ ఇంద్ర మతయః స్వర్యువాః సధ్రీచీర్విశ్వా ఉశతీ రనూషత।
౧౨ ౩ ౧౨౩ ౨౩౨౩ ౨౩ ౨౩౨ ౩౧౨
పరిష్వజన్త జనయో యథాపతిం మర్యం న శున్ధ్యుం మఘువా న
౩ ౧౨
ఋతయే॥

స్వర్గముతోఁగలసియున్నట్టి, వ్యాపించినట్టి, కోర్కెలుగల స్తుతులు ఈశ్వరుఁడైన యింద్రుని అభిముఖముగాస్తుతించుచున్నవి. భార్యలుమర్త్యుఁడగు భర్తను గౌఁగిలించునట్లు శుద్ధుఁడును ధనవంతుఁడునగు నింద్రునిరక్షణము కొఱకుఁ గౌగిలించుచున్నవి.

సవ్యఋషి-జగతీచ్ఛంద-ఇంద్రదేవత.

౧౨౩ ౩౧ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩౧౨ ౨ ౩ ౧ ౨
౩౨౬. అభి త్యం మేషం పురుహూత మృగ్మియ మింద్రం గీర్భిర్మదతా వసవో
౩ ౨ ౨ ౩ ౨ ౩ ౨ ౩౧౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ర
అణ్వవ। యస్యద్యావో న విచర్షణిం మానుషం భుజేమగ్ం హోష్మ
౩౧ ౨ర
మభి విప్రమర్చత॥

ఆ మేషరూపుఁడైనట్టి, (మేష=గొఱ్ఱె) పలువురచేతఁ బిలువంబడునట్టి, స్తుతిమంత్రములతోఁగొనంబడినట్టి, ధనములకు నివాసమయినట్టి యింద్రుని మోస్తుతికర్తలారా! స్తుతులతోనభిముఖునిగాఁ జేసికొనుఁడు. ఏ యింద్రుని కార్యములు మానవ

జాతికి హితములై సూర్యకిరణములువలెను భోగము కొఱకుఁ బ్రవర్తించుచున్నవో ఆ మేధావియగు నింద్రుని బూజింపుఁడు (ఇంద్రుఁడు పూర్వకాలమున మేధాతిథి యాగము చేయుచుండఁగా గొఱ్ఱెరూపముధరించివచ్చి యతని సోమమును ద్రావినాఁడుగనుక ఋషియాతనిని గొఱ్ఱెయనిపిలిచెనని కథ. ఈని మేష=పోరాఁగువాఁడు అని యర్థముకూడ ఁగలదని భాష్యమందీపక్షాంతరము ప్రాసినందున యుద్ధవీరుఁడని యర్థము సమంజసమగును.)

సవ్యఋషి-జగతీచ్ఛంద-ఇంద్రదేవత.

3 ౧ ౩ ౩ ౧ ౩ ౧ ౩ ౧ ౩ ౧ ౩ ౧ ౩ ౧ ౩ ౧
322. త్యగ్ం సుమేపం మహయా స్వర్విదగ్ం శతంయస్య సుభువస్సాకమీరతే।
౩ ౩ ౧ ౩ ౩ ౩ ౩ ౧ ౩ ౧ ౩ ౧ ౩ ౧ ౩
అత్యం న వాజగ్ం హవనస్యదగ్ం రథమేంద్రం వవృత్యామవసే
౩ ౧ ౩
సువృక్తిభిః।

శత్రువులతోఁబోరాడుచున్న సూర్యునివెఱఁగించిన ఆయింద్రుని యోయధ్వర్యుఁడా! బాగుగాఁబూజింపుము. నూఱుపర్యాయములు ఆహ్వానమునుగూర్చి వేగముగావచ్చి వెళ్లుచున్న యింద్రరథమును స్వారిచేయుగుఱ్ఱమునువలె గౌరవింపుము. (మన్ననతోవాడుకొనుమని తా॥)

భరద్వాజఋషి-జగతీచ్ఛంద-ఇంద్రదేవత.

3 ౧ ౩ ౩ ౧ ౩ ౧ ౩ ౧ ౩ ౧ ౩ ౧ ౩ ౧ ౩
323. ఘృతవతీ భువనా నా మభిశ్రియోర్వీ పృథ్వీ మధుదుఘే సుపేశసా॥
౧ ౩ ౩ ౧ ౩ ౧ ౩ ౧ ౩ ౧ ౩ ౧ ౩ ౧ ౩ ౧
ద్యావాపృథివీ వరుణస్య ధర్మణా విష్కభితే అజరే భూరిరేతసా॥

భూమ్యంతరిక్షములు ఉదకవంతములగుఁగాక. భూతముల కాశ్రయములగుఁగాక. విశాలములై విస్తరించునవి ఉదకమును స్రవింపఁజేయుననియు, మంచిరూపము

కలవియు, వరుణుని (=సర్వనియామకుడు) ధారణచేత వేజ్వేఆ ధరింపఁబడినవియు, నిత్యములును, అనేకకార్యములుకలవియు, నగుంగాక.

మేధాతిథిఋషి-మహాపంక్తిఛంద-ఇంద్రదేవత.

3౮ ఉభేయదింద్రరోదసీ ఆపప్రాథోషా ఇవ। మహాన్తంత్వామహీనాగ్ం
సమ్రాజం చర్షణీనాం। దేవీ జనిత్ర్య జీజన ద్భద్రా జనిత్ర్య జీజనత్॥

ఓ యింద్రా! ద్యులోక భూలోకములరెంటిని నీవేకారణముచేత (నీతేజస్సుతో) ఉషస్సుపూరించినట్లు పూరించితివో, అకారణముచేతనే గొప్పవారికింగూడ నాయకుఁడవును, మనుష్యులకుఁగూడ నీశ్వరుఁడవునయిన, నిన్నుతల్లియయిన యదితి దేవిక నెను. ఎందువల్లనీమె యిట్టిపుత్రునింగన్నదో, యందువల్లనామె స్తుతింపఁదగిన దయ్యెను. మంచితల్లియయ్యెను.

ఋషి. వ్యాఖ్యఁబడలేదు. కాని మేధాతిథిఋషియే-జగతీచ్ఛంద-ఇంద్రదేవత.

3౮౦ ప్రమన్దినే పితుమదర్చతా వచోయుఃకృష్ణగర్భా నిరహన్ర్బుజిశ్వనా
అవస్యవో వృషణం వజ్రదక్షిణం మరుత్వన్తగ్ం సఖ్యాయ హువే।
మహి॥

(ఇదిగర్భస్రావిణీ ఉపనిషత్తు) ఓ ఋత్విజులారా! స్తుత్యుడయిన యింద్రుని కొఱకు హవిస్సులనెడునన్నముతోఁ గూడినస్తుతివాక్కును బాగుగాఁనుచ్చరింపుఁడు. ఏ యింద్రుఁడు ఋజిశ్వియను రాజర్షియగు సఖునితోఁగూడినవాఁడై కృష్ణుఁడనెడు నసురునిగర్భవతులైన భార్యలనుజంపెను. (ఇచటంగూడకృష్ణ అనఁగామేఘము-దాని గర్భస్థజలము. అనియర్థమురావచ్చును) రక్షణమునుగోరిన మీరు వర్షమునుగురి

యించునట్టి, వజ్రాయుధముకుడిచేతిలోఁగలట్టి, యింద్రుని స్నేహముకొఱకుఁబీఱుచున్నారు.

చతుర్థాధ్యాయమున ద్వితీయఖండము సమాప్తము.

—♦●♦—

౪ అధ్యాయము.

౪ ఖండము.

(పదనలుదిపరకు కకుప్ఛందము. తరువాత పదియేడు ఉష్ణిహచ్ఛందములు. పదునెన్మిదవది విరాట్ఛందము.)

నారదఋషి-కకుప్ఛంద-ఇంద్రదేవత.

౩౮ ౧ ౩ ౩ ౩ ౧ ౩ ౧ ౩ ౩ ౩ ౧ ౩
౩౮. ఇంద్రసుతేషు సోమేషు క్రతుం పునీష ఉక్థ్యం। విదే వృధస్య దక్షస్య
౩ ౩
మహోగ్ం హిషః॥

ఓ యింద్రా! సోమములభిషవింపఁబడినవై యుండఁగా (వాఁటింద్రావి) యాగ కర్తను స్తుతికర్తను బవిత్రులఁజేయుచున్నావు. గొప్పదైనట్టి, వృద్ధికలిగించునట్టి, బల ముయొక్క లాభముకొఱకు నాయింద్రుఁడు గొప్పవాఁడు గదా! (బలమిచ్చుటలో తగినవాఁడని తా॥)

గోషూక్తి-అశ్వసూక్తిఋషులు-ఇంద్రదేవత.

౩౮ ౧ ౩ ౩ ౩ ౧ ౩ ౧ ౩ ౩ ౩ ౧ ౩
౩౮. తము అభిప్రగాయత పురుహూతం పురుష్టుతం। ఇంద్రం గీర్భిస్తవిషమా
౩ర
వివాసత॥

పలువుర చేఁబిలువఁబడినవాఁడు, పలువుర చేస్తుతింపఁబడినవాఁడు, నగునాయిం
ద్రుని గూర్చి బాగుగ గానముచేయుఁ (డోస్తుతికర్తలారా!) గొప్పవాఁడయిన యిం
ద్రుని వాక్కులతోఁ సేవింపుఁడు.

గోషూక్తి-అశ్వసూక్తిఋషులు-ఇంద్రదేవత.

౩౨౩. తంతే మదం గృణీమసి వృషణం పృక్షుసాసహిం। ఉలోక కృత్నుమదిర్వో హరిశ్రియం॥

ఓ వజ్రధారీ! సోమపానమువల్ల నీకుఁగలిగినమదమును ప్రశంసించుచున్నాము. (ఆమదము) లోకములనిలుపునది, హరియనుగుఱ్ఱములాధారముగాఁగలది. యుద్ధములందోర్పుగలిగించునది, వర్షముకురియించునది, అయియున్నది.

పర్వతఋషి-ఇంద్రదేవత.

౩౨౪. యత్సోమ మిందర్వి విష్ణవి యద్వాఘాత్రిత ఆప్త్యే। యద్వా మరుత్సు మందసే సమిందుభిః॥

ఓ యింద్రా! విష్ణువుసోమపానమునకురాఁగా ఇతరులయాగమందావిష్ణువు తోఁగలిసి నీవుసోమముత్రాగుచున్నావు సరే! మరుత్తులతోఁగలిసి సోమపానముచేసి మదించుచున్నావు. సరే! ఆప్తపుత్రుఁడైన త్రితర్షియాగమందు సోమముత్రాగుచున్నావు. సరే! మా యాగమందుఁగూడ శ్రేష్ఠమయిన సోమములు త్రాగి హర్షమొందుము.

విశ్వమన వైయశ్వఋషి-ఇంద్రదేవత.

౩౨౫. ఏదుమధోర్మదింతరగ్ం సించాధ్వర్యో అన్ధసః। ఏవా హి వీర స్తవతే సదావృధః॥

ఓ అధ్వర్యుడా! (ఋత్విజులలోనొకనిసంజ్ఞ) మదముగలిగించుసోమపానమునొక్క మిగుల మదముగలిగించురసమునే యింద్రునికొఱకు సమర్పించుము వీరుడును, సర్వదావృద్ధినొందువాడు, నగునింద్రుడు స్తుతింపబడుచున్నాడుగదా। (కనుకనతనికేసోమమిమ్మని తా॥)

ఋషిశ్ఛందములు పూర్వోక్తములు-ఇంద్రదేవత.

౩౫. ఏందు మింద్రాయ సించత పిబాతి సోమ్యం మధు। ప్రరాధాగ్ంసి చోదయతే మహిత్వనా॥

ఓ ఋత్విజులారా! సోమమును యింద్రునికొఱకు (క్షీరాదిపస్తువులతోఁ గూర్చి) సిద్ధపఱుపుఁడు. సమర్పింపుఁడు. మదకరమగునాసోమము నతఁడుద్రావుఁగాక. (ద్రావి) ఆయింద్రుఁడుమహిమచేత నన్నములను స్తుతికర్తలకిచ్చును.

ఋషిశ్ఛందములు పూర్వవత్-ఇంద్రదేవత.

౩౬. పిత్రో ర్విందధ్గం స్తవామ సఖాయ స్తోమ్యం నరం। కృష్టీరోజ్యా విశ్వా అభ్యస్తేవ కత్॥

ఓ మిత్రులారా! శీఘ్రముగారండు. నాయకుఁడగుచు స్తోత్రార్హుఁడైన యీ యింద్రునిస్తుతింతము. ఏ యింద్రుఁడు ఒకఁడే (అసహాయుఁడెయని తా॥) శత్రుసేనల నుదిరస్కరించును. (కనుకనాతనిస్తుతింతమని తా॥)

నృమేధఋషి-ఇంద్రదేవత.

౩౭. ఇందాయ సామగాయత విపాయ బృహతే బృహత్। బ్రహ్మకృతే విపశ్చితే పనస్యవే॥

ఓయుద్గాతలారా! మేధావియు, గొప్పవాఁడును, అన్నముఁగలిగించువాఁడు, విద్వాంసుఁడు, స్తుతినిగోరువాఁడునునగు నింద్రునికొఱకు బృహత్తనుపేరుగల సామమును బఠింపుఁడు.

గోతమఋషి-ఇంద్రదేవత.

౩౯. య ఏక ఇద్వదయతే వసు మర్తాయ దాశుషే। ఈశానో అప్రతిష్కృత
ఇంద్రో అఙ్గ॥

ఏ యింద్రుఁడు ఒక్కఁడే హవిస్సులిచ్చునట్టి మనుష్యునికొఱకు ధనమును విశేషముగానిచ్చును. ఇతరులెదిరింప శక్యముకానియింద్రుఁడు శీఘ్రము సర్వజగత్తున కీశ్వరుఁడగుచున్నాఁడు.

విశ్వమనాఋషి-ఇంద్రదేవత.

౪౦. సఖాయ ఆ శిషామహే బ్రహ్మేంద్రాయ వజ్రిణే। స్తుష ఊషు వో నృతమాయ ధృష్ణవే।

మిత్రులగుఋత్విజులారా! వజ్రహస్తుఁడగు నింద్రునికై స్తోత్రమును మనము పలుకుచున్నాము. మీయందఱికొఱకును, అందఱునరులకు నాయకుఁడును, శత్రువుల నణంచువాఁడును, అగునాయింద్రునకు నేనేస్తుతినిజేతును.

చతుర్థాధ్యాయమునఁ జతుర్థఖండము పూర్ణము.

—:o:—

ర అధ్యాయము.

౫ ఖండము.

ప్రగాథబుషి-ఉష్ణిక్ఛందము-ఇంద్రదేవత.

ఋ౯౧. గృణేతదింద్రీ తేశవ ఉపమాం దేవతాతయే। యద్ధ్రంసి వృత్రమోజసా
శచీపతే॥

ఓ యింద్రా! నీయొక్క-ఆబలమును యజమానుని సమీపమందు స్తుతించుచున్నాను. ఏమంటే-ఓ శచీపతీ! బలముతోనీవు వృత్రునింజంపితివి-కనుక.

భరద్వాజబుషి-ఉష్ణిక్ఛందము-ఇంద్రీదేవత.

ఋ౯౨. యస్యత్యచ్ఛంబరం మదే దివోదాసాయ రన్ధయన్। అయగ్ంస సోమ
ఇంద్రతే సుతః పిబ॥

ఇంద్రా యేసోమముయొక్క మదముకలిగియుండగా శమ్బరాసురుని దివోదాసునికొఅకుఁజంపినవాఁడవు. అదిప్రసిద్ధము. ఇంద్రా! ఆ యీసోమము నీకొఅకునభిషవింపఁబడినది. కనుకదానింద్రాపుము.

నృమేధబుషి-ఉష్ణిక్ఛంద-ఇంద్రదేవత.

ఋ౯౩. ఏన్ద్రీనో గధిప్రియ సతాీజిత గోహ్యా। గిర్వణ విశ్వతః పృధుః
పతి ర్దివఃగ॥

(అందఅకు) ఁబ్రియమగుపాఁడా! చాలమంది శత్రువులజయించువాఁడా!

యెవరునుబిరస్కరింప శక్యముకానివాఁడా! పర్వతమువలె నన్నిఁటికంటె గొప్పవాఁడవు, స్వర్గమునకుఁబతివి యగుసీవు ఇంద్రా! మావద్దకురమ్ము.

పర్వతఋషి-ఉష్ణిక్ఛంద-ఇంద్రదేవత.

౩౯. యఇంద్ర సోమపాతమో మదఃశవిష్ఠ చేతతి। యేనా హగ్ంసి న్యా3త్రిణం తమీమహే॥

ఓ యింద్రా! యే నీవుబాగుగాసోమపానము చేయువాఁడవు, బలవంతుఁడవు నగుదువో, ఆ సీ సోమపానమదము బాగుగా (చేయవలసినపనులను) ఎఱుంగును. ఏమదముతో హింసకులనుజంపుచున్నావో, ఆమదముతోఁగూడిననిన్ను యాచించుచున్నాము.

ఇరిమిఠిఋషి-ఉష్ణిక్ఛంద-ఇంద్రదేవత.

౪౦. తుచేతునాయ నోతత్నుద్రాఘీయ ఆయుజీవసే। ఆదిత్యాసఃసుమహాసగ కృష్టోతన॥

మంచితేజస్సుకలయో యాదిత్యులారా? మాపుత్రునికొఱకుఁ బౌత్రునికొఱకుజీవనాధారమగు దీర్ఘాయువునుజక్కగాఁజేయుము.

విశ్వమనాఋషి-ఉష్ణిక్ఛంద-ఇంద్రదేవత.

౪౧. వేత్థా హినిర్ఋతీనాం వజ్రహస్త పరివృజం। అహా రహఃశున్ధ్యూ పరిపదామివ॥

వజ్రముచేతిలోగలవాఁడా! ఉపద్రవముకలిగించు రాక్షసులఁజంపుపని ప్రతిదినమునందును సూర్యుఁడు పశ్చులుస్వస్థానమునకు రాకపోకలు చేయుటనెఱింగినట్లు నీవేయెఱుంగుదువు (ఉదయముననస్థానమువిడుచుట సాయంకాలము స్వస్థానమునకువచ్చుట) లేక శున్ధ్యు=కర్మఠుఁడైన బ్రాహ్మణుడు సూర్యోదయముకాఁగానే తన కర్మనెఱింగినట్లని యింకొకర్థము వ్రాసిరి.

ఇరిమిఠిబుషి-ఉష్ణిక్ఛంద-ఇంద్రదేవత.

౧ ౩౨౩ ౩౩౩౧౭ ౩౭ ౧౭ ౩ ౧
౩౯. అపామివా మపస్రిధమప సేధత దుర్మతిం। ఆదిత్యాసో యుయోతనానో అగ్ం హసః॥

ఓ యాదిత్యులారా! రోగమును శమింపఁజేయుఁడు. బాధకుఁడగు శత్రుని దొలఁగించుఁడు. మాకుదుఃఖమునుదలఁచినవానిని దూరముత్రోసివేయుఁడు. మమ్ము పాపములనుండి వేఱుఁఎఱచుఁడు.

వసిష్ఠబుషి-విరాట్ఛంద-ఇంద్రదేవత.

౩౩ ౧౭ ౩ ౧౭ ౩ ౧ ౭ ౩ ౧ ౭ ౩ ౧ ౭
౪౦. పిబాసోమ మిందో మందతు త్వాయంతే సుషావ హార్యశ్వాద్రిః
౩ ౭ ౩ ౧ ౩ ౧ ౭ ౩ ౧ ౭
సోతుర్బాహుభ్యాగ్ం సుయతో నార్వా॥

ఓ యింద్రా! సోమమునుద్రావుము. ఆసోమమునినుమదింపఁజేయుఁగాక. హరియను రెండుగుఱ్ఱాలుకలవాఁడా! కళ్ళేములతో నశ్వమునుపట్టుకొనంబడిన విధమున, ఋత్విజుని బాహువులతో ఁబట్టుకొనఁబడిన శిల యీ సోమమును అభిషవించెను. (పిండెననియర్థము.)

చతుర్థాధ్యాయమున ఁబంచమఖండము సమాప్తము.

———:o:———

౪ అధ్యాయము.

౬ ఖండము.

సౌభరిఋషి-కకుప్ఛంద-ఇంద్రదేవత.

౫౯౯. అభ్రాతృవ్యో అనాత్మా మనాపిరింద్ర జనుషా సనాదసి। యుధేదా పిత్వ ఇచ్చసే॥

ఓ యింద్రా! నీవుజన్మతోనే శత్రువులులేనివాఁడవు. నియమించువాఁడును లేనివాఁడవు. (అనఁగానీవేనియంతవు.) బంధువులులేనివాఁడవు. (సర్వసముఁడవని తా॥) చాలకాలమునుండి యిట్టివాఁడవు. బంధుత్వమును యుద్ధముకొఱకుఁగోరుచున్నావు. (స్తుతికర్తలుయుద్ధసాహాయ్యము కోరినపుడు వారిసఖ్యముచేతువని తా॥)

సౌభరిఋషి-కకుప్ఛంద-ఇంద్రదేవత.

౫౦౦. యోన ఇదమిదం పురాపితస్య ఆనినాయత ముపస్తవే। సఖాయ ఇంద్ర మూతయే।

సఖులగు ఋత్విగ్యజమానులారా! యే యింద్రుఁడు పూర్వము యీకనంబడుచున్న శ్రేష్ఠధనమును మనకొఱకుఁదెచ్చియిచ్చెనో, ఆయింద్రునేమీకు ధనలాభముకొఱకును, రక్షణముకొఱకును, నేను (సౌభరిఋషి) స్తుతించుచున్నాను.

సౌభరిఋషి-కకుప్ఛంద-ఇంద్రదేవత.

౫౦౧. ఆగన్తా మారిషణ్యత ప్రస్తావానోమాపద్యత సమన్యవః దృఢాచిద్య మయిష్టవః॥

గమనశీలురయిన మరుత్తులారా! మావద్దకురండు. (రాకుండుటచే) మమ్ము బాధింపకుండు. సమానతేజస్సుకలవారలారా! దృఢమయిన (పర్వతాది) వస్తువులు గూడ మీస్వాధీనమునఁ ద్రిప్పుకొనువారలారా! మమ్మువిడిచి యితరత్రా ఉండకుండు.

సౌభరిఋషి-కకుప్ఛంద-ఇంద్రీదేవత.

ర౦౨. ఆయాహ్యాయ మిందవేఽశ్వపతే గోపత ఉర్వరాపతే। సోమగ్ం సోమపతేపిబ॥

ఓ యశ్వస్వామీ! గోపతీ! సస్యముతోఁడనుండు భూమికీశ్వరుఁడా! యింద్రా! దీపించునీకొఱకు నీసోమము అభిషవింపఁబడెను. కనుకరమ్ము. ఓ సోమపతీ! ఇంద్రా! సోమమునుద్రావుము.

సౌభరిఋషి-కకుప్ఛంద-ఇంద్రదేవత.

ర౦౩. త్వయూహా స్విద్యుజా వయంప్రతి శ్వసన్తం వృషభ బ్రువీమహి।
సగ్ంస్థే జనస్య గోమతః॥

వర్షముకురియించునట్టి యింద్రా! గోవులుమొదలయినవి కలయుద్ధమందు (కోపముతో) బుసకొట్టుచున్నశత్రువును సహాయుఁడవుగానున్న నీచేతనేకదా! యెదిరించి పలుకఁగలుగుచున్నాము.

సౌభరిఋషి-కకుప్ఛంద-ఇంద్రదేవత.

ర౦౪. గావశ్చిద్ధా సమన్యవ స్సజాత్యేన మరుతః సబన్ధవః। రిహాతే కకుభో మిథ॥

సమానతేజస్సునకల యోమరుత్తులారా! (మీతల్లులయిన) గోవులు కూడ సమానబంధువులుకలవై (తూర్పుమొదలగు) దిక్కులకుంబోయి ఒకదానినొకటి నాకుచుండునుగదా!

నృమేధఋషి-కకుప్ఛంద-ఇంద్రిదేవత.

౪౦౫. త్వం న ఇంద్రా భరఓజో నృమ్ణగ్ం శతక్రతో విచర్షణే। ఆవీరం పృతనాసహం॥

బహుకర్మలాచరించునింద్రా! సమస్తమునుజూచుచున్నవాఁడా! నీవుమాకు బలమునుధనమును దెచ్చియిమ్ము. వీరుఁడవు సేనలను ఓడించువాఁడవు నగునిన్ను బిలుచుచున్నాము.

నృమేధర్షి-కకుప్ఛంద-ఇంద్రదేవత.

౪౦౬. అథాహేంద్ర గీర్వణ ఉపత్వా కామఈమహే। ససృగ్మహే। ఉదేవగ్మన్త్ర ఉదభిః॥

స్తుతులకులొంగునట్టివాఁడా! యిపుడునిన్ను గోరికనిమిత్తము యాచించుచున్నాము. నీటితోనడుచువాగలు దోసిలిపట్టి నీటితో (దగ్గఅవారిపైని విలాసార్థము) చల్లునట్లు నీమీఁదస్తుతులను జల్లుచున్నాము. (స్తుతించుచున్నామని తా॥)

సౌభరిబుషి-కకుప్ఛంద-ఇంద్రదేవత.

౪౦౭. సీదన్నే వయో యథా గోశ్రీతే మధౌ మదిరే విక్షణే। అభిత్వా మిందర నోనుమః॥

ఓ యింద్రా! పాలుపెఱుగులతోఁగలిసినట్టి, మదముఁగలిగించునట్టి, స్వర్గ మునుఁబొందింపఁదగినట్టి, నీయొక్క-సోమమువద్ద పక్షులుమూగినట్లు మేముచేరి నిన్ను స్తుతించుచున్నాము.

సౌభరిఋషి-ककుప్ఛంద-ఇంద్రదేవత.

౨౦. వయమువ్త్వామ పూర్వ్యస్థూరం న కచ్చిద్భరన్తోZవస్యవః। వజ్రిం
చిత్రగ్ం హవామహే॥

వజ్రముధరించువాఁడా! క్రొత్తగాఁ గనఁబడువాఁడా! (ప్రతియాగమునకు అపుడేవచ్చుటచేతఁ గ్రొత్తగాఁగనుపించునని తా॥) నిన్ను (సోమాది హవిస్సులతో) ఁబోషించుచున్న మేము అనేకరూపములుగానున్న సిన్నేరక్షణము ఁగోరినవారమై (ధాన్యాదుల నింట్లోపోయుమనుష్యుఁడు) బలమైనవానినొకని (సహాయార్థము) పిలు చునట్లు నిన్నుంబిలుచుచున్నాము.

ఇట్లుచతుర్థాధ్యాయమున షష్ఠఖండము పూర్ణము.

—:o:—

ఁ ఆధ్యాయము.

౭ ఖండము.

గౌతమఋషి-ఇది మొదలు ౧౭ పం క్తిచ్ఛందము-"నతం" అను ౧౪ వది బృహతీచ్ఛంద.

౨౧. స్వాదోర్మిత్థా విషూవతో మధోఃపిబన్తిగౌర్యాః యా ఇంద్రేణ సయా
వరీ పృష్ణామదన్తి శోభథా వస్వీరనుస్వరాజ్యం॥

రసవంతమై అన్నియాగములందిల్లే వ్యాపించినసోమరసమును గౌరవణ ముగల (=గోధుమరంగు) గోవులుత్రాగుచున్నవి. ఏ గోవులింద్రునితోఁగలిసి నడమ చు మదించుచు వర్షించుచున్నవో, అవిశోభించుచున్నవి. నివాసాధారములయిన యా గోవులు ఇంద్రునిరాజ్యమును దమరాజ్యమని గర్వించుచున్నవి.

గౌతమఋషి-పంక్తిచ్ఛంద-ఇంద్రదేవత.

౩౨ర ౩ ౨ఉ ౩ ౧ ౨ ౩౨౩ ౧ ౨ ౧౨ ౩౧
౪౧౦. ఇత్థాహిసోమ ఇన్మదో బ్రహ్మ చకార వర్ధనం। శవిష్ఠ వజ్రిన్నో
౨ ౩౧ ౨ర౩ ౨౩ ౨౩౧ ౨ ౩౧ ౨
జసా పృథివ్యా నిశశా అహిమర్చన్ననుస్వరాజ్యం॥

మహాబలవంతుఁడా! వజ్రాయుధధారీ! యిందా్రి! యీవిధముగానే సోమ మును నీవుతీసికొనంగా స్తుతికర్తనిన్నుప్రోత్సాహించు స్తోత్రమును జేయుచున్నాఁడు. కనుకనీవుబలముతో భూమివద్దనుండివచ్చిన వృత్రుని నిశ్శేషముగా భూమిలోనికిం బంపితివి. (చంపితివనితా॥) నీస్వరాజ్యమును (స్థాపించుకొంటివి.)

ఋషి చ్ఛందస్సులు పూర్వవతు-ఇంద్రదేవత.

౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౨ర ౨ర ౩ ౨ ౩
౪౧౧. ఇందో్రి మదాయ వావృధే శవసే వృత్రహా నృభిః। తమిన్న హంత్యా్న్వ
౨ ౩౧ ౨ర ౩ ౧ ౨ర౩ ౧ ౨
జిఘూతిమగ్నే హవావహే సవాజేషు ప్రనోzవిషత్॥

మేఘమును జీల్చునట్టి యింద్రుఁడు మదముకొఱకు, బలముకొఱకును, ఋత్వి జులచేత వృద్ధిపొందింపఁబడెను. (స్తుతులతోనినితా॥) ఆయింద్రునేగొప్ప యుద్ధము లందు మాకురక్షకునింగాఁ బిలుచుచున్నాము. చిన్నయుద్ధములందును బిలుచుచు న్నాము. (పిలువంబడిన) యింద్రుఁడు యుద్ధములలో మమ్మురక్షించుఁగాక.

ఋషి, ఛందములు పూర్వవతు-ఇంద్రదేవత.

౪౩౩ ౧౩౧ ౩ ౩౩ ౧౩౧ ౩ ౩౩ ౩ ౩౧౩
౪౩. ఇంద్రేతుభ్య మిదద్రివోZను త్వం వజ్రిన్ వీర్యం। యద్ధత్యం మాయినం
౩ ౩ఉ ౩ ౩ ౩ ౧ ౩౩౩ ౧౩౧ ౩
మృగం తవ త్యన్నాయయా వధీరచ్ఛన్ననుస్వరాజ్యం॥

(అద్రి=మేఘము) మేఘవాహనుఁడా! వజ్రాయుధధారీ! నీవీరకృత్యమే శత్రువులు తిరస్కరింపశక్యముకానిది. ఏ వీర్యముచేత మాయతో మృగరూపమునొందిన యా వృత్రుని నీవును మాయతోనేచంపితివి. కనుక నీయే వీర్యముకలదో అదిప్రసిద్ధమగునట్లు నీస్వరాజ్యమును బోషించితివి

ఋషిచ్ఛందములు పూర్వవతు-ఇంద్రదేవత.

౩ ౩౧౩ ౩ ౩౩ ౩ ౩ ౩ ౧ ౩ ౩ ౧ ౩ ౩
౪౩. ప్రేహ్యభీహి ధృష్ణుహి నతే వజ్రో నియఙ్ంసతే। ఇంద్రన్మృణ్వఙ్ం
౩ ౩ ౩ ౧౩ ౩ ౧ ౩ ౩ ౧ ౩ ౩
హి త్వే శవో హవో వృత్రంజయా అపోZచ్ఛన్ను స్వరాజ్యం॥

ఇందా్ర! గట్టిగానడువుము. ఎదిరింపుము (శత్రువులాసనితా॥) తిరస్కరింపుము. నీవజ్రములొంగిపోదు. నీబలముపురుషులను లొంగఁదీయును. కనుకమేఘమునుగొట్టుము. ఉడుకములనుజయించుము. (ఆనఁగాసంపాదించుమనితా॥) నీస్వరాజ్యమునుస్థాపించుకొమ్ము.

ఋషి, ఛందములు పూర్వవతు-ఇంద్రదేవత.

౩౩౧ ౩౧ ౩ ౩౧ ౩ ౩౧ ౩ ౩ ౧ ౩౩ ౩ ౩ ౩౩
౪౪. యదుదీరత ఆజయో ధృష్ణవే ధీయతేధనం। యుక్ష్వామదచ్యుతా హరీ
౩ఉ ౩ ౧ ౩౩ ౩ ౧ ౩ ౩౧ ౧౩
కగ్ం హనః కం వసౌ దధోZస్మాగ్ం ఇంద్ర వసౌదధః॥

(కథ—రహూగణునిపుత్రుఁడు గోతముఁడు కురుసృంజయ దేశముల రాజుల కుఁబురోహితుఁడు. ఆరాజులకుశత్రువులతో యుద్ధముకల్గినపుడు ఇంద్రునిస్తుతించి

వారికిజయముకలిగించెనట!) ఎపుడుయుద్ధములుప్రారంభించెనో, యపుడుశత్రువులను అణఁచివేయునట్టి (వారి) ధనములనుబడుచుకొనునట్టి, యింద్రా! ఆయుద్ధములందు శత్రువులమదమును గఅగించు నీహరియను రెండుగుఱ్ఱములను రథమందుఁబూన్పుము. నిన్ను సేవింపనివాని నెవనినైనఁజంపుదువు. సేవించినవానికెవనికైన ధనమునిత్తువు. కనుక నింద్రా! మారాజులకు ధనమునిమ్ము.

ఋషిశ్ఛందములు పూర్వవత్తు-ఇంద్రదేవత.

౩౭ ౧ ౩ ౧ ౩ ౧ ౩ ౧ ౩ ౧ ౩ ౧ ౩
రగశి. అక్షన్నమీ మదన్త హ్యవ ప్రియా అధూషత। అస్తోషత స్వభానవో
౩ ౩ ౧ ౩ ౩ ౧ ౩ ౧ ౩ ౧ ౩
విప్రా నవిష్ఠయా మతీ యోజా న్విన్ద్రతే హరీ॥

ఓ యిందా౨! (నీవిచ్చినయన్నములను) యజమానులు భక్షించిరి. తృప్తిని బొందిరి. ప్రియములైనతమశరీరములు గదలించిరి. (రుచియెక్కువగుటచే శరీరము పులుకరించెననితా॥) కాన్తిమంతులు మేధావులైనఋత్విజులును మిగులఁగ్రొత్తది యగు స్తుతితో నిన్నుస్తుతించిరి. కనుకనింద్రా! హరియనుపేర్ల గుఱ్ఱములను శీఘ్రము రథమునకుంబూన్పుము.

ఋష్యాదులు పూర్వవత్తు.

౩ ౩ ౧ ౩ ౩ ౧ ౩ ౧ ౩ ౧ ౩ ౧ ౩
రగఒ. ఉపోషు శృణుహీగిరో మఘవాన్నాతథా ఇన కదాఁనున్నృతావతఁగ
౩ ౩ ౧ ౩ ౩ ౧ ౩ ౧ ౩ ౧ ౩
కర ఇదర్థయాస ఇదోకా న్విన్ద్రతే హరీ॥

ధనవంతుఁడవగునింద్రా౨! మాస్తుతులసమీపించివినుము. నీవపూర్వమెట్లు (మమ్ము అనుగ్రహించితివో) అట్లే (ఉండుము) మారకుము. మమ్ము సత్యమయిన స్తుతివాక్కులు కలవారింగానెపుడుచేతువు? (స్తుతివాక్కులను) నీవునుగోరుచుంటివి కదా! మఱియునో యిందా౨! నీగుఱ్ఱాలను శీఘ్రముగారథమందుఁగూర్పుము.

త్రితఋషి-పఙ్క్తిచ్ఛంద-విశ్వేదేవదేవత.

౫ ౧ ౫ ౩ ౫ ౧ ౫ ౫ర౩ ౧ ౫ ౩ ౧ ౫
౪౧౭. చంద్రమా అప్స్వ౩న్తరా సుపర్ణో ధావతే దివి। న వో హిరణ్యా

౩౧ ౫ ౩౧ ౫
నేమయః పదం విన్దన్తి విద్యుతో విత్తం మే అస్య దోదసీ॥

అంతరిక్షమునసున్న, యుదకమయమైన, మండలంబుమధ్యను వర్తించుచున్న, సుపర్ణనామముకల సూర్యకిరణములతోఁగూడిన చంద్రుఁడు ద్యులోకమునందు శీఘ్రముగా (ఒకేవిధముగా) గమనించుచున్నాఁడు. ఆచంద్రునివెలుఁగుచున్న బంగారురంగుగల యంచులుమీ (పాదా) గ్రమునుబొందఁజాలవు (నా యింద్రియములు మతిలోనున్నందున మిమ్మునుజూడశక్యముకాలేదు. నన్నుబయటికి దీయుఁడని తా॥ త్రితఋషిని పగవారు మతిలోఁద్రోసిరట! అపుడతఁడీస్తుతి పఠించెనట!) ఓ భూమ్యాకాశములారా! యీ నా స్తుతినివినుండు.

అవగ్యుఋషి-పంక్తిచ్ఛంద-అశ్వినులు దేవత.

౧౭౩ ౧౭౩ ౫ ౩ ౧౭ ౩ ౧ ౭ ౩ ౩
౪౧౮. ప్రతిప్రియతమగ్ం రథం వృషణం వసువాహనం। స్తోతా నామశ్వినా

౭౩ ౧ ౭ ౩ ౭౩ ౫ ౩ ౧౭ ౩ ౧ ౭
వృషింస్తోమేభిరూభతి ప్రతి మాధ్వీ మమ శ్రుతగ్ం హవం॥

ఓ యశ్వినులారా! వగ్నమునురయించునట్టి, మీకుఁజాల ప్రియమగునట్టి, ధనములను మోసితెచ్చునట్టి, రథమునుస్తుతికర్తయగుఋషి (వచ్చుటకుగా) స్తుతి మంత్రములతో స్తుతించుచున్నాఁడు. కనుకమధువిద్య నెఱింగినవారలారా! (మధువిద్య=ఒకమంత్రము. దీని సింద్రుఁడు వధీచునకుఁజెప్పె. అతఁడశ్వినులకుఁజెప్పె. చచ్చిన వారినది బ్రతికించుటకుపయోగించును.) నాయాహ్వానమును వినుఁడు.

చతుర్థాధ్యాయమున సప్తమఖండము సమాప్తము.

ర అధ్యాయము.

ర ఖండము.

వసుశ్రుతఋషి-పంక్తిచ్ఛంద-అగ్నిదేవత.

౪౧౯. ఆత్తే అగ్న ఇధీమహి ద్యుమత్తం దేవాజరం। యద్ధస్యాతే పనీయసీ
సమిద్దీదయతి ద్యవీషగం స్తోతృభ్య ఆభర॥

ఓ యగ్నీ! దేవా! దీపించుచున్నది, జీర్ణింపనిది, యగునీమూర్తిని సర్వవిధ ములఁబ్రజ్వలింపఁజేయుచున్నాము. నీసంబంధమైనస్తుతింపఁదగినకాంతి ద్యులోకమునకు వెలుఁగుచున్నది. స్తుతికర్తలమగుమాకు నన్నమును దెచ్చిపెట్టుము.

విమదఋషి-పంక్తిచ్ఛంద-అగ్నిదేవత.

౪౨౦. ఆగ్నింన స్వవృక్తిభిర్హోతారం త్వా వృణీమహే। దీరం పావక శోచిషం
వి వో మదే యజ్ఞేషు సీంబరిషం వివక్షసే॥

ఓ యగ్నీ! నీవాఁడగువిమదఋషి వద్దనిపుడు ఈస్తుతిబయలుదేరినది. స్వయ ముగాఁ దప్పులులేకుండఁజేయఁబడిన స్తుతులతోఁహోమమునుజరిపించునట్టి, యజ్ఞ ములందుఁజుట్టునుం బరువఁబడిన దర్భలుకలట్టి, పవిత్రతనుగలిగించు కాంతిగలట్టి, సర్వత్రావ్యాపించియున్నట్టి, యగ్నినిన్నుఅభిముఖముగా సేవించుచున్నాము. నీవు మహాత్ముఁడవు.

సత్యశ్రవఋషి-పంక్తిచ్ఛంద-ఉషోదేవత.

౪౨౧. మహీనో అద్య బోధయోషో రాయే దివిత్మతీ। యథాచిన్నో అబోధయః సత్యశ్రవసి వాయ్యే సుజాతే అశ్వసూనృతే॥

ఈ యాగ దినమునందు నోయుషోదేవీ! కాన్తిగలదానవై నీవునుమ్మ గొప్ప ధనము సంపాదించుకొనుటకు పూర్వకాలమున మేల్కొల్పునట్లు మేల్కొల్పుము. మంచిజన్మకలదానా! సత్యవాక్కుగలదానా! వాయుపుత్రుడయిన సత్యశ్రవబుషి యందనుగ్రహింపుము.

విమదర్షి-పంక్తిచ్ఛంద-సోమదేవత.

౩ ౨ ౩ ౧౨ ౩ ౨ ౩ ౧౨౩౧ ౨౮ ౧ ౨ ౩౧ ౨౮౩
భద్రందో అపివాతయ మనో దక్షముతక్రతుం। అధా తే సఖ్యే అన్ధసో
౨ ౩౨ ౨ ౩౨ ౨ ౩౨ ౨ ౩ ౧ ౨౮ ౧౨
వివోమదే రణాగావో నయవసే విపక్షసే॥

ఓ సోమమా! నీవుమామనస్సును మంచియుద్దేశ్యముకలదానింగాఁజేయుము. సమర్థమయ్యును గార్యమును గళ్యాణకరముగా నొనర్పుము. తర్వాతస్తుతికర్తలు నీసఖ్యమందు గోవులురమ్యమైన గడ్డియందుఁబ్రీతిచెందునట్లు ప్రీతిం జెందుదురుగాక.

గోతమబుషి-పంక్తిచ్ఛంద-ఇన్ద్రదేవత.

౧ ౨ ౧౨ ౨ ౩ ౨ ౩౧ ౨౮ ౩౧౨ ౧౨ ౩ ౧ ౨ ౩౧
కస్త్వాసహోగ్ం అనుష్యథం భీమం ఆవావృతేశవః। శ్రియబుష్వ ఉపాక
౩ ౨౩ ౧ ౨౮ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౨
యోర్నిశి ప్రీహరివాం దధే హస్తయోర్వజ్రమాయసం॥

ప్రజ్ఞచేతమహానుభావుఁడును, భయంకరుఁడును, అగు నింద్రుఁడు సోమము త్రావినతర్వాత స్వకీయబలము తనకభిముఖముగాఁద్రిప్పెను. అనంతరముచూడఁదగినవాఁడును, మంచి దవ్వుడలుకలవాఁడును, హరియనుగుఱ్ఱాలుకలవాఁడును, అగు నింద్రుఁడు సమీపమందున్న తనబాహువులందు ఇనుముతోఁజేసిన వజ్రాయుధమును సంపదకొఅకుధరించెను.

గోతమఋషి-పంక్తిచ్ఛంద-ఇంద్రదేవత.

౩౩ ౧ ౨౮౩ ౩౩౧౭ ౩ ౧ ౧ ౨౮
ఽ ౨౮. సఘూతం వృషణగ్ం రథమధి తిష్ఠాతి గోవిదం। యః పాత్రగ్ం
౩ ౨ ౩౧ ౨ ౩ ౧౨ ౩ ౩ ౧ ౩ ౨ ౩
హారి యోజనం పూర్ణమింద్ర చికేతతి యోజా న్వింద్రతే హరీ॥

ఆయింద్రుఁడు వర్షముగురియించునట్టి, గోవులనులభింపఁ జేయునట్టి, (పణులు అపహరించినగోవులను వెనకియారథమందుఁ గూర్చొనియె తెచ్చెనట! కథ) రథము నెక్కినాఁడుగదా! ఏరథముహరియను గుఱ్ఱాలను బూన్చినదియు-లేక మంచివస్తువు లతోఁగూడినసోమముతోనిండిన పాత్రనుజ్ఞాపకము చేయుచున్నదియో (అట్టిరథమని పూర్వాన్వయము) ఇంద్రా! అట్టిరథమందు నీగుఱ్ఱాలను రెంటిని బూన్పుము. (పణి యనురాక్షసునివారలు-పణి=వర్తకుఁడు)

వసుశ్రుతఋషి-పంక్తిచ్ఛంద-అగ్నిదేవత.

౩ ౧ ౨౮౩ ౩ఉ ౩ ౨ ౩ ౧ ౨౮౩౧ ౩ ౩ ౧ ౩
ర ౨౫. అగ్నింతం మన్యే యోవసుర స్తం యంయన్తిధేనవః। అ స్తమర్వంత
౩ ౨ఉ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౩ ౨ ౩ ౧ ౨
ఆశవో స్తం నిత్యాసో వాజిన ఇషగ్ం స్తోతృభ్య ఆభర॥


ఏయగ్ని కాపురమునకు ఆధారమయినవాఁడో, గృహమువలెనాధారభూతుఁడయిన యేయగ్నిని గోవులు (ప్రీతిచేయుటకు) సమీపించుచున్నవో, యేయగ్నిని వడిగానడచుగుఱ్ఱములుచేరుచున్నవో, హవిస్సులెల్లపుడు సంపాదించుకొన్నయాగకర్త లేయగ్నిని సేవించుచున్నారో, ఆయగ్నినిస్తుతింతును. స్తుతికర్తలకగ్నీ! యన్నమునిమ్ము.

అంహోముగ్వేమదేవ్యబుషి-పంక్తిచ్ఛంద-విశ్వేదేవదేవతి.

౩ఉ ౩ ౧ ౨౩౧ ౨౮ ౩ ౧ ౨ ౩ ౧ ౧ ౨౩ ౨
ర ౨౬. నతమగ్ంహో నదురితం దేవాసో అష్టమర్త్యం। సజోషసోయమర్యమా
౩ ౧ ౨౮ ౧ ౨౩ ౨౩౧ ౨
మిత్రో నయతి వరుణో అతిద్విషః॥

ఓ దేవతలారా! యెవనిని అర్యమదేవుఁడు, వరుణుఁడు, మిత్రుఁడు కలిసిమెల సినవారగుచు శత్రువులనుండి దాటించినఁడుపుమురో, ఆనరుని బాపఫలముచేకనేరదు దారిద్ర్యమునుజేరదు.

ఇట్లు చతుర్థాధ్యాయమున నష్టమఖండము పూర్ణము.



౪ అధ్యాయము.

౯ ఖండము.

౧ మొదలు ౬ వరకు బుణత్రసదసహితులు ఋషులు

ద్విపదచ్ఛందము-పవమానదేవత.

౩౩౩ ౩౩౧ ౩ ౩ ౩౩ ౧ ౩ ౩౨
౪౨. పరిప్రధన్వోఁర్దాయ సోమ స్వాదుర్మిత్రాయ పూష్ణే భగాయ॥

ఓ సోమమా! మధురమైనరుచిగలనీవు ఇంద్రునికొఱకు, మిత్రదేవునికొఱకు, పూషదేవునికొఱకు, భగదేవునికొఱకును (పాత్రలందు) ప్రసరించుము.

ఋషిపూర్వచతు-అనుష్టుప్ఛంద పిపీలికామధ్య-త్రిపద-పవమానదేవత.

౩౩౧ ౩౩ ౧౩ ౩ ౧౩౩ ౧౩ ౩౧౩ ౩౩ ౩౧౩
౪౩. పర్యాసు ప్రధన్వా వాజసాతయే పరివృక్తాణి సక్షణిః। ద్విషస్తరధ్యా
౩౧ ౩
ఋణయూ న ఈరసే॥

ఓ సోమమా! అన్నము (మాకు) నిచ్చుటకు అంతటను ప్రవర్తించుము. సహించుస్వభావముగలనీవు శత్రువులంగూర్చినఁడువుము. (వారిపైఁబడుమని తా॥) మాఋణములను దీర్చునట్టినీవు శత్రువులనుఅతిక్రమించుటకుఁ బరుగిడుచున్నావు.

ఋషి, ఛందస్సులు పూర్వోక్తములు-ద్విపద-పవమానదేవత

౧౨ ౩ ౧ ౩ ౨ ౩ ౩ ౨ ౩ ౧ ౧ ౩౨
౨౯. పవస్వసోమ మహాꣳసమున్రుః పితాదేవానాం విశ్వాభిధామ॥

ఓ సోమమా! మహత్వముకలదానవు. రసములనుట్టించుదానవు. (అందఱను) పాలించుదానవు. దేవతలశక్తిరములఁగూర్చి ప్రసవించుము. (ఉట్టించు=చెలమఁజూరు నట్లుఁజూరించుట.)

ఋషి, ఛందోదేవతలు పూర్వోక్తములు.

౧౨ ౩ ౩ ౩ ౨ ౩ ౩ ౨ ౩ ౩ ౧ ౩౨
౩౦. పవస్వ సోమ మహే దక్షాయాశ్వో నసిష్క్రత్వాజీధనాయ॥

ఓ సోమమా! అశ్వమువలెను (వసతీ-వరీ-అనిబుత్విజులు వ్యవహారముచేయు చున్న) ఉదకములతోఁదడిసినదానవై వేగముగలిగి గొప్పధనమునకును బలమునకును ప్రసవించుము (=కారుము.)

ఋషిచ్ఛందోదేవతులు పూర్వవత్తు.

౧ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౧ ౩ ౩ ౧ ౩౨
౩౧. ఇందుః పవిష్ట చారుర్మదాయా పాముపస్థే కవిభగ్ం గాయ॥

కళ్యాణరూపముగల్గి ప్రజ్ఞకలిగినసోమము ఉదకములకుఁజోటైన యంతరిక్షము నందు, లేక పవిత్రమునందు (=వడపోతవస్త్రము) మదమునుగలిగించుటకై, అనుభవింపఁదగిన ధనమునకై ప్రసవించుచున్నది (=కారుచున్నది)

ఋషి, దేవతలు పూర్వవత్తు-అనుష్టుప్ఛంద-త్రిపద.

౨ ౩ ౧ ౨ ౩౦ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౩ ౧ ౨
౩౨. అను హిత్వా సుతగ్ం సోమ మదాయసి మహేసమర్య రాజ్ఞే
౧ ౨ ౩౦ ౨ ౩ ౧ ౨
వాజాగ్ం అభిపవమాన ప్రగాహ్యే॥

ఓ సోమా! అభిషవింప (=పిండ) బడిననిన్ను వరుసగాస్తుతించుచున్నాము. వడకట్టబడుచున్న సోమమా! ఆ నీవుమనుష్యసహితమైన నీరాజ్యమును బరిపాలించుటకై శత్రుసైన్యముల మీదికురుకుచున్నావు.

వసిష్ఠఋషి-ద్విపదాచ్ఛంద-మరుత్తులు దేవతలు.

౧౩౬ ౨౨ ౨ ౩౧౭ ౩ ౨ ౩ ౨ ౩ ౨ ౧ ౨
౪౩౩. కఈం వ్యక్తా నరస్సనీడా రుద్రస్య మర్యా అధా స్వశ్వాఃl

కాన్తిగలట్టినాయకులును, సమానస్థానముగలవారును, రుద్రునియొక్క (కొమారులును) మానవులకు హితమొనర్చువారును, మంచిగుఱ్ఱములు కలవారును, అగు నిట్టివా రెవరు! (అనిఆశ్చర్యము. అంతధికకాన్తిగలవారని తా॥)

వామదేవఋషి-పంక్తిచ్ఛంద-అగ్నిదేవత.

౨ ౩ ౨౩ ౨ ౩ ౨ఉ ౩ ౨ ౩ ౨౩౧ ౨ ౩ ౧ ౨
౪౩౪. అగ్నేతమద్యాశ్వం నస్తోమైగ క్రతుం నభదగ్గ్ం హృదిస్పృశంl
౩ ౧ ౨ ౩ ౧ ౨
ఋధ్యామా త ఓహైఃll

ఓ యగ్నీ! యీదినమందు మేము (ఋత్విజులు మొదలగు) స్తోత్రసమూహము లచేత మోయుచున్న యశ్వమువంటివాడవు. (హృస్సులను దేవతకుంగొనిపోవు ననితా॥) యాగకర్తవలె నుపకారముచేయువాడవును, కళ్యాణకరుడవును, మిగుల మనోహరుడవు, నగునిన్ను వృద్ధినొందించుచున్నాము.

పూర్వోక్తఋషి-పంక్తిచ్ఛంద-ఋజిదేవత.

౩౧౭౩ ౧ ౨ర ౩ ౧ ౭ ౩౧౭ ౩౨ ౩ ౨ ౭ ౩ ౧
౪౩౫. ఆవిర్మర్యా ఆవాజం వాజినో అగ్నఁదేవస్య స్నవితుస్నవంl స్వర్గ్ం
౭
అగ్వంతో జయతll

మనుష్యులకు మేలుచేయుచుఁబ్రకాశించునట్టి వాజిదేవతలు (=వాజులనివారి వేగు) సూర్యునికైవడకట్టఁబోవు సోమమును సమీపించిరి. కనుక నోయజమానులారా! స్వర్గమునుజయింపుఁడు. అశ్వములనుజయింపుఁడు. (తాత్పర్యమేమో వ్రాయలేదు బుద్ధిమంతులూహించుకొనుఁడు.)

ధిష్ణ్యాలుఋషులు-ద్విపదాఛంద-సోమదేవత

౪౩౬. పవస్వసోమ ద్యుమ్నా సుధారోమహుఙ్ం అవీనామను పూర్వ్యఃll

ఓ సోమమా! అన్నముకలట్టి, మంచిధారలుకలట్టి, పురాతనమయినట్టి, గొప్ప దగునట్టి నీవు గొఱ్ఱెరోమములలో నుండికారుము. (గొఱ్ఱెరోమములతో నిర్మించిన వస్త్రమునందు అదివఱకుదంచిపిండిన సోమరసమును వడకట్టుదురు.)

చతుర్థాధ్యాయమున నవమఖండము పూర్ణము.

—*)*—

౪ అధ్యాయము.

౧౦ ఖండము.

ధిష్ణ్యఋషియే వెనుక చెప్పినందున ఇచట మరొకఋషిని చెప్పనందున

౧-౨ కి ధిష్ణ్యఋషి-ద్విపాదచ్ఛంద-ఇంద్రదేవత.

౪౩౭. విశ్వతోదావన్విశ్వతోనఆభరయంత్వాశవిష్ఠమీమహేll

అన్నివిధముల ఖండించువాఁడా! లేకయన్నివిధముల దానముకలవాఁడా! యిందాగ్ని! నీవన్నియిష్టములను మాకుఁగూర్చుము. బలవంతుఁడవగునినిన్ను గోరెకలను యాచించుచున్నాము.

ధిష్ణ్యఋషి-ద్విపదాచ్ఛంద ఇంద్రదేవత.

౪౩౮. ఏష బ్రహ్మాయ ఋత్వీయ ఇందోర్నామ శ్రుతోగృణే।

(వసన్తాది) ఋతువులందుఁబుట్టిన యేయింద్రుఁడు ప్రసిద్ధుఁడో యతెఁడు బ్రహ్మాఅనఁగా (స్తుతికర్తకు) కోర్కెల వృద్ధినొందించువాఁడు. అట్టివానిని స్తుతియింతును.

త్రసదస్యుఋషి-ద్విపదీచ్ఛంద-ఇంద్రదేవత.

౪౩౯. బ్రహ్మాణ ఇంద్రం మహయన్తో అర్కైరవర్ధయన్నహయే హన్తవాఉ॥

వృత్రాసురుని ఁజంపుటకు పూజనీయమైన స్తోత్రములతోఁ బూజించుచు బ్రాహ్మణులు ఇంద్రునివృద్ధిపొందించిరి.

ఋషిపూర్వవతు-ద్విపద-ఇంద్రదేవత.

౪౪౦. అనవస్తే రథమశ్వ్యాయ తక్షుస్త్వష్టా వజ్రం పురుహూతద్యుమన్తం॥

ఇంద్రా! మనుష్యులయినఋభువులు (దేవతలలోనివారు ముగ్గురువీరు) స్వీయాశ్వముకొఱకు రథమునునిర్మించిరి. ఓ పురుహూతుఁడా! (=పలువుర చేతఁబిలువఁబడువాఁడు) విశ్వకర్మ నీవజ్రాయుధమును వాడియగునదిగాఁజేసెను.

ఋషిచ్ఛందములు పూర్వోక్తములు-ఇంద్రదేవత.

౪౪౧. శంపదం మఘవగ్ం రయీషిణో నకామమవ్రతో హినోతి
నస్పృశద్రయిం॥

హవీరూపధనమునిచ్చునట్టివారు, సుఖస్థానమును బొందుదురు. యాగములు చేయనివాఁడు సుఖముంబొందఁడు. ఇచ్ఛసమర్థుఁడునుగాడు.

ఋషిచ్ఛందములు పూర్వవతు-విశ్వేదేవదేవత.

౨౨౩. సదాగావ శ్చయో విశ్వధాయసః సదాదేవా అరేపసః॥

స్తుతి కర్తలు సేవతో నిండ్రని సమీపించుచున్నారు. వారు నిర్మలులు. ఎల్లపుడు పరిపంచమును ధరింతురు. దానాది గుణములు కలవారై పాపరహితులగుచున్నారు

సంపాతఋషి-ద్విపద-ఉషోదేవత.

౨౨౩. ఆయూహివనసా సహగావ స్నచన్త వర్తని యదూదభిః॥

ఓ యుషస్సా! (=సూర్యోదయమునకు ముందు నాల్గుగడియల కాల ముషస్సు) మనోహర తేజస్సుతో రమ్మ. గోవులు (ఉషస్సునకు వాహనములు) రథమును ఈడ్చుచున్నవి. ఏగోవులుపొదుగులతో బలసియున్నవి (యో ఆగోవులని తా॥)

ఋషి చ్ఛందములు పూర్వవతు-ఇంద్రదేవత.

౨౨౪. ఉపప్రక్షే మధు మతిష్కియన్తః పుష్యేమరయిం ధీమహేత ఇంద్ర॥

ఇంద్రుడా! నీవు మధురమైన మజ్జిక(అజ్యము)తోఁజేసిన(చమస)నీపాత్ర (రాజు యాగకర్తయగునపుడా పాత్రఉపయోగము) సమీపమందు మేముచేరి మంచి యాహారమునుబోషించుకొందుము నిన్ను ధ్యానింతుము.

ఋషిచ్ఛందోదేవతలు పూర్వవతు.

౨౨౫. అర్చన్త్యర్కం మరుతఃస్వర్కా ఆస్తోభతిశ్రుతోయువా స ఇంద్రః॥

మంచి స్తోత్రములు గల మరుత్తులు పూజనీయుఁడగునింద్రుని (స్తుతులతోను, హవిస్సులతోను)బూజించుచున్నారు. అతఁడునిత్యయూవనుఁడనిప్రసిద్ధుఁడు. ఆయింద్రుఁడు శత్రువుల నెదిరించి చంపును.

ఋష్యాదికము పూర్వవత్తు.

౨౩ ౧ ౨ ౩౧౨ ౩ ౧౨ ౩౧ ౨ ౩ ౨౩
౨౭౬. ప్రవ ఇంద్రాయ వృత్రహన్తమాయ విప్రాయగాథం గాయత యంజు
౧ ౨
జోషతే॥

ఓ మేధావంతులారా! బాగుగా శత్రువులంజంపునట్టి యీంద్రున కై యీ స్తోత్రమును గట్టిగాఁబఠింపుఁడు. ఓ ఉద్గాతలారా! (సామవేద గానము చేయువారు)ఆ యింద్రుఁడే స్తోత్రమును సేవించునో (దానినని పూర్వాన్వయము)

చతుర్థాధ్యాయమున దశమఖండము సమాప్తము.



౮ అధ్యాయము.

౧౧ ఖండము.

ఋషిచ్ఛందములు పూర్వవత్తు-అగ్ని దేవత.

౧౨౩౧ ౨౪ ౩ ౨౬ ౩౧౨
౨౭౭. అచేత్యగ్నిశ్చికితిహవ్యవాడ్ న సుమద్రథఃll

హవిస్సులు వహించువాఁడు, అధికప్రజ్ఞ కలవాఁడు, హవిస్సులతోఁ గూడినవాఁడు అగ్నియనియందఱు నెఱుంగుదురు. (న=ఇపుడు.)

బంధుఋషి-ద్విపాచ్ఛంద-అగ్నిదేవత.

శరర. అగ్నేత్వంనో అంతమ ఉతత్రాతా శివోభువా వసూధ్యగ॥

ఓ యగ్నీ! సేవింపఁదగిన నీవుమాసమీపమున నున్నవాఁడవుకమ్ము. మఱియు రక్షకుఁడవు సుఖకరుఁడవునుగమ్ము.

ఋషిచ్ఛందములు-పూర్వవతు-అగ్నిదేవత.

శరగ. భగోన చిత్రో అగ్నిర్మహోనాం దధాతి రత్నం॥

గొప్పవారలలో సూర్యునివలెఁ బూజనీయుఁడైన యగ్ని (యాగకర్తలకు) రమణీయధనమునుఇచ్చును.

ఋషిచ్ఛందములుపూర్వవతు-ఇంద్రదేవత.

విశ్వస్యప్రస్తోభ పురోవాసన్యది వేహనూనం॥

సర్వశత్రువులకు హింసకుండై మఱియునీయాగమందు ముందునుండినవాఁడ గుచు నిశ్చయముగా (ఋత్విజులచే) బాగుగాస్తుతింపఁబడుచున్నాఁడు. (ఇంద్రుఁడని సందర్భమున నెఱుంగునది.)

సంవర్తఋషిచ్ఛందము పూర్వవతు-ఉషోదేవత.

రశం. ఉషాఅపస్వసుష్టమ స్నంవర్తయతి వర్తనిగ్ం సుజాతతా॥

ఈ యువ చెల్లెలగు (రాత్రియొక్క) చీఁకటిని (దనతేజస్సుతో) వారించు చున్నది. తనమంచి ప్రకాశమును రథమునఁగూర్చుచున్నది.

(భౌవన) ఆత్థబుషి-ద్విపదాచ్ఛంద-విశ్వేదేవదేవత.

౪౫౧ ఇమాను కంభువనాసీషథేమేన్ద్రీశ్చ విశ్వేచదేవాగ॥

ఈకనంబడుచున్న లోకములను శీఘ్రముగావశపఱచుకొందుము. సర్వభూతములును మాకుసుఖమును సాధించుఁగాక. ఇంద్రుఁడును, సర్వదేవతలును (బీతులయి యీవిషయమును సాధింతురుగాక.)

కవషఐలుషబుషి-ద్విపాదచ్ఛంద-ఇంద్రీదేవత.

౪౫౨. విస్రుతయో యథా పథా ఇన్ద్రీత్వోన్యస్తరాతయః॥

ఓ యింద్రా! నీవద్దనుండిదానములు చిన్నదారులన్నియు రాజమార్గమునుండి వివిధముగాసాగునట్లు సాగునుగాక.

భరద్వాజబుషి-ద్విపాదచ్ఛంద-ఇంద్రదేవత.

౪౫౩. అయావాజం దేవహితగ్ం సనేను మదేమ శతహిమాఃసువీరాః॥

ఈస్తుతితో నింద్రుఁడిచ్చిన యన్నమునుమేము అనుభవింతుముగాక. మంచి పుత్రపౌత్రులంగలసి నూఱేండ్లుసంతసింతుముగాక.

ఆత్రేయర్షి-ద్విపదాచ్ఛంద-విశ్వేదేవదేవత.

౪౫౪. ఊషూషుమిత్రోవరుణఃపిన్వతేడాగ పీవరీమిషం కృణుహీనఇంద్రీ॥

ఓ యింద్రా! మిత్రవరుణులు,నీవు, మీరందఱు బలముతోఁగూడినవారగుచు మాకునన్నములను ఇంతు. వృద్ధినొందిన యీయన్నమునుమాకు నింద్రా! యిమ్ము.

వసిష్ఠఋషి-ఏకపదగాయత్రీచ్ఛంద-ఇంద్రీదేవత.

రగ్గు. ఇంద్రో విశ్వస్యకాజతి॥

(ఏకారణమువల్ల) ఇంద్రుఁడు ప్రపంచమునకు నీశ్వరుఁడో (అందువల్ల నింద్రుని స్తుతించుడని పూర్వమునకన్వయము)

చతుర్థాధ్యాయమున పదునొకండవఖండము సంపూర్ణము.

—♦●♦—

౪. అధ్యాయము.

౧౨ ఖండము.

గృత్సమదఋషి-అష్టిచ్ఛంద-ఇంద్రీదేవత.

రగ్గు. త్రికద్రుకేషు మహిషోయవాశిరం తు విశుష్మ స్నమ్పతోనమ మపిబద్వి
ష్ణునా సుతంయథావశం। సఈంమమాద మహికర్మ కర్తవే మహా
మురుగ్ం సైనగ్ం సశ్చద్దేవో దేవగ్ం సత్య ఇంద్ర స్సత్య మింద్రం॥

పూజ్యుఁడు, బహుబలుఁడు అగునింద్రుఁడు త్రికద్రుమములనెడు (జ్యోతిష్టోమాయు అని యాగదినములలో దినములకుఁ బేరు) దినములలో నభిషవించిన సోమమును సక్తుపిండికలిపినదానిని విష్ణువుతోఁగూడ (దనయిష్టానుసారము పూర్వము వలెనే త్రాగెను. ఆ (త్రాగిన) సోమము గొప్పవాఁడు, విస్తరించి యున్నవాఁడు, నగునీయింద్రుని వృత్రవధాదికర్మ చేయుటకు మదింపఁజేసెను. సత్యమయి, స్రవించుచున్న, దీపించుచున్న, ఆసోమము సోమమును గోరుచున్న సత్యమయిన యింద్రునిం జెందుఁగాక.

గౌరాంగిరసఋషి-జగతీచ్ఛంద-సూర్యదేవత.

ర౫౭. అయగ్ం సహస్రమూన ఓ దృశఃకవీనాం మతిర్యోతిర్విధర్మ॥ బ్రధ్నస్య
మీచీ రుషస స్నమైరయదధే పసః స చేతస స్నస్రోసరే మన్యుమ త్తా
శ్చితాగోః॥

వేయిమంది మనుష్యులుకల (అనఁగా వేయికిరణములు పరివారముగాఁగల వాఁడని తా॥) వాఁడు, గూడఁదగినవాఁడు, మేధావంతులు ధ్యానింపఁదగినవాఁడు, తేజస్స్వరూపుఁడు, నగుసీసూర్యుఁడు శుద్ధములును, చీఁకటి, పాపము లేనివియు, సమానచిత్తములు కలవియునగు నీయుషస్సులను బ్రసరింపఁజేయుచున్నాఁడు (ఉషస్సు సూర్యునికంటె వేఱైనయొకదేవతగా ఁజెప్పుదురు. వేదమున) తరువాతఁబగటియందు దేజశ్శాలురయిన చంద్రాదులు సూర్యునియొక్క తేజస్సుచేత తేజోహీనులగుచున్నారు.

పురుచ్ఛేదఋషి-అత్యష్టిచ్ఛంద-ఇంద్రదేవత.

ర౫౮. ఐంద్ర యాహ్యుపనః పరావతో నాయమచ్ఛా విదథానీవ సత్పతిరస్తా
రాజేవ సత్పతిః। హవామహేత్వా ప్రయస్వన్త స్సుతే ష్వా పుత్రాసో
న పితరం వాజసాతయే మగ్ం హిష్ఠం వాజసాతయే॥

ఓ యింద్రా! దూరమునుండి యీసోమమువచ్చినట్లు నీవునుమావద్దకురమ్ము. ఈదేవయజనస్థానమునకు, సత్పురుషులగు ఋత్విజులను బాలించుయజమానునివలెను రమ్ము. గృహమునకురాజువచ్చినట్లును, రమ్ము. హవిసులను బట్టుకొన్నయాగకర్తలమగుమేము నిన్నుసోమరసములు అభిషవింపఁగానే కొడుకులు తండ్రినిబిలుచునట్లు అన్నలాభమునకుఁబిలుచుచున్నాము.

కేభబుషి-అత్యష్టిచ్ఛంద-ఇంద్రదేవత.

రగిగ. తమింద్రంజోహవీమి మఘువాన ముగ్రగ్ం సత్రాదధాన మప్రతిష్కుతగ్ం
శ్రవాగ్ంసి భూరి। మగ్ం హిష్మో గీర్భిరాచ యజ్ఞైయో వవర్త
రాయే నో విశ్వా సుపథా కృణోతు వజ్రీ।

గొప్పధనవంతుఁడు, అధికబలముగలవాఁడు, యథార్థముగా అధికబలములను గూర్చుకొన్నవాఁడు తిరస్కరింపశక్యముగానివాఁడు, నగునాయింద్రుని మాటిమాటికినేను (యాగకర్త) బిలుచుచున్నాను. మిగులదాతయగునట్టి, యజ్ఞాకుఁడయినట్టి, యింద్రుఁడు మాస్తుతులతో యాగాభిముఖుఁడై యున్నాఁడు. వజ్రాయుధముకల యింద్రుఁడుధనమునకై అన్నిమంచిమార్గములను జేయుఁగాక.

పురుచ్ఛేపబుషి-అతిశక్వరీచ్ఛంద-విశ్వేదేవదేవత.

శఒం. అస్తుశ్రౌషట్పురోగ్నిం ధియాదధ ఆను త్యచ్ఛర్దిర్దేవ్యం వృణీమహా
ఇంద్రవాయూ వృణీమహే యద్ధ్రక్షాణా వివస్వతే నాభాసన్దాయ
నవ్యసే। అధప్రనూన ముపయన్తి ధీతయో దేవాగ్ం అచ్ఛ సధీశ్తయఃఁ॥

నేను ఎదుట (ఉత్తరవేదియందు) అగ్నిని కర్మతోధరించుచున్నాను. (నిలిపినానని తా॥) అట్టిబలమును ద్యులోకమునుండి నాకభిముఖముగా రాఁగోరుచున్నాను. సూర్యునకు హవిస్సునుధరించియున్న క్రొత్తయజమానునకు యాగగృహమందుఁజక్కగా మూటఁగట్టి ధనములను ఏయింద్రవాయువులిత్తురో వారినట్టిని బిలుచుచున్నాము. కనుక ఈస్తుతియొక్కవినికిఁగలుగుటాక. తర్వాతమాకర్మలు తప్పక మిమ్మొందును. దేవతలకభిముఖముగాఁ బొందుటకునువలె మాకర్మలు వారిసమీపమును జేరుచున్నవి.

ఏవయామరుత్తుబుషి-అతిజగతీచ్ఛంద-మరుద్దేవత.

౧౨ ౩౨ ౩౧ ౨ ౩ ౧౨ ౩౧౨ ౩౧ ౨౩ ౧ ౨
ఋ౦. ప్రయోమహే మతయోయన్తు విష్ణవే మరుత్వతే గిరిజా ఏవయామరుత్
౧ ౨౪ ౩ ౧ ౨౪ ౩౧౨ ౩౧౩ ౩౧౨ ౩ ౧౨ ౩
ప్రశర్ధాయ ప్రయజ్యవే సుఖాదయే తవసే భన్దిష్టయే ధునివ్రతాయ
౧౨
శవసే॥

ఏవయామరుత్తు అనెడుబుషి యొక్క వాక్కునుండిపుట్టిన స్తుతులుమరుత్తుల తోఁగూడినట్టి మహాత్ముఁడవైనసీకును విష్ణువునకుఁజెందునుగాక మతియుఎక్కువగా యాగము లాచరించుటకును, సుందరమగు నాభరణములకుఁగాను, బలవంతులై నట్టి, స్తుతియాపయాగముగలట్టి మేఘములనుగదలించునట్టి, యెల్లపుడుగమనించు నట్టి, మరుత్తులసమూహముగలట్టి, యింద్రుని (స్తుతులు) చేరుంగాక.

అనానతఃపురుచ్ఛేదబుషి-అత్యష్టిచ్ఛంద-పావమానదేవత.

౩ ౨ ౩ ౧ ౨౪ ౩ ౨౫ ౩ ౧ ౨ ౩ ౧ ౩
ఋ౯౨. అయారుచా హరిణ్యా పునానో విశ్వాద్వేషాగంసి తరతిసయుగ్వభి
౨ ౩ ౨ ౩ ౧ ౨ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨౫
స్సూనరో న సయుగ్వభిః॥ ధారాపృష్ఠస్యరోచతే పునానో అరుషోహరిః
౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨౪ ౩ ౨ ౩ ౧ ౨
విశ్వామదూ౯పా పరియాస్యక్తుభిః సప్తాస్యేభిర్బుక్వభిః॥

వడకట్టంబడుచున్నసోమము పచ్చనిరంగుగల్గి ప్రకాశించుచున్న యీ ధారతో సకలశత్రువులను సూర్యుఁడు తనతోఁగలిసిన కిరణములతో చీఁకట్లను నశింపఁజేయునట్లు నశింపఁజేయుచున్నది. ప్రపంచమునకాధారమైన సోమధారకారుచుఁబ్రకాశించుచున్నది. వడకట్టఁబడుచు పచ్చనిదై సోమముప్రకాశించుచున్నది. ఏ సోమము రసమునుబీల్చుకొను నోర్లుకలట్టి, స్తుతులనుబొందుచున్నట్టి, తేజస్సులతోసర్వరూపములను (రూప=శరీరముగల సర్వవస్తువులనిత్వా॥) వ్యాపించుచున్నది.

నకులఋషి-ఉష్ణిచ్ఛందము-సవితృదేవత.

౩ ౩ఉ ౩ ౧ ౩ ౨ ౩ ౧ ౩క అర ౩ ౧ ౨ ౩ ౧ ౩ ౨
ర౬౩. అభి త్యం దేవగ్ం సవితారమోణ్యోః కవిక్రతు మర్చామి సత్యసవగ్ం
౩ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౧ అర ౩ ౧ ౨ ౩
రత్నధామభిప్రియం మతిం। ఊర్వ్యస్యామతిర్భా అదిద్యుత త్సవీమని
౧ ౨
హిరణ్యపాణిరమిమీత సుక్రతుః కృపా స్వ్ఃఁ॥

ప్రజ్ఞావంతుఁడు, రమణీయధనదాత, అతిప్రీతి కలవాఁడు, స్తుతింపఁ దగినవాఁడుఅయిన సూర్యదేవుని వాక్కుల వ్యాపారముతో (స్తుతులతోనని తా॥) పూజించుచున్నాను. ఏసూర్యుని కాంతి మీఁదుగా ప్రసరించినద్యులోక భూలోకములను దీపించుచున్నదో, ఏసూర్యుండుదయింపఁగా నన్నిఁటి కాంతి మిగుల ప్రకాశించునో, అట్టిశుభకర్మలాచరించునట్టి, బంగారు చేతులందుఁగలట్టి సవిత్రుఁదేవుఁడు (సూర్యుఁడు) కృపతో స్వర్గము నిమిత్తము ఈసోమము నింతమాత్రము కొలిచెను.(మితవాన్ అని అర్థము వాఁసిరి,)

పురుచ్ఛేపఋషి-అత్యష్టి-అగ్నిదేవత.

౩ ౧ అర ౩ ౧ ౨ ౧ ౨ ౩ ౧ అర ౩ ౧
ర౬౪. అగ్నిగ్ం హోతారం మన్యేదాస్వ్ నం వసోస్సూనుగ్ం సహసోజాత
౨ ౩ ౨ ౩ ౧ ౨ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨
వేదసం విప్రం న జాతవేదసం॥ య ఊర్ధ్వయా స్వధ్వరో దేవోదేవాచ్యా
౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౧ ౩ ౧ ౨
కృపా॥ ఘృతస్యభిష్టిమనుశుక్ర శోచిష ఆజుహ్వానస్య సర్పిషఃఁ॥

యజ్ఞములందు మొదట నియామకుఁడు లేక దేవతలను యాగములకుఁ బిలుచువాఁడును, అగ్నియని తలంతును. మఱియు ఉత్తమదాతయు, ప్రశస్తమైన (యందఱి) బలమునకుఁ బుత్రుఁడును, (అందఱుకలిసి బలముతో నరణులను రాపాడించి యగ్నినిదీయుదురు. గానబలమగ్నికి జన్మకారణమనితా॥) ప్రజ్ఞావంతుఁడును, మేధావియగుబ్రాహ్మణునివలె ఁబూజనీయుఁడును, అగునిన్నగ్నీ! స్తుతించుచున్నాను. ఏ

యగ్ని దేవుడు మంచియాగములు కలవాడును, దేవతలందు ఉన్నతమైనదయతో నుండువాడు, (వారికిహవిస్సులిచ్చి పోషించుననితా॥) దీపించు తేజస్సు కలవాడు, కఅగుచున్న నేతినిగాల్చుచు స్వీకరించువాడు (నగునగ్నిని స్తుతించుచున్నాను.)

గృత్సమదబుషి-అతిశక్వరీచ్ఛంద-ఇంద్రదేవత.

౩౩౧ ౩౪ ౩౧౩ ౩౩ ౩౩ ౩౩౩౧౩
తవత్యన్నర్యం నృపోZప ఇంద్ర ప్రథమం పూర్వ్యం దివిప్రవాచ్యం
౩౩ ౩ ౩౩౩ ౧౩౩ ౧౩౩ ౧౩౩౩౩ ౩౩ ౧౩
కృతం। యో దేవస్య శవసా ప్రారిణా అసురిణన్నపః భువో విశ్వ
౩౧ ౩౩౧౩ ౩౧ ౩౪ ౩౧౩ ౩౪
మభ్య దేవమోజసా విదేమూర్జగ్ం శతక్రతుర్వేదిషం॥

ఓ యింద్రా! నరులకు మేలుచేయుటకై, మొదటిది పూర్వకాలము నఁబుట్టినది, యగుసీవ్రచేసిన యాకర్మ స్వర్గసుందు దేవతలచేత ఁగొనియాడఁబడుచున్నది. (అదేదం చేను) జయశీలుఁడయినయసురుని ప్రాణమునుహింసించుచు నీవుఉదకములను (వాఁ డదివఱకునరికట్టిన వాటిని) భూమిపైవర్షముగాఁగారించుట యనునది (కొనియాడఁబ డినది) అట్టియింద్రుఁడు సర్వత్రవ్యాపించిన చీఁకటిస్వరూపుఁడయిన యసురుని దన బలముతోఁదిరస్కరించుఁగాక. (చీఁకటినే అసురుఁడనితా॥) ఇంద్రుఁడుబలమును గలి గించుఁగాక. (హవిస్సులరూపమైన) అన్నమును గలిగించుఁగాక.

చతుర్థాధ్యాయ ద్వాదశఖండముతో ఐంద్రీపర్వము సమాప్తము.

పవమాన కాండము.

౫ అధ్యాయము.

౧. ఖండము.

ఈ యధ్యాయమున సోమస్తుతి చెప్పఁబడును.

౧ మొ॥ ౮౮ వరకు గాయత్రీచ్ఛందము-అధ్యాయమంతయు సోమదేవత.

అమహీయుఋషి.

౮౬. ఉచ్చా తే జాతమన్ధసో దివి సద్భూమ్యా దదే। ఉగ్రగ్ం శర్మ మహిశ్రవః॥

నీసంబంధమైన రసముయొక్కజన్న ఉచ్చస్థానమునఁగల్గెను. ద్యులోకమందున్న అధికమయినసుఖమును గొప్పయన్నమును భూమిస్వీకరించినది. (తీసికొన్నది అనఁగాభూమిమీఁద నున్నవారనితా॥)

మధుచ్ఛందఋషి-గాయత్రీచ్ఛంద-సోమదేవత.

౮౭. స్వాదిష్ఠయా మదిష్ఠయా పవస్వ సోమధారయా। ఇన్ద్రాయ పాతవే సుత॥

ఓ సోమమా! యింద్రుఁడు పానముచేయుటకై యభిషవిం (=పిండిన) బఁబడిన దానవగుచు మిక్కిలిరుచిగలిగి మదమును అధికముగాఁ గలిగించు ధారతోఁ గారుము.

భృగుర్వారుణిఋషి.

౮౮. వృషా పవస్వధారయా మరుత్వతే చ మత్సరః విశ్వాదధాన ఓజసా॥

ఓ సోమమా! నీవువర్షముకురిపించు దానవగుచు ధారతో మరుత్తులతోఁ గూడినయింద్రునికై (ద్రోణకలశములోనికి) నీతేజస్సుతో సకలధనములు (స్తుతికర్తల) కిచ్చుచు మదముకలిగింపఁగారుము.

అమహీయుబుషి.

౨౬-౯. యస్తేమదో వరేణ్యస్తేనా పవస్వాన్ధసా। దేవావీరఘుశఙ్ం సహా॥

ఓ సోమమా! దేవతలంగోరునట్టి, రాక్షసులంజంపునట్టి, అందఱుగోరఁదగినట్టి మదముగలిగించు నేరసముగలదో యాదరింపఁదగిన యూరసముతోఁగారుమా!

త్రితబుషి.

౨౭౦. తిస్రోవాచ ఊదీరతే గావో మిమన్తిధేనవః। హరి రేతి కనిక్రదత్॥

మూఁడువిధములయిన (ఋగ్యజుస్సామ) వాక్కులను (ఋత్విజులు) బిగ్గఱగా గానముచేయుచున్నారు. ధేనువులు ఆశీరముతో (సోమములోకలుపునట్టి పాలుపెఱుగులకుఁబేరు.) ధ్వనించుచున్నవి. (అనఁగాపాలుతీసుకొమ్మని యఱచుచున్నవి.) పచ్చనికాన్తిగల సోమరసముధ్వనించుచు (కలశమున) పడుచున్నది.

కశ్యపబుషి.

౨౭౧ ఇంద్రాయేందో మరుత్వతే పవస్వ మధుమత్తమః। అర్క-స్యయోనిమాసదం॥

ఓ సోమమా! మిగులమాధుర్యముకలిగి నీవుపూజనీయమయిన యాగస్థానమునుజేరుటకు మరుత్తులతోఁగూడిన యింద్రునినిమిత్తము కారుము.

జమదగ్నిఋషి.

ర 2-3. అసావ్యగం శుర్మదాయాపున దక్షోగిరిష్ఠాఃl శ్యేనో న యోనిమాసదత్

పర్వతమందుఁబుట్టిన సోమము (లతయనితాl) మదముకొఱకు ఁబిండఁబడినది. ఉదకములందు వృద్ధిపొందినది. జేగయెట్లు (అడవిలోఁదిరి గితిరిగి) స్వస్థానమును జేరునట్లు ఈసోమము స్వస్థానమును (ద్రోణకలశములో) జేరుచున్నది.

ధృష్టచ్యుత (ఆగస్త్య) ఋషి.

ర 23. పవస్వ దక్షసాధనో దేవేభ్యఃపీతయే హరేl మరుద్భ్యో వాయవేమదఃl

పచ్చనిదానవయిన-లేక-పాపహారివైన ఓ సోమమా! బలమునకు సాధనమయి మదమును గలిగించునీవు ఇంద్రాదిదేవతల పానముకొఱకుఁగారుము. అట్లేమరుత్తుల (పానము) కొఱకు వాయువు (పానము) కొఱకునుగారుము.

అసిత దేవలులుఋషులు.

ర 24. పరిస్వానో గిరిష్ఠా పవిత్రే సోమో అక్షరత్l మదేషు సర్వధా అసిll

ఈసోమము పర్వతమందుండినది. (తర్వాత) పిండంబడికార్చఁబడుచునే పవిత్ర మందు (వడకట్టుటకు) కారుచున్నది. సోమమా! నీవుస్తుతించువారి కన్నివిధముల సాయపడుదువు.

పూర్వోక్తఋషి.

ర 25. పరిప్రియా దివఃకవివచ్యాంసి నప్త్యోహితఃl స్వానైర్యాతి కవిక్రతుఃll

మేధావియై లోపలప్రజ్ఞకలసోమము అధిసవణఫలకములందు (రసముదంచి కార్చుటకుపయోగించు తాతిపలకలు) ఉంచఁబడెను. అదిద్యులోకమునకు ప్రియమైన శిలలనుగూర్చి అధ్వర్యుఁడు మొదలగువారితో నడచుచున్నది.

పంచమాధ్యాయమున ప్రథమఖండము పూర్ణము.

—:o:—

౫ అధ్యాయము.

౨ ఖండము.

శ్యావాశ్వబుషి-గాయత్రీచ్ఛంద-సోమదేవత.

౮౭౬. ప్రసోమాసో మదచ్యుతః శ్రవసే నో మఘోనాం। సుతా విదథే అక్రముఃll

సోమములు మదముస్రవింపఁజేయుచు, అభిషవింపఁబడినవై యాగముచేయు చున్న మనయాగమందు నన్నమునకై ప్రవర్తించుచున్నవి.

ప్రతబుషి.

౮౭౭. ప్రసోమాసో విపశ్చితోఽపోనయన్త ఊర్మయః। వనాని మహిషా ఇవll

మేధావంతములగు సోమములు పాత్రములకు నీటికెరటములవలె జేరుచున్నవి. గొప్పమృగములు వనములనుజేరునట్లు చేరుచున్నవి. (ఒకఉపమానము తనచోటినుండి నడచుటకు రెండవది పవిత్రముమీఁదఁబడుటకును అనితా॥)

అమహీయుబుషి.

౮౭౮. పవస్వేందో వృషా సుతః కృధీనోయశసో జనే। విశ్వా అప ద్విషోజహిll

ఓ సోమమా! అభిషవింపఁబడి తడుపుచు నీవు (ధారతో) కారుము. దేశము నందు మమ్మునుగీర్తిమంతులనుగాఁ జేయుము. శత్రువులనండఁజని జంపుము.

భృగుబు షి.

౬౭. వృషాహ్యసి భానునా ద్యుమ్నం త్వాహావామహే। పవమాన స్వర్దృశం॥

ఓ సోమమా! (కోరినకోర్కెల) వర్షించుచున్నదానవు. కనుక వడకట్టఁబడు చున్న సోమమా! సర్వమునుజూచుచున్నట్టి, తేజస్సుతోఁబ్రకాశించుచున్నట్టి, నిన్ను యజ్ఞములలో ఆహ్వానించు (=పిలుచు)చున్నాము.

కశ్యపబుషి.

౬౮. ఇందుః పవిష్ట చేతనః ప్రియః కవీనాం మతిః। సృజదశ్వం రథీరివ॥

ప్రజ్ఞను గలిగించునది (దేవతలకు) ప్రియమైనది యగుసోమము స్తుతికర్తల స్తవములతోఁగారుచున్నది. రథికుఁడు అశ్వమును వదులునట్లు అనఁగాఁబరువెత్తించు నట్లు తనలోఁదరంగమును లేకప్రవాహమును వదలుచున్నది. (పుట్టించుచున్నది.)

కశ్యపబుషి.

౬౯. అసృక్షత పవాజినో గవ్యా సోమా అశ్వయా। శుక్రాసోవీర యాశవః॥

బలవంతములు, వేగవంతములు (అనఁగా వేగమును బలమును బుట్టించునవని తా॥) నగుసోమరసములు గోవులంగోరి యశ్వములంగోరి (ఋత్విజుల చేత) గార్చం బడెను.

నిధ్రువి (కాశ్యప) ఋషి.

ఋ౩. ౧౩ ౩౧౦ ౩ ౩౧౦ ౩ర పవస్వ దేవ ఆయుషగింద్రం గచ్ఛతు తేమదః। ౩౧౦౩ ౩౧౦ ౩ర ౩౧౦౩ వాయుమారోహ ధర్ణసా॥

ఓ సోమమా! ప్రకాశించుచున్ననీవు (ధారగా) కారుము. నీమదమువచ్చి కుండ నింద్రుని జెందుఁగాక. నీవుధారకట్టిన రసముతో వాయువిూఁద ఁగూర్చుం డుము.

అమహీయఋషి.

ఋ౩. ౧౩ ౩౩౧ ౩ర౩ ౩ ౧౩ పవమానో అజీజన ద్దివశ్చిత్రం నతన్యతుం। జ్యోతిర్వైశ్వానరం ౩ ౩ బృహత్॥

సోమము గొప్పదయిన వైశ్వానరమను పేరుగల తేజస్సును ద్యులోకమునందు బుట్టిన చిత్రమయినఘిడుగునువలెను బుట్టించెను.

కాశ్యపఋషి.

ఋ౪. ౧౩౩ ౩ ౩ ౧౩౩ ౧ ౩ ౩౧౩౩ ౧ ౩ ౩౧౩ పరిస్వానాస ఇన్దవో మదాయ బర్హణాగిరా। మధో అర్షన్తిధారయా॥

అభిషవింపంబడుచున్నవి, దీపించునవి, గొప్పదగుస్తుతివాక్కుచేత మదముం గలిగించునవియగు సోమములు ధారతోఁగూడ దేవతలమదముకొఱకు (దశాపవిత్ర మునుండి) కారుచున్నవి. (దశాపవిత్రము=వడపోతవస్త్రము.)

కాశ్యపఋషి.

ఋ౫. ౧౩౧౩ ౩ ౩౧ ౩ర౩౧ ౩ర౩ ౩౧ ౩ర ౩౧౩ పరిపాస్యేషాం దత్కవిః సిన్ధోరూర్మా వధిశ్రితః। కారుంబిభర్త్యురుస్పృహా॥

మేధావియు, సముద్రకెరటము నందాశ్రయించినదియు, అనేకులచేతం గోరం బడిన స్తుతికర్తను బోషించునదియు నగు సోమము ప్రవించుచున్నది. (కారుచున్నది)

పంచమాధ్యాయ ద్వితీయ ఖండము సమాప్తము.

౫ అధ్యాయము.

3 ఖండము.

అమహీయుఋషి-గాయత్రీచ్ఛంద-సోమదేవత.

ఋ౯౬. ఉపోషు జాతమపురం గోభిర్భగ్ం పరిష్కృతం। ఇందం దేవా అయాసిషుః॥

చక్రగాబుట్టి యుదకములను బ్రేరించునట్టి, శత్రువులను భంగపఱచునట్టి. ఆవుపాలతో నలంకరింపఁబడినట్టి, సోమమును ఇంద్రాదిదేవతలు పొందుచున్నారు.

పూర్వోక్తఋషి.

ఋ౯౭. పునానో అక్రమీదభి విశ్వా మృధో విచర్షణిః॥ శుమ్భన్తి విప్రం ధీతిభిః॥

(సర్వమును) జూచునట్టి సోమము శత్రువులనందటిని (కాలితో) నణఁగఁద్రొక్కుచున్నది. ఆట్టిమేధావంతమయిన సోమమును శుద్ధులతో నలంకరించుచున్నారు.

జమదగ్నిఋషి.

ఋ౯౮. ఆ విశన్కలశగ్ం సుతో విశ్వా అర్షన్నభిశ్రియః ఇందు రింద్రాయ ధీయతే॥

అభిషవింపంబడిన సోమము (ద్రోణ) కలశమందుఁబ్రవేశించెను. (సోమము సంగ్రహించు కలశమునకు ద్రోణనామము) సంపదలన్నిటిని అంతటినుండి పొందించుచు దీప్తించు సోమము ఇంద్రునికై (దశాపవిత్రమందు) ఉంచఁబడుచున్నది.

ప్రభూవసుబుషి.

ఋక్. ౧ ౨ 3 ౨ 3 ౧ ౨ 3౧ ౨ 3క ౨ర 3 ౨ ౧ ౨ 3౧
అసర్జిరథ్యో యథా పవిత్రేచ మోక్షి సుతః। కార్ష్మన్ వాజీ
౨ర
న్యక్రమీత్॥

రథమునకుఁ దగిన గుఱ్ఱము ఎట్లు విడువంబడెనో యట్లు (అభిషవణఫలకముల మీఁద) అభిషవింపఁబడిన సోమము పవిత్రమందువిడువంబడెను. (అనఁగా ఱాళ్లతోఁ బిండినతర్వాత వడపోత వస్త్రముమీఁదఁబోసినారనితా॥) వేగవంతమైనయట్టి సోమము యుద్ధమందు బాగుగాఁ బవర్తిల్లుచున్నది.

మేధ్యాతిథిబుషి.

ఋక్. ౨ఉ 3 ౧ ౨ర 3 ౨ 3 ౨ 3 ౧ ౨
ప్రయద్ధావో న భూణ్యా స్త్వేషా అయాసో అక్రమీ:। ఘ్నన్తః
౨ 3 ౨ఉ 3 ౧ ౨
కృష్ణా మ పత్వ్యం॥

త్వరగలవి, దీపించునవి, గమనించునవి, నల్లని చర్మమును త్రోసివేయుచున్నవి. (రసముకారి తొక్క మిగిలిపోవుచున్నదనితా॥) యునగుసోమములు గోవులుదక ములంగూర్చి (వచ్చిపడునట్లు) యజ్ఞమునకు వచ్చిపడుచున్నవి.

నిధ్రువిబుషి.

ఋక్. ౩౧ ౨ 3 ౧ ౨ ౩౧ ౨ 3 ౨ ౩౧ ౨ర
అపఘ్న న్పవసే మృధః క్రతునిత్యోనుమత్సరః। నుదస్వా దేవ
3 ౧ ౨
యుంజనం॥

ఓ సోమమా! మదముకలిగించునట్టి యే నీవు శత్రువులను జంపుచు మాకు యాగమును గలిగించుచు (గారుచున్నావో ఆ నీవు దేవతలనుగోరని నరుని ద్రోసివేయుము.

నిధ్రువిబుషి.

ఋ౯౩. అయాపవస్వధారయా యయా సూర్యమరోచయః। హిన్వానో మానుషీర్
రపగ॥

మనుష్యులకు మేలుచేయు నుదకములను బుట్టించుచు నీవు ఓ సోమమా! యే ధారతో సూర్యునింబ్రకాశింపఁజేసితో ఆధారతో కారుము.

అమహీయుబుషి.

ఋ౯౩. సపవస్వయ ఆవిధ్దేన్ద్రం వృత్రాయ హన్తవే॥ వవ్రివాగ్ంసం మహీరపః॥

ఓ సోమమా! యే నీవు గొప్పవగునుదకములను అడ్డుపెట్టియున్న వృత్రునిం జంపుటకు నింద్రుని రక్షించితివో, యా నీవు ధారతోఁగారుము. (అనఁగా వర్షము కురియకుండఁజేసిన వృత్రుని నింద్రుఁడు సోమపానమదమెక్కి-యే చంపెననితా॥)

అమహీయుబుషి.

ఋ౯౪. అయావీతో పరిస్రవ యస్త ఇన్దో మదేష్వా। అవాహన్నవతీర్నవ॥

ఓ సోమమా! యీరసముతో (నింద్రుని) భక్షణముకొఱకుఁగారుము. ఏరసము యుద్ధములందుఁ దొంబదితొమ్మిది శంబరుని కోటలను బడఁగొట్టెనో, (అనఁగా దీనిఁద్రావిమదించి యింద్రుఁడు కొట్టెననితా॥)

ఊర్ధ్వబుషి.

ఋ౯౫. పరిద్యక్షగ్ం సనదగ్నిం భరద్వాజంనో అన్ధసా। స్వానో అర్షపవిత్రఆ॥

దీపించునట్టి, యివ్వఁబడుచున్న ధనముగలట్టి, బలమును అన్నముతోఁగూడ సోమము మాకు నంతటనిచ్చుఁగాక. ఓ సోమమా! యభిషవింపంబడుచున్న నీవు పవిత్రమందు నభిముఖముగాఁగారుము.

ఇట్లు వంచమాధ్యాయ తృతీయ ఖండము పూర్ణము.

౫ అధ్యాయము.

౪ ఖండము.

మేధ్యాతిథిఋషి-గాయత్రీచ్ఛందము-సోమదేవత.

౧౨ ౩౨ ౩ ౧౨౩ ౨ ౩ ౧ ౨౫౩ ౨ ౧ ౩౪
౪౯. అచిక్ర దద్వృషా హరిర్మహాన్ మిత్రోనదర్శతఃl సగ్ం సూర్యేణ
దిద్యుతేl

(కోర్కెల) వర్షించునది, ఆకుపచ్చని రంగుగలది, పూజ్యమయినది, స్నేహితునివలెఁ జూడందగినదియగు నే సోమము ధ్వనించుచున్నదో (కలశములోఁగారుచున్న చప్పుడనితాll) ఆ యీ సోమము సూర్యునితోఁగూడఁ బ్రకాశించుచున్నది.

భృగుఋషి.

౨౩౧౨ ౩ ౨౩ ౧౨ ౩౧ ౨ ౩౧
౫౦. ఆతేవక్షం మయోభువం వహ్నిమద్యా వృణీమహేll పాన్తమా
౨౩౧ ౨
పురుస్పృహాంll

ఓ సోమమా! (యాగకర్తలమయిన) మేము నీసంబంధమైనది, సుఖమును గలిగించునది, ధనాదులను గలిగించునది, రక్షించునది, పలువురు కోరందగినదియు నగు బలమును ఈ యాగదినమందు మాకభిముఖముగాఁగోరుచున్నాము.

ఉచథ్యబుషి.

౪౯౫. అధ్వర్యో అద్రిభిః సుతగ్ం సోమం పవిత్రే ఆనయ। పునాతీన్ద్రాయ పాతవే॥

ఓ యధ్వర్యుడా! శిలలతోనభిషవింపబడిన సోమమును పవిత్రమందుజేర్చుము. ఇంద్రుని పానముకొఱకు వడకట్టుము.

అవత్సారబుషి.

౪౯౬. తరత్సమన్దీ ధావతి ధారా సుతస్యాన్ధసః। తరత్సమన్దీ ధావతి॥

దేవతలను మదింపజేయునట్టి యాసోమము స్తుతికర్తలను బాపములనుండి తొలగించుచు గలశములోనికిఁ బోవుచున్నది. అభిషవించిన సోమధార పాపమునుండి తొలఁగించి ఊర్ధ్వలోకమును (స్తుతికర్తను) జేర్చును.

నిధ్రువిబుషి.

౪౯౭. ఆపవస్వ సహస్రిణగ్ం రయిగ్ం సోమసువీర్యం। అస్మే శ్రవాగ్ంసి ధారయ॥

ఓ సోమమా! నీవు అనేకములైన సామర్థ్యములతోఁగూడిన ధనమును అభిముఖముగాఁగార్చుము. మాయందు నన్నములఁగలిగించుము.

నిధ్రువిబుషి

౪౯౮. అనుప్రత్నాస ఆయవః పదంనవీయో అక్రముః రుచేజనన్త సూర్యం॥

పురాతనములగు గుఱ్ఱములుకొన్ని నూతనమగుమార్గమును అనుసరించి పోవుచున్నవి. కాన్తి కొఱకు సూర్య్యనింబుట్టించుచున్నవి. (అనఁగా సోమలతలు గుఱ్ఱాలవంటివని, దానిరసము సూర్య్యని వంటిదని దానినాలతలు పుట్టించినవనితా॥)

భృగుబుషి.

౫౦౨ అశ్వాసోమ ద్యుమత్తzమోభి ర్ద్రోణాని రోరువత్॥ సీదన్యో నో వనేష్వా॥

ఓ సోమమా! మిగులకాన్తిగల నీవు ద్రోణకలశముంగూర్చి మాటిమాటికి ధ్వనించుచు (అనేకమార్లు కలశములోఁ బోయుటవల్ల బహువచనము-కాని-కలశము ఒక్కటే) కోరఁదగిన యాగగృహమందుం డుటకురమ్మా.

కశ్యపబుషి.

౫౦౩. వృషా సోమ ద్యుమాగ్ం అసివృషా దేవ వృషవ్రతః॥ వృషాధర్మాణి దధ్రిషే॥

ఓ సోమమా! (కోరెక్కల) వర్షించునట్టి నీవు కాన్తికలదాన వగుచున్నావు. ప్రకాశించుదానా! వర్షించునీవు వర్షమును గురియించుపనిలో నున్నావు. వర్షించు నీవు దేవమనుష్యులకు హితవయిన కర్మలను ధరించుచున్నావు. అనఁగా దేవకర్మలు మనుష్యకర్మలు సోమమునాధారము చేసికొని ప్రవర్తించుననితా॥)

కశ్యపబుషి.

౫౦౪. ఇషేపవస్వ ధారయా మృజ్యమానో మనీషిభిః। ఇన్దో రుచాభి గా ఇహి॥

ఓ సోమమా! ఋత్విజులచేత శోధింపఁబడిన నీవు మాయన్నముకై ధారతోఁ గారుము. ప్రకాశించునన్నముతో బశువులను బొందుము.

అసితబుషి.

౫౦౫. మన్ద్రయాసోమ ధారయా వృషాపవస్వ దేవయుగ్ అవ్యా వారేభి రస్మయుః॥

సోమమా! పర్షించుసీవు దేవతలను గోరునట్టి మముఁ గోరునట్టి దానవై గొల్తైవెండ్రుకల (వస్త్రము) ద్వారా మదముఁగలిగించు ధారతోఁగారుము.

కవిబుషి.

౫౦౬. అయాసోమ సుకృత్యయా మహాన్నన్నభ్యవర్ధథాఃమన్దాన ఇన్ద్వ్పాయుసే॥

సోమమా! యీచక్కని సంస్కారములతోఁ బూజనీయమవై దేవతలకొఁ అకు వృద్ధిపొందుము. హర్షించుచు వృషభమువలె వర్తించుచున్నావు. (అనఁగా వృషభమువలె ధ్వనించుచున్నావనితాత్పర్యము)

జమదగ్నిబుషి.

౫౦౭. అయం విచర్షణి హితః పవమాన స్సచేతతిహిన్వాన ఆప్యంబృహత్॥

విశేషదర్శనము గలట్టి, (పాత్రమందు) ఉంచఁబడినట్టి, వడకట్టఁబడినట్టి యీ సోమము ఉదకములందుఁబుట్టిన గొప్పదయిన యన్నమును గలిగించుచు నందఱి చే నెఱుంగఁబడుచున్నది.

అయాస్యబుషి.

౫౦౮. పరిసఖిందో మహాతున ఊర్మిం నబిభ్రదర్షసిఅభిదేవాగ్ం అయాస్యగ్॥

స్రవించుచున్నసోమమా! నీవువాకు గొప్పధనమునకై బాగుగా స్రవించుచున్నావు. ఈ (యయాస్య) ఋషి నీతరంగమును ధరించుచు దేవతలను బూజింపఁదలఁచుచున్నాఁడు.

అమహీయఋషి.

౫౦౯. అపఘ్నన్ పవతే మృధోఽప సోమో అరాత్యాः।
గచ్ఛన్నింద్రస్య నిష్కృతిం॥

సోమము శత్రువులను జంపుచు, (ఇతరుల) ధనములను దీసికొను వారినిన్నిచంపుచు, నింద్రుని స్థానమునకుఁజేరుచు ధారగాఁ గారుచున్నది.

ఇట్లు పంచమాధ్యాయ చతుర్థఖండము పూర్ణము.

—:o:—

౫ అధ్యాయము.

౫ ఖండము.

భరద్వాజాదులేడ్గురుఋషులు-బృహతీచ్ఛంద-సోమదేవత.

౫౧౦. పునానస్సోమ ధారయాపో వసానో అర్షసి।
ఆరత్నధా యోనిమృతస్య సీదస్యుత్సో దేవో హిరణ్యయः॥

ఓ సోమమా! శుద్ధిచేయుదానవై యుదకములతోఁగలసి ధారగాఁ బ్రసరించుచున్నావు. (కలశములోనికసి తా॥)రమణీయధనము లిచ్చుదానవగు నీవు యజ్ఞస్థానమును జేరుచున్నావు. ప్రకాశించుచు సోమము కారుచు (దేవతలకు) హితము రమణీయమునగు చున్నది. (బంగారు కాన్తిగనిన బాగుండును)

ఋష్యాదులుపూర్వవత్తు.

ఖం౧౧. పరీతో షించతా సుత గ్ం సోమో యఉత్తమగ్ం హావిగ్ఱ। దధన్వా
గ్ంయో నరోప్య అప్స్వ౩న్తరా సుపావ సోమ మదిభ్యఃఖ॥

ఓ ఋత్విజులారా! అభిషవించిన సోమము నిచ్చటినుండి కొనిపోయి (వసతీవరీయను నుదకములలోఁ) గలుపుఁడు. ఏ సోమము ఉదకములందు లేక అంతరిక్షమందు నడచుచున్నదో ఆసోమమును అధ్వర్యుఁడు శిలలతోఁబిండెను. (దానిని నీటిలోఁ గలుపుఁడని యన్వయము.)

అత్రిఋషి-ఛందోదేవతలుపూర్వవత్తు.

ఖం౧౨. ఆసో మస్వినో అదిభిస్సిరో వారాణ్యవ్యయా। జనోనపురి చమోవ్యే
ర్విశద్ధరిఃసదో పనేషు దధిరేఖ॥

ఓ సోమమా! శిలలచేత నభిషవింపఁబడుచున్న నీవు గొట్టెబొచ్చు (తోఁజేసిన దారములను) తిరస్కరించి (అనఁగాదాటి) యెదుగుగాఁగారుచున్నావు. ఆకుపచ్చని రంగుగల ఆసోమము అధిషవణ (=పిండుట) ఫలకములమీఁదనున్న కలశములోనికి మనుష్యుఁడు తనయింటికిఁ జేరునట్లు జేరుచున్నది. అట్టినీవు కట్టతోఁజేసిన పాత్రలందు వాసముచేయుచున్నావు.

విశ్వామిత్రఋషి-ఛందోదేవతలుపూర్వవత్తు.

ఖం౧౩. పరిసోమ దేవవీతయే సిన్ధునఁ పిప్యే అర్ణసా। అగ్ంశోఃపయసా మది
రోన జాగృ విరచ్ఛాకోశం మధుశ్చుతం॥

ఓ సోమమా! నీవు దేవతలు భక్షణముకొఱకు ఉదకముతోఁదృప్తినొందుచు

న్నావు. (నీటిలోఁగలియుచున్నదనితా॥) సముద్రము నీటితోఁదృప్తినందునట్లు (అనఁ గానిండినట్లనితా॥) మదమునుగలిగించునట్టి, (అయినను) జాగ్రతనుగలిగించు స్వభావముగలట్టి, సోమలతయొక్క రసముతోఁగారుచు ద్రోణకలశమున మధుర రసము నింపుచుఁజేయుచున్నావు.

ఋష్యాదులు పూర్వవత్తు.

౫౧౮. సోమ ఉపాణ్మ సోతృభిరధిష్ణు భి రవీనాం॥ అశ్వయేవ హరితాయాతి
ధారయా మంద్రయాయాతి ధారయా॥

పిండునట్టి పురుషులచేతఁ బిండఁబడుచున్న సోమము గొట్రెలయొక్క పొడవయిన వెండ్రుకలద్వారా బయటవెడలుచున్నది ఆడుగుర్రమువంటి ధారతోనడుచుచున్నది. మదముకలిగించుధారతో (ద్రోణ) కలశమునఁజేయుచున్నది

ఋష్యాదులు పూర్వవత్తు.

౫౧౯. తవాహగ్ం సోమరారణ సఖ్య ఇన్దో దివే దివే॥ పురూణి బభ్రోని
చరన్తి మామవ పరిధీగ్ం రతితాగ్ం ఇహి॥

సోమమా! నీస్నేహమునందు నేను ప్రతిదినమును విహరించు చున్నాను. బూడిదరంగు సోమమా! అనేకరాక్షసులు నీసఖ్యముగలిగియున్న నను బాధించుచున్నారు ఆరాక్షస్సులనుగూర్చి రమ్ము. (నశింపఁజేయుమనితా॥)

వశిష్ఠఋషి.

౫౨౦ మృజ్యమాన స్సుహస్త్యా సముద్రే వాచమిన్వసి। రయిం పిశంగం
బహుళం పురుస్పృహం పవమానాభ్య ర్షసి॥

నుంచిశ్లేష్మకల (అనగా శ్లేష్మజోడించి రసముపిండబడెననితా॥) సోమమా! వడకట్టబడిన నీవు అంతరిక్షమున లేక కలశమందు ధ్వనినిజేయుచున్నావు. వడకట్టుచున్న సోమము బంగారు మొదలయిన విస్తారమైన అనేకులు కోరదగినట్టి ధనమును (స్తుతికర్తల) కిచ్చుచుగారుచున్నది.

విశ్వామిత్రఋషి.

౫౧౭. అభిసోమాస ఆయవః పవన్తే మద్యం మనం। సముద్రస్యాధి విష్టపే
మనీషిణో మత్సరాసో మదచ్యుతః॥

నడచుస్వభావముగల సోమములు మదముగలిగించు రసమును అంతరిక్షమున నున్నత స్థలమునందుగార్చుచున్నవి. లేక కలశోపరి స్థానమందుగార్చుచున్నవి. (ఆసోమములు) మనస్సునకిష్టములు మదకరములునగుచు మదముకలిగించు రసమును కార్చుచున్నవి.

కాశ్యపఋషి.

౫౧౮. పునాన సోమ జాగృవిఖ్యా వీరైః పరిప్రియః త్వం విప్రో అభవోz
రిగిరస్తమమధ్వా యజ్ఞం మిమిక్షణగ॥

సోమమా! జాగ్రత్తతోనుండు స్వభావముకలదానవు, ప్రీతిం గలిగించుదానవు నగునీవు వడకట్టబడుచు గొప్పవెండ్రుకలద్వారా కారుచున్నావు. అంగిరస వంశ్యులలో శ్రేష్ఠమయినట్టి, మేధగలట్టి నీవు పితృదేవతల నడిపించుదాన వగుచున్నావు. ఆనీవు మాయజ్ఞమును మధురరసముతో దడుపదలంచుచున్నావు.

జమదగ్నిఋషి.

౫౯౮. ఇంద్రాయ పవతే మదగ సోమో మరుత్వతే సుతః సహస్రధారో
అత్యవ్యా మర్షతి తమీ మృజన్త్యాయవః॥

మదముగలిగించునట్టి, అభిషవించిన సోమము మరుత్తులతోఁగూడిన యింద్రుని కొఱకు స్రవించుచున్నది. తర్వాతనేక ధారలతోఁగూడిన సోమము గొఱ్ఱెబొచ్చు తోనిర్మించిన వస్త్రమునుదాటి కారుచున్నది.

వశిష్ఠఋషి.

౫౯౯. పవస్వ వాజసాతమోఽభి విశ్వాని వార్యా। త్వగం సముద్రిః పరిధమే
విధర్మం దేవేభ్యః సోమ మత్సరః॥

ఓ సోమమా! కోరఁదగినస్తోత్రముల నన్నిఁటినిగూర్చి అన్నమును గలిగించు నట్టి నీవు కారుము సోమమా! దేవతలకు మదముగలిగించునది, చలువగలిగించు నది, విశేషముగాఁ బోషించునదియునగు నీవు ముఖ్యము శ్రేష్ఠమునగు యజ్ఞమందు దేవతల కొఱకుంగారుము.

వశిష్ఠఋషి.

౫౯౧. పవమానా అసృక్షత పవిత్రే మతిధారయా। మరుత్వన్తో మత్సరా
ఇంద్రియా హయా మేధామభిప్రయాగ్ంసిచ॥

వడపోయంబడుచున్న సోమములుతనధారతోఁబవిత్రమునుదాటి మరుత్తులతో (వాయువులు)ఁగలిసినవియు, మదమునుగలిగించునవియు, యిందు)నకు ఁబ్రియము

లు నగుచుఁగారుచున్నవి. స్తుతినిఅన్నమును గలిగించునవై యాగమంకు నడచుచున్న వి. (రసము తీసి కలశములలోనికి ఋత్విజులు తీసికొని పోవుచే వాటి నడక.)

ఇట్లు పంచమాధ్యాయపంచమఖండము సమాప్తము



౫ అధ్యాయము.

౬ ఖండము.

ఉశనఋషి-త్రిష్టుప్ఛంద-సోమదేవత.

౫౨౫. ప్రతుద్వివ పరికోశం నిషిద నృభిః పునానో అభివాజమర్ష। అశ్వం
నత్వా వాజినం మజ్యయన్త్సోఽచ్ఛా బర్హిర్న యంత్సి॥

ఓసోమమా! శీఘ్రముగా నడువుము. దోణకలశమందు నివసించుము. నాయకులచే వడపోయఁబడి, యన్నమును (యజమానునకు) ఁగలిగించుము. యుద్ధమునుగూర్చి యశ్వమును (చేతితో)తుడుచునట్లు నిన్ను తుడుచుచున్నారు ఆసోమమును శోధించుచు యా-గమునకు తాళ్ళ వలెఁబూడవులైనవేళ్ళతో (ఆధ్వర్యుఁడు మొదలగువారు) పట్టుకొని పోవుచున్నారు.

వృషగణుఁడు (వాసిత) ఋషి-ఛం-దే-ప్ర-ర్వతు

౫౨౬. ప్రకావ్య మృశనే వబ్రువాణో దేవో దేవానాం జనిమావివక్తి। మహీ
వ్రితః శుచిబన్ధుః పావకః పదా వరాహో అభ్యేతి రేభన్॥

ఉశనఋషివలె స్తోత్రమును బఠించుచున్న స్తుతికర్త (ఈవృషగణుఁడు) ఇం

దాస్యుల జన్మములను బాగుగఁబ లుకుచున్నాఁడు. అనేక కర్మలుగలవై, దీపించు తేజస్సుగలిగినవై, పాపముల శోధించుచు శ్రేష్ఠమయిన (అభిషవ) దినముకల సోమము ధ్వనించుచుఁ బాత్రములందుఁ జేరుచున్నది.

పరాశరఋషి-ఛందోదేవతలు పూర్వసమములు.

౫౭ర. తిస్రో వాచ ఈరయతి ప్రవహ్నిర్ఋతస్య ధీతిం బ్రహ్మణో మనీషాం।
గావో యన్తి గోపతిం పృచ్ఛమానాః సోమం యన్తి మతయో వావశానాః॥

యాగకర్త (ఋగ్యజు స్సామములని) మూఁడు విధముల వాక్కులను బేరించుచున్నాఁడు. యాగమును ధరించునట్టి శ్రేష్ఠమయిన సోమమయొక్క మనోహరమైన కళ్యాణ వాక్కును బేర్కొనుచున్నాఁడు. గోవు పతియగు వృషభమును జేరునట్లు పశ్నించుచుఁ గోరుచున్న స్తవములు సోమమును సమీపించుచున్నవి.

వశిష్ఠఋషి-ఛందోదేవతలు-పూర్వవత్తు.

౫౭౫. అస్యప్రేషా హేమనా పూయమానో దేవో దేవేభిః సమపృక్త రసం।
సుతః పవిత్రం పర్యేతి రేభన్మితేవ సద్మ పశుమన్తి హోతా॥

ఈ సోమమును బ్రేరించునట్టి, బంగారముచేతఁ బిండఁబడినది, (అనఁగా బంగారము చేతిలోనుంచుకొని సోమలతను బిండవానను) ప్రకాశించుచున్నది, యగు సోమలత రసమును దేవతలకు నిచ్చుచున్నది. అభిషవించిన సోమము ధ్వనించుచుఁ బవిత్రమునఁదు, (బొచ్చుతోఁ నిర్మించిన వస్త్రమున) దేవతల నాహ్వానించు ఋత్విజుఁడు పశువును గట్టియున్న యాగశాలలందుఁ బ్రవేశించునట్లు ప్రవేశించుచున్నది.

ప్రతర్దనఋషి-ఛందోదేవతలు-పూర్వవత్తు.

౫౦౬. సోమఃపవతే జనితా మతీనాం జనితాదివో జనితా పృథివ్యాఃll జనితాగ్నే జనితా సూర్యస్య జనితేంద్రస్య జనితోత విష్ణోఃl

బుద్ధులను లేక స్తుతులను బుట్టించినది, ద్యులోకమును బుట్టించినది, భూమిని బుట్టించినది, సూర్యుని బుట్టించినది, యింద్రుని బుట్టించినది, అగ్నిని బుట్టించినది, మఱియు విష్ణుని బుట్టించినది, యగు సోమము పాత్రలందుఁ గారుచున్నది. (సోమపానమువల్లనే సూర్యాదులకుఁ దమతమ సామర్థ్యములు కలిగినవని తాll)

వశిష్ఠఋషి-ఛందోదేవతలు సమానములు.

౫౦౭. అభి త్రిపృష్ఠం వృషణం వయోధాం గోషణిమవావశన్తవాణోఃll వనా వసానో వరుణో న సిన్ధ్వ్ రత్నధాదయతే వార్యాణిll

మూడుస్థానములు గలది (దోణ కలశము మొదలగు పాత్రలనికాని లేక ప్రాతస్సవన, మాధ్యందిన సవన, సాయంసవనములను మూఁడు యాగములనికాని తాll) వర్షము కురియించునది, అన్నము కలిగించునది, ధ్వనించుచున్నది, యగు సోమమును స్తుతి రూపములయినవాక్కులు స్తుతించుచున్నవి. ఉదకములను గప్పుకొను వరుణునివలె, ఉదకములను వ్యాపింపఁ జేయునది, రత్నముల నిచ్చునది యగు సోమము (స్తుతికర్తలకు) ధనముల నిచ్చుచున్నది.

పరాశరఋషి-ఛందోదేవతలు పూర్వసమానములు.

౫౦౮. అకార్షమదిత్యాః పథ్యామే విధర్మం జనయన్నగ్నిజాభువనస్య గోపాఃl వృషా పవిత్రే అధిసానా అవ్యే బృహత్సోమో వావృధే స్వానో అద్రిఃll

ఉదకములను స్రవింపఁ జేయునది, (యజ్ఞము) రక్షించునది, యగు సోమము విస్తృతమై ఉదకముల ధరించు నంతరిక్షమందున్నది, బీజలను బుట్టించునది యై సమస్తమును నతిక్రమించుచున్నది వర్షము కురియించునది అభిషవింపఁ బడుచున్నది, యగు సోమము. బొచ్చెతో నిర్మించిన పవిత్రమం దున్నతస్థానమున గొప్పదగు సోమము వడపోయఁ బడినదగుచు వృద్ధినొందుచున్నది.

పరిస్కణ్వఋషి-ఛందోదేవతలు-పూర్వవత్తు.

౫౨౯. కనిక్రన్తి హరిరా సృజ్యమానఁ సీద న్వనస్య జఠరే పునానః।
నృభిర్యతఁ కృణతే నిణిక్-జంగామతో మతిం జనయత స్వధాభిః॥

అంతటను విడువంబడుచున్న ఆకుపసరు రంగుగల సోమము అప్పటప్పటికి ధ్వనించుచున్నది. వడకట్టబడుచున్నదై ద్రోణ కలశముయొక్క గర్భమందున్నదగుచు ధ్వనించుచున్నది. ఋత్విజులచేతఁ బిండబడిన సోమము ఆవుపాలను గలియుచు శుద్ధమయిన తన రూపమును గనఁబఱచుచున్నది. కనుక ఈ సోమము కొఱకు స్తుతులతో హావిస్సులతోఁ గూడఁ జేసిరి.

ఉశనబుషి-ఛందోదేవతలు పూర్వవత్తు.

౫౩౦. ఏష శ్యతే మధుమాగ్ం ఇంద్రసోమో వృషావృష్ణః పరిపవిత్రే అక్షాఃసహస్రదాఃశతదా భూరిదావా శశ్వత్తమం బర్హిరా వాజ్యస్థాత్॥

ఓ యింద్రా! వర్షము గురియించు నీ యొక్క యీ సోమరసము మధురము, వర్షము కురియించునది, పవిత్రమందుఁ జారుచున్నది. వేలకొలఁది (ధనము) నిచ్చునది, అంతకంటె నూర్లకొలఁది (ధనము) నిచ్చునది, అంతకంటె నధికమిచ్చునదియు, బలవంతమును అగు సోమము ఎల్లపుడు నుండునట్టి యాగమును ఆశ్రయించి యున్నది.

ప్రతర్దనఋషి-ఛందోదేవతలు పూర్వవత్.

౫౩౧. పవస్వ॑ సోమ మధుమాగ్ం ఋతావాపో వసానో అధిసానో అవ్యే।
అవద్రోణాని ఘృతవన్తి రోహమదిన్తమో మత్సర ఇన్ద్రపాసు॥

ఓ సోమమా! మధురమైన నీవు ఉదకములకు(నసతీ-వరీ-ఏకధనా-అని యాజ్ఞిక పరిభాష కలవాటిని) కప్పుకొనుచు (అనఁగా నుదకములలోఁగలిసి యని తా॥) ఉన్నత మైన గొఱ్ఱె బొచ్చుతో నిర్మించిన పవిత్రమందు (వస్త్రమందు) కారుము. తరువాతము దమునఁగలిగించునట్టి సోమము ఉదకము గలద్రోణకలశములందు దిగుచున్నది.

ఇట్లు పంచమాధ్యాయ షష్ఠఖండము సమాప్తము.

—♦●♦—

౫ అధ్యాయము.

౭ ఖండము.

ప్రతర్దనఋషి-ఛందోదేవతలు పూర్వఖండవత్

౫౩౨. పరిసేనాసీః శూకో అగ్రే రథానాం గవ్యన్నేతి హర్షతే అస్యసేనా।
భద్రాన్కృణ్వన్నిన్దవ ఆ హవాంత్సఖీభ్య ఆసోమో వస్త్రారభసాని దత్తే॥

సేనలను మరిదుండి నడిపించునది, శత్రువుల బాధించునది యగు సోమము (యాగకర్తలను) పశువులను గోరుచు రథములకుముందు యుద్ధమునకుఁ బ్రయాణము చేయుచున్నది. ఈసోమముయొక్క సేనయు హర్షించుచున్నది. సోమము మిత్రులయిన యజమానులు చేయు నింద్రుని యాహ్వానములను మంగళకరము లగునట్లు

చేయుచు "నింద్రుఁడు సోమమును బానముచేసి గోరెక్కల నిచ్చుచున్నాఁడు" అని ఇంద్రుని శీఘ్రగమన నిమిత్తములును తన యాచ్ఛాదకములునైన చీరాదులనుస్వీకరించుచున్నది (ఆచ్ఛాదకము=కప్పునట్టిది. వస్త్రాదులు ఆచ్ఛాదించునట్లు పాలు సోమము నాచ్ఛాదించినవనితా॥)

పరాశరబుషి-ఛందోదేవతలు పూర్వవత్తు.

౫౩౩. ౨ ౩ ౧ ౨ ౩ ౩ ౨ ౩ ౩ ౧ ౩ ౨
పరీతే ధారా మధుమతీర సృగ్రన్ వారం యతూర్వాతో అత్యక్ష్యవ్యం।
౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩
పవమాన పవసే ధామ గోనాం జనయన్సూర్యమపిన్వో అర్కైఃగ॥

నీసంబంధమైన మధురమైన ధారలు కార్చంబడుచున్నవి. ఎపుడు ఉదకముల తోఁగలిసి నీవు గొఱ్ఱెబొచ్చుతో నల్లిన పవిత్రమును దాటివచ్చుచున్నావో అపుడు శోధింపఁబడిన సోమమా! గోవులపాలకుఱ్ఱి కారుచున్నావు తర్వాతఁ బుట్టుచున్న నీవు పూజ్యములైన తేజస్సులతో సూర్యునిం బూరించుచున్నావు.

ఇంద్రపరిమతి (వాశిష్ఠుఁడు) బుషి-ఛం-దే-పూర్వసమములు.

౫౩౪. ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩
ప్రగాయతాభ్యర్చామ దేవాన్సోమగ్ం హినోత మహతే ధనాయ।
౩ ౧ ౨ ౩ ౨ ౩ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨
స్వాదుః పవతామితి వారమవ్యమా సీదతు కలశం దేవ ఇందుఃగ॥

ఓ స్తుతికర్తలారా! సోమమును స్తుతింపుఁడు. మేము దేవతలను బూజింతుము లేక స్తుతింతుము గొప్పధనమునకై సోమము నభిషవింపఁజూడుము. మధుర సోమము గొఱ్ఱెబొచ్చు పవిత్రమును దాటికారుచున్నది. ప్రకాశించుచున్న సోమము ద్రోణ కలశమున కభిముఖముగా నుండునుగాక.

వశిష్ఠఋషి ఛందోదేవతలు సమములు.

ఋ౩౫. అపహ్నాన్వానో జనితా గోషస్కృ రథ్యో వాజ్యసనిష్యన్నయాసీత్
ఇంద్రంగచ్ఛన్నాయుధా సగ్మిశాసో విశ్వా వసుహస్తయోరా
దధానః॥

అధ్వర్యులచే ప్రేరింపఁబడినది, ద్యులోకభూలోకముల నిర్మించునది (హవిస్సులతో ద్యులోకమును, వ్యాప్తిచేత భూలోకమును బోషించినదనితాత్పర్యము) యగు సోమము అన్నము నీఁగలపై ఇంద్రుని కొఱకు రథమువలెఁ బోవుచున్నది ఆయుధములను వాడిపెట్టుచు సర్వాభరణములను హస్తములందుఁబట్టుకొనుచు నడచుచున్నది.

మృడీకఋషి (వాసిష్ఠుఁడు)

ఋ౩౬. తక్షద్యదీ మనసో వేనతో వాగ్జ్యేష్ఠస్య ధర్మం ద్యుక్షోరనీకే। ఆదీ
మాయన్ వరమా వావశానా జుష్టం పతిం కలశేగావ ఇందుం॥

కోరికగల స్తుతికర్తయొక్క స్తుతివాక్కు ఈసోమమును సర్వాధారమయిన యజ్ఞమందలిఁ బ్రకాశస్థానమై దీపించుచున్న సవనముఖమందు నెపుడు సంస్కరించునో, ఆవెంటనే కోరఁదగినది, దేవతలమదమునకు సరిపడినది, సకలమునకుఁ బాలకమును, గలశమందున్నదియునగు నీసోమమునుగోరుచున్నవై గోవులు (తమ పాలతోఁగలుపఁ) గోరిచేరుచున్నవి

నోధఋషి-ఛందోదేవతలు పూర్వసమములు.

ఋ౩౭. సాకముక్థో మజరయన్త్స్వసారో దశ ధీరస్య ధీతయో ధనుత్రీ॥
హరిః పర్యద్రివజ్రూ సూర్యస్యద్రోణం ననక్షే అత్యో న వాజీ॥

కలిసిప్రవర్తించు చేతులవ్రేళ్లు పదియు సోమమును శోధించుచున్నవి. (బాగు చేయుచున్నవనితా॥) ఆపదివ్రేళ్లు సమర్థనుయిన, దేవతలు కోరఁదగిన సోమమును ప్రేరించుచున్నవి. పిమ్మట ఆకుపచ్చరంగుగల సోమము సూర్యునిభార్యలయిన దిక్కులకుఁబరువెత్తెను. పరుగెత్తునట్టి గుఱ్ఱమువలె నున్న సోమము ద్రోణకలశమును జెందుచున్నది.

కణ్వోఁడు (ఘౌర) ఋషి-ఛందో దేవతలు పూర్వసమములు

౨౩౧ ౨ ౩ ౧౨౩ ౨౩౧ ౨ ౩౨ ౩ ౨ ౩౧ ౨౨ ౩౧
౸౩౮. అధియ దస్మ న్వాజినీవ శుభఃస్పర్ధనేధిమ సూనరేనవిశః। అపో
౨ ౩ ౧ ౨ ౩ ౧౨ ౩౧ ౨౨౩౧ ౩ ౧౨
వృణానఃపవతే కవియూన్ వ్రీజం న పశువర్ధనాయ మన్మ॥

ఎపుడీసోమమందు గుఱ్ఱమందువలె అలంకారాదికముగలదో, ఎపుడీసోమమందు సూర్యునందువలె కిరణములుదయించుచున్నవో, యపుడు ప్రేళ్లు తమలోఁదాము పోటీపడి శోధించుచున్నవి. తర్వాత నీసోమముదకములను గలియుచు స్తుతికర్తలను గోరుచున్నవై రక్షింపఁదగిన పశువులమందను గోపాలుఁడు పశువృద్ధికొఱకుఁ జేరు నట్లు పాత్రలలోనికి దేవతలఁ ప్రీతిజెందించుటకుఁ గారుచున్నది.

మన్యు (వాసిష్ఠ) ఋషి-ఛందో దేవతలు పూర్వసమములు.

౧౨ ౩ ౩౧ ౨ ౩ ౧౨ ౩ ౩౨ ౩ ౩ ౩౨ ౩౧ ౨
౸౩౯. ఇందుర్వాజీ పవతే గోన్యోఘా ఇన్ద్రే సోమఃసహా ఇన్వన్మదాయ।
౨ ౧౨ ౩ ౧౨ ౩ ౧౨౨ ౩ ౧౨ ౩ ౨ ౩ ౧౨
హన్తినిరక్షో బాధతే పర్యరాతిం వరివస్కృణ్వన్వాజినస్య రాజా॥

కారుచున్నది, బలముకలది, స్రవించు ముఖభాగముకలది, యింద్రునందు బలముకలిగించు రసమునుగార్చుచున్నది యగు సోమము అతనిమదముకొఱకు స్రవించుచున్నది. రాక్షసులను సంహరించుచున్నది. శత్రువులను బాధించుచున్నది. ఆసోమము ధనమునుగలిగించుచు స్తుతికర్తల బలమున కధిపతియయినది.

కుత్సబుషి-ఛందోదేవతలు పూర్వసమములు.

ఋ॥ అయాపవా పవస్వైనా వసూని మార్గం శ్చిత్వింద్రో సరసిష్ధన్వ।
బర్హిశ్చిద్యస్య వాతోన జూతిం పురుమేధా శ్చిత్తకవే నరంధాత్॥

ఓ సోమమా! యీకారుచున్న ధారతోఁగూడ నీధనములను గార్చుము. నీవు కోరుచున్నవారిఁబోషించు నుదకమందుస్రవించుము (ఉదకకలశమందనితా॥) తర్వాత నే సోమమునకు సర్వాధారుఁడైన సూర్యుఁడు వాయువువంటి ప్రేరకమయినవేగమును గలిగించుచున్నాఁడు. బహువిధ ప్రజ్ఞావంతుఁడయిన యింద్రుఁడును వచ్చెను. లేక పొందెను.

పరాశరబుషి-ఛందోదేవతలు పూర్వసమములు.

ఋ॥ మహత్తత్సోమో మహిషశ్చకా రాపాం యద్గర్భోZవృణీ తదేవాన్।
అదధాదింద్రే పవమాన ఓజోZజనయత్ సూర్యే జ్యోతిరిందుఃII

మహాత్మమైన లేకపూజ్యమయిన సోమము గొప్పదగు నాపనిని నెఱవేర్చెను. (ఏమంటే) ఉదకములకు గర్భమయియున్న ఆసోమము (అనఁగా వర్షమునుగురియించు నదని తా॥) దేవతలను బొందెనన్నదియు వడకట్టఁబడిన యాసోమము ఇంద్రునందు బలమును బుట్టించెనన్నదియు సూర్యునందుఁ దేజస్సు గలిగించెనన్నదియును.

కశ్యపబుషి-ఛందోదేవతలు పూర్వసమములు.

ఋ॥ ఆసజ్ఞి వక్వా రథ్యే యథా జోధియా మనోతా ధృషమామనీషా।
దశ స్వసారో అధిసానౌ అవ్యే మృజన్తి వహ్నిం సదనేషువిచ్ఛII

ధ్వనించుచున్నది వడకట్టినదియగు సోమము యజ్ఞమందుఁ గర్మతోఁగూడ యుద్ధమందు రథాశ్వమెన యశ్వమువలెను బాత్రములందు విడువంబడియెను. ఆ సోమము (దేవతల) మనస్సులకుఁ బ్రియము. మొట్ట మొదటిస్తుతికలది. పది (చేతి) వ్రేళ్లు యాగగృహములందుఁ బాత్రల కభిముఖముగా వహించు సోమమును గొఱ్ఱె బొచ్చుతో నిర్మించిన పవిత్ర (=వస్త్రము) మందు మోదనుబోయుచున్నవి. లేక వంచుచున్నవి

పరిస్కణ్వోబుషిః-బృహతీచ్ఛందో దేవతలు పూర్వసమములు.

౫౩. అపామివేదూర్మయస్తరన్తీనాం పరిషనీషా ఈరతే సోమమచ్ఛ।
నమస్యన్తీరుపచయన్తి సం చాచ విశన్త్యుశతీరుశన్తమ్॥

ఉదకముల తరంగములంత త్వరగా దేవతలస్తుతింపఁ ద్వరపడుచున్న ఋత్విజులు మనోహరములగు స్తుతులను సోమమునుగూర్చి పఠించుచున్నారు. సోమమును గూర్చుచు దానింజేరుచున్నవి. (స్తుతులనిక్త) కోరికగల స్తుతులు కోరికగలసోమమును బ్రవేశించుచున్నవి.

ఇట్లు పంచమాధ్యాయ సప్తమఖండము సమాప్తము.

———:o:———

౫ అధ్యాయము

౮ ఖండము.

ఈ ఖండములో మొదటిది యేడవది బృహతీచ్ఛందము తక్కినవి అనుష్టుప్ఛందములు

కాక్షీవశ్ఋబుషిః-బృహతీచ్ఛందము-సోమదేవత.

౫౪. పురోజితీవో అన్ధస స్నుతాయ మాదయిత్నవే। అపాస్యనగ్ం శ్నథిష్టన సఖాయో దీర్ఘజిహ్వ్యం॥

ఓ మిత్రులయిన స్తుతికర్తలారా! మీరు యజ్ఞమందుఁ బ్రవర్తించిన సోమముయొక్క అభిషవించినట్టి మదముకలిగించినట్టి, రసమునకై పొడవైన నాల్కగల కుక్కను (అనఁగారాక్షసాదులనని భా॥) దూరముగాఁదోలివేయుఁడు. (కుక్కయని యిందుపయోగించుట నీచకర్మకారులనుటకు తా॥)

యయాతి-(నాహుష)ఋషి-అనుష్టుప్ఛంద-సోమదేవత.

౩ ౨ ౩౨౩ ౨ఉ ౩ ౧ ౨ ౩౧ ౨ ౧౩౧ ౨౩
ఋక౫. అయం పూషారయి ర్భగ స్సోమః పునానో అర్షతి! పతిర్విశ్వస్య
౧ ౨౩కే ౨ర౩ ౧ ౨ ౩౨
భూమనో వ్యఖ్యదో౧ ౨ దసీఉభే॥

పోషించునది, అనుభవింపఁదగినది, ధనముగలిగించునది, యగు నీసోమము పవిత్రమందు వడకట్టఁబడినవై (కలశాభిముఖముగా) ఁబోవుచున్నది. (అనఁగా దీసి కొనిపోవుచున్నారనితా) సకలభూతసమూహమునకుఁ బరిపాలకమగు సోమము ద్యులోకభూలోకములను దనతేజస్సుతోఁ బ్రకాశింపఁజేసెను.

పూర్వోక్తఋషి-ఛందోదేవతలు సమానములు.

౩ ౨౩ ౧౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩౧౨ ౩౧౨
ఋక౬. సుతాసో మధుమత్తమాఃసోమా యిందాయ మన్దినఃపవిత్ర
౩౧ ౨ ౩ ౧ ౨ ౩
వన్తో అక్షరం దేవాన్ గచ్ఛన్తు వోమదాఃll

చాలమధురమైనవి, మదముకలిగించునవి, అభిషవింపఁబడినవియునగు సోమములు పవిత్రమందు (=వడపోత వస్త్రమందు) న్నవై యింద్రునికొఱకుఁ బాత్రములందుఁగారుచున్నవి ఓ సోమములారా! మీయొక్క మదముకలిగించు రసములు ఇంద్రాదిదేవతలను బొందుఁగాక.

మను(సాంవరణ)బుషి-అనుష్టుచ్ఛంద-సోమదేవత.

౫౭౭. సోమాఃపవన్త ఇన్దవోఽస్మభ్యం గాతువిత్తమాః। మిత్రాస్వినా
అరేపసః స్వాధ్యాః స్వర్విదః॥

బాగుగా మార్గము నెఱింగి ప్రకాశించుచున్న సోమములు (మార్గమునెఱుఁగుటయనఁగా సోమముండ్రావిన మదముండినను మనుష్యుఁడు తప్పిదారిని నడువడని సోమరసగుణము నిరూపింపఁబడెనని తాత్పర్యము) దేవతలకు మిత్రములై యభిషవింపఁబడుచుఁ బాపము లేనివయి మంచిధ్యానముగల్గి సర్వముఁదెలిసినవై మనకు మదముఁగలిగింపఁగారుచున్నవి.

అంబరీష-బుజిశ్వాన-బుషులు-ఛందోదేవతలు పూర్వవత్తు.

౫౭౮. అభీనో వాజసాతమగ్ం రయిమర్ష శతస్పృహం। ఇన్దో సహస్రభర్ణసం తువిద్యుమ్నం విభాసహం॥

ప్రకాశించుచున్న సోమమా! నీవు విశేషబలము కలిగించునట్టి, పలువురు కోరందగినట్టి, అనేకవిధములఁబోషించునట్టి, బహ్వన్నముగలిగించునట్టి, గొప్పకాంతిని దిరస్కరించునట్టి, (అనఁగా తానధికకాన్తిమంతమనితాత్పర్యము) ధనమును బుత్రుని మాకుంగలిగింపుము.

బుభపుత్రులు యిద్దఱు కాశ్యపులు బుషులు--ఛందోదేవతలు పూర్వసమములు.

౫౭౯. అభీనవన్తే అద్రిహ్వః పిన్వమిన్ద్రస్య కామ్యం। వత్సంనపూర్వ
ఆయునే జాతగ్ం రిహన్తి మాతరః॥

తల్లులయిన యూవులు మొట్టమొదట పాలుచేపురాగానే దూడను నాకునట్లు మేలుంగలిగించు నుదకము లింద్రున కిష్టమయిన కోరదగిన సోమమును గూడుచున్నవి. (ఆవు దూడనందుకొన్నట్లు సోమమును నుదకములందుకొన్నవనితా॥)

ఋషి పూర్వోక్తము-బృహతీచ్ఛందము-సోమదేవత.

ఋం. ఆహార్యతాయ ధృష్టయే ధనష్ణవ్యన్తి పౌంస్యం। శుకాసో యన్తి
సురాయ నిక్తజో విపామగ్నేవ హాయువః॥

అందఱిమనస్సులను ఆకర్షించునట్టి, శత్రువులందిరస్కరించునట్టి, సోమము కొఱకుఁబౌరుషమును వ్యక్తపఱచునట్టి, ధనుస్సునందు నారిని (ఋత్విజులు) కూర్చుచున్నారు. (అనఁగా సోమమభిషవించి వడపోయునపుడు ధారకారుటకు వస్త్రము నాల్గుచివరలను వేఱ్వేఱసాగదీసి చాందినీ విధమునఁగట్టుదురు. దానిపై పిండిన రసము నీటుంగలిపివడకట్టుదురు. అదేధనువుగా నారోపము) మేధావన్తుల యెదుట గౌరవమును గోరినవారు (అధ్వర్యులనితా॥) తెల్లనియూర్పులను బలముగలస్వరూపముకొఱకుఁ గలుపుచున్నారు. (సోమములోననితా॥)

ఋజాశ్వాంబరీషులు ఋషులు—చ్ఛందోదేవతలు పూర్వవత్.

ఋం. పరిత్యగ్ం హర్యతగ్ం హరిం బభ్రుం పునన్తివారేణ। యోదేవాన్
విశ్వాగ్ం ఇత్పరి మదేన సహాగచ్ఛతి॥

అందఱుంగోరదగినది, ఆకుపసరురంగుగలది, బూడిదరంగుగలది యగు నా సోమమును ఉన్నితోఁజేసిన పవిత్రమందు వడపోయుచున్నారు. ఏ సోమము దేవతలనందఱిని మదముగలిగించు రసముతోఁగలియుచున్నదో (ఆసోమము) నిశ్చయము.

పరిజాపతిఋషి-అనుష్టుప్ఛందము-సోమదేవత.

౫౫౩. ప॒రి॒సు॒న్వా నా॑మూ॒ద్ధ సో అ॑ర్షతి॒ నవ॑ష్టతద్వచఃl అప॑శ్చాన మరాధ॒గ్ం
హ॒తా॒మ॒ఖం న॑భృ॒గవ॑ఃll

అభిషవింపఁబడుచున్న సోమముయొక్క ఆప్రసిద్ధమయిన మాటను ఏమనుష్యుఁడు వినఁడో (అనఁగాఁగర్మవిఘ్నకారియగువాఁడు) స్తుతికారులారా! కర్మను మానినట్టి మఖుఁడనువానిని పూర్వము భృగువంశ్యులందఱు వెంటఁదరిమినట్లు కర్మ లేనివానిని కుక్కనువలె వెంటఁదరిమి దూరముతోలఁగించుఁడు

పంచమాధ్యాయాష్టమ ఖండము సమాప్తము.

———:o:———

౫ అధ్యాయము.

౯ ఖండము.

పన్నెండు ఋక్కులును జగతీచ్ఛందములు-సోమదేవత.

కవిఋషి-జగతీచ్ఛంద-సోమదేవత.

౫౫౩. అ॒భి॒ప్రి॒యా॑ణి॒ పవ॑తే॒ చనో॑హి॒తో నామా॑ని॒ య॒హ్వో అధి॑ యే॒ష్వ॒ర్ధ॒తే।
ఆ॒సూ॒ర్య॑స్య బృ॒హ॒తో బృ॒హన్న॑ధి॒ రథం॑ వి॒ష్వంచ॑ మరుహ॒ద్వి॒
చక్ష॑ణఃll

తినుటకు హితమయిన సోమము ప్రియమయిన యుదకములను అంతటను గార్చుచున్నది. అస్తరిక్షమందున్న యే యుదకములందు గొప్పదయిన సోమము అధి

కముగా వృద్ధినొందుచున్నదో (ఆయుదకములని పూర్వాన్వయము) ఆగొప్పసోమము మహాత్ముఁడైన సూర్యునియొక్క సర్వత్రతిరుగునట్టి రథమువిూఁదను లోకమునంతటిని చూచునదై యెకుకచున్నది.

కవిఋషి-ఛందోదేవతలు పూర్వవతు.

ఋఋర. అచో దసోనో ధన్వన్త్విందవగ పవిస్వానాసో బృహద్దేవేషు హరయః
విచిదశ్నా ఇషయో ఆరాత యోఽర్యోనః సన్తు సనిషన్తు
నోధియః॥

ఇతరుల ప్రేరణము లేని (అనఁగా స్వతంత్రమైనయనికా॥) సోమములు అనేక దేవతలుగల యాగములందు స్తుతింపఁబడుచు ఆకుపసరురంగుగలవై మమ్ముఁజెందుఁగాక. మాశత్రువులు ధనదానాదులు లేనివారయి యన్నమును గోరినవారై యన్నము లేనివారగుదురు గాక. మాకర్మలు దేవతలనుంజెందుఁగాక.

కవిఋషి-ఛందోదేవతలు పూర్వసమములు.

ఋఋఁ. ఏష పవిర్హరిరతే మధుమాగ్ం అచిక్రద దింద్రస్య వజ్రో వపుషో వపు
ష్టమగ్ అభ్యర్షతస్య సుదుఘా ఘృతచ్యుతో వాశ్రా అర్షన్తి
పయసా చధేనవః॥

మధురరసముఁగల యీసోమము కలశమందుఁగారుచున్నది. ఇది ఇంద్రునకు వజ్రాయుధమువంటిది. ఇదియే బీజములను బాగుగా మొలపించునది. సత్యమయిన ఫలముగల యీసోమముయొక్క ధారలు ఉదకములను కార్చుచున్నవి. ఈధారలు పాడిమొదవులవంటివి.

ఋషిగణఋషిఛందోదేవతలు పూర్వసమములు.

౫౫౬. పో॥ అయూ॑సీ దిన్దురిన్ద్ర॑స్య నిష్కృ॒తగ్ం సఖా॑ సఖ్యు॒ర్న ఫ్ర॑మినాతి
స॒జ్జి॒రమ్॥ మర్య॑ ఇవ యువతిభిః సమ॒ర్షతి॒ సోమః॑ కల॒శే శ॑తయా
మనా॑ పథా॥

సోమము ఇంద్రునియొక్క(అనఁగా ద్రోణకలశముయొక్కయనితా॥)సంస్కరించిన యుదరమునందు బాగుగాఁ బ్రవేశించుచున్నది. స్నేహితునివంటిదగుచు స్నేహితుఁడయిన యింద్రునియొక్క యుదరమును హింసింపదు పురుషుఁడు స్త్రీలతోఁగూడినట్లు ఈసోమము కలిసియున్న (వసతీ-వరీ-ఏకధన-) అనెడునుదకములతోఁ గూడుచున్నది. ఆసోమము నూఱు కన్నములుకల పవిత్రమార్గమునఁ గలశమందుఁ గారుచున్నది.

కవిఋషి ఛందోదేవతలు పూర్వవత్.

౫౫౭. ధర్తా॑ దివః పవ॑తే కృ॒తవ్య॑ రసో॑ దక్షో॑ దేవా॑నా మనుమా॒ద్యో॑
నృభిః॥ హరిస్నృజా॑నో అ॒త్యో॑ న సత్వ॑ భి॒ర్వాథా॑ పాజాగ్ం॑సి కృణు॒తే
న॒దీష్వా॑॥

సర్వమును బోషించునట్టి సోమము అంతరిక్షమునుండి(అనఁగా దశాపవిత్రమునుండి) కారుచున్నది ఆసోమము శోధింపఁదగినది, రసస్వరూపమయినది, దేవతలకు బలమునిచ్చునది, ఋత్విజులచేతఁ బూజింపఁదగినది, ఆకుపచ్చనిరంగు గలది, మా మొదలగువారిచే గుఱ్ఱమువలె విడువంబడినదయి యనాయాసముగాఁ దనయన్నములను గలిగించుచున్నది (అశ్వపక్షమున) ఉదకములతోఁదడిసి వేగములను చేయుచున్నది.

కపిబుపి-ఛందోదేవతలు పూర్వవత్తు.

౫౫౮. వృషా మతీనాం పవతే విచక్షణః సోమో అహ్నాం ప్రతిరన్
తోషసాం దివః। పవిత్రా సింధూనాం కలశాగ్ం అచిక్రదదిం
దర్యస్య హార్ద్యా విశన్ననిభిః॥

ఈ సోమము స్తుతికర్తలకు (గోక్కలను) వర్షముకురియించునది, సర్వమును జూచునది, ఉషస్సులను సూర్యుని వృద్ధిపొందించునది, యగుచుఁగారుచున్నది. ప్రవించుచున్న యుదకములకుఁగర్తయగుసోమము ధారతోఁ గలశములఁదుఁబ్రవేశించుటకు ధ్వనించుచున్నది. ఇంద్రునిహృదయమందుఁ బ్రవేశించుచు స్తుతులతోఁగూడి ప్రవించుచున్నది.

కేణుబుషి-ఛందోదేవతలు పూర్వసమములు.

౫౫౯. తిస్రస్మా సప్త ధేనవో దుదుహ్రే సత్యామాశిరం పరమే వ్యోమని।
చత్వార్యన్యా భువనాని నిర్ణిజే చారూణి చక్రే యదృతైరవర్ధత॥

వడపోయఁబడుచున్నట్టి, గొప్పదగు యజ్ఞమందున్నట్టి, లేక అంతరిక్షమందున్నట్టి, యిరువదియొక్క పాడిమొదవులు యథార్థమయి పాలు మొదలగు ఆశిరమును (పాలు మొదలగు పదార్థము సోమములో కలుపుదానిపేరు) ఇచ్చుచున్నవి (౨౧ ఆవులంటే—౧౨ నెలలు + ౫ ఋతువులు + 3లోకాలు + ౧ సూర్యుఁడు= ౨౧ మొత్తం ఇవన్నికలిసి సోమమును నిర్మించుచున్నవనితా॥) మఱియు నీసోమము ఇతరములగు నాలుగు ఉదకములను (వసతీవరులు మూఁడు-ఏకధాస నాల్గవది) శుభమగువాటిని శుద్ధికొఱకుఁజేసెను. ఎపుడీసోమము యజ్ఞములతో వృద్ధిపొందెనో (అపుడు చేసెనని తా॥)

వేనుఁడు (భార్గవ) ఋషి-తక్కినవి పూర్వవత్తు.

౫౬౦. ఇంద్రాయ సోమ సుషుతః పరిస్రవా పావీవా భవతుగక్షు
సాసహా। మా తేరసస్య మత్సత ద్వ్యావి నోదధి విణస్వ స్తన ఇహ
సన్త్విందవః ॥

ఓ సోమమా! నీవభిషవింపఁబడిన దానవై యింద్రునికొఱకుఁగారుము. రోగ ముఁరాక్షసులతోఁగూడ దూరముగాఁదొలఁగుఁగాక. నీరసము పానముచేసి మదింప కుము. సత్యము అనృతము రెండిటితోఁగలిసిన పాపులయిన రాక్షసులు నీరసమును బొందకుండ్రుగాక. సోమములారా! మీరసము లీయజ్ఞమందు మాకుధనములనిచ్చు నవగుఁగాక.

భరద్వాజ-వసుఋషి-శేషము సమానము.

౫౬౧. అసావిసోమో అరుషో వృషా హరీ రాజే వదస్మా అభిగా అచి
క్రదత్। పునానో వారమత్యేష్యవ్యయగం శ్యేనో నయోనిం
ఘృతవన్త మా సదత్ ॥

ప్రకాశించునది, వర్షముకురియునది, ఆకుపచ్చనిది. రాజువలెఁజూడఁదగినది, యగుసోమము ఉదకములనుగూర్చి ధ్వనించుచున్నది (తనరసము నీటిలోఁబడునప్పుడు ధ్వనించెనని తా॥) తర్వాతవడపోయఁబడుచు గొఱ్ఱెబొచ్చుతోఁజేసిన వస్త్రమునుండి జారుచున్నావు. పిమ్మట డేగవలెను ఉదకవిశేషమైన తనస్థానమునఁజేరెను.

వత్సపీఋషి-ఛందోదేవతలు పూర్వసమములు.

౫౬౨. పరిదేవ మచ్ఛా మధుమన్త ఇన్దవోఽసిష్యదన్తః గావ ఆనధేనవః।
బర్హిషదో వచనావన్త ఊధభిః పరిస్రుత ముస్రియా నిర్ణిజంధిరే ॥

మదముగలిగించు రసముగలసోమమును ప్రకాశించుచున్న (సోమకలశస్థిరూపుడైన) యింద్రుని కెమరుగా గోవులు దూడకభిముఖములై పాలను గార్చునట్లు రసమునుగార్చుచున్నవి. హంభా ధ్వనిచేయు గోవులు తనపొదుగులనుండి కారిన శుద్ధమైనపాలను గార్చునట్లు సోమరసమును ఇంద్రునికై యాగమందు ధరించుచున్నవి (కలశములనిత్తా॥)

అత్రిఋషి-ఛందోదేవతలు ప్రగ్వసములు.

౫౬౩. అజ్జ్యష్ఠాయ వ్యజ్జ్యష్ఠాయ సమజ్జ్యష్ఠాయ కృత్వ్యం దధన్తి మధ్వా భ్యజ్జ్యష్ఠాయ।
సింధో రుచ్చ్వసే పతయ్యస్మ ముక్షణగ్ం హిరణ్యా పావాః పశుమ
ప్రుగ్భ్యణాయ॥

ఋత్విజులు సోమమును బయలఁదీయుచున్నారు ఆవుపాలతోఁగలుపుచున్నారు. చక్కగాఁగలుపుచున్నారు. (పుష్టిక్షుత్యక్షమును) బలముకలిగించుదానిని (దేవతలు) భక్షించుచున్నారు. గోరసముతోఁగూర్చుచున్నారు. జలముగలయున్నత ప్రదేశమునఁబడుచుఁ దడుపుచున్నట్టి, బంగారముతోఁగలిసి ఓడ్చుచున్నట్టి, సమస్తమును జూచునట్టి, సోమమునుదకములందుఁ బట్టుచున్నారు.

పవిత్రఋషి-చ్ఛందోదేవతలు ప్రగ్వసుతు.

౫౬౪. పవిత్రం తే వితతం బ్రహ్మణస్పతే ప్రభుర్గాత్రాణి పర్యేషి విశ్వతః।
అతప్త తనూర్న తదామో అశ్నుతే బుతాస ఇద్వహన్తస్సదా॥

ఓ మంత్రస్వామీ! సోమమా! నీపవిత్రమైన శరీరము సర్వత్రావ్యాపించియున్నది. ప్రభువవయిన నీవు (త్రావినవాని) అవయవములను వ్యాపించుచున్నావు.

ఆపవిత్రము సర్వదిక్కుల (ఎండలో) ఁదపించిన శరీరముకలిగి అపరిపక్వమై వ్యాపించదు. పరిపక్వమైనవే యాగమునిర్వహించును. ఆపవిత్రమునందు వ్యాపించును.

ఇట్లు పంచమాధ్యాయ నవమఖండము సమాప్తము.

———:o:———

౫ అధ్యాయము.

౧౦ ఖండము.

ఈ ఖండమునఁ బన్నెండు ఋక్కులకు ఉష్ణిక్ఛందము.

అగ్ని (చాక్షుష)ఋషి-ఉష్ణిక్ఛందము-సోమదేవత.

౫౬౫. ఇంద్రే మచ్ఛసుతా ఇమే వృషణం యన్తుహాస్యాఃి కుక్షిప్రే జాతాస ఇందవః స్వర్విదః॥

శీఘ్రముగాఁబుట్టిన సోమములు సర్వజ్ఞములయి ఆకుపచ్చనిరంగుగల్గి యభిషవింపఁబడినవియునై యివిగో (కోర్కెల)వర్షించు నింద్రున కభిముఖముగాఁ బోవుఁగాక.

చక్షు (మానవ) ఋషి-ఛందోదేవతలు పూర్వసమములు.

౫౬౬. పరిధన్వాసోమ జాగృవిరిన్ద్రాయేందో పరిస్రవ। ద్యుమన్తగ్ం శుష్మ మాభర స్వర్విదం॥

ఓ సోమమా! జాగ్రత్స్వభావముకల నీవు కారుము. ఓ సోమమా! (పాత్రము

లందు) ఇంద్రునికొఱకు ప్రవించుము. కాన్తిమంతమైన సర్వాలాభమును గలిగించు నట్టి, శత్రువుల నణంచునట్టి బలమునుగలిగింపుము

పర్వత నారదులు ఋషులు-ఛందో దేవతలు పూర్వసమములు.

ఋ౬౭. సఖాయ ఆనిషీదత పునానాయ ప్రగాయత। శిశుంన యజ్ఞైః పరి
భూషత శ్రియే।

ఓ స్నేహితులైనస్తుతికర్తలారా! ఋత్విజులారా! బిగ్గఱగా గానముచేయుఁడు పిమ్మట అభిషవించిన సోమమును యాగార్హమైన హవిస్సులతో (అనఁగానందులో గలిపిన క్షీరాదులతోననితా॥) తలిదండ్రులు శిశువు నలంకారముతో నలంకరించు నట్లు అలంకరించుఁడు.

పర్వత నారదులు ఋషులు-ఛందోదేవతలు పూర్వసమములు.

ఋ౬౮. తంవస్సఖాయో మదాయ పునానమభిగాయత। శిశుం న హవ్యైః స్వదయన్త గూర్తిభిః॥

ఓ మిత్రులారా! (ఋత్విజులు) మీరు దేవతలకు మదముకొఱకు వడపోయఁబడుచున్న యీ సోమమును స్తుతించుడు. దానిని యలంకారములతో శిశువునుంబలె హవిస్సులతోను స్తుతులతోను రుచిగలదానింగా నొనర్పుఁడు.

ప్రతిఋషి-ఛందోదేవతలు పూర్వవత్.

ఋ౬౯. ప్రాణాశిశుర్మహీనాగ్ం హిన్వన్నృతస్య దీధితిం। విశ్వాపరిప్రియా భువదధ
ద్వితా॥

యజ్ఞమును చేయుచున్న పూజ్యములయిన యుదకములకు శిశువువంటిదయిన సోమము యజ్ఞమును బ్రకాశింపఁజేయునట్టి తనరసమును బేరించుచుఁ బ్రియమయిన సర్వహావిస్సులను గలియుచున్నది. రెండువిధములయియున్నది. (ద్యులోకమున-భూలోకమున)

మనుఋషి-ఛందోదేవతలు పూర్వవత్తు.

౫౨౦. ౧౨ ౩౬౨౩ ౨ ౩ ౧ ౨ ౩౬౧౨ ౨౩ ౨౩ ౧౨
పవస్వ దేవవీతయ ఇంద్రో ధారాభిరోజసా। ఆకలశం మధుమాన్సోమ

౧౨
నఁ సవఃఁ॥

ఓ సోమమా! దేవతల భక్షణముకొఱకు బలముతోఁ నీధారలతోఁ గారుము. సోమమా! మదముకలిగించు రసముగల నీవు మా (ద్రోణ) కలశమును బ్రవేశించి యుండుము.

అగ్నిఋషి-ఛందోదేవతలు పూర్వవత్తు.

౫౨౧. ౧౨ ౩ ౨ ౩ ౨ఊ ౩ ౨౩ ౧౨ ౧ ౨ ౩ ౧ ౨ర ౩
సోమఁ పునాన ఊర్మిణావ్యం వారం విధావతి। అగ్రేవాచఃఁ పవమానఃఁ

౧౨
కనిక్రదత్॥

వడపోయంబడుచున్న సోమము తనధారతోఁ గొత్తబొచ్చుతోఁ జేసిన వస్త్రము నందు వివిధముగాఁగారుచున్నపుడు స్తుతికినెదుట ధ్వనించుచుఁ బరువెత్తుచున్నది.

ద్వితఋషి-ఛందో దేవతలు పూర్వవత్తు.

౫౨౨. ౧౨ ౩౧ ౨ ౩౨ ౩ ౧ ౨ ౩ ౧౨ ౩ ౧ ౨ర
ప్రపునానాయ వేధసే సోమాయ వచ ఉచ్యతే। భృతింనభరా

౩౧౨ ౩ ౧ ౨
మతిభిర్జ్ఞ జోషతే॥

(ఋషితనతోడానానుచున్నాడు) పవిత్రమందు వడకట్టబడుచున్నది, కర్మల నడిపించునది, యగుసోమమునకు స్తుతివచనము పఠింపబడు గాక. జీతగానికి జీతము నిచ్చునట్లు స్తుతులతోడ బ్రీతిజెందు సోమమునకు స్తుతినిసంపాదించుము.

పర్వత నారదులు ఋషులు-ఛందోదేవతలు పూర్వసమములు.

౫౨౩. గోమన్న ఇన్దో అశ్వవత్సుతః సుదక్షధనివ। శుచించ వర్ణమధి గోషుధారయ॥

మంచిబలముగలట్టి సోమమా! అభిషవింపబడిన నీవు మాకు గోవ్రులతోడ గూడిన ధనమునిమ్ము. తర్వాత నేను బవిత్రమైన దీపించుచున్న రసమును గోక్షీరాదులందుగూర్తును.

పర్వతనారదులు ఋషులు-ఛందోదేవతులు పూర్వవత్తు.

౫౨౪. అస్మభ్యం త్వా వసువిదమభి వాణీరనూషత। గోభిష్టేవర్ణమభివాసయామసి॥

ఓ సోమమా! ధనదాతయగునిన్ను మాకుధనమునిచ్చుటకు మావాక్కులు స్తుతించుచున్నవి. మేము నీ రసమును గోక్షీరాదులతోడ జక్కగాగలుపు చున్నాము

అగ్ని (చాక్షుష) ఋషి-ఛందో దేవతలు పూర్వవత్తు.

౫౨౫. పవతే హార్యతో హరిరతి హ్వారాగ్ం సిరగ్ంహ్యో। అభ్యర్షన్స్తోతృభ్యో వీరవద్యశః॥

మనోహరము, ఆకుపచ్చని రంగుకలది, యగుసోమము మంచివేగముతో

వంకరగానున్న పవిత్రములనుదాటి స్రవించుచున్నది. ఓ సోమమా! నీవుస్తుతికర్తలకుఁ బుత్రులతోఁగూడిన కీర్తినిగలిగింపుము.

ద్వితబుషి-ఛందోదేవతలు పూర్వవతు.

౫౩౧.౨ ౩.౨.౩ ౧.౨ ౩౧.౨ ౩౨ర ౩౧.౨
౫౭౬. పరికోశం మధుశ్చుతగ్ం సోమః పునానో అర్షతి। అభివాణీర్ఋషీ
౩౧.౨
ణాగ్ం సప్తానూషత॥

వడకట్టుచున్న యీసోమము మధురరసముకార్చు ద్రోణకలశమునందుఁ దన రసమును బోయుచున్నది. ఆ యీ సోమమును ఏడు (ఛందస్సులుగల) వాక్కులు స్తుతించుచున్నవి.

ఇట్లు పంచమాధ్యాయమున దశమఖండము పూర్ణము.

—♦●♦—

౫ అధ్యాయము.

౧౧ ఖండము.

ఇందులో ౫ వది గాయత్రి, తక్కినవి కకుప్ఛందములు-దేవత సోమము.

గౌరవీతిబుషి-కకుప్ఛందము-సోమదేవత.

౧౨౩ ౧౨ ౩ ౧ ౨ ౩ ౧౨౩ ౧.౨ ౧౨ ౩
౫౭౭. పవస్వ మధుమత్తమ ఇంద్రాయ సోమక్రతు విత్తమోమదః। మహిద్యు
౧౨౩ ౩౧
క్షతమో మదః॥

ఓ సోమమా! మిగులమధురమైన నీవు ఇంద్రునికై మదము గలిగించుచుఁ గారుము. నీవు కర్మను అత్యంతము కలిగించుదానవు. పూజ్యమగుదానవు. దీపించుచు హర్షము గలిగించుదానవు.

ఊర్ధ్వసద్మబుషి-ఛందోదేవతలు పూర్వవత్తు.

3 ౨ 3 ౨ 3 ౨ఉ 3 ౧౨ 3౧ ౨౨ 33 ౨ ౧ ౨ర
అశ్వి. అభిద్యుమ్నం బృహద్యశ ఇషస్పతే దిదీహి దేవ దేవయుం। వికోశం
3 ౧ ౨ 3
మధ్యమం యువ॥

అన్నమునకు స్వామియై ప్రకాశించు సోమమా! దేవతలంగోరు నిన్ను మేమభిముఖముగా నుతింతుము. నీవుప్రకాశించుచున్న గొప్పదయిన యన్నమును మాకు నిమ్ము. అంతరిక్షమందున్న మేఘమును విడఁగొట్టుము. (వర్షము కురియించుమనితా॥)

ఋజిశ్వబుషి-ఛందోదేవతలు పూర్వవత్తు.

౧ ౨3 ౧ ౨ 3 ౨ 3 ౧ ౨ర 3 ౧ ౨ 3౧ ౨ 3
అశ్వి, ఆసోతాపరి షించతాశ్వం నస్తోమ మపుర్గం రజస్తుకం। వనప్రక్షు
౨ 3 ౧ ౨
ముదప్రుతం॥

ఓ ఋత్విజులారా! సోమమును అభిషవించుఁడు. నీటిలోనంతయుఁ గలుపుఁడు. స్తుతింపఁదగినట్టి, యంతరిక్షమందున్న యుదకములను ప్రేరించునట్టి, (అనఁగావర్షము కురియించునట్టి) తేజస్సుల వెదజల్లునట్టి, యుదకములతోఁగూడినట్టి, కఱ్ఱపాత్రలలోనిండియున్నట్టి సోమమును అభిషేకించుఁడు (అనఁగా హోమముచేయుఁడు)

కృతయశుఁడుబుషి-ఛందోదేవతలు పూర్వవత్తు.

3 ౨ 3 ౧ ౨ 3 ౨ 3 ౧ ౨ 3 ౧ ౨ 3 3
ఏతమున్యం మదచ్యుతగ్ం సహస్రధారం వృషభం దివోదుహం।
౨ 3 ౧ ౨ 3 ౧ ౨
విశ్వావసూని బిభ్రతం॥

(అభిషవశిలలు దూడలుగాను సోమలతలు గోవులుగా ఋత్విజులు పితుకువారుగా వర్ణన) మదముగలిగించునది, బహుధారలుకలది, వర్షముకురియించునది, సకలధనములను భరించునది, లేక పోషించునది, ద్యులోకమును బూరించునది యగు సోమమును దేవతలంగోరుచున్న ఋత్విజులు పిదుకుచున్నారు. (అనగాభిందుచున్నారనితాత్పర్యము)

ఋణవఋషి-గాయత్రీచ్ఛందము-సోమదేవత.

ఋ౧. ససున్వేయో వసూనాం యోరాయోమానేతాయు ఇడానాం: సోమో యశ్చ సుక్షితీనాం॥

ఏ సోమమభిషవింపఁబడెనో, యే సోమము ధనములందెచ్చునో, యేది గోవులందెచ్చునో, యే సోమము తగిన ప్రజలంగూర్చునో, (అది సిద్ధపఱిపఁబడెను.)

శక్తిఋషి-కకుప్ఛందము-సోమదేవత.

ఋ౨. త్వగ్ంహ్యగ్నేదివ్య పవమాన జనిమాని ద్యుమత్తమః। అమృతత్వాయ ఘూషయన్॥

వడపోసిన సోమమా! మిగులకాన్తిగల నీవే దేవతల జన్మలను దెలియుచున్నవు. వారింగూర్చి మరణములేకుండుటకు శీఘ్రము ఋత్విజులు ధ్వనించుచు శిలలువలెం బుట్టించిరి.

ఊరుఋషి-కకుప్ఛంద-సోమదేవత.

ఋ౩. ఏషస్యధారయా సుతోఽవ్యా వారేభిః పవతే మదింతమః। క్రీళన్నూర్మిరపామివ॥

ఆయభిషవించినసోమము గొఱ్ఱెవెండ్రుకలతోఁజేసిన పవిత్ర (=వస్త్రము)ందు) ధారతోఁ (గలశమందు) కారుచున్నది. సోమము మదమును బాగుగాఁగలిగించునది యుదకముల కెరటమువలె నెగురుచు స్రవించుచున్నది.

బుజిశ్వబుషి-కకుప్ఛంద-సోమదేవత.

ఋచ. య ఉస్రియా అపియా అన్తరశ్మని నిర్తా అక్రృన్తదోజసా। అభివ్రజం।
తత్ని షేగవ్యమశ్వ్యం వమ్రావధృష్ణవారుజ॥ ఓం3వమ్రావ ధృష్ణవారుజ

ఏ సోమము ప్రసరించుచు నంతరిక్షమందున్న ఉదకములను మేఘమధ్యమున నున్నవాటిని బలముతోఁగారించెనో అట్టినీవు (అసురులపహరించిన) గో సమూహమును అశ్వసమూహమును సర్వత్ర వ్యాపింపఁజేయుచున్నావు.

పంచమాధ్యాయమున నేకాదశ ఖండము సమాప్తము.

అధ్యాయమును సంపూర్ణము. పవమాన కాండము సంపూర్ణము.

ఆరణ్యక కాండము.

ఈ కాండము ఏఁబదియైదు ఋక్కులఁ. వేఱ్ఱేఱ్ఱ ఋషిచ్ఛందోదైవతములు.

౬ అధ్యాయము.

౧ ఖండము.

భరద్వాజఋషి-బృహతీచ్ఛందము-ఇంద్రదేవత.

౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩
ఋ॥ ఇంద్రజ్యేష్ఠం న ఆభర ఓజిష్ఠం పుపురిశ్రవః। యద్ధృషణ్మ వజ్రహస్త
౧ ౨ ౩ ౧ ౨ ౩
రోదసీ ఉభే సుశిప్రపప్రాః॥

ఓ యింద్రా! మిగులప్రశస్తమైన, మిగులబలకరమైన, పూర్ణముచేయునట్టి యాయన్నమును మాకుఁదెచ్చియిమ్ము. ఓ వజ్రహస్తుఁడా! మంచిదవుడలు కలవాఁడా! యిందర్! యేయన్నమును ధరింపఁదలఁచితిమో యేయన్నము నీ ద్యులోక భూలోకములు రెండును బూరించుచున్నవో (డానినని పూర్వాన్వయము.)

వశిష్ఠఋషి-త్రిష్టుప్ఛందము-ఇంద్రదేవత.

౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
ఋ॥ ఇంద్రోరాజా జగతశ్చర్షణీ నామధీ ఋమా విశ్వరూపం యదస్య।
౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౨
తతోదదాతి దాశుషే వసూనిచోదద్రాధ ఉపస్తుతం చిదర్వాక్॥

ఏ యింద్రుఁడు తిరుగుచున్న జంతువులకును మనుష్యులకును రాజయి యున్నాఁడో, భూమియందు నేధనముకలదో దానికిని రాజయియున్నాఁడో, యజమానునకు ధనమిచ్చునో, ఆయింద్రుఁడు మాచేస్తుతింపఁబడిన ధనమును మాకభిముఖముగాఁ బ్రేరించునుగాక.

వామదేవఋషి-గాయత్రీచ్ఛంద-ఇంద్రదేవత.

ఋ. యస్యేదమా రజోయుజస్తుజే జనేషనగ్ంస్వ:। ఇంద్రస్యరన్త్స్యంబృహత్॥

మిగుల తేజస్సుగల ఏయింద్రునియొక్క యీయెదుటనున్న హవిస్సును స్వర్గ మునందున్నవారికి నిచ్చు యజమానుని విషయమైన జ్ఞానము రమణీయము, గొప్ప దియు. (అగును)

శునశ్శేఫఋషి-చతుష్పదాగాయత్రీ-వరుణదేవత.

ఋ. ఉదుత్తమం వరుణపాశమస్మదవాధమం విమధ్యమగ్ం శ్రథాయ। అథా దిత్యవ్రతేవయం తవానాగసో అదితయేస్యామ॥

ఓ వరుణుఁడా! ఉత్తమమయిన (అనఁగా శిరస్సునకట్టిన) పాశమును మాకుఁ గట్టిన దానిని విప్పివేయుము అధమయిన (అనఁగాఁ బాదములందు కట్టిన) పాశము విప్పివేయుము. మధ్యమ పాశమును (నడుమునను న్నది) కూడ విప్పి వేయుము. తర్వాత ఓ ఆదిత్యుఁడా! (అనఁగా అదితిపుత్రుఁడగు వరుణాఅనితా॥) మేము (శునశ్శేఫఋషివారలు) నీయాగమందు విఘ్నము లేకుండుటకు అపరాధము లేనివారమగుదుముగాక.

గృత్సమదఋషి-చతుష్పాదగాయత్రీచ్ఛందము-సోమదేవత.

ఋ. త్వయావయం పవమానేనసోమ భరేకృతం విచినుయామశశ్వత్। తన్నో మిత్రోవరుణోమామహన్తా మదితిస్సింధుఃపృథివీ ఉతద్యౌ:॥

ఓ సోమమా! వడకట్టఁబడిన నీ సహాయముచేత యుద్ధమందుఁ జేయవలసిన పనిని జాలగాఁ జేతుము. అందువల్ల మమ్మ్ము మిత్రవరుణాదితిసింధుపృథువులు ద్యులోకమును గౌరవింతురుగాక.

వామదేవ ర్షి-ఏకపదాగాయ త్రీచ్ఛంద-వి శ్వే దేవ దేవత.

ఋ ం. ఇమం వృషణం కృణు హ్లే కమిన్మాం॥

ఓ (మిత్రాదిదేవతలారా!) మీరు దానమిచ్చుటలో (దీనితో సాటి) రెండవది లేని యీ సోమమును వర్ష ము కురిపించు దానిగాఁ జేయుఁడు.

అమహీయుబుషి-గాయత్రీచ్ఛంద-సోమదేవత.

ఋ ం. సనఇందా ్రియ యజ్యవే వరుణాయ మరుద్భ్యః। వరివో విత్పరిస ్రవ॥

ఓ సోమమా! ఆ నీవు మాకు ధనము లభింపఁజేయుచు మా యింద్రునకు వరుణుని కొఱకు, మరుత్తుల కొఱకు స ్రవించుము.

అమహీయుబుషి-గాయత్రీచ్ఛంద-సోమదేవత.

ఋ ం. ఏనా విశ్వాన్యర్య ఆద్యుమ్నాని మానుషాణాం। సిషాసన్తో వనామహే॥

ఈ సోమముతో మనుష్యులకు నన్నముల నన్నిఁటిని బొందుచు సేవింపఁ దలఁచుచు మేము భజించుచున్నాము.

ఆత్మబుషి-త్రిష్టుప్ఛందము-అన్నదేవత.

ఋ 3, అహమస్మి ప్రథమజా ఋతస్య పూర్వం దేవేభ్యో ఽమృతస్యనామ।
యోమాదదాతి సఇదేవమావ దహమన్నమన్న మదన్తమద్మి॥

(బుషియే తనతోఁ బాను అనుకొనుచున్నాఁడు) దేవతలకంటెఁ బూర్వము నేను (అన్నదేవతయని తా॥) నాశరహితమై సత్యమైన (పరబ్రహ్మాకు) మొదటఁ

బుట్టితినిగదా! యే పురుషుఁడు (అన్నరూపమగు) నన్ను (అతిథులు మొదలగు వారికి) నిచ్చునో వాఁడే యీ విధముగా (నందటిని) రక్షించుచున్నాఁడు. (ఎవఁడు లోభముతో నెవరికిఁ బెట్టక తినుతో) ఆ తినినవానిని నేనే తినివేయుచున్నాను.

షష్ఠాధ్యాయ ప్రథమఖండము సమాప్తము.

———:o:———

౬ అధ్యాయము.

౩ ఖండము.

ఋతకక్షఋషి-గాయత్రిచ్ఛంద-ఇంద్రదేవత.

౫-౨. త్వామే తవధారయఃకృష్ణాసు రోహిణీషుచ। పరుష్ణీషు రుశత్పయఃll

ఇంద్రా! నల్లని గోవులందు, నెఱ్ఱని గోవులందు, నానావర్ణ గోవులందును ఈ తెల్లని పాలను ధరింపఁజేయుచున్నావు.

పవిత్రఋషి-జగతీచ్ఛంద-సోమదేవత.

౫-౩. అనుచ దుషసఃపృశ్నిరగ్రియ ఉక్షామిమేతి భువనేషు వాజయుఃl
మాయావినో యమిరే అస్య మాయయా నృచక్షసఃపితరో గర్భమాదధుఃll

ఉషస్సు సంబంధమైన యాదిత్యుఁడు అనఁగా సోమము (ఆదిత్య స్వరూప మని తా॥) ప్రకాశింపఁజేయుచున్నది. జలమును వర్షించునట్టి (పర్జన్యుఁడు) మిగుల

ధ్వనించుచున్నాఁడు. సకలభూతములకును అన్నముం గోరుచుఁ బ్రజ్ఞావంతులైన దేవతలు నిర్మించిరి. (జగత్తునొక్కొక్కఁడు సృజించెనని తా॥) ఆ సోమముయొక్క ప్రజ్ఞచేతను నరులను జూచుచున్న పాలకులైన దేవతలు (ఓషధులందు) గర్భమును ధరింపఁజేయుచున్నారు. (సూర్యరూప సోమస్తుతి కావచ్చును. సూర్యాధీన తేజస్సు కలవాఁడగుట చంద్రరూప సోమస్తుతి యిదియనికూడ వ్రాసిరి.)

మధుచ్ఛంద(వైశ్వామిత్ర)ఋషి-గాయత్రీచ్ఛంద-ఇంద్రదేవత.

౫-౬. ౨ ౩ ౨ ౪ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩
ఇంద్ర ఇద్ధర్యో సచా సంమిశ్ల ఆవచో యుజా। ఇందో వజీ
౨ ౩ ౧ ౨
హిరణ్యయీ॥

ఇంద్రుఁడే హరియనుపేరుగల గుఱ్ఱములతోఁగూడ నంతటఁదిరుగుచున్నాఁడు. ఆ రెండుగుఱ్ఱములును మాట మాత్రముతోఁ దామే రథమును బూన్చుకొను నవి. ఆయిందుఁడు వజ్రాయుధముధరించి బంగారు భూషణముతోఁ గూడినవాఁడు.

పూర్వోక్తఋషిచ్ఛందోదేవతలె.

౫-౭. ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨
ఇంద్రవాజేషు నోఽవ సహస్ర ప్రధనేషుచ। ఉగ్র ఉగ్రాభి
౩ ౧ ౨
రూతిభిః॥

ఇంద్రుఁడా! శత్రుభయంకరుఁడవయిన నీవు ఒకరికి లొంగని రక్షణములతో అనఁగాఁ నితరు లెదిరింపలేని యుపాయములతో మమ్ము రక్షించుము. వేలకొలఁది శత్రువుల యుద్ధములలోఁగూడ నట్లు రక్షింపుము.

ప్రథఋషి-త్రిష్టుప్ఛంద-విశ్వేదేవదేవత.

౫-౮. ౧ ౨ ౩ ౧ ౨ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
ప్రథశ్చయస్య సప్రథశ్చ నామానుష్టుభస్య హావిషో హవిర్యత్।
౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
ధాతుర్ద్యుతానా త్సవితుశ్చవిష్ణో రథన్తర మాజభారా వశిష్ఠః॥

ఎవ్వాని (వశిష్ఠుని) యొక్క (కొడుకు) ప్రభుండును వాఁడును, ఎవ్వాని (భారద్వాజుని) కొడుకు సప్రభుండును (వీరిద్దరిలో నా తండ్రి) వశిష్ఠుఁడు అనుష్టుప్ఛంద స్సుతోఁగూడిన హవిస్సును దెచ్చెనో (ఘర్మమని యీ హవిస్సుపేరు) ఏ హవిస్సును రథంతరమను సామమును ధాతయను పేరిదేవునివల్లను, సవితృదేవునివల్లను విష్ణునివల్లను వశిష్ఠుఁడే తెచ్చెనో, ఆ హవిస్సు ఇది.

గృత్సమదఋషి-గాయత్రీచ్ఛంద-వాయుదేవత.

౩ ౧ ౨ ౩ ౩ ౧౨౩ ౨ ౩౧ ౨ ౧ ౨
౯౯. నియుత్వా న్వాయ వాగహ్వాయగ్ం శుక్రో అయామి తే। గన్తాసి
౩ ౨ ౩ ౨
సున్వతో గృహం॥

ఓ వాయుదేవా! నియుత్తులను వాహనములు కలవాఁడవయి నీవురమ్ము. ఈ దీపించుచున్న సోమము నీ కొఱకుఁ బట్టుకొనఁబడియున్నది. ఎందుకంటే, సోమాభిషవము చేయుచున్న యజమానుని యొక్క గృహమునకు వెళ్ళుచున్నవాఁడవయితివి (కనుక).

నృమేధ-పురుమేధులు ఋషులు-అనుష్టుప్ఛంద-ఇంద్రదేవత.

౧ ౨౮ ౩౧౨ ౩ ౧ ౨ ౧౨ ౩౧
౬౦౦. యజ్ఞా యథా అపూర్వ్య మఘవన్ వృత్రే హంత్యాయ। తత్పృథివీ
౨ ౩ ౧ ౨ ౩౧౨౮
మప్రథయస్త దస్తభ్నా ఉతోదివం॥

నీవే మొదటివాఁడవయిన యింద్రా! వృత్రునిం జంపుటకు నెప్పుడు నీవు పుట్టితివో (బయలుదేరితివో అని తా॥) అపుడే భూమిని దృఢమైనదానింగాఁ జేసితివి. మరియు ద్యులోకమును అంతరిక్షముతో నిలిపితివి. (=దృఢపఱచితివి.)

షష్ఠాధ్యాయ ద్వితీయఖండము సంపూర్ణము.

—:o:—

౬ అధ్యాయము.

3 ఖండము.

వామదేవఋషి-అనుష్టుప్ఛందము-ప్రజాపతి దేవత.

౬౦౧. మయివచోఽ అథో యశోఽథో యజ్ఞస్య యత్పయః। పరమేష్ఠీ ప్రజా
పతి ర్విద్వా మినదృగ్ం హాతు॥

ప్రజాపతి (అనఁగా బ్రహ్మ-సృష్టికర్త) స్వర్గమందు ప్రకాశించుచున్న కాన్తినివలెను నాయందు వర్చస్సును (అనఁగా బ్రహ్మతేజస్సును) వృద్ధిపొందించుఁగాక. మఱియుఁ గీర్తిని ఉత్తమమయిన క్షీరహవిస్సును వృద్ధిపొందించుఁగాక.

గౌతమఋషి-త్రిష్టుప్ఛంద-సోమదేవత.

౬౦౨. సన్తే పయాగ్ంసి సమువన్తు వాజాఽ సంవృష్ణాన్యభమాతిషాహః। ఆ
ప్యాయమానో అమృతాయ సోమ దివి శ్రవాగ్ం స్యుత్తమాని ధిష్వ॥

ఓ సోమమా! శత్రువులను జంపునట్టినిన్ను (మఱగించు) క్షీరములు పొందునుగాక. హవిస్సులుకూడ నిన్నుఁజెందుంగాక. వీర్యములు చెందుఁగాక. సోమమా! మరణము లేకుండుటకు వృద్ధినొందుచు స్వర్గమందు గొప్పవయిన అన్నములను ధరించుచున్నావు.

పూర్వోక్తఋష్యాదులే.

౬౦౩. త్వమి మాఽఓషధీఃసోమవిశ్వాస్త్వ మపో అజనయస్త్వంగాఃత్వ
మాత నోరుర్వాన్తరిక్ష స్త్వజ్జ్యోతి షావి తమోవవర్ధ॥

ఓసోమమా! నీవుభూమియందున్న సమస్తౌషధులను బుట్టించితివి. (వాటికిజీవనాధారమైన) ఉదకములను బుట్టించితివి. పశువుల నన్నిటిని బుట్టించితివి. గొప్పదయిన యంతరిక్షమును విశాలము చేసితివి. (ఆ యంతరిక్షమందున్న) యంధకారమును గాంతిచేత వృద్ధి నొందించితివి.

మధుచ్ఛందబుషి-గాయత్రీచ్ఛంద-అగ్నిదేవత.

౬౦౮. అగ్నిమీడే పురోహితం యజ్ఞస్య దేవమృత్విజం। హోతారగ్ం రత్నధాతమం॥

(పురోహితుడు రాజున కెట్లు అభీష్టము నెరవేర్చునో అట్లు) యజ్ఞమునకుం బురోహితుడును (అభీష్టసిద్ధి నొనర్చునని తా॥) లేక యాగపూర్వభాగమందున్న వాడు, హోమసంపాదకుడును, యాగరూపమైన రత్నములు కూర్చువాడు నగు నగ్నిదేవుని నేను (హోత యను బుత్విజుడు) స్తుతించుచున్నాను.

వామదేవబుషి—త్రిష్టుప్ఛందము-అగ్నిదేవత.

౬౦౯. తేమన్వత ప్రథమం నామగోనాం త్రిస్సప్త పరమం నామ జానన్
తాజానతరిభ్య ఋషతక్షా ఆ విభ్రద్వాజమరుణో వ్యుషసి గావః॥

ఓ యగ్నీ! నీస్తుతి చేయుచున్న అంగిరసులు వాక్కుల సంబంధమైన స్తుతులను మొదట దెలిసికొనిరి. తర్వాత నావాక్కు సంబంధమైన యిరవై యొక్క ఛందస్సు లుగల స్తోత్రములను దెలిసికొనిరి. ఆ వాక్కులు నన్నిటిని దెలియుచున్న ప్రజలు తెలిసికొనిరి. తదనంతరము సూర్యతేజస్సుతోడగూడ నెఱ్ఱనిగోవులు బయలు దేరినవి. (సూర్యోదయ కాలమున మేతల కావ్రలు పోవుచున్నవని తా॥)

గృత్సమదబుషి-త్రిష్టుప్ఛంద-అగ్నిదేవత.

౬౦౬. సమన్యా యన్త్యుప యన్త్యన్యాగ్ సమానమూర్వం నద్యస్పృణన్తి।
తమాశుచిం శుచయో దీదివాగ్ం సమపాన్న పాతముపయన్త్యాపః॥

ఇతరములయిన వర్షోదకములు (భూమియందు) పడుచున్నవి. అదివర కక్కడ నున్న యుదకములు భూమిని జెందియున్నవి. ఆ యుదకము లన్నియుఁగూడ నదు లగుచు (సముద్రమధ్యమున నున్న) బడబానలమునకుఁ బ్రీతిఁ గలిగించుచున్నవి. శుచియైన ఆయపాన్నపాదగ్నిని (=బడబాగ్ని) శుచులయిన యుదకములు సమీపించుచున్నవి.

వామదేవబుషి-అనుష్టుప్ఛంద-రాత్రిదేవత.

౬౦౭. ఆపాగ్ గాద్భదాయువతి రహ్నాః కేతూన్న మీర్ష్ణతి। అభూద్భదా నివేశినీ విశ్వస్య జగతోరాత్రీ॥

సుఖకరమయినది, చీఁకటిని గూర్చునదియు నగు రాత్రి వచ్చెను. చంద్రుని కిరణములను గలుపుచున్నది. సర్వజగత్తును నిద్రపుచ్చుచున్నది యగుచున్నది.

భరద్వాజ (బార్హస్పతి) బుషి-జగతీచ్ఛంద-వైశ్వానరదేవత.

౬౦౮. పరీతస్య వృష్ణో అరుషస్య నమసాగ పరిణో వచో విదథా జాత వేదసే।
వైశ్వానరాయ మతిర్నవ్యసే శుచిః సోమఇవ పవత చారు రగ్నయే॥

సర్వత్ర వ్యాపించి నట్టి, వర్షము కురియించు నట్టి, ప్రకాశించు నట్టి, బడబాగ్ని యొక్క గొప్పదగు తేజస్సును లేక బలమును శీఘ్రముగా స్తుతింతును. మావా

కుక్క యజ్ఞమందు అతనిని స్తుతించుచున్నది. అత్యంతనూతనమైన వైశ్వానరాగ్ని కొఱకు స్తుతికర్త యొక్క నిర్మలమయిన వాక్కు స్వయముగానే దశాపవిత్రము నుండి సోమము పరిస్రవించి నట్లు బయలుదేరుచున్నది.

భరద్వాజఋషి-త్రిష్టుప్ఛంద-విశ్వేదేవదేవత.

౬౯. ౩ విశ్వేదేవా మమ శ్రుణవన్తు యజ్ఞముభే రోదసీ అపాన్న పాఞ్చమన్న!
మాఓవోవచాగ్ంసి పరిచక్ష్యాణి ఓచగం సుమ్నేష్విద్వో అన్త
మామదేమ॥

సకలదేవతలు నా హవిస్సులను స్తుతులను వింతురు. (స్వీకరింతురు) గాక. అంతరిక్షమందున్న యగ్ని (వైద్యుతాగ్ని=మెఱుపు) యును, ద్యులోక భూలోక మును మా స్తుతి వింతురుగాక. ఓ దేవతలారా! మీకుఁ బసికిరాని స్తుతుల నేనుచ్చరింపలేదు. కనుక మీ సమీపమందున్న వారమై సుఖముగానుండి మదింతుము (=ఆనందింతుము) గాక.

వామదేవఋషి-మహాపంక్తిచ్ఛంద-విశ్వేదేవదేవత.

౭౦. యశోమాద్యావాపృథివీ యశోమేన్ద్రబృహస్పతీ! యశోభగస్య విన్దతు
యశోమా పరీతిముచ్యతాం! యశస్వ్యై3స్యాఃసగ్ం సదోహం
ప్రవదితాస్యామ్॥

ద్యులోక భూలోకముల అన్నము నన్ను (స్తుతికర్తను) పొందునుగాక ఇంద్ర బృహస్పతుల యన్నమును జెందుఁగాక. భగుని (=ఆదిత్యుఁడు) యొక్క యన్నమును నన్ను జెందుఁగాక. మమ్మ వదలకుండుఁగాక. మావారల యన్నము కూడ వదలకుండుఁగాక. నేనుసర్వజనులకుఁ బ్రవక్త నగుదునుగాక. (ఉపదేశకుఁడనితా॥)

హిరణ్యస్తూపఋషి-త్రిష్టుప్ఛందము-ఇంద్రదేవత.

౬౧౧. ఇంద్రస్యనువీర్యాణి ప్రవోచం యానిచకార ప్రథమాని వజ్రీ। అహన్నహిమన్వపస్తతర్ద ప్రవక్వణా అభినత్పర్వతానాం॥

వజ్రాయుధధారియగు నింద్రుఁడు ప్రసిద్ధములైన యే పరాక్రమములను జేసెనో వాటిని శీఘ్రముగా చెప్పుదును. (ఏవంటే) మేఘమునుజీల్చెను. తర్వాత నుదకములను గదలించెను. పర్వతముల మీఁదనున్న సెలయేఱులను ప్రవించునట్లు బయలు దేఱదీసెను (ఈ మూఁడు ప్రసిద్ధములు.)

విశ్వామిత్రఋషి-త్రిష్టుప్ఛందము-సర్వాత్మదేవత.

౬౧౨. అగ్నిరస్మి జన్మనా జాతవేదా ఘృతంమే చక్షురమృతం మఆసన్।
త్రిధాతురర్కో రజసో విమానోఽజస్రం జ్యోతిర్హవిరస్మిసర్వం॥

ఓ కౌశికసగోత్ర ఋషులారా! ఆమగ్నిని నేను. (అన్నమును భక్షించునట్టి యనితా॥) పుట్టుకతోనే పరమాత్మ తత్వము నెఱింగినవాఁడను. (=జాత-వేద-అను దానియర్థము) నాదృష్టి దీపించునది (అదేదంటే) అమృతము (=సర్వకర్మల ఫలము) నాముఖమునందు జగత్తును సృజించిన ప్రాణమున్నది. ఆప్రాణము మూఁడువిధములయ్యెను. (అందు నొకటి-వాయురూపము) ఆనేను అంతరిక్షమందు నున్నాను. (ద్యులోకమందుఁ) నిత్యమైన ఆదిత్యరూపునిగా నున్నాను. (అనుభవించునట్టి భోక్త స్వరూపమిూచెప్పినదంతయు-ఇకముందుఁ జెప్పునది భోగ్యము.) సకల హవిస్సులును నేనయి యున్నాను (హవిస్సు=అనుభవింపఁదగు వస్తువు. అదే భోగ్య మనఁబడును. ఇంకొకయర్థ మగ్నిపరముగాఁ జెప్పఁబడె. అందు ముఖపదముల కర్థమిట్లు—జాతవేద=సర్వమెఱింగినవాఁడు-ఘృతం=నేయి. అమృతం=కాన్తి. త్రిధాతు=ప్రాణాపానవ్యాన రూపము. ఇత్యాదిగా-మొదటియర్థమున త్రిధాతు=సూర్య-వాయు-అగ్ని మూఁడు రూపములు. ఇదిభేదము.

ఋష్యాదులు పూర్వవతు.

౬౧౩. ప్రత్యగ్నిర్విపో అగ్రం పదంవేఃపాతి యహ్వ్యశ్చరణగ్ం సూర్యస్య
పాతినాభా సప్తశీర్షాణమగ్నిఃపాతి దేవానాముపమాదమృష్వఃి

అగ్ని సర్వత్రవ్యాపించిన భూమియొక్క ముఖ్యస్థానమును రక్షించుచున్నది. గొప్పదయిన యగ్ని అంతరిక్షమును రక్షించుచున్నది. అంతరిక్ష మధ్యమందున్న మరుత్తుల సమూహమును రక్షించుచున్నది. చూడదగిన యీ యగ్ని దేవతలను మదింపఁ జేయు యజ్ఞమునురక్షించుచున్నది.

షష్ఠాధ్యాయ తృతీయఖండ సమాప్తము.

---

౬ అధ్యాయము.

౪ ఖండము.

వామదేవఋషి-పంక్తిచ్ఛందము-అగ్ని దేవత.

౬౧౪. భ్రాజన్త్యగ్నే నమిధాన దీదివో జిహ్వాచరత్యంతరాసని। సత్వన్నోగ్నే
పయసావసువిదగ్ం్యిం వచోదృశేzదాఃII

ఋత్విజులచేత ప్రజ్వలింపఁజేయఁబడిన యగ్ని! ప్రకాశించుచున్న ముఖమందున్న నీజ్వాల (=నాలుక) హవిస్సులను భక్షించుచున్నది. ఓ యగ్ని! ధనములభింపఁ జేయువాఁడా! నీవు మా అన్నముతోఁగూడ రమణీయధనమును దర్శించుటకుఁ దేజస్సునిమ్ము.

వామదేవఋషి-పంక్తిచ్ఛంద-ఋతుదేవత.

౬౧౫. వసన్త ఇన్నురన్త్యో గ్రీష్మ ఇన్నురన్త్యః। వర్షాణ్యనుశరదో హేమన్త
శిశిర ఇన్నురన్త్యః॥

వసన్త ఋతువే రమణీయము. గ్రీష్మ ఋతువే రమణీయము. వర్ష ఋతువే రమణీయము. వాటి ననుసరించి శరదృతువు రమణీయము. హేమన్త ఋతువే రమణీయము. శిశిర ఋతువే రమణీయము.

వామదేవఋషి-పంక్తిచ్ఛంద-విరాడ్దేవత.

౬౧౬. సహస్రశీర్షాపురుష స్సహస్రాక్ష స్సహస్రపాత్॥ సభూమిగ్ం సర్వతో
వృత్వా త్యతిష్ఠద్దశాంగులం॥

(సర్వప్రాణుల మొత్తమునకు విరాడ్రూపమని పేరు.) ఈ (విరాట్పురుషుఁడు) అనన్త శిరస్సులు కలవాఁడు, అనంత నేత్రములు కలవాఁడు, అనంత పాదములు కలవాఁడు. (అన్నిప్రాణుల యవయవములే యతని యవయవములు) ఆపురుషుఁడు భూమి (అనఁగా బ్రహ్మాండ గోళమనితా॥) నంతటిని వ్యాపించి యాపైని మఱి పది యంగుళములు (పదియంగుళములన్నది పరిమైనకొలకాదు. బ్రహ్మాండముపైనకూడ వ్యాపించినాఁడనితా॥) వ్యాపించెను.

ఋష్యాదికము పూర్వవత్తు.

౬౧౭. త్రిపాదూర్ధ్వ ఉదైత్పురుషః పాదోzస్యేహాభవత్పునఃl తథావిష్వఙ్వ్యక్రామ దశనానశనేఅభి॥

త్రిపాత్పురుషుఁడు (అనఁగా సత్వరజస్తమ స్సంభవ సంసారము లేనివాఁడని తా॥) ఈ సంసారమునుండి బయటికివచ్చెను. అతనికి ఈ ప్రపంచమంతయు ఒక సూక్ష్మవస్తువు వంటిది. (అనఁగా రేణువునంతటిది-అన్నందున నతనిరూపము మహత్తనితా॥) అట్లే చేతనాచేతనములందు వివిధరూపమున వ్యాపించి యుండెను. (అశనా=ఆహారము తీసికొనునది-చేతనమనితా॥)

ఋష్యాదులు పూర్వవత్తు.

౧౩ ౩ ౩ ౩ ౩ ౩ ౩ ౩ ౩ ౩ ౩ ౩
౬౧౮. పురుష ఏవేదగ్ం సర్వం యదూభూతం యచ్చభావ్యం। పాదోస్య

౧౩ ౩ ౧ ౩ ౩ ౧ ౩ ౩ ౧ ౩ ౩
సర్వాభూతాని త్రిపాదస్యామృతం దివి॥

ఈ ప్రవర్తించు జగత్తంతయుఁ బురుషుఁడే. ఇఁకరాఁబోవుజగత్తును గతించిన జగత్తునుంగూడఁ బురుషుఁడే. భూతభవిష్యద్వర్తమాన కాలములందలి జగత్తంతయును ఈ పురుషుని నాల్గవభాగము. మిగిలిన యీతని మూఁడంతేల భాగమును నాశములేనిదయి ప్రకాశస్థానమందున్నది.

ఋష్యాదులు పూర్వవత్తు.

౧ ౩ ౩ ౩ ౩ ౧ ౩ ౧ ౩ ౩ ౧
౬౧౯. త్రిపాదూర్ధ్వ ఉదైత్పురుషః। పాదోస్యేహాభవాత్పునః తతో విష్వఙ్వ్యక్రామత్

౩ ౩ ౩ ౩ ౩ ౩ ౩ ౩ ౩ ౩ ౩
సాశనానశనే అభి॥

జగత్తంతటికిఁగల యూధారమెంతో అంతే యీతని మహత్తు (అంతే అన్నది వాస్తవ రూపముకాదు. అదేదంటే) దానికంటెను (మహిమకంటెనని తా॥) పురుషుఁడు మిగులనధికుఁడు. మఱియు దేవత్వములకు నీశ్వరుఁడు. ఏమంటే (ప్రాణుల నుభవింపఁదగిన) యన్నమునిమిత్తము బయటికి వచ్చుచున్నాఁడు (అనఁగాఁగార్య ప్రపంచరూపముగా మాఱుచున్నాఁడనితా॥)

ఋష్యాదులు పూర్వవత్తు.

౬౨౦. తతోవిరాడజాయత విరాజో అధిపూరుషః। సజాతో అత్యరిచ్యత
పశ్చాద్భూమి మథోపురః॥

ఆవిరాట్పురుషునివల్ల బ్రహ్మాండ దేహము పుట్టెను. విరాడ్దేహ మాధారము చేసికొని పురుషుఁడు (ఇంకొకఁడు) పుట్టెను. (ఇతఁడు జీవుఁడనితా।) ఆ పుట్టినవాఁడతిశయించెను. తర్వాత భూమియు శరీరములును (సృజించెను.)

వామదేవఋషి-త్రిష్టుప్ఛంద-ద్యావాపృథ్వులు దేవతలు.

౬౨౧. మన్యేవాంద్యావా పృథివీ సుభోజసా యే అప్రథేథా మమిత మభి
యోజనం। ద్యావా పృథివీ భవతగ్ం స్యోనేతే నో ముఞ్చతమగ్ం
హసః॥

ఓ ద్యావా పృథ్వులారా! మీరు మంచిపాలకులని తలఁతును. అపరిమిత ధనాదికమును విస్తరింపఁజేయుఁడు. ఓ ద్యావా పృథ్వులారా! మీరు మము పాపము నుండి విడిపించుడు.

వామదేవఋషి-అనుష్టుప్ఛంద-ఇంద్రదేవత.

౬౨౨. హరీతఇంద్ర శ్మశ్రూణ్యతోషతే హరితౌ హరీ। తన్వ్వస్తువన్తి కవయః
పురుషాసో వనగ౬వగ॥

ఓ యిందా?! నీయొక్క మీసములు (సోమపానముచేత) ఆకుపసరు రంగు గలవి. మఱియు నీరెండు గుఱ్ఱములు ఆకుపచ్చనివి. మేధావులైన పురుషులు కోరఁదగిన గోవులుకలవాఁడవు.

వామదేవఋషి-అనుష్టుప్ఛంద-ఆశాసనమందు వినియోగము.

౬౨. యద్వ్రీహో హిరణ్యస్య యద్వా వచోక్ష గవాముత సత్యస్య బ్రహ్మణో
వచస్తేన మాసగ్ం సృజామసి॥

(హితరమణీయమయిన=) హిరణ్యమునియొక్క (అనగా బంగారు కావచ్చును) యే తేజస్సుకలదో అదియును, మఱియు గోవులయొక్క (సూర్యకిరణములు కావచ్చును.) ఏ తేజస్సుకలదో యదియును, సత్యస్వరూపుడైన బ్రహ్మ యే తేజస్సుకలదో వాటితో మేము కూడుదుము గాక. (అని ఆశీర్వచనము తమకే)-ధనముతోను, గోవులతో విద్యతోను, గూడుదుముగాకని తాత్పర్యము.

వామదేవఋషి-త్రిష్టుప్ఛందము-ఆశానేవినియోగ-
వెనుకదానికి దీనికి దేవతలువేరు-కేవలము స్తుతి.

౬౩. సహస్రన్న ఇంద్ర దద్ధ్యోజ ఈజే హ్యస్య మహతో విరప్శిన్ క్రతున్న
నృమ్ణగ్ం స్థవిరష్చవాజం వృత్రేషు శత్రూన్నహనాకృంధీనగ॥

సత్యస్తుతిగల యిందా?! నీయొక్కబలము మాకునిమ్ము. ఏమంటే—నీవు ఈ గొప్పబలమునకు నధికారివి. (కనుక) ఇందా?! మాయజ్ఞమునువలెను ధనమును బలమును వృద్ధినొందిన దానింగా జేయుము. మాశత్రువులను యుద్ధములయందు సహించునట్లు చేయుము.

వామదేవఋషి-త్రిష్టుప్ఛందము-గోదేవత.

౬౪. సహస్వభాగ సహవత్నా ఉదేత విశ్వాహాపాణి బిభ్రతీద్వ్యగ్ధ్నిః।
ఉరుఃపృథురయంవో అస్తులోక ఇమా ఆపస్ప్రపాణా ఇహాస్తు॥

వృషభములతోఁగూడినట్టి, దూడలతోఁగూడినట్టి గోవులారా! రెండుమార్లు పాలిచ్చునవఁగుచు సర్వరూపములు కలవారలై మీరు సమృద్ధులైరండు. ఎక్కువై విస్తారమైనదిగా నీలోకము మీకు నగునుగాక. ఈ యుదకములు ఈ లోకమందుఁ జక్కగాఁ బోనయోగ్యములగుఁగాక. కనుకనిచట ననేకములై యుండుఁడు.

షష్ఠాధ్యాయ చతుర్థఖండము సమాప్తము.

---

౬ అధ్యాయము.

౫ ఖండము.

వైఖానసులుఋషులు-జగతీచ్ఛందము-పవమానాగ్నిదేవత.

౨ ౩౦ ౨ ౩ ౨ ౩ ౦ ౨ ౩౦ ౨ ౩౦ ౨
౬౭. అగ్నఆయూగ్ంషి పవస ఆసువోర్జ మిషంచనః। ఆరేబాధస్వదుచ్ఛునాం॥

పవమాన స్వరూపుఁడవగు నగ్నీ! మాయన్నములను గార్చుచున్నావు. మాకు అన్నరసమును బలమును అభిముఖముగాఁగార్చుము. రాక్షసులను మాకు దూరము గాఁజేయుము. (పవమానాగ్ని=వడకట్టిన సోమమనెడు నగ్నియని అర్థము.)

విభ్రాజ (సూర్యపుత్ర) ఋషి-త్రిష్టుప్ఛంద-సూర్యదేవత.

౧ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩౦ ౨ ౩౦ ౨ ౩ ౧ ౨
౬౮. విభ్రాడ్బృహత్పిబతు సోమ్యం మధ్వాయుర్ధదద్యజ్ఞపతా వవిహ్రుతం।
౧ ౨ ౩ ౧ ౨ ౨ ౩౦ ౨ ౩౦ ౨ ౩ ౧ ౨
వాతజూతోయో అభిరక్షతిత్మనా ప్రజాః పిపర్తి బహుధావిరాజతి॥

విశేషముగాఁప్రకాశించుచున్న సూర్యుఁడు శ్రేష్ఠమయిన సోమమయమయిన మధువును యాగకర్తకు అకుటిలమయిన యన్నమునిచ్చుచుఁ ప్రాఢ్యంగాక. ఏ

సూర్యుఁడు వాయువుచేఁ ప్రేరింపఁబడినవాఁడగుచు స్వయముగానే జగత్తునంతయుఁ బాలించు చున్నాఁడో—(రాశిచక్రము వాయువుచేతనే త్రిప్పఁబడుచున్నది) ఆ సూర్యుఁడు ప్రజలను (వ్యాముకురియుఁచి) పరిపాలించుచున్నాఁడు. మిగులఁబ్రకాశిం చుచున్నాఁడు.

కుత్సఋషి-త్రిష్టుప్ఛందము-సూర్యదేవత.

౬౫౨. చిత్రం దేవానా ముదగాదనీకం చక్షుర్మిత్రస్య వరుణాస్యాగ్నేః॥ ఆప్రా
ద్యావా పృథివీ అంతరిక్షగ్ం సూర్య ఆత్మా జగత స్తస్థుషశ్చ॥

కిరణములయొక్క తేజస్సు అనఁగా మండలము. ఆశ్చర్యకరమై ఉదయించెను (ఆ మండలము) మిత్రునియొక్క, వరుణునియొక్క, అగ్నియొక్క, (అనఁగా జగత్తంతటికిని అని తా॥) కన్ను అయి యున్నది (కన్నెట్లు సర్వవస్తువులం జూపెట్టునో యట్లు సకల వస్తువులను సూర్యుఁడు కనఁబఱుచునని తా॥) ద్యులోక భూలోకములను అంతరిక్షమును (తన తేజస్సుతో) పూరించెను=నిండించెను. ఆ సూర్యుఁడు స్థిరచరమగు జగత్తునకు జీవాత్మయయి యున్నాఁడు.

సర్వరాజ్ఞీఋషి-గాయత్రీచ్ఛంద-సూర్యదేవత.

౬౫౩. ఆయద్ధ్రాఃపృశ్నిరక్రమీ దసదన్మాతరం పురఃపితరంచ ప్రయన్త్స్వఃll

నడచు స్వభావముగలట్టి, వ్యాపించిన తేజస్సుగల యీ సూర్యుఁడు ఆక్రమించెను. పూర్వదిక్కు-నందు భూమినిబొందెను. ద్యులోకమునందు, అంతరిక్షము నందు శీఘ్రముగాఁ గమనించుచు మంచినడక గలవాఁడగుచున్నాఁడు.

పూర్వోక్తఋషి-గాయత్రీచ్ఛంద-సూర్యదేవత.

౬౫౪. అంతశ్చరతి రోచనాస్యప్రాణాదపానతీ। వ్యఖ్యన్మహిషోదివంll

ఈ సూర్యుని ప్రకాశించుకాన్తి శరీరములోపలఁ బ్రాణరూపముగా సంచరించును. ప్రాణమునుండి యపాయమును బొందుచున్నది. (ఊర్ధ్వముగాఁ బ్రసరించునది ప్రాణము అధోముఖముగా సంచరించునది అపానము అనఁబడును.) లేక ఉదయించుచున స్తమించుచున్నది. (ప్రాణ=ఉదయము అపాన=అస్తమయము. అంతగ=ద్యులోక భూలోకముల మధ్యను అని యిఁకొకార్థముకూడ వ్రాసిరి.) ఇట్టి కాన్తికలవాఁడు కనుకనే మహాత్ముఁడగు సూర్యుఁడు అంతరిక్షమును ప్రకాశింపఁజేసెను.

పూర్వోక్తబుషిచ్ఛందోదేవతలే.

౬౩౭. త్రిగ్ంశద్ధామ విరాజతి వాక్పతఙ్ఘాయ ధీయతే। ప్రతివస్తో రహద్యుభిః॥

దినముయొక్క అవయవములు ముప్పదియును (రెండుగడియలొక ముహూర్తము. పదియేను ముహూర్తములు పగలు రాత్రి పదియేను గలిసి ముప్పదిముహూర్తములని వివేకము.) సూర్యకాంతులచేత విశేషముగాఁ ప్రకాశించుచున్నవి. (అట్టి సమయమున) వేదవాక్కు సూర్యునికొఱకుఁ బ్రవర్తింపఁజేయఁబడుచున్నది. (అనఁగా మంత్రములతో సూర్యుని స్తుతించుచున్నారనితా॥)

వైఖానసులుబుషులు-గాయత్రీచ్ఛంద-సూర్యదేవత.

౬౩౮. అపత్యే తాయవో యథా నక్షత్రాయన్త్యక్తుభిః। సూరాయ విశ్వచక్షసే॥

ఆ దొంగలవలె నక్షత్రములు (దేవతల గృహములు నక్షత్రాలందురు అని యొక తాత్పర్యము గమనము కలవని వ్యుత్పత్తి.) రాత్రులతోఁగూడి ప్రపంచమునంతనుంజూచు సూర్యుని (రాకంజూచి) తొలఁగిపోవు చున్నవి.

వైఖానసబుషి-గాయత్రీచ్ఛంద-సూర్యదేవత.

౬33. అదృశ్రన్నస్య కేతవో విరశ్మదో జనాగ్ం అను। భ్రాజన్తో అగ్నయో యథా॥

ఈ సూర్యుని ప్రకాశముకలిగించు కిరణములు అన్నిటిని వరుసగాఁదెలియు చున్నవి. దీపించు నగ్నులవలెఁ బ్రకాశముకలిగించుచున్నవి.

పూర్వోక్త బుష్యాదులే.

౬3౮. తరణిర్విశ్వదర్శతో జ్యోతిష్కృదసి సూర్య। విశ్వమాభాసి రోచనం॥

ఓ సూర్య! నీవు గమనశీలుఁడవు. లేఁ దోగులఁదరింపఁజేతువు. అందఱిచేఁ జూడఁదగిన వాఁడవు. మఱియుఁబ్రకాశము గలిగించువాఁడవు. కనుకఁబ్రకాశించు చున్నయ న్తరిక్షమును అంతను బ్రకాశింపఁజేయుచున్నావు. రెండవయర్థము పరమాత్మ స్వరూపముగాఁజెప్పుచు ప్రపంచస్థిత సర్వచరాచరములను బ్రకాశింపఁజేయు నంత ర్యామియనియుఁ జెప్పిరి.)

బుష్యాదులు పూర్వోక్తము.

౬3౫. ప్రత్యఙ్ దేవానాం విశః ప్రత్యఙ్ఙుదేషి మానుషాన్। ప్రత్యఙ్ విశ్వగ్ం స్వర్దృశే॥

ఓ సూర్యుఁడా! నీవు మరుత్తులనెడు దేవతలకెదురుగా నుదయించుచున్నావు. (వారికభిముఖముగానని తా॥) మనుష్యుల కభిముఖముగాను ఉదయించుచున్నావు. అట్లే భూమికిని ద్యులోకమునకును అభిముఖముగాను అందఱుంజూచుట కుదయించు చున్నావు.

పూర్వోక్త ఋష్యాదులే.

౬౩౬. యేనాపావక చక్షసా భురణ్యన్తం జనా అను। త్వం వరుణపశ్యసి॥

సర్వమును శుద్ధిచేయువాఁడా! కష్టముల నివారించువాఁడా! (=వరుణ) పోషించుచున్న యీ లోకమును ఏ ప్రకాశముతో వెలిగించుచున్నావో, ఆవెలుఁగు తో నుదయించుచుంటివి.

ఋష్యాదులు పూర్వోక్తము.

౬౩౭. ఉద్వ్యమేషి రజఃపృథ్వీహా మిమానో అక్తుభిః। పశ్యన్నజన్మాని సూర్య॥

ఓ సూర్య! నీవు విశాలమయిన భూలోకమును, ద్యులోకమును, అంతరిక్షమును గూర్చి యుదయించుచున్నావు. పగళ్లను రాత్రులతోఁగూడ నిర్మించుచుఁ బుట్టుచున్న జీవులను జూచుచు నుదయించుచున్నావు.

పూర్వోక్త ఋష్యాదులు.

౬౩౮. అయుక్త సప్త శున్ధ్యవః సూరోరథస్య నప్త్యః తాభిర్యాతి స్వయుక్తిభిః॥

సూర్యుఁడు (=ప్రేరించువాఁడు) శుద్ధిచేయునట్టి యాఁడగుఱ్ఱములను ఏడింటిని తన రథమందుఁబూన్చెను (అశ్వ=గమనించు-శున్ధ్య=శుద్ధిచేయు. కిరణములనియే తాత్పర్యము) ఆగుఱ్ఱములు రథమును బడకుండఁ బట్టుకొన్నవి. స్వయముగానే (ఒకరుచెప్పనక్కఱలేకయే) రథమును బూన్చుకొనునవి. ఇట్టి గుఱ్ఱాలతో (యాగగృహమునకు) వచ్చుచున్నాఁడు.

ఋష్యాదులు పూర్వవత్తు.

౬౩౯, సప్తత్వాహరితో రథేవహన్తి దేవసూర్య। శోచిష్కేశం విచక్షణా॥

ఓ సూర్యా! సర్వమును ప్రకాశింపఁజేయువాఁడా! ఏడుగుఱ్ఱాలు (రసమును గ్రహించునట్టి కిరణములనితా॥) రథమందు కాంతులే కేశములుగాగల నిన్ను మోయుచున్నవి.

ఆరవయధ్యాయమున పంచమఖండము పూర్ణము.

అధ్యాయమును సమాప్తము. ఆరణ్యక కాండమును సంపూర్ణము.

—:o:—

సామవేదము — ఉత్తరార్చికము.

౧ అధ్యాయము.

౧ ఖండము.

పర్థమ ప్రపాఠకమున - ప్రథమార్ధము. ఈ అధ్యాయమున ౧-౨-౩ బుుక్కుల మొత్తము నకు "తృచ" అని పేరు. ఒకటవ తృచ, రెండవ తృచ, మూడవ తృచ— ఇత్యాదిగా వాడుక ఉత్తర గ్రంథమంతయు ౨౧ అధ్యాయము.

———:o:———

ఈ తృచకు (=సూక్తమునకు)బుుషి అసిత-లేక దేవల-గాయత్రీచ్ఛందము

పవమానసోమదేవత.

౬౮ం. ఉపాస్మైగాయతా నరః పవమానాయేందవే। అభిదేవాగ్ం ఇయక్షతే॥

యజ్ఞమును నిర్వహించిన బుత్విక్కులారా! స్తోతలారా! యాగము చేయఁదలఁచిన కారుచున్న యీ సోమముకొఱకు ఉపగానము చేయుఁడు.

౬౮౧. అభిత్యే మధునాపయోఽథర్వాణో అశిశ్రయుః దేవం దేవాయ దేవయు॥

ఓ సోమమా! ప్రకాశస్వభావముకలది, దేవతలంగోరినది యగు నీరసమును మధువు=తేనెతోను గోక్షీరముతోను ఆథర్వణికులైన బుషులు కలిపి సంస్కరించిరి.

౬౮౨. సనఃపవస్వ శం గవే శం జనాయ శమర్వతే। శగ్ంరాజన్నోషధీభ్యః

ప్రకాశించుచున్న సోమమా! ఆ నీవు మాగోవునకు సుఖముగా స్రవించుము. పుత్రాది పరివారముకొఱకును సుఖముగా స్రవించుము అశ్వముకొఱకు సుఖముగాగారుము. ఓషధుల (=సస్యముల) కొఱకు సుఖముగాను స్రవించుము.

కశ్యపఋషి-గాయత్రీచ్ఛంద-పవమానసోమదేవత.

౬౮౩. దవిధ్వతత్యా రుచాపరిష్టోభన్త్యా కృపా। సోమాశ్వ్యకాఁ గవాశిరఃll

దూరముగాఁ బ్రకాశించు కాంతిగలట్టి, యంతటధ్వనించుచున్నట్టి, ధారతోఁ గూడిన సోమములు ఆవుపాలతోఁగలియుచున్నవి

౬౮౪. హిన్వానో హేతృభిర్హిత ఆవాజం వాజ్యక్రమీత్। సదన్తో వనుషో యథాll

బలవన్తమైన సోమము స్తుతికర్తలచేత ప్రేరింపఁబడియిష్టముల నిచ్చునడగుచు యాగయూపమయిన యుద్ధమును యోధులు యుద్ధములందుఁ బ్రవేశించునట్లు, నాక్రమించునట్లు ఆక్రమించెను.

౬౮౫. బుధక్ సోమస్యాస్తయే సజఙ్గ్మానో దివాకవే। పవస్వ సూర్యో దృశేll

జరిగినదానిని తెలియునట్టి సోమమా! మంచిపేర్మము కల్గిన నీవు వేర్వేఱుగాఁ బ్రవర్తించుచు సుఖమయిన దర్శనముకొఱకు నంతరిక్షమునుండి కారుము.

వైఖానసఋషి-గాయత్రీచ్ఛందము-పవమానసోమదేవత.

౬౮౬. పవమానస్య తే కవే వాజిన్నర్షా అసృక్షత। అర్వన్తో నక్రవస్యవఃll

ఓ కవీ! అన్నముగల సోమమా! (దశాపవిత్రమునుండి) కారుచున్న నీయొక్క అన్నమును గోరుచున్న ధారలు అశ్వశాలనుండి గుఱ్ఱాలువచ్చునట్లు కారుచున్నవి.

౬౮౨. ఆచ్ఛాకోశం మధుశ్చుతమసృగ్రం వారే అవ్యయేఅవానశ్న ధీతయః।

మధురరసముం గార్చుచున్న ద్రోణకలశమున కభిముఖముగా గొఱ్ఱెబొచ్చు వస్త్రమందుఁ గార్చఁబడుచున్నది. వ్రేళ్లు ఆ సోమమును మాటిమాటికిఁదుడుచుటకుం గోరుచున్నవి.

౬౮౩. అచ్ఛా సముద్రం మిందవోఽస్తం గావో నధేనవః। అగ్మన్నృతస్యయోనిమా॥

కారుచున్న సోమములు ద్రోణకలశమున కభిముఖముగా క్రొత్తగా నీనిన యావులింటికి వచ్చునట్లు వచ్చుచున్నవి. ఆ సోమములు యజ్ఞస్థానమునకు అభిముఖముగావచ్చుచున్నవి.

ఉత్తరార్చికమునఁ బ్రథమాధ్యాయమునఁ బ్రథమఖండము సమాప్తము.

———:o:———

౧ అధ్యాయము

౨ ఖండము.

పూర్వోక్త ఋష్యాదికము-అగ్ని దేవత.

౬౮౪. అగ్నఆయాహి వీతయే గృణానో హవ్యదాతయే। నిహోతా సత్సి బర్హిషి॥

ఓ యగ్నీ! నీవు హవిస్సుల భక్షించుటకై మాచేతస్తుతింపఁబడుచు (దేవతలకు) హవిస్సులందించుటకును దేవతల నాహ్వానించు వాఁడవయి పరుపఁబడిన దర్భలందుఁ గూర్చుండుము.

౬౫౦. తంత్వాసమిద్భిరంగిరో ఘృతేన వర్ధయామసి। బృహచ్ఛోచా యవిష్ఠ్య॥

అంగిరస వంశమందు బుట్టినవాఁడా! యగ్నీ ఆ నిన్ను సమిధల(=పుల్లల)తో నేతితో వృద్ధినొందించుచున్నాము. కనుక నీ యీవనవంతుఁడా! మిగులఁబ్రకాశించుము.

౬౫౧. సనఃఘృష్ణుశ్రవాయ్య మచ్ఛా దేవవీతయే। బృహదగ్నే సువీర్యం॥

ఓ యగ్ని దేవా! అట్టి నీవు విస్తారమయిన, ప్రశస్తమయిన, గొప్పదయిన, మంచివీర్యవంతమయిన ధనమును మాకెదురుగాఁ బొందించుము.

విశ్వామిత్రఋషి-గాయత్రీచ్ఛంద-మిత్రావరుణ దేవత.

౬౫౨. ఆనో మిత్రా వరుణా ఘృతైర్గవ్యూతి ముక్షతం। మధ్వా రజాగ్ంసి సుక్రితూ॥

మంచికర్మ లొనరించునట్టి యోమిత్రావరుణులారా! మా గోమార్గమును అనఁగా మందను బాలుపుట్టించు నుదకములతో నంతటను దడుపుడు. (పాడికలుగునట్లు చేయుము.) మధురరసముతో లోకములను దడుపుడు. (వర్షించుఁడని తా॥)

౬౫౩. ఉరుశగ్ంసా నమోవృధా మహ్నా దక్షస్య రాజథః। ద్రాఘిష్ఠాభిఃసుచివ్రతా॥

పరిశుద్ధకర్మలుగల మిత్రావరుణులారా! పలువురచే స్తుతింపఁబడిన హవిస్సులతో లేక నమస్కారములతో వృద్ధిపొందునట్టి, దీఘ్రస్తుతి లక్షణములు కలట్టి, మీరు ధనముయొక్క మహత్త్వమున కీశ్వరులు అయియున్నారు.

౬౫౪. గృణానా జమదగ్నినా యోనా వృతస్య సీదతం। పాతగ్ంసోమమృతావృధా॥

మిత్రావరుణులారా! జనుపగ్ని మహర్షిచేత స్తుతింపఁబడుచున్న మీరు దేవయజ్ఞానమందుఁ గూర్చుండుడు. కర్మఫలమును వృద్ధిచేయునట్టి మీరు సోమమును (మేనభిషవించిన దానిని) ద్రావుఁడు.

ఇరిమిలిబుషి-గాయత్రీచ్ఛంద-ఇంద్రదేవత.

౬౫౫. ఆయూహి సుషుమూహి తఇంద్ర సోమం పిబా ఇమం ఏదం బర్హా
స్సదోమమ॥

ఓ యింద్రా! నీవు రమ్ము నీకై మేము సోమమభిషవించితిమి గదా! ఆ యీ సోమమును బానము చేయుము. నీకొఱకుఁబరిచిన యీ దర్భమీదఁగూర్చుండుము

౬౫౬. ఆత్వా బ్రహ్మ యుజా హరీ వహాతా మిందకేశినా। ఉపబ్రహ్మా
ణినఃశృణు॥

ఓ యింద్రా! మంత్రముతోఁగూడినవియు, కేశములు=వెండ్రుకలు కలవియు, మోసుకొని పోవునవియు, హరియను నశ్వములు రెండును నిన్ను దోడ్తెచ్చునుగాక. నీవు మా యాగమునకు వచ్చి మా స్తుతిమంత్రములను వినుము.

౬౫౭. బ్రహ్మాణస్త్వా యుజావయుగ్ం సోమపామింద్ర సోమినః। సుతావన్తో
హవామహే॥

బ్రాహ్మణులమయిన మేము యోగ్యమయిన స్తుతితోఁ సోమమును బానము చేయునట్టి నిన్ను బిలుచుచున్నాము.

విశ్వామిత్రఋషి-గాయత్రీచ్ఛంద-ఇంద్రాగ్నులు దేవతలు.

౬౫౮. ఇంద్రాగ్నీ ఆగతగ్ం సుతం గీర్భిర్నభోవరేణ్యం। అస్యపాతం ధియే
షితా॥

ఓ యింద్రాగ్నులారా! అభిషవించి సంస్కరింపఁబడిన శ్రేష్ఠమయిన యీ సోమముకొఱకు మాస్తుతివాక్కులతోఁ బిలువంబడిన వారగుచు స్వర్గమునుండి రండు. మాకర్మలచేఁ బ్రేరింపఁబడిన వారలయి మీరు ఈ సోమమును బానము సేయుఁడు.

ఋక్. ౧౨ ౩౧ ౨౮ ౩౧౨ ౩ ౧౨ ౩౧ ౨
ఇంద్రాగ్నీ జరితూ సచా యజ్ఞో జిగాతి చేతనః। ఆయాపాత మిమగ్ం
౩ ౨
సుతం॥

ఇంద్రాగ్నులారా! స్తుతికర్తకు సహాయులైన మిమ్ము యజ్ఞములు నడపుటకు సాధనమును ఇంద్రియములకుఁ జైతన్యము నిచ్చునదియునగు నీ సోమము చెందుచున్నది. మా యీ స్తుతివాక్కులతోఁ బిలువంబడిన మీరు సంస్కరించిన యీ సోమమును ద్రావుఁడు.

ఋఁం. ౧ ౨౩౧ ౨౩౧౨ ౩౧ ౨౩౧ ౧ ౨౮౩౧
ఇంద్రమగ్నిం కవిచ్ఛదా యజ్ఞస్యజూత్యావృణే। తాసోమస్యేహతృ
౩౧౨
ప్పుతాం॥

యాగసాధనమైన సోమముచేతఁ బ్రేరింపఁబడిన నేను కవుల స్తోత్రములకు ఫలమునివ్వ సమీపించునట్టి యింద్రాగ్నులను మిమ్ము సేవింతును. ఈ మా యాగమునకు వచ్చిన మీరు సోమముతోఁ దృప్తులు కండు.

ఉత్తరార్చికమందుఁ బ్రథమాధ్యాయ ద్వితీయఖండము పూర్ణము.

ని అధ్యాయము.

3 ఖండము.

అమహీయు (ఆంగిరస)ఋషి-గాయత్రీచ్ఛంద-సోమదేవత.

ఓఓని. ఊచ్చాతే జాతమన్ధసో దివి సద్భూమ్యాదదే। ఉగ్రగ్ం శర్మ మహి శ్రవః॥

సోమమా! నీసంబంధమైన రసమునకు మీఁదిభాగమున జన్మ. ద్యులోక మందున్న నీయధిక సుఖము గొప్పది అన్నము భూమిమీఁది వారిచేత స్వీకరింపఁ బడుచున్నది.

ఓఓఒ. సనఇందాయ యజ్యవే వరుణాయ మరుద్భ్యః। వరితో విష్ణవే॥

ధనములభింపఁజేయు నో సోమమా! మేము పూజింపఁదగిన యింద్రుని కొఱకును, వరుణుని కొఱకును, మరుత్తుల కొఱకును ధారగాఁగారుము.

ఓఓవ. ఏనా విశ్వాన్యర్య ఆద్యుమ్నాని మానుషాణాం। సిషాసన్తో వనామహే॥

మనుష్యుల యజ్ఞసాధనములైన ధనముల నో సోమమా! (నీయనుగ్రహము వల్ల) అభిముఖముగాఁ బొందుచున్న మేము సేవింపఁగోరి నిన్ను సేవించుచున్నాము.

కశ్యపఋషి-బృహతీచ్ఛంద-సోమదేవత.

ఓఓర. పునానస్సోమధారయాపో వసానో అర్షతి। ఆరత్నధా యోనిమృతస్య సీదస్యుత్తమే దేవో హిరణ్యయః॥

సోమమా! వడపోయంబడుచున్న నీవు ఉపకములను గప్పుకొనుచు (కలియుచుననితా॥) ధారగాఁబవిత్రమందుఁ గారుచున్నావు. పిమ్మట రమణీయ ధ్వనముల నిచ్చునట్టి, ప్రకాశించునట్టి, చలువ గలట్టి, బంగారుతో నిండినట్టి నీవు యాగస్థాన మునందుఁ గూర్చొనుచున్నావు.

3 ౧ ౩ర3 ౧ ౩ర 3 ౨ 3 ౨ 3౨3౧ ౨
౬౬౫. దుహాన ఊధర్దివ్యం మధుప్రియం పవిత్రం సహస్రధారమాసదత్।
3 ౧ ౨ 3 ౨ ౨ 3కే ౩ర 3౧ ౨ 3 ౧ ౨ 3 ౨
ఆపృచ్ఛ్యం ధరుణం వాజ్యర్షి నృభిర్ధౌతో విచక్షణ:॥

మదముకలిగించునది, ప్రియమయినది, ద్యులోకమునఁబుట్టినది, సోమలత యనెడు పొదుగు చేపుచున్న సోమము (అనఁగాఁబొదుగునుండి పాలుకారునట్లు లత నుండి రసముకారుచున్నదని తా॥) పుచాకేనమైయున్నట్టి యంతరిక్షస్థానము నందున్నది. పిమ్మట కర్మచేత నడుగంబడుచున్నట్టి, కర్మను ధరించియున్నట్టి, యజమానుని గూర్చి పోవుచున్నావు. అన్నవంతమగు నీవు ఓ సోమమా! ఋత్విజుల చేత శోధింపఁబడుచు సర్వాదర్శివై అతని కన్నులొఁదలఁచి పోవుచున్నావు.

ఉశన (కావ్య) ఋషి-త్రిష్టుప్ఛంద-సోమదేవత.

౧ ౩ర ౨3౨ 3 ౧ 3 ౧ ౨ 3 ౨ ౩ర ౨ 3 ౧ ౨
౬౬౬. ప్రతుద్రవ పరికోశం నిషీద నృభిఃపునానో అభి వాజమర్ష। అశ్వంనత్వా
3౧౨ 3౧ 3౧ ౨ 3౧ ౨3౧౨
వాజినం మర్జయన్తోZచ్ఛాబర్హీ రశనాభిర్యయన్తి॥

ఓ సోమమా! శీఘ్రముగాఁబరువెత్తి (మా యాగమునకు) రమ్ము. (వచ్చి) ద్రోణకలశమందుండుము. ఋత్విజులచేత పిండి వడకట్టంబడిన దానవగుచు హవిస్సునుచేరుము. గుఱ్ఱమును దుడుచునట్లు నిన్ను మాటి మాటికి దుడుచుచున్న ఋత్విగ్యజమానులు మా యాగమునకు వ్రేళ్లతోఁ (బట్టి) నిన్ను జేర్చుచున్నారు.

౬౬౭. స్వాయుధఃపవతే దేవ ఇందురశస్తిహా వృజనారక్షమాణః। పితా దేవానాం
జనితా సుదక్షో విష్టంభో దివో ధరుణః పృథివ్యాః॥

మంచి యాయుధములు కలిగి ప్రకాశించు సోమము కారుచున్నది అదికష్టముల నివారించునది. ఉపద్రవములను బరిహరించును. రక్షించునది, దేవతలనుబుట్టించుచుఁ బాలించునది, మంచి బలముగలది, ద్యులోకమును నిల్పునది, భూమిని బోషించునదియగుచుఁ గారుచున్నది.

౬౬౮. ఋషిర్విప్రః పుర ఏతా జనానామృభుర్ధీర ఉశనా కావ్యేన। సచిద్వా
వేద నిహితం యదా సామపీచ్యాz3గుహ్యంనామ గోనాం॥

ఇంద్రియములకుఁ దెలియంబడని వాటింగూడఁ దెలిసికొనువాఁడు, మేధావంతుఁడు, మనుష్యులకు ముందునడచువాఁడు, మిగులఁ బ్రకాశించువాఁడు, బుద్ధిశాలియగు ఉశనస్సు యెవ్వఁడు కలఁడో అతఁడు స్తోత్రముచేత ఈ గోవుల సంబంధమయిన కనఁబడకుండ దాఁగియున్న, కాపాఁడఁదగిన, క్షీరమును ఎఱుంగును.(నామ=ఉదకము. మేఘములనెడు గోవులలోనున్న పాలవంటి నీరునుఅనితా॥)

ఉత్తరార్చికమునందుఁ బ్రథమాధ్యాయ తృతీయఖండము సంపూర్ణము.

—♦●♦—

౧ అధ్యాయము.

౪ ఖండము.

వశిష్ఠఋషి-బృహతీచ్ఛంద-ఇంద్రదేవత.

౬౬౯. అభిత్వా సూరనోనుమోzదుగ్ధా ఇవ ధేనవః। ఈశానమస్య జగతః
స్వర్దృశ మీశాన మింద్రతస్థుషః॥

పరాక్రమశాలివగు నిందాగ్ని! పాలు పితుకకుండనున్న యావులు అఱచు (దూడలను లాలించు) నట్లు చర స్థిరరూపజంతువుల కధికారివియు సర్వజ్ఞుడవు నగు నిన్ను మేము నుతించుచున్నాము

౬౭౦. నతాఁవాగ్ం అన్యో దివ్యో న పార్థివో న జాతో న జనిష్యతే। అశ్వా
యన్తో మఘవన్నిందగ్ని వాజినో గవ్యన్తస్త్వా హవామహే॥

ఓ యిందాగ్ని! ద్యులోకమందుఁ బుట్టిన నీతో సమానుఁ డితరుఁడెవఁడును బుట్టలేదు. భూమిమీఁదఁ బుట్టినవాఁడును లేడు. ఇంకమీఁదటఁ బుట్టఁడుకూడను. అశ్వములం గోరుచు, నన్నమున్ గోరుచు, గోవులం గోరుచు, నిన్ను మేము ఓ యిందాగ్ని! నిన్ను ఆహ్వానించుచున్నాము. (=పిలుచుచున్నాము)

వామదేవఋషి-గాయత్రీచ్ఛంద-ఇంద్రదేవత.

౬౭౧. కయానశ్చిత్ర ఆభువ దూతీ సదావృధ స్సఖా। కయాశచిష్ఠయా
వృతా।

ఎల్లవుడును వృద్ధినొందుచున్నట్టి, పూజనీయమయినట్టి, మిత్రుఁడయినట్టి, యిందుఁడు రక్షణముచేత మాకు అభిముఖుఁడగునుగాక. పరిజ్ఞానహితమైన యే కర్మచేత నభిముఖుఁడగునో?

౬౭౨. కస్త్వా సత్యో మదానాం మంహిష్ఠో మత్సదంధసః। దృఢా చిదారుజే
వసు॥

పూజనీయము, సత్యమయినది, మదముగలిగించువాటిలో శ్రేష్ఠమయినది, యేది? (అని ప్రశ్న) (సోమరూపా)న్నమయొక్క రసము. (అని ఉత్తరము.) దృఢమయినదయినప్పటికి (శత్రువుల) ధనమును హరించుటకై నిన్ను మదింపఁజేయుఁగాక.

౬23. అభీషూణస్సఖీనామవితా జరిత్రూణాం। శతంభవా స్యూతయే॥

ఓ యిలదాన్రి! సఖులైన స్తుతికర్తలను రక్షించునట్టి నీవు పలుమార్లు రక్షణము కొఱకు బాగుగా నభిముఖుడవు కమ్ము.

నోధఋషి-బృహతీచ్ఛంద-ఇంద్రదేవత.

౬2౪. తంవోదస్మ మృతీషహం వసోర్మందాన మన్ధసః। అభివత్సం నస్వ్ఆసేషు ధేనవ ఇంద్రం గీర్భినవామహే॥

ఓ ఋత్విగ్యజమానులారా! చూడందగినవాడు, శత్రువుల నోడించువాడు, నివాసాధారమైన సోమపానముచేత మదించియున్నవాడు, మీ వాడును, (అనగా యాగసంబంధముచేత తమవాడనితా॥) అగు నింద్రుని స్తుతివాక్కులతో మేము దివసములందు, మందలందు గోవులు దూడ కెమరుగా నఱచునట్లు స్తుతించు చున్నాము.

౬2౫. దృఢగ్ం సుదానుం తవిషీభిరావృతం గిరిన పురుభోజసం। క్షుమం తంవాజగ్ం శతినగ్ం సహస్రిణాం మఘూగోమన్త మీమహే॥

కాంతిమంతుడు, లేక ద్యులోకవాసి, మంచిదాత, బలముతోగూడిన వాడు, పలువురు యజమానులచేత భోజనము చేయింపబడువాడు, లేక పలువు రంబాలించువాడు నగు నింద్రుని (పుత్రాదిపరివారము) ధ్వనించునట్టి, పలువురు కలట్టి, లేక బహుధనములుగలట్టి, గోవులుకలట్టి యన్నమును శీఘ్రముగా (నిమ్మని) యాచించు చున్నాము.

కలిఋషి-బృహతీచ్ఛంద-ఇంద్రదేవత.

౬౭. తకోభికోవ్వి విదద్వసు మింద్రగ్గం సబాధ ఊతయే। బృహద్గాయన్త
సునోత సోమే అధ్వరే హువేభరం నకారిణం॥

ఓ ఋత్విజులారా! మీరు వేగముతో గూడినట్టి, ధనముపొందియున్నట్టి యింద్రుని బాధకలవారలై రక్షణముకొఱకు "బృహత్సామ" మును గానము చేయుచు సోమయాగమునందు స్తుతింపుడు. నేనును కుటుంబములోనివారు కుటుంబాధికారిని బిలుచునట్లు పిలుచుచున్నాను.

౬౮. నయందుధ్రా వరన్తే నస్థిరా ముంో మదేషు శిపర్విమ్నసః। యా
దృత్యా శశమానాయ సున్వతే దాతా జరిత్రుక్థ్యం॥

మంచిదవుడలు కలవాడగు నింద్రుని బలమంతు (లయిన అసురులు) వారింప లేరు. దేవతలును వారింపలేరు. మర్త్యులుకూడ వారింపలేరు. ఏ యింద్రుడు సోమముయొక్క మదముకొఱకు ఆచరించి శాసించుచున్న అభిషవించుచున్న స్తుతి కర్తకొఱకుఁ గొనియాడఁదగిన ధనమును ఇచ్చునో (ఆయింద్రుని యాహ్వానించు చున్నాను.)

ఉత్తరార్చికమునఁ బ్రథమాధ్యాయ చతుర్థఖండము పూర్ణము.

—*|*—

౧ అధ్యాయము.

౫ ఖండము.

విశ్వామిత్రపుత్ర-మధుచ్ఛందఋషి-గాయత్రీచ్ఛంద-సోమ దేవత.

౬౭. స్వాదిష్ట్యా మదిష్టయా పవస్వసోమ ధారయా। ఇంద్రాయ పాతవే సుత ॥

ఓ సోమమా! యింద్రుని పానమునకు నభిషవించిన నీవు మిగులమదము గలిగించునట్టి, మిక్కిలిరుచిగలట్టి, ధారతో స్రవించుమా!

౬౭. రక్షోహా విశ్వచర్షణి రభియోని మయోహా తే। ద్రోణే సధస్థమా సదత్ ॥

రాక్షసులనంపునది, సర్వముంజూచునది, యగు సోమము బంగారు (చేతిలోనబట్టుకొని) యభిషవించిన ద్రోణకలశముతోగూడిన అభిషవస్థానమునందున్నది.

౬౮. వరివోధాతమో భువోమగ్ం హిష్ఠో వృత్రహన్తమః। పర్షి రాధోమ ఘోనాం॥

మిగుల ధనములనిచ్చు సోమమా! దాతలలో శ్రేష్ఠమగుదానవుకమ్ము. శత్రువులంగట్టిగాగొట్టుము. ధనవంతులైన శత్రువుల ధనమునుదెచ్చిమాకునిమ్ము.

గౌరవీతిఋషి-గాయత్రీచ్ఛంద-ఇంద్రదేవత.

౬౯ పవస్వ మధుమత్తమ ఇంద్రాయ సోమ క్రతుమత్తమో మదగ। మహి ద్యుక్షతమో మదః ॥

సోమమా! అతిమధురమైన నీవు ఇంద్రునికొఱకు మదకరమైన దానవగుచుఁ గారుము. నీవు మిగులఁబ్రజ్ఞను గలిగించునట్టి, పూజ్యమగునట్టి, మిగుల కాంతిగలట్టి మదముగలిగించునట్టి దానవు.

౬౫౨. యస్యతే పీత్వా వృషభో వృషాయతేఽస్య పీత్వాస్వర్విదః। సనుపస్తోతో
కేతో అభ్యక్రమీది షోఽవాచ్ఛ వాజం నైతశః॥

కోర్కెలవర్షించు నింద్రుఁడు సోమమా! యే నిన్నుద్రావి వృషభమువంటి వాఁడగుచున్నాఁడు. (శత్రులనణఁచు శక్తిగలవాఁడనితా॥) సర్వజ్ఞమగు నీపానము చేయఁగా మంచిప్రజ్ఞకల యింద్రుఁడు అశ్వము యుద్ధమునకు నడచునట్లు హావిస్సు లనుగూర్చి నడచుచున్నాఁడు

అత్రిఋషి-ఉష్ణిక్ఛందము-ఇంద్రదేవత.

౬౫౩. ఇన్ద్రమచ్ఛ సుతాఇమే వృషణం యన్తుహరయః। శ్రీణీషే జాతాస
ఇన్దవః స్వర్విదః॥

శీఘ్రముగాఁబుట్టిన సోమములు పాత్రలందుఁ గారుచున్నవి. సర్వజ్ఞములు, ఆకుపసరురంగుగలవి, అభిషవింపఁబడినవి యగు నీ సోమములు వర్షించువాఁడగు నింద్రునకభిముఖముగాఁ బోవునుగాక.

౬౫౪. అయం భరాయ సానసి రిన్ద్రాయ పవతేసుతః। సోమో జైత్రస్య
చేతతి యథావిదే॥

యుద్ధమునకు సేవింపఁదగిన, యభిషవించిన, యీ సోమము ఇంద్రునికొఱకు

ప్రసవించుచున్నది. పిమ్మట సోమము జయశీలుఁడయిన యింద్రుని లోకులచేత నెట్లు తెలియఁబడుచున్నాఁడో అట్లు తెలియుచున్నది.

౬౮౫. అన్యేదిందోర్మదేశ్వాగ్భం గృభ్ణాతి సానసిం॥ వజ్రంచవృషణం
భరత్నమప్సు జిత్॥

ఈ సోమముయొక్క మదములు కలిగినపుడు అందఱు సేవింపఁదగినట్టి, గ్రహింపఁదగినట్టి, ధనుస్సు ఇంద్రుఁడు పట్టుకొనుచున్నాఁడు. ఉదకముకొఱకు వృత్రుని జయించిన యింద్రుఁడు నర్షములకురియించు వజ్రాయుధమును ధరించుచున్నాఁడు.

శ్యావాశ్వఋషి-అనుష్టుప్ఛంద-ఇంద్రదేవత

౬౮౬. పురోజితీవో అన్ధసః సుతాయ మాదయిత్నవే। అపశ్వానగ్ం శ్రథిష్టన
సఖాయో దీర్ఘజిహ్వ్యం॥

ఓ స్నేహితులగు స్తుతికర్తలారా! మీరు జయమును ముందుఁబెట్టుకొనునట్టి సోమముయొక్క యభిషవించినది, మదముకలిగించునది యగురసము కొఱకుఁ బొడవయిన నాలుక చాచిన కుక్కను దూరముగాఁగొట్టివేయుఁడు. (కుక్కయనఁగా రాక్షసులని యర్థముకూడఁగలదు.)

౬౮౭. యోగ్భారయూ పావకయూ పరిప్రస్యందతే సుతః। ఇందురశ్వో నకృత్వ్యః॥

అభిషవించినట్టి, పనినిసాగించునట్టి సోమము పాపములను శుద్ధిచేయుధారతో అశ్వము పరువెత్తునట్లు ప్రసరించుచున్నది.

౬౮౮. తం దురోష మభీనరగ్ం సోమం విశ్వాచ్యాధియా। యజ్ఞాయ సంత్వ
ద్రయః

ఓ ఋత్విజులారా! ఏధింపశక్యముగాని లేక పహింపశక్యముకాని సామము నంతను లభింపఁజేయునట్టి, కామములను సఫలము చేయునట్టి, బుద్ధితో యజ్ఞము కొఱకు ఆదరముకలవారలు కండు

కవిఋషి-జగతీచ్ఛంద-ఇంద్రదేవత.

౬౨ ౬౧ ౨ ౬ ౧ ౨ ౬ ౧ ౨ ౬ ౨ ౬ ౨
ఋగ్. అభిప్రియాణి పవతే చనోహితో నామాని యహ్వోఅధి యేషు
౧౨ ౧ ౨ర ౬ ౨ ౬ ౨ఉ ౬ ౨౬ ౧ ౨
వర్ధతే। ఆసూర్యస్య బృహతోబృహన్నధి రథం విష్వించ మరుహా
౬ ౨
ద్విచక్షణః॥

అన్నమున కుపయోగించునట్టి సోమము లోకములకుఁ బ్రియములైన యుదక ముల కభిముఖముగాఁగారుచున్నది. (ఉదకములో సోమరసముకలుపుదురు) అంతరిక్ష మందున్న యే యుదకములందు గొప్పదయిన యీ సోమము వృద్ధినొందుచున్నది. గొప్పదయిన సోమము ప్రభువయిన సూర్యునియొక్క సర్వత్ర గమనముఁగూర్చి రథముమీఁద సర్వముఁ జూచుచున్నదై యొకుఁచున్నది.

౬౧ ౨ ౬౧ ౨౬ ౧ ౨ ౬ ౨౧ ౬ ౨౧ ౨
ఋగ్౦. ఋతస్య జిహ్వా పవతే మధుప్రియం వక్తాపతిర్ధియో అస్యాదాభ్యః।
౧౨ ౬ ౨ ౬ ౧ ౨ ౬ ౧ ౨ ౬ ౨ ౧౨ ౬౨ ౬౨
దధాతి పుత్రః పిత్రోరపీచ్యాZ౬న్నామ తృతీయ మధిరోచనం దివః॥

సత్యమయినట్టి యజ్ఞముయొక్క నాలుక (అనఁగా ముఖ్యమయినదనితా॥) యగు సోమము ప్రియకరమైన, మదకరమయినరసమునుధ్వనించుచు, ఁగర్మనుఁబొ లించుచు శత్రువులకు లొంగనిదయి కార్చుచున్నది. యజమానుఁడు తల్లిదండ్రుల యొక్క అణఁగియున్న నామమును ధరించును. ద్యులోకమును ప్రకాశింపఁజేయు మూఁడవనామమును సోమము భిషవించునపుడు ధరించుచున్నాఁడు. (పుట్టినపుడు తండ్రి నక్షత్రనామము. వ్యావహారికనామము చేయును. సోమయాగకాలమందు సోమయాజియని మూఁడవనామము కల్గుననితా॥)

౬౯౧. అవద్యుతానꣳ కలశగ్ం అచిక్రదన్మహిర్యమాణꣳ కోశ ఆ హిరణ్యయే।
అభీఋుతస్య దోహనా అనూషతాధి త్రిపృష్ఠ ఉషసో విరాజసి॥

ఋత్విజులచేత బంగారుతోఁగూడిన అధిషవణ చర్మమందు (తోలుసంచి) (బంగారము చేతంబట్టుకొని సోమముపిండవలె) పోయంబడినసోమము ద్రోణకలశములందు ధ్వనించుచున్నది. పిమ్మట సత్యస్వరూపమయిన యాగమును బిదుకునట్టి ఋత్విజులు (యజ్ఞముగోవు. దానిఫలములు క్షీరములు. పిదుకుట=సంపాదించుట యనితా॥) ఈ సోమమును స్తుతించుచున్నారు. మూఁడుసవనములు వీపులుగాఁగల ఓ సోమమా! అట్టినీవు ప్రభాతకాలమందుఁ బ్రకాశించుచున్నావు.

తృణపాణి-శంయుఋషి-బృహతీచ్ఛంద-అగ్నిదేవత.

౬౯౨. యజ్ఞా యజ్ఞావో అగ్నయేగిరాగిరాచ దక్షసే। ప్రప్రవయ మమృత ఖ్యాతి మేదసం
ప్రియం మిత్రన్నశగ్ంసిషం॥

ఓస్తుతికర్తలారా! మీరు సర్వయాగములందు వృద్ధినొందిన యగ్నికొఱకు స్తుతిరూపమయిన ప్రతివాక్కుతోను స్తుతింపుఁడు. మేమును ప్రియమిత్రునివలె నగ్నిని స్తుతింతుము.

౬౯౩. ఊర్జో న పాతగ్ం సహసానాయ మస్మయుద్దోశత మహావ్యదాతయే।
భువద్వాజేష్వవితా భువద్వృధ ఉతత్రాతా తనూనాం॥

అన్నమునకు లేక బలమునకుఁబుత్రుఁడయిన యగ్నిని స్తుతించుచున్నాము. ఈ యగ్ని మమ్మఁగోరుచున్నాఁడు. మేమును (దేవతలకు) హావిస్సునిచ్చు నగ్ని కొఱకు హావిస్సులిచ్చుచున్నాము. ఆయగ్ని యుద్ధములందు రక్షించును. మము వృద్ధినొందించు వాఁడగుఁగాక. మఱియు మాపుత్రులను రక్షించువాఁడునగుఁగాక

భరద్వాజఋషి-గాయత్రీచ్ఛంద-అగ్నిదేవత.

౬౯౨. ఏహ్యాషు ప్రవాణితేZగ్న ఇన్ద్రేతరాగిరః। ఏభిర్వర్ధాస ఇన్దుభిః॥

ఓ యగ్నీ! రమ్ము. నీకొఱకుస్తుతివాక్కుల సివిధము బాగుగాఁబలెంతునుగాక. (నీవువినుము) వచ్చి యీ సోమముతోఁ వృద్ధిపొందుము.

౬౯౩. యత్రక్వచ తేమనో దక్షందధస ఉత్తరం। తత్రీయోనిం కృణవసే॥

ఓ యగ్నీ! నీయొక్కమనస్సు ఏచోట నే యజమానునందు నుండునో యీ యజమానుఁడు అతిశయమయిన బలకరమైన యన్నము ధరించును.

౬౯౪. నహి తే పూర్తమక్షి పద్భువన్నే మానాంపతే। అథాదువోవనవసే॥

ఓ యగ్నీ! నీయొక్క నిండుతేజస్సు కన్నులపాపమును దొలఁగించును. కొంతమందికి (అనఁగా యాగముచేసిన వారికే) పతియగువాఁడా! పవిత్రమగువాఁడా! ఆ కారణమువల్ల మా సేవను స్వీకరింపుము.

సౌభరిఋషి-గాయత్రీచ్ఛంద-ఇంద్రదేవత.

౬౯౫. వయముత్వా మపూర్వ్య స్థూరం న కంచిద్భరన్తోZవస్యవః। వజ్రించిత్రగ్ం హవామహే॥

కొత్తగాగనఁబడువాఁడా! (ఏసవనముకాసవనమందు వచ్చునుకనుక నెప్పటికప్పుడే క్రొత్త) వజ్రముధరించినవాఁడా! యిందా! (హవిస్సులతోనిన్ను) బోషించుచున్న మేము వివిధరూపుఁడవైన నిన్నే రక్షణమునుగోరుచున్న వారమై గృహస్థులు గుణవంతుఁడయిన యతిథిని బిలిచి (గౌరవించు) నట్లు పిలుచుచు (గౌరవించు) చున్నాము.

౬౯౨. ఉపత్వా కర్మన్నూతయే సకోయువోగ్రశ్చక్రామయో ఘృషత్। త్వా
మిధ్యవితారం పవృమహే సఖాయ ఇంద్రసానసిం॥

ఓ యిందా!! (అగ్నిహోత్రాది) కర్మలందు రక్షణముకొఱకు నిన్ను సమాశ్రయించుచున్నాము. ఏ యింద్రుఁడు శత్రువులఁదిరస్కరించువాఁడును, యౌవనవంతుఁడును, అతిబలశాలియు నగుచున్నాఁడో ఆయింద్రుఁడు మమ్మును జేరుంగాక. సఖులమయిన మేము బంధువుఁడవయిన నిన్ను నే సేవించుచున్నాముగదా!

నృమేధఋషి-కకుప్ఛందము-ఇంద్రదేవత.

౬౯౩. అథాహేంద్రా గిర్వణ ఉపత్వా కామ ఈమహే సృగ్మహే। ఉదే
వగ్మన్న ఉదభిః॥

వాకు-లకు వశమయిన యిందా!! యిప్పుడుకదా నిన్ను కోరినయిష్టము (నిమ్మని) ప్రార్థించుచున్నాము. లేక స్తోత్రములతో నిన్ను నీటిలో విహరించువారు తనవద్దనున్నవారిమీఁద (దోసిళ్లతో) నీరుచల్లునట్లు ముంచుచున్నాము. (స్తోత్రములతో ముంచుటయనఁగా నధికముగా స్తుతించుటయనితా॥)

౬౯౪. వాణంత్వా యవ్యాభిర్వర్ధంత్తి శూరబ్రహ్మణి। వావృధ్వాగ్ం సంచి
దద్రివో దివే దివే॥

వజ్రాయుధముకలవాఁడా! శూరుఁడా! ఉదకములుండుతావును (చెఱువు మొదలగువానిని) నదులతో నింపునట్లు స్తుతులతో వృద్ధినొందు నిన్ను బ్రతిదినము స్తుతికర్తలు వృద్ధి నొందించుచున్నారు.

౭౦౧. యుంజన్తి హరీ ఇషిరస్య గాథయో కౌరథ ఉరుయుగే వచోయుజా॥
ఇన్ద్రవాహా స్వర్విదా॥

గమనశీలుఁడైన యింద్రుని యొక్క (ఒకప్పుడైన నిలిచి యుండని వాఁడుగ మనశీలుఁడు) వాహనములై మాట మాత్రమునసే రథమును (తమంత) పూన్చుకొను నట్టి, గొప్ప కాడిని వహించి నట్టి, స్వర్గము నెఱింగినట్టి హరియను రెండు గుఱ్ఱాలను స్తోత్రముతో స్తుతికర్తలు పూన్చుచున్నారు.

ఉత్తరార్చికమందుఁ బ్రథమాధ్యాయమున పంచమఖండము పూర్ణము

అధ్యాయమును సమాప్తము.

———:o:———

౩ అధ్యాయము.

౧ ఖండము.

శ్రుతకక్షుఋషి-అనుష్టుప్ఛంద-ఇంద్రదేవత.

౨౦౩. పాహ్యమావో అంధస ఇంద్రేమభి ప్రగాయత। విశ్వాసాహగ్ం శతక్రతుం
మగ్ం హిష్ఠం చర్షణీనాం॥

ఓ ఋత్విజులారా! సోమరూపమయిన మీ యన్నమును బానముచేయు చున్నవాఁడు, సమస్తశత్రువులను జయించువాఁడు, కనుకనే బహువిధ ప్రజ్ఞలు కలవాఁడు, మనుష్యులకు ధనమునిచ్చువాఁడు నగు నింద్రుని బిగ్గఱగా స్తుతింపుడు.

౨౦౩. పురుహూతం పురుష్టుతం గాథాన్యాగ్ం సనశ్రుతం ఇంద్రఞతి బ్రవీతన॥

ఋత్విగ్యజమానులారా! (యజ్ఞములందు) పలువుర చేతఁ బిలువఁబడినవాఁడు, బహువిధముల స్తుతింపఁబడువాఁడు, గానము సేయందగినవాఁడు, చాలకాలము నుండి ప్రసిద్ధుఁడు నగు (దేవుని) ఇంద్రుఁడని మీరు పలుకుఁడు.

౨౦౪. ఇంద్ర ఇన్నో మహోనాం దాతా వాజానాం నృతుః। మహాగ్ం
అభిజ్ఞ్వాయమత్॥

ఇంద్రుఁడే అంతటినాడించువాఁడు, ధనములతోఁగూడిన యన్నముల నిచ్చు వాఁడు, గొప్పవాఁడు. ఆతఁడు మా యభిముఖుఁడై (ధనాదుల) నిచ్చుఁగాక.

వశిష్ఠఋషి-త్రిష్టుప్ఛంద-ఇంద్రదేవత. ౨ వ తృచ.

౨౦౫. ప్రవ ఇంద్రాయ మాదనగ్ం హర్యశ్వాయ గాయత। సఖాయ
సోమపావ్నే.

ఓ నేస్తులారా! (స్తుతికర్తలకు సంబోధన) మీరు హరియను గుఱ్ఱములు కలవాఁడు, సోమపానము చేయువాఁడు నగు నింద్రునకు మదముగలిగించు స్తోత్రమును బాగుగాగానము చేయుఁడు.

౭౦౬. అడ్డా ౩౨ ౩౧ ౩౧ ౩౨ ౩౨ ౩౧ ౩౧ ౩౧
జగంనేమక్థగం సుదానవ ఉతద్యుక్షం యథానరః। చక్ర్మా సత్యారా
ధసే॥

మఱియు నో స్తుతికర్తా! మంచిదాతయు, సత్యమయిన ధనము కలవాఁడు నగు నింద్రునికై యితర స్తుతికర్తలట్లు దీప్తిమంతమగు స్తుతినిజేతురో యట్లు నీవును చేయుచుము. మేమును స్తుతింతుము.

౭౦౭ త్వం న ఇంద్ర వాజయుస్త్వం యవ్యుశ్నతక్రతో। త్వగం హిరణ్యయుర్వసో॥

ఓ యిందా?! నీవు మా యన్నమును (అనఁగా హవిస్సును) కోరినవాఁడవు కమ్ము. బహువిధకర్మలాచరించు నో యింద్రా! నీవు మాకు గోవులను గోరువాఁడవుకమ్ము. నివాస హేతువగువాఁడా! బంగారును మాకుఁగోరువాఁడవు కమ్ము.

మేధాతిథిఋషి లేక ప్రియమేధుఁడు-గాయత్రీచ్ఛంద-ఇంద్రదేవత. 3 తృచ

౭౦౮. ౩౧ ౩౧౩ ౧ ౩ ౩ ౩౧ ౧౩ ౩౧
వయముత్వా తదిదర్థా ఇంద్రత్వాయన్త స్సఖాయః। కణ్వా ఉక్థేభిర్జరన్తే॥

ఓ యిందా?! నిన్నుంగోరిన స్నేహితులమగు మేము నీస్తుతియే ప్రయోజనము గాఁగల వారమయి నిన్ను స్తుతించుచున్నాము కణ్వగోత్రమందుఁబుట్టిన మా వారలు స్తుతిమంత్రములతో నిన్ను స్తుతించుచున్నారు.

౭౦౯. ౧౩౧ ౩౨ ౧౩౩ ౩ ౧౩ ౩ ౩౧
నఘేనన్యదా పపన వజ్రిన్నపసో నవిష్టౌ। తవేదుస్తోమైశ్చికేత॥

వజ్రముకల యిందా! కర్మవంతుఁడవైన నీ క్రొత్తయాగమందు నున్న నేను ఇతర స్తోత్రమును బఠించను. నీయొక్క స్తోత్రమునే యెఱుంగుదును. (స్తుతింతునని తా॥)

౭౧౦. ఇచ్ఛన్తి దేవాః సున్వన్తం నస్వప్నాయ స్పృహయన్తి। యన్తిప్రమాదమతన్ద్రాః॥

సోమాభిషవము చేయుచున్న యజమానుని దేవతలు అందఱు రక్షింపఁగోరుచున్నారు. నిద్రనుగూడఁ గోరరు. (తదేక ధ్యానముతో నున్నారనితా।) కనుక సోమరితనము లేనివారయి దేవతలు మదముకలిగించు నీ సోమమును శీఘ్రముపొందుచున్నారు.

శ్రుతకక్షుఋషి-గాయత్రీచ్ఛంద-ఇంద్రదేవత. ౮ తృచ.

౭౧౧. ఇంద్రాయ మద్వనేసుతం పరిష్టోభన్తు నోగిరఃl అర్కమర్చన్తుకారవఃll

మదించుస్వభావముకల యింద్రుని కొఱకు నభిషవింపంబడిన సోమమును మాస్తుతివాక్కులు సర్వవిధముల స్తుతించుఁగాక. పిమ్మట స్తుతికర్తలు పూజార్హమగు సోమమును బూజించుత్రుగాక.

౭౧౨. యస్మిన్విశ్వా అధిశ్రియోరణన్తి సప్తసగ్ం సదఃl ఇంద్రగ్ం సుతే హవామహేll

ఏ యింద్రునందు సర్వకాంక్షలు అధికముగా నున్నవో, ఏడ్గురు ఋత్విజులు నెనని విషయమున ధ్వనించుచున్నారో (స్తుతించుచున్నారనితా॥) అట్టి యింద్రుని సోమమభిషవింపఁగానే మేము (సోమపానమునకు) పిలుచుచున్నాము.

౨౧౩. త్రికద్రు)కేషు చేతనం దేవాసో యజ్ఞమత్నత॥ తమిద్వర్ధన్తు నోగిరః॥

దేవతలు త్రికద్రు)కములను పేరుగల (జ్యోతి-గో-ఆయు అని మూఁడు) దిన ములందు యజ్ఞము నాచరించిరి. ఆయజ్ఞమును మా స్తుతివాక్కులు వృద్ధినొందించుఁ గాక.

ద్వితీయాధ్యాయమున ప్రథమఖండము సంపూర్ణము.

—*)*—

౨ అధ్యాయము,

౨ ఖండము.

ఇరిమిఠిబుషి-గాయత్రీచ్ఛంద-ఇంద్రదేవత. ౧ తృచ.

౨౧౪. అయంత ఇంద్రసోమో నిపూతో అధిబర్హిషి। ఏహిమస్య ద్రవాపిబ॥

ఓ యింద్రా! నీ కొఱకు ఈ సోమము (వేదియందుఁబరిచిన) దర్భలందు బాగుగ వడాపవిత్రమునుండి వడకట్టిన యిప్పటి యీ సోమమునుగూర్చి రమ్ము. (వచ్చి) త్రాగుము.

౨౧౫. శాచిగో శాచిపూజనాయగ్ం రణాయతే సుతః॥ ఆఖణ్డల ప్రహూయసే॥

సమర్థములయిన గోవులు (గో=కిరణములనికూడ నర్థముకలదు.) ప్రసిద్ధ మయిన స్తుతులుకలవాఁడా! నీ సంతోషముకొఱకు ఈ సోమము అభిషవింపఁ బడెను. కనుక ఓ శత్రువుల సంహరించువాఁడా! యింద్రుఁడా! గొప్పస్తుతులచేతఁ బిలువఁ బడుచున్నావు.

౭౧౩ ౧ ౩౧ ౩ ౩౧ ౩ ౨ర ౨ ౧ ౨ర
౭౧౬, యస్తే శృఙ్గవృషో॥ణ పాత్ప్రణపాత్కుణ్డపాయ్యః। న్యస్మిన్ద్రధ ఆమనః॥

(నపాత్=కొడుకు) శృంగవృషుని కొమాకుఁడా! ఈ ఋషికి నింద్రుఁడు కొడుకై పుట్టినాఁడనికథ.ఇంకొకర్థముకూడఁగలదు.శృంగ=కిరణ ములు వృష=వర్షించు కిరణములద్వారా వర్షముకురియించువాఁడు. సూక్ష్యుఁడు. సూక్ష్యుని స్వస్థానమునుండు నిల్పిన యింద్రా! అని తా॥) ఇందా?! నిన్ను నిలువఁబెట్టినది, కుండపాయ్యా అను క్రతువు=యజ్ఞము. ఆయజ్ఞమందు కుండపాయ్యులనెడు ఋషులు మనస్సు నుంచిరి. (అనఁగా ఆయజ్ఞ మాచరించిరని తా॥)

కుసీదీఋషి-గాయత్రీచ్ఛంద-ఇంద్రదేవత. ౩ తృచ.

౭౧౨ ౧ ౨ర ౩ ౧ ౩ ౨ ౩ ౧ ౨ర ౩ ౧
౭౧౨. ఆతూన ఇంద్రమ్మన్తం చిత్రంగ్రాభగ్ం సంగృభాయ। మహాహస్తి
౨ర
దక్షిణేన॥

ఓ యింద్రా! నీవు గొప్పచేతులుకలవాఁడవు. మా కొఅకుస్తుతింపఁదగిన, సంపాదింపఁదగిన, గ్రహింపఁదగిన, ధనమును కుడిచేతితో శీఘ్రముగా నభిముఖ మగునట్లు చేయుము.

౩౧ ౨ర ౩ ౨ ౩౧ ౩ ౩ ౩ ౩ ౧
౭౧౪. విద్మాహి త్వా తువికూర్మిం తువిదేష్ణం తువీమఘం। తువిమాత్రమవోభిః॥

ఓ యింద్రా! నిన్ను నెఱుంగుదుముకదా! పలుపనులు నెఱవేర్చువాఁడవు, చాలగానివ్వఁదగినవాఁడవు, అధికధనము కలవాఁడవు, అనేకవిధరక్షణములు కల వాఁడవునని ఎఱుంగుదును.

౧ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧
౭౧౫. నృభిర్ధౌత స్సుతో అశ్మైరవ్యావారైః పరిపూతః। అశ్వో న నిక్తో నదీషు॥

ఋత్విజులచేత శుభ్రపఱచఁబడినది, తర్వాత శిలలతోఁబిండఁబడినది, అటు తర్వాత గొఱ్ఱెవెండ్రుకల వస్త్రమునుపై వడకట్టఁబడినది, తర్వాత ధ్వనించుచున్న యుద

కములలో అశ్వమువలెఁ దడుపఁబడినది యగు నే సోమముకలదో (అట్టి సోమమని పూర్వఋుక్కున కన్వయము.)

౭౨౦. తం త్వేయవం యథాగోభిః స్వాయుధకర్మన్నృణ్వంతః ఇంద్రత్వాస్మింత్సధమాదే।

పూర్వముచెప్పఁబడిన సోమము నో యింద్రా! నీకొఱకు పిండితోఁ జేసిన పురోడాశమునువలెను గోక్షీరాదులతోఁగాచి రసవంతముగా నొనరించితిమి. కనుక నో యింద్రా! నిన్నాసోమమును బానముచేయ నీయాగమందుఁ బిలుచుచున్నాము.

ఇట్లు ఉత్తరార్చికమున ద్వితీయాధ్యాయ ద్వితీయఃఖండము పూర్ణము.

——:o:——

౩ అధ్యాయము.

3 ఖండము.

విశ్వామిత్రఋషి-గాయత్రీచ్ఛంద-ఇంద్రదేవత. ౧ తృచ

౭౨౧. ఇదగ్ం హ్యన్వోజసా సుతగ్ం రాధానాంపతే। పిబాత్వస్య గిర్వణః॥

ఓ ధనపతీ! స్తుతులతో వశపఱచుకొనఁదగువాఁడా! యింద్రా! బలముతో జాగరూకుఁడవయి నీవు ఈ వరుసగా నభిషవించిన యీసోమమును శీఘ్రముపానము చేయుము.

౭౨౨. యస్తే అను స్వధామ సత్సుతే నియచ్ఛత న్వన్। సత్వామమత్తుసోమ్యం॥

ఓ యింద్రా! నీకొఱకు నే సోమము అన్నముకూడఁ బెట్టి శిలలతోఁ బిండఁబడినదిఅయ్యెను. ఆ సోమమభిషవించఁగానే స్వశరీరమును బ్రేరించుము. (రమ్మని తా॥) ఓ సోమార్హుఁడా! ఆ సోమము నిన్ను మదింపఁజేయుఁగాక.

౨౭౪. ప్రతే అశ్నోతు కుక్ష్యోః ప్రేంద్ర బ్రహ్మణాశిరః ప్రబాహూ శూర ధన్వనా॥

ఓ యింద్రుఁడా! ఆ సోమము కడుపు రెండుపక్కలందు బాగుగ వ్యాపించుఁగాక. స్తుతులతోఁగూడిన యా సోమము నీ శరీరమునందు వ్యాపించుఁగాక. శూరుఁడా! ధననిమిత్తము నీ బాహువులు పనిచేయుఁగాక.

౨౭౫. ఆత్వేతా నిషీదతేంద్ర మభిప్రగాయత। సఖాయ స్తోమ వాహసః॥

ఓ సఖులారా! (ఋత్విజులు) శీఘ్రమీకర్మలోనికిరండు. కూర్చొనుఁడు. ఇంద్రుని స్తుతులను బఠించువారు మీరుకండు.

౨౭౬. పురూతమం పురూణామీశానం వార్యాణాం॥ఇంద్రగ్ం సోమే సచాసుతే।

౨౭౭. సఖూనో యోగ ఆభువత్సరాయే సపుర్ధ్యా॥ గమద్వాజేభిరాసనః॥

ఆ యింద్రుఁడే మా యోగము విషయమై (రక్షణ యని తా॥)అభిముఖుఁడగును గాక. అతఁడే ధనము కొఱకును అభిముఖుఁడగునుగాక. స్త్రీవిషయముగూడ అభిముఖుఁడగును గాక. అతండే యన్నములతో మమ్మునంగూర్చి వచ్చుంగాక.

ఋనశ్శేఫఋషి-గాయత్రీచ్ఛంద-ఇంద్రదేవత. 3 తృచ.

౨౭౮. యోగే యోగే తవస్తరం వాజే వాజే హవామహే। సఖాయ ఇంద్రమూతయే॥

ఆయా కర్మారంభములందు (కర్మనిఘాతకులతోఁజేయు) పరీయుద్ధ మం

దును మిక్కిలి బలవంతుడైన యింద్రుని రక్షణము కొఱకు సఖులవలె (బ్రియుల మయిన) మేము పిలుచుచున్నాము.

౭౫౮. అనుప్రత్న స్యౌకసో హువే తువిప్రతి నరం॥ యం తే పూర్వం పితా హువే॥

పురాతన స్థానమగు స్వర్గమునుండి యనేక యజమానుల వద్దకు బోవునట్టి పురుషుడగు నింద్రుని వరుసగా (గర్మలలో) నాహ్వానించుచున్నాము. ఏ నిన్ను పూర్వము మా తండ్రి (కర్మకాలమందు) పిలిచెనో (అట్టినిన్ను.)

౭౫౯. ఆఘూగమవ్యదిశ్రవత్సహస్రిణీ భిరూతిభిః। వాజేభిరుపనోహవం॥

మా యాహ్వానము నీ యింద్రుడు వినెనా యపుడే యనేక రక్షణములతో నన్నములతో సమీపమునకు అవశ్యము వచ్చును.

నారదఋషి-ఉష్ణిక్ఛంద-ఇంద్రదేవత. ౮ తృచ.

౭౬౦. ఇంద్రసుతేషు సోమేషు క్రతుం పునీష ఉక్థ్యం। విదే వృధస్య దక్షస్య మహోగ్ం హిషః॥

సోమములభిషవింపఁబడఁగా నింద్రా! నీవు వాటింద్రావి యాగకర్తను, ఉక్థ్య యనుపేరుగల యాగమును బవిత్రముచేయుచున్నావు. (ఏలనంటే) వృద్ధినిబొందించు బలమునొక్క లాభమునకు. అట్టినీవు మహానుభావుఁడవుకదా!

౭౬౧. సప్రథమే వ్యోమని దేవానాగ్ం సదనే వృధగ్ం సుపారస్సుశ్రవస్తమః సమప్సుజిత్॥

ఆ యింద్రుఁడు విశాలమయిన యంతరిక్షమనెడు దేవగృహమందు (అనఁగా స్వర్గమందు) ఉన్నవాఁడగుచు యాగకర్తలకు వృద్ధినొందించును. ప్రారబ్ధకర్మ నుండి బాగుగదాటించును. మంచియన్నముగలవారిలో శ్రేష్ఠుఁడు-ఉదకములు నావరించిన (మృత్తాదు) లను బాగుగా జయించువాఁడు (నగు నాయింద్రునాహ్వానించుచున్నాను అని ఉత్తరమున కన్వయము)

౨౩౩. తము హువే వాజసాతయ ఇంద్రం భరాయ శుష్మిణం॥ భవానః
సుమ్నే అన్తమః సఖావృధే॥

బలవంతుఁడైన యా యింద్రునే అన్నలాభముగల యుద్ధములలో (అనఁగా సస్యములను విరివిచేసికొను సందర్భమున ననితా॥) లేక యాగ్ధిముఖ్యమైన పిలుచుచున్నాను. ఇంద్రా! నీవు ధనము లేక సుఖము కావలసినప్పుడు మా దగ్గఅనున్న వాఁడవగుచు మా వృద్ధికొఅకు సఖుఁడవునుగమ్ము.

ఇట్లు ఉత్తరార్చికమున ద్వితీయాధ్యాయ తృతీయఖండము పరిసమాప్తము.

—♦●♦—

౨ అధ్యాయము.

౪ ఖండము.

వసిష్ఠఋషి-బృహతీచ్ఛంద-అగ్ని దేవత. ౧ ప్రగాథ.

౨౩౩. ఏనావో అగ్నిం నమసోర్జో నపాతమాహువే॥ ప్రియంచేతిష్ఠ మరతిగ్ం
స్వధ్వరం విశ్వస్య దూత మమృతం॥

(రెండుమంత్రాలకు ప్రగాథయనిపేరు మూఁడిటికిత్రిచ) బలమునకుఁబుత్రుఁడు ప్రియుఁడు, బాగుగాఁదెలిసినవాఁడు, గమనస్వభావుఁడు, యాగమును జక్కఁగాసాగిం

చువాఁడు, సకలయాగకర్తలకును దూతయగువాఁడు, నిత్యుఁడు నగు నగ్నిని యీ స్తోత్రముతో ఓ ఋత్విగ్యజమానులారా! మీ కొఱకుఁబిలుచుచున్నాను.

౨౩౪. సయోజతే అరుషా విశ్వభోజసా సదుద్రవత్స్వాహుతః॥ సుబ్రహ్మాయజ్ఞ
సుశిమీ వసూనాం దేవగ్ం రాధో జనానాం॥

ప్రకాశించుచున్నవియు, ప్రపంచము పరిపాలించుచున్నవియగు రెండు గుఱ్ఱ ములను (తనరథమందు) ఆయగ్ని బూన్చుంగాక. లేక తేజస్సుతోఁ గూర్చుంగాక. తర్వాత నాయగ్ని స్తుతికర్తలచేత బాగుగాఁబిలువంబడినవాఁడై మంచిస్తుతికలవాఁడగుచు, యాగమున కర్హుఁడగుచు, శుభకర్మగల్గి దేవతలను బిలుచుటకుఁబరుపెత్తుం గాక. పిమ్మట హవిస్సుల రూపమయిన ధన మగ్నిదేవునిం జెందుఁగాక.

వశిష్ఠఋషి-బృహతీచ్ఛంద-ఉషోదేవత. ౨ ప్రగాథ.

౨౩౫. ప్రత్యు అదర్శ్యా యత్యాచ్ఛ్నీ దుహితాదివః। అపోమహీవృణుతే
చక్షుషా తమోజ్యోతిష్కృణోతి సూనరీ॥

వచ్చుచున్నది, చీఁకట్లను బోఁగొట్టుచున్నది, ద్యులోకమునకు లేక సూర్య నకుంగూతురును అగు నుష అందరిచేఁ జూడఁబడుచున్నది. గొప్పదయిన చీఁకటిని (తన) దర్శనముచేతనే నివారించుచున్నది. ప్రజలనుజక్కఁగా నడిపించుచు నుష వెలుఁగునిచ్చుచున్నది.

౨౩౬. ఉదుస్రియాఃసృజతే సూర్యఃసచాఉద్యన్నక్షత్ర మచిత్రవత్। తవే
దుషోవ్యుషి సూర్యస్యచ సంభక్తేన గమేమహి॥

సూర్యుఁడు కిరణముల నొక్కమారుగాఁబైకిఁ బ్రసరింపఁజేయు చున్నాఁడు. ఉదయించుచునే గ్రహనక్షత్రాది జ్యోతిస్సులను గాంతిగలవానినిగాఁజేయుచున్నాఁడు

కనుక నోయుషా! నీయొక్కయు సూర్యునియొక్కయు బ్రకాశముకలిగినపుడు మే మన్నముతోఁగూడి యుందుము.

వసిష్ఠ-బృహతీచ్ఛంద-అశ్వినులుదేవత. 3 ప్రగాథ.

౨౩౨. ఇమా ఉవాం దివిష్టయ ఉప్రస్తావస్తే అశ్వినా। అయంవామహ్వేzవసే.
శచీవసూ విశంవిశగ్ం హీగచ్ఛథః॥

ద్యులోకముంగోరుచున్న యీ ప్రజలు ఓ యశ్వినులారా! నివాసాభారము గలిగించుమిమ్మ్నఁ బిలుచుచున్నారు. కర్మ్మధనులారా! యీ స్తుతికర్తయు రక్షణము కొఱకు మిమ్మ్నంబిలుచుచున్నాఁడు. మీరందఱు స్తుతికర్తలవద్దకును బోవుదురుగదా!

౨౩౩. యువంచిత్రం దదథుర్భోజనం న రాచోదేథాగ్ం సూనృతావతే॥ అర్వ్వా
గ్రథగ్ం సమనసాని యచ్ఛతం పిబతగ్ం సోమ్యం మధు॥

నాయకులరయిన యశ్వినులారా! కోరఁదగిన ధనమును మీరుధరించు చున్నారు. ఆధనము స్తుతికర్తకిండు. అందుకై సమానమనస్కులవారలగుచు మీరథ మును మా కభిముఖముగాఁద్రిప్పుఁడు. సోమముసంబంధమయిన మధురరసమును ద్రావుఁడు.

ఉత్తరార్చికమున ద్వితీయాధ్యాయ చతుర్థఖండము సంపూర్ణము.

———:o:———

౨ అధ్యాయము.

౫ ఖండము.

అవత్సారఋషి-గాయత్రిచ్ఛంద-సోమదేవత. ౧ తృచ.

౩ ౩ ౩ ౩ ౧ ౩ ౩ ౩ ౩ ౧ ౩ ౩ ౧ ౩ ౩ ౧ ౩ ౩ ౧ ౩ ౩ ౧
౨౩౯. అస్య ప్రత్నామను ద్యుతం శుక్రం దుదుహ్రే అహ్రయః। పయ
౩ ౧ ౩ర
స్సహస్రి సామ్నృషిం॥

ఈ సోమముయొక్క పురాతనమైనట్టి, ప్రకాశించు శరీరమును అనుసరించి దీపించుచున్న అపరిమితఫలదాతయగునట్టి, యింద్రియ గోచరములుకాని కర్మఫలములనెఱుంగునట్టి, రసమునుకవులు పితుకుచున్నారు.

౩౧ ౩ర ౩ ౩౧ ౩ర ౩ ౩ ౩౩
౨౪౦. అయగ్ం సూర్యఇవోప దృగయగ్ం సరాగ్ం సిధావతి। సప్తప్రవత్
౧ ౩ర
ఆదివం॥

ఈ సోమము సూర్యునివలె సర్వకర్మలను జూచునదియై యున్నది. (కర్మసాక్షి యనితా॥) ఈ సోమము (ముప్పది) ఉక్థపాత్రలలోఁ బరువెత్తుచున్నది. (అనికొందఱు) ముప్పదిరాత్రింబవళ్లు పరువెత్తుచున్నది. (అనిమఱికొందఱు వ్యాఖ్యానించిరట!) (నిరుక్తవ్యాఖ్యానము అహోరాత్రము లొకపక్షమునకు ముప్పదని) మఱియునీసోమము ద్యులోకమునుద్దేశించి యేఁగునదులందుఁ బ్రవహించుచున్నది.

౩౧ ౩ర ౩ ౧ ౩ర ౩ ౧ ౧ ౩ ౧ ౩ర
౨౪౧. అయంవిశ్వాని తిష్ఠతిపునానో భువనోపరి। సోమో దేవోన సూర్యః॥

వడకట్టఁబడిన యీ సోమము సమస్తలోకములమీఁదను సూర్య దేవుఁడుండునట్లున్నది.

ఋనశ్శేపఋషి-గాయత్రీచ్ఛంద-సోమదేవత. ౩ తృచ.

౭౮౩. ఏషప్రత్నేన జన్మనా దేవో దేవేభ్యఃసుతః। హరిఃపవిత్రేఅక్షతి॥

ఆకుపసరుది, ప్రకాశించునది, యగు నీసోమము పురాతనమగు జన్మచేత దేవతలకొఱకు నభిషవింపఁబడి పవిత్రమందుగారుచున్నది.

౭౮౩. ఏషపత్రేన మన్మనా దేవో దేవేభ్యస్పరి॥ కవిర్వ్రేణవావృధే॥

పురాతనమైన స్తోత్రముతోఁగూడినది, ప్రకాశించునదియు నగు నీసోమము దేవతలకొఱకు మేధావియగుచు మేధావియగు యాగకర్తచేత, ఋత్విజునిచేత వృద్ధి పొందుచున్నది.

౭౮౪. దుహానఃప్రత్నమిత్పయఃపవిత్రేపరిషిచ్యతే॥ క్రందందేవాగ్ం అజీజనః॥

ఓ సోమమా! పురాతనమైనరసమును గార్చుచుఁబవిత్రమందు నీవు పోయఁబడుచున్నావు. నీవుధ్వనించుచు నింద్రాదిదేవతలను సమీపమునఁబుట్టించుచున్నావు. (తెచ్చుచున్నావనితా॥)

అసితుఁడు లేక దేవలుఁడుఋషి-గాయత్రీచ్ఛంద-సోమదేవత. ౩ తృచ.

౭౮౫. ఉపశిక్షాపతస్కుషోభియసమాధేహిశత్రవే। పవమానవిదాఃరయిం॥

ఓ సోమమా! మాయిష్టులను మాసమీపమున నుంచుము. మాశత్రువు కొఱకు భయమును కలిగించుము. ఆశత్రువుల ధనమును మాకు లభింపఁజేయుము.

౨౯౬. ఉపోషు జాతమసురం గోభిర్భంగం పరిష్కృతం। ఇన్ద్రం దేవా అయాసిషుః॥

చక్కగాఁబుట్టినది, ఉదకములతోఁగూడినది, శత్రువుల నణఁచునది, గోక్షీరములతోఁగూడినది, యగు సోమమును ఇంద్రాదిదేవతలు సమీపించుచున్నారు.

౨౯౭. ఉపాస్మా గాయతా నరః పవమానాయేన్దవే॥ అభి దేవాగ్ం ఇయక్షతే॥

ఓ నాయకులారా! యజ్ఞమునకు దేవతలను అభిముఖముగానే యజింపఁ (యాగముచేయుటకు) నిచ్ఛయించిన యజమానునికొఱకుఁ గారుచున్నది. ఈ యభిషవింపఁబడిన సోమముకొఱకు గానముసేయుఁడు.

ఉత్తరార్చికమందు ద్వితీయాధ్యాయ పంచమఖండము సంపూర్ణము.



౨ అధ్యాయము.

౬ ఖండము.

ఆప్య లేక ప్రతఋషి-గాయత్రీచ్ఛంద-సోమదేవత. ౧ తృచ.

౨౯౮. ప్రసోమాసో విపశ్చితోఽపోనయన్త ఊర్మ్మయః। వనాని మహిషా ఇవ॥

మేధావంతములగు గొప్పసోమములు అడవులందు మృగములు ప్రవేశించునట్లు (వసతీవరీయను) ఉదకములందుఁబ్రవేశించుచున్నవి.

౨౮౯. అభిద్రోణాని బభ్రవగ్ం శుక్రా ఋతస్య ధారయా। వాజం గోమన్తమక్షరన్

బూడిదరంగుగల సోమములు ప్రకాశించునవై సత్యమునొక్క లేక యజ్ఞమునొక్క ధారవలెను ధారకట్టి గోవులతోఁగూడిన యన్నముంగోరి ద్రోణాదికలశము లను జేరుచున్నది.

౨౯౦. సుతా ఇన్ద్రాయ వాయవే వరుణాయ మరుద్భ్యః। సోమా అర్షన్తు విష్ణవే॥

అభిషవించిన సోమములు ఇంద్రునికొఱకు, వరుణునికొఱకు, వాయువుకొఱకు, మరుద్గణముకొఱకును, విష్ణువుకొఱకును చేరునుగాక.

విశ్వామిత్రఋషి-బృహతీచ్ఛంద-సోమదేవత.

౨౯౧. ప్రసోమా దేవవీతయే సిన్ధుర్నపిప్యే అర్ణసా। అగ్ంశోః పయసా మదిరో నజాగృవిరచ్ఛాకోశం మధుశ్చుతం॥

ఓ సోమమా! నీవు దేవతలపానమునకై యుదకముతో సముద్రమువలె పూరింపఁబడుచున్నావు. అట్టినీవు మదముగలిగించుచు నిపుడు మేల్కొనుస్వభావము కలదానవు, తీగయొక్క రసముతో మధురరసమును గార్చుదానవయి ద్రోణకలశమున కభిముఖముగాఁబోవుచున్నావు.

౨౯౨. ఆహార్యతో అజ్యనో అత్కే అవ్యత ప్రియః సూనుర్నమర్జ్యః।
తమిన్ద్రం హిన్వ్యన్త్యపసా యథా రథం నదీష్వగభస్త్యోః

కోరఁదగినది, ప్రియమయినది, కొమారుని దుడుచునట్లు తుడువఁదగినది, తెల్లనిదియగు సోమము విచిత్రరూపము నావరించుచున్నది. ఆ దీనిని వేగవంతులైన

శూరులు రథమును యుద్ధములందుఁ బ్రేరించునట్లు చేతిప్రవేళ్లు ఉదకములందు బాహువుల కభిముఖముగాఁ బ్రేరం పచున్నవి. (రెండుచేతుల ప్రవేళ్లతోనొక్కి రసము పిండుచున్నారనితా॥)

శ్యావాశ్వబుషి-గాయత్రీచ్ఛంద-సోమదేవత. ౩ తృచ.

౭౫3. ప్రసోమాసో మదచ్యుతః శ్రవసే నోమఘోనాం సుతావిదథే అక్రముఃll

సోమములు మదమును స్రవింపఁజేయునవి, యభిషవింపఁబడినవి యగుచు యాగమందు హవిస్సుల నందియున్న మా రక్షణముకొఱకు లేక కీర్తికొఱకు వేగముగానడచుచున్నవి.

౭౫౪. ఆదీం హగ్ంసో యథాగణం విస్వస్యావీవశన్మతిం। అత్యో న గోభి రజ్యతేll

మఱియు నీ సోమము హంసతనమాకను (గతివిశేషముతో) బ్రవేశించునట్లు అందఱి మనస్సును ఆకర్షించెను. ఆ సోమము ఉదకములతో గుఱ్ఱమువలె గోక్షీరముతోఁదడుపఁబడెను.

౭౫౫. ఆదీం త్రితస్య యోషణో హరిగ్ం హిన్వన్త్యద్రిభిః। ఇందుమింద్రాయ పీతయేll

మఱియు ఆకుపచ్చనిరంగుగల యీ సోమమును త్రితఋషియొక్కప్రవేళ్లు శిలలతో నింద్రుని పానమునకుఁగాఁబిండుచున్నవి.

అగ్నిఋషి-ఉష్ణిక్ఛంద-సోమదేవత. ౪ తృచ.

౭౫౬. అయాపవస్వ దేవయు రేభన్ పవిత్రం పర్యేషి విశ్వతఃl మధోధారా అశ్వ్యకుత.

ఓ సోమమా! దేవతలంగోరుచున్న నీవు ఈ ధారతోఁగారుము పిమ్మటధ్వనిం చుచుఁబవిత్రమందు నంతటను వ్యాపించుచున్నావు. తరువాత మదకరమయిన నీ యొక్క ధారలు విడువంబడుచున్నవి.

౭౫౭. ౧౨ ౩౧ ౩౨౧ ౧ ౨ ౩ ౧ ౨ ౩౫ ౩౧ ౨
పవతేహార్యతో హరిరతి హ్వారాగ్ంసి రగ్ంహ్యా అభ్యర్ష స్తోతృభ్యో
౩ ౨౩౧ ౨
వీరవద్యశ॥

మనోహరమైన, ఆకుపసరురంగుగల, సోమము మంచివేగముతో వంకరగా నున్న పవిత్రములనుదాటి స్రవించుచున్నది. స్తుతికర్తలకు పుత్రులతోఁగూడిన యన్నమును ఇచ్చుచుఁగారుచున్నది.

౭౫౮. ౧౨౩౧ ౨ర ౩౨౩ ౧౨౩౧ ౨ర ౩౧ ౨ ౩౧౩
ప్రసున్వానా యాంధసోమర్తో నవష్టతద్వచః। అపశ్వానాన మరాథసగ్ం
౩ ౨ ౩౧ ౨ర
హతామఖన్నభృగవః॥

అభిషవింపఁ (పిండ) బడుచున్న సోమముయొక్క యా ధ్వనిని కర్మవిఘ్నకారి యగువాఁడు వినకుండుఁగాక. ఓ స్తుతికర్తలారా! కర్మరహితుఁడైన కుక్కవంటి వానిని పూర్వము భృగువులు మఖుఁడు అనువానిని వెంటఁదరిమినట్లు వెంటఁ దరుముఁడు.

ఉత్తరార్చికమున ద్వితీయాధ్యాయ షష్ఠఖండము, అధ్యాయమును సంపూర్ణము.

———:o:———

3 అధ్యాయము.

౧ ఖండము.

జమదగ్నిఋషి-గాయత్రీచ్ఛంద-సోమదేవత. ౧ తృచ.

౧౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨౩ ౧ ౨
౨౫౯. పవస్వవాచో అగ్రియః సోమచితాభికూతిభిః అభివిశ్వాని కావ్యా॥

ఓ సోమమా! ముఖ్యమైన నీవు పూజనీయములై రక్షణములతోఁగూడ మా స్తుతులనుగూర్చి ప్రవించుము. స్తుతిరూపమయిన సమస్తవాక్యములనుగూర్చి కారుమా.

౧ ౨౩ ౧౨ ౩ ౧ ౩ ౧ ౨౩ ౩ ౧౩
౨౬౦. త్వగ్ం సముద్రియా అపోz గ్రియోవాచ ఈరయన్। పవస్వ విశ్వచర్షణే॥

సర్వమునుఁజూచునట్టి సోమమా! ముఖ్యములయిన వాక్కులను నీవు ప్రేరించుచు నంతరిక్షమందలి యుదకములను ప్రేరించుము. (వర్షముకురియించుమని తా॥)

౨౩ ౧ ౨౩ ౧ ౩ ౧ ౩ ౨ ౧ ౨
౨౬౧. తుభ్యేమ భువనా కవే మహిమ్నే సోమతస్థిరే। తుభ్యం ధావన్తి ధేనవః॥

ఓ కవీ! (=కర్మనాక్రమించిన) సోమమా! నీమహిమకీలోకములన్నియు నిలిచియున్నవి. క్రొత్తగా నీనిన యావులు (దేవతలకు హవిస్సులనిచ్చి ప్రీతిఁజెందించునట్టివగుచు) నీ కొఱకుఁబరువిడుచున్నవి. (సోమములోఁ బాలుకలుపుటకై యనితా॥)

అమహీయుఋషి-గాయత్రీచ్ఛంద-సోమదేవత. ౩ తృచ.

౧౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧
౨౬౨. పవస్వేందో వృషాసుతః కృధీనోయశసే జనే। విశ్వా అపద్విషోజహి॥

ఓ సోమమా! అభిషవింపబడి (కోర్కెల) వర్షముకురియించు నీవు ధారగాఁ గారుము జనులందఱిలోఁ గీర్తివంతునిగాఁ జేయుము. శత్రువులనందఱిని జంపుము.

౭౬3. యస్యతే సఖ్యే వయగ్ం సాసహ్యామ పృతన్యతః తవేందో ద్యుమ్న
ఉత్తమే॥

సోమమా! యీ యాగమందుఁ బ్రవర్తించుచున్న నీ స్నేహముండఁగా స్తుతి కర్తలమగు మేము శ్రేష్ఠమయిన యన్నమందుఁ దృప్తికలవార మగుదుము, కాక. యుద్ధముకోరుచున్న శత్రువులను ఓడింతుముగాక.

౭౬౪. యాతే భీమాన్యాయుధాతిగ్మాని సన్తిధూర్వణే। రక్షోసమస్యనోనిషః॥

ఓ సోమమా! నీయొక్క (శత్రు) భయంకరములైన, తీక్ష్ణములైన యే యే యాయుధములు శత్రువధకొఱకుఁగలవో ఆ యాయుధములతో శత్రువుల సర్వనిం దలనుండి మమ్ము రక్షించుము.

కశ్యపఋషి-గాయత్రీచ్ఛంద-సోమదేవత.

౭౬౫. వృషాసోమ మ్యమాగ్ం అసివృషా దేవ వృషవ్రత। వృషా ధర్మాణి
దధిషే॥

ఓ సోమమా! వర్షముకురియించు నీవు కాన్తిమంతమవగుచున్నావు. ప్రకాశించు సోమమా! వర్షముకురియించు నీవు వర్షముకురియించుటే వ్రతముగాఁగలదానవు. వర్షముకురియించు నీవు (దేవమానవులకు హితములగు) కర్మలను ధరించుచున్నావు.

౭౬౬. వృష్ణస్తే వృష్ణ్యగ్ం శవో వృషావనం వృషాసుతః। సత్వం
వృషన్వృషేదసి॥

(కోర్కెల) వర్షముకురియించు సోమమా! వర్షముకురియించు నీయొక్క బలము వర్షముకురియించునది. నీసేవకూడ వర్షముకురియించునది. అభిషవించిన నీరసముకూడ వర్షముకురియించునది. అట్టి నీవు వర్షించుదానవే యగుచున్నావు.

౭౬౭. అశ్వోనచక్రిదో వృషా సప్తా ఇన్ద్రో సమర్వతగ్ం। వినోకాయో దురోవృధి।

ఓ సోమమా! వర్షముకురియించు నీవు అశ్వమువలె ధ్వనించుచున్నావు. గోవులను గుఱ్ఱములను మాకునిచ్చుచున్నావు. మాధనమునకు సాధనములను వృద్ధి చేయుము.

జమదగ్నిఋషి-గాయత్రీచ్ఛంద-సోమదేవత. ౮ ఋచ.

౭౬౮. వృషాహ్యసి భానునా దివ్యన్తం త్వాహవామహే। పవమాన స్వర్దృశం॥

ఓ సోమమా? నీవు (కోరిన ఫలములను) వర్షముకురియింతువుకదా! కనుక నో సోమమా! అందఱుంజూడదగిన తేజస్సుతో మిగుల దీపించుచున్న నిన్ను మేము యజ్ఞములందు బిలుచుచున్నాము,

౭౬౯. యుదద్భిః పరిషిచ్యసే మర్మృజ్యమాన ఆయుభిః। ద్రోణే సధస్థమశ్నుషే॥

సోమమా! నీవు మనుష్యులచేత (=ఋత్విజులచేతనితా॥) తుడువంబడుచున్న దానవై యుదకములతో నెపుడు తడుపఁబడుచున్నావో (కేటిలోఁగలుపఁబడు చున్నావని తా॥) యపుడు ద్రోణకలశమందుఁ బట్టుకొనంబడి కూడనున్న పాత్రలందు ప్రవేశించుచున్నావు.

౨౨ం ఆపవస్వ సువీర్యం మన్దమానః స్వాయుధ। ఇన్హోషివ్ణ్వాగహి॥

మంచియాయుధములుకల సోమమా! (యజ్ఞములో పది యాయుధములు కలవు. స్రుక్=కత్తివంటిది. కపాల=పెంకు పురోడాశము మొదలగునవి వంటకు ఇత్యాదులు) నీవు ఉత్సాహము కలిగి లేక దేవతలను మదింపఁ జేయుచు చక్కని పుత్ర పౌత్రులను మాకుఁగలిగించుము. పాత్రలందు రక్షింపఁదగిన ఈ మా యాగ మందే చక్కగా వచ్చియుండుము.

అమహీయుఃఋషి-ఛందోదేవతలు పూర్వవత్. ౫ తృచ.

౨౨౧. పవమానస్య తేవయం పవిత్రమభ్యున్దతః। సఖిత్వమా వృణీమహే॥

ఓ సోమమా! పవిత్రాభిముఖముగాఁబడి కారుచున్న నీ స్నేహమును మేము (స్తుతికర్తలు ఆంగిరసులు) ప్రార్థించుచున్నాము.

౨౨౨. యే తే పవిత్రమూర్మయోఽభిక్షరన్తి ధారయా। తేభిర్న సోమ మృడయ

ఓ సోమమా! యే నీ తరంగములు ధారగాఁబవిత్రమందుఁ గారుచున్నవో వాటితో మమ్ను సుఖింపఁ జేయుము.

౨౨౩. సనపునాన ఆ భర రయిం వీరవతీ మిషం। ఈశానః సోమ విశ్వతః॥

సోమమా! సర్వజగత్తునకు నీశ్వరుఁడవై అభిషవించి వడకట్టిన నీవు మాకు ధనమును, బుత్రాదులతోఁగూడిన యన్నమును దెచ్చిపెట్టుము.

ఉత్తరార్చికమునఁ దృతీయాధ్యాయ ప్రథమఖండము సమాప్తము.

3 అధ్యాయము.

3 ఖండము.

మేధాతిథిఋషి-గాయత్రీచ్ఛంద-అగ్నిదేవత. 1 తృచ.

2284. అగ్నిదూతం వృణీమహే హోతారం విశ్వవేదసం। అస్య యజ్ఞస్య సుక్రతుం॥

దేవతలంబిలుచువాఁడగుచు (వారికి) దూతయగువాఁడు, సమస్తధనములతో గూడినవాఁడు, ఈ జరుగుచున్న యజ్ఞమునకుఁ గారణమై సత్కర్మ నాచరించు వాఁడునగు నగ్నిదేవుని సేవించుచున్నాము.

2285. అగ్నిమగ్నిం హవీమభిః సదా హవన్త విశ్పతిం। హవ్యవాహం పురుప్రియం॥

ప్రజలకుఁబతియును, హవిస్సులను మోసుకొని పోవువాఁడును, పలువురకు ప్రియుఁడును, అగునగ్నులనన్నిటిని. (అనఁగా-ఆహవనీయ-దక్షిణాగ్ని-గార్హపత్యము అనుపేర్లతోఁగర్మలనుబట్టి భేదముకలదు.) ఆహ్వాన సాధనములైన మంత్రములతో నెల్లపుడును ఆహ్వానించుచున్నారు. (కర్మలుచేయువారు-కర్తృ.)

2286. అగ్నే దేవాగ్ం ఇహావహ జజ్ఞానోవృక్తబర్హిషే। అసిహోతా న ఈడ్యః॥

ఓ యగ్నీ! (అరణులలోనుండి) పుట్టినవాఁడవై నీవు దర్భలు కోసితెచ్చిన యజమానుననుగ్రహించుటకై యీ కర్మయంధు దేవతలను దీసికొనిరమ్ము. మాకై దేవతలను దెచ్చు నీవు స్తుతింపఁదగియున్నావు.

మేధాతిథిఋషి-గాయత్రీచ్ఛంద-మిత్రావరుణదేవత. ౩ తృచ.

౭౭౭. మిత్రంవయగ్ం హవామహే వరుణగ్ం సోమపీతయే। యా జాతా పూతదక్షసా॥

మేము (కర్మకర్తలము) సోమపానార్థము మిత్రుని, వరుణునిఁ బిలుచుచున్నాము. ఎవరు పవిత్రమైన బలముకలవారగుచు వచ్చిరో (ఆ మిత్రావరుణుల ననితా।)

౭౭౮. ఋతేనయా వృదా వృధా వృతస్య జ్యోతిషస్పతీ। తామిత్రా వరుణా హువే॥

ఏ మిత్రావరుణులు సత్యవాక్కుచేత (యజమాన కర్మఫలమును) వృద్ధి చేయుచు సత్యమయిన ప్రకాశమునకు నధిపతులైయున్నారో (పన్నిద్దఱు నూర్యుల లోనివారే యీ మిత్రుఁడు వరుణుఁడును.) ఆమిత్రావరుణుల నాహ్వానించుచున్నాను.

౭౭౯. వరుణఃపావిశా భువన్మిత్రో విశ్వాభి రూతిభిః। కరతాం నస్సురాధసః॥

ఈ వరుణుఁడు మమ్మ్ రక్షించువాఁడగుఁగాక. మిత్రుఁడును సకలరక్షణముల తోమమ్మ్ అధికధనవంతులనుగాఁ జేయు గాక.

విశ్వామిత్రఋషి లేక మధుచ్ఛందఋషి-గాయత్రీచ్ఛంద-ఇంద్రదేవత.

౭౮౦. ఇంద్రమిద్గాథినో బృహదింద్ర మకేభిరకిణాః। ఇంద్రంవాణీ రనూషత॥

ఉద్గాతలు (=సామవేదపాఠకులు) ఇంద్రునే బృహత్సామములనుమంత్రములతో స్తుతించినవారయి అర్చించుటకు కారణమయిన మంత్రములు కలవారయి హోతలు

ఋగ్వేదములతోను స్తుతించిరి. మిగిలిన అధ్వర్యులు యజుర్వేదమంత్రములతో నింద్రుని స్తుతించిరి.

ఒఴ్ఴ. ఇంద్ర ఇద్ధర్యోఃసచా సమ్మిశ్ల ఆ వచోయుజా। ఇంద్రో వజ్రీ హిరణ్యయః॥

ఇంద్రుఁడే హరియను పేర్లుగల గుఱ్ఱముల నొకేమాఱు అంతటను కూర్చు వాఁడు. ఆగుఱ్ఱములు మాటతోనే పూన్చుకొనునవి. ఈ యింద్రుఁడు వజ్రముధరించినవాఁడు, బంగారు భూషణములు ధరించినవాఁడు.

ఒఴ3. ఇంద్ర వాజేషు నోZవ సహస్రప్రధనేషుచ। ఉగ్ర ఉగ్రాభిరూతిభిః॥

ఓ యింద్రా! శత్రుభయంకరుఁడవగు నీవు ఇతరులకు లొంగని రక్షణములతో యుద్ధములందు మమ్మును రక్షించుము. వేలకొలఁది లాభముకల యుద్ధములందును రక్షించుము.

ఒఴ4. ఇంద్రో దీర్ఘాయ చక్షస ఆసూర్యగ్ం రోహయద్దివి। వి గోభిరద్రి మైరయత్॥

ఈ యింద్రుఁడు ఎల్లపుడు చూచుటకు ద్యులోకమందు సూర్యుని యెక్కించెను. (పూర్వము వృత్రుఁడు చీఁకటిచేత జగత్తునావరింపఁజేయగా నింద్రుఁడు సూర్యునినిల్పి వెలుఁగుఁగలిగించెనట!) ఆ సూర్యుఁడు తనకిరణములచేతను మేఘమును మిగులఁబ్రేరించెను.

మైత్రావరుణుఁడు లేక వశిష్ఠుఁడుఋషి-గాయత్రీచ్ఛంద-ఇంద్రదేవత. 5 తృచ

ఒఴ5. ఇంద్రే అగ్నానమో బృహత్సు నృక్తిమేరయా మసి॥ ధియాధేనా అవస్యవః॥

రక్షణమును గోరుచున్న మేము ఇంద్రునియందు, నగ్నియందు, వృద్ధినొందించు హవిస్సును ప్రవర్తించిన స్తుతివాక్కును చేరించుచున్నాము. కర్మతోగూడిన స్తుతివాక్కులను చేరించుచున్నాము.

౭౮. తాహి శశ్వస్త ఈడత ఇత్థా విప్రాస ఊతయే। సబాధో వాజసాతయే॥

ఆ యింద్రాగ్నులనేకదా మేధావంతులైన జనులు రక్షణముకొఱకు నీ విధముగా స్తుతించుచున్నారు. ఒకరినొకరు పీడించుకొనుచున్న జనులు అన్నలాభముకొఱకు నా యింద్రాగ్నుల స్తుతించుచున్నారు.

౭౯. తావాం గీర్భిర్విపన్యవః ప్రయస్వన్తో హవామహే। మేధసాతా సనిష్యవః॥

స్తోత్రముంగోరిన మేము హవిస్సులతోగూడిన వారమై ధనమును తమకుం గోరుచు యాగముల నాచరించుటకు మీ యిద్దఱిని ఓ యిందాగ్నులారా! స్తుతులతోఁ బిలుచుచున్నాము.

ఉత్తరార్చికమున తృతీయాధ్యాయ ద్వితీయఖండము సంపూర్ణము.

———:o:———

3 అధ్యాయము

3 ఖండము.

వారుణి లేక భృగుబుషి-గాయత్రీచ్ఛంద- సోమదేవత. 1తృచ.

౭౨. వృషాపవస్వధారయా మరుత్వతేచ మత్సరః। విశ్వావధాన ఓజసా॥

ఓ సోమమా! నీవు (స్తుతికర్తలకుఁగోర్కెలను) వర్షముకురియించుచు ధారతో ద్రోణకలశములోనికిఁ బ్రవహింపుము. వచ్చి మేమింద్రునకు నిన్ను ఇచ్చునపుడు మఁ త్తులతోఁగూడిన యింద్రుని కొఱకు మదమునుగలిగించుదానవుకమ్మా. సమస్త ధనములను బలముచేత (స్తుతికర్తల) కిచ్చుచు (మదముగలిగించుము.)

౭౩. తంత్వా ధర్తారమోణ్యోఃపవమానఃస్వర్దృశం। హిన్వే వాజేషు వాజినం॥

వడకట్టినసోమమా! ద్యులోకభూలోకములను ధరించినట్టి, సర్వమునుజూచునట్టి, బలవంతమైనట్టి, ఆ నిన్ను యుద్ధములందుఁ బ్రేరించుచున్నాను. (యుద్ధములు జయించి యన్నము తెచ్చియిమ్మని తా॥)

౭౪. అయాచితోవిపానయాహరిఃపవస్వధారయా! యుజంవాజేషు చోదయ॥

ఓ సోమమా! యిటునటు (పనులలో) దిరుగుచున్నట్టి, చేతిప్రేళ్లచేత నభిషవింపఁబడిన దానవు, ఆకుపసరురంగుగలదానవు నగు నీవుధారతో ద్రోణకలశమందుఁ బ్రవేశించుము. స్నేహితుఁడైన యింద్రుని యుద్ధములందుఁబ్రేరించుము.

ఉపమన్యుఋషి-త్రిష్టుప్ఛంద-సోమదేవత. 3 తృచ.

౨౯౦ వృషాక్షోణో అభికనిక్రదద్గా నదయన్నేషి పృథివీ ముతద్యాం। ఇంద్ర
స్యేవ వగ్నూర్ శృణ్వ ఆజౌ ప్రచోదయన్నర్షసి వాచమేమాం॥

ఎట్లని వృషభము గోవులంగూర్చి ధ్వనించునట్లు స్తుతులనుగూర్చిధ్వనించుచు నీవు ద్యులోకమును భూలోకమునుగూడ గమనించుచున్నావు. ఆధ్వని యున్నమందిం త్రుని ధ్వనివలె వినంబడుచున్నది.

౨౯౧. రసాయ్యః పయసా పిన్వమాన ఈరయన్నేషి మధుమంతమగ్ంశుం।
పవమాన సన్తనిమేషి కృణ్వన్నింద్రాయ సోమపరిషిచ్యమానః ॥

ఓ సోమమా! రసవంతమైన నీటితోఁగూడికారుచున్న నీవు లతను మధురమైన రసముగాఁజేయుచుఁ బ్రసరించుచున్నావు. ఓ సోమమా! ఉదకములతోఁగలుపఁబడి ననీవు పవిత్రమందువడకట్టంబడుచు ధారను ప్రవర్తింపఁజేయుచు నింద్రుని కొఱకుఁ బ్రోవుచున్నావు.

౨౯౨. ఏవాపవస్వ మదిరో మదాయోదగాభస్య నమయన్వధస్నం। పరివర్ణం
భరమాణో రుశన్తం గవ్యన్నోక అర్షంపరి సోమసిక్తః॥

సోమమా! మదము కలిగించునీవు ఉదకమును బట్టుకొనియున్నది, వృత్ర వధచేత నీరు గార్చుచున్నది యగ్ని మేఘమును లొంగఁదీయుచు మదము కొఱకుఁ బాత్రలలోనికిఁ గారుము. ప్రకాశించుచున్న తెల్లనికాంతినిభరించుచుఁ బవిత్రమందు భోయుంబడి మాకు గోవులంగోరుచుఁబ్రవర్తించుము.

ఉత్తరార్చికమందుఁ దృతీయాధ్యాయ తృతీయఖండము సంపూర్ణము.

3 అధ్యాయము.

2 ఖండము.

—*—

భరద్వాజఋషి-బృహతీచ్ఛంద-ఇంద్రదేవత.

2ర్గ 3. త్వామిద్ధి హవామహే సాతౌ వాజస్య కారవః। త్వాం వృత్రేష్వింద్ర
సత్పతిం నరస్త్వాం కాష్ఠాస్వర్వతః॥

స్తుతికర్తలమగుమేము అన్నము సంపాదించునిమిత్తము కలిగినపుడోయింద్రా! నిన్నే స్తుతులతో నాహ్వానింతుము (=పిలుతుము.) ఇంద్రా! సత్పురుషులం బరిపాలించునట్టి, శ్రేష్ఠుఁడవయినట్టి నిన్ను ఇతరమనుష్యులుకూడ శత్రువులు ముట్టడించునపుడు పిలుతురు. మఱియు గుఱ్ఱములతోటి యుద్ధములందు యోధులమయిన వారలము నిన్నే పిలుతుము.

2ర్గ 4. సత్వం నశ్చిత్ర వజ్రహస్త ధృష్ణుయా మహస్తవానో అద్రివః
గాయశ్వగ్ం రథ్యమింద్ర సంకిరస్ర్తావాజం నజిగ్యుషే॥

చిత్రమయిన యింద్రా! వజ్రహస్తా! పిడుగుగలవాఁడా! శత్రువులను దిరస్కరించువాఁడా! మహత్త్వుఁడవగు నీవు మాచే స్తుతింపఁబడుచు గోవ్రను రథావహమయిన అశ్వమును జక్కగానిమ్ము. జయించినవానికి భోగముసిమిత్తము విస్తారమయిన యశ్వమసిచ్చినట్లు మాకు నన్నమునిమ్ము.

పరిస్కణ్వబుషి-బృహతీచ్ఛంద-ఇంద్రదేవత.

౨౯౫. అభిప్రవ సురాధస మింద్ర మచ్ఛయథా విదే। యోజరిత్రభ్యో మఘవా పురూవసుః సహస్రేణేవ శిక్షతి॥

విస్తారధనముకలవాఁడు, ధనవంతుఁడు నగు నేయింద్రుఁడు స్తుతికర్తలమగు మాకు వేలకొలఁది ధనమునిచ్చునో ఆ యింద్రుఁడు మాచే దెలియఁబడునట్లు ఓ ఋత్విజులారా! మీరు మంచిధనముతోఁగూడిన యింద్రునకభిముఖముగాస్తుతించుడు.

౨౯౬. శతానీకేవ ప్రజిగాతి ధృష్ణుయాహన్తి వృత్రాణి దాశుషే॥ గిరేరివ ప్రరసా అస్యపిన్విరే దత్రాణి పురుభోజసాః॥

ఎదిరించునట్టి పురుషుఁడు వందలకొలఁది సేనలమీఁదికిఁబోయి జయించునట్లు ఇంద్రుఁడు కర్మవిఘ్నమాచరించువారిని యెదిరించి చంపును. విస్తారముగా ధనము గల యింద్రుఁడు తనవారికిచ్చిన ధనములు కొండమీఁదనుండి సెలయేర్లు ప్రవహించునట్లు సమృద్ధిగా వ్యాపించుచున్నవి.

వశిష్ఠబుషి లేక మిత్రావరుణబుషి-బృహతీచ్ఛంద-ఉషో దేవత.

౨౯౭ త్వామిదాహ్వ్యో నరోఽపీప్యన్ వజ్రిన్ భూణయః॥ సఇన్ద్రస్తోమ వాహస ఇహ శ్రుధ్యుపస్వ సరమాగహి॥

వజ్రముకల యింద్రా! యే నిన్ను హవిస్సులను బట్టుకొనియున్న కర్మనాయకులు (యజమానులనితా॥) ఈ నాఁడు, నిన్నను సోమము త్రావించిరో ఇంద్రా! అట్టి నీవు స్తోత్రములను నడుపుచున్న నా స్తోత్రమును ఈ యజ్ఞమందు వినుము. గృహమునకురమ్ము.

౭౯. మత్వాసుశిప్రిన్ హరివస్తమా మహోత్వయా భూషన్తివేధసః। తవ
శ్రీవాగం స్యుపమాన్యుక్థ్య సుతేషిన్వందృ గిర్వణః॥

మంచిదవ్వడలుకలట్టి, హరియను గుఱ్ఱములుకలట్టి, స్తుతివాకు్కలకు స్వాధీన మగునట్టి యింద్రా! నీ యందుఁబరిచారకు లలంకరించుచున్నారు. సోమముతోమదిం చుము. అట్టినిన్ను మేము యాచించుచున్నాము. ఓ స్తుత్యార్హుఁడా! సోమములభిష వించియుండఁగా నీయన్నములు మెచ్చుకొనఁదగినవి అగునుగాక.

ఉత్తరార్చికమందుఁ దృతీయాధ్యాయ చతుర్థఖండము సమాప్తము.

———:o:———

3 అధ్యాయము.

౫ ఖండము.

అమహీయు (అంగిరసవంశ్యుఁడు) ఋషి-బృహతీచ్ఛంద-సోమదేవత.

౭౯. యస్తే మదోవరేణ్యస్తేనా పవస్వాన్ధసా। దేవావీరఘుశగ్ం సహా॥

ఓ సోమమా! నీయొక్క దేవతలంగోరునట్టి, రాక్షసులంజంపునట్టి, శ్రేష్ఠమ యిన మదముకలిగించు నేరసముకలదో దానితోఁబ్రవహించుము.

౮౦ జఘ్నిర్వృత్ర మమిత్రియగ్ం సస్నిర్వాజం దివే దివే। గోపాతిరశ్వసాఅసి॥

ఓ సోమమా! నీవు శత్రువై పుట్టిన మృత్రునిజంపిన దానవు, ప్రతిదినమందును యుద్ధమును బొందియుండుదానవు, గోవులనిచ్చుదానవు. అశ్వములిచ్చుదానవు నగు చున్నావు.

౯౦౧. సమ్మిశ్లా అరుషో భువస్సూపస్థాభిర్న ధేనుభిః। సీదంచ్ఛ్యేనో
నయోనిమా॥

సోమమా! నీవుమంచి ప్రార్థనలతోఁగూడిన గోక్షీరములతోఁగలిసినదానవై డేగ యెట్లు శీఘ్రము స్వస్థానముం జేరునట్లు స్వస్థానముఁజేరుచు నిప్పుడు ప్రకాశించు దానవుకమ్ము.

౯౦౨. అయంపూషా దయిర్భగస్సోమో పునానో అర్షతి। పతిర్విశ్వస్య
భూమనో వ్యఖ్యద్రోదసీ ఉభే॥

పోషించునట్టి, సేవింపఁదగినట్టి, ధనమునకు కారణముగునట్టి, యీ సోమము పవిత్రమందు వడకట్టంబడుచుఁ గలశమునందుఁ జేరుచున్నది. సకల భూతములకును బాలకమయిన సోమము ద్యులోక భూలోకముల రెంటిని తనతేజస్సుతోఁ బ్రకాశింపఁజేసెను.

౯౦౩. సముప్రియా అనూషత గావో మదాయ ఘృష్వయః। సోమాసః
కృష్వతే పథః పవమానాస ఇన్దవః

అత్యంతప్రియమైన, అత్యంతము ప్రకాశించుచున్న, స్తుతివాక్కులు సోమము నకు మదముకలుంగుటకు స్తుతించుచున్నవి. వడకట్టఁబడుచు దీపించుచున్న సోమములు కారుటకు మార్గములు తొక్కినవి.

౯౦౨. యమభిష్టస్తమూభర పవమాన శ్రవాయ్యం। యఃపంచ చర్షణీరభి
రయింయేన వనామహే॥

మిగుల తేజస్సుగల (మూడవమూఱుపిండిన రసమేదికలదో) దానిని మెచ్చుకొనఁదగినదానిని మాకిమ్ము. అయిదువర్ణములవారి కభిముఖముగా నేదికలదో ఆరసమును ఇమ్ము (నిషాదుఁడు, చాతుర్వర్ణముకలిసి పంచవర్ణములు) ఏరసముతో మేము ధనమును పొందుదుమో దానినిమ్ము.

భార్గవబుషి-బృహతీచ్ఛంద-సోమదేవత.

౯౦౩. వృషామతీనాం పవతే విచక్షణః సోమో అహ్నాం ప్రతరీతోషసాందివః।
ప్రాణాసింధూనాం కలశాగ్ం అచిక్రిదదింద్రస్య హార్ద్యావిశన్మనీషిభిః॥

ఈ సోమము స్తుతులను వర్షించునది, సర్వముఁజూచునది, పగళ్లను ఉషస్సులను సూర్యుని వృద్ధినొందించునది, ఉదకములను గదల్చునది యయి యింద్రుని హృదయమును బ్రవేశించుచుఁ గలశముల కభిముఖముగా ధ్వనించుచున్నది.

౯౦౪. మనీషిభిః పవతే పూర్వ్యఃకవిర్నృభిర్యతఃపరికోశాగ్ం అసిష్యదత్॥
క్రీతస్య నామ జనయన్మధుష్ఠదన్నింద్రస్య వాయుగ్ం సఖ్యాయ
వర్ధయన్॥

ఈ సోమము మేధావులయిన ఋత్విజులచేత వడకట్టఁబడుచున్నది. ఇది పురాతనము. మేధావంతము. (అగును) ఋత్విజులచేత నియమింపంబడుచుఁ గలశములందు స్రవించుచున్నది. యజమానునకు నుదకమునుబుట్టించుచు (వర్షమనితా॥)

మధురమగు రసమును ఇంద్రుని స్నేహమునకు వాయువును వృద్ధిపొందించుచు కార్చుచున్నది.

౯౦౭. అయంపునాన ఉషసో అరోచయదయగ్ం సిన్ధుభ్యో అభవదులోకకృత్॥
అయంతిస్రపదుదుహాన ఆశిరగ్ం సోమో హృదేపవతే చారు మత్సరః

ఈ సోమము వడకట్టంబడి ఉషస్సులను ప్రకాశింపఁజేసెను. ఇది ఉదకములలో (కలిసి) వృద్ధినొందెను. ఇది లోకములకుఁగర్త. (వర్షాదికము గలిగించినందువల్ల లోకాధారమని తా॥) ఈ సోమము ఇరువదియొక్క బుక్కులద్వారా ఆశిరమును బిదుకుచున్నదై (ఆశిరము=ఆవుపాలు. సోమముతోఁగలుపుటకు పితుకుదురు) మదము కలిగించునదియునగుచు హృదయములోనికిఁబ్రసవించుచున్నది.

ఉత్తరార్చికమున తృతీయాధ్యాయ పంచమఖండము సంపూర్ణము.

—*)*—

3 అధ్యాయము.

౬ ఖండము

ఆంగిరస శ్రుతకక్షఋషి-గాయత్రిచ్ఛంద-ఇంద్రదేవత.

౯౦౮. ఏవాహ్యసి వీర యుదేవ శూర ఉతస్థిరః॥ ఏవా తే రాధ్వం మనః॥

ఓ యిాదా! నీవు శత్రువీరులను (జంపఁ) గోరువాఁడవే యగుదువు కదా! కనుకనేశూరుఁడవు. మతియుధైర్యవంతుఁడవు. ఇట్లయియుండ—నీమనస్సు స్తుతులతో నారాధింపఁదగినదియే.

౯౦౯. ఏవారాతిస్తువీమఘ విశ్వేభిర్ధాయి ధాతృభిః॥ అధాచిదింద్ర నస్కృధి॥

అనేక ధనములకల యిందాగ్రి! సమస్తయాగకర్తలచేతను నీదానము స్వీకరింపం బడినదేను. తర్వాత నో యింద్రా! నీవు మాకు (యాగకర్తలనితా॥) ధనాది దానము చేతను (కర్మకు) సహాయుఁడవుకమ్ము.

౯౧౦. ఓషు బ్రహ్మవ తందగి యుర్భవో వాజానాంపతే॥ మత్స్వా సుత స్య గోమతః॥

అన్నములకుఁ బతియయినవాఁడా! లేక బలములకుఁ బతియయినవాఁడా! యిందాగ్రి! బద్ధకముగల బ్రాహ్మణునివలెను (కర్మలువదలి సోమరితనముకలయనితా) నీవు కాకుము. అభిషవించినది, తర్వాత నావుపాలతోఁగూర్చినది, లేక పెఱుగుతోఁ గలిపినది, యగు సోమముయొక్క పాత్రతో మదించుము.

మధుచ్ఛందఋషి-అనుష్టుప్ఛంద-ఇంద్రదేవత.

౯౧౧. ఇంద్రంవిశ్వా అవీవృధన్ త్సముద్ర వ్యచసంగిరః। రథీతమగ్ం రథీనాం వాజానాగ్ం సత్పతింపతిం॥

మా స్తుతివాక్కులన్నియు, సముద్రమువలె విశాలమగువాఁడు, రథికులలో మహా రథికుఁడు, అన్నములకు నధికారి, సన్మార్గమున నడచువారిని బాలించు వాఁడు, నగు నింద్రుని వృద్ధి పొందించినవి.

౯౧౨. సఖ్యేత ఇంద్ర వాజినో మాభేమ శవసస్పతే। త్వామభిప్రనోనుమో జేతారమ పరాజితం॥

బలము పాలించునట్టి యిందా్ర! నీ సఖ్యమందున్న మేము అన్నవంతులమై (శత్రువులకు) భయపడము. కనుక అన్నివిధముల జయశీలుఁడవు, పరాజయము (యుద్ధములలో) లేనివాడవును, అగు నిన్ను స్తుతింతుము.

౯౧3. పూర్వీరింద్రస్య రాతయో నవి దస్యన్త్యూతయః। యదా వాజస్య గోమతగ్ స్తోతృభ్యో మగ్ం హతేమఘం॥

ఇంద్రుని దానములు అనాదికాలమునుండి సిద్ధములే. ఇప్పటియజమానుఁడు ఋత్విజులకు గోవులతోగూడిన యన్నము, దక్షిణరూపమయిన ధనము నెపుడిచ్చునో, యపుడే యింద్రుని ధన దానాదులును, రక్షణములును స్తుతికర్తలకు క్షీణింపవు. (పెఱుఁగునని తా॥)

తృతీయాధ్యాయము సంపూర్ణము. ఆరవఖండమును పూర్ణము.

౪ అధ్యాయము.

౧ ఖండము.

జమదగ్నిఋషి-గాయత్రీచ్ఛంద-సోమదేవత.

౪౧౪. ఏత అసృగ్రమిన్దవస్తిరఃపవిత్రమాశవః। విశ్వాన్యభి సౌభగా॥

అడ్డుగాఁ బ్రసరించిన, పవిత్రమందు శీఘ్రముగాఁ బ్రవర్తించుచున్న యీ వడకట్టిన సోమములు సమస్త ధనములనుగూర్చి ఋత్విజులచేతఁ బ్రేరింపఁబడుచున్నవి.

౪౧౫. విష్ణోర్నుకం వీర్యాణి ప్రవోచం యాని చకారముర్యాని కృణ్వాన్నుతే అర్వతః॥

బలవంతములైన సోమములు పలువిధ కష్టములను లేక పాపములను నశింపఁ జేయుచు మా పుత్రులకు అతి సుఖమయిన ధనములను అశ్వములను స్వయముగా నిచ్చుచున్నవి.

౪౧౬. కృణ్వాన్నో వరివో గవే భవ్యాయ సుష్టుతిం। ఇడామస్మభ్యం సంయతం॥

సోమములు మా గోవులకును మాకును సమకూర్చిన ధనమును అన్నమును గలిగించుచు మా శుభమైన స్తోత్రమున కభిముఖముగాఁ బ్రసరించుచున్నవి.

జమదగ్నిఋషి-గాయత్రీచ్ఛంద-సోమదేవత.

౪౧౭. రాజా మేధాభిరీయతే పవమానో మనావధి। అన్తరిక్షేణ యాతవే॥

మనుష్యుఁడు యాగము చేయుచుండఁగా రాజయిన సోమము వడకట్టఁబడుచు స్తుతులతోఁగూడ నాకాశమార్గమున (ద్రోణ కలశమున) పడుటకు గమనించుచున్నది.

౪౧౪. ఆనఇ సోమ సహూ జువో రూపం న వర్చసేభర। సుష్వాణో దేవ వీతయే॥

ఓ సోమమా! దేవతల పానముకొఱకు అభిషవింపంబడుచు నీవు బలమును సర్వత) ప్రకాశించుటకై రూపమునుగూడ మాకుఁ గలిగించుము.

౪౧౫. ఆన ఇందో శాతగ్వినం గవాంపోషగ్ం స్వశ్వ్యం। వహాభగత్తి మూతయే॥

ఓ సోమమా! సూర్యవేలు వాక్కు-లతోఁ గూడినట్టి, గోవులంబోషించునట్టి, మంచి గుఱ్ఱముల సమూహము గలట్టి, భోగింపఁదగిన ధనమును రక్షణముకొఱకు మాకు నిమ్ము .(గోవులు మొదలగువాటి వృద్ధికలిగించుమని తా॥)

కవిఋషి-గాయత్రీచ్ఛంద-సోమదేవత.

౪౧౬. తంత్వా నృమ్ణాని బిభ్రతగ్ం సధస్థేషు మహోదివ। చారుగ్ం సుకృత్యే యేమహే॥

గొప్పదయిన ద్యులోకముతోఁగూడియున్న స్థానములందుండిన, ధనములను భరించుచున్న, కల్యాణ ప్రదమయిన ఆ వడకట్టబడిన నిన్ను ఓ సోమమా! సత్యకర్మ చేత ధనములను యాచించుచున్నాము.

౪౧౭. సంవృక్తధృష్ణు ముక్థ్యం మహావహిష్ఠవ్రతం మదం। శతఁపురో రురుక్షణం॥

ఓ సోమమా! శత్రువులను ఛేదించిన, స్తుతింపఁదగిన, ఒహాకర్మలు చేయు

చున్న, మదకరమయిన, అనేక శత్రుపురములను నశింపఁజేయుచున్న నిన్ను ధన ములను యాచించుచున్నాము.

౯౨౨. అతస్త్వా రయిభ్యయ ద్రాజానగ్ం సుక్రతో దివ:। సుపణోర్ అవ్యథే భరత్॥

సత్కర్మలాచరించునట్టి వడపోయంబడిన సోమమా! ధనమునుగూర్చి యెదురుగాఁ బోవు రాజవయిన నిన్ను ఈ ద్యులోకమునుండి కష్టములేక డేగ (సుపర్ణ =గరుత్మంతుఁడు లేక ఆ డేగవేరు సుపర్ణ) తెచ్చెను.

౯౨౩. అధాహిన్వాన ఇన్ద్రియం జ్యాయో మహిత్వమానశే। అభిష్టి కృద్వి చర్షణి:॥

తరువాతఁ గర్మలకు సాక్షియగునట్టి, యాగకర్తలకుఁ గోర్కెలను దీర్చునట్టి సోమము తన ఫలమును గలిగించుఁ బ్రశస్తమయిన మహత్తును బొందుచున్నది.

౯౨౪. విశ్వాస్మా ఇ స్వదకృశే సాధారణగ్ం రజస్తురం। గోపామృతస్య బిభరత్॥

ఉదకమును ప్రేరించునట్టి, యాగమును రక్షించునట్టి, సమస్త దేవతలకు సమానముగాఁ జెందునట్టి, సోమమును పక్షి (సుపర్ణయనునది) తెచ్చెను (స్వర్గమునుండి యని తా॥) సూర్యునియొక్క కిరణమునకు సుపర్ణయని పేరు గలదు.

కశ్యపఋషి-గాయత్రీచ్ఛంద-సోమదేవతా.

౯౨౫. ఇషేపవస్వ ధారయా మృజ్యమానో మనీషిభి:। ఇన్దో రుచాభిగాహసే॥

ఓ సోమమా! ఋత్విజులచేత శోధింపంబడుచున్న నీవు మాయన్నముకొఱకు ధారగా స్రవించుము. ప్రకాశించు నన్నముతో, బశువులను బొందుము.

౪౨౬. పునానో వరివ స్కృధ్యూర్జం జనాయ గిర్వణాః। హరే సృజాన ఆశిరం॥

స్తుతివాక్కు-లతో ప్రార్థింపఁదగినట్టి, ఆకుపచ్చని రంగు గలట్టి, ఓసోమమా! క్షీరమునందుఁ బోయంబడుచు వడకట్టఁబడి నీవు జనులకొఱకు ధనమును, అన్నమును గలిగించుము.

౪౨౭. పునానో దేవవీతయ ఇంద్రస్య యాహి నిష్కృతం। ద్యుతానో వాజి భిర్హితః॥

హవిస్సులం గూర్చుకొని సిద్ధులైయున్న యాగకర్తలోఁగూడ దీపించుచు నో సోమమా! యజ్ఞముకొఱకు వడకట్టంబడుచు మేలు కలిగించుదానవై నీవు ఇంద్రుని స్థానమును గూర్చి పొమ్ము.

ఉత్తరార్చిక చతుర్థాధ్యాయ ప్రథమ ఖండము సంపూర్ణము.

౯ అధ్యాయము.

౨ ఖండము.

మేధాతిథిఋషి-గాయత్రీచ్ఛంద-అగ్నిదేవత.

౪౨౮. అగ్నినాగ్నిః సమిధ్యతే కవిగృహపతిర్యువా। హవ్యవాడ్ జుహ్వాస్యః॥

ఆహవనీయాగ్నియందుంచఁబడిన (నిర్మంథనమకు) నగ్నితోఁగూడ మేధావియు, యజమాన గృహమును బ్రోలించునదియు, నిత్యయజ్ఞావనమును, హవిస్సులను మోసికొనునదియు, జుహూరూపమయిన ముఖము కలదియు నగుచు అగ్ని చక్కగా దీపించుచున్నది.

౯౫౯ ౩౯౭ ౩౯ ౭ ౩౯౭ ౯౭ ౩౯౭
౯౫౯. యస్త్వామగ్నే హవిష్పతిర్దూతం దేవసపర్యతి। తస్యస్మ ప్రావితాభవ॥

ఓ యగ్నే! దేవా! యేయజమానుఁడు దూతనుగా నిన్ను సేవించుచున్నాఁడో యతనికి రక్షకుఁడవు కమ్ము.

౭ ౩ ౩౯౭ ౩౯౭ ౩౯౭ ౯౭
౯౩౦. యో అగ్నిం దేవ పితయే హవిష్మాగ్ం ఆవివాసతి। తస్మై పావక మృడయ॥

హవిస్సులను సేకరించుకొన్న యే యాగకర్త దేవయాగము కొఱకు నగ్ని సమీపమునఁ బరిచర్య చేయునో, యతనిని ఓ యగ్ని దేవా! సుఖంపఁ జేయుము.

మధుచ్ఛందబుషి-గాయత్రీచ్ఛంద-మిత్రావరుణదేవత.

౩౯ ౭ ౩౯౩ ౯౭ ౩౯౭ ౯౭ ౩ ౭౩
౯౩౯. మిత్రగ్ం హువే పూతదక్షం వరుణంచ రిశాదసం। ధియం ఘృతాచీగ్ం సాధన్తా॥

ఈ కర్మ యందు (హవిస్సులర్పించుటకు) పవిత్రబలము కలట్టి మిత్ర దేవుని యాహ్వానించుచున్నాను. హింసకులను దినివేయు నట్టి వరుణదేవుని యాహ్వానింతును. ఉదకమును భూమి మోదఁగురియించునట్టి, కర్మను సాధించునట్టి, వారు ఆ మిత్రావరుణులు.

౯౭ ౩౯౭
౯౩౭. ఋతేన మిత్రావరుణా పృఞ్చాతే పృథివీమను। క్రతుంబృహన్త మాశాథే॥

ఓ మిత్రావరుణులారా! మీరు సత్యమైన ఫలమును మాకునిచ్చుటకు సాంగమై జరుగుచున్న యీ యాగమునకుఁ జేరితిరి. మీరు ఉదకమును ముట్టియున్నారు.

౯౩. కవీనో మిత్రావరుణా తువిజాతా ఉరుక్షయా। దక్షం దధాతే అపసం॥

మేధావంతులు, అనేకులకుపకారులై పుట్టినటువంటివారును, అనేక నివాసములు కలవారును, అగు మిత్రావరుణులు మాయొక్క బలమును కర్మను పోషించుచున్నారు.

మధుచ్ఛందఋషి-గాయత్రీచ్ఛంద-మరుద్గణదేవత.

౯౩౪ ఇంద్రేణసగ్ం హిదృక్షసే సంజగ్మానో అబిభ్యుషా। మన్దూసమాన వర్చసా॥

ఓ మరుద్గణమా! భయము లేనట్టి ఇంద్రునితోఁగూడుకొని చక్కగాఁ జూడఁబడుచు నీవును ఇంద్రుఁడు గలిసి సంతోషము గలవారలై, సమానకాన్తి కలవారలై యున్నారు.

౯౩౫. ఆదహస్వధామను పునర్గర్భత్వ మేరిరే। దధానా నామ యజ్ఞియం॥

యజ్ఞార్హమయిన పేరును ధరించుచున్న మరుత్తులు వర్షర్తువు గడచిన తర్వాత మరల ఉదకమునకై గర్భమును ధరింతురు.

౯౩౬. వీడు (ళు) చిదారుజత్నుభిర్గుహా చిదింద్ర వహ్నిభిః। అవిన్ద ఉస్రియా అను॥

ఓ యింద్రా! దృఢమయినదయినను (దుర్గమస్థానమును)బ్రద్దలుచేయునట్టి (దేనినైన) ఇంకొకచోటికి మోసికొనుపోవునట్టి మరుత్తులతో గూడినవాడవై నీవు గుహలో దాచినవైనను గోవులను వెదకి పట్టుకొంటివి. (పణులనువారు దేవతల గొనిపోయి గుహలో దాచివేయగా మరుత్తుల సాయమున వెనకి యింద్రుడు వాటిని మరల సంపాదించెనని కథ.)

భరద్వాజఋషి-గాయత్రీచ్ఛంద-ఇంద్రాగ్నులు దేవతలు.

౯.౭. తా హువే యయోరిదం పప్రే విశ్వం పురా కృతం। ఇంద్రాగ్నీ నమ
స్వత॥

ఏ యింద్రాగ్నులయొక్క పూర్వము చేసిన పను లివియన్నియు ఋషులచేత స్తుతింపబడుచున్నవో ఆ యింద్రాగ్నులను బిలుచుచున్నాను. వారు స్తుతికర్తలను హింసింపరు.

౯౩౮. ఉగ్రా విఘనినా మృధ ఇంద్రాగ్నీ హవామహే। తా నో మృడాత ఈదృశే॥

ఉగ్రమయిన బలముకలవారు శత్రువులం జంపువారు, నగు నింద్రాగ్నుల నాహ్వానించుచున్నాము. ఆ యింద్రాగ్నులు ఈ యుద్ధమందు మమ్ము సుఖింపఁజేతురుగాక.

౯౩౯. హథో వృత్రా ణ్యార్యా హథో దాసాని సత్పతీ। హథో విశ్వా అపద్విషః॥

ఇంద్రాగ్నులారా! కర్మలుచేయువారిచే (మాకు) గలిగిన బాధలు నశింపఁజేయుఁడు. సత్పురుషుల బాలించువారలారా! కర్మ హీనులచే (మాకుఁ) గల్గినబాధలను హింసింపుడు. అన్నివిధములయిన శత్రువులను సంహరింపుడు.

సామవేద చతుర్థాధ్యాయద్వితీయఖండము పూర్ణము.

౪ అధ్యాయము.

3 ఖండము.

విశ్వామిత్రఋషి-బృహతీచ్ఛంద-సోమదేవత.

౪౪. అభి సోమాస ఆయవః పవన్తే మద్యం మదం। సముద్రస్యాధి విష్టపే
మనీషిణో మత్సరాసో మదచ్యుతః॥

గమనించుస్వభావముగల సోమములు మదమును గలిగించు తమ రసమును అంతరిక్షమునొక్క- యున్నతమయిన పవిత్రమందు లేక కలశముమీఁద ప్రవేలాడఁ గట్టిన పవిత్ర (=వడపోతవస్త్రము) మందు స్వేచ్ఛగలవై మదము గలిగించునవై మదమును గారించునవియునై కారుచున్నవి.

౪౫. తరత్సముద్రం పవమాన ఊర్మిణా రాజా దేవ ఋతం బృహత్। అర్షా
మిత్రస్య వరుణస్య ధర్మణా ప్రహిన్వా న ఋతం బృహత్॥

వడకట్టఁబడిన, ప్రకాశించుచున్న, మిగులసత్యమైన, రాజయిన సోమము(సోమమునకు రాజశబ్దము వాడఁబడుచున్నది)అంతరిక్షమును లేకకలశమును ధారతోఁ జేరుచున్నది. ప్రేరింపఁబడుచు(అనఁగాఁగలశమందుఁబోయఁబడుచుననితా)మిగులసత్యమయిన సోమముమిత్రునియొక్క- వరుణునియొక్క- ధారణకొఱకు గొప్పగాఁ బ్రసరించుచున్నది.

౪౬. నృభిర్యేమాణో హర్యతో విచక్షణో రాజా దేవస్సముద్ర్యః॥

ఋత్విజులచేత నియమింపఁ బడి(ఒకచోటనిలుపంబడి) మనోహరమై సర్వము నెఱింగినట్టియుదీపించునట్టియు అంతరిక్షమందుఁబుట్టిన సోమము ఇంద్రునికై ప్రవించుచున్నది.

పరాశరఋషి-త్రిష్టుప్ఛందము-సోమదేవత.

౮౮౩. త్రిస్రో వాచ ఈరయతి ప్ర వహ్నిః ఋతస్య ధీతిం బ్రహ్మణో మనీషాం।
గావో యన్తి గోపతిం పృచ్ఛమానాః సోమం యన్తి మతయో వావశానాః॥

(హవిస్సులఁ) బట్టుకొన్న యజమానుఁడు మూఁడు వాక్కులను(ఋగ్యజుస్సామ) ప్రేరించుచున్నాఁడు. (ప్రేరించుచున్నాఁడని తా) యజ్ఞమును ధరించునట్టి గొప్పదయినసోమమునకిష్టమగునది(అనగాఁ గళ్యాణకరమైనదనితా) వాక్కును ప్రేరించుచున్నాఁడు. గోవులు వృషభమునుగూర్చి పోవునట్లు గోవులకు స్వామియైన సోమమునుగోవులు అడుగుచున్నవై(ఎక్కడనున్నది సోమమని ప్రశ్నించుచుననితా) పోవుచున్నవి. (అనఁగాఁ దమపాలు సోమములోఁ గలుపుటకైయనితా) కోరుచున్న స్తుతులుగూడనట్లే పోవుచున్నవి.

౮౮౪. సోమగావో ధేనవో వావశానాః సోమం విప్రా మతిభిః పృచ్ఛమానాః।
సోమః సుత ఋచ్యతే పూయమానః సోమే అర్కా స్త్రిష్టుభః సం నవన్తే॥

పాడిమొదవులు సోమమును గోరుచున్నవి. మేధావులయిన స్తుతికర్తలు సోమమును స్తుతులతోఁ బ్రశ్నించుచున్నారు. అభిషవింపఁబడిన సోమము ఋత్విజులచేత వడకట్టఁబడి కారుచున్నది. త్రిష్టుప్ఛందముతో మేము పఠించిన మంత్రములు సోమమందుఁ జేరుచున్నవి.

౮౮౫. ఏవానస్సోమ పరిషిచ్యమాన ఆపవస్వ పూయమానః స్వస్తి।
ఇన్ద్రమావిశ బృహతా మదేన వర్ధయా వాచం జనయా పురన్ధిం॥

ఓ సోమమా! సర్వత్ర పాత్రలందుఁ బోయఁబడుచు వడకట్టఁబడిన నీపు మా యొక్క శుభమునే ప్రసవింపఁ జేయుము. గొప్పమదము గలిగించు రసముతో నింద్రునిలోఁబ్రవేశించుము. స్తుతివాక్కు-ను వృద్ధినొందించుము. విస్తారమయిన విజ్ఞాన మును మాకు గలిగింపుము.

ఉత్తరార్చికమునఁ జతుర్థాధ్యాయ తృతీయ ఖండము సంపూర్ణము.

———:o:———

౪ అధ్యాయము.

౪ ఖండము.

పురుహన్మఋషి-బృహతీచ్ఛంద-ఇంద్రదేవత.

౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩
౧౪౬. యద్యావ ఇంద్రతే శతగ్ం శతం భూమిరుతాస్యుఃI నత్వా వజిన్నుహా
౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩
స్రగ్ం సూర్యా అనుజాత మష్టరోదసీ॥

ఇంద్రా! నీ యొక్క ఉపమానమునకు ద్యులోకము నూఱు నూఱింతలు పెఱిగినను సరిపడదు. మఱియు భూమి నీ సామ్యమునకు తా ను నూఱింత లయినను జాలదు. ఓ వజ్రధారీ! నిన్ను వేయిమంది సూర్యులును ప్రకాశింపఁజాలరు. (నత్రత సూర్యోభాతి=ఆచోట సూర్యుఁడు ప్రకాశింపలేడు. అనఁగా సూర్య కాంతిలో నక్షత్రాల కాంతి కాణింపనట్లు ఇంద్రుని కాంతిలో వేయి సూర్యుల కాంతియు వెలుఁగదని తా॥ ఈ శ్రుతి ఉపనిషత్తులోనిది. బ్రహ్మపరముగా నచట

వ్యాఖ్యానించిరి దానినే మాధవులవారు తన వ్యాఖ్యానమున నింద్రుని విషయమున నుదాహరించిరి. దీనింబట్టి యింద్రుఁడే పరాత్పరుఁడని వేద మతము. ఉపని షన్మతమున బ్రహ్మ.) ఇంతెందుకు? — ఇదివఱకుఁబుట్టిన దేదియు నీకుసాఁపోదు. ద్యులోక భూలోకములు చాలనే చాలవు.

౧౮౭. ఆపప్రిథ మహినా వృష్ణ్యా వృషన్విశ్వా శవిష్ఠ శవసా ఉస్మాఁ అవ
మఘవన్ గోమతి వ్రిజే వజ్రిన్ చికిత్ర్యభి రూతిభిఃll

(ఇష్టముల వర్షించు) నో యింద్రా! నీవు వర్షబలముల నన్నిఁటిని గొప్ప బలముతోఁ బూరించుచున్నావు. అతిబలశాలీ! అనేక గోవులతోఁగూడిన యన్నము నిమిత్తమున ధనవంతుఁడవగు నింద్రా! నానావిధ రక్షణములచేతను మమ్ము రక్షింపుము.

మేధాతిథిబుషి-బృహతీచ్ఛంద-ఇంద్రదేవత.

౧౮౮. వయంఘత్వా సుతావన్త ఆపోన వృక్త బర్హిషఃl పవిత్రస్య ప్రస్రవ
ణేషు వృత్రిహన్పరి స్తోతార ఆసతేll

ఓ యింద్రా! మేము సోమమభిషవించిన వారమై ఉదకములు పల్లము జేరు నట్లు నిన్ను జేరుచున్నాము. పవిత్రమునుండి సోమము కారుచున్నపుడు దర్భల మీఁదఁగూర్చుండి స్తుతికర్తలు నిన్ను సేవించుచున్నారు.

౧౮౯. స్వర్జన్వత్వా సుతే నరోవసో నిరేక ఉక్థినఃl కదాసుతం తృషాణ ఓక
ఆగమదింద్ర స్వబ్దివవగ్ం సగఃll

నివాసమునకాధారమగు నింద్రా! అభిషవించిన సోమము పవిత్రమునుండి కారిన వెంటనే స్తుతికర్తలయినవారు నిన్ను స్తుతించుచున్నారు. మఱియు నింద్రుఁడు

అభిషవించిన సోమముఁగూర్చి ఆశకలవాఁడై అంకె వేయుచు సొగసుగ నడచు వృషభమువలె ధ్వనించుచు నెపుడు తన స్థానముఁజేరునో కదా?

౮౫ం. కణ్వేభిర్ధృష్ణవా ధృషదాజం దధి సహసి్రణం। పిశఙ్గరూపం మఘవన్విచర్షణే మఘూ గోమన్త మీమహే॥

(శత్రువుల) నణఁచునట్టి యింద్రా! కణ్వవంశ్యులయిన స్తుతికర్తల కొఱకు వేలకొలఁది అన్నము సిచ్చుచున్నావు. ధనవంతుఁడవయిన యిందా!! సర్వముం జూచునట్టివాఁడా! గట్టిది, పసుపురంగుగలది యగు ధనమును గోవులతోఁగూడిన దానిని శీఘ్రము గోరుచున్నాము.

వశిష్ఠఋషి-బృహతీచ్ఛంద-ఇంద్రదేవత.

౮౫౧. తరణి రిత్సిషాసతి వాజం పురన్ధ్యా యుజా। ఆవ ఇంద్రం పురుహూతం నమే గిరా నేమిం తష్టేవ సుద్రివం॥

(యుద్ధాదులలో) ఢాటించు పురుషుఁడే మంచి సాహాయ్యబుద్ధితో అన్నమును బొందును. పలువురచేఁబిలువఁబడిన యింద్రుని స్తుతివాక్కుతో నోయజమానులారా! మీ కొఱకు నేను గఱ్ఱతోఁజెక్కిన చక్రమువొక్క అంచును వంచునట్లు మీ కభిముఖునిగాఁ జేయుచున్నాను (=వంచుచున్నాను.)

౮౫౨. నదస్తుతి ర్వీణో దేషు శస్యతే నరే ధన్తగ్ం రయిశతమ్। నృభి ర్నృభ్యం మావతే దేష్ణం యత్పార్యేదివి॥

ధనదాతల విషయమున చెడుస్తవము చేయుటతగదు. (ఆట్టిదాతల స్తుతులను) జెడఁగొట్టి ధనమిచ్చి చెఁడదు. ఓ యింద్రా! సుతార్యదినమందు (సోమ

యాగ దినములలో నొకరోజువేసి.) నావంటి స్తుతికర్తకు నిన్నుఁదగిన యీ ఫలమును కలదో దానిని నీవల్ల మంచి సమర్థుఁడైన స్తుతికర్తయే పొందును

ఇట్లు ఉత్తరార్చికమందుఁ జతుర్థాధ్యాయ చతుర్థఖండము సమాప్తము.

—♦●♦—

౨ అధ్యాయము.

౫ ఖండము.

త్రితఋషి-గాయత్రిచ్ఛంద-సోమదేవత.

౩౫౩ ౩ ౧౨ ౩ ౧ ౩౧ ౧ ౨ ౩౧
౫౩. తిస్రో వాచ ఉదీరతే గావో మిమన్తి ధేనవః। హరిరేతి కనిక్రదత్॥

(ఋగ్యజుస్సామములను) మూఁడువాక్కులను ఋత్విజులు పలుకుచున్నారు. పాడియావులు (క్షీరమును సోమమునఁగలుపుటకు) ధ్వనించుచున్నవి. ఆకుపచ్చని సోమము ధ్వనించుచు ద్రోణకలశమును జేరుచున్నది.

౩౧ ౩ ౩ ౧౨ ౩౧ ౩౧ ౩ ౧
౫౪. అభిబ్రహ్మా ణనూషతం యహ్వీర్ఋతస్య మాతరః। మర్యన్తీర్దివ శ్శిశుం॥

బ్రాహ్మణులచేతఁ బ్రేరింపఁబడిన (=పలుకఁబడిన) స్తుతులు యాగమును నిర్మించుచు, ద్యులోకము నకు శిశువయి యున్న (అనగా సోమము ద్యులోకమునుండి తేఁబడెను గనుక) సోమమును బవిత్రము చేయుచు స్తుతించుచున్నవి.

౩౧ ౩ ౩ ౧ ౩ ౩ ౧ ౩౧ ౧
౫౫. రాయస్సముద్రాగ్ం శ్చతురోz స్మభ్యగ్ం సోమవిశ్వతః॥ ఆపవస్వా
౩౧ ౧
సహసిణిః॥

ధనముల సముద్రములను నాల్గింటిని (అనఁగా నాల్గు సముద్రాల లోని

రత్న రాసులని తా॥) మా కొఱకు ఒ సోమమా! సర్వ స్థలములందును (గలుగు నట్లు) స్రవించుము. అట్లే అపరిమితమగు కోర్కెలను సఫలము చేయుము.

యజాతిఋషి-అనుష్టుప్ఛంద-సోమదేవత.

౫౩ ౩ ౩ ౧ ౨ ౩ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
౮౫. సుతా సోమధు మత్తమాఃసోమా ఇంద్రాయ మంద్రినః। పవిత్రవన్తో అక్ష
౩ ౧ ౩ ౧ ౨
రం దేవాన్ గచ్ఛన్తు వో మదాఃగ॥

చాలమధురమయి మదమును కలిగించునట్టి సోమములు అభిషవింపఁబడి పవిత్రమందు (వడపోతవస్త్రమున) పోయంబడినవై యింద్రుని నిమిత్తము పాత్రలందు గారుచున్నవి. ఓ సోమములారా! మీ మదముకలిగించు రసములు ఇంద్రాది దేవతలను జేరుఁగాక.

౩ ౩ ౧ ౨ ౩ ౩ ౧ ౨ ౩ ౩ ౧ ౨ ౩ ౩ ౧ ౨
౮౬. ఇన్దు రింద్రాయ పవత ఇతి దేవాసో అబ్రువన్। వాచస్పతి మఖస్య త్వే
౩ ౩ ౧ ౨ ౩ ౩ ౧ ౨
విశ్వ స్యేశాన ఓజసం॥

సోమము ఇంద్రుని కొఱకు (కలశమందు) ఁగారుచున్నది. స్తుతికర్తలు (స్తుతులను) పలుకుచున్నారు. వాక్కులను బాలించునట్టి సోమము సర్వబలమునకు స్వామియయినదై యజ్ఞముయొక్క- స్తుతులతోఁ బూజను గోరుచున్నది.

౩ ౩ ౧ ౨ ౩ ౩ ౧ ౨ ౩ ౩ ౧ ౨ ౩ ౩ ౧ ౨
౮౭. సహస్ర ధారః పవతే సముద్రో వాచ మీఙ్ఖయః। సోమస్య తి రమూర్ణ్యం
౩ ౩ ౧ ౨ ౩ ౩ ౧ ౨
సఖేంద్రస్య దివేదివే॥

అనేక ధారలుకలది, రసములను ఉట్టించునది, స్తుతులను ప్రేరించునది, ధనములకుఁబతియగునది, దినదినము నింద్రునకు మిత్రమైనది యగు సోమము, కారుచున్నది.

పవిత్రఋషి-గాయత్రీచ్ఛంద-సోమదేవత.

ఋక్. పవిత్రం తే వితతం వితతం బ్రహ్మణస్పతే ప్రభుర్గాత్రాణి పర్యేషి
విశ్వతః। అతప్త తనూర్న తదామో అశ్నుతే శ్రుతాస ఇద్వహన్తిసం తదాశత॥

మంత్రమునకు స్వామివయిన ఓ సోమమా! నిన్ను శోధించు పవిత్రము విశాలమయినది. (పవిత్రము=వడపోయుటకు వస్త్రము నాల్గుచివరలు తీసికట్టి సోమ రసము క్రుమ్మరింతురు. ఆవస్త్రము పవిత్రమనఁబడును.) అట్టి ప్రభువవయిన నీవు (పానము చేసినవాని) యవయవములను అంతట వ్యాపించుచున్నావు. పాకమును జొందనట్టి సోమము పవిత్రమందు వ్యాపించదు. పక్వమయినవే పవిత్రమందు వ్యాపించును. యాగము నవియే నిర్వహించును.

ఋక్. తపోష్పవిత్రం వితతం దివస్పదేzచన్తో అస్యతన్త ఓ వ్యథిరన్। అవ్యస్య
స్య పవితా రమా శవో దివః పృష్ఠమధి రోహన్తి తేజసా॥

శత్రువులఁదపింపఁజేయు సోమముయొక్క పవిత్రము ద్యులోకము నున్నత స్థానమున విస్తరింపఁబడినది. దీనితన్తువులు (వస్త్రప్రక్కమున దారములు-ఆకాశమను పక్కమునఁ గిరణములు) ప్రకాశించుచు వివిధముగా నున్నవి. భూమియందుపరుచెత్తు చున్న దీని రసములు యాగకర్తను రక్షించుచున్నవి. తర్వాత—(హోమముద్వారా, ద్యులోకము వెనుకనున్న యున్నతస్థలమునఁ దన తేజస్సుతోఁగూడ నెక్కియున్నవి.

ఋక్. అరురుచ దుషసఃపృశ్నిరగ్రియ ఉక్షామిమేతి భువనేషు వాజయుః।
మాయావినో మమిరే అస్యమాయయా నృచక్షసఃపితరో గర్భమా
దధుః॥

ఉషఃకాలములకు సంబంధించిన సూర్యుఁడు (అనఁగా ఉదయ సూర్యుఁడని తా॥) ముఖ్యుఁడు (లేక ముందున్నవాఁడు) అతఁడే ప్రకాశము కలిగించుచున్నాఁడు. అతఁడు జలమును వర్షించుచు లోకములందుఁ జల్లుచున్నాఁడు. వాటియన్నమును గోరినవారు ప్రజ్ఞావంతులునగు దేవతలు ఈ సోమముయొక్క ప్రజ్ఞచేతనే నిర్మించుచున్నారు. (సృష్టిని జేయుచున్నారనితా॥) ఈ సోమముయొక్క ప్రజ్ఞచేతనే నరులను జూచునట్టి పాలకులైన దేవతలు (ఓషధులందు) గర్భమును గూర్చిరి. (ఈ ఋక్కు లోసూర్య స్వరూపమే సోమముగా స్తుతింపఁబడెను.)

సామవేదోత్తరార్చికమందుఁ జతుర్థాధ్యాయ పంచమఖండము పూర్ణము.

—*)*—

౪ అధ్యాయము.

౬ ఖండము.

సౌభరిఋషి-కకుప్పగుచు బృహతీచ్ఛంద-అగ్నిదేవత.

౧౬౨ ప్రమగ్ం హిష్టాయ గాయత ఋతాయ్నే బృహతే శుక్ర శోచిషే। ఉపస్తు
తాసో అగ్నయే॥

ఓ స్తుతికర్తలారా! దాతలలో శ్రేష్ఠుఁడు, సత్యవంతుఁడు, లేక యజ్ఞము కల వాఁడు, మహాత్ముఁడు, దీపించు తేజస్సుకలవాఁడు, నగు నగ్ని కొఱకు స్తోత్రమును బఠింపుము.

ఋ॒3. ఆవగ్ంసతే మఘువా వీరవద్యశః సమిద్ధో ద్యుమ్న్యా హూతః। కువిన్నో
అస్య సుమతి భవి యస్యాచ్ఛా వాజేభి రాగమత్॥

ధనవంతుఁడు, అన్నవంతుఁడు, ప్రజ్వలించుచున్నవాఁడు, అభిముఖముగా హోమము చేయఁబడినవాఁడు, నగు నగ్ని పుత్రులతోఁగూడిన కీర్తివంతమైన యన్నమును యజమానులకిచ్చును. ఆ యగ్ని యొక్క మాయందుఁ గలుగఁదగిన యను గ్రహబుద్ధి మావద్దకు అన్నములతో ననేకమార్లు వచ్చుఁగాక

గోయుక్తబుషి-అశ్వసూక్తబుషికాని-ఉష్ణిక్ఛంద-ఇంద్రదేవత.

ఋ॒4. తం త్వేమదం గృణీమసి వృషణం పృక్షసా సహం। ఉలోక కృత్నుమద్రివో హరిశ్రియం॥

వజ్రముకలయిందా?! వర్షమును గురియించునది, నేనలందు శత్రువుల నోర్చునది, లోకముల నిర్మించునది, హరియను రెండుగుఱ్ఱా లాశ్రయింపఁదగినది, యగు నా నీ (సోమపాన) మదమును స్తుతించుచున్నాము.

ఋ॒5. యేన జ్యోతీగ్ం ష్యాయవే మనవే చ వివేదిథ। మన్నా అస్య బర్హిషో
విరాజసి॥

ఓ యిందా?! నీస్వంతమైన మదముచేత (సూర్యశీపుత్రుఁడయిన) మనువు కొఱకు సూర్యాది తేజస్సుల (వృత్రాదు లావరించినవాఁటిని) లభింపఁజేసితివి. (ఆమదముచేత) మదించిన నీవు వృద్ధినొందిన యీ యజ్ఞమునందు విశేషముగా విరాజిల్లు చున్నావు.

౪౬౬. తదద్యా చిత్త ఊతయేనోZ అష్టువన్తి పూర్వథా॥ వృషపత్నీ రపో జయా
దివేదివే॥

ఓ యిందా్రి! నీయొక్క ఆ ప్రసిద్ధమైన బలము పూర్వకాలమందును వలె నిపుడుకూడ స్తుతికర్తలు క్రమముగా స్తుతించుచున్నారు. అట్టి నీవు వర్షదేవత పాలించుచున్న యుదకములను ప్రతిదినమందును నీస్వాధీనము చేసికొనుము.

తిరశ్చీబుషి-అనుష్టుప్ఛంద-ఇంద్రదేవత.

౪౬౭. శ్రుధీహవం తిరశ్చ్యా ఇంద్ర యస్త్వా సపర్యతి। సువీర్యస్య గోమతో
రాయస్పూర్ధి మహోగ్ం అసి॥

ఓ యిందా్రి! యెవఁడు నిన్ను సేవించుచున్నాఁడో అట్టి తిరశ్చీయనెడు బుషియొక్క యాహ్వానమును వినుము. (విని) యిందా్రి! మంచిపుత్రులు గలట్టి, గోవులుకలట్టి, ధనముయొక్క దానముచేత మమ్ము ఁబూరించుము. (ఏమంటే) నీవు మహానుభావుఁడవగుదువు (కనుక.)

౪౬౮. యస్త ఇంద్ర నవీయసీం గిర మన్దా్రిమజీజనత్। చికిత్విమనసం ధియం
ప్రత్నామృతస్య పిప్యుషీం॥

ఓయింద్రా యే యజమానుఁడు మిగుల క్రొత్తదయినది, మదముగలిగించునది, యగుస్తుతి వాక్కులను నీకొఱకుఁ జేసెనో యట్టి స్తుతికర్తకు నీవుపురాతనమైన, సత్యసంబన్ధమగుచు వృద్ధినొందిన, అతీంద్రియ విషయములందెలిసిన నీకర్మను(రక్షణకర్మయనితా) నీవుచేయుము (అతనిరక్షింపుమనితా॥)

౧౬౯. తముష్టవామ యం గిర ఇంద్రముక్థాని వావృధుః। పురూణ్యస్య పౌగం
౩౧౨ ౩౧౨ ౩౧౨ ౩౧౨ ౩౧౨
స్యా సిపాసన్తో వనామసా॥

ఏ యింద్రుని మాస్తుతులు ఉక్థ్యలు(ఋవియునుస్తుతులలోవే) వృద్ధినొందిం చినవో యాయింద్రునే (ఋషులము) మేముస్తుతించు చున్నాము. మేము-ఈయిం ద్రుని యనేకములగు పౌరుషములను బొందఁదలఁ చినవారమయి స్తుతులతో భజించుచున్నాము.

సామవేదమున చతుర్థాధ్యాయము దానిలోనా ఆవ ఖండమును సమాప్తము.

౫ అధ్యాయము.

౧ ఖండము.

ఋషిగణఋషి-జగతీచ్ఛంద-సోమదేవత.

౮౭౦. ప్రతఆశ్విసీఃపవమాన ధేనవో దివ్యా అసృగ్రన్ పయసా ధరీమణి।
ప్రాంతరిక్షాత్తాని విరీస్తే అసృక్షత యేత్వా మృజన్త్యృషిణా మేధసాః॥

వడకట్టిన సోమమా! వ్యాపించినవి, ప్రీతిని గలిగించునవి, ద్యులోకము నుండి పడుచున్నవియు నగు నీ ధారలు పాలతోఁగూడినవి యగుచుఁ గలశమందుఁ బడుచున్నవి. ఏ ఋత్విజులు సోమమా! నిన్ను దుడిచి యభిషవించుచున్నారో, వారు స్థూలములైన ధారను అంతరిక్షమునుండి పాత్రలోనికిఁ బోయుచున్నారు.

౮౭౧. ఉభయతఃపవమానస్య రశ్మయో ధ్రువస్య సతఃపరియన్తి కేతవః।
యదీపవిత్రేఅధిమృజ్యతే హరిఃసత్తా నిమోనాఃకలశేషు సీదతి॥

వడపోయుచున్న, నిశ్చలమయి యున్నట్టి, సోమముయొక్క కిరణములు ఇటు నటు వ్యాపించుచున్నవి. (ఇది యభిషవించునట్టి స్థితి) ఎపుడు దశాపవిత్రమందు (=వడపోయు వస్త్రము) ఆకుపచ్చనిరంగుగలిగిన యీ సోమము వడపోయఁబడునో, యపుడు స్థిరమయినదై యిది ద్రోణాది కలశములందు నిలుచుచున్నది.

౮౭౨. విశ్వాధామానివిశ్వచక్షు ఋభ్వసఃప్రభోష్టేసతఃపరియన్తి కేతవః॥
వ్యానశీపవసేసోమధర్మణాపతిర్విశ్వస్యభువనస్యరాజసి॥

సర్వముం జూచునట్టి సోమమా! ప్రభువవయియున్న నీ గొప్ప కిరణములు తేజస్థానముల నన్నింటిని (నక్షత్రా)లే దేవశరీరములని తా॥) బ్రకాశింపఁ జేయు

చున్నవి. ఓ సోమమా! సర్వవ్యాపివైన నీవు (జీవనమునకు) ధారకమగు రస ప్రవాహముతో గారుచున్నావు. సర్వలోకములకు స్వామివయిన నీవు రాజవగు చున్నావు.

అమహీయుఋషి-గాయత్రీచ్ఛంద-సోమదేవత.

౧౨౩ ౩౨౩౧ ౨౨౩౨ ౧౨ ౩
౨౬. పవమానో అజీజన దివశ్చిత్రం నత న్యతుం। జ్యోతిర్వైశ్వానరం
౩౨
బృహత్॥

వడకట్టఁబడుచున్న సోమము గొప్పదగు వైశ్వానరజ్యోతిని ద్యులోకముయొక్క విచిత్రమైన పిడుగును వలెను బుట్టించుచున్నది.

౧౨ ౩ ౨౩౨౩ ౧ ౨ ౩౨ ౨౬ ౩౧౩
౨౭. పవమాన రసస్తవ మదోరాజ న్నదుచ్ఛునగ్ం। వి వారమవ్య మర్షతి॥

ప్రకాశించుచున్న వడకట్టఁబడుచున్న సోమమా! మదకరమును రక్షస్సులకు దూరకనిడియు నగు రసము గొఱ్ఱెబొచ్చుతోఁ జేసిన వస్త్రమందు అనఁగా దశాపవిత్ర మందు వివిధముగాఁ బ్రసరించుచున్నది.

౧౨ ౩ ౨౩౨ ౧ ౨ ౩ ౨౩౨౩౬ ౨౨
౨౮. పవమానస్య తేరసో దక్షో వి రాజతి ద్యుమాన్ జ్యోతిర్వైశ్వానగ్ం స్వ
౩ ౨
ర్దృశే॥

వడపోయంబడిన నీ యొక్క రసము బలముగలది, దీపించునదియై, ప్రకాశించుచున్నది. (లోకమున) వ్యాపించిన తేజస్సు నంతటిని జూచుటకై యుప యోగించుచున్నది.

మేధాతిథిఋషి-గాయత్రీచ్ఛంద-సోమదేవత.

౯౭౬. ప్రయద్ధవో నభూణ్వయస్త్వేషా అయాసో అక్రిముగ్ఘ్నస్తృ
కృష్ణా మపత్వచం॥

అభిషవించిన (=దంచి పిండిన) యే సోమరసములు కలవో, ఉదకములవలె శీఘ్రము క్రిందికిఁ బడుచున్నవి. లేక గోవులు తమ నివాసమును జేరునట్లు, అట్లు కాక స్తుతివాక్కులు స్తుతింపఁబడువానిం జేరునట్లు, (అని మూఁడు వ్యాఖ్యానములు వాఁగసిరి. గో=ఆవు. నీరు. వాక్కు. మూడర్థములు కలవు కనుక, యేది సందర్భ శుద్ధమో?) శీఘ్రగాములై పరుగిడునవై, కాన్తిమంతములై, నల్లని తీసివేయంబడిన తొక్కును నశింపఁజేయుచు (అనఁగాఁ దీగను దంచి పిండితే స్వకూపము నశించి రసముగాఁ గారును అని తా॥) నే సోమములు కారుచున్నవో, వాఁటిని స్తుతించుచున్నాము.

౯౭౭. సువి తస్య వనా మహేఽతి సేతుం దురాయ్యం। సాహ్యామ దస్యుమవ్రతం॥

శుభముగా లభించిన సోమముయొక్క రాక్షసబంధనమును (రాక్షసులను రాకుండఁ జేసిన సోమముయొక్క కార్యమని తా।) స్తుతించుచున్నాము. అట్టి పని యెవ్వరు చేయలేనిది. మఱియు యాగాది కర్మలాచరింపనట్టివాని దిరస్కరింతుము గాక.

౯౭౮. శృణ్వే వృష్టేరివ స్వనః పవమానస్య శుష్మిణః। చరన్తి విద్యుతా దివి॥

వర్షధ్వనివలె వడకట్టబడుచున్న బలవంతమైన సోమము యొక్క ధ్వని వినఁబడుచున్నది. దానియొక్క కాన్తులంతరిక్షమందుఁ జరించుచున్నవి.

౮౭౯. ఆ ౧౭ పవస్వ ౩౭ మహీమిషం ౩ గోమ ౧౭ దిందో ౩ హిరణ్యవత్ ౧౭। అశ్వవతోమ ౩౧౭ వీరవత్॥

ఓ సోమమా! అభిషవింపఁబడిన నీవు గోవులతోఁగూడినది, బంగారముగలది, పుత్రులు గలది, యశ్వములుకలది యగు గొప్ప యన్నమును గలిగింపుము. (సోమ యాగమువల్ల వర్షము, దానివల్లఁ దదితరములు కలుగునని తా॥)

౮౭౯. పవస్వ ౧౭ విశ్వచర్షణ ౩ ౭ ఆ ౩౧ పవిత్రే ౭ర పృణ। ఉషాసూర్యోక్ ౩౭ న రశ్మిభిఃఽ॥

సర్వమును జూచునట్టి సోమమా! నీవు రసము కార్చుము. దానితో ద్యులోక భూలోకములను, పగళ్ళను గిరణములతో సూర్యుఁడువలె నింపుము. (నిండింపు మని తా॥)

౮౭౯. పరినశ్యన్నయన్త్యా ౧౭ ధారయా ౩ సోమ ౧౭ విశ్వతఃఽ। సరా ౩౧౭ రసేన ౧౭ ౩౧౭ విష్టపం॥

ఓ సోమమా! మాకు సుఖము కలిగించుచున్న ధారతో నీటితో భూలోక మువలెఁ బ్రసరించుము. వ్యాపించుము. (నీరు భూమినంతటిని వ్యాపించి యిటు నటు సంచరించునట్లు సోమరసము యాగములోఁగాని లేక శరీర నాడులలోఁగాని వ్యాపించి యిటు నటుతిరుగుఁగాక యని ప్రార్థనము)

ఇట్లు పంచమాధ్యాయ ప్రథమ ఖండము సంపూర్ణము.

———:o:———

౫ అధ్యాయము.

౩ ఖండము.

బృహన్మతిఋషి-గాయత్రీచ్ఛంద-సోమదేవత.

౬౮౩. ఆ॑ఽసు॒రర్ష॒ బృహన్మ॒తే॑ ప॒రిప్రి॒యేణ॑ ధా॒మ్నా। య॒తా॒ దే॒వా ఇ॑తి॒బ్రువ॑న్॥

గొప్పబుద్ధిగల సోమమా! (దేవతలకు) ఁప్రియమైనశరీరముతో ననఁగాధారతో శీఘ్రముగా పరువెత్తుము ఏచోట "దేవతలు" అని పలుకుదురో (ఆచోటికిం బొమ్ము అనియన్వయము)

౬౮౪. ప॒రిష్కృ॑ణ్వన్ననిష్కృ॒తం జనా॑య యాతయన్నిషః। పుష్టిం॑ దివ॒ పరి॑స్రవ॥

సంస్కరింపఁబడని (=శుద్ధిచేయఁబడని) యజమానుని లేక స్థానమును సంస్కరించుచు, జనులకు నన్నములను బయలుదేరించుచు, నంతరిక్షమునుండి ఓ సోమమా! స్రవించుము.

౬౮౫. అయ॑గ్ం సో॒మో దివస్పరి॑ రఘుయా॒మా॑ పవిత్ర ఆ। సిం॑ధో॒రూర్మా॒ వ్యచ్యత్॥

ఈ సోమము పవిత్రమందు (పోయంబడి) నీటి సమూహామందు వివిధముగాఁ గారెను. ద్యులోకము మూఁడి భాగమందు చులుకని నడకగలదై యది యున్నది.

౬౮౬. సు॒తపా॑ పవిత్ర॒ ఆ త్వి॒షిం॑దధాన ఓ॒జసా। విచ॑క్షాణో॒ విరో॑చయన్।

అభిషవింపఁబడినదై దశాపవిత్రమందు (=వడపోతవస్త్రము); కాంతిని

ధరించుచు, సర్వమును జూచుచు, (దేవతలను) బ్రకాశింపఁజేయుచు, శీఘ్రము గమనించుచున్నది. (సోమము కర్త)

౨౨౬. ఆ వివాసన్ పరావతో అథో ఆర్వావతః సుతః। ఇంద్రాయ సిచ్యతే మధు॥

అభిషవించిన సోమము దూరస్థానమునుండి, మఱియు దగ్గఱచోటినుండియు, దేవతలను దెప్పించుచు నింద్రునికొఱకు మధురమయినదయి పోయఁబడుచున్నది. లేక తృప్తిపరచుచున్నది.

౨౨౭. సమీచీనా అనూషత హరిగ్ం హిన్వన్త్యద్రిభిః॥ ఇందు మింద్రాయ పీతయే॥

చక్కగాఁ గలిసిన స్తుతికర్తలు స్తుతించుచున్నారు. ఆకపచ్చని సోమమును ఇంద్రుని పానమునకై శిలలతోఁ బిండుచున్నారు.

జమదగ్ని లేక భృగుఋషి-గాయత్రీచ్ఛంద-సోమదేవత.

౨౨౮. హిన్వన్తి సూరమ్రయః స్వసారో జామయస్పతిం। మహామింద్రం మహీయువః॥

(కర్మార్థము సర్వత్రా) గమనించుచున్న, పరస్పరము కలసి వెలసియున్న చేతివ్రేళ్ళు సోమ మభిషవింపఁగోరి మంచి వీర్యమును గలిగించునట్టి, యంతటిని బాలించునట్టి, మహత్వము గలట్టి, సోమరసమును (పాత్రలలో) పోయుచున్నవి (అనఁగా రెండుచేతులవ్రేళ్ళుకలసి పిండి రసము పాత్రలోఁ బోయుచున్నారని తా॥)

౮౯ ౩౦ ౨౩ ౩౦ ౩౦ ౨ ౩ ౨ ౩ ౩ ౩ ౨ ౩ ౦ ౨
౮౮౯. పవమాన రుచా రుచా దేవ దేవేభ్యః సుతః। విశ్వావసూన్యా విశః॥

(పవిత్రమందు) వడఁబోసిన సోమమా! తేజస్సంతటితోను దీపించుచూనా! దేవతలకొఱకు నభిషవింపఁబడి నీవు వ్యాపించిన సర్వధనములను మాకుం బొందించుము లేక సర్వ పాత్రములందును బ్రవేశించుము. (వసు=నివాసస్థానమని రెండవ యర్థమునవ్యుత్పత్తి.)

౮ ౨ ౩-౨ ౩ ౨ ౩ ౩ ౩ ౦ ౨ ౩ ౦ ౨
౯౦౦. ఆ పవమాన సుష్టుతిం వృష్టిం దేవేభ్యోదువః। ఇషే పవస్వ సంయుతం॥

ఓ సోమమా! మంచి స్తుతితోఁగూడిన వర్షమును దేవతల సేవకొఱకుఁ గురియించుము. (నా స్తుతితో వర్షము కురియునట్లు దేవతలం ద్రుప్తిపఱచుమని తా॥) మఱియు మా యన్నముకొఱకుఁ జక్రంగా (మాకు నుపయోగించు వర్షమును) గురియించుము

సామవేదోత్తరార్చికమందుఁ బంచమాధ్యాయ ద్వితీయఖండము సంపూర్ణము.

—♦●♦—

౫ అధ్యాయము.

౩ ఖండము.

శతంభరబుషి-జగతీచ్ఛంద-అగ్ని దేవత.

౮ ౩ ౦ ౨ ౩ ౮ ౨ ౩ ౦ ౨ ౩ ౨ ౩ ౮ ౨ ౩ ౦
౯౦౧ జనస్యగోపా అజనిష్ట జాగృవి రగ్నిః సుదక్షః సువితాయ నవ్యసే। ఘృతప్రతీకో బృహతా దివిస్పృశా ద్యుమది భాతి భరతేభ్యః శుచిః॥

జనులను రక్షించువాఁడు, జాగ్రత్త కలవాఁడు, (ఎల్లపుడు మేలొకనియుండువాఁడని తా) మంచిబలము కలవాఁడు నగునగ్నిక్రొత్తదగు లోకకళ్యాణమునకుఁ

బుట్టెను. నేతితో బ్రజ్వలించిన యవయవములు కలవాడు, ద్యులోకమున వ్యాపించిన గొప్పతేజస్సుతో గూడినవాడు, పరిశుద్ధుడు నగునగ్ని ఋత్విజులకొఱకు (భరత= ఋత్విజుడు)దీప్తి మంతుడై ప్రకాశించు చున్నాడు.

ఆగ్నే॥ త్వామగ్నే అంగిరసో గుహా హితమన్వ విన్దం శిశ్రియాణం వనే
వనే॥ స జాయసే మథ్యమానః సహో మహ త్వా మాహుత సహస్పుత్ర మంగిరః॥

ఓయగ్ని! అంగిరసులనెడు ఋషులు గూఢముగా నున్నట్టి ప్రతివృక్షము నాశ్రయించినట్టినిన్ను బొందిరి. గొప్పబలముతో గూడిననీవు మథించబడు చు బుట్టుచున్నావు. (కనుక) అంగిరసులవాడవని, బలమునకుబుత్రుడవని నిన్నందురు. (బలముతో కట్టెలు మథించినందున నగ్ని పుట్టుటచే బలమునకు బుత్రుడయ్యె ననితా॥)

యజ్ఞస్య కేతుం ప్రథమం పురోహిత మగ్నిం నర సిప్రమథ్నన్త
సమిన్ధతే॥ ఇంద్రేణ దేవైస్సరథగ్ం సబర్హిషి సీదన్నిహోతా యజ
థాయ సుక్రతుః॥

కర్మనాయకులైన ఋత్విజులు యజ్ఞమునకు గుఱ్తుగానున్నవాడు, ముందట నుంచబడినవాడు, ఇంద్రునిచే దేవతలతో సమానరథమందుంచ బడినవాడు, నగు నగ్నిని మూడుచోట్లను (విహారస్థలమని వాటినందురు. విహారము=అగ్నిని ప్రతిష్ఠించిన స్థలము.) మొట్టమొదట బ్రజ్వలింపజేతురు. సత్కర్మ నెఱవేర్చు వాడు, దేవతలని బిలుచుకొని వచ్చువాడు, నగు నగ్ని దర్భలు పరిచినచోట యాగమునకొఱకు ప్రతిష్ఠింపబడియుండెను.

గృత్సమదబుషి-గాయత్రీచ్ఛంద-మిత్రావరుణదేవత.

ఋ౯౭. అయంవాం మిత్రావరుణాసుతఃసోమ ఋతావృధా॥ మమేదిహ
శ్రుతగ్ంహవం॥

సత్యమును లేక యజ్ఞమును వృద్ధిపొందించునట్టి ఓ మిత్రావరుణులారా! మీకొఱకు ఈ సోమము అభిషవింపఁబడినది. కనుక నీ యాగమునందు నా యాహ్వానమునే వినుఁడు.

ఋ౯౮. రాజానావన భిద్రుహాధ్రువే సదస్యోత్తమే॥ సహస్రస్థూణ ఆశాతే॥

ప్రకాశించుచున్నవారు, ఎవరికిని ద్రోహముచేయనివారు, నగు మిత్రావరుణులిద్దఱుస్థిరమై అనేక స్తంభములుగల స్థానమున ఁగూర్చున్న మీరురండు.

ఋ౯౯. తాసమ్రాజా ఘృతాసుతీ ఆదిత్యా దానునస్పతీ। సచేతే అనవహ్వ్యగం॥

సామ్రాజ్యము చేయుచున్నట్టి, (అనఁగాఁదనయాజ్ఞచేత నెల్లరను శాసించుచున్నయనితా॥) వర్షమును గురియించునట్టి, ఆదితికిఁబుత్రులైనట్టి, ధనమునకు నీశ్వరులైనట్టి, యా మిత్రావరుణులు కపటములేని యాగకర్తను (హవిర్భక్షణమునకు) సేవించుచున్నారు. (ఆశ్రయించుచున్నారని తా॥)

రాహుగణగౌతమబుషి-గాయత్రీచ్ఛంద-ఇంద్రదేవత.

ఋ౯౨. ఇంద్రోదధీచీ అస్థభిర్వృత్రాణ్యప్రతిష్కృతఃజఘాననవతీర్నవ॥

(ఇచట నొకకథకలదు—ఎట్లన అథర్వణపుత్రుఁడు దధీచుఁడు బ్రతికి యున్నపుడు రాక్షసులతనికోడి పాఱిపోయిరి. అతఁడు స్వర్గస్థుఁడుకాఁగానే భూమి యంతటను రాక్షసులాక్రమించిరి. వారితో యుద్ధముచేయలేక ఇంద్రుఁడు అతని మరణమెఱిఁగి అతని యవయవమేదైన భూమిమీఁద నున్నదాయని వెదకించెను. కురుక్షే

త్రముచివరను శర్యణావతి యను సరస్సులో నతని యశ్వ శిరస్సున్నదని తెలిసి కొనెను. దానిలోని యెముకతో నాయుధముంజేసి దానితో రాక్షసులఁజంపెను. దధీచికి మధువిద్య నశ్వినులకుఁ జెప్పునపుడు అశ్వినులు అశ్వ శిరస్సునిచ్చి విద్యనతని వద్ద నభ్యసించి ఆశిరస్సుపారవైచి మరల మనుష్య శిరస్సును సంధించిరట) శత్రువులచేఁ దిరస్కరింప శక్యముగాని యింద్రుఁడు దధీచబుషియొక్క యెముకల తోనెనిమిదివందల పది సూపములయిన మాయావులగు నసురులను జంపెను. మల్లోకములందున్న దేవతలను ముంచివేయుటకు అసురమాయ మొదట మూఁడు విధములయ్యె, 3. కాని అదిచాలినదికాదు. భూత-భవిష్యద్వర్తమాన కాలముల వారిని ముంచివేయుటకు ఒక్కొక్కటి మఱల మూఁడేసి భాగములయ్యె 9. ఈ తొమ్మిదియు ఉత్సాహ-ప్రభు-మంత్ర-శక్తుల దేవతలను ఆవరించుట మఱల మూఁడేసి భాగములయ్యె. కనుక 27. ఈ యిరువదియేడు విధాలమాయయు సత్వరజస్తమస్సులను గుణములతో మఱల మూఁడేసియయ్యె. ఇట్లు 81 అయ్యె. ఈ యెనభైయొక్క మాయాభాగములు ఒక్కదిక్కునే ఆవరించెను. మిగిలినతొమ్మిది దిక్కులుండిపోయి నదునఒక్కొక్కటి మఱలపడేసి భాగములయి పది దిక్కులందు 810 గావ్యాపించి దేవతలను మాయలు ఆవరించినవి. (దేవతలు=సూర్యకిరణములు, అసురమాయలు, దీఁకట్లు. లేకమేఘములు అని అనవచ్చును.)

3 ం త్ర 3 ఉ 3 ం త్రి 3 ం త్రి
ఆచ్ఛిన్నశ్వస్య యచ్ఛిరః పర్వతేష్వపశ్రితం। తద్విదచ్ఛర్యణావతి॥

ఏ శిరస్సు కొండలమీఁదనుండి (జారి) పడి శర్యణావతియను సరస్సున నుండెనో, ఆయశ్వముయొక్క శిరస్సును ఇంద్రుఁడు కోరుచు (దానినితెచ్చి శత్రువుల నోడించెనని పూర్వబుక్కుతో నన్వయము.)

ఉ 3 ం 3 ం 3 ం త్ర 3 ం 3 ం త్రి
అతాఽహగోరమన్వత నామ త్వష్టు రపీచ్యం। ఇత్థాచంద్రమసో గృహే॥

గమనించునట్టి యీ చంద్రమండలమునందే రాత్రియందు సూర్యసంబంధములగు దాగియున్న యే కిరణములు ఈ విధముగాఁ దెలియంబడుచున్నవి. (అనఁగా

చంద్రబింబమందుఁ బ్రతిఫలించి కనఁబడుచున్నవనితాత్పర్యము) ఇట్లు చెప్పుట సూర్య చంద్ర రూపియగు నింద్రునకే స్తవము. ఇంద్రుఁడు పన్నిద్దఱు సూర్యులలో నొకఁడుగాఁ జెప్పఁబడినాఁడు) ఇట్లు సూర్యచంద్రులు తేజోవంతులగు చున్నారు.

వశిష్ఠఋషి-గాయత్రీచ్ఛంద-ఇంద్రాగ్నులు దేవత.

౬౦౦. ఇయం వా మస్య మన్మన ఇంద్రాగ్నీ పూర్వ్యస్తుతిః। అభ్రాద్ వృష్టి
రివా జని॥

ఓ యింద్రాగ్నులారా! యీ స్తుతి ముఖ్యమయినది. (వసిష్ఠుఁడను) స్తుతికర్త (నగునా) వల్ల మీ కొఱకుఁజేయఁబడినది. మేఘమునుండి వర్షమువలె పుట్టెను. (దానిని వినుఁడని ముందుకన్వయము)

౬౦౧. శ్రుణుతం జరితు హవ మింద్రాగ్నీ వనతం గిరః। ఈశానా పిప్యతం
ధియః॥

ఓ యింద్రాగ్నులారా! స్తుతికర్తయొక్క యాహ్వానమును మీరు వినుఁడు. అతనివాక్కులను సేవింపుడు. ఈశ్వరులైన మీరు (మేము చేసిన కర్మలకు ఫలములను) పూరించుఁడు.

౬౦౨. మా పాపత్వాయ నో నరేంద్రాగ్నీ మాభిశస్తయే। మా నో రీరధతం
నిదే॥

నాయకులైన యిందాగ్నులారా! మమ్ము నీచులకు వశమగు వారింగాఁ జేయకుఁడు. (శత్రువులొనర్చిన) కష్టములకుఁ బాలుకానివ్వకుఁడు. మమ్ము నిందించువానికిని స్వాధీనము చేయకుఁడు.

ఉత్తరార్చికమందుఁ బంచమాధ్యాయ తృతీయఖండము పరిసమాప్తము.

౫ అధ్యాయము

౮ ఖండము.

దృఢచ్యుత్ ఋషి-గాయత్రీచ్ఛంద-సోమదేవత.

౯౦౩. పవస్వ దక్షసాధనో దేవేభ్యః పీతయే హరే। మరుద్భ్యో వాయవే మదః॥

ఆకుపచ్చనిరంగుగల యో సోమమా! బలమునకు సాధనమయినట్టి, మదమును గలగించునట్టి, నీవు ఇంద్రుఁడు మొదలగు దేవతలయొక్కయు, మరుత్తుల యొక్కయు పానముకొఱకు రసముకార్చుము.

౯౦౪. సందేవైః శోభతే వృషా కవిర్యోనావధి ప్రియః। పవమానో అదాభ్యః

వర్షముకురియించునది, జరిగిపోయినదాని నెఱుంగునది, తనచోటనున్నది, అందఱికిఁ బ్రియమగునది, కారుచున్నది, యెవరును ఎదిరింపశక్యముకానిది, అగుచు సోమము శోభిల్లుచున్నది.

౯౦౫. పవమాన ఋయా హితో3భి యోనిం కనిక్రదత్। ధర్ణా వాయు మారుహః॥

(మిత్రావరుణపుత్ర) వశిష్ఠఋషి-బృహతీచ్ఛంద-సోమదేవత.

౯౦౬. తనాహగ్ం సోమ రారణ సఖ్య ఇంద్రో దివే దివే। పురూణి బభ్రో
నిచరన్తి మామవ పరిధీగ్ం రతితాగ్ం ఇహి॥

ఓ సోమమా! నీ స్నేహమునందు నేను ప్రతిదినమందు ఆనందింతునుగాక. బూడిదరంగుగల సోమమా! అనేక రక్షస్సులు నీ సఖ్యమందున్న నన్ను బాధించు చున్నవి. ఆయడ్డులనుదాటి (అనగా వానినిగొట్టి) పొమ్ము.

౯౦౭. తవాహం నక్తముత సోమ తే దివాదుహానో బభ్రఊధని। ఘృణా
తపన్త మతి సూర్య పరః శకునాఇవ పప్తిము॥

బూడిదరంగుగల సోమమా! మఱియు రాత్రియందును బగటియందును గూడ సఖ్యముకొఱకు నీ సమీపమందు నేను విహరింతును. అట్టి నేము మీదు గానుండి తపింపఁ జేయుచున్న సూర్యుని రూపమునసున్న నిన్నుగూర్చి బక్కులెగురు నట్లు ఎగిరి పడుదుముగాక.

బృహన్మతిఋషి-గాయత్రీచ్ఛంద-సోమదేవత.

౯౦౮. పునానో అక్రమీద భి విశ్వామృధో విచర్షణిః। శుమ్భన్తి విప్రం ధీతిభిః॥

వడపోయఁబడుచున్న, సర్వమునుంజూచుచున్న, సోమము శత్రువుల నందటిని ఓడించెను. మేధావియగు నా సోమమును (అభిషవాది) కర్మలచేత లేక స్తుతికర్తల చేతను (యజమాన ఋత్విజులు) అలంకరించుచున్నారు.

౯౦౯. ఆ యోని మరుణో రుహద్గమ దింద్రోవృషా సుతం। ధ్రువే సదసి
సీదతు॥

ఈ యెఱ్ఱసోమరసము ద్రోణకలశమును ఎక్కెను. (అనగా నందులోఁబడెనని) తర్వాత వర్షమునుగురియించు నింద్రుఁడు అభిషవించిన సోమమును బొందెను స్థిరమైన స్థానమందు (అనగా ద్యులోకమందు) నింద్రుఁడు నివసించెను. (సోమము

(త్రాగి స్వర్గమునకేగెననితా॥) ఒకచో బూడిదరంగు నింకొకచోనెఱ్ఱరంగు మఱొక చోట నాకుపచ్చనిరంగు సోమమునకు వర్ణించుచున్నారు. అది తీగగానున్నపుడు, చిదుకఁగొట్టి రసము పిండునపుడు, పాలు పెరుగు మొదలగునవి కలిపి సిద్ధమగునపుడు, దానికిం గలుగునని యవస్థానుగుణ వర్ణనముగా గ్రహింపనగును.

౧ ౨ ౩ ౨ ౩౧౨౩ ౧ ౨ ౩౧ ౨ ౧౩
౯౧౦. నూనో రయిం మహామిన్దోZస్మభ్యగ్ం సోమ విశ్వాన్౸ ఆపవస్వ
౩ ౧ ౨
సహస్రిణం॥

ఓ సోమమా! యభిషవింపఁబడిన నీవు మాకు శీఘ్రముగా గొప్పది, లెక్కలేనిది యగు ధనమును సర్వస్థలములనుండి ప్రవహింపఁజేయుము.

ఉత్తరార్చికమందుఁ బంచమాధ్యాయమున చతుర్థఖండము సంపూర్ణము.

——:o:——

౸ అధ్యాయము.

౸ ఖండము.

(మైత్రావరుణ) వశిష్ఠఋషి-విరాట్ఛంద-ఇంద్రదేవత.

౨౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩౧ ౨ ౩ ౧ ౨
౯౧౧. పిబా సోమ మింద్ర మన్దతు త్వా యంతే సుషావ హర్యశ్వాద్రిః
౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
సోతుర్బాహుభ్యాగ్ం సుయతో నాద్యా॥

ఓ యింద్రా! సోమమును ద్రావుము. సోమము నిన్ను మదింపఁజేయును గాక. హరియను గుఱ్ఱములు కలవాఁడా! నీ కొఱకు నభిషవము (=సోమముఁ)డిన)

చేసినవానియొక్క బాహువులతో, గళ్ళెములతో, గుఱ్ఱమునుబట్టినట్లు పట్టుకొని శిలయే సోమమును అభిషవించెనో ఆ సోమము మదింపఁజేయుఁగాక.

౬౧౩. యస్తే మదో యుజ్యశ్చారు రస్తి యేన వృత్రాణి హర్యశ్వ హంసి
స త్వామింద్ర ప్రభూవసోమ మత్తు॥

ఓ యింద్రా! నీకు యోగ్యమయినట్టి మంచి మదముకలిగించు సోమ మేది కలదో, దేనిని పానము చేసినందున (ఆవరించిన రాక్షసాది) శత్రువులను జంపుచున్నావో, ఓ విశేషధనముకలవాఁడా! ఆ సోమము నిన్ను మదింపఁ జేయుఁగాక.

౬౧౩. బోధ సుమే మఘవన్వాచ మేమాం యాం తే వసిష్ఠో అర్చతి
ప్రశస్తిం॥ ఇమాం బ్రహ్మ సధమాదే జుషస్వ॥

ఓ యింద్రా! నీయొక్క స్తుతిరూపమయిన యే వాక్కును వశిష్ఠఋషి పఠించుచున్నాఁడో, యీ వశిష్ఠుని వాక్కును బాగుగాఁదెలిసికొమ్ము. ఈ హవిస్సుల రూపములగు నన్నములను యజ్ఞమందు అనుభవింపుము.

త్రిశోక లేక రేభఋషి-అతిజగతీచ్ఛంద-ఇంద్రదేవత.

౬౧౪. విశ్వాః పృతనా అభిభూతరం నరః సజూస్తతక్షురింద్రం జజనుశ్చ
రాజసే॥ కర్త్వే వరే ధిషణే నర్యమురీ ముతోగ్రమోజిష్ఠం తరసం
తరస్వినం॥

వ్యాపించిన సర్వసేనలు అన్యోన్యముకలిసినవై శత్రువుల నోడించునింద్రుని జూచుకుగలవానిఁజేసెను. లేక యుద్ధముల నన్నిఁటిని జయించునట్టి యింద్రుని స్తుతికర్తలు స్తుతులతో నందఱుకలిసి పాడికలవానింగాఁజేసిరి. లేక యాగకర్తలు

హవిస్సులతోనని (కూడ నర్ధముప్రాసిరి) మఱియు స్తుతికర్తలు అతని ప్రకాశము కొఱకు సూర్య రూపేంద్రునిఁ బుట్టించిరి (స్తుతులతోఁ బ్రత్యక్షము చేసికొనిరి అని తా॥) శత్రువులైన యసురులను జంపువాఁడు, ఉగ్రబలముకలవాఁడు, తేజోవంతుఁడు, వృద్ధినొందినవాఁడును, వేగవంతుఁడు నగు నింద్రుని ధనముకొఱకు స్తుతించుచున్నారు.

౬౧౫. నేమిం నమన్తి చక్షసా మేషం విప్రా అభిస్వరే। సుదీతయో వో
అద్రుహ్వోZపి కర్ణే తరస్వినః సమృక్వభిఃll

చక్రమునొక్క-అంచు చక్రములోని జేకులను (ఆకులంటారు) జుట్టినట్లిం ద్రుఁడు సర్వమును వ్యాపించి యున్నాఁడు. అట్టి యింద్రుని దర్శన మాత్రముచేత మేధావంతులు స్తోత్రగానములకు వశునిగాఁ జేయుచున్నారు. మేష (=గొఱ్ఱె) మూపుఁ డగు నింద్రుని స్తుతించుచున్నారు. (ఇంద్రుఁడు పూర్వము తాను మేషమూపుఁ జై మేధాతిథిని స్వర్గమునకు గొనిపోయెనట!) (ఇపుడు యజమానుఁడు స్తుతికర్తలతో ననుచున్నాఁడు.) స్తుతికర్తలారా! యెవరికిని ద్రోహముచేయని మీరు కర్మలందు త్వఁగల వారలగుచు నింద్రుని చెవిలో మంత్రముఁతో వినునట్లు స్తుతులఁ వినిపింపుడు.

౬౧౬. సముద్రో భాసో అస్వారన్నింద్రగ్ం సోమస్య పీతయే। స్వఃపతిర్యదీ వృధే
ధృత వ్రతోహ్యోజసా సమూతిభిఃll

ధ్వనించుచున్న స్తుతికర్తలు లేక రేభఋషభులు సోమపానము కొఱకు నింద్రుని స్తుతించిరి. (ప్రార్థించిరని తా॥) ఎపుడుస్వర్గముపాలించు నింద్రుఁడు యజమానుల వృద్ధికొఱకు నగుచున్నాఁడో యపుడు కర్మలనాచరించు నింద్రుఁడు బలముచేత మరుత్తులతోఁ గూడుకొనుచున్నాఁడు.

పురుహన్మాబుషి-బృహతీచ్ఛంద-ఇంద్రదేవత.

౯౮౭. యో రాజా చర్షణీనాం యాతా రథేభి రధ్రిగుః। విశ్వాసాం తరుతా పృతనానాం జ్యేష్ఠం యో వృత్రహా గృణే॥

ఏ యింద్రుఁడు మనుష్యులకు రాజయినవాఁడును, రథములతో వచ్చువాఁడును, ఇతరులుచేర శక్యముగాని గమనముగలవాఁడును, సకల శత్రుసేనలను అతిక్రమించువాఁడును, ఎవఁడు వృత్రునిసంహరించెనో, అట్టి గుణవంతుఁడు మహోత్కృఁడునగు నింద్రుని స్తుతించుచున్నాను.

౯౮౮. ఇంద్రంతగ్ం శుమ్భ పురుహన్మన్నవసే యస్యద్వితా విధర్తరి హస్తేనవజ్రః ప్రతిష్ఠాయిదశ్కతో మహోందేవో నసూర్యః॥

ఓ పురుహన్మబుషీ! నీవు (హవిస్సులిచ్చి) రక్షించుకోఁబకు అలంకరింపుము. వ నీకాధారుఁడయిన యింద్రునందు (ఉగ్రత్వము-శాంతము) నను రెండుగుణములు గలవో (అతనినితా॥) చూడఁదగినట్టి గొప్పదయిన వజ్రము సూర్యదేవుని వలె నున్నది. చేతిలోఁబట్టుకొనంబడినది.

ఉత్తరార్చికమునఁ బంచమాధ్యాయ పంచమఖండము సంపూర్ణము.

—:o:—

౫ అధ్యాయము.

౬ ఖండము.

అసిత లేక దేవలుఁడుఋషి-గాయత్రీచ్ఛంద ఇంద్రదేవత.

౬౫. ఏతే పిబంతి కవిర్వయూధ్నిసి నప్త్యో హితః। స్వానైర్యాతి కవిక్రతుః॥

మేధావియు, కర్మనవలంబించినదియు, అభిషవణ ఫలకముల యందుంచఁబడి నదియు నగు సోమము ద్యులోకము మొదటిభాగమున ఆశ్లేషమొద సిద్ధపఱుపఁబడి (అధ్వర్యునిద్వారా) స్రవింపఁజేయఁబడుచున్నది. (ఆతిపలకలలో దంచి ఆతిపల కలోనొక్కి యధ్వర్యుఁడు రసముఁబిండును)

౬౬. ససూనుర్మాతరా శుచిర్జాతో జాతే అరోచయత్। మహాన్మహీ ఋతావృధా॥

పుట్టినది, శుద్ధమైనది, ఉత్తమమయినది, యగు సోమమనెడు పుత్రుఁడు, గొ ప్పని, యజ్ఞమును వృద్ధినొందించుచుట్టి ప్రపంచమునకుఁ దలిదండ్రులయిన ద్యులోక భూలోకములను ప్రకాశింపఁచేయుచున్నాఁడు.

౬౭. ప్రప్రక్షయాయ పన్యసే జనాయ జుష్టో అద్రుహః। వీత్యర్షపనిష్టయే॥

సోమమా! నీకత్యంతము నివాసమయినవాఁడు, ద్రోహమెఱుఁగనివాఁడు, నగు స్తుతికర్తయగు జనునికై భక్షింపఁబడుటకు సరిపడినంతదానవై నీవు స్తుతి కొఱకుఁ బొమ్ము.

శక్తిబుషి-కకుప్ఛంద-సోమదేవత.

ఽ౨౨. త్వ్వంహ్యం౩గ్ దైవ్య పవమాన జనిమాని ద్యుమత్తమః। అమృ
తత్వాయ ఘూషయన్॥

వడకట్టంబడినట్టి, దేవతల సంబంధమయినట్టి, సోమమా! మిగులకాన్తిగల నీవే శీఘ్రముగా ధ్వనించుచు (దేవతల) జన్మములనుగూర్చి మరణము లేకుండుటకు రమ్మ్ని. (దేవతలజన్మ=దేవతలు యాగమునవచ్చుట)

ఽ౨౩. యేనా నవగ్వా దధ్యఙ్ఙపోణుర్-తే యేన విప్రాస ఆపిశే। దేవానగ్ం
సుమ్నే అమృతస్య చారుణాయేన శ్రవాగ్ం స్యాశత్॥

తొమ్మ్నిదిమాసములు మంత్రమును జపించిన దధ్యఙ్ఙుబుషి యే సోమముచేత (పణులపహరించి గోవులనుంచిన ద్వారమును) దెరచెనో, మేఘావులగు నాతని ముఖ్యవంశ్యులు (అంగిరసులు) గోవ్రలను (మఱల) సంపాదించుకొనిరో, మఱియు దేవతలసుఖమునకై యజ్ఞమందు బుట్టినదై కళ్యాణకరమైన యమృతముయొక్క (=ఉదకముయొక్క అని యిచటనర్థము) సంబంధముగల యన్నములను భక్షించెనో, (ఉదకమువల్ల సస్యములుపండినవాటిని భక్షించెనని తా॥) అట్టి యో సోమమా! (దేవతల మరణరాహిత్యమునకై (అనఁగా అమరత్వము సిద్ధించుటకని తా॥) రమ్మ్ని అని పూర్వమంత్రములోని కన్వయము.)

అగ్నిబుషి-ఉష్ణిక్ఛందము-సోమదేవత.

ఽ౨౪. సోమః పునాన ఊర్మ్ణా వ్యంవారం విధావతి। అగ్రేవాచః పవమానః
కనిక్రదత్॥

వడకట్టఁబడినసోమము తనధారచేత గొఱ్ఱెబొచ్చుతో నిర్మించిన పవిత్రమందు (=వడపోతబట్ట) పలువిధములఁ బ్రసరించుచున్నది. (ఆసోమము) వడకట్టంబడినది. (స్తోత్రము సమీపమున) ధ్వనించుచు (ప్రసరించుచున్నదని పూర్వమున కన్వయము.)

౩౧ ౨ ౩ ౨ ౩ ౩ ౨ ౩౧ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౨
౯-౨౫. ధీభిర్మృజన్తి వాజినం వనేక్రీడన్తం మత్స్యవిం। అభిత్రిపృష్ఠం మతయ
౧ ౨
స్సనుస్వరన్॥

బలముగలదియు (వసతీవరీయను) ఉదకములందు విహరించుచున్నది. (అనఁగానీటిలోఁగలిసినదనితా॥) గొఱ్ఱెబొచ్చువస్త్రమును దాటినది, యగు సోమమును ఋత్విజులు ప్రేళ్లతో స్పృజించుచున్నారు. (పిండుచున్నారనితా॥) మూఁడు పాత్రలందు (ద్రోణకలశ-ఆధవనీయ-పూతభృత్-ఆసిధేర్లుగలవి) పడుచున్న సోమమును లేక (ప్రాత-ర్మధ్యాహ్న-సాయం-సవనములం (=యాగములు) దు) వినియోగించఁబడుచున్న సోమమును స్తోత్రములు సర్వత్రస్తుతించుచున్నవి.

౧ ౨ ౩౧ ౨ ౩ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౨
౯-౨౬. అసజ్కలశాఁగ్ం అభిమాధ్వా స్నపిన్వాజయుఃl పునానోవాచం
౩౧ ౨
జనయన్నసిష్యదత్॥

(యాగకర్తలకు) అన్నమును గోరుచున్నది, వర్షించునది. లేక చలువ నిచ్చునది యగు నా సోమము కలశములందు యుద్ధమందు గుఱ్ఱమువిడువఁబడినట్లు పోయఁబడినది. తర్వాత వడకట్టఁబడిన సోమము ధ్వనించుచుఁ బాత్రలందు జారుచున్నది.

ప్రతర్దనఋషి-బృహతీచ్ఛంద-సోమదేవత.

౩ ౨ ౧ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౨
౯-౨౭. సోమఃపవతే జనితా మతీనాం జనితా దివో జనితా పృథివ్యాఃl
౧ ౧ ౨ ౩ ౧ ౨ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
జనితాగ్నే జనితా సూర్యస్య జనితేంద్రస్య జనితోత విష్ణోఃll

బుద్ధులను లేక మంత్రములను బుట్టించునది, ద్యులోకమును బుట్టించునది, (బయలుదీయునదని తా॥) పృథివిని బయలుపఱచినది, అగ్నినిప్రకాశింపఁ జేయునదిఁ సూర్యునిం బుట్టించినది, ఇంద్రునకు(మదమును)బుట్టించునది, మఱియు విష్ణువునుబుట్టించునది, యగుసోమము పాత్రలందుఁ గలదు.(సోమ మభిషవింపగానే యీ సంగతులన్నియుం గలిగినవనితా॥)

౬౮౨ బ్రహ్మా దేవానాం పదవీఃకవీనా మృషిర్విప్రాణాం మహిషో మృగా
ణాం, శ్యేనో గృధ్రాణాగ్ం స్వధితి ర్వనానాగ్ం సోమఃపవిత్ర మత్యే
౬౮౨
తిరేభన్॥

(సోమము ఇన్నిరూపములుగా నున్నది) ఇంద్రాదిదేవతలలో రాజయియున్నది, దేవతలు=స్తుతికర్తలు వారిలో బ్రహ్మయను ఋత్విజుని రూపముగా (గాని)యున్నది (అనిదెండర్థాలుభాసిరి) ప్రజ్ఞాశాలురలోఁ బదములను దప్పులేకుండ గూర్పించునదియు, మేధావంతులలో ఋషిరూప మయియు (ఋషియనఁగా నందఱికిని గోచరింపని దానినెఱిఁగినవాఁడు) మృగములలో మహిష రూపమయి యున్నది(మహిషము= ఎనుపోతు. బలమయినది) గ్రద్దలలో డేగరూపమయినది. (శ్యేన=స్తుతింపఁదగిన అనివ్యుత్పత్తి. కనుక రాజు అని తా॥) (వన=కోయునది.) కోయునట్టి యాయుధములలో స్వధితియను (ఖడ్గమువంటిది. కట్టెతోఁ జేసినది) ఇట్టి ప్రభావముగల సోమము ధ్వనించుచుఁ బవిత్రమును (ఏనఁ గా గొఱ్ఱెబొచ్చుతో నల్లిన వడపోతకు పయోగించు వస్త్రము) దాటికాఁపుచున్నది.

౬౮౨ పార్థివీ విపదాచ ఊర్మిం నసింధుగిర స్తోమాన్పవమానో మనీషాఃl
౬౮౨ అన్తఃపశ్య న్వృజనే మావరాణ్యా తిష్ఠతి వృషభో గోషు జానన్॥

సోమము మనోహరములైన వాక్కులను (స్తుతిమంత్రములనితా॥) నది కెరటములను భేరించునట్లు ప్రేరించుచున్నది.ఉదకముల వర్షించునట్టి సోమము లోపలనణగిఁ

యున్న వస్త్రములను జూచుచు, గోవులవిజయ మెఱింగినవగుచు, దుర్బలులు వారింపశక్యము కాని యీశత్రుబలములను బొందుచున్నది. (శత్రుసేనలలోఁ బ్రవేశించి జయించి తమగోవులను వెచ్చుకొనుట, సోమకార్యమనితా॥)

సామవేదోత్తరార్చికమునఁ బంచమాధ్యాయషష్ఠఖండము సమాప్తము.

---

౫ అధ్యాయము.

౨ ఖండము.

ప్రయోగ-లేక-అగ్నిఋషి-గాయత్రీచ్ఛంద-అగ్నిదేవత.

ఽ౩౦. అగ్నిం॑వో వృధ॒న్త॒ మధ్వ॑రాణాం పురూ॒తమం॑। అచ్ఛా॑ నప్త్రే॒ సహ॑స్వతే॥

హింసారహితమైన, బలవంతులకు బంధువయినట్టి, బలవంతుఁడైనట్టి, వృద్ధి బొందుచున్నట్టి, మిగులబహు రూపములయిన యగ్నినిఋత్విజులారా! మీరుస మీపించుడు.

ఽ౩౧. అయం॒ యథా॑ న ఆభువ॒ త్త్వష్టా॑ రూపే॑వ తక్ష్యా। అస్యక్రి॒త్వా యశ॑ స్వతఃఽ॥

బాగుచేయవలసిన వస్తువులను, చెక్కఁడపుపని వాఁడెట్లుబాగుచేయుటకు నందుకొనునో, అట్లుయగ్నిమనల అవలంబించుఁగాక. మనమీయగ్నియొక్క కర్మ లేక ప్రజ్ఞతోడనుగూడినవారమై కీర్తివంతులము అగుదుముగాక.

ఽ౩౨. అయంవిశ్వా॑ అభిశ్రియో॑ ఽగ్నిర్దే॒వేషు॑ పత్యతే। ఆ వాజై॑రుప నో గమత్॥

(మనుష్యుల) సంపదలన్నిటిని దేవతలలో నే యగ్నిపొందుచున్నాడో, ఆయగ్ని మమ్ములనుగూడ నన్నములతోఁబొందుగాక. లేక-ఏయగ్ని దేవతల యందన్ని సంపదలను జేర్చుచున్నాఁడో, ఆయగ్నిమాకుంగూడ నన్నముల బొందించు గాక.

గోతమఋషి-అనుష్టుప్ఛంద-అగ్ని దేవత.

ఇమమింద్ర సుతం పిబ జ్యేష్ఠ మమర్త్యం మదం।
శుక్రస్య త్వా భ్యక్షరన్ధారా ఋతస్య సాదనే॥

ఓయింద్రా! యభిషవించినట్టి, ప్రశస్తమైనట్టి, మదముకలిగించునట్టి, మరణముగలిగింపనట్టి, (అనఁగాఁగల్గు మొదలగు మత్తుపదార్థములు అధికముగాసేవించినఁజావుఁదెచ్చును. సోమమెంతత్రాగినను జావుగలిగింపదనితా.) యీ సోమమును బానముచేయుము. యజ్ఞగృహమందున్నట్టి, దీపించునట్టి, సోమముయొక్కధార నిన్ను స్వయముగాఁ జేరుచున్నది.

నకిష్ట్వా దధిషేతరో హరీ యదింద్ర యచ్ఛసే।
నకిష్ట్వానా మజ్మనా నకిఃస్వశ్వ ఆనశే॥

ఓ యింద్రుఁడా! ఎందువల్ల నీవు హరియను గుఱ్ఱములను రథమందుఁగూర్చుచున్నావో, అందువల్ల నీకంటె నిశ్శేరుఁడు మాఓకఁడు మాకూరథుఁడు లేడు. నీతో బలమునకు సమానుఁడును లేడు. మంచియశ్వములు కలవాఁడును గనఁబడడు. (సర్వోత్తమ బలాశ్వ రథములు గలవాఁడనితా॥)

ఇంద్రాయ నూనమర్చతోక్థాని చ బ్రవీతన।
సుతా అమత్స్ు రిందవో జ్యేష్ఠం నమస్యతా సహఃస॥

ఓ ఋత్విజులారా! యింద్రుని కొఱకు శీఘ్రముగా బూజనొనర్పుడు. ఉక్థ
లను (శ్రేష్ఠమంత్రములతోఁజేసిన స్తుతులను) బఠింపుఁడు. అభిషవించిన సోమములు
వచ్చిన యింద్రుని మదింపఁజేయుఁగాక. పిమ్మట బలవంతుఁడు స్తోతార్హుఁడునగు
నింద్రుని (ఓ స్తుతికర్తలారా!) నమస్కరింపుఁడు.

ఋషిచ్ఛందోదైవతములు సందిగ్ధములన్నారు.

ఇంద్ర॑ జుషస్వ ప్రవహా॑ యాహి శూర హరివ॑॥ పిబా॑ సుతస్య॑ మతీనా॑
మధో॑శ్చ కానశ్చారు॑ర్మదా॑య॥

ఓ యింద్రా! యేహవిస్సులను నేనిచ్చితినో, వాటికైరమ్ము. శూరుఁడా!
హరితవర్ణములగు గుఱ్ఱాలు కలవాఁడా! అభిషవించినట్టి, బుద్ధిని వికసింపఁజేయు
నట్టి, శోభనమయినట్టి, మధురమైనట్టి, ప్రకాశించునట్టి, యిప్పటి సోమమును బా
నము చేయుము. (భాష్యంలో నట్లున్నదికాని దేవత యింద్రుఁడని స్పష్టము.
ఒక్కఱ్ఱుర మెక్కువగా ముప్పదిమూఁడక్షరములున్నవి. అనుష్టుప్ఛందమునకు ముప్ప
దిరెండే యుండవలెనంటే "ఇమమింద్రసుతంపిబ" ఇత్యాదులలో భాష్యకారులు
చెప్పినట్టి యనుష్టుప్ఛందమునకు ముప్పదియక్షరములే కలవు. కనుక ఈషద్వైష
మ్యమును వివక్షింపక అనుష్టుప్ఛందమే యిదనవచ్చునని నాయూహ.)

ఇంద్ర॑ం జఠరం నవ్యం॑ న పృణస్య మధో॑దివో॑న॥ అస్య॑ సుతస్య॑ స్వ॑ర్ణో
నో॑పత్వా॑ మదా॑ సువా॑చో అస్థు॑ర॥

(ఇవిసరిగా ముప్పదిరెండక్షరములు)

ఇంద్రుఁడా! నీకడుపును గొత్తదానినివలెఁ బూరించుకొమ్ము మధురమయిన
ట్టిదై స్వర్గమువొక్కవలె నీయభిషవించిన సోమముయొక్క ధ్వనియును, మదము
గలిగించు స్తుతులును, నీసమీపమునందున్నవి.

౯౩ ౩ ౩ ౩ ౩౯ ౩ ౩ ౩ ౩౯ ౩౯ ౩
౬౩౮. ఇంద్రస్తురాషాణ్మిత్రోనఽషూనవృత్రంయతిన౬। బిభేదబలం
౩౯ ౩౩ ౩ ౩ ౯ ౩
భృగునఽససాహాశత్రూన్మదేసోమస్య॥

యుద్ధమందు మిగుల ధైర్యవంతుడయిన యింద్రుడు, శత్రువును మిత్ర దేవుని వలెను, తపశ్శాలివలెను, గొట్టెను. బలాసురుని ముక్కమొక్కలు చేసెను. భృగునివలె శత్రువులను ఈ సోమమదము కలిగినపుడు ఓడించెను.

సామవేదమునఁ బంచమాధ్యాయము సమాప్తము, అందు
సప్తమ ఖండమును సంపూర్ణము.

———:o:———

౬ అధ్యాయము.

౧ ఖండము.

సైకతానివారి-పృశ్నోన్యజఋషి-జగతీచ్ఛంద-సోమదేవత.

౯౭౯. గోవిత్పవస్వ వసువిద్ధిరణ్య విద్రేతోధా ఇన్దో భువనేష్వర్పితః। త్వ్గం
సువీరో అసిసోమ విశ్వవిత్తం తా్వ నరఉప గిరేమ ఆసతే।

సోమమా! గోవులను లభింపఁజేయునట్టి, ధనమును లభింపఁజేయునట్టి, బంగారమును లభింపఁజేయునట్టి, ఉదకమును (ఓషధులకు) నిచ్చునట్టి, లేక (శుక్ర=) వీర్యమును వృద్ధినొనర్చునట్టి, నీవు స్రవించుము. ఉదకములందుంచఁబడిన దానవయి మంచిపుత్ర పౌత్రాదులు కలిగించుదానవు, లేక వీరత్వముకలదానవు, సర్వముం బెలిసినదానవు నగుచున్నావు. కనుక ఈ నరులు స్తుతివాక్కులతోఁ బ్రార్థించుచున్నారు.

౯౮౦. త్వ్ం నృచక్షా అసి సోమ విశ్వతః పవమాన వృషభ తా విధావసి।
సనఃపవస్వ వసుమద్ధిరణ్య వద్వ్యయ్గ్ం స్యామ భువనేషు జీవసే।

ఓ సోమమా! నీవు అన్నిలోకములందు నరులను జూచుదాన వగుదువు. (అనఁగా సాక్షీ) వడకట్టిన సోమమా! ఉదకముల వర్షించుదానా! ఆయుదకములందు వివిధముగాఁబరువిడుచున్నావు. అట్టి నీవు మా కొఱకు స్రవించుము. నివాసములు కలిగి బంగారముకలుగునట్లుగా లోకములందు మేము జీవనముకొఱకు (సమర్థుల) మగుదుముగాక.

౯౮౧. ఈశానఇమాభువనానీయసేయుజానఇందోహరితఃసుపర్ణ్యః॥
తాస్తేక్షరన్తుమధుమద్ఘృతంపయస్తవవ్రతేసోమహిష్యన్తఃకృష్టయః॥

ఓ సోమమా! (సర్వమునకు) స్వామివగు నీవు ఈ భూతజాలమునంతటిని ఆకుపచ్చనిరంగుగల్గినట్టి, బాగుగ నెగిరిపడునట్టి, (ఇంద్రుని గుఱ్ఱములను) రథమునకుం బూన్చుకొనుచు తిరుగుచున్నావు. లేక చేరుచున్నావు.

ఆ సపర్ణులు (=ఆగుఱ్ఱములు) నీయొక్క-మధురమైన దీపించుచున్న యునకమును గార్చునుగాక. సోమమా! మానవులందఱు నీకర్మయందు నుందురుగాక.

కశ్యపఋషి-గాయత్రీచ్ఛంద-సోమదేవత.

౯౮౨. పవమానస్యవిశ్వవిత్ప్రతేసగాఅసృక్షతసూర్యస్యేవనరశ్మయః॥

సర్వమునెఱింగినదానా! సోమమా! వడపోయఁబడిన నీయొక్క ధారలు సూర్యకిరణములవలె నిపుణు ప్రకాశించుచున్నవి.

౯౮౩. కేతుంకృణ్వన్నదివస్పరివిశ్వారూపాభ్యర్షసి। సముద్రఃసోమపిన్వసే॥

రసమును గార్చునట్టి దానవగుచు నీవో సోమమా! మాకుఁ బ్రజ్ఞానమును గల్గించుచు సమస్తరూపములను అంతరిక్షమునుండి కార్చుచున్నావు. (నానాధనములతో మమ్మును) బోషించుచున్నావు.

౯౮౪. జజ్ఞానోవాచమిష్యసిపవమానవిధర్మణి। క్రన్దంనృదేవోనసూర్యఃఇ

ఓ సోమమా! ప్రకాశించు సూర్యునింబోలి యుదయించిన దానవగుచు నీవు ఆధారమయిన దశాపవిత్రమందు (=వడపోతవస్త్రము) ధ్వనించుచు స్తుతిని ప్రేరించుచున్నావు.

అసిత-లేక-దేవల-ఋషి-గాయత్రీచ్ఛంద-సోమదేవత.

౯౮౫. ప్రసోమాసో అధన్విషుఃపవమానాస ఇన్దవఃI శ్రీణానా అప్సు వృజన్తేII

వడకట్టుచున్న సోమములు బాగుగఁ బ్రసరించుచున్నవి ఆవు పాలతోఁగూర్చఁబడినవై ఉదకములందుఁ జేరుచున్నవి.

౯౮౬. అభిగావో అధన్విషు రాపోన ప్రవతా యతీఃI పునానా ఇంద్రమాశతII

గమనించునట్టి సోమములు పల్లపునేలకుంబోవు నుదకములంబోలి దశాపవిత్రమునకెమరుగఁ బ్రసరించుచున్నవి. తర్వాత వడకట్టఁబడినవై యింద్రునింబొందెను.

౯౮౭. ప్రపవమాన ధన్వసి సోమేన్ద్రాయ మాదనఃI నృభిర్యతో వి నీయసేII

సోమమా! యింద్రుని మదింపఁజేయు నీవు పవిత్రమందు బాగుగఁ బ్రసరించుచున్నావు. ఋత్విజుల చేతఁబట్టుకొనఁబడి తీసికొని పోఁబడుచున్నావు. (హవిర్ధాన మనెడు చోటినుండి.)

౯౮౮. ఇన్దో యదద్రిభిఃసుతఃపవిత్రం పరిధీయసేI అరమిన్ద్రస్య ధామ్నేII

ఓ సోమమా! నీవెపుడు శిలలతో నభిషవింపఁ (నొక్కిపిండఁ) బడి దశాపవిత్రమునందు వడకట్టఁబడుచుఁ బ్రసరించితివో, యపుడు ఇంద్రుని స్థానము కొఱకుఁ బూర్ణముగా నరిపోవునట్లుగాఁ బ్రసరించుచున్నావు.

౯౮౯. త్వగ్ం సోమ నృమాదనఃపవస్వ చర్షణీధృతిఃI సస్నిర్యో అనుమాద్యఃII

సోమమా! నరులకు మదముకలిగించునట్టి, ఋత్విజులగు ప్రజలచేతఁబట్టుకొనంబడినట్టి, నీవు ప్రవించుము. ఏ నీవు శుద్ధమవై స్తుతింపఁదగుదానవో, (ఆ నీవు ప్రవింపుమని యన్వయము.)

౯౫౦. ౧౨ ౩౧౨ ౩౧౨౩ ౧ ౨ ౧ ౨ ౩౧ ౨౨
పవస్వ వృత్రహా స్తుమ ఉక్థేభిరను మాద్యః। శుచిః పావకో అద్భుతః॥

ఓ సోమమా! శత్రువులను గట్టిగాఁగొట్టుదానా! నీవు బాగుగా స్రవించుము. నీవు స్తుతులతో స్తుతింపఁదగినదానవు, శుద్ధమగుదానవు, పవిత్రముచేయుదానవు, మహత్తు కలదానవు నగుచుఁగారుము.

౯౫౧. ౧౨ ౩౧౨ ౩ ౧ ౨ ౩౧ ౨౨ ౩ ౧ ౨
శుచిః పావక ఉచ్యతే సోమః సుతః సమధుమాన్। దేవావీ రఘుళగ్ం
౩ ౨
సహో॥

అభిషవించిన మధురమగు నా సోమము స్వయము పరిశుద్ధమై యితరులను పవిత్రులంజేయునదిగాఁ జెప్పఁబడుచున్నది. దేవతలందృప్తిపఱచునది, పాపములాచరించు (రాక్షసులు మొదలగు) వారినిజంపునది, యనికూడఁజెప్పఁబడెను.

ఇట్లు ఉత్తరార్చికమునందు షష్ఠాధ్యాయ ప్రథమఖండము సమాప్తము.

—:(౧):—

౬ అధ్యాయము.

౨ ఖండము.

అసిత-దేవలఋషి-గాయత్రీచ్ఛంద-సోమదేవత.

౯౫౨. ౨౩౨౧ ౨౩౨ ౩ ౧ ౨ ౩౧ ౨౨
పరికవిద్దేవ వీతయేఽవ్యా వారేభిరవ్యత। సాహ్వా న్విశ్వా అభ స్పృధః॥

మేధావియగు సోమము దేవతలపానముకొఱకు గొఱ్ఱెబొచ్చుతో నల్లిన దశాపవిత్రమందుఁబడెను. శత్రువుల నోడించు సోమము యుద్ధముల నన్నిఁటిని దిరస్కరించును.

౯౫౩. సహిష్మా జరిత్రభ్య ఆవాజం గోమన్త మిన్వతి! పవమాన స్రవాణ్యం॥

ఆవడపోసిన సోమముకదా! స్తుతికర్తలకు గోవ్రలతోఁగూడిన వేలకొలఁది యన్నమును (అనఁగా వేయిమందికి సరిపడిన ధాన్యములనిత్తా॥) ఇచ్చును.

౯౫౪. పరివిశ్వాని చేతసా మృజ్యసే పవసేమతీ। సనఃసోమ శ్రవోవిదః॥

సోమమా! నీవు మాయందనుకూల బుద్ధితో సర్వధనములను మాస్తుత్తితో శుద్ధిచేయుచున్నావు. పిమ్మట రసమును కార్చుచున్నావు. అట్టి నీవు మాకునన్నము నులభింపఁజేయుము.

౯౫౫. అభ్యర్ష బృహద్యశో మఘవద్భ్యో ధ్రువగ్ం రయిం। ఇషగ్ం స్తోతృభ్య ఆభర॥

సోమమా! గొప్పకీర్తిని గలిగింపుము. హవిస్సులనిచ్చుమాకు స్థిరమైన ధన మునుగూడనిమ్ము. స్తుతికర్తలమగు మాకు నన్నమునుగూడఁదెచ్చియిమ్ము.

౯౫౬. త్వగ్ంరాజేవ సువ్రతోగిరఃసోమావివేశిథ। పునానోవహ్నా అద్భుత॥

(యాగాదులను) వహించునట్టి, యాశ్చర్యము కలిగించునట్టి సోమమా! మఁచికర్మలు కలిగి పవిత్రతను కలిగించు నీవు రాజువలె మాస్తుతులను పొందు చున్నావు.

౯౫౭. సవహ్నా రపున్ దుష్టరో మృజ్యమానో గభస్త్యో। సోమశ్చ మూషుసీదతి॥

ఆ సోమము (యాగాదులను) వహించునది, అంతరిక్షమందున్నది, యితరులు తిరస్కరింప శక్యముగానిది, లేక యెవరకిని లొంగనిది, రెండు చేతులందు

శోధింపఁబడుచున్నది. (తుడిచి బాగుచేయుచున్నారని తా॥) యగుచుఁబాత్ర లందున్నది.

ఋ॥౮. కీడున్మఖో నమగ్ం హాయుఁ పవిత్రగ్ం సోమ గచ్ఛసి। దధస్తోత్రే సువీర్యం॥

ఆటలాడునట్టి నీవు, ధనము కోరినవాఁడు దానమును బొందునట్లు, స్తుతి కర్తకు మంచి వీర్యమును కలిగించుచుఁ, బవిత్రమును జేరుచున్నావు.

అవతారబుషి-గాయత్రీచ్ఛంద-సోమదేవత.

ఋ॥౯. యవంయవంనా అద్ధసా పుష్టం పుష్టం పరిస్రవ। విశ్వాచ సోమ సౌభగా॥

సోమమా! నీవు మాకు అత్యంతము సంపూర్ణమైన, మాటి మాటికిని వచ్చుచున్న రసమును అన్నరూపధారతోఁ గార్చుము. సౌభాగ్యముల నన్నిఁటిని మాకొఱకుఁ గార్చుము. (ఇమ్మని తా॥)

ఋ॥౧౦. ఇందో యథా తవ స్తవో యథాతే జాతమన్ధసః। నిబర్హిషి ప్రియే సదః॥

సోమమా! అన్నరూపమైన నీయొక్క స్తోత్రము ఎట్లు నీకై పుట్టినదో, యట్లు నీవు ప్రియమగు మా యజ్ఞమందుఁ గూర్చుండుము.

ఋ॥౧౧. ఉతనో గోవిద శ్వవిత్పవస్వ సోమాన్ధసా। మక్షూతమే భిరహాభిః॥

మఱియు నో సోమమా! మాకు గోవులనిచ్చుదానవు,అశ్వము లిచ్చుదానవు,

నగు నీవు అతి శీఘ్రములైన పగళ్ళతోను అన్నరూపధారతోను గారుము (పగటియందే సోమవ్యవహారమని తోచు)

౯౬౨. యో జినాతి న జీయతే హన్తి శత్రూమభీత్య్ అ సపవస్వ సహస్రజిత్॥

లెక్కలేని శత్రువులను జంపునట్టి సోమమా! యే నీవు శత్రువులం జంపుచున్నావో, శత్రువులచే జయింపఁబడచున్నావో, శత్రువు నెదిర్చి జంపుచున్నావో అట్టి నీవు ధారతోఁ గారుము.

జమదగ్నిఋషి-గాయత్రీచ్ఛంద-సోమదేవత.

౯౬౩. యా స్తే ధారా మధుశ్చుతోz సృగ్రిన్ందఊతయే। తాభిః పవిత్రీ మాసదః॥

సోమమా! నీయొక్క మధురమయిన యే ధారలు రక్షణముకొఱకు విడువంబడుచున్నవో, వాటితో నీవు పవిత్రమును (వడపోతవస్త్రమును) బొందుము.

౯౬౪. సో అప్సేంద్రాయ పీతయే తిరో వారాణ్యవ్యయా। సీదన్నృతస్య యోనిమా॥

సోమమా! అట్లు అభిషవింపఁబడిన నీవు గొఱ్ఱెబొచ్చు పవిత్రమును తిరస్కరించి, యజ్ఞమునకుఁ గారణమయిన దశాపవిత్రీమునందు అభిముఖముగాఁ గూర్చుండి, యింద్రుని పానమునకై స్రవింపుము.

౯౬౫. త్వం సోమ పరి స్రవ స్వాదిష్టో అంగిరోభ్యః। వరివోవిద్ ఘృతం పయః॥

సోమమా! మిగుల రుచిగలట్టి, మాకు ధనము గలిగించువానవు నగు నీవు అంగిరసులకొఱకు దీపించుచున్న క్షీరమువలె సారమయిన రసమును గార్చుము.

ఉత్తరార్చికమందు షష్ఠాధ్యాయమున ద్వితీయ ఖండము సంపూర్ణము.

౬ అధ్యాయము.

3 ఖండము.

అరుణఋషి-జగతీచ్ఛంద-అగ్నిదేవత.

ఋ౬. తవ శ్రియో వర్ష్యస్యేవ విద్యుతోऽగ్నేశ్చికిత్ర ఉప సామివేతయః।
యదోషధీరభిసృష్టో వనానిచ పరి స్వయం చినుషే అన్నమాసాని॥

అగ్నివగు నీయొక్క కిరణరూపమయిన సంపదలు, మేఘముయొక్క మెఱుపులవలెఁ దెలియంబడుచున్నవి. ఉషస్సులయొక్క వ్యాపించునట్టి కాంతులు తెలియబడుచున్నట్లు నీ కాంతులు తెలియంబడుచున్నవి. ఎపుడు నీవు ధాన్యాసస్యములను, వనములను, దహించుటకువిడువంబడుచు స్వయముగా ముఖమునందు (చెట్లనెడు) అన్నమును పడవేసికొనుచున్నావు.

ఋ౭. వాతోపజూత ఇషితో వశాగం అను తృషుయదన్నా వేవిషద్వి తిష్ఠసే।
ఆతే యతన్తే రథ్యేయథా పృథక్సధాగ్ం స్యగ్నే అజరస్య ధక్షతః॥

ఓ అగ్నీ! నీవు ఎపుడు వాయువుచేఁ గదల్పఁబడి మనోహరమయిన వృక్ష

ములనుగూర్చి ప్రేరింపఁబడి తినఁదగిన వృక్షములను వ్యాపించుచు నిటు నటు తిరుగు చున్నావు

ఋఁ. మేధాకారం విదథస్య పరిసాధనమగ్నిగ్ం హోతారం పరిభూతరం
మతిం॥ తా్వ మభక్తస్య హవిషః సమానమిత్వాం మనామహా వృణ
తేనాన్యం త్వత్॥

ప్రజ్ఞను గలిగించునట్టి, యజ్ఞమునకు సాధనమగునట్టి, దేవతలం బిలుచునట్టి శత్రువులను బలాత్కారముగఁ బరాభవించునట్టి, ఆలోచన గలట్టి, అగ్నివైన యే నిన్ను ఋత్విజులమగు మేము కోరుచున్నాము. ఓ యగ్నీ! నిన్నే అల్పమయిన (పురోడాశాది హవిర్భక్షణమునకు) మాతోఁ గలిసిరమ్మని కోరుచున్నాము. గొప్ప దగు (సోమ భక్షణమునకు) రమ్మని కోరుచున్నాము. నిన్ను దప్పి యితర దేవుని గోరము.

ఉరుచక్రిఋషి-గాయత్రీచ్ఛంద-మిత్రావరుణ దేవత.

ఋఁఁ. పురూరుణాం చిద్ధ్యస్వో నూనం వావరుణా మిత్రా వగ్ంసి వాగ్ం
సుమతిం॥

ఓ మిత్రా వరుణులారా! మీ యిద్దఱియందును మిగుల నధికమగు రక్షణము కలదుకదా! మిత్రుఁడా! వరుణుఁడా! మీ యిద్దఱి యనుగ్రహ బుద్ధిని నేను బొందుదునుగాక.

ఋఁ౦. తావాగ్ం సమ్యగద్రుహ్వణేషమశ్యామ ధామచ। వయం వాం
మిత్రా స్యామ॥

ద్రోహము నెఱుంగనట్టి మీ యిద్దఱిని మేము బాగుగ స్తుతించుచున్నాము. మే మున్నము నివాసమును బొందియుందుముగాక. మేము మీకు మిత్రులమై యుందుముగాక.

౯౭౧. పాతంనోమిత్రా పాయుభిరుత త్రాయేథాంగం సుతాత్రా। సాహ్యా
మదస్యాం తనూభిః॥

మిత్రావరుణదేవతలారా! మీరు మమ్మును రక్షణలతో రక్షించుడు. మఱియు మంచి రక్షణ సాధనముతో రక్షింపుడు మేమును బుత్రపౌత్రులతో గూడి శత్రువులను జయింతుముగాక.

కురుసుతిఋషి-గాయత్రీచ్ఛంద-ఇంద్రదేవత.

౯౭౨. ఉత్తిష్ఠన్నోజసా సహపీత్యా శిప్రే అవేపయః। సోమమిందో చమూ
సుతం॥

ఇందా! నీవు ఫలకములలోనుంచి పిండిన సోమమును పానము చేసి బలముతో గూడిన వాడవై లేచుచు దవుడలను గదలించితివి.

౯౭౩. అనుత్వారోదసీ ఉభే స్పర్ధమాన మదదేతాం। ఇందర్యద్ద్యుహాభవః॥

శత్రువులతో బోటీ చేసి ఇందా! నిన్నుంగూర్చి ద్యులోక భూలోకములు రెండును హర్షము నొందినవి. శత్రువుల నెపుడు చంపినవాడవో అపుడు (హర్షము నొందినవని యన్వయము)

౯౭౪. వాచమష్టాపదీమహం నవస్రక్తిం మృతావృధం। ఇందాత్పరి తన్వం
మమ॥

ఎనిమిది దిక్కులతోఁ గలసి తొమ్మిదవ (సూర్యునిం) గూడఁ గలిసి వ్యాపించినది, యజ్ఞమును వృద్ధిచేయునది యగు స్తుతిరూపవాక్కును కొంచెము తక్కువదానింగాఁ గొలత్తఁజేయుచున్నాను. (పూర్ణము కావుటకుఁ గొంచెము తక్కువని, నీస్వరూపము పూర్ణముగాదెలియదని తా॥)

భరద్వాజఋషి-గాయత్రీచ్ఛంద-ఇంద్రాగ్నిదేవత.

౬౭. ఇంద్రాగ్నీ యువామిమే ఽవ॑సే స్తోమా అనూషత। పిబతం॰ శమ్భువాసుతం॥

ఓ యింద్రాగ్నులారా! మీ ఇద్దఱను స్తుతికర్తలు నుతించు చున్నారు. సుఖమును గలిగించు వారలారా! అభిషవించిన సోమమును బానము చేయుఁడు.

౬౮. యువాగ్ం హి పురుస్పృహో నియుతో దాశుషే నరా। ఇంద్రాగ్నీ తాభిరాగమత్॥

నాయకులైన యింద్రాగ్నులారా! మీ స్వంతము లైనట్టి, పలువురు కోరఁదగినట్టి, యజమానుని కొఱకై పుట్టినట్టి గుఱ్ఱము లేవికలవో వాటితోఁ గూఁడ రండు.

౬౯. తాభిరాగచ్ఛతం నరోపేదగ్ం సవసగ్ం సుతం। ఇంద్రాగ్నీ సోమపీతయే॥

నాయకులైన యిందాగ్నులారా! అభిషవించిన యీ సోమమునకై గుఱించి ఆ నియుత్తులను నశ్వములతోరండు.

ఇట్లు సామవేదోత్తరార్చికమున షష్ఠాధ్యాయతృతీయ ఖండము సంపూర్ణము.

౬ అధ్యాయము.

౮ ఖండము.

భృగుబుషి లేక జమదగ్ని-గాయత్రీచ్ఛంద-సోమదేవత.

౯౭. అర్షాసోమం ద్యుమత్తమోఽభి దోణాని రోరువత్। సీదన్యోనో వనేష్వా॥

ఓ సోమమా! మిగులఁ గాన్తి గల్గి వనములందుఁ దన జన్మస్థానమున (పర్వతాదులందని తా॥) నంతట నల్లుకొనుచున్న నీవు దోణకలశములోనికి ధ్వనించుచు రమ్ము. (ధారగాఁ బడునపుడు చప్పుడగును.)

౯౮. అపా ఇందాయ వాయవే వరుణాయ మరుద్భ్యఃll సోమా అర్షన్తువిష్ణవేll

(వసతీ వరీయను) ఉదకములతోఁ గూడిన సోమములు ఇందుని కొఱకు, (తర్వాత) వాయువు కొఱకు, (బిమ్మట) వరుణుని కొఱకు, (ఆ వెనుక) మరుత్తుల కొఱకును, (పిదప) విష్ణుదేవత కొఱకును, ఉపయోగించునట్లై (దోణకలశము లోనికి) పడును గాక.

౯౯. ఇషంతోకాయ నో దధదస్మభ్యం సోమవిశ్వతఃl ఆ పవస్వ సహస్రిణంll

సోమమా! నీవు మా పుత్రుని కొఱకు అన్నము నిచ్చుచు వేల కొలఁది ధనమును అన్ని చోట్లనుండియు మాకు నిమ్ము.

గోతమబుషి-బృహతీచ్ఛంద-సోమదేవత.

౯౨౧. సోమ ఉష్ణాణః సోతృభిరధిష్ణుభి రవీనాం। అశ్వయేవ హరితా
యాతి ధారయా మంద్రయా యాతిధారయా॥

అభిషవించుచు (పిండుచు) న్న ఋత్విజులచేత నభిషవింపంబడుచు, సోమము ఉన్నతమైన గొట్టె బొచ్చుతోఁ జేసిన వస్త్రమందు (అనఁగా దశా పవిత్రమందు) పడు చున్నది. ఆడు గుఱ్ఱముతోనువలె ఆకుపచ్చని ధారతో గమనించుచున్నది. మదమును గలిగించు ధారతో ద్రోణ కలశమందుఁ బడుచున్నది.

౯౨౨. అనూపే గోమాన్ గోభిరక్షాఃసోమో దుగ్ధాభి రక్షాఃగ। సముద్రిన
సంవరణా న్యగ్మన్నద్రీ మదాయ తోశతే॥

గోవులతోఁ గూడిన సోమము పల్లమున (ద్రోణకలశము లోనని తా॥) ఆవుపాలతోఁ గలసి కారుచున్నది. ఆ సోమము (తనతోఁ గలిసిన) పాలతోఁ గారుచున్నది. ఉదకములు సముద్రమును జేరునట్లు ద్రోణకలశమందు రసరూపము లగు నన్నములు చేరుచున్నవి. మదమునకలిగించు సోమము మదమునకొఱకు పిండఁ బడుచున్నది.

అసిత లేక దేవలబుషి-గాయత్రీచ్ఛంద-సోమదేవత

౯౨౩. యత్సోమ చిత్రముక్థ్యం దివ్యం పార్థివంవసు। తన్నఃపునాన
ఆభర॥

ఓ సోమమా! యేది కోరఁదగినది, స్తుతింపఁదగినది, ద్యులోకమందుఁ బుట్టి

నది, భూమియందుఁ బుట్టినది యగు ధనము కలదో, దానిని మాకు ప్రసవింపఁ జేయుచు (అనఁగా నీ ధారతోఁ నిచ్చుచు) నిమ్ము.

౮౦ ౩ ౩ ౩

౬ అధ్యాయము.

౫ ఖండము.

గోతమఋషి-పంక్తిచ్ఛంద-ఇంద్రదేవత.

౯౫౬. ఇంద్రో మదాయ వావృధే శవసే వృత్రహా నృభిః। తమిన్మహా
త్స్వాజిషూతి మర్భే హవామహే స వాజేషు ప్రనోZవిషత్॥

(వర్షమును నిరోధించిన) మేఘమును, లేక వృత్రాసురుని జంపిన యింద్రుఁడు మదముకొఱకు, బలము కొఱకును స్తుతులతో వృద్ధినొందెను. ఆ యింద్రుఁడే గొప్ప యుద్ధములలో రక్షణమును జేయుచున్నాఁడు. మా రక్షణకుగాఁ బిలుచుచున్నాము. మఱియు నీతనిని చిన్నయుద్ధములలోను బిలుచుచున్నాము. మమ్ము రక్షించుఁగాక.

౯౫౭. అసి హి వీర సేనోZసి భూరి పరాదదిః। అసిదభ్రస్య చిద్వృధో
య జమానాయ శిక్షసి సున్వతే భూరితే వసు॥

ఓ వీరుఁడయిన యింద్రా! నీవు సేనకుం దగినవాఁడవు. (అనగా నీ వొక్కఁడవే సేనయంతటి పనిం జేతువని తా॥) కనుక విస్తారముగా శత్రుధనములను దీసి కొందువు. కొద్దివాఁడయినను నీ స్తుతికర్తకు వృద్ధి గలిగింతువు. యాగకర్తకును, సోమ మభిషంచినవానికిని, కావలసినధనము నిత్తువు. కనుక నీకు ధనమువిస్తారము, తఱుగనిది కలదు.

౯౫౮. యదుదీరత ఆజయో ధృష్ణవే ధీయతే ధనం। యుక్ష్వా మదచ్యుతా
హరీకగ్ం హనః కంవసో దధోZస్మాగ్ం ఇంద్రవసౌ దధః॥

(రహూగణుని కొడుకు గోతముఁడు. కురు సృంజయ దేశముల రాజులకు, బురోహితుఁడు. ఆ రాజులకు శత్రువులతో యుద్ధము తటస్థించినపు డాతఁ డింద్రుని బ్రార్థింపగా నతఁడు శత్రువిజయము నా రాజుల కిచ్చెనని కథ)

ఎపుడు యుద్ధములు బయలుదేరునో, యపుడు జయించినవానికి ధనములు వచ్చును. ఓ యింద్రా! నీవు అట్టి యుద్ధాలు ప్రవర్తించినపుడు శత్రువుల గర్వమును గఱఁగించునట్టి హరియను పేర్ల రెండు గుఱ్ఱాలను రథమునం గూర్చుము. (నీ సేవ చేయని రాజు) నెవనినైనఁ జంపుదువు. (నిన్ను సేవించిన రాజు) నొకనిని ధనము లకు నధిని జేతువు. మాకు ధనములం గూర్పుము.

గోతమఋషి-పంక్తిచ్ఛంద-ఇంద్రదేవత.

౬౨౬౧ ౨౬౧౨ ౨౬ ౬౪౨ ౧ ౨౯ ౬౧
ఋగ్. స్వాదీరిత్థా విషూవతో మధోఃపిబన్తి గౌర్యఃl యూఇంద్రేణ సయూ
౨౬ ౨౬౧౨ ౬౨౬౬ ౧౬ ౬౧౨
వగీ ర్వృష్ణా మదన్తి శోభథావస్వీ రను స్వరాజ్యంll

రుచికలిగి యీ విధముగానే సర్వ యజ్ఞములందు వ్యాపించినట్టి, మధుర రసముగల సోమమును గోధుమ వర్ణములగు గోవులు ప్రాగుచున్నవి. ఏ గోవులు ఇంద్రునితోఁగూడ శోభిల్లుచున్నవో, (అవని అన్వయము) వర్షించు నింద్రునితోఁ గూడ నడచుచున్నవై మదించుచున్నవో (అవి) ఇంద్రుఁడు పానము చేయఁగా మిగిలిన సోమమును నివాసాహారమైన యీ గోవులు ఇంద్రుని రాజ్యము ననుసరించి పానము చేయుచున్నవి.

౧౨ ౬౨౬ ౧౨ ౬౧ ౬౨ ౧౨ ౬౧ ౨౯
ఋగ్ం. తాఅస్య పృశనాయువఃసోమగ్ం శ్రీణన్తి పృశ్నయఃlప్రియాఇంద్రస్య
౬౨౬ ౧౨ ౬౨౬ ౧౨౬ ౬౧ ౧౨ ౬౧
ధేనవో వజ్రగ్ం హిన్వన్తి సాయకం వస్వీరనుస్వరాజ్యంll

పూర్వము చెప్పఁబడినట్టి, ఇంద్రుని సంబంధులగునట్టి, మిట్టకొనఁగోరునట్టి గోవులు (పృశ్ని=నానావర్ణ) ఇంద్రుఁడు ప్రాపించిన సోమమును బాలతో,

గూర్చుచున్నవి. ఇంద్రునకు ప్రియములైన యే గోవులు శత్రువులం జంపునట్టి వజ్రాయుధమును విసరుచున్నవో, (ఇంద్రునిచే విసరించుచున్నవని తా॥) తక్క-నది పూర్వవత్తు.

౯౯౧. తా అస్య నమసా సహః సపర్యతి ప్రచేతసః। వ్రతాన్యస్య సశ్చిరే
పురూణి పూర్వచిత్తయే వస్వీరను స్వరాజ్యం॥

ఉత్తమ జ్ఞానముకల యీ గోవులు ఈ యింద్రుని బలమును దమ (శ్రీరరూప మగు) నన్నముతో సేవించుచున్నవి. అనేకములైన యీ యింద్రుని కార్యములు (ముందుగా శత్రువు లెఱుంగునట్లు) ప్రకటించుచు, (అనేకమంది వృత్రాది శత్రువులు ఇంద్రునితోఁ జాలలేక చచ్చినారు. మీ రెందు కెదిరించెదరని) సేవించుచున్నవి. (తక్క-నది పూర్వవత్తు.)

ఉత్తరార్చికమునందు షష్ఠాధ్యాయ పంచమ ఖండము సంపూర్ణము.

౬ అధ్యాయము.

౬. ఖండము.

జమదగ్నిఋషి-గాయత్రీచ్ఛంద-సోమదేవత.

౯౯౨. అసావ్యగ్ం శుర్మదాయూంషి దధ్రోగిరిష్ఠాః। శ్యేనోన యోనిమా
సదత్॥

పర్వతమందుఁ బుట్టిన ఆ సోమలత మదముకొఱకు (తెచ్చి) రసము పిండఁ

బడినది. ఉదకములతోఁగలసి వృద్ధినొందెను. డేగ శీఘ్రమున వచ్చి స్వస్థానము చేరునట్లు స్వస్థానముఁజేరెను.

౯౯3. శుభ్రమనో ధి దేవవాతమప్ను ధౌతం నృభిఃసుతం॥ స్వదన్తి గావః పయోభిః ॥

దేవతలు కోరినట్టి శుభ్రమయినట్టి యన్నము (సోమమే) ఋత్విజులచేతఁ బిండఁబడినది. ఉదకములందు శుద్ధి చేయంబడినది ఆ సోమమును పశువులు క్షీరముతో రుచి గలిగించుచున్న (ఆవు లనక పశువు లనుటవల్ల మేకపాలుగూడ సోమములో గలుపుదురని తెలియవలెను. ఇతరత్ర అట్లు చెప్పంబడెను.)

౯౯౪. ఆదీమశ్వం నహోతార మశూశుభన్నమృతాయ। మధో రసగ్ం సధమాదే॥

తర్వాత హోమము నిర్వర్తించునట్టి యీమధుర సోమరసమును యజ్ఞమందు మరణధర్మము (తనకు) లేకుండుటకై ఋత్విజులు, అశ్వమును యుద్ధమున కలంకరించునట్లు, అలంకరించుచున్నారు. (సంస్కరించుచున్నారని తా॥)

ఊర్ధ్వసద్మఋషి-గాయత్రీచ్ఛంద-సోమదేవత.

౯౯౫. అభి ద్యుమ్నం బృహద్యశ ఇషస్పతే దిదీహి దేవ దేవయుం। వి కోశం మధ్యమం యువ॥

అన్నమునకుఁ బతియయి స్తుతింపఁదగిన సోమమా! ప్రకాశించుచున్న, దేవతలం గోరుచున్న, హవిస్సుయూపమయిన, యన్నమగు విస్తారమయిన నీ రసమును,

మాకభిముఖముగునట్లిమ్మ్ము. మఱియు నంతరిక్షమందున్న మేఘమును బ్రద్దలు
నేయుము. (వర్షము కురియించుమని తా॥)

౯౯౬. ఆ వచ్యస్వ సువక్ష చమోష్వ సుతో విశాం వహ్నిర్న విశ్పతిః।
వృష్టిందివ పవస్వరీతి మపో జిన్వన్ గవిష్టయే ధియ॥

మంచి బలముగలిగి యభిషవణ ఫలకములలోఁ బిండఁబడిన నీవు ప్రజలను
రాజు వహించునట్లు (పాలించునట్లు) వహించుచు రమ్ము. కలశమున స్రవించుము.
మఱియు నీవు ఉదకములయొక్క వ్యాపించు వర్షమును, గోవులం గోరిన యాగ
కర్తకుఁ గర్మలను సాగించుచు ద్యులోకమునుండి కురియించుము.

పర్వతనారదులుఋషులు-ఉష్ణిక్ఛందము-సోమదేవత.

౯౯౭. ప్రాణా శిశు ర్మహీనాగ్ం హిన్వన్మృతస్య దీధితిం। విశ్వాపరిప్రియా
భువదధద్వితా॥

(యజ్ఞమును) నడపించునట్టి గొప్పవయిన యుదకములకు శిశువువంటి సోమ
ము, యాగమును ప్రకాశింపఁజేయు తన రసమును, ప్రేరించుచుఁ బ్రియములయిన
హవిస్సుల నన్నిఁటిని వ్యాపించుచున్నది. మఱియు రెండు విధములగుచున్నది.
(అనఁగా భూమియందు, ద్యులోకమునందునని తా॥)

౯౯౮. ఉపత్రితస్య పాష్యేరభక్త యద్గుహాపదం। యజ్ఞస్య సప్తధామభి
రేధప్రియం॥

త్రితుఁడను ఋషి (నగు నా) యొక్క గుహాయందు (అనగ హవిస్సు లుంచు
కొనెడు యాగస్థలమందు) ఉన్నటువంటి పాషాణమువలె దృఢమయిన ఫలకములలో

సోమము చేరినపుడు అపుడు ఆధారములయిన యేడు ఛందస్సులతో (అనగా వేద మంత్రములతో) ప్రియమయిన సోమమును స్తుతించుచున్నారు. (ఋత్విజులు-కర్త) (సప్త=స్రవించు నుదకములని యర్థముచెప్పి యుదకములలోఁ గలుపుచున్నారని మఱొక వ్యాఖ్యానము చేసిరి.)

౯౯౯. త్రీణి॑ త్రితస్య॒ ధారయా॒ పృష్ఠే॒ష్వా రో॑చయద్రయి॑మ్। మిమీ॑తే అస్య॒ యోజనా॒ విసు॑క్రతుః॥

త్రితుఁడ ననెడు (నా)యజ్ఞమునందలి మూఁడుసవనములను దనధారతోసోమము, సామములు పఠించుచుండగా, ధనదాతయగు నింద్రుని రప్పించుఁగాక. మంచి యాగము చేయు స్తుతికర్త యీ యింద్రుని రప్పించు స్తవములను జేయుచున్నాఁడు కనుక (ఇంద్రునిరప్పించుఁగాక.)

రేభఋషి-అనుష్టుప్ఛంద-సోమదేవత.

౧౦౦౦. పవస్వా॒జ సా॑తయే॒ పవి॑త్రే॒ ధార॑యా సు॒తః॥ ఇంద్రా॑య సో॒మ విష్ణ॑వే॒ దేవే॑భ్యో॒ మధు॑మత్తరః॥

సోమమా! అభిషవింపఁబడిన నీవు ఇంద్రుని కొఱకు, విష్ణువు కొఱకును, ఇతర మిత్రాది దేవతల కొఱకును, మిగుల మధురమగుచు నన్నలాభము కొఱకుఁగాఁ బవిత్రమందు ధారగాఁ గారుము.

౧౦౦౧. త్వ్యగ్నం రిహ॒న్తి ధీత॑యో॒ హరిం॑పవి॒త్రే అద్రు॑హః॥ వత్సం॑ జా॒తం నమా॑తరః॒ పవమా॑నా॒ విధ॑ర్మణి॥

సోమమా! యజ్ఞమందు ద్రోహము లేనట్టి స్త్రీళ్ళు (చేతులవి) ఆకుపచ్చనైన

పవిత్రమందున, బిడ్డను దల్లి నలుపునట్లు (నలుగుబెట్టినపుడని తా॥) నిన్ను బీడించు చున్నవి. (వేళ్ళతో బిసికి నలుపుచు వడకట్టుదురు.)

౧౦౦౨. త్వం ద్యాంచ మహివ్రత పృథివీం చాతి జభ్రిషే। ప్రతిద్రాపి యమున్
చథాఃపవమాన మహిత్వనా॥

గొప్ప కర్మగల సోమమా! నీవు ద్యులోకమును భూమిని బాగుగా భరిం చుచున్నావు. సోమమా! వడ కట్టంబడుచు నీవు మహత్తుతోగూడి కవచమును విడుచుచున్నావు.

మన్యుఋషి-త్రిష్టుప్ఛంద-సోమదేవత.

౧౦౦౩. ఇందుర్వాజీ పవతే గోన్యోఘా ఇందౌ సోమఃసహస్రిణ్వ న్మదాయ।
హన్తిరక్షో బాధతే పర్యరాతిం వరివస్కృణ్వ న్వృజనస్య రాజా॥

కారునట్టి సోమము బలము కలది, క్రిందికి జారుచున్న పర్వాహగ్ని కలది, ఇందుని విషయమై బలకరమైన రసమును గలిగించుచు. గార్చు చున్నది.

౧౦౦౪. అధధారయా మధ్వాపృచాన స్తిరోరోమ పవతే అదిద్యుగ ఇందు
రిన్ద్రస్య సఖ్యం జుషాణో దేవో దేవస్య మత్సరో మదాయ॥

తర్వాత శిలలతో నభిషవింపబడిన సోమము మదము కలిగించు ధారతో దేవతలను దృప్తి పఱచుచు గొఱ్ఱెబొచ్చుతో జేసిన పవిత్రమునుదాటి (కలశము లందు) బడుచున్నది. ఇంద్రునకు స్నేహకార్యమును జేయుచు లేక స్నేహముం బొందుచుఁ, ప్రకాశించుచు, మదము కలిగించుచు, సోమము ఇంద్రుని మదము కొఱకుఁ గారుచున్నది.

౧౦౦౫. అభిప్రతాన్ని పవతే పునానో దేవోదేవాం స్తేన రసేన పృఞ్చన్।
ఇందు ర్ధర్మాణ్యృతుథా వసానో దశక్షిపో అవ్యత సానో అవ్యే॥

ఆధారములైన, లేక పోషకములయిన, కర్మలను కాలమందుఁ గప్పుకొనుచు, సోమము పిండంబడినదై యాటలాడుచుఁ, దన రసముతో నింద్రాదులనుగూర్చుచుఁ, (గలశములందు) ఁబడుచున్నది. దానిని బదిప్రేళ్ళును ఉన్నతమైన గొప్పెబొచ్చు వస్త్రమందుఁ బోయుచున్నవి.

ఉత్తరార్చికమందు షష్ఠాధ్యాయ షష్ఠమ ఖండము సంపూర్ణము.

—•●•—

౬ అధ్యాయము.

౭ ఖండము.

వసుశ్రుతఋషి-లేక-వత్సఋషి-పంక్తిచ్ఛంద-అగ్నిదేవతలు.

౧౦౦౬. ఆత్తే అగ్న ఇధీమహి ద్యుమన్తం దేవాజరం।
యద్ధస్యా తేపనీయసీ
సమిద్దీదయతి ద్యవీషగ్ం స్తోతృభ్య ఆ భర॥

ఓ యగ్నీ! కాంతిగలట్టి, నశించనట్టి, నీన్ను అంటను బ్రకాశింపఁ జేయించుచున్నాము. ఎపుడైతే నీయొక్క స్తవనీయమైన కాంతి ద్యులోకమందుఁ బ్రకాశించుచున్నదో, యపుడు ఓ యగ్నీ! మాకు నన్నమును దెచ్చిపెట్టుము.

౧౦౦౭. ఆతేఅగ్న ఋచాహవిః శుక్రస్య జ్యోతిషస్పతే
సుశ్చంద్ర దస్మ
విస్పష్టే హవ్యవాట్ తభ్యగ్ం హూయత ఋషగ్ం స్తోతృభ్య ఆభర॥

కాన్తికి స్వామివైన యగ్నీ! కాంతిమంతుఁడవైన నీ కొఱకు మంత్రముతోఁ గూడ హవిస్సును అభిముఖముగా నీలో హోమము చేయఁబడుచున్నావు. మంచి సంతోషకారివి. శత్రువులఁ దిరస్కరించుదువు. స్తుతికర్తలకు నన్నమును దెచ్చి పెట్టుము.

౧౦౦౪. ఓభే సుశ్చన్ద్ర విస్పష్టే దర్శ్వే శ్రేణీష ఆసనే। ఉతోన ఉత్పూర్వ్యా ఉక్థేషు శవసస్పత ఇషఙ్గం స్తోతృభ్య ఆభర॥

మంచి సంతోషము లేక బంగారము నిచ్చు నగ్నీ! రెండు దర్వ్యాలను (దర్వ్యా =కఱ్ఱతోఁ జేసిన హోమ సాధనము. గరిటె వంటిది) ముఖముందుఁ బట్టుకొనుచున్నావు. లేక అందుకొనుచున్నావు. (దర్వ్యాలంటే దర్వ్యాలలోని హోమ ద్రవ్యము =హవిస్సు అని తా॥) మఱియు మమ్ము యాగములందు (ఫలములతోఁ) బూరించుము. ఓ బలాధిపతీ! స్తుతికర్తకు నన్నముఁ దెచ్చియిమ్ము.

నృమేధఋషి-ఉష్ణిక్ఛంద-ఇన్ద్రదేవత.

౧౦౦౫. ఇన్ద్రాయ సామ గాయత విపాయ బృహత్ బృహత్। బ్రహ్మ కృతే విపశ్చితే పనస్యవే॥

ఓ ఉద్గాతలారా! (=సామమంత్రపాఠకులు) బృహత్సామమును (బృహత్తనిదాని పేరు) మేధావియు, మహాత్ముఁడు, (వర్షముద్వారా హవిస్సుపూర్ణమైన) అన్నమును జేయువాఁడు, విద్వాంసుఁడు, స్తుతినిగోరువాఁడు, నగు నింద్రుని కొఱకుఁబఠింపుడు. లేక గానము చేయుఁడు.

౧౦౧౦. త్వమిన్ద్రాభిభూర్ అసి త్వమిన్ద్ర శవసస్పతే మరుత్సఖా। త్వం వృత్రాణి హన్వసి త్వం సత్యో మహామఘ॥

ఓ యిందా్ర! నీవు శత్రువులం దిరస్కరించువాఁడవు అగుచున్నావు మఱియు నాదిత్యుని (=సూర్యుని) బ్రకాశింపఁజేసితివి. సర్వమును జేయువాఁడవు. అన్నిదేవత లును నీవే యగుదువు. కనుక నీవు సర్వాధికుఁడవగుచున్నావు. లేక అగుదువు.

౧౦౧౧. విభ్రాజం జ్యోతిషా స్వరగచ్ఛో రోచనం దివః। దేవాస్త ఇంద్ర సఖ్యాయ యేమిరే॥

నీవో యిందా్ర! తేజస్సుతో సూర్యుని బ్రకాశమున కాధారమైన స్వర్గ మును బ్రకాశింపఁజేసితివి. సర్వదేవతలు నీసఖ్యముకొఱకు నియమించిరి. (అనఁగా మాకింద్రుఁడు స్నేహితుఁడు మాకు స్నేహితుఁడు అని ప్రయత్నించిరని తా॥)

గోతమఋషి-అనుష్టుప్ఛంద-ఇందా్రదేవత.

౧౦౧౨. అసావి సోమ ఇందా్రయం తే శవిష్ఠ ధృష్ణవా గహి। ఆత్వా పృణ క్త్వింద్రియగ్ం రజః సూర్యో నరశ్మిభిః॥

ఇందా్ర! నీకొఱకు సోమము అభిషవింపఁబడినది. మహాబలవంతుఁడవు, శత్రువులను అణచువాఁడవునగు నిందా్ర! (దేవయజనస్థానమునకు) రమ్ము. నిన్ను (సోమపానమువల్లఁగలిగిన) బలము అంతరిక్షమందు సూర్యకిరణములు పూరించునట్లు పూరించుఁగాక.

౧౦౧౩. అతిష్ఠ వృత్రాహన్రియం యుక్తా తే బ్రహ్మణా హరీ। అర్వాచీనగ్ం సుతే మనో గా్రవా కృణోతు వగ్నునా॥

శత్రువులండంపునట్టి యింద్రా! రథము నెక్కుము. (ఏమంటే) నీగుఱ్ఱములు

రెండును స్తుతిమంత్రముతో (మూచే) ఁబూన్పఁబడినవి. నీమనస్సును ఈ అభిషవ శిల మనోహర ధ్వనిచేత మాయభిముఖముగాఁ జేయుఁగాక.

౧౦౧౮. ఇంద్రో మిద్రీ వహా తాఽప్రతిధృష్టశవసం । ఋషీణాగ్ం సుష్టురు పయజ్ఞంచ మానుషాణాం॥

ఎవరును లొంగదీయరాని బలముగల యింద్రునే, ఋషులయొక్కయు, నితర మానవుల యొక్కయు, స్తవములు (ప్రవర్తించునపుడు) ఆస్తవములు యజ్ఞము సమీపమునకు గుఱ్ఱములుతీసికొని వచ్చును.

ఇట్లు సామవేదోత్తరార్చిక షష్ఠాధ్యాయము సంపూర్ణము.
సప్తమఖండయు సమాప్తము.

౭ అధ్యాయము.

౧ ఖండము.

సికతానివారిబుషిగణము-జగతీచ్ఛంద-సోమదేవత.

౧౦౫. జ్యోతిర్యజ్ఞస్య పవతే మధుప్రియం పితా దేవానాం జనితా విభూ
వసుః ॥ దధాతి రత్నగ్ం స్వధయో రపీచ్యం మదిన్తమో మత్సర
ఇన్ద్రియో రస్మ ॥

యజ్ఞమునకు ప్రకాశము గలిగించుసోమము (దేవతలకు) ప్రియమైన మధురరసమును గార్చుచున్నది. (ఆరసము) పాలించునది, ఫలముంబుట్టించునది, విశేష ధనముగలది యగుచు ద్యులోక భూలోకములయందు ఇతరులకుగనబడని మంచి ధనమును నిలుపుచున్నది. రుచిగలది, మదముగలిగించువాటిలో శ్రేష్ఠమయి మదముగలిగించునది యగు సోమము ఇంద్రియములను వృద్ధిచేయునదగును.

౧౦౬. అభిక్రన్దన్ కలశం వాజ్యర్షతి పతిర్దివః శతధారో విచక్షణః।
హరిర్మిత్రస్య సదనేషు సీదతి మర్మృజానోzవిభిః సిన్ధుభి ర్వృషా॥

వేగముగలదై ధ్వనించుచు అంతరిక్షమునకు (అనగా మోద ప్రవేలాడగట్టిన వడపోతవస్త్రమునకు) అధిపతియగుచు, లేక ద్యులోకమున కధిపతి యగుచున్నదై నూఱుధారలుగల్గి విశేషముగాఁజూచుచున్నదై, ఆకుపచ్చని రంగుగల సోమరసము కలశమందుఁబ్రస్రవించుచున్నది. అది మిత్రునివలె సంతోషపఱచు యాగముయొక్క

గృహాములందు సాధనములద్వారా స్రవించుచు, శోధింపఁబడుచు, (ఫలములను) వర్షించుచుఁగారుచున్నది

౧౦౧౨ అగ్నే॒ సిం॑ధూనాం॒ పవ॑మానో॒ అర్ష॑స్యగ్నే॒ వాచో॒ అగి॑యో॒
గోషు॑ గచ్ఛసి॥ అ॒గ్రే॒వాజ॑స్య భజసే॒ మహ॒ద్ధనం॑ స్వాయుధ॑ఃసో॑త్రృభిఃసోమసూయసే॥

ఓ సోమమా! నీవు ఉదకములయొక్క అగ్రమందు వడకట్టఁబడుచు గమనించుచున్నావు. మధ్యమవాక్కు (అనఁగా వర్షమునకు హేతువైన యాకాశమందలి యొకధ్వనికి పేరు) కంటెముందే పోవుచున్నావు. (సోమము హోమముసేయఁగా నది పోయి అంతరిక్షమున వర్షముకురియించుననితా॥) కిరణములకుముందే పోవుచున్నావు. శత్రువుల యన్నమును దీసికొనుటకు మంచియాయుధములు గలిగి యుద్ధమునఁజేరుచున్నావు. అట్టిసోమమా! నీవు అధ్వర్యుఁడు మొదలగు నభిమవకర్తలైన ఋత్విజులచే నభిషవింపఁ (=పిండఁ) బడుచున్నావు.

కశ్యపఋషి-గాయత్రీచ్ఛంద-సోమదేవత.

౧౦౧౩. అసృ॑క్షత॒ పవ॑మానో॒ అధి॒ ద్యవ్యా॒ సోమా॑సో॒ అశ్వ॑యా। శు॒కా వసో॑
వీర॑యా॒ శవ॑ఃసు॥

బలముగలట్టి, ప్రకాశించునట్టి, వేగముకలట్టి, సోమములు యజమానునకు గోవులనిచ్చు కోర్కెతోను, అశ్వములనిచ్చు కోర్కెతోను, పుత్రభృత్యాదులనిచ్చునిచ్చుతోను, రసములం గార్చుచున్నవి.

౧౦౧౪. శుమ్భ॑మానా ఋ॒తాయు॑భిర్మృ॒జ్యమా॑నా॒ గభ॑స్త్యోఃసు॥ పవ॑న్తే॒ వారే॑
అ॒వ్యే॑॥

యాగముంగోరుచున్న యధ్వర్యుఁడు మొదలయిన వారిచేత నలంకరింపంబడినవి, చేతులతోఁదుడువఁబడుచున్నవి, గొఱ్ఱెబొచ్చుతో నల్లిన పవిత్రమందు (సోమములు) వడకట్టంబడుచున్నవి.

౧౦౨౦. తేవిశ్వా దాశుషే వసు సోమా దివ్యాని పార్థివా। పవన్తా మన్తరిక్ష్యా॥

ఆ సోమములు వడకట్టఁబడుచు యజమానునకు సమస్తధనములను గార్చును గాక. ద్యులోకమందుఁబుట్టినవి, భూలోకమందుఁబుట్టినవి, అంతరిక్షమందుఁబుట్టినవి, (అగుధనముల నన్నిటిని యిచ్చుఁగాకయని యున్వయము.)

మేధాతిథిఋషి-గాయత్రీచ్ఛంద-సోమదేవత.

౧౦౨౧. పవస్వ దేవవీర తి పవిత్రగ్ం సోమరగ్ంహ్యా। ఇంద్రమిందో వృషా విశ॥

ఓ సోమమా! దేవతలంగోరిన నీవు వేగముగాఁ బవిత్రమునుదాటి స్రవించుము. ఓ సోమమా! చలువంగలిగించు లేక వర్షముంగురియించు నీవు ఇంద్రునిలోఁ బ్రవేశించుము.

౧౦౨౨. ఆవచ్యస్వ మహి పస్కో వృష్ణ్యో ద్యుమ్నవత్తమః। ఆయోనిం ధర్ణసిః సదః॥

ఓ సోమమా! వర్షముకురియించునట్టి, అతికీర్తివంతమవగునట్టి, సర్వాధార మవగునట్టి, నీవు గొప్పదయి పానయోగ్యమయిన యన్నరసమును (అన్నమనఁగా నిచట నాహారమని తా॥) మాకునిమ్ము. నీస్థానమందుండుము.

౧౦౨౩. అధుక్షత ప్రియం మధు ధారా సుతస్య వేధసః। అపో వశిష్ట సుక్రతుః॥

అభిషవింపఁబడినది, (కోర్కెలసఫలము) చేయునదియగు సోమముయొక్క ధార ప్రియమైన యమృతమును స్రవింపఁజేయుచున్నది. మంచికర్మకలదియగు నా సోమము ఉదకములను గప్పుకొనుచున్నది. (అనఁగా వసతీవరీ-అను యాజ్ఞిక పరిభాషితమైన యుదకములలోఁగలిసినదని తా॥)

౧౦౨౪. మహాన్తంత్వా మహీరన్వాపో అర్షన్తి సిన్ధవః। యద్గోభిర్వాసయిష్యసే॥

సోమమా! నీవు ఎపుడు యజ్ఞమందు గోక్షీరములతోఁ గలుపఁబడుచున్నావో, యపుడు అధికగుణములుగల నిన్ను అనుసరించి గొప్పయుదకములు పొందుచున్నవి.

౧౦౨౫. సముద్రో అప్సుమామృజే విష్టమ్భో ధరుణోదివః। సోమః పవిత్రే అస్మయుః॥

రసములంగార్చునట్టి, స్వర్గమునునిల్పునట్టి, మమ్మునంగోరునట్టి, సోమము ఉదకములందు శోధింపంబడుచుఁ బవిత్రమందుఁ బోయఁబడుచున్నది.

౧౦౨౬. అచిక్రదద్వృషా హరిర్మహా న్మిత్రో నదర్శతః। సద్మ సూర్యోణ వివ్యతే॥

కోర్కెలు వర్షించునట్టి, ఆకుపచ్చని రంగుగలట్టి, సర్వోత్తమ మగునట్టి,

స్నేహితునింబోలి చూడందగినట్టి సోమము ధ్వనించుచున్నది. అది సూర్యునితోఁ గూడఁబ్రకాశించుచున్నది.

1032. గిరస్త ఇద్ధ ఓజసా మర్మృజ్యన్తే అపస్యువః। యాభిర్మదాయ శుంభసే॥

ఓ సోమమా! యేవాక్కులతో నీవు మదముకొఱకు (ఁగాయుచు) ఁబ్రకాశించుచుంటివో, యట్టి నీబలముతోఁ గోర్కెలంగూడియున్న యా వాక్కులు శోభింపఁబడుచున్నవి.

1033. తంత్వా మదాయ ఘృష్వయ ఉలోకకృత్నుమీమహే। తవప్రశస్తయే మహే॥

లోకములను జేసినట్టి యా నిన్ను (అనఁగా సోమమును) శత్రువులండిరస్కరించు మదమునిమిత్తము నీగొప్పప్రకాశము నిమిత్తమును (తాగుటకు) ఁగోరుచున్నాము.

1034. గోపా ఇందో నృషా అశ్వసా వాజసా ఉతఆత్మా యజ్ఞస్య పూర్వ్యః॥

సోమమా! యజ్ఞస్వరూపమయిన, నిత్యమయిన, నీవు మాకు గోవులనిచ్చుదానవు, అశ్వములిచ్చుదానవు, అన్నమునిచ్చుదానవు నగుచున్నాము.

1035. అస్మభ్యమిందవింద్రియం మధోఃపవస్వధారయా। పజ్రన్యోవృష్టిమావహ॥

సోమమా! వీర్యమును వృద్ధిచేయు రసమును, మదము గలగించు నమృత ధారతో, వర్షముం గురియు మేఘమువలె మాకొఱకు (మేధాతిథి వంశ్యులకు) ప్రవించుము.

సామవేదోత్తరార్చికమున సప్తమాధ్యాయ ప్రథమ ఖండము సంపూర్ణము.

2 అధ్యాయము.

3 ఖండము.

హిరణ్యస్తూపఋషి-గాయత్రీచ్ఛంద-సోమదేవత.

1 3 1 3 1 3 1 1 3 1
1031. సనాచ సోమ జేషిచ పవమాన మహిశ్రవః। అథానో వస్యసస్కృధి॥

అధికమయిన యన్నముకల సోమమా! మాయాగమందు ఆరాధింపఁదగిన దేవతలను (సేవించి) శత్రువులం జయించుచున్నావు. తర్వాత మాకుఁ గళ్యాణముం గూర్చుచున్నావు.

1 3 0 3 1 3 1 1 3 1 3 1 1 3 1
1032. సనాజ్యోతి స్సనా స్వ3ర్విశ్వాచ సోమసౌభగా। అథానోవస్య సస్కృధి॥

సోమమా! మాకుఁ తేజస్సును గలిగించుము. స్వర్గమునిమ్ము. సమస్త సౌభాగ్యములు కలిగించుము. తక్కినది పూర్వవత్తు.

0 3 1 3 3 1 3 1 3 1 1 3 1
1033. సనాదక్ష ముతక్రతు మపసోమ మృధోజహి। అథానోవస్య సస్కృధి॥

సోమమా! మాకుబా..ముసిమ్మ మటియు యాజ్ఞమును జరిపించుము శత్రు వులం జయింపుము. తక్కినవి పూర్వోక్తము.

౧౦౨. పవీతారః పునీతన సోమమింద్రాయ పాతవే అథా—కృధి॥

సోమమును శోధించు ఋత్విజులారా! సోమమును ఇంద్రుని పానమునకై పడ కట్టుడు. తక్కినది పూర్వోక్తము

౧౦౩ఎ. త్వగ్ం సూర్యేన ఆభజ తవక్రత్వా తవోతిభిగ్ ।అథా—కృధి।

సోమమా! నీపని చేతను, నీరక్షణల చేతను, మమ్ము సూర్యునందుఁ జేర్చుము. తక్కినది పూర్వోక్తము.

౧౦౩౬. తవక్రత్వా తవోతిభి జోక్యక్పశ్యేమ సూర్యం। అథా—కృధి॥

సోమమా! నీప్రజ్ఞ చేత, నీరక్షణముల చేతను, చిరకాలము మేము సూర్యుని జూతుముగాక. (ఆయువధికముగానిమ్మని తా॥) పూర్వోక్తము.

౧౦౩౭. అభ్యషగ్ స్వాయుధ సోమద్వి బహగ్ంరయిం। అథా—ధి॥

మంచియాయుధములు కలిగినసోమమా! నీవు (ద్యులోక భూలోకములందు) శ్రేష్ఠమగుధనమును మాకుఁగలిగించుము. పూర్వోక్తము.

౧౦౩౮. అభ్యా3షాగ్న పచ్యతో వాజింత్సమత్సు సాసహిగ్ः। అథా—ధి॥

సోమమా! యుద్ధములందుఁ దిరస్కరింపఁబడక (శత్రువులం) దిరస్కరించు చున్న నీవు అన్నమును గలిగింపుము. పూర్వోక్తము.

౧౦౩౯. త్వాం యజ్ఞేర వీవృధన్ పవమాన విధర్మణి। అథా---ధి॥

సోమమా! నిన్ను యాగమందు స్తోత్రములతో యజమానులు వృద్ధినొందిం చిరి. శేషము పూర్వవత్తు.

౧౦౯౦. రయిం నశ్చిత్ర మశ్విన మిందో విశ్వాయు మాభర। అథా---ధి॥

సోమమా! నీవు నానావిధమైన యశ్వములతోఁగూడిన అన్నివిధముల నుప యోగించుధనమును దెచ్చియిమ్ము. శేషము పూర్వవత్తు.

ఉచథ్యఋషి-గాయత్రీచ్ఛంద-సోమదేవత.

౧౦౯౧. తరత్సమందీధావతి ధారా సుతస్యాంధసః। తరత్సమందీ ధావతి॥

(దేవతలను) సంతసింపఁజేయునట్టి సోమము (స్తుతికర్తలను బాపమునుండి) తరింపఁజేయుచు (పవిత్రమందు) కారుచున్నది. అభిషవించిన సోమధార పరువిడు చున్నదిచెప్పినదే మరలఁ జెప్పుట ఆదరాతిశయార్థము.

౧౦౯౨. ఉస్రా వేద వసూనాం మర్తస్య దేవ్యవసః। తరత్సమందీ ధావతి॥

ధనములయొక్క దానముం జేయునట్టి, స్తుతింపఁబడుచున్న సోమముయొక్క ధార యాగకర్తను రక్షించుటకు నెఱుఁగును. స్తుతికర్తల పాపమును దరింపఁజేయు నట్టి, (దేవతలను) మదింపఁ జేయునట్టి సోమము కారుచున్నది.

౧౦౯౩. ధన్వన్యోకా పురుషన్యోకా సహస్రిణీ దద్మేహా। తరత్సమందీ ధావతి॥

ధన్వ: పురుషన్తీ యను రాజులయొక్క ధన సహస్రములను మేము పుచ్చు

కొనుచున్నాము. (దానమును పట్టుచున్నాయని తా॥) సంతోషము కలిగించు సోమము (పాపమునుండి) దాటించుచుఁ బరువిడుచున్నది.

౧౦౪౮. ఆయమౌ॑ స్రీ॒ణం శ॒తం తనా॑ సహస్రా॒ణిచ॑ దద్మహే। తరత్స॑
మంది॒ ధావ॑తి॥

వ ధ్వ్రస పురుషస్తులయొక్క మూఁడువందలవేలు వస్త్రములను (అభిప్రా యమేమో యూహ్యము) మేము పుచ్చుకొంటిమి. (ఆ పుచ్చుకొన్న దానము వల్ల దోషములేకుండం జేయుమని సోమమును బ్రార్థించుచున్నాఁడు ఋషి.) తక్కినది పూర్వసమము

జమదగ్నిఋషి-గాయత్రీచ్ఛంద-సోమదేవత.

౧౦౪౯. ఏతే॑ సోమా॑ అసృక్షత గృణా॒నో॑ శ॒వసే॑మహే। మదిం॑తమస్య
ధా॑యా॥

(దేవతలను) మదింపఁజేయుటలో నుత్తమమగు సోమరసములు ఇవి అభిషవింపఁబడి స్తుతింపఁబడుచు గొప్ప గొప్పబలముకొఱకు ధారతోఁ గారుచున్నవి.

౧౦౫౦. అభి॑ గవ్యా॑ని వీ॒తయే॑ నృ॒మ్ణా పునా॑నో॑ అర్షసి। సన॑దా॒జః
పరి॑స్రవ॥

సోమమా! (దేవతల) భక్షణముకొఱకు, ధనమువలెఁ బ్రియములైన ఆవు పాలు మొదలయినవాటిని ఇచ్చుచు లేక వాటినివడకట్టుచు వచ్చుచున్నావు. అన్నము నిచ్చునానవై (దశాపవిత్రము) నందంతట స్రవించుము.

౧౦౮౭. ఉతనో గోమతీరిషో విశ్వా అష్ట ప్రుషుభిః। గృణానో జమదగ్నినా॥

మఱియు నో సోదరుడా! జమదగ్ని ఋషిచేత (తానే) స్తుతింపంబడుచు నీవు మాకు గోవులతో గూడిన, బాగుగ మెచ్చదగిన, యన్నముల నన్నిటిని యిమ్ము.

ఉత్తరార్చిక సప్తమాధ్యాయ ద్వితీయ ఖండము సంపూర్ణము.

— :(1): —

౭ అధ్యాయము.

3 ఖండము.

కుత్సమదఋషి-జగతీ ఛ్ఛంద-అగ్నిదేవత.

౧౦౮౮. ఇమగ్ం స్తోమమర్హతే జాతవేదసే రథమివసంమహేమా మనీషయా।
భద్రాహినః పరిషదర్యస్య సగ్ం సద్యగ్నే సఖ్యే మారిషామా
వయంతవ॥

పూజ్యుడగునట్టి, పుట్టినవాటి నన్నిటిం దెలిసినట్టి, యగ్నికొఱకు చుఱుకయిన బుద్ధితో ఈ (సూక్తరూప) స్తవమును, రథమును ఆసరి (వడ్లంగి) బాగు చేయునట్లు, బాగుగా బూజింతును. ఈ యగ్ని సేవయందు మా యున్నతమైన బుద్ధి కళ్యాణమయినదికదా! ఓ యగ్నీ! నీతో స్నేహము గలప్పుడు మేము హింసను బొందకుందుముగాక.

౧౦౯౯. భరామేధ్మం కృణవామా హవీగ్ంషి తే చితయన్తః పర్వణా పర్వణా
వయం। జీవా తవే పరితరాగ్ం సాధయా ధియోఽగ్నే సఖ్యే మారి
షామా వయంతవ ॥

ఓ యగ్నీ! నీయాగముకొఱకు ఇధ్మమును (అనఁగా నిరువదియొక్క పుల్లల కట్టకుఁ బేరు) సంపాదింతుముగాక. నీ కొఱకు హవిస్సులను (అనఁగాఁ జరు=క్షీరాన్నము మొ॥ పురోడాశము=చిన్నరొట్టెవంటి వస్తువు. ఇవి హవిస్సు లనఁబడును) సంపాదింతుము. ప్రతి పర్వమందును (=పున్నమ-అమావాస్యలకు పేరు.) నిన్ను బురికొల్పుచుందుము ఆ నీవు మా జీవనముకొఱకుఁ గర్మలను మిగుల సాధించుము. తకి=నది పూర్వసమము

౧౦౯౦. సకేమత్వా సమిధగ్ం సాధయాధియస్త్వే దేవాహవి రదన్త్యాహుతం।
త్వమా దిత్యాగ్ం ఆవహాతాన్ హ్యాశ్నస్యగ్నే సఖ్యేమా
రిషామా వయంతవ।

ఓ యగ్నీ! నిన్ను ప్రజ్వలింపఁజేయుటకు శక్తులమగుదుముగాక. నీవును మా కర్మలను (పున్నమ అమావాస్యల చేయువాటినని తా॥) సాధించుము. నీయందు హోమముచేసిన హవిస్సును దేవతలు భక్షింతురు. (కనుక) నీవు సర్వదేవతలను (మా యజ్ఞము కొఱకు) ఁదెమ్ము. వారి నిపుడు మేము కోరుచున్నాము. ఇతరము పూర్వోక్తము.

వశిష్ఠఋషి-గాయత్రీచ్ఛంద-ఆదిత్యదేవత

౧౦౯౧. పరితివాగ్ం సూర ఉదితే మిత్రం గృణీషే వరుణం। అర్యమణగ్ం
రిశాదసం ॥

ఓ మిత్రా! వరుణులారా! మిత్రుని నిన్ను, వరుణుని, మీయిద్దఱిను, శత్రువులను దినివేయు నట్టి వరుణుని, ఒక్కొక్కరునిగా సూర్యోదయంబుగా స్తుతించుచున్నాను.

౧౦౫౨. రాయో హిరణ్యయో మతిరియ మవృకాయ శవసే। ఇయంవిప్రా మేధసాతయే॥

హిరణ్మయ, రమణీయమైన, ధనముతోఁ గూడినట్టి, (ఇంద్రులను) బాధించునట్టిది గాని, బలమునకై యిప్పటి స్తుతి యగుగాఁక. ఓ బుద్ధిమంతులారా! యీ స్తుతియే యజ్ఞలాభమున కగుఁగాక.

౧౦౫౩. తేస్యామ దేవ వరుణ తే మిత్ర సూరిభి స్సహా। ఇషగ్ం స్వశ్చ ధీమహి॥

వరుణ దేవా! (యజమానుల మయిన మేము) స్తుతికర్తలతోఁ గూడ నీ వారల మగుదుముగాక. ఓ మిత్ర దేవుఁడా! నీవారల మవుదుముగాక. మఱియు నన్నమును బంగారమును ధరింతుముగాక.

త్రిసోకఋషి-గాయత్రీచ్ఛంద-ఇంద్రదేవత.

౧౦౫౪. భిన్ధి విశ్వా అపద్విషః పరిబాధో జహీ మృధః। వసు స్పార్హం తదా భర॥

ఓ యిందా! నీవు శత్రువుల నందఱిని జీల్చి చెండాడుము. హింసకుల యుద్ధములఁ దిరస్కరింపుము. నివాసాధారమైన యిందా! (శత్రు)వులయొక్క) కోరఁదగిన ధనమును దెచ్చియిమ్ము.

3వర ఉత్తరార్చికము. ఆంధ్రభేదములు.

౧౦౫౫. యస్యేశే విశ్వమానుష గూర్భరేదత్రసస్యవేదతి। ఏసు స్పార్హం
తదా భర॥

ఇంద్రా! నిన్ను ధనము నిచ్చువానింగా నందఱును వరుసగా నెఱుం
గుదురు. కోరఁదగిన యీ ధనమును దెచ్చియిమ్ము.

౧౦౫౬. యదీడా విందసే యత్స్థిరే యత్పరాభృతం। వసు
స్పార్హంతదా భర॥

ఇంద్రా! ఇతరులు కదలుప శక్యము కానట్టి చోట (నీచేత) నేధన
ముంచంబడినదో, యేది కదలని చోట నుంచఁబడినదో, విమర్శింప వలసిన చోట
నేది యుంచఁబడినదో, కోరందగిన యీ ధనమును దెచ్చియిమ్ము.

శ్వావాశ్వబ్రుసి-గాయతీచ్ఛంద-ఇంద్రాగ్ని దేవత.

౧౦౫౭. యజ్ఞస్య హిష్ఠ ఋత్విజా సప్తిం వాజేషు కర్మసు। ఇంద్రాగ్నీ
తస్య బోధతం॥

ఓ యింద్రాగ్నులారా! మీరు యాగమునందు ప్రతి కాలమును యజిం
పఁ (=పూజింపఁ) దగినవారు అగుచున్నారు. కనుక యుద్ధము లందును, యజ్ఞకర్మ
లందునుంగూడ క్షుద్రులైనా స్తుతి నెఱుంగుఁడు.

౧౦౫౮. తోశాసా రథయావానా వృత్రహణా పరాజితా। ఇంద్రాగ్నీ
తస్యబోధతం॥

ఇందాగ్నులారా! రథముతోఁ బోవుచున్నట్టి, శత్రువులఁ జంపునట్టి, వృత్రుని (పాపము - లేక- మేఘము) కొట్టునట్టి, వారలగుచు మీరు నా స్తుతిని దెలియుఁడు.

౧౦౯౯. ఇందాగ్నివాం మదిరం మధ్వధుక్షన్నదిభిన్నరః। ఇంద్రాగ్నీ తస్య బోధతం॥

ఇందాగ్నులారా! మిమ్ము నుద్దేశించి యాగకర్తలు శిలలతో మదము గలిగిఁచు సోమ రసమును దీసి పిండిరి. కతఁడు పూర్వసవము.

ఇట్లు సామవేదోత్తరార్చికమందు సప్తమాధ్యాయ తృతీయ ఖండము సంపూర్ణము.

—•—

౭ అధ్యాయము.

౪ ఖండము.

కశ్యపఋషి-గాయత్రీచ్ఛంద-సోమదేవత.

౧౧౦. ఇందాయేందో మరుత్వతే పవస్వ మధుమత్తమః। అర్కస్య యోనిమాసదం॥

ఓ సోమమా! మిగుల మధురమైన నీవు యజ్ఞమునొక్క స్థానమునందుం డుటకు మరుత్తులతోఁగూడిన యింద్రుని కొఱకు స్రవించుము.

౧౦౬౧. తంత్వా విప్రా వచోవిదః పరిష్కృణ్వన్తి ధర్ణసిం। సంత్వా
మృజన్త్యాయవః॥

సోమమా! వడకట్టిన నిన్ను, బోసించు దానిని, ప్రాజ్ఞులైన స్తుతికర్తలు అలంకరించుచున్నారు. మనుష్యులు నిన్ను జక్కగా శోధించుచున్నారు.

౧౦౬౨. రసంతే మిత్రో అర్యమా పిబన్తివరుణఃకవే। పవమానస్య మరుతః॥

కర్మలను సాధించు నో సోమమా! కారుచున్న నీ రసమును మిత్రుడు, అర్యముడు, వరుణుడు, మరుత్తులు పానము చేతురుగాక.

వశిష్ఠఋషి-బృహతీచ్ఛంద-సోమదేవత.

౧౦౬౩. మృజ్యమాన స్సుహస్త్యా సముద్రే వాచమిన్వసి। రయిం పిశఙ్గం
బహులం పురుస్పృహం పవమానాభ్యర్షసి॥

మంచి వ్రేళ్ళ సహవాసము గల సోమమా! (అనగా వ్రేళ్ళతో సోమమును పిండుట, కడుగుట మొదలగు పనులు జరుగును గనుక నట్లు చెప్పబడెను) శోధింపంబడుచు నీవు అంతరిక్షమందు లేక కలశమందు ధ్వనించుచున్నావు. వడకట్టబడుచున్న సోమమా! బంగారురంగు గల్గినట్టి, పలువురు కోరుచున్నట్టి, విస్తారమయిన ధనమును (స్తుతికర్తలకు) గలిగించుచున్నావు.

౧౦౬౪. పునానో వారే పవమానో అవ్యయే వృషా అచిక్రదద్వనే। దేవా
నాగ్ం సోమ పవమాన నిష్కృతం గోభిరంజానో అర్షసి॥

ఈ సోమము వృషభము వంటి దగుచు సర్వమును పవిత్రము జేయుచు, గొఱ్ఱె బొచ్చుతో నల్లిన వస్త్రమందు వడకట్టబడి ఉదకమందు లేక కల్తితో జేసిన

కలశమందు క్షరించెను. సోమమా! వడకట్టఁబడుచు గోక్షీరాదులతోఁ గలిసి సంస్కరింపంబడి (దేవతలస్థానమును) జేరుచున్నావు

అమహీయుబుషి-గాయత్రీచ్ఛంద-సోమదేవత.

1093 1ఉ 1031 1093 1 1031 1
1005ఋ. ఏతమున్త్యం దశక్షిపో మృజన్తి సింధుమాతరం। సమాదిత్యేభిరఖ్యత॥

సముద్రములు తల్లులుగాఁగల ఆ యీ సోమమును బదివ్రేళ్ళు శుద్ధి చేయు చున్నవి. మఱియు నీసోమము ఆదిత్యులతో (=దేవతలు. అదితి పుత్రులు గనుక) ఁ గూడుచున్నది. (సముద్రములు తొమ్మిదని భాష్యములో)

1 3ర 103 1 103 1 1093 1 1 3ర
1006ఋ. సమింద్రేణోత వాయునా సుత ఏతి పవిత్ర ఆ। పగ్ం సూర్యస్య
103 1
రశ్మిభిః ॥

అభిషవించిన సోమము పవిత్రమందు నింద్రునితోఁ గూడుచున్నది. వాయు వుతోనుండి గూడుచున్నది. సూర్యుని కిరణములతోఁ గూఁడ గలియుచున్నది.

1 3ర 103 1 103 1 1093 1 1 3ర
1007ఋ. సనోభగాయ వాయవే పూష్ణే పవస్వ మధుమాన్ । చారుమిత్రే
3ర
వరుణే చ ॥

సోమమా! మధురరసముగల, సుందరమయిన, అభిషవింపఁబడిన, నీవు మా యాగ మందు భగుండను దేవత కొఱకు, వాయు దేవుని కొఱకు, పూష దేవుని కొఱకును, మిత్ర దేవుని కొఱకు, వరుణ దేవుని కొఱకును స్రవించుము.

ఇట్లు సామవేదో త్తరార్చికమందు సప్తమాధ్యాయ చతుర్థఖండము సంపూర్ణము.

—:(1):—

౮ అధ్యాయము.

౫ ఖండము.

శునశ్శేఫఋషి-గాయత్రీచ్ఛంద-సోమదేవత.

౧౦౬౨. రేవతీనఃసధమాద ఇంద్రే సన్తు తువివాజాః। క్షుమన్నో యా భిర్మదేమ॥

అన్నము కల వారమై యే గోవులతోఁ గూడ మదింతుమో, ఇంద్రుఁడు యాగమందు మాతోఁ గూడ సంతోషించుచుండగా మాయొక్క యా గోవులు క్షీరాది సంపన్న కలవగుచు, మిగుల బలము కలవై యుండుఁగాక.

౧౦౬౩. ఆఘుత్వావాం త్మనా యుక్త స్తోతృభ్యో ధృష్ణవీయానః। రుణో రక్షం నచక్ష్యః॥

భయంకరుఁడవయిన యిండ్రా! నీవంటివాఁడు, (దేవతలలో) మాయం దను గ్రహబుద్ధికలవాఁడు, అవశ్యముగా చక్రముల రెంటిలో నొక యిరుసు ఉంచునట్లు మాచేత యాచింపంబడినవాఁడై, కోరిన వస్తువును దెచ్చియిచ్చుఁగాక. (చక్రములలో నిరుసు సంధించునంత సరిగా ధనములను మాకుఁ గూర్చుఁగాకని తా॥)

౧౦౬౪. ఆయద్ధువఃశతక్రతవా కామం జరిత్రాణాం। ఋణోరక్షం నచక్షిభిః॥

ఇంద్రుఁడా! యేదానిని స్తుతికర్తలు కోరుదురో దానిని ఆయా పనులతో ఇరుసును (బండియందు) గూర్చునట్లు, కూర్తువుగాక.

మధుచ్ఛందఋషి-గాయత్రీచ్ఛంద-ఇంద్రదేవత.

౧౦౭౧. సుకూప కృత్నుమూతయే సుదుఘామివ గోదుహే। జుహూమసి ద్యవిద్యవి।

మంచి కూపమువంటి కర్మలను జేయునట్టి యింద్రుని మా రక్షణమునకై ప్రతిదినమందును, పాలుపిదుకు వాడు పాడి మొదవును పిదుకటకై పిలుచునట్లు, పిలుచుచున్నాము.

౧౦౭౨. ఉపనః సవనా గహి సోమస్య సోమపాః పిబ। గోదా ఇంద్రేవతో మదం॥

సోమపానము చేయు నింద్రా! మా యాగములనుగూర్చి (ప్రాతర్మధ్యాహ్న సాయంకాలములం జేయు సవనములని తా॥) రమ్ము. వచ్చి సోమమును ద్రావుము. ధనవంతుడవయిన నీ మదము మాకు గోవు లిచ్చునది కదా!

౧౦౭౩. అథా తే అంతమానాం విద్యామ సుమతీనాం। మానో అతిఖ్య ఆగహి॥

ఓ యింద్రా! సోమ పానానంతరము నీకుం జాల దగ్గరగానున్న బుద్ధిమంతులయినవారమధ్యను ఉండి నిన్ను మేము తెలియుదుముగాక. నీవును మాకుం దప్ప నితరులకు నీ స్వరూపమును దెలియం జేయకుము

మాంధాతబుఋషి-మహాపంక్తిచ్ఛంద-ఇంద్రదేవత.

౧౦౭౪. ఉభే యదింద్ర రోదసీ ఆపప్రాథోమహిత్వనా। మహాన్తంత్వా మహీనాం సమ్రాజంచర్షణీనాం। దేవీజనిత్ర్యజీజనద్భద్రా జనిత్ర్యజీజనత్॥

ఓ యింద్రుఁడా! ద్యులోక భూలోకముల రెంటిని యే నీవు (నీతేజస్సుతో) ఉషస్సు తన కాంతితో నెల్లలోకమును బూరించునట్లు పూరించితివో, గొప్పవారగు దేవతలకు నధికుఁడవు, మనుష్యుల కీశ్వరుఁడవగు నట్టి నిన్ను తల్లి (అదితి) కన్నది. కనుక నామె కళ్యాణి యయియున్నది.

౧౦౭౫. దీర్ఘం హ్యంకుశం యథాశక్తిం బిభర్షి మంతుమః। పూర్వేణ
మఘవన్పదా వయామజో యథాయమః। దేవీ - - - - జనత్ ॥ పూర్వ
వత్ ॥

పొడవయిన యంకుశమును ఎట్లు ధరించితివో, అట్లు పొడవయిన శక్తిని (ఇదొక ఆయుధమె) ఓ జ్ఞానవంతుఁడా! ధరించుచున్నావు. ఓ ధనవంతుఁడవగు నింద్రా! శరీరము ముందు భాగమునందున్న కాలితో మేక చెట్టుకొమ్మను లాగునట్లు ఆ శక్తితో లాగి మా శత్రువులను లొంగఁదీయుచున్నావు. తక్కినది పూర్వోక్తము.

౧౦౭౬. అవస్మ దుహ్కృణాయతో మర్తస్య తనుహి స్థిరం। అఘస్పదం తమీం
కృధి యో అస్మగ్ం అభిదాసతి। దేవీజనిత్ర్య - - - - జనత్ ॥

దుఃఖకరమయిన అపహారమును జేయు మనుష్యుని యొక్క ధృఢమయిన బలమును దగ్గిపోవునదిగాఁ జేయుము. (అపహారము=ఇతరుల సొత్తును బలాత్కారముగా లాగుకొనుట) ఆ శత్రువును ఈ పాదముల క్రిందఁ ద్రొక్కివేయుము. ఏ శత్రువు మమ్మును బాధించునో (వానిని ద్రొక్కివేయుమని పూర్వాన్వయము) తక్కినది పూర్వసమము.

ఉత్తరార్చిక సప్తమాధ్యాయమునఁ బంచమ ఖండము సంపూర్ణము.

౨ అధ్యాయము.

౬ ఖండము.

అసిత లేక దేవలబుషి—గాయత్రీచ్ఛంద-సోమదేవత.

౧౦౨౨. పరిస్వానో గిర్ష్టాః పవిత్రే సోమో అక్షరత్। మదేషు సర్వధా అసి॥

ఆశ్లేషలోనుండునట్టిదైన యీ సోమము ధ్వనించుచుఁ బవిత్రమందుఁ గారుచున్నది. సోమమా! ఆ నీవు మదమొగలిగించు స్తుతికర్తల కన్నివిధములనుపయోగింతువు. (కావలసినవాటిని గూర్తువని తా॥)

౧౦౨౩. త్వం విప్ర స్త్వం కవిర్మధు ప్రజాత మన్ధసః। మదేషు సర్వధా అసి॥

సోమమా! అన్నివిధములబ్రియమగుదానవు, బుద్ధిగలదానవు నగుచున్నావు. కనుక యన్నమునుండి పుట్టిన మధురరసమును ఇచ్చుచున్నావు. శేషము పూర్వవత్తు.

౧౦౨౪. త్వే విశ్వే సజోషసో దేవాసః పీతి మాశత। మదేషు సర్వధా అసి॥

సోమమా! నీయందు సర్వదేవతలు సమాన ప్రీతికలవారయి పానమునాచరించుచున్నారు. తక్కినది పూర్వవత్తు.

ఋణవబుషి-గాయత్రీచ్ఛంద-సోమదేవత.

౧౦౨౫. ససున్వేయో వసూనాం యో రాయో మానేతా యజ్ఞానాం
సోమో యః సుక్షితీనాం॥

ఆ సోమము అభిషవింపఁబడుచున్నది. ఏది ధనములను దెచ్చియిచ్చునో, యేది గోవులను దెచ్చియిచ్చునో, (రాయ=క్షీరాదికము నిచ్చునట్టి యని వ్యాఖ్యానము) ఎయ్యది యన్నములను మంచి నివాసములను గలిగించునో, (ఆ సోమమని యన్వయము.)

౧౦౯౧. యస్యేత ఇంద్రః పిబాద్యస్య మరుతో యస్యార్య మణా భగః।
ఆ యేన మిత్రావరుణా కరామహా ఏంద్ర మవసే మహే॥

ఓ సోమమా! ప్రసిద్ధమై యే నీయొక్క రసమును నింద్రుఁడు పానము చేయునో, ఆర్యమణదేవుతోఁ గలసి భగదేవుఁ డెద్దానిం ద్రావునో, యే సోమముతో మిత్రావరుణ దేవతల నిద్దఱిని మేము అభిముఖులం జేయుదుమో, యే రసముతో నింద్రుని మేము రక్షణముకొఱకుఁ బిలుచుచున్నామో, ఆ రసమును అభిషవించుచున్నాను అని.

పర్వత నారదులు ఋషులు-ఉష్ణిక్ఛంద-సోమదేవత.

౧౦౯౨. తం వస్నయా వసో మదాయ పునాన మభిగాయత। శిశుం న
హవ్యైః స్వదయన్త గూర్తిభిః॥

ఓ స్నేహితులారా! దేవతల మదముకొఱకు వడకట్టంబడుచున్న సోమమును గూర్చి గానము చేయుఁడు. ఆ యీ సోమమును, శిశువు నలంకారములతో క్షీరాదులతోను అలంరించునట్లు, హవిస్సులతో (అనఁగా దానిలోఁ గలుపవలసిన పాలు పెఱుగు మొదలగు పదార్థములతో) గలిపి రుచికలుగఁ జేయుఁడు.

౧౦౯౩. సంవత్స ఇవ మాతృభిరిన్ద్ర హిన్వా నో అధ్వరే। దేవావీర్మదో
మతిభిః పరిష్కృతః॥

కార్చబడుచున్న లేక పిండబడుచున్న సోమము ఉదకములతో, బాగుగా దూడతల్లులయిన మొదవులతో గూర్చునట్లు కలుపబడుచున్నది. అది మదము కలిగించునది, దేవతలను భోషించునది, స్తుతులచే నలంకరింపబడినది.

౧౦౮౫. అయం దక్షాయ సాధనోZయగ్ం శర్ధాయ వీతయే। అయం దేవేభ్యో మధుమత్తరః సుతః॥

ఈ సోమము బలము కొఱకు సాధనము అగుచున్నది. ఇది వృద్ధికొఱకు దేవతల భక్షణమునకై యగుచున్నది. అభిషవించిన యీ సోమము ఇంద్రాదులకు జాల మధురమయినది. లేక మదమును బాగుగా గలిగించునది యగుచున్నది.

ఋషి-అనుష్టుప్ఛంద-సోమదేవత.

౧౦౮౬. సోమాః పవన్త ఇన్దవోZస్మభ్యం గాతువిత్తమాః। మిత్రాస్నస్తనా అరేపసః స్వాధ్యః స్వర్విదః॥

బాగుగా మార్గమును గలిగించునట్టి, ప్రకాశించునట్టి, సోమములు (దేవతలకు) మిత్రములును అభిషవింపబడుచున్నవి, పాపములు లేనివి, మంచి ధ్యానము గలవి, స్వర్గమును బొందించునవి యగుచు మాకై ప్రవించుచున్నవి.

౧౦౮౭. తే పూతాసో విపశ్చితః సోమాసో దధ్యాశిరః। సూరాసో న దర్శతాసో జిగత్నవో ధ్రువా ధృతే॥

వడకట్టబడినవి, మేధావులును, వెలుగుతో గూర్చబడినవి, ఉదకమునందు జేరినవియును, స్థిరముగా (నీటిలో) నుండునవియు నగు సోమములు సూర్యులం బోలి (పాత్రమలందు) మెఱయుచున్నవి.

౧౦౯౭. సుష్వాణాసో వ్యద్రిభిశ్చితానాగో రధిత్వచి। ఇషమస్మభ్యమభితః
సమస్వర న్వసువిదం॥

ఎద్దుచర్మమువీఁద నుంచఁబడి, శిలలతో అభిషవింపఁబడుచున్నవి, ధనము లభింపఁజేయునవి, యగు నీ సోమములు మాకు నన్నమును బాగుగ నిచ్చుచున్నవి.

కుత్సఋషి-త్రిష్టుప్ఛంద-సోమదేవత.

౧౦౯౮. అయా పవా పవస్వైనా వసూని మాగ్ంశ్చత్స ఇాదో సరస్తి
ప్రధన్వా। బ్రధ్నశ్చిద్యస్య వాతో న జూతిం పురుమేధాశ్చిత్తకవే
నరం ధాత్॥

సోమమా! యీ ధారతో ఈ ధనములను గార్చుము. స్తుతించువారు పొందందగిన యుదకమునందుఁ గారుము. ఏ సోమము సిద్ధమయియుండ సూర్యుఁడుఁ గూడ వాయువువలె వేగమును అవలంబించునో, బహువిధ ప్రజ్ఞలుగల యింద్రుఁడుఁ గూడ (సోమమును) సిద్ధపఅచిన నాకు (కర్మ) నాయకుఁడైన పుత్రుని నిమ్మనో, యట్టి నీవు (కారుము అని పూర్వాన్వయము.)

౧౦౯౯. ఊతన ఏనా పవయా పవస్వాధి శ్రుతే శ్రవాయ్యస్య తీర్థే
షష్టిగ్ం సహస్రా నైగుతో వసూని వృక్షం న పక్వం ధూనవ
వ్రణాయ॥

సోమమా! మఱియు అందఱు వినందగిన, ప్రసిద్ధమయిన, మా యజ్ఞమంసు ఈ ధారతో నెక్కుడుగా స్రవించుము. శత్రువులను సంహరించునట్టి యీ సోమము

అరువది వేల ధనములను శత్రు జయముకొఱకు, (ఫలము కోరినవాడు) చెట్టును గదల్చునట్లు మాకై కదల్చునుగాక.

౧౦౯౦. మహీమే అస్య వృషనామ శూష్మే మాగంశ్చత్వో వా పృశనే వా
వధ్రయే అస్వాపయన్నిగుతః స్నేహయచ్చా పమిత్రాగ్ం అపాచితో
అచేతః॥

శత్రువులమీద (బాణములు) వర్షించుట, (వారిని) వంచుట, యను నీ రెండు గొప్పపనులు ఈ సోమమునకు సులభములు అయియున్నవి. ఏ రెండు పనులు గుఱ్ఱముల యుద్ధమందుగాని, బాహు యుద్ధమందుగాని, శత్రుహింస జేయుటలో సుఖమునలో అట్టి సోమము శత్రువులను నిద్రింపఁజేయును. (చంపునని తా॥) (శత్రువులను) బరువెత్తించుచు నో సోమమా! నీశత్రువుల నణంచుము. అట్లే యజ్ఞమును జేయని నాస్తికులను మావద్దనుండి దూరము చేయుము.

ఉత్తరార్చికమున సప్తమాధ్యాయ షష్ఠఖండము సంపూర్ణము.

———:o:———

౭ అధ్యాయము.

౭ ఖండము.

బన్ధుబుపిఙ్గద్విపదత్రిష్టుప్ఛంద-అగ్ని దేవత.

౧౦౯౧. అగ్నే త్వం నో అన్తమ ఉతత్రాతా శివో భువో వరూథ్యః॥

ఓ యగ్నీ! సేవింపంబగిన నీవుమాకు మిగుల సమీపమందుండువాఁడవుకమ్ము. మఱియు రక్షకుఁడవు సుఖము కలిగించువాఁడవు కమ్ము.

౧౦౯౩. వసురగ్నిర్వసు శ్రవా అచ్ఛా నక్షిద్యుమత్తమో రయిందాఃll

నివాసాధారమైన యగ్నీ! సర్వవ్యాపినైన నీవు మా కభిముఖుఁడవు కమ్ము. మిగుల కాంతిమంతుఁడవైన నీవు ధనమును మాకిమ్ము.

౧౦౯౪. తంత్వాశోచిష్ఠ దీదివఃసుమ్నాయ నూనమీమహే సఖిభ్యఃll

మిక్కిలి ప్రకాశము కలవాఁడవై దీపించు నో యగ్నీ! ఆ నిన్ను సుఖము కొఱకు, సమానఖ్యాతిగల పుత్రుల సుఖమునకై, యాచించుచున్నాము.

ఆత్థబుషి-ద్విపదత్రిష్టుప్ఛంద-విశ్వేదేవ దేవత.

౧౦౯౫. ఇమాను కం భువనా సీషధేమేంద్రశ్చ విశ్వేచ దేవాఃl

ఈ కనంబడుచున్న లోకములు శీఘ్రము వశపఱచుకొందుముగాక. లేక సమస్తభూతములు మాకు (కం=) సుఖమును గలుగఁజేయుఁగాక. ఇంద్రుఁడు సర్వదేవతలను ప్రీతితో నీయర్థమును సాధింతురుగాక. (అనఁగా కోరినట్లు ఫలము కలిగింతురని తా।)

౧౦౯౬. యజ్ఞంచ నస్తనూంచ ప్రజాంచాదిత్యైరిందర్సహా సీషధాతుll

మాయజ్ఞమును, మా శరీరమును, మా సంతానమును సర్వదేవతలతోఁ గూడిన యింద్రుఁడు సాధించుఁగాక. (రక్షించుఁగాకని తా।)

౧౦౯౭. ఆదిత్యైరిందర్సగణో మరుద్భిరస్మభ్యం భేషజా కరత్ll

మిత్రాది దేవతలతోను, మరుద్గణముతోను, గూడిన యింద్రుఁడు మాకు సౌఖ్యములను జేయుచుగాక. (రోగశాంతి నొనర్చుఁగాకని తా॥)

సంపాతఋషి-ద్విపదాత్రిష్టుప్ఛంద-ఉషోదేవత.

౧౦౯౭. ప్రైవోZచోఽపా

ఋత్విగ్యజమానులారా! మీరు సమీపమందు నింద్రుని బూజింపుఁడు.

నాలుగక్షరాల మంత్రము: ఋగ్వేదమందును గూడ నిట్లే "భద్రంనో అపివాతయ మనళ్" = ఒకే పాదము మంత్రము. ఇట్టివి మఱికొన్నియుఁ గలవు.

సామవేదోత్తరార్చికమున సప్తమ ఖండము సంపూర్ణము.

అధ్యాయమును సంపూర్ణము.

౯ అధ్యాయము.

౧ ఖండము.

అసిత దేవలులు ఋషులు-గాయత్రీచ్ఛంద-సోమదేవత.

౧౦౯౯. పరికావ్యమురశనేవ బ్రీవాణో దేవో దేవానాం జనిమా వివక్తి।
మహీవ్రీతః శుచిబన్ధుః పావకః పదావరాహో అభ్యేతి రేభన్॥

ఉశనఋషివలె స్తోత్రమును బలుకుచు స్తుతికర్త ఇంద్రాది దేవతల జన్మలను బాగుగాఁ జెప్పుచున్నాఁడు. అనేక కార్యములు చేయుచు దీపించుచున్నట్టి, పాపములను శుద్ధిచేయునట్టి, మంచిదినముగల సోమము (అనఁగా సోమము నభిషవించిన దినము శుభదినమని తాత్పర్యము) ధ్వనించుచుఁ బాత్రములందుఁ బ్రవేశించుచున్నది. లేక పందిపాదముతో నేల ద్రవ్వుచు ధ్వనించునట్లు, ధ్వనించుచున్నదని యర్థము వ్రాసిరి.

౧౦౯౯. పరిహ్వం సాస స్థపలా వగ్నుమచ్ఛామాదస్తం వృషగణా
అయాసుః। అజ్రోషిణం పవమానగం సఖాయో దుర్మషం
వాణం పరివసన్తి సాకం॥

హంసలు (శత్రువులచే బాధింపఁబడినట్లు) బాధింపఁబడుచు వృషగణులనెడు ఋషులు, శీఘ్రముగా నడచుచు చిదుకఁగొట్టునపుడు వినఁబడుచున్న యభిషవ ధ్వని కభిముఖముగా గృహమును (అనఁగా యజ్ఞశాల) ప్రవేశించుచున్నారు.

తరువాత సఖులైన స్తుతికర్తలు స్తుతింపఁదగినట్టి,ఇతరులకులొంగనట్టి,సోమమునుగూర్చి వాణమనే వాద్యమును గూడను వాయించుచున్నారు. (వాణము వీణవంటి యంత్రము)

౧౧౦౦. సమోజత ఉరుగాయస్యజూతిః వృథాక్రీడన్తం మితమేనగవః। పరి
ణసం కృణుతే తిగ్మశృఙ్గోదివా హరిదదృశే నక్తమృజ్రిః ॥

ఆ సోమము పలువురు స్తుతింపఁదగిన తన గమనము నంతరిక్షమందుఁ గూర్చుచున్నది. అనాయాసముగా విహరించుచున్న (అనఁగాఁ గమనించుచున్న) సోమమును, గమనించు నితరులెవరును మించలేరు. తీక్ష్ణమగు తేజస్సుగలదై, విస్తారమైన తేజస్సునుగలిగించుచున్నది. అంతరిక్షమందుఁ బ్రవర్తించుచున్న సోమము పగలు పచ్చనికాంతి గలదగుచుఁ బ్రకాశించుచున్నది. రాత్రి స్పష్టప్రకాశము కలదయి కనఁబడుచున్నది.

౧౧౦౧. పర్యస్వనాసోరథా ఇవార్వన్తోనశ్వివస్యవః। సోమాసో రాయే
అక్రముః ॥

అభిషవకాలమందుఁ బాత్రలలో ధ్వనించుచు సోమములు రథములవలెఁ గుఱ్ఱములవలె పరువిడుచు, శత్రువుల వద్దనుండి యన్నమును గోరుచు యాగకర్తలకు ధనము తెచ్చి యిచ్చుటకుఁ గమనించుచున్నవి.

౧౧౦౨. హిన్వానాసో రథా ఇవ దధన్విరే గభస్త్యోః। భరాసః కారిణామివ॥

యుద్ధమగుచోటికి రథములు పరువెత్తునట్లు యాగస్థలమునకుఁ బరువిడుచున్నట్టి సోమములు ఋత్విజులచేతులలో, మోతగాండ్ర చేతులలో మూటలు ధరింపఁబడునట్లు, ధరింపఁబడినవి.

౧౧౦౩. రాజానో న ప్రశస్తిభిః సోమాసో గోభిరంజతే। యజ్ఞో న సప్తభిర్ధాతృభిఃll

సోమములు స్తుతివాక్కులతో రాజులవలె, నేడ్డురు ఋత్విజులతో యాగము వలెను, గోరసములతో గూడుచున్నవి.

౧౧౦౪. పరిష్కృణ్వన్తి వేధసో మదాయ బర్హణాగిరా। మధ్వో అగ్రే దధిష్టనాll

అభిషవింపబడుచున్న సోమములు గొప్ప స్తుతివాక్కులతో గూడి మదము కొఱకు మధురరసధారతో నంతటఁ బ్రసరించుచున్నవి.

౧౧౦౫. అపానాసో వివస్వతో జన్వన్త ఉషసో భగం। సూరా అణ్వం వితన్వతేll

కాంతిమంతుఁడైన యింద్రునియొక్క పానమునకుఁ బయోగించుచున్నవి; ఉషస్సు యొక్క ప్రకాశమును బ్రేరణ చేయుచున్నవి, ప్రసరించుచున్నట్టియు నగు సోమములు (అభిషవ సమయమునఁ బాత్రలలో) ధ్వనించుచున్నవి.

౧౧౦౬. అపద్వారా మతీనాం ప్రత్నా ఋణ్వన్తి కారవః। వృష్ణో హరస ఆయవఃll

స్తుతికర్తలు, పురాతనులు, వర్షించు సోమమును గొనివచ్చువారు, నగు ఋత్విజులు యజ్ఞము యొక్క ద్వారములను దెఱచుచున్నారు.

౧౧౦౭. సమీచీనాస ఆశత హోతారః సప్తజానయః। పదమేకస్య పిప్రతఃll

యోగ్యులు, సమానజాతికలవారు, (బంధువని తా॥) సోమస్థానమును బూరించువారు, నగుచు నేడ్గురు హోతలు(=ఋత్విజులు) యజ్ఞమును నడుపుచున్నారు.

౧౧౦౨. నాభా నాభిం న ఆ దదే చక్షుషా సూర్యందృశే। కవేరప్యమా
ద్రుహే॥

యజ్ఞమునకు ముఖ్యమయిన సోమమును కంటితో సూర్యునిం జూచుటకు మా నాభి (=బొడ్డు) యందుఁ (బానముచేసి) యుంచుచున్నాను. కర్మకాధారమైన సోమముయొక్క తీగను బిండుచున్నాను.

౧౧౦౩. అభిప్రియం దివస్పద మధ్వర్యుభిర్గృహా హితం। సూరః పశ్యతి
చక్షసా॥

మంచి పరాక్రమవంతుఁడైన ఇంద్రుఁడు, దృష్టితో ప్రకాశించు తనకుం బ్రియమైనట్టి, ఋత్విజులచేత హృదయమందు నుంచఁబడినది, (ఋత్విజు లివ్వఁగా ఁదాను త్రాగినదని తా॥) యగు సోమమును ఎదురుగాఁ జూచుచున్నాఁడు.

ఉత్తరార్చికమున నష్టమాధ్యాయ ప్రథమ ఖండము సమాప్తము.

---

౯ అధ్యాయము.

౨ ఖండము.

జమదగ్ని, అసిత, దేవలులుఋషులు-గాయత్రీచ్ఛంద-సోమదేవత.

౧౧౧౦. అస్మగ్ర మిందవః పథా ధర్మన్నృతస్య సుశ్రియః విదానా అస్య
యోజనా॥

ఈ యజమానుఁడు చేసిన ఆయా యీ (దేవతలకు గల) సంబంధములను దెలియుచు, మంచి వసువ్రతములతో (పాలు పెరుగు మొదలగువానితో నని తా॥) గలిసినవయిన సోమములు కర్మయందు యాగముయొక్క మార్గము చేత హవిర్ధాని నుండి కారుచున్నవి.

౧౧౧౧. ప్రధారా మధో అగ్రియో మహీరపో వివాహతే। హవిర్హవిష్షు వర్ధ్యః॥

హవిస్సులలో స్తుతింపఁదగిన, హవిస్స్వరూపమయిన, యే సోమము గొప్పవయిన యుదకములయందుఁ బ్రవేశించుచున్నది. ఆ సోమముయొక్క ముఖ్యమయిన ధారలు కారుచున్నవి.

౧౧౧౨. ప్రయుజా వచో అగ్రియో వృషో అచిక్రదద్వనే। సదాస్మభి సత్యో అధ్వరః॥

హవిస్సులలో ముఖ్యమయిన సోమము యుక్తమయిన వాక్కులను జేయుచున్నది. (స్తుతివాక్కులను బుట్టించుచున్నదని తా॥) (కోర్కెలను) వర్షించునట్టి, సత్యమయినట్టి, హింస లేనట్టి, సోమముయజ్ఞగృహమున కెదురుగా నుంచినయుదకమందు ధ్వని చేయుచున్నది.

౧౧౧౩. పరియత్కావ్యా కవినర్మ్మా పునానో అర్షతి। స్వర్వాజీ సిషాసతి॥

కర్మలను సాధించునట్టి సోమము బలములను శోధించుచు, స్తోత్రములను ఎవుడు పొందుచున్నదో, యపుడు స్వర్గమందు బలవంతుఁడైన యింద్రుఁడు (యాగమునకు వచ్చుటకుఁ దన బలమును) బొందఁ నిశ్చయించుచున్నాఁడు.

౮౧౦౬. పవమానో అభిస్మృధో విశో రాజేవ సీదతి। యదీమృణ్వన్తి వేధసః॥

ఎపుడే సోమమును కర్మకర్తలు ప్రేరించుచున్నారో, యపుడు కారుచు నీ సోమము యాగమునకు విఘ్నముచేయు శత్రువులను నశింపఁజేసి నెదిరించు చున్నది.

౮౧౦౭. అవ్యావారే పరిప్రియో హరిర్వనేషు సీదతి। రేభో వనుష్యతే మతీ॥

ఆకుపచ్చనిరంగు గలట్టి, దేవతలకు ప్రియమయినట్టిదే యగు సోమము గొఱ్ఱెబొచ్చు వస్త్రమందు ఉంటున్నది. (అభిషవ సమయమున)ధ్వనించుచు స్తుతితో సేవింపఁబడుచున్నది.

౮౧౦౮. సవాయు మింద్ర మశ్వినా సాకం మదేన గచ్ఛతి। రణాయో అస్య ధర్మణా॥

ఏ యజమానుఁడు సోమముయొక్క కర్మలతో (కొనుట-పిండుట మొదలగు పనులతో) విహరించునో, ఆ యజమానుఁడు వాయువును, ఇంద్రుని, అశ్వినులను మదముతోఁగూడఁ బొందుచున్నాఁడు

౮౧౦౯. ఆ మిత్రే వరుణే భగే మధోర్మ పవత ఊర్మయః। విదానా అస్య శక్మభిః॥

ఏయజమానులు సిద్ధపఱిచిన సోమముయొక్క తరంగములు,మిత్రావరుణులను భగదేవునిగూర్చి ప్రవహించుచున్నవో, యీ యజమానులు ఈ సోమమును దెలి యుచు సుఖములతోఁ గూడుచున్నారు.

౧౧౧౪. అస్మభ్యగ్ం రోదసీ రయిం మధ్వో వాజస్య సాతయే। శ్రవో
వసూని సంజితం॥

ఓ ద్యావా పృథ్వులారా! మీరు (దేవతల) మదింపఁజేయు సోమయాగా
న్నముయొక్క లాభముకొఱకు మాకు ధనమును, అన్నమును, నివాసాధారములగు
పశ్వాదులను ఇండు.

౧౧౧౫. ఆత్తే దక్షం మయోభువం వహ్నిమద్యా వృణీమహే। పాత్నమా
పురుస్పృహం॥

ఓ సోమమా! మేము (యాగకర్తలని తా॥) నీ సంబంధమైనట్టి, సుఖము
గలిగించునట్టి, ధనాదులను ఇచ్చునట్టి, (శత్రువులనుండి) రక్షించునట్టి, పలువురు
కోరునట్టి, నీ బలమును ఈ యాగ దినమందు అభిముఖముగాఁ గోరుచున్నాము.

౧౧౧౬. ఆమన్ద్రీమా వరేణ్యమా విప్రమా మనీషిణం। పాత్నమా
పురుస్పృహం॥

ఓ సోమమా! మధురమయిన, అందఱు సేవింపఁదగిన, నిన్ను గోరు
చున్నాము మఱియు మేధావి యగునట్టి, స్తుతుల నొందినట్టి నిన్ను గోరుచున్నాము.
పలువురు కోరఁదగిన, అందఱికి రక్షకమయిన నిన్ను సేవించుచున్నాము.

౧౧౧౭. ఆరయిమా సుచేతునమా సుక్రతో తనూష్వా। పాత్నమా
పురుస్పృహం॥

మంచి ప్రజ్ఞలుకల యో సోమమా! నీ ధనమును మేము కూడఁబెట్టు

చున్నాము. మంచి జ్ఞానమును బొందుచున్నాము. మా పుత్రులయందు ధనమును, విజ్ఞానమును గలిగించుము. సర్వమును రక్షించునట్టి, యనేక యాగకర్తలు కోరునట్టి, నిన్ను సేవించుచున్నాము.

ఉత్తరార్చికమందు అష్టమ అధ్యాయ ద్వితీయ ఖండము సంపూర్ణము.

—◆●◆—

౮ అధ్యాయము.

3 ఖండము.

భరద్వాజఋషి-త్రిష్టుచ్ఛంద-వైశ్వానరాగ్ని దేవత.

౧౧౫౭ మూర్ధానందివో అరతిం పృథివ్యా వైశ్వానరమృత ఆజాతమగ్నిం।
కవిగ్ం సమ్రాజమతిథిం జనానా మాసన్నాత్రం జనయన్త దేవాః॥

ద్యులోకమునకు శిరస్సునంటివాఁడును, భూమికి గమనించువాఁడును, అధిపతియును, నరులందఱికిని సంబంధించినవాఁడును, యజ్ఞమునకు నభిముఖుఁగా (అరణులందు) బుట్టినవాఁడును, కర్మలను జరిపించు లేక ఆక్రమించినవాఁడును, బాగుగ ప్రకాశించువాఁడును, యాగకర్తలకు నతిథివలెఁ బూజనీయుఁడును, (దేవతలకు) నోరయి యున్నవాఁడు, (అనఁగా నితనిద్వారా హవిస్సులు భక్షింతురు కనుకనని తాత్పర్యము.) మాకు రక్షకుఁడు నయిన యగ్నిని స్తుతికర్తలు లేక ఋత్విజులు లేక దేవతలు పుట్టించిరి.

౧౧-౩. త్వాం విశ్వే అమృత జాయమానగ్ం శిశుం న దేవా అభిసంనవన్తే।
తవక్రతు భిరమృత మాయు ర్దైవ్యం వైశ్వానర యజ్ఞియం రక్షమాణాః॥

మరణము లేని యగ్నీ! స్తుతికర్తలు (అరణులలోనుండి) పుట్టిన కొమారుని వంటి నిన్ను స్తుతించుచున్నారు. లేక (దేవాః) కిరణములు, పుట్టిన నిన్ను తలిదండ్రి మొదలగువారు కొమారుని బొందినట్లు పొందినవి. ఎపుడు పాలించునట్టి ద్యులోక భూలోకముల మధ్యను దీపించుచున్నావో, అపుడు నీ కర్మలచేత దేవత్వమును (యజమానులు) పొందిరి.

౧౨-౪. నాభంయజ్ఞానాగ్ం సదనగ్ం రయీణాం మహో మహ్న మభిసం
నవన్త! వైశ్వానరగ్ం రథ్య మధ్వరాణాం యజ్ఞస్య కేతుం జన
యన్త దేవాః॥

యాగములకుం బ్రధానమయిన, ధనములకుం జోటైన, మహానుభావుండయిన, హావీరములు చేయు స్థానమయిన, లేక ఉదకముల ధారలకుం జోటైన (వైద్యుతాగ్నియని తా.) యగ్నిని (స్తుతికర్తలు) స్తుతించుచున్నారు. సర్వనరులకు సంబంధించిన యాగములకు రథికుండు (అనఁగా నడిపించువాఁడని తా.) యజ్ఞమును బ్రకటించువాఁడు నగు నగ్నిని దేవతలు (మథించి) పుట్టించిరి. (దేవాఃస్తుతికర్తలు-దేవతలు-ఋత్విజులు-కిరణములు-అని నానార్థములు కలవు. సందర్భము ననుసరించి చూచుకొనవలెను.)

యజతఋషి-గాయత్రీచ్ఛంద-మిత్రావరుణ దేవత.

౧౧-౫. పరివో మిత్రాయ గాయత వరుణాయ విపాగిరా। మహీక్షతా
వృతం బృహత్॥

(ఓ మా ఋత్విజులారా!) మీరు మిత్రుని కొఱకు, వరుణుని కొఱకును వ్యాపించిన వాక్కుతో స్తుతి చేయుడు. అధికబలముగల మిత్రావరుణులారా! గొప్పదయిన యాగమును గూర్చి రండు.

౧౧౩౬. సమ్రాజా యూ ఘృతయోనీ మిత్రశ్చోభా వరుణశ్చ! దేవా
దేవేషు ప్రశస్తా॥

సర్వమునకుఁ బ్రభులయినవారు, ఉపకారమును బుట్టించువారు, ప్రకాశించువారు, దేవతలలోఁ బ్రశస్తులు నగు మిత్రావరుణుల నిద్దఱిని స్తుతించుదు. (అని పూర్వ మంత్రములోని కన్వాయము.)

౧౧౩౭. తా న శ్నక్తం పార్థివస్య మహో రాయో దివ్యస్య। మహి వాం
క్షత్రం దేవేషు॥

ఆ దేవత లిద్దఱును పృథివీ సంబంధమైన ద్యులోకమందుఁ బుట్టిన గొప్ప ధనము నిచ్చుటకు సమర్థులు. ఓ దేవతలారా! మీ యిద్దఱియొక్క పూజ్యమయిన, దేవతలలోఁ బ్రసిద్ధమయిన, బలమును స్తుతించుచున్నాము.

వధూచ్ఛందఋషి-గాయత్రీచ్ఛంద-ఇంద్రదేవత.

౧౧౩౮. ఇంద్రాయాహి చిత్రభానో సుతా ఇమే త్వయవ॥ అణ్వీభిస్తనా
పూతాస॥

విచిత్రకిరణములుకల యింద్రా! యీ కర్మవద్దకు రమ్ము. అభిషవించిన యీ సోమములు నిన్ను గోరుచున్నవి. ఋత్విజుల ప్రేళ్ళతో నభిషవించిన ఆ సోమములు నిత్యము పవిత్రములు (అనఁగా దశాపవిత్రమను వస్త్రమందు వడకట్టఁబడినవి కనుక.)

౧౧౩౯. ఇంద్రాయాహి ధియేషితో విప్రజూతః సుతావతః। ఉపబ్రహ్మాణి వాఘతః॥

ఓ యింద్రా! మా బుద్ధిచేతఁ బొందఁబడినట్టి, యితర ఋత్విజులచేతఁ బ్రేరింపఁబడినట్టి, నీవు సోమము నభిషవించి సిద్ధపఱచిన ఋత్విజునియొక్క స్తోత్రములను బొందుటకు రమ్ము.

౧౧౩౦. ఇంద్రాయాహి తూతుజాన ఉపబ్రహ్మాణి హరివః। సుత ఏధిష్వ నశ్చనః॥

హరి యను నశ్వములు కల యింద్రా! త్వర కలవాఁడవగుచు స్తోత్రములను స్వీకరించుటకు రమ్ము. వచ్చి యీ సోమాభిషవకర్మయందు మా యన్నమును స్వీకరింపుము. (=పుచ్చుకొనుము.)

భరద్వాజఋషి-గాయత్రీచ్ఛంద-ఇంద్రాగ్నిదేవత.

౧౧౩౧. తమీడిష్వ యో అర్చిషా వనా విశ్వా పరిష్వజత్। కృష్ణా కృణోతి జిహ్వయా॥

ఓ స్తుతికర్తా! నీవు అగ్నిని స్తుతించుము. ఏ యగ్ని జ్వాలారూపమయిన కాంతితో నరణ్యముల నన్నిటిని యంతటను ఱట్టుకొనుచున్నది. ఎవఁడా వనములను జిహ్వారూపమయిన మంటతో దహించి నల్లవానింగా నొనర్చుచున్నాడో, ఆ యగ్ని యని పూర్వాన్వయములు.

౧౧౩౨. యదిద్ధ ఆసివాసతి సమ్నమింద్రస్య మర్త్యః। ద్యుమ్నాయ సుత రాధసే॥

ఏ మనుష్యుఁడు మండుచున్న అగ్నియందు సుఖకరమయిన హవిస్సును ఇంద్రునికొఱకు నిచ్చుచున్నాఁడో, ఆ మనుష్యునియొక్క చక్కని యన్నమును సుఖముగా సంపాదించు నుదకములను, (అనఁగా వర్షమని తా॥) ఇంద్రుఁడు చేయుచున్నాఁడు.

౧౧౩౩. తాసో వాజవతీరిష ఆశూన్పి పృతమర్వతః। ఏందగ్నిం చ
వోఢవే॥

ఓ యింద్రాగ్నులారా! ఆ మీ యిద్దఱు అన్నము కల వర్షములను లేక బలముగల యన్నములను వేగము నడచు గుఱ్ఱములను ఇంద్రునకు నగ్నికి సర్వత్ర హవిస్సుల నందించుటకుగా మాకు నిండు.

ఉత్తరార్చికమునందు అష్టమాధ్యాయ తృతీయ ఖండముసంపూర్ణము.

———:o:———

౮ అధ్యాయము.

౯ ఖండము.

సికతానివారి ఋషిగణము-ఋషి-జగతీచ్ఛంద-ఇంద్ర దేవత.

౧౧౩౪. పోఅయాసి దిందురిందస్య నిషృతగం సఖా సఖ్యుర్న ప్రమి
నాతి సంగిరం। మర్య ఇవ యువతిభిః సమర్షతి సోమ కలశే
శత యామనా పథా॥

సోమము సంస్కరించిన ఇంద్రుని స్థానమును (అనఁగా నుదరమని తా॥) చేరుచున్నది. అట్లుచేరి స్నేహితుని వంటిదయి తనస్నేహితుఁడైన యింద్రుని కడుపును బాధింపదు. మనుష్యుఁడు స్త్రీలతోఁ గూడినట్లు ఈ సోమముకూడ తనతోఁ గలిసిన యుదకములతోఁగూడుచున్నది. తర్వాత నూఱుసందులుగల దశాపవిత్రమను వస్త్రములోనుండి కలశములోఁబడుచున్నది.

౧౧౩౫. ప॒రి॑ ధీ॒యో॑ మం॒ద్రియు॑వో వి॒పన్యవ॑ ప॒నస్యవ॑ సంవర॒ణేష్వ॑క్రముగ్।
హ॒రిం క్రీ॑డ॒న్త మ॒భ్యనూ॑ష॒ తస్తు॑భో॒ఽభి ధే॒నవ॑ ప॒యసే॑ ద॒సిశ్ర॑యుః॥

ఓ సోమములారా! మీయందు ధ్యానముంచినవారు, మదము కలిగించు ధ్వనిని గోరుచున్నవారు, స్తుతిని గోరుచున్నవారు నగు స్తుతికర్తలు చాపలుపరిచియున్న యాగ గృహాములందుఁ బ్రారంభించుచున్నారు. (అభిషవమును బ్రారంభించుచున్నారని తా॥) స్తుతికర్తలు ఆకుపచ్చనిరంగుగల్గి యాటలాడునట్లు ఎగిరిపడుచున్న సోమమును స్తుతించుచున్నారు. పాడియావులుకూడఁ దమ పాలతోనే యీ సోమము నుద్దేశించి పూర్తిగాఁగలియుచున్నది.

౧౧౩౬. ఆన॑ సో॒మ సం॒వతం॑ పి॒ప్యుషీ॑మి॒షమి॑న్దో॒ పవ॑స్వ॒ పవ॑మాన
ఊ॒ర్మిణా॑। యా నో॑ దో॒హ॑తే తి॒రహ॑న్న సశ్చ॒షీ క్షు॒మద్వా॑జివ॒
న్ను॒ధుమ॑త్సువీ॒ర్యం॑॥

ఓ సోమమా! వడకట్టఁబడుచున్న నీవు సంపాదింపఁబడినది, అధికమైనది యగు నన్నమును నీ రసముతోనిమ్ము. ప్రతిమూఁడు సవనములందు (సవన=యాగములో ప్రాతర్మధ్యాహ్న సాయంకాలములంజేయు కర్మలు) ఆటంక మేమియుంగలిగింపనిదై (అనఁగా మాతోనే యాగములు నిలిచిపోకుండ) అంతటను బ్రసిద్ధుఁడైన

బలవంతుఁడై మాధుర్యముగల మంచి వీరుఁడైన, పుత్రుని బుట్టించునో (ఆయన్న ముని స్తుత్యము)

పురుహన్మఋషి-బృహతీచ్ఛంద-ఇంద్రదేవత.

౧౧౩౭. నకిష్టం కర్మణా నశద్యశ్చకార సదావృధం। ఇంద్రంన యజ్ఞైర్విశ్వ
గూర్త మృభ్వస మధృష్టం ధృష్ణుమోజసా॥

ఎల్లపుడు వృద్ధినందునట్టి, అందఱును స్తుతించునట్టి, మహాత్ముఁడగునట్టి, తనబలముచేత శత్రువులకు లొంగనివాఁడు, శత్రువులం దిరస్కరించువాఁడు నగు నింద్రుని యే నరుఁడు అనుకూలమయినవానింగా యజ్ఞకర్మలతోఁజేయునో, అట్టి వానిని యితరుఁడెవఁడును తనహింసాదికర్మతో నెదిరింపఁజాలఁడు.

౧౧౩౮. ఏషాఢ ముగ్రం పృతనాసు సాసహిం యస్మిన్మహీ రురుజ్రియ:।
సంధేనవో జాయమానే అనోనవు ర్ద్యావ: క్షామారనోనువు:॥

సహింపరానట్టి, భయంకరమైనట్టి, శత్రుసేనలనోర్చునట్టి, యింద్రుని (స్తుతించుచున్నాను.) ఏ యింద్రుఁడు పుట్టుచుండఁగా బఱ్ఱెలు గోవులు (మేఁకలుకూడ) మిగుల స్తుతించినవో, ద్యులోకవాసులు, భూలోకవాసులునుగూడ స్తుతించిరో, ఆ యింద్రుఁడని పూర్వాన్వయము.)

సామవేదమునందష్టమాధ్యాయ చతుర్థఖండము సంపూర్ణము

—:(౭):—

౮ అధ్యాయము.

౫ ఖండము.

నారదఋషి-ఉష్ణిక్ఛంద-సోమదేవత.

౧౧౯. సఖాయ ఆనిషీదత పునానాయ ప్రగాయత శిశుంన యజ్ఞైః పరి
భూషతశ్రియే॥

ఓ సఖులారా! (అనఁగాస్తుతికర్తలు-ఋత్విజులును) కూర్చుండుడు. వడకట్టం బడుచున్న సోమముకొఱకు గానము బాగుగాఁజేయుఁడు స్తుతింపఁబడిన సోమమును హవిస్సులతో శోభకొఱకు (పాలు పెఱుగు మొదలగునవికలుపుఁడనితా॥) శిశువును (తలిదండ్రులు ఆభరణాదులతో) నలంకరించునట్లు అలంకరించుము.

౧౧౦. సమీవత్సం నమాతృభిః సృజతా గయసాధనం। దేవావ్యామద
మభి ద్విశవసం॥

ఓ ఋత్విజులారా! గృహమునకు సాధనమైనట్టి, దేవతల రక్షించునట్టి, మద మును గలిగించునట్టి, కెట్టించిన వేగముకలట్టి, యీ సోమమును, దూడను దమ తల్లులతోఁ జేర్చునట్లు, (పాలు పెగుఱు మొదలగు) వాటితోఁ గలుపుఁడు.

౧౧౧. పునాతా దక్షసాధనం యథా శర్ధాయ వీతయే। యథామిత్రాయ
వరుణాయ శంతమం॥

బలమునకు సాధనమైన సోమమును వడకట్టుఁడు. వేగముకొఱకు, దేవతల

పానము కొఱకు, మిత్రుని కొఱకు, వరుణుని కొఱకు మిగుల సుఖకరమైనదానింగా (పవిత్రమందు) వడకట్టుడు.

ఐశ్వర్య-అగ్న్యధీషణ్యాఋషి-ద్విపదాచ్ఛంద-సోమదేవత.- - - - ద్విపదము.

౧౧౬౭ పరీవాజ్యక్షాఃసహస్రధారస్తిరఃపవిత్రంపవారమవ్యం॥

బలముకలది, అనేకధారలు కలది, యగు సోమము గొఱ్ఱెబొచ్చు వస్త్రమును దాటి వివిధముగాఁ గారుచున్నది.

౧౧౬౮. సవాజ్యరక్షాఃసహస్రరేతాఅద్భిర్మృజానోగోభిఃశ్రీణానః॥

అనేకోదకములు కలది, (వసతీ వగీ అనెడు) నుదకములతో శుద్ధిచేయఁబడినది, ఆవుపాలు మొదలగువాటితోఁ గూర్పఁబడినది, యగు సోమము కారుచున్నది.

౧౧౬౯. ప్రసోమయాహింద్రస్యకుక్షానృభిర్యేమానోఅద్రిభిస్సుతఃll

ఓ సోమమా! ఋత్విజులచేత నియమింపంబడి శిలలతోఁ బిండఁబడి, యింద్రుని కుక్షియగు కలశమందు బాగుగాఁ ప్రవేశించుము.

(వారుణీ) భృగు-జమదగ్నిఋషి-గాయత్రీచ్ఛంద-సోమదేవత.

౧౧౭౦. యే సోమాసఃపరావతియేఅర్వావతిసున్విరేయేవాదఃశర్యణావతిll

ఓ సోమములారా! దూరదేశమందుఁగాని, సమీపస్థలమందుఁగాని అభిషవింపఁబడునపుడు లేక శర్యణావతియను సరస్సునందలివిశాని యగు నేయే సోమ

ములు కలవో, యేవి యింద్రునికొరకు నభిషవింపఁబడుచున్నవో, యవన్నియు మా కోరిక సఫలము చేయుఁగాక.

౧౧౪౬. య ఆర్జీకేషు కృత్వసు యే మధ్యే పస్త్యానాం। యేవా జనేషు పఞ్చసు॥

ఏ సోమములు ఆర్జీకదేశములందు (=దూర దేశములు) ఏవి కృత్వానదేశములందు, నదుల సమీపములందు, నే సోమము లభిషవింపఁబడుచున్నవో, (ఆయా చోట్ల ఋషుల యాగములు చేతుగనుక అట్లు చెప్పఁబడె. (మఱియు నిషాదులయిదవజాతిగాఁగల నాల్గుజాతులవారియందును, ఏ సోమము లభిషవింపఁబడుచున్నవోఅవి మా యభీష్టము సఫలము చేయుంగాక.

౧౧౪౭. తేనోవృష్టిం దివస్పరి పవస్తమా సువీర్యం। స్వానాదేవాస ఇన్దవః॥

అక్కడక్కడ నభిషవింపఁబడుచున్న, ప్రకాశించుచున్న, పాత్రలందుఁ గారుచున్న, ఆయా సోమములు మాకు సూర్యునినుండి వర్షమును, మంచి వీర్యవంతుఁడయిన కొమాయని, లేక ధనమును, బొందించుఁగాక.

ఉత్తరార్చికమునందు అష్టమాధ్యాయ పంచమ ఖండము సమాప్తము.

౯ అధ్యాయము.

౬ ఖండము.

వత్సఋషి-గాయత్రీచ్ఛంద-అగ్నిదేవత.

౧౧౪౮. ఆతేవత్సో మనో యమత్పరమాచ్చిత్సధస్థాత్। అగ్నే త్వాం
కామయే గిరా॥

ఓ యగ్నీ! వత్సఋషి నీ మనస్సును ఉన్నతమైన ద్యులోకమునుండి నిన్ను గోరుచున్న స్తుతివాక్కుతో నాకర్షించెను.

౧౧౪౯. పురుత్రాహి సదృఙసి దిశో విశ్వా అనుప్రభుః। సమత్సుత్వా
హవామహే॥

ఓ యగ్నీ! అనేక స్థలములందు నీవు సమానదృష్టికలవాఁడవగుచున్నావు. సర్వదిక్కులకుఁ బ్రభువవు అగుదువు. నిన్ను యుద్ధములందు రక్షణకొఱకుఁ బిలుచుచున్నాము.

౧౧౫౦. సమత్స్వగ్నిభవసే వాజయన్నో హవామహే। వాజేషు చిత్రరాధసం॥

యుద్ధములందు బలముంగోరుచున్న మేము రక్షణకొఱకు యుద్ధములందు ధనముం గూడఁబెట్టు నగ్నిని బిలుచుచున్నాము. (స్తుతించు, లేక ప్రార్థించుచు)

నృమేధర్షి-గాయత్రీచ్ఛంద-ఇంద్రదేవత.

౧౧౫౧. త్వం న ఇంద్రా భర ఓజో నృమ్ణాగ్ం శతక్రతో విచర్షణే। ఆవీరం
పృతనాసహం॥

బహు కర్మలాచరించునట్టి, సర్వముం జూచునట్టి యిందా్రి! నీవు మాకు బలమును ధనమును దెచ్చిపెట్టుము. వీర్యముగలట్టి, సేనల నోర్చునట్టి, నిన్ను బ్రార్థించుచున్నాము

౧౧౫౨. త్వాగ్ం హినః పితావసో త్వం మాతా శతక్రతో బభూవిథ
అధాతే సుమ్నమీమహే॥

నివాసమును గలిగించునట్టి, బహుకర్మ లాచరించునట్టి, యింద్రా! నీవు మాకుం దండ్రివి (తండ్రివలె రక్షింతునని) అగుచున్నావు. తల్లివలె నాధార మగుచున్నావు. మేము నీ యొక్క సుఖమును గోరుచున్నాము.

౧౧౫౩. త్వాగ్ం శుష్మిన్పురుహూత వాజయన్తముప బ్రువే సహస్కృతం
సనోరాస్వ సువీర్యం॥

బలముతోఁ గూడినట్టి, (స్తుతికర్తలచే) బలము కలిగింపఁబడినట్టి, పలువుర చేతఁ బిలువంబడునట్టి యిందా్రి! బలమును గోరుచున్న నిన్ను స్తుతించుచున్నాను. అట్టి నీవు మాకు మంచి వీర్యవంతమైన ధనము నివ్వుము.

భౌమ-అత్రిఋషి-అనుష్టుప్ఛంద-ఇంద్రదేవత.

౧౧౫౪. యదింద్ర చిత్ర మిహ నాస్తి త్వాదాతమద్రివః। రాధస్తన్నో విదద్వస ఉభయాహస్త్యా భర॥

వజ్రాయుధధారివి, కోరఁదగినవాఁడవు నగు నింద్రా! నీ వివ్వఁదగిన ధనము నాకీ లోకమునందు లేదు. ధనమును బొందియున్నవాఁడా! రెండు చేతుల తోను మా కివ్వవలసిన ఆ ధనమును దెచ్చి యిమ్ము.

౧౧౫౫. యన్నన్యసే వశేణ్యమింద్ర ద్యుక్షం తదాభర। విద్యామ తస్యతే
వయమ కూపారస్య దావనః॥

ఇంద్రా! యే యన్నమును శ్రేష్ఠమయిన దానింగాఁ దలఁతువో, దాని నిమ్ము. నీ వారలమగు మేము హద్ద మిగిలినట్టి అట్టి దానమునకు పాత్రుల మగుదుముగాక. (పొందుదుమని తా॥)

౧౧౫౬. యత్తే దిక్షు ప్రరాధ్యం అస్తి శ్రుతం బృహత్ తేన దృఢా
బిదద్రివ వాజందర్షీ-సాతయే॥

ఓ యింద్రా! దిక్కులయందు స్తుతింపఁదగినదై, వినఁబడుచున్న నీ గొప్ప మనస్సు ఏది కలదో, ఆ మనస్సుతో నో వజ్రాయుధధారీ దృఢమయిన యన్నమును మా లాభమునకు నిచ్చుచున్నావు.

ఇట్లు సామవేద ఉత్తరార్చికమున అష్టమాధ్యాయమును,
ఆరవఖండమును ముగిసెను.

౯ అధ్యాయము.

౧ ఖండము.

ప్రతిదన్యబుషి-త్రిష్టుచ్ఛంద-సోమదేవతే.

౧౨ ౩ ౧ ౨౩ ౧ ౨ ౩౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
గగఋ౭. శిశుం జజ్ఞానగ్ం హర్యతం మృజన్తి శుమ్భన్తి విప్రంమరుతో గణేన
౩ ౨ ౩ ౧ ౨ర ౩ ౧ ౨ర ౩ ౨ ౩ ౧ ౨ ౩
కవిగీర్భిర్య కావ్యే కవిర్య సతోసమః పవిత్ర మత్యేతి రేభన్॥

శిశువువలె నున్న, అపుడే పుట్టుచున్నట్టి, యండఱుఁ గోరఁ దగినట్టి, సోమమును మరుత్తులు (వాయువులు) శుద్ధి చేయుచున్నవి. మేధావి యగు సోమమును తమగణము (=సమూహము. వాయువు లేదు.) చేత అలంకరించుచున్నవి. పజ్ఞాశాలి యగు సోమము కర్మవంతమై, ధ్వనించుచున్నదై, స్తోత్రములతో ధ్వనించుచు పవిత్రమును దాటు చున్నది. (వడపోత వస్త్రములో నుండి క్రిందికిఁ గారుచున్నదని తాత్పర్యము.

౧౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
గగఋ౮. ఋషిమనాయ ఋషికృత్స్వర్ణాః సహస్రనీథః పదవీః కవీనాం।
౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ర ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨
తృతీయం ధామ మహిషస్య సిషాసం త్సోమో విరాజ మనురాజ
౩ ౨
తిష్టుప్॥

సర్వమునుదెలియు మనస్సు గల వాఁడు గనుకనే యన్నిటిం జూచు నట్టి, సూర్యునింబొంది యున్నట్టి, పలువురచే స్తుతింపఁబడునట్టి, కవుల పోరపాట్లను సవరించు నట్టి యాసోమము ఏది కలదో యది గొప్పదియగుచు (బ్రకాశించుచున్న, యింద్రుని ద్యులోకమును బొంద గోరుచున్నదై ప్రకాశింపఁజేయుచున్నది.

౧౧౫౯. చమూషద్యనః శకునో బిభృత్వా గోవిన్ద్రప్ప ఆయుధాని బిభ్ర
ఆపామూర్మిగ్ం సచమానః సముద్రం తురీయంధామ మహిషోవివక్తి॥

పానపాత్రలు లేక ఆధిషవణఫలకములలోనుండునది, స్తుతింపఁదగినది, శక్తినిగలిగించునది, పాత్రలందు విహరించుచున్నది, (యాగకర్తలకు) గోవులనుసంపాదించునది, ఉదకములను బట్టుకొనుచుఁగార్చుచున్నది, అంతరిక్షమునావరించినది, గొప్పదియగు నేసోమము కలదో, అది నాల్గవస్థానమును (అనగాఁ జంద్రుని) బొందుచున్నది.

అసిత-దేవలులు ఋషులు-గాయత్రీచ్ఛంద-సోమదేవత.

౧౧౬౦ ఏతే సోమా అభిప్రియ మింద్రస్య కామమక్షరన్। వర్ధన్తో
అస్యవీర్యం॥

ఈ యభిషవించిన సోమములు ఇంద్రునియొక్క శక్తిని వృద్ధిచేయుచు నింద్రుఁడు కోరుచున్న ప్రియమైన రసమును వర్షించుచున్నవి

౧౧౬౧ పునానాసశ్చమూషదో గచ్ఛన్తో వాయుమశ్వినా। తేనోధత్త సువీర్యం॥

అభిషవింపఁబడుచున్న సోమములారా! పాత్రలలోను ప్రవేశించుచు, వాయువును అశ్వినులను బొందుచు, మీరు మాకు మంచి వీర్యమును ఇండు.

౧౧౬౨. ఇంద్రస్య సోమ రాధసే పునానో హార్ది చోదయ। దేవానాం
యోనిమాసదం॥

ఓ సోమమా! అభిషవింపఁబడుచున్న నీవు ఇంద్రుని యారాధనకొఱకు

హృదయ స్థానమును బంపును. (అనఁగాఁ గోరుమని తా.) నేను దేవతల స్థాన మయిన స్వర్గమును బొందితిని. లేక యాగశాలను బొందితిని.

౧౧౬౩. మృజన్తి త్వా దశక్షిపో హిన్వన్తి సప్తధీతయః। అమాదిషుః॥ అను విప్రా

సోమమా! నిన్ను పదివ్రేళ్ళు శుద్ధిచేయుచున్నవి. (ముందుగా వ్రేళ్ళతోఁ దుడిచినారని తా॥) తర్వాత నేడ్గురు ఋత్విజులును నిన్ను (వారి వారి పనులతో) సంతసింపఁ జేసిరి. అట్లు మేధావులైన స్తుతికర్తలుకూడ నిన్ను ఘ్నాపఁచుచున్నారు.

౧౧౬౪. దేవేభ్యస్త్వా మదాయకగ్ం సృజాన మతిమేష్యః। సంగోభిర్వాసయామసి॥

సోమమా! సుఖస్వరూపవయిన నిన్ను దేవతలు మదముకొఱకు గొఱ్ఱె బొచ్చు వస్త్రము నతిక్రమించినదానవై యుండ నావు పాలతోఁ గూర్చుచున్నాము.

౧౧౬౫. పునానః కలశేష్వా వస్త్రాణ్యరుషో హరిః। పరిగవ్యా న్యవ్యత॥

అభిషవింపఁబడుచున్న, ద్రోణకలశములందుఁబోయఁబడుచున్న, ప్రకాశించు చున్న, ఆకుపచ్చని రంగుగల సోమము గో సంబంధములయిన క్షీరాదులను, నట్టి వస్త్రములను, దనచుట్టు కప్పుకొనుచున్నది.

౧౧౬౬. మఘోన ఆపవస్వ నో జహి విశ్వా అపద్విషః। ఇన్దో సఖాయమా విశ॥

ఓ సోమమా! ధనవంతులమగు మా కభిముఖముగాఁ గారుము. సమస్త శత్రువులనుజంపుము. మిత్రుఁడైన యీంద్రునిలోఁ బ్రవేశించుము.

౧౧౬౭. నృచక్షసం త్వా వయమింద్ర పీతగ్ం స్వర్విదం। భక్షీమహి ప్రజా మిషం॥

సోమమా! నరులను జూచుచున్న, సర్వము నెఱింగిన యింద్రుని పానమువ కుపయోగించిన నీవల్ల పుత్రాది సంపదను, అన్నమును, మేము అనుభవింతును గాక.

౧౧౬౮. వృష్టిం దివః పరి స్రవ ద్యుమ్నం పృథివ్యా అధి। సహో న స్నోమ పృత్సుధాః॥

సోమమా! నీవు ద్యులోకమునుండి వర్షమును అంతటను కురియించును. భూమివిూద నన్నమును (అనగా సస్యమును) బుట్టించుము. యుద్ధములందు మాకు బలమునుఁ గలిగింపుము

ఉత్తరార్చిక నవమాధ్యాయ ప్రథమ ఖండము సంపూర్ణము.

———:o:———

౯ అధ్యాయము.

౩ ఖండము.

అసిత-దేవలులుఋషులు-గాయత్రిచ్ఛంద-సోమదేవత.

౧౧౬౯. సోమః పునానో అర్షతి సహస్రధారో అత్యవిః। వాయోరింద్రస్య నిష్కృతం॥

ఈ యభిషవింపఁబడుచున్న సోమము, అనేక ధారలు కలిగి, గొఱ్ఱెబొచ్చు వస్త్రము నతిక్రమించి వాయువుయొక్క, యింద్రుని యొక్క, పానము కొఱకు సంస్కరించిన పాత్రమునఁ జేరుచున్నది.

౧౧౭౦. ౩౨ ౩ ౧౨౩౧ ౨౪ ౩ ౨౩౧౨
పవమాన మవస్యవో విప్రమభిప్రగాయత సుష్వాణం దేవవీతయే॥

రక్షణమును గోరిన ఋత్విజులారా! పవిత్రతను గలిగించునది, దేవతలకుఁ బ్రియమైనది, దేవతల భక్షణము కొఱ కభిషవింపఁబడుచున్నది, యగు సోమమును అభిముఖముగా స్తుతించుఁడు.

౧౧౭౧. ౩౨౩ ౧౨ ౩ ౧ ౨ ౩౧౨ ౩ ౨౩౧౨
పవస్వే వాజసాతయే సోమ సహస్రపాజసం। గృణానో దేవవీతయే॥

సోమములు అధిక బలము నిచ్చునవి, స్తుతింపఁబడుచున్నవి, యగుచు యాగము కొఱకు, అన్నలాభము కొఱకు, నభిషవింపఁబడుచున్నవి.

౧౧౭౨. ౩౨౩ ౧౨ ౩ ౧౨ ౩౧ ౨౪ ౩౧ ౨ ౩౧ ౨
ఉతనోవాజ సాతయే పవస్వ బృహతీరిషం। ద్యుమదిందో సువీర్యం॥

సోమమా! దీపించునట్టి, మంచి వీర్యము గలట్టి, దానవగుచు మా యుద్ధములకు గొప్ప యన్నధారలను గూర్చుము.

౧౧౭౩. ౧౨ ౩.౨ఊ ౩౨ ౩౧౨ ౩ ౧౨ ౨ ౩౧ ౨
అత్యా హి యూనా నహేతృభిరసృగ్రం వాజసాతయే। వి వారమవ్య
౩ ౧౨
మాశవః॥

యుద్ధమునకై ప్రేరింపఁబడుచున్న గుఱ్ఱములవలె శీఘ్రము హోతలచేతను పిండఁబడుచు, సోమములు పరువు లిడుచున్నవి. అన్నలాభము కొఱకు గొఱ్ఱెబొచ్చుతో నల్లిన వస్త్రము దాటి కారుచున్నవి.

౧౧౭౪. తేనస్సహస్రిణగ్ం రయిం పవన్తామా సువీర్యం। స్వానాదేవాస ఇందవః॥

పోమములు అభిషవింపఁబడుచుఁ బ్రకాశించుచు, మాకు వేలకొలఁది ధన మును మంచి వీర్యమును ఇచ్చునుగాక.

౧౧౭౫. వాశ్రా అర్షన్తీందవో zభి వత్సం నమాతరః। దధన్విరే గభస్త్యోః॥

అరచుచున్న తల్లులు దూడనుగూర్చి యభిముఖములై వచ్చునట్లు, సోమ ములు ధ్వనించుచుఁ నెదురుగా వచ్చుచున్నవి. అవి బాహువ్రులందు ధరింపఁబడు చున్నవి.

౧౧౭౬. జుష్ట ఇంద్రాయ మత్సరఘ పవమానః కనిక్రదత్। విశ్వా అపద్విషో జహి॥

సోమము ఇంద్రునకు సరిపడినంతగాఁ ద్రుప్తిని గలిగించు నదయ్యెను. ధ్వనించుచున్న సోమమా! సర్వ శత్రువులను జయింపుము లేక చంపుము.

౧౧౭౭. అపఘ్నన్తో అరావ్ణః పవమానాఃస్వర్దృశః। యోనావృతస్య సీదత॥

ఓ సోమములారా! దానములు చేయని యాగకర్తలను జంపుచు, సర్వ మును జూచుచున్న, మీరు యాగస్థానమందుఁ గూర్చుండుఁడు. (ఉండుఁ డని తా.)

ఉత్తరార్చిక నవమాధ్యాయ ద్వితీయ ఖండ సమాప్తము

—:o:—

౯ అధ్యాయము.

3 ఖండము.

అసిత-దేవలులుఋషులు-గాయత్రీచ్ఛంద-సోమదేవత.

౧౧౭౮. సోమా అస్మ్రగ్ర మిన్దవః సుతా ఋతస్య ధారయా। ఇంద్రాయ మధుమత్తమాः॥

యాగమునకై యభిషవించిన, మిగులఁ దియ్యనయిన, సోమములు ఇంద్రుని కొఱకు ధారతోఁ గారుచున్నవి.

౧౧౭౯. అభి విప్రా అనూషత గావో వత్సం న ధేనవः। ఇంద్రగ్ం సోమస్య పీతయే॥

మేధావులయినవారు సోమపానము కొఱకు నింద్రుని కభిముఖముగాఁ బాడిమొదవులు మూడ కభిముఖముగా ధ్వనించునట్లు ధ్వనించుచు నభిషవింపఁబడు చున్నవి.

౧౧౮౦. మదచ్యుత్ క్షేతి సాదనే సింధోరూర్మా విపశ్చిత్। సోమో గౌరీ అధిశ్రితः॥

మదముఁ గలిగించు రసమును స్రవింపఁ జేయుచున్న సోమము యజ్ఞశాలలో నున్నది. నదియొక్క కెరటమునందు విద్వత్తు (=పాండిత్యము) గల సోమము మధ్యమవాక్కునందు నున్నది. (మాధ్యమిక వాక్కునఁగా వర్షము కురియుటకు

ముందు ఆకాశమందుఁ బుట్టినదని యభిప్రాయము కావచ్చును. నడిలోఁ గొరట మెగురునట్లు తా నెగుఱుచున్నదనియుఁ దాత్పర్యము.)

౧౧౪౧. దివో నాభా విచక్షణో z వ్యా వారే మహీపతే। సోమో యస్మ్రక్తుఃకవిః॥

ఏది మంచి ప్రజ్ఞ గలిగినదియు, సర్వమును జూచునదియో, యీ సోమము అంతరిక్షమునకు నాభి యయిన గొజ్జెబొచ్చు వస్త్రమునందుఁ బూజింపఁబడుచున్నది. (నాలుగు రాటలు పాతి నాలుగు వస్త్రము చివరలు కట్టినందున నది అంతరాళమున ప్రేలాడుటచేత నాకాశమున కది మధ్య. అందుచే నాభి.)

౧౧౪౨. యఃసోమఁ కలశేషా అన్తఃపవిత్ర ఆహితఃా తమిన్దుఁ పరిషస్వజే॥

ఏ సోమము కలశములందు నున్నదో, యేది పవిత్రము మధ్యమందు నుంచఁబడినదో, ఆ నీ యంశమయిన సోమమును సోమాభిమాన దేవత యెవఁడు గలఁడో, అతఁడు ప్రవేశించుచున్నాఁడు.

౧౧౪౩. ప్రవాచ మిందురిష్యతి సముద్రస్యాధి విష్టపి। జిన్వన్ కోశం మధుశ్చుతం॥

సోమము మధువును గార్చునట్టి ద్రోణకలశమును బూరించుచు, అంతరిక్ష స్థానమునందు ధ్వనిని జేయుచున్నది. (మధువు=మధురరసము)

౧౧౪౪. నిత్యస్త్రో వనస్పతి ధ్రువోనామ్నఃస్సర్వదఁ ఊం। హిన్వానో మానుపాయుజా॥

స్తోత్రము లెల్లపుడుఁ బొందుచున్న, వనములకు స్వామియయిన సోమము మనుష్యులు చేయునట్టి (అహీనము-ఏకాహము) అనెడు యాగములను జేయించుచు నమృతముతో సమానమయిన వాక్కులను ప్రేరించునది, స్తుతికర్తలమధ్య నున్నది యగు స్తుతివాక్కును ప్రేరించుఁగాక.

౧౨ ౩ ౩ ౩౧ ౩ ౩ ౧ ౩
౧౧౫. ఆపవమాన ధారయ రయిగ్ం సహస్ర వర్చసం। అస్మే ఇందో
౩ ౧ ౩
స్వాభువం॥

అభిషవింపఁబడుచున్న సోమమా! నీవు విశేషకాంతి కలట్టి, మంచి జన్మము కలట్టి, ధనమును మాయందుఁ గలిగింపుము.

౩౩ ౩ ౩ ౩ ౩ ౩ ౩ ౩ ౩ ౩
౧౧౬. అభిప్రియా దివ క విర్విప్రః సధారయా సుతః। సోమో హిన్వే పరా
౧ ౩
వతి॥

కర్మ నవలంబించినట్టి, అభిషవింపఁబడినట్టి, సోమము దూరస్థలమందునుండిన దయి, మేధావంతమగుచుఁ దన ధారతో ద్యులోకమునకుఁ బ్రియమయిన స్థానములం గూర్చి ప్రేరింపఁబడుచున్నది.

ఉత్తరార్చికమున నవమాధ్యాయ తృతీయ ఖండము సంపూర్ణము.

———:o:———

౯ అధ్యాయము.

౨ ఖండము

ఉచథ్యబుషి-గాయత్రీచ్ఛంద-సోమదేవత.

౧౧.౮౭ ఉ॒ప్తాస॑ ఈరతే సి॒న్ధోరూ॒ర్మ్మా రి॒వస్వ॑నః। వా॒ణస్య॑ చోదయా॒ పవి॑॥

సోమమా! నీవేగములు సముద్రతరంగములవలె ధ్వనించుచు లేచుచున్నవి. అట్టినీవు వాణము(=నూఱుతీగల వీణెవేరు వాణము.) యొక్క ధ్వనిని ప్రేరించుము. (సర్పించునపుడు వీణాధ్వనివంటి ధ్వని కలదని తా.)

౧౧.౮౮. ప॒రి॒ణేత॑ ఉదిరతే తి॒స్రో వా॒చో మ॑ఖస్యువః। యదవ్య ఏషి॑ సానవి॥

ఓ సోమమా! నీవు పుట్టగానే యాగమును గోరుచున్న యజమానుని మూడు వాక్కులు (ఋగ్యజ స్సామవాక్కులని తా.)నియలుదేరుచున్నవి. ఎపుడు నీవు గొఱ్ఱెబొచ్చు వస్త్రమందుఁ జేరితివో (అపుడని పూర్వాన్వయము.)

౧౧.౮౯. అ॒వ్యా వా॒రేభిః॑ పరిప్రి॒యగ్ం హరిగ్ం॑ హిన్వ॒న్త్య॑ద్రిభిః। పవమా॑నం మధుశ్చు॒తం॥

దేవతలకు ప్రియమైన, ఆకుపచ్చని రంగుగల, శిలలతో నభిషవింపఁబడిన మధురరసమునఁ గార్చుచున్న సోమమును గొఱ్ఱెబొచ్చు దారములలోనుండి ఋత్విజులు వడకట్టుచున్నారు.

౧౧.౯౦. ఆ॒ప॒వస్వ॒ మదిన్తమ॒ పవిత్రం॑ ధారయా॒ కవే॑। అర్క॑స్య॒ యోని॒మాస॑దం॥

అధికముగా మదము కలిగించునట్టి, కర్మను నడిపించునట్టి, సోమమా! పూజ్యుఁడయిన యింద్రుని యుదర స్థానమును బొందుటకుఁ బవిత్రమునుదాటి ధారతో నభిముఖముగాఁ గారుము.

౧౧౯౧. సపవస్వ మదింతమ గోభిరంజానో అక్తుభిః, వీంద్రస్య జఠరంవిశ॥

మదము గలిగించువాటిలో శ్రేష్ఠమయిన సోమమా! నీలోఁ గలియునట్టి యావుపాలు మొదలగు వాటితోఁ గలసినదానవగుచు (స్తుతింపఁబడుచు) నీవు స్రవించుము. తర్వాత నింద్రుని గర్భమును బ్రవేశించుము.

ఉత్తరార్చిక నవమాధ్యాయ చతుర్థఖండము సమాప్తము.

---

౯ అధ్యాయము.

౫ ఖండము.

అమహీయుఋషి-గాయత్రీచ్ఛంద-సోమదేవత.

౧౧౯౨. అయా వీతి పరి స్రవ యస్త ఇన్దో మదేష్వా॥ అవాహన్నవతీర్నవ॥

ఓ సోమమా! యీ రసముతో భక్షణముకొఱకు స్రవింపుము. నీ యే రసము యుద్ధములందు తొంబది శత్రుపట్టణములను జంపెనో, (ఆ రసముతో ననియన్వయము)

౧౧౯౩. పురస్సన్య ఇత్థాదియే దివోదాసాయ శంబరం। అధత్యం తుర్వశం యదుం॥

ఒక్క-నాఁడే శత్రుపట్టణములను సోమరసము నశింపఁజేసెను. సత్యమయిన కర్మగల దివోదాసుఁడను రాజునకై శంబరుఁడనువానిని, దర్వీత తుర్వశుఁడను వానిని, యదువసు వానిని, (వీరిద్దఱును దివోదాసుని శత్రురాజులు) చంపెను. (అనఁగా సోమరసమువల్ల నట్టి శక్తి దివోదాసునకుఁ గల్గెనని తా.)

౧౧౯ ౧౦౩ ౧౦౩ ౧౦౩ ౧౦౩ ౧౦౩ ౧౦౩ ౧౦౩
౧౧౯ పరి॑ సో అశ్వమశ్వ విద్గోమదిందో హిరణ్యవత్। ఉక్థా సహస్రసా
౧౦౩
ఋషిః॥

సోమమా! అశ్వముల లభింవఁజేయునట్టి నీవు మాకు అశ్వమును, గోవులతోఁ గూడిన బంగారము మొదలగు ధనమును, అనేకములయిన యన్నములను ప్రవింపుము. (ఇమ్మని తా)

అనుహీయుబుషి-గాయత్రీచ్ఛంద-సోమదేత.

౩ ౧ ౧౩ ౩ ౩ ౧ ౩ ౩
౧౧౯ అపఘ్న న్పవతే మృధోఽప సోమో అరావణః। గచ్ఛన్నింద్రస్య
౩ ౩
నిష్కృతం॥

సోమము శత్రువులను జంపుచు, (శక్తియుండి) దానము చేయనివారిని జంపుచు, సంస్కరించిన యింద్రుని స్థానమును బొందుచు ధారగాఁ గారుచున్నది.

౩ ౧ ౩ ౧ ౩ ౧ ౩ ౧
౧౧౯ మహోన్ రాయ ఆభర పవమాన జహీ మృధః। రాస్వేందో వీర
౩ ౧
వద్యశః॥

ఓ సోమమా! మాకు గొప్ప ధనములను దెచ్చియిమ్ము. శత్రువులను జంపుము. కొమాళ్ళ మొదలగువారింగూడిన కీర్తిని మాకు నిమ్ము.

౧౧౯౭. నిత్వాశతం చనహుతో రాధో దిత్నన్తమామినన్। యత్పునానో మఖస్యసే॥

సోమమా! ధనమును బుచ్చుకొనం గోరుచున్న నిన్ను అనేకులయ్యి శత్రువులు ఎపుడు నీవు వడకట్టఁబడుచు ధనమును ఇవ్వఁదలఁచితివో, యపుడే హింసింపలేరు.

నిధ్రబుషి-గాయత్రీచ్ఛంద-సోమదేవత.

౧౧౯౮. అయాపవస్వ ధారయా యయా సూర్యమరోచయః। హిన్వానో మానుషీరపః॥

సోమమా! మానవులకు హితమైన యుదకములను ప్రేరించుచు, నీవు ఏ ధారతో సూర్యుని ప్రకాశింపఁజేయుచున్నావో, యా ధారతో స్రవించుము.

౧౧౯౯. అయుక్త సూర ఏతశం పవమానో మనావధి। అంతరిక్షేణ యాతవే॥

అభిషవింపఁబడుచున్న సోమము మనుష్యునివిషయమై అంతరిక్షముద్వారా గమనించుటకు సూర్యునకు అశ్వమును బూన్చెను.

౧౨౦౦. ఉతత్యా హరితో రథే సూరో అయుక్త యాతవే। ఇందురింద్ర ఇతి బ్రువన్॥

మఱియు సోమము ఇంద్రుఁడని పలుకుచు ఆ యాకు పచ్చని గుఱ్ఱములను సూర్యునియొక్క గమనము కొఱకుఁ బూన్చుచున్నది.

ఉత్తరార్చిక నవమాధ్యాయ పంచమ ఖండము సంపూర్ణము.

౯ అధ్యాయము.

౬ ఖండము.

వశిష్ఠఋషి-త్రిష్టుప్ఛంద-అగ్నిదేవత.

౧౭౦౧. అగ్నిం వో దేవమగ్నిభిః సజోషా యజిష్ఠం దూత మధ్వ రేకృణుధ్వం।
యో మర్త్యేషు నిధ్రు విర్ఋతావా తపుర్మూర్ధా ఘృతాన్నః
పావకః॥

ఓ దేవతలారా! మీరు ప్రకాశించుచున్నట్టి, ఇతరములైన గార్హపత్య-దక్షిణాగ్ని-మొదలగు నగ్నులతోఁ గూడినట్టి, యాగమును నిర్వహించు వాటిలో ముఖ్యమయినట్టి, యగ్నిని యాగమందు దూతను జేయుఁడు. ఏ యగ్ని దేవుఁడయ్యు మనుష్యులందు నెల్లపున్నాఁడో, సత్యవంతుఁడును, తాపము గలిగించు వాఁడు, పవిత్రము చేయువాఁడును అయి యున్నాఁడో (అట్టి యగ్నిని దూతం జేయుఁడని తా.)

౧౭౦౨. పోషదశ్వో న యవసే విష్యన్యదా మహః సంవరణా ద్వ్యస్థాత్।
ఆదస్యవాతో అనువాతి శోచిరధ స్మతే వ్రజనం కృష్ణమస్తి॥

గడ్డిలో మేయుచు, ధ్వనించుచున్న గుఱ్ఱమువలె, గొప్ప నిరోధమునుండి (రాపాడుటవల్ల) దవాగ్ని యావరించిన చెట్లలోఁ బ్రసరించుచున్నదో, యపుడుఅగ్ని జ్వాల గాలితోఁ గలిసి వీచుచున్నది. ఓ యగ్నీ! నీ మార్గము నల్లనిదై యున్నది కదా!

౧౨౦౩. ఉదస్యతే నవజాతస్య వృష్ణోఽగ్నే చరిత్ర్యా జరాఖధానాః। అచ్ఛా
ద్యా మరుషో ధూమ ఏషి సం దూతో అగ్న ఈయసేహా దేవాన్॥

ఓ యగ్నీ! క్రొత్తగా బుట్టినట్టి, వర్షము కురియించునట్టి, నీ యొక్క ముదిమి లేని మంటలు మండుచునే ధ్వనిం జేయుచు లేచుచున్నవి. ప్రకాశించుచున్న పొగ తోఁ గూడిన యో యగ్నీ! దూతవగు నీవు ద్యులోకమునం గూర్చి బాగుగాఁ బోవు చున్నావు. తర్వాత నచటనున్న దేవతలం బొందుచున్నావు. అగ్నీ! నీ ధూమమే ద్యులోకమునకుఁ బోవుచున్నదికదా! (నీవు బోవుటకేమి వింతయని తా.)

సుకక్ష-లేక-ఋతకక్షఋషి-గాయత్రీచ్ఛంద-ఇంద్ర దేవత.

౧౨౦౪. తమింద్రం వాజయామసి మహే వృత్రాయ హన్తవే। సవృషా
వృషభో భువత్॥

(యజమానుల మాటలు) ఆ యింద్రుని (సోమముతోను, స్తుతులతోను) బలవంతునిం జేయుదము. (ఎందుకంటే) ఉదకముల నావరించి వృత్రునిం జంపుటకు ధనముల వర్షము కురియించు నా యింద్రుఁడు మాకు ధనమును గురియించువాఁడు అగుఁగాక.

౧౨౦౫. ఇంద్ర స్సదామనే కృత ఓజిష్ఠ సబలే హితః। ద్యుమ్నో
కీనసోమ్యః॥

ఆ యింద్రుఁడు ధనము నిచ్చుటకై పుట్టినాఁడు. మహా బలవంతుఁడైన ఆ యింద్రుఁడు బలముగల సోమమందుంచఁబడినాఁడు. కీర్తివంతుఁడు లేక అన్నవంతుఁడు కనుకనే స్తుతింపఁదగినవాఁడు, సోమమున కహ్వానమును అగుచున్నాఁడు.

౧౨౦౯. గిరా వజ్రేణ సంభృతః సబలో అనపచ్యుతః। వవక్ష ఉగ్రో అస్మృతః॥

వజ్రాయుధము ఎట్లు వాఁడిగలదిగా సానపెట్టునో, యట్లు స్తుతులతో తీవ్ర పఱచఁబడిన యింద్రుఁడు బలవంతుఁడగుచున్నాఁడు. కనుకనే యితరులకు లొంగనట్టి భయంకరుఁడు, మహాత్ముఁడు, శత్రువులచే హింసింపఁబడనివాఁడు, నగు నింద్రుఁడు (ధనము మొదలగు నిష్టములను స్తుతి కర్తలకు) మోసి తేఁ దలఁచుచున్నాఁడు.

ఉత్తరార్చిక నవమాధ్యాయ షష్ఠఖండ సమాప్తము.

—:o:—

౯ అధ్యాయము.

౨ ఖండము.

ఉచథ్యఋషి-గాయత్రిచ్ఛంద-సోమదేవత.

౧౨౧౦. అధ్వర్యో అద్రిభిః సుతగ్ం సోమం పవిత్ర ఆసయా పునాహీంద్రాయ పాతవే॥

ఓ యధ్వర్యుఁడా! శిలలచేత నభిషవింపఁ (=పిండ) బడిన సోమమును బవిత్ర మందు (ఉన్నితోఁ జేసిన బట్ట) బోయుము. ఇంద్రుని పానమునకై వడకట్టుము.

౧౨౧౧. తవత్య ఇందో అన్ధసో దేవా వధో వ్యశ్నత। పవమానస్య మరుతః॥

ఓ సోమమా! నీసంబంధమయినట్టి, మదము కలిగించునట్టి, పడకట్టబడినట్టి, రసరూపమయిన యన్నమును ఈ దేవతలు పొందుచున్నారు.

౧౨౦౯. దివః పీయూష ముత్తమ గ్ం సోమ మింద్రాయ వజ్రిణే। సునోత్రా
మధుమ త్తమం॥

ఓ యధ్వర్యులారా! మీరు మిగుల మధురమైన, ద్యులోకమున కమృతమైన, శ్రేష్ఠమైన, సోమమును వజ్రధారియగు నింద్రునకు అభిషవించుడు.

కవిఋషి-జగతీచ్ఛంద-సోమదేవత.

౧౨౧౦. ధర్తాదివః పవతే కృత్వ్యో రసో దక్షో దేవా నా మను మాద్యో
నృభిః। హరిః సృజానో అత్యో న సత్వభి ర్వృథా పాజాగ్ంసి కృణుషే
నదీష్వా॥

సర్వమున కాధారమయినట్టి, శోధింపఁదగినట్టి, రసరూపమయినట్టి, దేవతలకు బలమిచ్చునట్టి, ఋత్విజులచేత స్తుతింపఁబడునట్టి, సోమము అంతరిక్షము (=అనఁగాదశా పవిత్రము)నుండి కారుచున్నది. ఆకుపచ్చని రంగుగలది,మాచేత విడువంబడినది) గుఱ్ఱమువలె నడచునది,అనాయాసముగా నుదకములందు బలములను గూర్చుచున్నది. (నీటితోఁగలిసి పానయోగ్యమై బలమునిచ్చుచున్నదనితా.)

౧౨౧౧. హరోన ధత్త ఆయుధా గభస్త్యోః స్వర్చక్షసం సుపాసం క్రతుం గవిష్టిషు।
ఇంద్రస్య శుష్మమీరయన్నపస్యభి ర్దిద్యుం హిన్వానో అజ్యతే
మనీషిభిః॥

ఈసోమము హస్తములందు ఆయుధములను శూరునివలె ధరించుచున్నది. సుఖసాధనమైన యాగమును జేయఁగోరుచు, రథముకలదయి యజమానులకు గవాదివస్తువులను ఇవ్వఁదలఁచి యింద్రునకు బలమునుబేరించుచు, సోమము కర్మలను గోరు విద్వాంసులచేత, స్తుతికర్తలచేతఁ బేరింపఁబడి (గవాదిక్షీర ములతో) ఁగూడుచున్నది.

౧౨౧౨ ఇంద్రస్య సోమ పవమాన ఊర్మిణా తవిష్యమాణా జఠరేష్వావిశ।
ప్రసః పిన్వ విద్యుదభ్రేవ రోదసీ ధియా నో వాజాగ్ం ఉపమాహి
శశ్వతః॥

ఓసోమమా! వడకట్టఁ బడుచున్నదానా! నీవువృద్ధినొందించు దానవై, యింద్రుని యుదరములందు విశేషమైన ధారతోఁబ్రవేశించుము. (గర్భములోని భాగము లనేకములగుటచే బహువచము చెప్పఁబడెను) మెఱుపు మేఘములం బిదుకునట్లు మాకొఱకు ద్యులోక భూలోకములను బిదుకుము. (ద్యులోకము నుండివచ్చుము- భూలోకమునుండి సస్యమునుఇమ్మనితా॥) మఱియుం గర్మచేత మాకునానేకములైన యన్నములను సమీపమున నిర్మించుము.

దేవాతిథిఋషి. బృహతీచ్ఛంద-ఇంద్రదేవత.

౧౨౧౩. యదింద్ర ప్రాగపా గుదగ్న్యగ్వా హూయసే నృభిః। సిమా పురూ
నృషూతో అస్యానవేzసి ప్రశర్ధతుర్వసే॥

ఓ యింద్రుఁడా! తూర్పు దిక్కునందుఁగాని, పడమటి దిక్కునందుఁగాని యున్నట్టి; ఉత్తర దిక్కునందుగాని, దక్షిణ దిక్కునందుఁగాని యున్నట్టి; నరులచేత నీవు పిలువఁబడుచున్నావేమో! శ్రేష్ఠుఁడనైన యింద్రా! అయినప్పటికిని అనువను

రాజుపుత్రుని విషయమై యతని స్తుతికర్తలచేతఁ బ్రేరింపఁబడున్నవాఁడవు. మిగుల శ్రద్ధ కలుగఁజేయు నింద్రా! తుర్వశరాజు విషయమై స్తుతికర్తలచేత ప్రేరింపఁబడుచున్నావు. (ప్రార్థింపఁబడుచున్నావని తా.)

౧౨౧౪. యద్వాఁరుమే రుశమే శ్యావకే కృపయింద్ర మామహే సచా। కణ్వా
సస్త్వా స్తోమేభిర్బ్రహ్మ వాహస ఇంద్రా యచ్ఛన్త్యాగహి।

ఒకవేళ రుమ-రుశమ-శ్యావక-కృపయను నల్వురు రాజులతో నీ వింద్రా! కూడి యానందించు మందువేమో! అయినప్పటికి స్తుతికర్తలు కాక హవిస్సుల నిచ్చువారు నైన కణ్వవంశ్యులు స్తోత్రములతోఁగూడ నిన్ను బిలుచుచున్నారు కనుక శీఘ్రము రమ్ము.

భగఋషి-బృహతీచ్ఛంద-అగ్నిదేవత.

౧౨౧౫. ఉభయగ్ం శ్రుణవచ్చ న ఇంద్రో అర్వాగిదంవచః। సత్రాచ్యా
మఘవాన్త్సోమ పీతయే ధియేషిత ఆగమత్।

స్తోత్ర శస్త్రరూపమయిన రెండు విధముల స్తుతిమంత్రములను మా కభిముఖముగా నింద్రుఁడు వినుఁగాక. ధనవంతుఁడై నయింద్రుఁడు మా తోగూడియున్న యనుగ్రహ బుద్ధితోఁ బాగుగా సోమపానము చేయుటకు వచ్చుఁగాక.

౧౨౧౬. త్వగ్ం హి స్వరాజం వృషభం తమోజసా ధిషణే నిష్టతక్షతుః
ఉపోతమానాం ప్రథమో నిషీదసి సోమ కామగ్ం హి తేమనః॥

స్వయముగాఁ బ్రకాశించునట్టి, వర్షము కురియించునట్టి, యీ యింద్రు నే ద్యులోక, భూలోకముల బలముతో, నిర్మించినవి. మఱియు నందువల్ల నో యింద్రా!

ఉపమాన భూతులైన (అనఁగా మేలువారయిన) దేవతలలోపల ముఖ్యుఁడవై యున్నావు. నీ మనస్సు సోమమును గోరుచున్నదికదా!

ఉత్తరార్చికమందు నవమాధ్యాయ సప్తమ ఖండము సంపూర్ణము.

—:(1):—

౯ అధ్యాయము.

౮ ఖండము.

నిధ్రువిబుషి-గాయత్రీచ్ఛంద-సోమదేవత.

౧౭౧౬. పవస్వ దేవ ఆయుషగింద్రం గచ్ఛతు తేమదః। వాయు మారోహ ధర్మణా॥

సోమమా! ప్రకాశించునట్టి నీవు ధారగాఁ గారుము. మఱియు నీ మదము గలిగించు రసము ఇంద్రుని గూర్చి పోవుఁగాక. నీవు ధారకమైన రసముతో వాయువును బొందుము.

౧౭౧౭. పవమాన నితోశసే రయిగ్ం సోమ శ్రవాయ్యం। ఇందో సమర్యా విశ॥

వడకట్టుచున్న, చలువ గలిగించుచున్నట్టి, లేక జారుచున్నట్టి, సోమమా! ప్రశిద్ధమయిన శత్రుధనమును బాగుగాఁ బీడింతువు. ఆ నీవు ద్రోణకలశమును బ్రవేశించుము.

౧౭౧౮. అపఘ్నన్పవసేమృధః॥

శత్రువులఁ జంపుచుఁ గారుచున్నావు.

అమ్బరీషఋషి-ఋజాశ్వోవాఋషి-అనుష్టుప్ఛంద-సోమదేవత.

౧౨౨౦. అభీనోవాజసాతమం॥

మా యుద్ధమును గూర్చి యభిముఖముగమ్ము.

౧౨౨౧. వయంతే అస్య రాధసో పవసోర్వసో పురుస్పృహాగ। నినేదిష్ఠతమా
ఇషఃస్యామ సుమ్నితే అధ్రిగో॥

నివాసాధారమయిన సోమమా! యిట్టి నీ యొక్క, పలువురు కోరఁదగిన, కాపురమున కాధారమయిన, నీ వివ్వఁదగిన ధనమునకుఁ జాలదగ్గఅ వారల మగుదుముగాక.

౧౨౨౨. పరిస్యస్వానో అక్షరదిందురవ్యే మదచ్యుతః। ధారాయ ఊర్ధ్వో
అధ్వరేభ్యాజా నయాతి గవ్యయుఃII

గోవ్రలం గోరుచున్న, యన్నిఁటికంటె ముఖ్యమయిన యే సోమము ప్రకాశ ముతో నంతరిక్షమునందువలె యాగమందుఁ దన ధారతో గమనించుచున్నది అభిష వింపఁబడుచు నా సోమము మదముకొఱకు వేదములతోఁ బేరింపఁబడుచు గొఱ్ఱె బొచ్చు వస్త్రమునందు నంతటను గారుచున్నది.

౧౨౨౩. పవస్వసోమ మహో స్నముద్రః। పితాదేవానాం విశ్వాభిధామ

సోమమా! మహిమగలట్టి, స్రవించునట్టి, సర్వముం బాలించునట్టి, నీవు దేవతల శరీరముల నన్నిఁటిని గూర్చి స్రవించుము.

౧౭౨౮. శుక్రఃపవస్వ దేవేభ్యఃసోమదివే పృథివ్యై శంచప్రజాభ్యః॥

సోమమా! దీపించుచున్న నీవు దేవతలకై కారుము. ద్యులోక భూలోకముల కొఱకుఁ బ్రజలకొఱకును సుఖమును జేయుము.

౧౭౨౯. దివోధర్తాసి శుక్రఃపీయూషఃసత్యేవిధర్మన్వాజీపవస్వ॥

సోమమా! దీపించునట్టి, తార్చివఁదగినట్టి, నీవు ద్యులోకమును బోషించు వానవగుచున్నావు. బలముగల నీవు సత్యఫలము లిచ్చు యజ్ఞమందు ప్రవించుము.

ఉత్తరార్చికమున నవమాధ్యాయ అష్టమ ఖండము సంపూర్ణము.

—♦●♦—

౯ అధ్యాయము.

౯ ఖండము.

ఉశనబుషి-గాయతీచ్ఛంద-అగ్నిదేవత.

౧౭౩౦. ప్రేష్ఠంవోఅతిథిగ్ం స్తుషే మిత్రమివప్రియమ్ । అగ్నేరథంనవేద్యం॥

ఓ యగ్నీ! శ్రేష్ఠుఁడవు, మిగుల ప్రియమగువాఁడవు, అతిథినిబోలి పూజింపఁ దగినవాఁడవు, స్నేహితునివలెఁ బ్రియుఁడవు, రథమువలె ధనలాభము చేయు వాఁడవు, పొందఁదగినవాడవు నగు నిన్ను స్తుతించుచున్నాను.

౧౭౩౧. కవిమివప్రశగ్ంస్యం యందేవాస ఇతిద్విశా నిమర్త్యేష్వాదధుః ॥

దేవతలు ఏ యగ్నిని మనుష్యులలో నిట్లు కవినివలె రెండు కార్యములలో

సుంచిరో, (ఇహలోక పరలోక కార్యములని రెండు.) అట్టివానిని (స్తుతింతును.)

౧౨౭౮. త్వంయవిష్ఠ దాశుషో నృగ్ంపాహి శృణుహీగిరః। నక్రాతోకముత త్మనా॥

యౌవనవంతులలో నుత్తముఁడవయిన యింద్రా! హవిస్సుల నిచ్చునట్టి, నరులను బాలించుము. నీ స్తుతులను వినుము. మఱియు స్వయముగానే నా పుత్రుని రక్షించుము.

నృమేధఋషి-ఉష్ణిక్ఛంద-ఇంద్రదేవత.

౧౨౭౯. పన్ద్రినో గధిప్రియ సత్రాజిదగోహ్య। గిరి న విశ్వతస్పృధుస పతి దివ్యవః॥

ఓ ప్రియుఁడవు, గొప్ప శత్రువు జయించువాఁడవు, దాచ శక్యముకానివాఁడవు, నగు నింద్రా! పర్వతమువలె నన్నిఁటికంటె నెక్కుడువాఁడవు, స్వర్గము నకుఁ బతివియగు నీవు మావద్దకు రమ్ము.

౧౨౮౦. అభిహి సత్య సోమపా ఉభే బభూథ రోదసీ। ఇంద్రాసి సున్వతో వృధః పతి దివ్యవః॥

సత్యస్వరూపుఁడవు, సోమపానము చేయువాఁడవునగు నీవు ఇంద్రా! ద్యులోక భూలోకముల రెంటిని తిరస్కరించితివి. అట్టి నీవు సోమము నభిషవించుచున్న యజమానుని వృద్ధి నొందించు వాఁడవగుచున్నావు.

౧౨౮౧. త్వగ్ం హిశశ్వతీనా మిందర్ ధర్తా పురామసి। హన్తా దస్యోర్మనోర్ వృధః పతిదివ్యవః॥

ఇంద్రా! అనేక శత్రుపట్టణములను బ్రద్దలుసేసితివి. దస్యువును (=కాలమును వృథాగాఁ గడపువాఁడు.) సంహరింతువు. మనుష్యునకు (యాగాదులు చేయువానికి) వృద్ధిని గలిగించువాఁడవు, స్వర్గమునకు నాయకుఁడవు నగుదువు.

జేతబుషి-ఉష్ణిక్ఛంద-ఇంద్రదేవత.

౧౨౩౪. పురాంబిన్దుర్యువా కవి రమిత్రౌజా అజాయత ఇన్ద్రోవిశ్వస్య కర్మ
ణోధర్తా వజ్రీపురుష్టుతః॥

ఈ యింద్రుఁడు శత్రుపురముల భేదించువాఁడు, నిత్యయౌవనశాలి, మేధావి, అతి బలవంతుఁడు, సర్వకర్మలకు నాధారమగువాఁడు, వజ్రము ధరించినవాఁడు, పలువురుచేత స్తుతింపఁబడువాఁడు, నగుచుఁ బుట్టెను.

౧౨౩౩. త్వంబలస్య గోమతోఽపావరద్రివో బిలం। త్వాం దేవా అభిభ్యుష
స్తుజ్యమానా స ఆవిషుః॥

వజ్రముకల యిందా్ర! నీవు గోవులతోఁగూడిన బలాసురుని గుహను దెరచితివి. అపుడు బలముచేత హింసింపఁబడుచున్న దేవతలు భయములేనివారగుచు నిన్ను జేరిరి. (బలాసురుఁడు దేవతల గోవుల నెత్తుకపోయి గుహలో దాచితే ఇంద్రుడు దానిం బ్రద్దలుకొట్టి గోవుల బయలుదీసి తెచ్చి దేవతల కిచ్చెనని కథ.

౧౨౩౫. ఇంద్రమిశాన మోజసాభి స్తోమేనా వృషత। సహస్రం యస్య రా
తయ ఉతవాస్తి భూయసీ॥

స్తుతికర్తలారా! బలముచేత నీశ్వరుఁడయిన యింద్రుని స్తోత్రమంత్రములచేత అంతట నుతించుఁడు. ఏ యింద్రుని ధన దానములు వేలకొలఁది గలవో అథవా యింక నధికములుగలవో ఆయింద్రుని స్తుతింపుఁడు.

ఉత్తరార్చికమున నవమాధ్యాయము, నవమ ఖండము సంపూర్ణము.

NO

B